C
NPROI F208

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)

మహాసభల సావనీర్



ఏప్రియల్ 7, 8, 9-2001 గుంటూరు



రైతాంగ పోరాట యోధుల ప్రాంగణం (యన్.జి.ఓ. హోం)



సీనియర్ బుర్రకథ కళాకారుడు - శేషయ్య



మహాసభలో పాల్గొన్న ప్రతినిధులలో ఒక భాగం



మహాసభలో పాల్గొన్న ప్రతినిధులలో మరొక భాగం



జనం పాటలు పాడుతున్న మహిళా బృందం



బాల కళాకారుల ప్రదర్శన



పాటలు పాడుతున్న బృందం




జనం పాటల బృందం

NPR01 F-208

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)

రాష్ట్ర మహాసభల సావనీర్



ఏప్రిల్ 7,8,9 తేదీలు 2001 గుంటూరు

విషయ సూచిక

★ రాష్ట్ర మహాసభల ప్రారంభ సభ రిపోర్టులు 1-9

★ రాష్ట్ర మహాసభల వీర్వాట్లు - అమరవీరుల ప్రాంగణం - ఊరేగింపు-
చిత్రకళా ప్రదర్శనల రిపోర్టులు 10-13

★ ప్రతినిధుల సభ - 3 సెషన్‌ల రిపోర్టులు 14-39

★ సంస్థాగత కార్యక్రమం - రిపోర్టులు 40-48

★ రాష్ట్ర మహాసభల సన్నాహంలో భాగంగా ప్రచురించిన కరపత్రాలు 49-55

★ అనుబంధాలు 56-105

రైతుకూలీ సంఘం (ఆం.ప్ర)

రాష్ట్ర మహాసభల సావనీర్

ఏప్రిల్ 7, 8, 9తేదీలు 2001

సెప్టెంబర్ 2001

రు. 25.00

ప్రతులకు:

మైత్రీ బుక్ హౌస్,
మసీదు పీధి, కారల్‌మార్క్స్ రోడ్డు,
విజయవాడ -2.

ముద్రణ:

చైతన్య ప్రింటర్స్,
విజయవాడ -2.

మా మాట

రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర మహాసభల సావనీర్ తీసుకురావాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. మహాసభలు ముగించుకొని సంఘ అధ్యక్షులు కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి; సావనీర్ తేవడం, తదితర నిర్ణయాలు చేసిన సమావేశం ముగించుకొని ఉపాధ్యక్షులు కామ్రేడ్ కనమతరెడ్డి అంజిరెడ్డి అమరులయ్యారు. వారి ఆశయదీక్షను కొనసాగిస్తామని రాష్ట్ర కార్యవర్గం మరోసారి ప్రతినబూనుతూ ఈ సావనీర్‌ని వెలువరించడానికి వన్నద్ధమయ్యింది.

సావనీర్ మొదటి భాగమంతా మహాసభల విశేషాలు, ఉపన్యాసాలు, తీర్మానాలతో వుంది. రెండవ భాగం రైతుకూలీ సంఘం గత దశాబ్దకాలంపైగా చేసిన కృషిని వెమరువేసుకొనేదిగా వుండాలని రాష్ట్ర కార్యవర్గం భావించింది.

1998 మే 28వ తేదీ శ్రీకాకుళంలో మహాసభలకు సన్నద్ధమయిన చివరి నిమిషంలో ప్రభుత్వం నిషేదాజ్ఞలు జారీచేసింది. మహాసభల హాలు, ప్రతినిధులకు వసతులు కల్పించిన వారిని బెదిరించి అధికసంఖ్యలో పోలీసుల్నిదించింది. ఆ కారణంగా 27వ తేదీ శ్రీకాకుళ అమరవీరుల స్థూపావిష్కరణ, ఆ మర్నాడు జరగవలసిన మన రాష్ట్ర మహాసభల కార్యక్రమాలన్నింటినీ వాయిదా వేసుకోవలసి వచ్చింది.

అనేక కారణాల మూలంగా, తిరిగి 2001 ఏప్రిల్‌లోనే మహాసభలను జరుపుకోగలిగాం.

గత దశాబ్దకాలంగా రైతుకూలీ సంఘం ఎన్నో కార్యక్రమాలు చేబట్టింది. ప్రచారం-ఆందోళన-పోరాటం-సంఘటితపర్చడం అన్న కార్యశైలిని అనుసరించడానికి ప్రయత్నించింది. భారత సమాజపు అర్థఫ్యూడల్, అర్థవలస లక్షణాలు, భారత ప్రజానీకంపైన ప్రత్యేకించి రైతుకూలీ-గ్రామీణ పేదల జీవితాలపై కలిగించిన దుష్ప్రభావాలకు వ్యతిరేకంగా రైతుకూలీ సంఘం స్పందించింది.

భూమికోసం, కూలిరేట్ల పెరుగుదల కోసం, సాగునీటికోసం, కరువు, వరద, తుఫాన్‌లకు వ్యతిరేకంగా 'పాంఫిక అణచివేతకు వ్యతిరేకంగా; దళిత, గిరిజన, మహిళల హక్కులకోసం రైతుకూలీ సంఘం ఆచరణ-పోరాటం చెప్పుకోదగిందిగా వుంది.

పేద, మధ్యతరగతి, ధనిక రైతులు గిట్టుబాటుధరలు, తమ ఉత్పత్తుల అమ్మకం, ఎరువులు, చీడమందులు, పర్యావరణంకు సంబంధించిన సమస్యలతోబాటు రుణభారంతో ఆత్మహత్యలకు పాల్పడటం సమస్యలపై రైతుకూలీ సంఘం ఒక అవగాహనతో స్పందించింది.

డంకెల్ ప్రతిపాదనలు, డబ్ల్యు.టి.వో, ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్‌లు వ్యవసాయరంగంపై కలిగిస్తూన్న దుర్మార్గమైన ప్రభావాలను ప్రతిఘటించడానికి రైతుకూలీసంఘం ఉపక్రమించింది.

పై మూడు తరహాల సమస్యలలో సోదర సంస్థలతో కలిసి కృషి చేసింది. స్వచ్ఛంద సేవకుల అండదండలు పొందింది. ప్రజాస్వామికశక్తులతోడ్పాటును స్వీకరించింది. ఈ నేపథ్యాన్ని సాధ్యమైనంత సంక్షిప్తంగా రెండవ భాగంలో అందించడానికి ప్రయత్నించాం. రైతుకూలీ సంఘం ఆశయాలు, దృక్పథం, వివిధ సమస్యలపై దాని అవగాహన, ఆచరణను అర్థం చేసుకొనడానికి ఈ మా ప్రయత్నం దోహదపడుతుందని ఆశిస్తున్నాం.

ఈ సావనీర్‌లో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రజా కళాకారుడు చిత్రప్రసాద్ చిత్రాలలో కొన్నిటిని, ప్రముఖ బెంగాలీ చిత్రకారుడు దేబబ్రత ముఖోపాధ్యాయ చిత్రాలను, "గదిలో తోకచుక్క"లోని కొన్నిటిని సందర్భానుసారంగా తీసుకోవటం జరిగింది. అలానే ప్రజా రచయితలు శ్రీశ్రీ, పాణిగ్రాహి సుబ్బారావు, టి.అంజయ్య, రాజశేఖర్ తదితరులు రాసిన పాటలలో ముఖ్య భాగాలను తీసుకోవటం జరిగింది.

ఈ సావనీర్ తేవడంలో వివిధ రూపాలలో సహకరించిన వారందరికీ విప్లవాభినందనలు తెలియజేస్తున్నాం.

రాష్ట్ర కార్యవర్గం

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)

విజయవాడ,
ఆగష్టు 2001.

వేగుచుక్క

1. క్రూర నైజాముని గోరికట్టగ నాడు
నలగొండ యోధులే వెలిగించిన జ్యోతి!
నలుదిశలు ప్రాకిందిరా! తెలగాణా!
పింహనాదం చేసెరా! ॥ క్రూర॥

2. పాతకాలపునాటి దోపిడీ దాస్యాన్ని
పారద్రోలాలనే పరమావదిని యెంచిన
వీకమైనిలిచిందిరా! తెలగాణా!
శత్రుదండుల తరుమగా! ॥కూర॥

3. చెమటోడ్చి పండించు రైతుకూలీలంతా
పోరాడి గెలిచారు భూమిపై హక్కునూ;
మార్గదర్శక మాయోరా! తెలగాణా!
భారతావని కంతకూ !! ॥కూర॥

4. ప్రజల రక్తం త్రాగి బలిసి క్రొవ్వెక్కిన
దోపిడీ గుంపులు పట్నవాసముపట్టి
కళ కళ లాడిందిరా! తెలగాణా!
శత్రుశేషము లేకనూ!! ॥క్రూర॥

5. తరతరంబులనాటి బానిస విముక్తికై
తెలగాణ వనితలు వీరఘుర్జనజేసి
కదనరంగము దూకిరీ! తెలగాణా!
వైరిమూకలు తరుమగా! ॥క్రూర॥

6. వెనుక కాలములలో కనీవినీ ఎరుగనీ
స్త్రీ పురుషులందరూ ఓటుహక్కును పొంద
గ్రామ ప్రజారాజ్యాలనూ! తెలగాణా!
తొలినాడే! చవిచూచెరా! ॥క్రూర॥

7. నవజీవనంబుతో మందహాసము చేయు
తన గ్రామసీమలను రక్షించబూనగా!
ఆయుధం చేబట్టెరా! తెలగాణా! ॥క్రూర॥
మేరువై నిలిచిందిరా!!


8. నాజి నైజాముతో నీచ రాజీపడిన
కాంగ్రేస్ ధనికుల కపటనాటకమంత
తెలుసుకొని లేచిందిరా! తెలగాణా!
కాలహరణము చేయకా!! ॥క్రూర॥

9. ప్రజల రాజ్యాలను వమ్ముచేయుట కొరకు
కాంగ్రేస్ సైన్యాలు దొరల కండగరాగ;
కొండఅయ్యి ఎదిరించెరా! తెలగాణా!
నెత్తురులే ఒలకించెరా!! ॥క్రూర॥

10. నైజాము పాలనను సాగనంపేవరకు
నిదుర పోయేమాట ఇలలోన కల్లయనీ
రణభేరి మ్రోగించెరా! తెలగాణా!
విప్లవం నినదించెనూ!! ॥క్రూర॥

11. తెలగాణ వీరుల సమర నాదపు పిలుపు
అందుకొని ప్రజలంత-భారతదేశములోన
సాగిరండని తెలిపెనూ - తెలగాణా!
వేగుచుక్కై నిలిచెరా!! ॥క్రూర॥

(ఈ పాటను 1949-50 ప్రాంతంలో నల్లగొండ జిల్లాలో ప్రజలు పాడుకొంటూ వుండేవారు.)



'దున్నేవానికే భూమి' కేంద్ర నినాదంగా వీరోచిత పోరాటాలకు సిద్ధం కావాలి

గుంటూరులో విజయవంతమైన రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) రాష్ట్ర మహాసభల పిలుపు

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర మహాసభలు 2001 ఏప్రిల్ 7,8,9, తేదీల్లో గుంటూరులో విజయవంతంగా జరిగాయి.


ఏప్రిల్ 7వ తేదీ ప్రభాత సమయానికి- రవికిరణుడు ఎర్రెర్రని కిరణాల్ని ప్రసరించకమునుపే రైతాంగ అమరవీరుల ప్రాంగణం (చర్చి గ్రౌండ్, బ్రాడీపేట) అరుణకాంతులతో రాగరంజితమైంది. రాష్ట్ర నలుమూలల నుండి అలసట, బడలిక లెక్కచేయక, నినాదాల హోరుతో, అలలు అలలుగా కదలివచ్చిన రైతు, కూలీ కామ్రేడ్స్‌ను అమరయోధుల ప్రాంగణం అక్కున చేర్చుకొని సేదదీర్చింది.

అమరులు చిందించిన రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండాను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ మానం రామారావు ఎగురవేశారు. గగనానికెగసి ముడివిడిన అరుణపతాక నుండి రాలిన ప్రతిరేకూ ఒక్కో అమరవీరుని బలిదానాన్ని తలపిస్తూంటే, 'అమరవీరుల ఆశయాన్ని తుదికంటా కొనసాగిస్తామని, మీరెత్తివ పోరుజెండా మేం పడతాం చేతినిండా' అనే నినాదాల హోరుతో సభా ప్రాంగణం మార్మ్రోగింది.

సూర్యుడు నడినెత్తికొచ్చే సమయానికి భూమి, భుక్తి, విముక్తికోసం నేలకొరిగిన వేలాది వీరయోధుల స్మృతి చిహ్నంగా మలచిన సభావేదికకు ఎదురుగా సగర్వంగా మొలిచిన ఎర్రమందారంలోవున్న స్థూపాన్ని నగ్జల్బరీ ఉద్యమ నాయకులు, సిఓఐ (యం.యల్) నాయకులు కామ్రేడ్ కానూసన్యాల్ ఆవిష్కరించి మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

మిన్నంటే నినాదాల వెనువెంటనే ఆశయసాధన కోసం ప్రతినబూనుతూ, హాజరైన యావన్మంది పాటించిన 2 నిముషాల మౌనంతో గాలి కూడా స్తంబించి తుపాను ముందటి గంభీర వాతావరణాన్ని స్ఫురింపచేసింది. మౌనాన్ని బ్రద్దలుగొడ్తూ, 'ఓ అరుణ పతాకమా, నీకిదిగో మా రెడ్‌శాల్యూట్స్' అంటూ ఆరుణోదయ కళాకారులు పార్వతి, అనూరాధ, కృష్ణవేణిల బృందం ఉచ్ఛైస్వరంతో పాడిన పాటకు వేలాది గొంతులు వంత కలిపాయి. ఉద్విగ్న వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో పేరుపేరునా నేలకొరిగిన యోధుల్ని స్మరించుకుంటూ, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు, సీనియర్ కామ్రేడ్స్ పుష్ప గుచ్ఛాలుంచి నివాళులర్పించారు. శ్రద్ధాంజలి ఘటించినవారిలో శ్రీ బి.డి.శర్మ, కా॥ మండ్ల సుబ్బారెడ్డి, కా॥ముత్తిరెడ్డి శ్రీరాములు, కా॥ కొల్లిపర వెంకటేశ్వరరావు (యం.యల్ కమిటి), కా॥ అంగడి చెన్నయ్య(సిపిఐ (యం.యల్) ప్రజాపోరు), కా॥ బంగార్రాజు (లిబరేషన్), కా॥ ఎం.ఓంకార్ (ఎంసిపిఐ), కా॥ కొల్లి నాగేశ్వరరావు (రైతు సంఘం), శ్రీ భీమిరెడ్డి సుబ్బారెడ్డి మొ॥ వారు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి కా॥ కె. కోటయ్య నిర్వహించారు.

అనంతరం, మధ్యాహ్నం ఒంటిగంటకు అమరవీరుల ప్రాంగణంలో రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర మహాసభల ప్రారంభ సభ జరిగింది. సభ ప్రారంభకులు, ముఖ్య అతిధి, సోదర సంస్థల



అధ్యక్షోపన్యాసం చేస్తున్న కా॥ యం.యస్. వేదిక మీద కూర్చున్నవారు ఎడమనుంచి కుడికి భీమిరెడ్డి సుబ్బారెడ్డి, బి.డి. శర్మ, కానూ సన్యాల్, డా॥ కె.రాజా రామోహనరావు, దేవతోటి నాగయ్య, బంగార్రాజు, అంగడి చెన్నయ్య, కొల్లి నాగేశ్వరరావు, సి. భాస్కరరావు, ముక్కు శంకరయ్య, ఇల్లా రామిరెడ్డి, యం.ఓంకార్, జె. కిశోర్‌బాబు.

'కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులు ఐక్యపోరాటాలు తీవ్ర చేయాలి'

కా॥ మండ్ల సుబ్బారెడ్డి అధ్యక్షోపన్యాసం



కా॥ మండ్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ - "బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ప్రత్యక్షంగా మనదేశాన్ని పాలించడాన్ని, దోపిడీ సాగించటాన్ని వ్యతిరేకిస్తూ భారత ప్రజలు వీరోచిత పోరాటాలు సాగించారు. 1947 ఆగస్టు 15 'అధికార మార్పిడి' తర్వాత కూడా దేశంలో సామ్రాజ్యవాదుల దోపిడీ, జోక్యం తీవ్ర మౌతూనే వుంది. నేడు అమెరికన్ సామ్రాజ్యవాదం దేశంలో బలంగా పాతుకు పోయింది. బడా బూర్జువా, భూస్వామ్య, సామ్రాజ్యవాద వర్గాల ప్రయోజనాల కోసమే అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ పనిచేస్తున్నాయి.

క్రూరనైజాం నిరంకుశపాలన అంతానికి సాగిన భారత విప్లవోద్యమానికి వేగుచుక్కైన వీరోచిత తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో అన్ని సెక్షన్ల ప్రజలు పాల్గొన్నారు. 1967లో సాగిన నగ్జల్బరీ రైతాంగ పోరాటం, శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటాలు ఎన్నో విలువైన అనుభవాలనందించాయి. ఈ అనేకానేక ఉద్యమాల్లో వేలాదిమంది కామ్రేడ్స్ నేలకొరిగారు. వారు వదలివెళ్లిన కర్తవ్యాలు పరిపూర్తిచేయవలసివున్నాయి.

పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా సర్వవ్యాపిత సంక్షోభం తీవ్రమౌతున్నది. ప్రజల జీవనం దుర్భర మౌతున్నది. అన్నపూర్ణగా పేరుబడ్డ మన రాష్ట్రంలో అన్ని వంటల రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కులవివక్ష, అంటరానితనం, అగ్రకుల దురంహంకార దాడులు, ఆకలిచావులు, అధిక ధరలు, నిరుద్యోగం పెరిగిపోతున్నాయి. ప్రజల సంఘటిత, అసంఘటిత పోరాటాలు బ్రద్దలవు తున్నాయి. ఈ పోరాటాల ఫలితంగా పాల కులు కొన్నిచట్టాలు చేసి అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నారు. భూసంస్కరణలు అమలు కాలేదు. 1/70 చట్టాన్ని రద్దుచేయటానికి కుట్రలు చేస్తున్నారు.

ప్రభుత్వాల ఈ కుట్రపూరిత విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులు ఐక్యంగా పోరాటాలు చేయాలి. ఈ దోపిడీ వ్యవస్థను అంతంచేసి నూతన ప్రజాతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి" అంటూ కా॥ మండ్ల సుబ్బారెడ్డి తన అధ్యక్షోపన్యాసం ముగించారు.

(1వ పేజీ తరువాయి)

ప్రతినిధులను సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥ జె.కిషోర్‌బాబు వేదికపైకి ఆహ్వానించారు.ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కా॥ మండ్ల సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. కా॥ ఎమ్మెస్ అధ్యక్షోపన్యాసం అనంతరం మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు, నాగార్జున యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజారామమోహనరావు స్వాగతోపన్యాసం చేశారు. తర్వాత నగ్జల్‌బరీ ఉద్యమ నిర్మాత, సి.ఒ.ఐ (యం.యల్) నాయకులు కా॥ కానూ సన్యాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తర్వాత భారత్ జన ఆందోళన నాయకులు బి.డి.శర్మ 'హమారా గాఁవ్ హమారా రాజ్ నినాదంతో పోరాడండి' అని సందేశం ఇచ్చారు. తర్వాత వరుసగా వివిధ రైతు, రైతుకూలీ సంఘాల, ప్రజాసంఘాల ప్రతినిధులు సందేశాలు ఇచ్చారు.

సందేశాల అనంతరం సభాధ్యక్షులు కా॥ ఎమ్మెస్ సభను ముగిస్తూ, ఉపన్యాసకులకు, సందేశాలు ఇచ్చిన సోదరసంస్థల వారికి, ఆహ్వానసంఘానికి కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. ప్రారంభ సభ ముగిసిన తర్వాత ఎఐకెఎమ్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కా॥ గాదె దివాకర్ మహాసభలు విజయవంతం కావాలని కోరుతూ ఫాక్స్‌లో పంపిన సందేశం అందింది.

ప్రారంభసభ అనంతరం అరుణపతాకాల రెపరెపలతో గుంటూరు నగరంలో మరపురాని ప్రజా ప్రదర్శన జరిగింది.



పెరుగుతున్న సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా మరో మహోద్యమం తీసుకురావాలి

మహాసభల ఆహ్వానసంఘ అధ్యక్షులు డాక్టర్ కె. రాజారామమోహనరావు



ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన ప్రతినిధులకు, రైతుకూలీ నాయకులకు, మేధావులకు, సభా ప్రారంభకులు నక్సల్‌బరీ రైతాంగ ఉద్యమనాయకుడు కానూ సన్యాల్‌గారికి, ముఖ్య అతిథి గిరిజన హక్కులకోసం, రైతాంగ రుణవిముక్తి కొరకు ఆందోళన సాగిస్తున్న భారత జనాందోళన నాయకులు రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి బి.డి. శర్మగారికి, ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షుడు డా॥ సదాశివరావుగార్కి, ఆహ్వానసంఘ సభ్యులకు, సభనలంకరించిన ప్రముఖులకు, సోదరసోదరీమణులకు నా స్వాగతము. సుస్వాగతం.

జస్టిన్ పి.ఏ.చౌదరిగారు, ఆహ్వానసంఘ గౌరవాధ్యక్షుడు డా॥ సదాశివరావుగారు, నేనూ వల్లెటూళ్ళలో పుట్టి పెరిగిన వాళ్ళము, రైతుబిడ్డలము అని గుర్తుచేస్తున్నాను.

రాష్ట్ర మహాసభను గుంటూరులో జరుపుట ముదావహము. స్వాతంత్రోద్యమములోను, ముఖ్యంగా రైతుకూలీ ఉద్యమాలలో గుంటూరుజిల్లా అనాది నుండి ప్రముఖపాత్ర వహించినది. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వాన సాగించిన చీరాల-పేరాల పన్ను నిరాకరణోద్యమము, పర్వతనేని వీరయ్యచౌదరి నాయకత్వాన సాగించిన పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమము, కన్నెగంటి హనుమంతు నాయకత్వాన నడిచిన పల్నాడు పుల్లరి వ్యతిరేకపోరాటము, భూమికోసము గట్లు ఉద్యమంగా సాగిన గాజుల్లంక జమీందారీ వ్యతిరేక ఉద్యమం ప్రముఖఘట్టాలు.

ఆచార్య రంగాగారి ప్రోద్బలంతో 1936లో కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, చలసాని వాసుదేవరావుల నాయకత్వాన జమీందారీ విధానానికి వ్యతిరేకంగా మరియు కౌలురైతుల రక్షణకూ ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు 1500 మైళ్ళు రైతు రక్షణ యాత్ర జరిపాము. 1937 జూలై 3 నుండి 27-3-1938 వరకు కాలినడకన 1512 మైళ్ళు, బస్సులపై 152 మైళ్ళు ప్రత్యేక పర్యటన, 520 గ్రామాలు, సేకరించినది 800 విజ్ఞాపనలు, సమీకరించిన రైతాంగం 4,50,000, పర్యటించిన కాలము 130 రోజులు.

ఆనాటి రైతురక్షణ యాత్రలో పాల్గొన్న శ్రీ వావిలాల, శ్రీదరువూరి వీరయ్యగారు జీవించియున్నారు. యువతకు ఆదర్శప్రాయముగా ఉన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రప్రథమంగా రాజకీయ పాఠశాలలు స్థాపించిన ఘనత రంగాగారిది, గుంటూరు జిల్లాది.

స్వాతంత్ర్యానంతరం కూడా ప్రత్యేక రాష్ట్రం కోసము, సాగరు ప్రాజెక్టు కోసము, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమము, మాతృభాషలో విద్యాభ్యాసము కొరకు అశేష రైతు, కూలీ, విద్యార్థి, మహిళా ఉద్యమాలలో గుంటూరు ముందంజ వేసింది. నాగార్జున విశ్వవిద్యాలయములో "సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజం" దేశంలో ప్రప్రథమంగా స్థాపించిన ఘనత గుంటూరుదే. అదే విధముగా భూటాన్‌రాజు భూరి విరాళంతో మహాయాన బుద్ధిస్ట్ సెంటర్ స్థాపింపబడింది.

స్వాతంత్ర్యము సంపాదించిన 53 సం॥ తర్వాత రైతు, కూలీల పరిస్థితి ఏమిటి? రైతులు ఆశించిన ఫలితాలు పొందలేక నిరాశతో, నిస్పృహతో అల్లాడుచున్నారు. ప్రతి ఉదయము పత్రికలు తెరవగానే ఆకాశాన్ని అంటుతున్న అవినీతి సంఘటనలు గురించి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నల ఆత్మ హత్యలు, శరీర అవయవాలు (కిడ్నీలు) అమ్మకం గురించి నేత కార్మికుల ఆత్మ హత్యలు, మహిళలపై అత్యాచారాలు, పోలీసుకస్టడీ చావులు మనకు ప్రతిదినము ప్రత్యక్షమౌతున్న వార్తలు. రైతులు పండించిన ధాన్యము కొనేవారు లేరు. గరిష్ట ధరలు కాకున్నా కనీస ధరలకు కూడ కొనేవారు లేరు.

భూమిపంపకం జరగాలి

వెస్ట్ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తప్ప భూ సంస్కరణ చట్టాలను చిత్తశుద్ధితో అమలు పర్చలేదు. బంజరుభూముల పంపకము సరిగా జరగలేదు. మన రాష్ట్రంలో 1975 భూసీలింగు చట్టప్రకారము 16 లక్షల ఎకరాల మిగులు భూమి తేలింది. ప్రభుత్వము 6 లక్షల భూమిని పంచానని చెప్పింది. కాని పేదల స్వాధీనం క్రింద ఉన్న భూమి 2 లక్షలు మాత్రమే. నేటికీ 6 శాతం భూస్వాముల చేతిలో 30 శాతం భూమి ఉన్నట్లు రికార్డులు చెప్పుచున్నాయి. భూసంస్కరణలు సక్రమంగా, సంపూర్తిగా జరిపించి భూసామ్యవిధానాన్ని పూర్తిగా రద్దుచేస్తే 64 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచటానికి లభ్యమౌతుంది. బంజరుభూమి 1 కోటి 50 లక్షల ఎకరాలు ఉన్నది. ఇందులో కోటి ఎకరాల బంజరు భూమి పేదలకు పంచడానికి లభ్యమౌతుంది. మిగులు భూమి 64 లక్షలు, బంజరు 1 కోటి మొత్తము 1 కోటి 64 లక్షల ఎకరాలు పేదలకు పంచటానికి లభ్యమౌతుంది. మన రాష్ట్రంలో శ్రామిక జనాభా 3 కోట్లు. వారిలో 1 కోటి 20 లక్షలు వ్యవసాయ కార్మికులు. దాదాపు 60 లక్షల కుటుంబాలు (ఇద్దరు ఒక కుటుంబం) వీరందరికీ అందుబాటులో ఉన్న 1 కోటి 64 లక్షల ఎకరాల భూమి పంచితే కుటుంబానికి 2 1/2 ఎకరాల భూమి వస్తుంది. కాన భూసంస్కరణలు, కౌలుదార్ల రక్షణ తక్షణ కర్తవ్యము.

చిన్నకమతాల సామర్థ్యం

అమర్త్యసేన్, బి.ఆర్. సాయినీ, సి.హెచ్. హనుమంతరావు మొదలగు ఆర్థికవేత్తల అంచనా ప్రకారము చిన్న కమతాల్లోనే దిగుబడులు ఎక్కువని తేల్చారు. దానికి వారు చూపిన కారణాలు : చిన్న రైతులు ఉత్పాదకాలను సమర్థవంతంగా ఉపయోగిస్తారు. మెరుగైన నిర్వహణ, సాంద్ర వ్యవసాయం, ఎక్కువ శ్రమ మరియు శ్రమేతర ఉత్పాదకాలను ఉపయోగించటం, నీటి వనరులను బాగా ఉపయోగించుకొని ఎక్కువ రాబడి వచ్చే పంటలను పండించటం. ధర్మనారాయణ అధ్యయనములో మనదేశంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్టులో అమ్మకం చేయబడిన మిగులు విలువ ఇతర కమతాలకన్నా చిన్న కమతాలలోనే ఎక్కువ అంటే 560 కోట్లుగా ఉంది. దాని శాతం 26.0 ఉన్నది. ఇది మన వ్యవసాయంలో చిన్న కమతాల ప్రాముఖ్యతను తెలుపుతుంది. తైవాను, దక్షిణకొరియా, చైనా, జపానులలో చిన్నకమతాలే అధిక దిగుబడిని సాధించాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలుజరపాలనుకుంటున్న కార్పోరేషన్, కాంట్రాక్టు విధానము, కుప్పంలో ప్రారంభించిన ఇజ్రాయిలీ వ్యవసాయ విధానాల వల్ల రైతాంగము పెద్దదెబ్బ తింటుంది. కోట్లాదిగా ఉన్న చిన్నరైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధిని కోల్పోయే ప్రమాదమున్నది. వ్యవసాయరంగం ప్రైవేటు వ్యాపార సంస్థలకు ధారాదత్తము చేయబడుతుంది. ఈ క్రొత్త విధానము వల్ల ప్రయోజనం పొందేది వాళ్ళు మాత్రమే. ఈ విధాన ప్రతిపాదనను ప్రభుత్వము విరమించుకొనేటట్లు చేయాల్సిన బాధ్యత రైతుకూలీ సంఘాలపైన ఉన్నది. సన్నకారు రైతులకు కావలసిన ఉత్పాదకాలు పరపతి విస్తరణ మార్కెటింగు సదుపాయాలు, గిట్టుబాటుధరలు అందేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వముపైన ఉన్నది. కాని మన ప్రభుత్వము ఈ బాధ్యతల నుండి వైదొలగి గుత్తసంస్థలకు అప్పగించాలనుకుంటున్నది. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్ స్టాటిస్టిక్స్ ఏ.పి. 1990-91లో రాష్ట్రంలో మొత్తం 92,90,000 కమతాలు ఉన్నాయి. 52,11,000 సన్నకారు కమతాలు (0-1), 19,72,000 (1-2) చిన్నకమతాలు ఉన్నాయి. ఈ రెండు కలిపి మొత్తం కమతాలు 77 శాతం. వీటి సాగుబడి 36 శాతం. పెద్ద కమతాల సంఖ్య 1,18,000 అంటే వాటి విస్తీర్ణం 12.76 శాతం.

వ్యవసాయరంగంపై కేంద్ర బడ్జెటు ప్రభావం

ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రబడ్జెట్ యాంటిఫార్మర్ అండ్ యాంటి లేబర్ (రైతులకు వ్యతిరేకం-కార్మికులకు వ్యతిరేకం). కేంద్ర బడ్జెట్‌లో అత్యంత ప్రమాదకర అంశం ప్రజాపంపిణీ వ్యవస్థను కుప్పకూల్చడం ఒకవైపు, రెండోవైపు రైతులకు కనీస మద్దతుధర లభించే వ్యవస్థను తొలగించుటకు నిర్ణయించడము. ఈ నిర్ణయాలు రాష్ట్రాలపైనా, దేశప్రజలపైనా తీవ్రప్రభావము చూపుతాయి. వ్యవసాయ రంగం సంక్షోభము నెదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి నిర్ణయాలు చాలా ప్రమాదకరమైనవి. "కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న సరళీకరణ విధానాల ఫలితంగా ద్రవ్యసంక్షోభం నెలకొంది. దానికి పరిష్కారం సరళీకరణ ప్రయోగాన్ని వెనక్కినెట్టడమే. కాని అదిచేయకుండా పేద ప్రజలపై దాడిచేసి ద్రవ్య సంక్షోభం నుండి బయటపడాలని ప్రభుత్వం చూస్తున్నదని" ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ చెప్పారు. వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న 20 కోట్ల మంది రైతులు వ్యవసాయ కూలీలు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కాకపోయినా కనీస మద్దతు ధర కూడా దొరకని దుర్గతిలో రైతాంగము అల్లాడిపోతున్నది. గిట్టుబాటుధరలు నిర్ణయించకపోగా రైతుల వద్ద పేరుకుపోయిన ధాన్యాన్ని తరలించడంలో కూడా విఫల మయినాయి. ఈ వైఫల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందవేసుకొని ఒకరిపై ఒకరు నెట్టివేస్తున్నారు. 1990 ఏప్రిల్‌లోనే కేంద్ర ప్రభుత్వానికి వరల్డ్‌బ్యాంక్ సమర్పించిన నివేదికలో (కంట్రీ డాక్యుమెంట్ వాల్యూం-2) ఎఫ్.సి.ఐ.ను క్రమేణా ధాన్య సేకరణ, రవాణా, పంపిణీ రంగాల నుండి తొలగించి, రద్దుచేసి ప్రైవేటు రంగానికి అప్పచెప్పాలని ఆదేశించింది. అప్పటి పి.వి. నరసింహారావు ప్రభుత్వం సాహసించలేనప్పటికీ 9 సం॥ తర్వాత ఎన్‌డిఏ- బిజెపి ప్రభుత్వం అమలు పర్చబోతోంది. దీనికి మన రాష్ట్ర ప్రభుత్వము వత్తాసు ఇస్తున్నది. గోధుమ, బియ్యం ప్రొక్యూరు మెంటుకు విదేశీ పెట్టుబడులతో సహా ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించాలని ఎన్‌డిఏ ఆహారమంత్రిత్వశాఖ స్థాయీసంఘం సిఫార్సు చేసింది. మన ఇంజనీర్లను ప్రక్కన పెట్టి ఆస్ట్రేలియా సంస్థతో గోడౌన్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకొంది.

వరల్డ్ బ్యాంక్, ఐ.ఎం.యఫ్ సంస్థలు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల మూలంగా ప్రపంచంలో మరికొన్ని దేశాల వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఈ రెండు కాబూలీవాలా సంస్థలకు సుమారు 22 సం॥ల పాటు వైస్ ప్రెసిడెంట్ హోదాలో సేవలందించిన డాక్టర్ డానిష్‌బుద్ తన అనుభవాలు వివరిస్తూ 'మన భాగోతం ఇకచాలు ఇక చాలు' అని (ఎనఫ్ ఈజ్ ఎనఫ్) ఒక సుదీర్ఘ లేఖను నిన్నటి వరకు ఐ.ఎం.ఎఫ్. అధినేతగా ఉన్న కామ్‌డేక్‌సెస్సుకు రాసి దానినే రాజీనామా పత్రంగా భావించమన్నారు.

"ప్రపంచదేశాల్లో మన ఆర్థిక సంస్కరణల పేరుతో చేసిన పనులతో మన చేతులు పాపపంకిలమయినాయి. రుణాల పేరుతో అక్కడి ప్రజల మూల్గులను పీల్చిపిప్పిచేసి రక్తసిక్తమైన ఈ చేతులు కడుక్కోటానికి ప్రపంచంలో ఉన్న సబ్బులన్నీ చాలవ"ని ఆవేదన వ్యక్తంచేసారు మహానుభావులు డాక్టర్ డానిష్‌బుద్.

పై మాటలు అన్నది కానూ సన్యాల్‌కాదు, బి.డి. శర్మ కాదు, బి.వి. రాఘవులుగాదు, ఎస్. సుధాకరరెడ్డి గాదు. విజయకుమార్‌గాదు. స్వయానా 22 ఏండ్లు వైస్‌ప్రెసిడెంట్‌గా చేసిన డాక్టర్ డానిష్ బుద్:.


క్రొత్త ఎగ్జిమ్‌పాలసీ

క్వాంటిటేటివ్ రిస్ట్రిక్షన్స్ ఎత్తివేసి (1429) విదేశీ వస్తువుల దిగుమతులకు తలుపులు బార్లగా తెరిచారు. వ్యవసాయ ముడిసరుకులపై 100 శాతం, శుద్ధిచేసిన ఆహారపదార్థాలపైన 150 శాతం, వంటనూనె దిగుమతులపై 300 శాతం గరిష్ట సుంకాలు విధించుటకు ప్రపంచవాణిజ్యసంస్థ అవకాశమిచ్చినా మన ప్రభుత్వము చాలా తక్కువ శాతము దిగుమతి సుంకాలు విధించింది. కొబ్బరి, టీ మొదలగువాటిపై 75 శాతం, వంటనూనె 75 శాతం, రిఫైండ్ ఆయిల్ 65 శాతం విధించారు. జపానులో బియ్యం దిగుమతిపై సుంకం 1000 శాతం. ఎగుమతులు ఎక్కువ చేస్తామంటు న్నారు. ప్రపంచవాణిజ్య వాటాలో ఇండియా వాటా 0.4-0.5 శాతం మాత్రమే. వాణిజ్యాన్ని

(మిగతా 7వ పేజీలో)

మరో వీరోచిత రైతాంగ పోరాటానికి పూనిక వహించాలి

నక్సలబరీ ఉద్యమనేత కా॥ కానూసన్యాల్ ప్రారంభోపన్యాసం



మొదటగా మహాసభ ప్రతినిధులందరికీ పశ్చిమబెంగాల్ సంగ్రామి కిసాన్‌సభ తరపున, తేయాకు తోటల కార్మికసంఘం తరుపున విప్లవాభినందనలు తెలియజేస్తున్నాను. ఈ మహాసభకు నన్ను ముఖ్యఅతిధిగా పిలవటం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నా ఆరోగ్యం బాగాలేకున్నా, గొప్ప పోరాట సాంప్రదాయంగల ఆంధ్ర రైతాంగ సభకు ఆహ్వానించటం వల్ల నేర్చుకోవచ్చునని వచ్చాను. కనుక నేను క్లుప్తంగా మాట్లాడుతాను.

దేశం నేడు అతిక్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్నది. దశాబ్దం క్రితం కాంగ్రెస్ పార్టీ నెహ్రూ విధానాలను వదలివేసి, నూతన ఆర్థిక విధానాలను చేపట్టింది. పి.వి.నరసింహా రావు ప్రభుత్వం గాట్ ఒప్పందంపై సంతకం చేసి ప్రపంచ వాణిజ్యనంస్థలో చేరింది. ప్రపంచబ్యాంకు ఆదేశాలను నూతన ఆర్థిక విధానాల పేరిట అమలుజరిపింది. ఆనాడు బి.జె.పి. వీటిని విమర్శించింది. 'స్వదేశీ' నినాదాన్ని ముందుకు తెచ్చింది. కాంగ్రెస్ ఓటమితో 24 పార్టీలతో కలసి ఎన్.డి.ఎను ఏర్పరచి అధికారానికి ఎగబ్రాకిన బిజెపి తన ముసుగును తొలగించుకొంది. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన నూతన ఆర్థికవిధానాలను కొనసాగించటమేకాకుండా, సంస్కరణల రెండవదశ పేరుతో కాంగ్రెస్ కూడా ధైర్యం చేయని పనులనూ చేస్తున్నది.

నష్టాలపాలైన ప్రభుత్వరంగ సంస్థలను మాత్రమే ప్రైవేటీకరిస్తామన్న బిజెపి లాభాలలో నడుస్తున్న 5000 కోట్ల రూ॥ల విలువైన ఆస్తులున్న బాల్కోను 510 కోట్ల రూ॥కు స్టెరిలైట్ కంపెనీకి అమ్మివేసింది. ముందుకు పోవాలంటే రెండుకాళ్ళమీద నడవాలి. పారిశ్రామికరంగం కుడికాలు వంటిది. దీనిని ప్రభుత్వం నరికివేస్తున్నది. దేశప్రగతి నడకను ఆపదల్చుకున్నది. ఎడమకాలు వంటి వ్యవసాయ రంగానికి రక్షణగా వున్న చట్టాలనూ, విధానాలనూ ఆనవాలు లేకుండా చేయటానికి కృషిచేస్తున్నారు. రైతాంగాన్ని సామ్రాజ్యవాద పులికి ఆహారంగా వేయదలచు కున్నారు. అనేక రాష్ట్రాలలో రైతాంగం దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. అది ప్రభుత్వ విధానాల ఫలితమే.

పశ్చిమబెంగాల్‌లో రైతుల ఆత్మహత్యలు మరోరూపంలో వున్నాయి. ప్రభుత్వం తేయాకు తోటల పెంపకాన్ని ప్రోత్సహించింది. రైతుల భూములన్నీ తేయాకుతోటలతో నింపారు. ఇప్పుడు ధరలు, రాబడి లేక అనేక యిడుములు పడుతున్నారు. ఆత్మహత్యల ఆలోచనలో రైతాంగం పడుతున్నారు.

పాలకులు అజెండా నుండి తొలగించిన భూసమస్యను గురించి ఈ మహాసభ పోరాడాలి. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు విదేశీ దిగుమతులవల్ల భారత ప్రజల జీవితాలు ధ్వంసం కాబోతున్నాయి. సామ్రాజ్యవాద దేశాలు, ముఖ్యంగా అమెరికా మన విధానాలను శాసిస్తున్నది.

తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఎన్టీరామారావు తెలుగు గౌరవాన్ని దశదిశలా వ్యాపింపచేస్తామన్నారు. ఆదే పార్టీ నేడు హైటెక్ పేరుతో రాష్ట్రాన్ని సామ్రాజ్యవాదులకు అమ్మివేస్తున్నారు. ఇదే పరిస్థితి అన్ని రాష్ట్రాలలోనూ వున్నది.


పాలకవర్గాలు మనదేశ ప్రజల సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారు. దేశశ్రమజీవులందరికీ ఒకేఒక్కప్రశ్న ఎదురౌతున్నది. ఈ దేశం మనదేనా? ఈ దేశ వనరులు మనకే చెందాలా లేదా? ఈ ప్రశ్నకు సమాధానాన్ని వారు ఆలోచిస్తున్నారు. చిన్న తరహా పరిశ్రమలు నాశనమౌతున్నాయి. మూతపడుతున్నాయి. ఫలితంగా చిన్న పారిశ్రామికులు కూడా వీడితులలోకి చేరుతున్నారు. ఈ మహాసభ ఈ సమస్యను కూడా చర్చించి తగిన నినాదాలు చేపట్టాలి.

సార్వభౌమత్వాన్ని సాధించటానికి ఆంధ్ర రైతాంగం పోరాటమార్గాన సాగుతున్నది. ఇతర రాష్ట్రాల శ్రామికులు ఈ అనుభవాన్ని తీసుకుని ముందుకుసాగుతారు. బిజెపి పాలన సాగుతున్నప్పుడు కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తున్నట్లు కన్పిస్తుంది. అయితే పార్లమెంటులో ఇవే చట్టాల ఆచరణకు దోహదపడుతుంది. వీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో అవేచట్టాలు, ఆచరణ ఉంది. తెహల్కా విషయంలో కాంగ్రెస్ చేస్తున్న విమర్శ సరైనదే. అయితే భోఫోర్సునూ జలాంతర్గామి కొనుగోలు కుంభకోణాలను మరచిపోగలమా?

భారత శ్రమజీవులు వీటిని అర్థం చేసుకుని పోరాటాలలోకి దిగాలి. వీరోచిత తెలంగాణా రైతాంగ పోరాటం నడిపిన ఆంధ్ర రైతాంగం ఇంకా అనేక తెలంగాణా పోరాటాలను నిర్మిస్తారని ఆశిస్తున్నాను. నా అభిప్రాయాలను మీ ముందుంచాను. తప్పులుంటే విమర్శిస్తారని ఆశిస్తున్నాను.

హామారా గావ్ హామారా రాజ్ నినాదంతో పోరాడండి!

భారత్‌జన్ ఆందోళన్ బి.డి. శర్మ పిలుపు



భారత్‌జన్ ఆందోళన్ తరపున అభినందనలు. మధ్యప్రదేశ్‌లోని బార్లీ ప్రాంతంలో అడవి మీద హక్కుకోసం పోరాడుతున్న గిరిజనుల మీద కాల్పులు జరిపి 11 మందిని ప్రభుత్వం చంపింది. వారికి మా సానుభూతినీ, మద్దతునూ నేను కోరుతున్నాను.

ఒక విద్యావేత్త, ఒక రాజకీయవేత్త వ్యవసాయరంగమెదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. అధ్యక్షులు మరోసారి స్వాతంత్ర్యం కోసం పోరాడాలన్నారు. ఇక్కడ మనం ఒకటి స్పష్టం చేయాలి. ఈరోజు మన పాలకులు మనవాళ్లు కాదు. నయా సామ్రాజ్యవాదుల ఏజంట్లు. ఈ పాలకుల లక్ష్యం ఒక్కటే. దేశాన్ని దోచుకోవడం, సామ్రాజ్యవాదులకు తాకట్టుపెట్టడం. దీనికి వారి విధానం ఒక్కటే పేద ప్రజలను విడగొట్టి మోసగించడం.

రైతాంగాన్ని దోచుకున్న సొమ్ముని పెట్టుబడిగా పరిశ్రమలకిచ్చారు. కానీ ప్రభుత్వం దుష్ప్రచారం సాగిస్తున్నది. ప్రభుత్వం నుండి రైతాంగం అన్నీ ఉచితంగా పొందుతున్నారని. ఇది పెద్ద మోసం. కేంద్రం 100 రూ॥లిస్తే గ్రామాలకు 15 రూ॥లే చేరుతున్నాయని రాజీవ్‌గాంధీ అన్నారు. నిజమే! అయితే అసలు ప్రశ్న వందరూపాయలు ఎక్కడివని, రైతులు పేదల నుండి వెయ్యి రూ॥లు పిండి, 900 వాడుకుని, 100 ఇస్తే 15 రూ॥ చేరుతున్నది. స్వాతంత్ర్యం పొందేనాటికి 70 శాతం జనాభా జాతీయాదాయంలో 60 శాతాన్ని పొందేది. నేడు 80 శాతం జానాభాకు 25 శాతం మాత్రమే చేరుతున్నది.

ఎన్.టి.ఎన్.సి. కమిషనర్‌గా, ఒక యూనివర్శిటి వైస్ ఛాన్సరల్‌గా పనిచేశాను. వ్యవసాయ కూలీల శ్రమను నైపుణ్యంలేని శ్రమగా నిర్వచిస్తున్నారు. ఇది పచ్చిమోసం. దీన్ని నేను అనేక వేదికల్లో ప్రశ్నించాను. అంతా తల్లక్రిందులు చేసే ప్రశ్నలడుగుతావే మిటన్నారు. గాంధీజీ ఒక మాటన్నారు. ఒక కూలీకన్నా లాయరుకు ఎక్కువ ఆదాయం ఎందుకుండాలని అడిగారు. నేను దేశం నలుమూలలా పర్యటించాను. అన్ని చోట్లా రైతులను అడిగాను. వారి రోజువారీ ఆదాయమెంత అని. 20 రూ॥ మించటం లేదని చెప్పారు. ఇదిగో ఈ వాటర్ బాటిల్ ఖరీదు 15 రూ॥లు. ఒక కలెక్టరు రోజు జీతం 2000. ఇంతతేడా ఎందుకు? దీనిని సమర్థించు కొనటానికే ఈ రైతాంగానిది నైపుణ్యం లేని శ్రమ అంటున్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంనాటికి పేదరికం తీవ్రంగా పెరిగింది. గ్రీన్ రివల్యూషన్ పేరుతో రైతాంగానికి ఆశపెట్టి మోసగించారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల వ్యాపారం పెంచుకున్నారు. సబ్సిడీలకి, బ్యాంకులకీ రైతు బానిసయ్యాడు. ఈ బుణ భారం గురించి రేపు వివరంగా మాట్లాడతాను.

బాల్కో అమ్మివేతగురించి మాట్లాడుతూ కానూ సన్యాల్‌గారు దీని విలువ 5 వేల కోట్లన్నారు. అది గిరిజన ప్రాంతంలో వుంది. కనుక నా అంచనాలో దాని విలువ 10వేల కోట్లకు తగ్గదు. మన శ్రమతో నిర్మించిన ప్రభుత్వరంగ పరిశ్రమలను కారుచౌకగా అమ్మివేస్తున్నారు. దీనితోపాటుగా దేశ సహజవనరులను కూడా ధారాదత్తం చేస్తున్నారు. దీనికోసం గిరిజనుల జీవితాలను నాశనం చేస్తున్నారు. గిరిజనులు ఒకటే అడుగుతున్నారు. భగవంతుడు సృష్టించిన భూమికీ, భగవంతుని బిడ్డలమైన మాకూ మధ్య ఈ ప్రభుత్వం ఎక్కడి నుండి వచ్చిందని అడుగుతున్నారు.

కనుకనే వారు ఈ భూమి మాదని చెబుతున్నారు. గ్రామసభదే అంతిమ నిర్ణయాధికారమంటున్నారు. హామారాగావ్ హమారా రాజ్ అంటూ నినదిస్తున్నారు. ఈ నినాదంతో పోరాటాన్ని ఉద్యమాన్ని సాగించినప్పుడే రైతాంగానికి దోపిడీ నుండి విముక్తి దొరుకుతుంది. ఆ పోరాట మార్గంలో మీరు సాగాలని కోరుకుంటున్నానంటూ తన సందేశాన్ని ముగించారు.

అరుణ పతాకమా

మృతవీరుల త్యాగ ఫలితమే
నీ వర్ణం ఎరుపయ్యింది
నీ రెపరెపలు వీక్షిస్తుంటే
మా రక్తం ఉప్పొంగింది... మా రక్తం ఉప్పొంగింది
ఓ అరుణ పతాకమా! చేగొనుమా రెడ్ శాల్యూట్!
శ్రమజీవుల కేతనమా-నీకిదిగో రెడ్ శాల్యూట్!
ఏనాడో మానవీయులు-నిను చేతను బట్టారూ
సర్వస్వం త్యాగం చేస్తూ -మాకై నిలబెట్టారూ-మాకై నిలబెట్టారూ
నీలో వున్నది సుత్తీ- అది కార్మికులకు నవీన శక్తీ
కలిసున్నది నీలో కొడవలి-సంఘటిత రైతు జనావళి-సంఘటిత రైతు జనావళి
.....
ఏ ఆశయ సిద్ధికోసమై-తమ రక్తం చిందించారో
తుది ఆశలు మాపై నిలిపీ- మా చేతికి అందించారో- మా చేతికి అందించారో
మృతవీరుల త్యాగ ఫలితమే-నీ వర్ణం ఎరుపయ్యింది
నీ రెపరెపలను వీక్షిస్తుంటే- మా రక్తం ఉప్పొంగింది- మా రక్తం ఉప్పొంగింది
నీ లక్ష్యం తీరేదాక- తుది గమ్యం చేరేదాక
కొన ఊపిరి ఆడే వరకు-విడువబోము నిన్నెన్నటికి-విడవబోము నిన్నెన్నటికి ★

సాహార్ద సందేశాలు

"ఐక్య కార్యాచరణను ముందుకు తీసుకుపోదాం"

కా॥ భూమిరెడ్డి నరసింహారెడ్డి

(రైతుసంఘం నాయకులు)

రైతుకూలీ సంఘం మహాసభలు నాకు తెలియజేసేదేమంటే నాటి విప్లవదీక్ష సజావుగా వుందని. కొన్ని ఆరోగ్యసమస్యల వల్ల లేటుగా వచ్చాను. తెలంగాణా పోరాటవెలుగులో మన కర్తవ్యాల సాధనకు మనం పూనుకోవాలి. ఆ పోరాటంలో నిజాం ప్రభుత్వాన్ని అణచడానికి నెహ్రూ సైన్యానికి 5 రోజులు పడితే మన పోరాటాన్ని ఎదుర్కోటానికి 5 సంవత్సరాలు పట్టింది. ఆనాడు భూమి సమస్యపై పోరాటం నడిచింది. 10 లక్షల ఎకరాల భూమి పంచి మూడువేల గ్రామాల్లో గ్రామరాజ్యాలను ఏర్పాటుచేసి, భూస్వాములను కూల్చాం. ఆ సామాజిక న్యాయం ఈనాడు ధ్వంసం అయింది. పంచాయితీరాజ్యాలు డబ్బుకు అమ్ముడుపోయాయి. పంచిన భూమిని తిరిగి భూస్వాములకు అప్పజెప్పారు. ఏ కులం వారైనా ఆరోజు అధ్యక్షులయ్యారు. కానీ ఈ రోజు అధ్యక్షులు డబ్బు చేతిలో కీలుబొమ్మలయ్యారు. అసెంబ్లీ సీటును సినిమా వాళ్లకు అమ్ముతున్నాడు చంద్రబాబు. బూటకపు ఎన్‌కౌంటర్లలో అనేకమంది వీరులని హతమార్చుతున్నాడు. ఇంతడబ్బులు పెట్టి పెట్టుబడి రాజ్యాన్ని ఏర్పాటుచేసినా విప్లవశక్తులు గర్జిస్తున్నాయి. వీటిని అణచడానికి బూటకపు ఎన్‌కౌంటర్లు ప్రయోగిస్తున్నాడు. కాని అది అసాధ్యం. ఆ చైతన్యం అణగలేదు. చంద్రబాబు బూటకపు ఎన్‌కౌంటర్లుకాక ఉద్యమాలపై కాల్పులు జరిపి కూడా కార్య కర్తలని చంపుతున్నాడు. దీనికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమం అనేక విషయాలని స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచబ్యాంకు, ప్రపంచవాణిజ్య సంస్థలకు మన వ్యవసాయాన్ని తాకట్టుపెట్టారు. ఫలితంగా దిగుమతి అయ్యేవస్తువులపై ఆంక్షలు రద్దుచేశారు. వీటి ఫలితంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అధిక పెట్టుబడులు పెట్టి అప్పులపాలైపోయే బదులు వ్యవసాయాన్ని మానుకోవడమే మంచిదని భావిస్తున్నారు.

క్రాప్ హాలిడేతో కూలీలకు పని, ఉపాధి దూరం చేశాడు. డబ్బులతో భూస్వాములు ఈ రాజ్యాన్ని నిలబెట్టుకోలేరు. అనేక రైతుకూలీ సంఘాలు దృఢమైన విప్లవదీక్షతో పని చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్లలో మరణించిన అమరుల రక్తపుబొట్లు ఆరని అగ్నిజ్వాలలు కాగలవు. ఈ వ్యవస్థ అంతం చూసాకనే అవి ఆరిపోతాయి. ఈ సందర్భంగా చంద్రబాబు విధానాలకు వ్యతిరేకంగా 9 వామపక్షాలు ఐక్యమయ్యారు. వీరి దారుల్లో తేడాలున్నా ఆచరణలో తేడాలున్నా ఈనాటి ప్రభుత్వాలకు అందరూ వ్యతిరేకమే. ఈ అవకాశం తీసుకొని వామపక్ష ఐక్యవేదిక ఏర్పాటుచేసుకోవాలి. కమ్యూనిస్టు ఉద్యమశక్తి మరింత విస్తృతమై ఈ రాజ్యాన్ని పడగొట్టగలదు. భూమి, భుక్తి, విముక్తికోసం సాగిన తెలంగాణా సాయుధ పోరాటం ఈ స్ఫూర్తిని ఇవ్వగలదు. ✪

తెలంగాణా పోరాట పాటలు

ఇదేనండి ఇదేనండి ఎర్రెర్రని తెలంగాణ
కమ్యూనిస్టు గుండెకాయ కష్టజీవి కలలకోన
చల్లబడదు చల్లబడదు తెలంగాణ విప్లవాగ్ని
మళ్ళీ చెలరేగుతుంది ఆగకుండ పోరుతుంది
వక్సల్బరీ అడుగులోన అడుగువేసి వడుస్తుంది
వాటి తెలంగాణ పోరు బాటలోనే వడుస్తుంది

పెరుగుతున్న సామ్రాజ్యవాద...

(4వ పేజీ తరువాయి)

6 నుండి 11 బహుళజాతి గుత్తసంస్థలు అదుపు చేస్తున్నాయి. సంపన్నదేశాలు మన ఎగుమతులకు ఎక్కడ స్థానం కల్పిస్తాయి? అమెరికా, యూరపు దేశాలు మన ఎగ్జిమ్ పాలసీని మెచ్చుకొన్నాయని వార్తాపత్రికలలో వచ్చింది. దీన్నిబట్టి అభివృద్ధి చెందిన దేశాలకు దాసోహమయ్యామని తెలుస్తుంది. అమెరికా, జపాను దేశాలు కోట్లాది డాలర్లు వ్యవసాయ సబ్సిడీలు ఇస్తున్నాయి. మన సబ్సిడీలు తగ్గించాలని, క్రమేపి తీసివేయాలని మనపై వరల్డ్ బ్యాంక్ (ప్రపంచబ్యాంకు), ఐ.ఎం.యఫ్. వత్తిడి తెస్తున్నాయి. రాష్ట్రాలను సంప్రదించకుండా కాంగ్రెసు ప్రభుత్వము గాట్ ఒప్పందంపై సంతకాలు చేసిందని బిజెపి ప్రభుత్వము నిందించుతుంది. వాళ్ళు చేసిన నిర్వాకం ఏమిటి?

వరల్డ్ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్. డబ్ల్యు.టి.ఓ. మన ఆర్థిక సార్వభౌమత్వాన్ని అమెరికా సామ్రాజ్యవాదులకు తాకట్టుపెట్టినవి. పై మూడు సంస్థల అప్రజాస్వామిక విధానాలను ఎదుర్కోవలసిన బాధ్యత రైతుకూలీ సంఘాల పైన ఉన్నది. చైనా కూడ వరల్డ్‌బ్యాంక్, ఐ.యం.యఫ్ రుణాలు తీసుకొన్నప్పుడు వాళ్ళు షరతులకు లొంగికాదు. డబ్ల్యు.టి.ఓలో కూడ ఇంత వరకూ చేరలేదు. కొన్ని నియమాలు పెట్టి ఇప్పుడు చేరాలనుకొంటున్నది.

సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలాంటి రెండవ మహాఉద్యమము తీసుకురావలసిన బాధ్యత ప్రజాసంఘాల మీద ఉన్నది. మన రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవసాయ విధానాన్ని, ఉన్నత విద్య ప్రైవేటీకరణను ఎదుర్కొనవలసిన అవశ్యకత ఉంది. శాశ్వత కరువు నివారణకోసం, వరదలు అరికట్టడానికి, భూసంస్కరణల అమలుకు, బంజరుభూముల పంపకము, సాగునీరు, రక్షిత త్రాగునీరు సాధించడానికి సమైక్య ఉద్యమాలు నిర్మించాలి. "ఐక్యంగా వుంటే నిలబడతావు", "చీలిపోతే పడిపోతావు" (యునైటెడ్ యు స్టాండ్, డివైడెడ్ యు ఫాల్). రేయింబవళ్ళు శ్రమించి ఏర్పాట్లుగావించిన కార్యకర్తలకు నా అభివందనలు. దాతలకు నా కృతజ్ఞతాభివందనలు. తప్పులుంటే క్షమించండి. ✪



కా॥ దేవతోటి నాగయ్య

గ్రామీణ పేదల సంఘం

"డబ్ల్యు.టి.ఓ. - వరల్డు బ్యాంక్ నిబంధనలను మన దేశంలో అమలు జరుపు తున్నందుకు అప్పులు ఇస్తున్నారు. పాలం పనులు, గ్రామాల్లో చిన్న వనులకు కూడా యంత్రాల వినియోగం పెరిగింది. వ్యవసాయ కూలీల జీవనం దుర్భరమైంది. రాబోయే విపత్తును ఎదుర్కోవటానికి అనుభవాల ప్రాతిపదికగా తప్పులను పరస్పరం సరిదిద్దుకుంటూ ఐక్యభూపోరాటాలకు సమాయత్తం కావాలని" కా॥ నాగయ్య పిలుపునిచ్చారు.



కా॥ పి. రాజారావు

ఏపిసియల్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షులు


"వ్యవసాయాన్ని పరిశ్రమగా మార్చేస్తున్నారు. మొత్తం భూముల్ని కొన్ని కంపెనీలు కైవసం చేసుకున్న తర్వాత, ఇప్పటి కూలీ కూడా దొరకని సరిస్థితి ఏర్పడుతుంది. ఈ వరిస్థితికి వ్యతిరేకంగా ముందుకు రావాలి. సంఘటిత నేరాల నిరోధక చట్టం దుర్మార్గమైనది. సమావేశం జరుపు కోవటానికి కూడా కనీస హక్కులేని పరిస్థితి ఏర్పడింది. రైతుకూలీ ప్రజలు చేసే పోరాటాలకు అండదండగా నిలుస్తామని చెప్తూ" కా॥పి. రాజారావు తన సందేశం ముగించారు.



కా॥ సి. భాస్కరరావు

ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

"ఈ దేశంలో కూలీ దొరకటం లేదు. చదువులేదు. పరిశోధన లేదు. అడుక్కోవటానికి కూడా గతిలేదు. ఈ దేశ ప్రజలకు చాలా పోరాటాలు చేసిన చరిత్ర వుంది. ప్రజలు అడుక్కోవటానికి సిద్ధంగా లేరు. ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నారు. ప్రజల గుండె చేవ చూసీ పాలకులు వెనక్కి తగ్గుతారు. మట్టిమీద ప్రమాణం చేసి ప్రజలు పోరాడుతున్నారు. బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో ప్రభుత్వం అనేక మందిని కాల్చి చంపుతున్నది. పోలీసు వ్యవస్థ దుర్మార్గమైనది. ప్రజలకు వ్యతిరేకమైనది. వీటికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాలని' ' పిలుపునిస్తూ కా॥ భాస్కరరావు తమ సందేశాన్నిచ్చారు.




కా॥ ఓంకార్

ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్,
ఏంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి

"ఒక ప్రత్యేక చారిత్రక ఘట్టంలో రైతుకూలీ సంఘం మహాసభ జరుగుతున్నది. ఏ సమస్యకు వ్యతిరేకంగా పోరాటం ఎక్కుబెట్టినా అది ప్రపంచ బ్యాంకుకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటమే ప్రధానమౌతుంది. ఎస్.సి, ఎస్టీ, బి.సి లందరూ తాము చేసే పోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఎక్కుబెట్టాలి. అన్నిరంగాల ప్రజలను ఐక్యపరచి ఐక్య ఉద్యమాలను పెంపొందించవలసిన సమయం వచ్చిందని" కా॥ ఓంకార్ తమ సందేశాన్నిచ్చారు.

కా॥ కొల్లి నాగేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి



"ఈనాటి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. విత్తనాలను తయారు చేసుకోనీయకుండా, బట్టలను నేయనీయకుండా, బహుళజాతి కంపెనీలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాయి. 10 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి 90 వేల టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. డబ్ల్యు.టి.ఓ విధానాలు రైతులను ఆత్మహత్యల వైపు నెడుతున్నాయి. చంద్రబాబు, బిజెపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మనకు కొన్ని భేదాభిప్రాయాలున్నా ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరుతూ" కా॥ నాగేశ్వరరావుగారు తన సందేశం ముగించారు.

కా॥ రషీద్

ఏఐకెకెఎంఎస్ రాష్ట్ర నాయకులు

పంపిన సందేశం చదివి విన్పించారు. అందులో "దీర్ఘకాల రైతు, కూలీ సమస్యలను పరిష్కరించుకోవటానికి కావలసిన ఐక్యపోరాట విధానాలు, నినాదాలను మహాసభ రూపొందించు కోవాలని" ఆకాంక్షించారు.

అడవి తల్లికి దండాలు

రండి రండి రండోయన్న - రండీ రండీ రండోయక్క ॥రం॥
మన కష్టం దోచేటోణ్ణి - ఎదురించుటకు రండోరన్న
ఎర్రజెండ కిందనో - ఏకమైపోదమో
మన బతుకులు బాగు కొరకు - పోరు బాటనే పోదామన్నా
రేలరేలా రేలరేలా రేలరేలా రేలారే ॥రేల॥ ॥అడవి॥

కా॥ ముక్కు శంకరయ్య

ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



తమ సందేశంలో "ఈ సభ జయప్రదం కావాలని కోరు తున్నాను. ఆచరణలో ముందుకెళ్ళే విధంగా సరైన విధానాలను రూపొందించుకుంటారని ఆశిస్తాను. పాలకవర్గాల మధ్య విబేధాలున్నప్పటికీ ప్రజావ్యతిరేక విధానాల్లో ఒక్కటిగా ఉన్నాయి. వీరి విధానాలను వ్యతిరేకిస్తూ, పోరాటాలకు ముందుకు రావాలని కోరుతూ" కా॥ శంకరయ్య ముగించారు.

కా॥ కొత్తపల్లి రవిబాబు

జనసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



"పాటలు-కథలు రాసేవాళ్ళం. పాటలు కథలు ప్రజల నుండి ప్రజా పోరాటాల నుండి వస్తాయి. పాటలు రాసేవాళ్ళలో రెండురకాలు ఉన్నారు. ప్రజలపక్షాన, ప్రజాపోరాటాల పక్షాన నిలిచేవారు. ప్రజావ్యతిరేకుల, ప్రభుత్వాల పక్షాన నిలచేవాళ్ళు. ఈ ప్రభుత్వాలను నిరంకుశ ప్రభుత్వాలని అంటాం. గతంలో జర్మనీలో హిట్లర్ నిరంకుశ పాలన చేశాడు. దాన్ని నిరసిస్తు ప్రజా కళాకారుడు సుంకర రాసిన 'నిరంకుశత్వమేదియైన నిల్వలేదు జగతిపై, దురాత్ములైన హిట్లరాదు లొరిగిపోయిరుర్విపై, ప్రజావీరోధి ఎవడైనా బ్రతుకలేడు నిశ్చయం, ప్రజాబలాల ధాటినాపే ఎవరితరంకాదుపో 'అనే గీతానికి సభికులందరి కోరస్ పలికించి కా॥ రవిబాబుగారు తమ సందేశాన్ని ముగించారు.

కా॥ ఇల్లా రామిరెడ్డి


ఏజన్సీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు



"సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కర్ర, కత్తిపట్టుకొని తిరగబడందే సమస్యలు పరిష్కారంకావు. అందరం కలిసికట్టుగా ప్రజలందర్ని కదిలించి పోరాటంచేయాలి. ఈనాడు గిరిజన సంఘం, రైతుకూలీ సంఘాల నాయకత్వాన విజయనగరం, ఒరిస్సా సరిహద్దులు, చింతూరు, గోదావరి జిల్లాల ఏజన్సీ గిరిజనులు తమ హక్కులకై పోరాడుతూ ఉన్నారు. గిరిజనేతర పేదలను గూడ కలుపుకొని మేం ఐక్యంగా నడుస్తున్నాం. మేధావులు మద్దతు పల్కాలని" కోరుతూ ముగించారు.

కా॥ బంగారాజ్రు


ఏ.పి. కిసాన్ సభ రాష్ట్ర కన్వీనర్



" ఈనాడు వివిధ చీలికలుగా ఉన్నా పార్టీలు, ప్రజాసంఘాలు పాలకపార్టీల విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు రావటం హర్షించదగిన విషయం. పాలక పార్టీలు అవినీతిలో కూరుకుపోయి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పాలకవర్గపార్టీల విధానాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు ఏ.పి. కిసాన్ సభ పూర్తి మద్దతు నిస్తుందనిచెప్తూ తమ సందేశాన్ని ముగించారు.

కా॥ అంగడి చెన్నయ్య

సిపిఐ (యం.యల్) ప్రజాపోరు జిల్లా కార్యదర్శి



'ఈనాడు ప్రభుత్వాలు, పాలకవర్గాలు తెస్తున్న సంస్కరణలు ఏవీ ప్రజలకు పనికి వచ్చేవికావు. బహుళజాతి సంస్థలకు వ్యతిరేకంగా, దళారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి. ప్రకృతితో పోరాటంచేస్తూ మనుగడ సాగిస్తున్న ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ధృడంగా పోరాడటానికి నిలబడతారని ఆశిస్తున్నా" నని ముగించారు.

ఇంకా ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు, ప్రముఖ అడ్వకేట్ భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది, సామాజిక న్యాయఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కా॥ వై.కె, ఇతర ప్రముఖులు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

సిక్కోలు అమరవీరులు

ఎందుకమ్మా చందమామ కన్నీరెడతావు
కన్నీరెకత్తులు జేసి అందివ్వాలమ్మా ॥ఎందు॥
శ్రీకాకుళం జిల్లాలోన-గూడెపోళ్ళ గుండెల్లోన!
ఎర్రెర్రని గురుతులమ్మ-అమరులైన వీరులమ్మ
కోరన్న మంగన్నలు-రెంజిము భీమన్నలు
మొండెంఖల్లు కొండల్లోన చందమామా...
ఎర్ర విత్తులయ్యారమ్మా చందమామా ॥ ఎందు॥
వర్గపోరు నాయకుడమ్మ-సిక్కోలు యోధుడమ్మ
పేదోళ్ళ పెన్నిధైన-పంచాది కృష్ణమూర్తి
మందస కొండల్లోన చందమామా-
ఎర్రజెండా కెరుపయ్యాడె చందమామా ॥ ఎందు॥

యుద్ధప్రాతిపదికన సాగిన రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు

యుద్ధప్రాతిపదికన సాగిన భోజన ఏర్పాట్లు

చర్చిగ్రౌండ్ ఏర్పాట్లు, అలంకరణ ఒక ఎత్తైతే భోజనాలకు కేటాయించిన గ్రౌండ్, హాల్‌లో 5వ తేదీ రాత్రి నుంచే ప్రారంభమైన ఏర్పాట్లు 7వ తేదీ ఉదయానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే వేలాది మంది ప్రతినిధులకు భోజనాలు వడ్డించటానికి సకల విధాలుగా సన్నద్ధమైంది. ఉదయం తొమ్మిది గంటలకే ప్రారంభమైన భోజనాల వడ్డన రాత్రి 10 గం.ల వరకూ సాగుతూనేవుంది. పదుల సంఖ్యలో వాలంటీర్లు, వంట బృందం, యుద్ధప్రాతిపదికన అలుపెరగక, క్రమశిక్షణతో పనిచేయటం వల్ల వేలాదిమందికి సంతృప్తిగా భోజనం పెట్టగల్గారు.

ప్రతినిధుల హాలువద్ద ఏర్పాట్లు

మే8,9,తేదీలలో జరిగిన ప్రతినిధుల సభ హాల్‌వద్ద(ఎన్.జి.ఓ కళ్యాణ మండపం) రాష్ట్ర మహాసభల వాతావరణాన్ని తలపించే విధంగా చర్చి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన రైతాంగ అమరవీరుల ప్రాంగణం గేట్‌ను, ఎర్రజెండా స్థూపం దిమ్మెను, దిమ్మెకు ఇరువైపులా తెలంగాణా అమరవీరుల-నక్సల్‌బరీ, శ్రీకాకుళం అమరవీరుల పోస్టర్లును, అమరవీరులపేర్లను, రైతాంగ సమస్యలపై వ్రాసిన బ్యానర్లను అకర్షణీయంగా అలంకరించటం జరిగింది. ప్రతినిధులకు భోజనాలు జిల్లాల వారీగా బాధ్యత తీసుకొని వడ్డించారు.

సైనికుల్లా పనిచేసిన వాలంటీర్స్

5,6 తేదీ అర్థరాత్రి నుంచి 7వ తేదీ ఉదయం 10 గం॥ల వరకూ వివిధ ప్రాంతాల నుండి రైళ్ళల్లో వస్తున్న వేలాది ప్రతినిధులకు ప్రత్యేక అతిధులకు వసతి సౌకర్యాలు ఏర్పాట్లుచేయటంలో వాలంటీర్స్ అవిశ్రాంతిగా కృషి చేశారు. ప్రవేశించేచోట రైతాంగ అమరవీరుల ప్రాంగణంగేట్‌ను తయారుచేయటంలో, దానికి కావాల్సిన బ్యానర్లు వ్రాయటంలో, గేట్ నుండి అమరవీరుల కాలమ్ వరకు తోరణాలు అలంకరించటంలో షామియానాలు వేయించటంలో మైక్‌లు బిగించటంలో, అమరవీరుల కాలమ్‌ను ఏర్పాటుచేసి అలంకరించటంలో, ప్రాంగణంలో వేదిక ఏర్పాటుచేసి అన్ని హంగులతో సిద్ధంచేయటంలో, షామియానాల క్రింద పరదాలు పరిచి, మంచినీళ్ళ డ్రమ్ము ఏర్పాటుచేసి మంచినీళ్ళు సకాలంలో అందించటంలో, ఈ పనులన్నీ 7వ తేది ఉదయానికే పూర్తిచేసి సిద్ధంగా వుంచటంలో, ఆరవతేదీ రాత్రే చర్చిగ్రౌండ్ దగ్గరగల అంబేద్కర్ విగ్రహం సెంటర్ మొదలుకొని గుంటూరు నగరంలోని ముఖ్యమైన సెంటర్లను తోరణాలు, బ్యానర్లతో నిచ్చెనలూ, సైకిళ్లూ వేసుకొని వెళ్ళి అలంకరించటంలో బాధ్యతలు తీసుకొన్న వాలంటీర్ కామ్రేడ్స్ సైనికుల్లా పనిచేశారు. అలానే 8,9 తేదీలు జరిగిన ప్రతినిధుల సభహాల్ (ఎన్‌జిఓ హోమ్)ను అలంకరించటంలో, ప్రతినిధులకు ఏర్పాట్లు చూపటంలో వాలంటీర్స్ అదే స్పిరిట్‌తో పనిచేశారు.



విప్లవోత్తేజాన్ని కలిగించిన అమరవీరుల ప్రాంగణం



ఎర్రజండా స్థూపం దానిచుట్టూ అలంకరణ అందరిని ఆకట్టుకుంది. జండా దిమ్మకు ఎడమవైపునఉన్న "తెలంగాణా రైతాంగ సాయుధపోరాటంలో అమరులైన నాల్గువేలమందికి లాల్‌సలాం" చెబుతూ నిలబెట్టిన పోస్టర్, కుడివైపున ' నక్సల్‌బరి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటంలో అమరులైన 500 మందికి లాల్‌సలాం" చెబుతూ నిలబెట్టిన పోస్టర్ - వీటిని చూస్తూ మధ్యలో ఎర్రజెండా ధీమాతో రెపరెపలాడింది. ప్రతి పోరాటంలో తొలి అమరవీరులు, అమరులైన అగ్రనాయకులు, మేధావి, విద్యార్థి అమరవీరులు, మహిళా అమరవీరులు, గుంటూరు జిల్లా, పట్టణానికి చెందిన అమరవీరులు, పార్టీ జాతీయ నాయకుల పేర్లు వేరువేరు బ్యానర్లపై వ్రాసి ఎర్రజెండా స్థూపానికి అర్ధచంద్రాకారంలో అలంకరించారు. వ్యవసాయ విప్లవోద్యమం-నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడిన అమరయోధులందరికి సరైన ప్రాతినిధ్యం ఉండేలా వ్రాసిన కామ్రేడ్స్ పేర్లు చూపరులకు ఉత్తేజాన్ని కలిగించాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలు అమరవీరుల పేర్లు వ్రాసిన బ్యానర్లను ఎంతో ఉత్సాహంతో చూసుకున్నారు. ముఖ్యంగా పెద్దతరం కామ్రేడ్స్ పేరుపేరును చదువుకొని ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు.

అమరవీరుల ప్రాంగణంలో బ్యానర్లపై వ్రాసిన అమరవీరుల పేర్లు

1. 4 వేల మంది తెలంగాణా పోరాట అమరయోధులకు లాల్‌సలామ్
2. 500 మంది నక్సల్‌బరీ, శ్రీకాకుళం గిరిజన, రైతాంగ పోరాట అమరవీరులకు లాల్‌సలామ్.
3. లాల్‌సలామ్: కామ్రేడ్స్ తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకయ్య
4. లాల్‌సలామ్: చారు మజుందార్, సత్యనారాయణసింగ్, సుశితల్‌రాయ్‌చౌదరి
5. లాల్‌సలామ్: దొడ్డి కొమరయ్య, కోరన్న-మంగన్న, రాజులు-లక్ష్మయ్య, కారం పార్వతి, జెన్ని తిరుపతి
6. లాల్‌సలామ్: పురుషోత్తం పాళి, మోషే-సోమయ్య
7. లాల్‌సలామ్: చాగంటి భాస్కరరావు, దేవినేని మల్లిఖార్జునుడు, సుబ్బారావు పాణిగ్రాహి, తామాడ గణపతి
8. లాల్‌సలామ్: నిర్మల, అంకమ్మ, స్నేహలత, రంగవల్లి, మరియమ్మ
9. లాల్‌సలామ్: పంచాది కృష్ణమూర్తి, ఆదిభట్ల కైలాసం, వెంపటాపు సత్యం, మామిడి అప్పలసూరి
10. లాల్‌సలామ్: నీలం రామచంద్రయ్య, పి.రామనర్సయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి
11. లాల్‌సలామ్: పాతర్ల నాగయ్య, పీతా శివన్నాధం, కొమ్మిరెడ్డి విశ్వమోహనరెడ్డి
12. లాల్‌సలామ్: గుడివాడ జగన్నాధం, షేక్‌బుడే, వెంకట్రామయ్య, వెంకటస్వామి

ఉత్తేజితుల్ని చేసిన చిత్రకళా ప్రదర్శన



రైతాంగ అమరవీరుల ప్రాంగణం (చర్చి గ్రౌండ్)లోకి వచ్చిన కార్యకర్తలు, అభిమానులను మొదట బుక్‌స్టాల్ తర్వాత ఫొటో ఎగ్జిబిషన్ ఆకర్షించాయి. జాతీయ-అంతర్జాతీయ విప్లవ పోరాటాల, సామ్రాజ్యయుద్ధ బీభత్సాల, సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడి, కార్మిక-రైతాంగ పోరాటాల గురించి ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శన బాగా ఆకర్షించింది. చిత్రకళా ప్రదర్శనను అనేక జిల్లాల నుంచి మహాసభలకు తరలి వచ్చిన రైతుకూలీ గిరిజన ప్రజానీకం ఎంతో ఆసక్తిగా చూశారు. రష్యా, చైనా విప్లవ దృశ్యాలనూ, లెనిన్, స్టాలిన్, మావో, ఛూటే, చౌ-ఎన్-లైలాంటి అంతర్జాతీయ నాయకుల్నీ, జాతీయ తెలం గాణా సాయుధ పోరాట దృశ్యా లను, నుబ్రతో చటర్జీ తీసిన ఫొటోలను ఆయుధం మరో చేతిలో అన్నం ముద్ద దృశ్యాన్ని చూసి చలించి పోయారు.

రైతుకూలీ మహి ళల తెగువను చూసి మహిళా ప్రతినిధులు ఉత్తే జితు లయ్యారు. మొదటి ప్రపంచయుద్ధ బీభత్సాల చిత్రాలను చూసి సామ్రాజ్యవాదం యొక్క దుర్మార్గాన్ని ద్వేషించారు. టీవీ చానెళ్ల తరంగాల ద్వారా నేరుగా మన ఇళ్లలోకి వచ్చి మెదడుపై చేస్తున్న సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడి గురించి మోహన్ గీసిన చిత్రాల ద్వారా తెలుసుకున్నారు.

తెలంగాణా, పున్నపురవాయి, తెభాగా, మిడ్నాపూర్, నగ్సల్బరీ, శ్రీకాకుళం తదితర రైతాంగ పోరాట దృశ్యాలనూ, స్పెయిన్, రష్యా, చైనా పోరాటాల చిత్రాలను చూసి ఉత్తేజితుల య్యారు. అరుణో దయ నాయకులు కా॥ ఉదయ్ పర్య వేక్షణలో ఈ చిత్రకళా ప్రదర్శన జరిగింది. అంబేద్కర్ విగ్రహం సెంటర్ నుండి ఓవర్ బ్రిడ్జివరకు కరెంట్ పోల్స్‌కి కట్టిన మైకుల ఏర్పాటు ప్రారంభ నభలో సాగిన ఉపన్యాసాలన్నిం టినీ నగర ప్రజ లకి అందించ గల్గింది. ఈ ఏర్పాటుకు సర్వత్రా అభి నందనలు వచ్చాయి.



అరుణపతాకాల రెపరెపలతో ఎరుపెక్కిన గుంటూరు నగరం




ప్రారంభసభ అనంతరం సాయంత్రం 5 గం॥కు అమరవీరుల ప్రాంగణం (చర్చిగ్రౌండ్, బ్రాడీపేట) నుండి రాష్ట్రం నలుమూలల నుండి తరలి వచ్చిన గిరిజన రైతు, కూలీ ప్రదర్శన ప్రారంభమైంది. ప్రదర్శనకు ముందుభాగాన శ్రీకాకుళం జిల్లా కళాకారుల తప్పెటగుళ్లు, కృష్ణాజిల్లా ప్రాద్దుటూరు చైతన్య సాధన బృందం కళాకారుల కర్రసాము, కొండమొదలు గిరిజన కామ్రేడ్స్ సాంప్రదాయ నృత్యం, హిందూమతోన్మాదుల దుశ్చర్యలను వెల్లడిచేసే వేషధారణ, "ప్రపంచ మార్కెట్ భూతం-సామ్రాజ్యవాదం-దాసోహం రూపాయి-మెడలో ఉరిత్రాడు-బాధలుపడ్తున్న రైతు" వేషాలు, విజయనగరం కళాకారుల డప్పునృత్యాలతో ప్రదర్శన సాగింది. వేలాది అరుణపతాకాలు, వందలాది బ్యానర్లు, ప్లేకార్డులకు సాయం సంధ్యాకాంతి తోడై గుంటూరునగరం ఎర్రశాలువా కప్పుకున్నట్లు గోచరించింది. రెండువరుసలుగా, అత్యంత క్రమశిక్షణతో నినాదాలహోరుతో సాగిన ప్రదర్శన పురప్రజలను విశేషంగా ఆకర్షించింది. ఒక పాయింట్‌ను దాటటానికి 45 నిముషాల సమయం పట్టిన ప్రదర్శన అమరవీరుల ప్రాంగణం నుండి బయలుదేరి అంబేద్కర్ విగ్రహం, శంకర్‌విలాస్, ఓవర్‌బ్రిడ్జి, ఏ.సి.కాలేజి, హిందూకాలేజి, జిన్నాటవర్, నాజ్‌సెంటర్, డొంకరోడ్, అరండల్‌పేట 4వ లైను మీదుగా తిరిగి అమరవీరుల ప్రాంగణం (చర్చికాంపౌండు) చేరుకొంది. ప్రదర్శన అగ్రభాగాన కా॥ మండ్ల సుబ్బారెడ్డి, కా॥ కె. కోటయ్య, కా॥ గుర్రం విజయకుమార్, రణధీర్, శ్రీ బి.డి. శర్మ, కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు, అంగడి చెన్నయ్య, జె.వి.చలపతిరావు, సింహాద్రి లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, ఘంటా శీతారామయ్య తదితర కామ్రేడ్స్ నడిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని, సామ్రాజ్యవాదుల దోపిడీని, దళితులు, మహిళలపై అత్యాచారాలను ఖండిస్తూ, రైతాంగ సమస్యలను ఫోకస్‌చేస్తూ, అమరవీరులకు జోహార్లు తెల్పుతూ, 2 గంటలుపైగా సాగిన ఈ ప్రదర్శన గురించి ఇటీవలికాలంలో ఇలాంటి ఎర్రజెండాల ప్రదర్శనను చూడలేదని పలువురు పెద్దలు వ్యాఖ్యానించటం గమనార్హం. నగరంలోని వివిధవర్గాల ప్రజలపై ఈ ప్రదర్శన చెరగని ముద్ర పడవేసింది. కమ్యూనిస్టు శక్తులకు అభిమానులకు ఉత్తేజాన్ని కల్గించింది.



ప్రతినిధుల సభ
ఏప్రిల్ 8, 9తేదీలు 2001

కామ్రేడ్స్ పాతర్ల నాగయ్య, విశ్వమోహన రెడ్డి హాల్




కా॥ పాతర్ల నాగయ్య, కా॥ విశ్వమోహన రెడ్డి

ఏప్రిల్ 8, 9 తేదీలలో ప్రతినిధుల సభ కార్యక్రమం ఎన్.జి.వో. హోమ్‌లో జరిగింది. ఎన్‌జీవో హోమ్‌కు 'అమరవీరులు కామ్రేడ్స్ పాతర్ల నాగయ్య, కొమ్మిరెడ్డి విశ్వమోహనరెడ్డిల హాల్'గా నామకరణం చేయటం జరిగింది. కా॥ పాతర్ల నాగయ్య 1978 జూన్‌లో గూండాలచే హత్య చేయబడ్డాడు. ఆయన గుంటూరు, ప్రకాశంజిల్లాల కార్మికుల, రైతుకూలీ ప్రజల ప్రియతమ నాయకుడిగా వెలుగొందాడు. కా॥ విశ్వమోహనరెడ్డి 1999 ఏప్రిల్‌లో బూటకపు ఎన్‌కౌంటర్ హత్యాకాండలో అమరుడయ్యాడు. గుంటూరు, ప్రకాశంజిల్లాల్లో రైతుకూలీ ఉద్యమ నిర్మాణం సాగిస్తూ పీడిత ప్రజల పక్షాన నిలబడి దోపిడీశక్తుల గుండెల్లో నిద్రపోయాడు.

మహాసభలలో భాగమైన ప్రతినిధుల సభకు 14 జిల్లాల నుంచి ఎంపిక చేయబడిన 1000 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 8,9 తేదీల సభా కార్యక్రమాలు 4 సెషన్‌లుగా నిర్వహించబడ్డాయి. 8వ తేదీన మొదటి సెషన్ "గ్రామీణ పేదలు, రైతాంగంపై ఋణభారం" అన్న అంశంపైనా, 2వ సెషన్ " గ్రామీణ పేదల భూమి సమస్య-ప్రభుత్వ సంస్కరణలు, చట్టాలు" అన్న అంశం పైనా, 9వ తేదీన 3వ సెషన్ "కరువు-గ్రామీణ పేదల వలసలు" అన్న అంశం పైనా జరిగాయి. ఇక నాల్గవ సెషన్ "సంస్థాగత నిర్మాణ కార్యక్రమం" గా జరిగింది. ప్రతినిధుల సభ జరిగిన రెండు రోజులలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారుల బృందాలు విప్లవగేయాలు పాటలు గానం చేశారు. గుంటూరు బాలికల బృందం "నగారే-హేనగా", "జాలమేల జాలరోడ" పాటలకు నృత్యాభినయం చేశారు. కృష్ణాజిల్లా ప్రొద్దుటూరు కళాకారులు 'మార్కెట్ భూతం' వీధి నాటికను, ఒంగోలు కళాకారులు 'రైతు నృత్యం' రూపకాన్ని ప్రదర్శించారు.

సెషన్ 1

"గ్రామీణ పేదలు, రైతాంగంపై ఋణభారం"



వేదికపై ఎడమనుంచి : ప్రొ॥ కె.ఆర్.చౌదరి, మానం రామారావు (అధ్యక్షులు), బి.డి.శర్మ.

ఈ సెషన్‌కి రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ మానం రామారావు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు 'గ్రామీణ పేదలు, రైతాంగంపై ఋణభారం' అన్న అంశాన్ని వివరిస్తూ గుంటూరు జిల్లా అనేక రైతుపోరాటాలకు ప్రాముఖ్యత వహించింది. 1944లో జరిగిన ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభకు గుంటూరుజిల్లా రైతు ఉద్యమం పెద్దఎత్తున కృషిచేసిందనీ, అలాగే గుంటూరు పట్టణం కూడా ఇలాంటి పెద్దపెద్ద సభలకు ఆతిథ్యం ఇచ్చిన చరిత్ర వుందనీ, అధికార మార్పిడికి ముందు నుంచి రైతులు ఋణబాధలకు గురౌతూనే ఉన్నారని, ఆనాటి గ్రామపరపతి సంఘాలుగానీ, ఆ తర్వాత భూమితనఖా బ్యాంకులు గానీ, నేటి సొసైటీలు గానీ రైతు ఋణ విముక్తికి దోహదపడ లేదన్నారు. అంతేగాక వడ్డీలకు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి కల్పించబడిందన్నారు. ఆ తర్వాత ఈ అంశంపై మాట్లాడటానికి వక్తగా వచ్చిన భారత్‌జన్ ఆందోళన అధ్యక్షులు బి.డి.శర్మ ప్రసంగించారు.



"మా తలలు నరకండి కానీ మా తలలు వంచబోము"

గ్రామీణ ఋణభారంపై భారత్‌జన్ ఆందోళన్ అధ్యక్షుడు బి.డి. శర్మ పిలుపు

నిన్నటి ప్రారంభసభలో గ్రామీణ ఋణభారం గురించి స్థూలంగా మాట్లాడాను. ఇప్పుడు కొంత వివరంగా మాట్లాడతాను. గ్రామీణ ఋణభారం గురించి మాట్లాడట మంటే రైతాంగానికి జరిగిన, జరుగుతున్న పచ్చిమోసాన్ని గురించి మాట్లాడాలి. రైతును నాశనం చేయ్యాలన్న కుట్రను పెదవి విప్పకుండానే పాలకులు సాగిస్తున్నారు. పాలకులు ఏ పార్టీకి చెందినవారైనా జరుగు తున్నదిదే. కనుకనే రైతాంగానికి సంబంధించి ఏ మౌలిక సమస్యనూ ఎవరూ చర్చించరు. నయా వలసవాదం, భూస్వాములు, పెట్టుబడి దారులు ఈ కుట్రను సాగిస్తున్నారు.

రైతాంగానికి సబ్సిడీలనిస్తున్నామంటూ మాట్లాడటం, ఆ సబ్సిడీలు మోయలేని భారమయ్యాయనటం ఒక ఫ్యాషన్‌గా తయారయింది. వాస్తవానికి ప్రభుత్వానికి వస్తున్న ప్రతి వెయ్యిరూపాయల ఆదాయంలో 800 రూ॥లు గ్రామాలనుండే అంటే రైతుల నుండే వస్తున్నది. ప్రభుత్వ వ్యయంలో తిరిగి 100 రూ॥లు మాత్రమే గ్రామాలకిస్తున్నారు. అందులో రాజీవ్ గాంధీయే చెప్పినట్లు 15 రూ॥లు మాత్రమే రైతులకు చేరుతుంది. అయినా దీన్నెవరూ ఒక సమస్యగా చర్చించరు.

వ్యవసాయ పనులలో రైతులు, కూలీలు చేసేశ్రమను నైపుణ్యంలేని శ్రమగా ప్రభుత్వం గుర్తించింది. నాట్లు వెయ్యటం నైపుణ్యం లేనిదిగా ఎలా చెప్పగలుగుతున్నారో అర్థం కాదు. ఈ రాజకీయ నాయకులనూ, ఉన్నతాధికారులనూ పాలంలోకి నాట్లు వెయ్యమనండి తెలుస్తుంది. ఎంతనైపుణ్యం కావాలో. దీనితో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాన్ని తక్కువగా నిర్ణయిస్తున్నారు.

వీటి ఫలితంగా గ్రామీణ ప్రజలు ఋణాల ఉచ్చులో చిక్కుకుపోతున్నారు. రైతాంగం ఋణభారంతో కుంగిపోతున్నారు. కూలీలు అప్పులు తీర్చేందుకు వెట్టిచాకిరీ చేస్తున్నారు. రైతుకూలీల ఆదాయాన్ని దోపిడీ చేయటానికి ఋణభారం ఒక సాధనమ యింది. దీనిని కూడా ఒక సమస్యగా పాలకులెవరూ చర్చించరు.

ప్రభుత్వ సంస్థలుగానీ, ప్రైవేటు వ్యాపారులుగానీ చక్రవడ్డీని వసూలు చేస్తున్నారు. చక్రవడ్డీ ఎలా పెరుగుతోందో అర్థం కావాలంటే ఒక ఉదాహరణ చెబుతాను. క్రీస్తు జన్మించిన రోజున ఒక పెన్నీని 4 శాతం చక్ర వడ్డీకి అప్పిచ్చివుంటే, 1750 సంవత్సరం నాటికి ఒక బంగారు బంతిని కొనగలిగేంత ధనం వచ్చివుండేది. కొంచెం ఆగండి. ఆ బంతి ఎంత వుండేది? ఈ భూగోళమంత బరువుండేది. దీనిని 2000 సం॥ దాకా అలాగే వుంచితే, ఈ ఒక బంగారు బంతి 84 లక్షల బంతులయ్యేది.

నిత్యజీవితం నుండి కూడా ఎన్నో ఉదాహరణలు యివ్వవచ్చును. నిన్న చెప్పిన ఉదాహరణనే ఇక్కడ వివరంగా చెబుతాను. ఉత్తరప్రదేశ్‌లోని గిరిజన రైతు సీతారం ఖర్వార్ 1974లో బ్యాంకు నుండి 11 వేల రూ॥ ఋణం తీసుకున్నాడు. 13,400 రూ॥ చెల్లించాడు. 10వేల రూ॥ ప్రభుత్వం రద్దుచేసింది. ఇంకా 60 వేలు బాకీ ఉన్నావంటూ నోటీసు పంపారు. సీతారామ్‌ను జైలుకు పంపారు. కొడుకులు ఎలాగోలా 10వేలు కట్టారు. అప్పు వసూలు ఖర్చు, జైలులో తిండికర్చుల క్రింద దానిని జమచేసుకున్నారు. ఈలోగా వారి భూమి ప్రాజెక్టు క్రింద మునిగిపోయింది. నష్టపరిహారం యివ్వలేదు. రెండవసారి సీతారాంను జైలుకు పంపారు. నష్టపరిహారం లక్షన్నర రూపాయలను అప్పుకు కట్టుకుని 75 ఏళ్ళ ముదుసలిని వదలమని కొడుకులు అడిగినా పట్టించు కోలేదు. సీతారాం అనారోగ్యంతో చనిపోతే, కొడుకులకు కబురులేదు. కొడుకులు జైలుకెళ్ళి అడిగితే ఆస్పత్రిలో ఉన్నాడని చెప్పారు. ఆస్పత్రికి వెళితే నాలుగురోజుల క్రితం చనిపోతే అనాధశవంగా పారేశామన్నారు.

రైతు ఈనాడు అనాధగానే ఉన్నాడు. ఈ సమస్య తీవ్రతను బ్రిటిషుపాలకులు గుర్తించక తప్పలేదు. దీని పరిష్కారానికి చట్టాలు చేశారు. లాండ్ డెవెలప్‌మెంట్ చట్టం 1883, వ్యవసాయ రుణాల చట్టం 1884లను చేశారు. వ్యవసాయ ఋణాలకు సాలుకు 4 శాతం సామాన్యవడ్డీ తీసుకోవాలనీ, అసలు కంటే వడ్డీ ఎక్కువ ఉండరాదనీ, ఋణం చెల్లింపుకు 35 సం॥ల సమయం యివ్వాలనీ ఈ చట్టాలు పేర్కొ న్నాయి. ఇది ధర్మబద్ధం కూడా. ఖురాన్ వడ్డీని పాపకర్మగా పేర్కొంది. నిజమైన ముస్లిము వడ్డీతీసుకోరాదు. వడ్డీని బైబిలు నిషేధించలేదు గానీ నిరశించింది. గణితం బాగా తెలిసిన హిందూ శాస్త్రం భిన్నంగావుంది. చాణక్యుడి దంటున్న అర్థశాస్త్రం ప్రకారం వడ్డీ అసలును మించరాదు అని నియమం పెట్టారు.

వడ్డీ వ్యాపారాన్ని అదుపు చేయటానికి స్వాతంత్ర్యం తరువాత అనేక చట్టాలను చేశారు. కొన్ని చట్టాలు చక్రవడ్డీని నిషేధిం చాయి. కొన్ని చట్టాలు సామాన్య వడ్డీ రేటును నిర్ణయించాయి. అప్పుగా తీసుకున్న అసలుకు రెండురెట్లు చెల్లించిన వారి నుండి వసూళ్ళు ఆపివేయాలని కొన్ని చట్టాలు పేర్కొన్నాయి.

ఇన్ని చట్టాలున్నా వడ్డీ వ్యాపారుల దోపిడీసాగుతూనే వుంది. మొదటిది : ప్రభుత్వ బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులు వ్యవసాయ రంగానికి ఇచ్చిన ఋణాలను ఋణాలుకాదనీ, అడ్వాన్సులనీ చట్టాలు చేశారు. ఫలితంగా వీరు 12 శాతం చక్రవడ్డీని వసూలు చేస్తున్నారు. రెండు, చట్టాలనమలు

ఎలమర్రూ-కాటూరూ!

హింసవల్ల పీడవల్ల హీనహేయ మాయవల్ల
ఖైదువల్ల, కత్తివల్ల, హత్యాసత్యాలవల్ల
గ్రామాలకి గ్రామాలని గాయం చేయడం వల్ల
గ్రామీణుల మానాలను ఘాతం చేయడం వల్ల
నిరంకుశల పరిపాలన వేలరాలడం తథ్యం
నరాంతకుల దురాగతం పరాస్తమవడం సత్యం!
తిరుగులేని ఈ సత్యం చరిత్ర చెప్పేపాఠం!

జరిపే యంత్రాంగం లేకపోవటం, రైతాంగం దుర్భరస్థితితో ప్రైవేటు వ్యాపారులు 36 శాతం చక్రవడ్డీని వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలే రైతాంగాన్ని జైలుకు పంపుతున్నాయి. బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయి.

కాగా కొంతమందికి పాలకులు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో చూడండి. జిల్లా కలెక్టరు లేదా బ్యాంకు మేనేజరు ఇల్లు కట్టుకునేందుకు ఋణం తీసుకుంటే వసూలు చేసేది సాలుకు 2శాతం సామాన్య వడ్డీ, ఒక ఎం.పి. లేదా ఎం.ఎల్.ఏ. కారు కొనడానికి ఋణాలు తీసుకుంటే చెల్లించేది సాలుసరి 2 శాతం సామాన్యవడ్డీ, అదే రైతు వ్యవసాయం కోసం ఋణం తీసుకుంటే చెల్లించేది సాలుసరి 12 శాతం చక్రవడ్డీ. ఇది సహజ, సమాన న్యాయసూత్రమేనా?

గ్రామాలను నాశనంచేసి, ప్రజలను బానిసలు చేసేందుకు బ్రిటిషు పాలకులు తెచ్చిన ప్రతి చట్టాన్నీ తూచాతప్పకుండా నేటి పాలకులు అమలు జరుపుతున్నారు. కానీ, ఆర్థికంగా దెబ్బతింటున్న రైతాంగానికి సహాయమందించేందుకు వారు చేసిన రెండు చట్టాలను ఎందుకు అమలుజరపకుండా ఉంచారు? ఆనాటికంటే రైతుల పరిస్థితి మరింత దిగజారిపోయినప్పటికీ, ఋణ భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ, ఆ చట్టాలలోని అంశాలను గురించి ఎందువల్ల ప్రతివేదికా నిశ్శబ్దంగా ఉంటోంది? అన్ని మత ధర్మాలూ వడ్డీ వ్యాపారాన్ని నిరసించినా, ప్రభుత్వ సంస్థలు ఋణాలూ వడ్డీలూ అంతులేకుండా పెరిగిపోవటాన్ని ఎందుకు అనుమతిస్తున్నాయి?

ఈ ప్రశ్నలకు ఒకటే సమాధానం ; నయావలసవాదం, పెట్టుబడిదారులు, భూస్వాములు కలిసి రైతును నాశనం చేయపూనుకున్నారు. రైతును పీల్చి పిప్పిచేసి తాము సంపదలు పోగుచేసుకోదలచుకున్నారు. దీనినే సాగనిద్దామా?

లేదు. లేదు. ఋణభారానికి సంబంధించి మనమిలా ప్రకటించాలి.

మేము తీసుకున్న దానిని చెల్లిస్తాము (అసలు)

అక్రమమైనదానినే తిరిగి చెల్లిస్తాము (ధర్మవడ్డీ)

అక్రమమైన దానిని చెల్లించము

చట్టబద్ధమైనా, కాకపోయినా, అన్యాయమూ అక్రమమూ అయిన ఋణవసూళ్ళను అనుమతించము

ఋణవసూళ్లపై అంతిమ నిర్ణయం గ్రామసభదే


ఈ సూత్రాలపై రాజీ అన్నదేలేదు

సర్‌కాట్ సకతెహై లేకిన్ సర్ ఝుకాసకతే నహీ (మా తలలు నరకండి. కానీ మా తలలు వంచము)

రైతుకూలీ సంఘం ఈ అంశాన్ని చర్చించి, ఉద్యమ నిర్మాణానికి తగిన నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

అప్పీలపాలైన అక్వా రైతాంగం

కృష్ణాజిల్లా కార్యదర్శి కా॥ సోనీ



సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి కా॥ సోనీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అభివృద్ధి చెందిన కృష్ణాజిల్లాలో మేము నీటిపారుదల, ఋణభారాలపై సర్వేచేశాం. రైతులు తమకి కౌలుకి ఇచ్చిన భూస్వాముల వద్దే అప్పు తీసుకుంటున్నారు. మోటార్ల మీద రొయ్యల సాగుజరుగుతోంది. ప్రభుత్వం అప్పులు వసూలు చేసే పద్ధతి నచ్చని వారు ప్రైవేట్ ఫైనాన్స్‌పై ఆధారపడుతున్నారు. సముద్రతీరాన కుండపోతద్వార కూరగాయల వ్యవసాయం జరుగుతుంది. వీరు తీవ్రంగా మార్కెట్ దోపిడీకి గురౌతున్నారు. వారికి ఇతర పంటలకి అవకాశంలేదు. రొయ్యలకి రేటు తగ్గకపోయినా పెట్టుబడులు పెరిగాయి. ఫలితంగా ఆధరలు చాలటంలేదు. కూలీలు కౌలు వ్యవసాయచేయడానికి ప్రయత్నించి తమ శ్రమనంతా కౌలుకి భూమినిచ్చే భూస్వామికి ధారపోస్తున్నారు. చెరుకు ఫ్యాక్టరీ అధిపతులు, కొన్ని పరిశ్రమల అధిపతులు రైతులు పండించిన పంటల్ని నిర్బంధంగా కొంటున్నారు. మొదట కొన్ని సౌకర్యాలు కల్పించి ప్రస్తుతం అవన్నీ ఎత్తివేసి చెరుకు రైతుల్ని దౌర్భాగ్య పరిస్థితుల్లోకి నెట్టారు. ఈ స్థితిని కృష్ణా జిల్లాలో మేంగమనించాం. 10-15 ఎకరాల రైతులకంటే 1 ఎకరం ఉన్న వారే బాగున్నారని పెద్దరైతులంటూంటే ఎకరం ఉన్న వారు కూలీలు బాగుపడుతున్నారంటున్నారు. ఇలా రైతులు ఒకరిమీద ఒకరు చెప్పుకోవడం తప్ప ప్రభుత్వ పాత్రగురించి ఆలోచించడంలేదు. బ్యాంకుల రుణాలన్నీ రాజకీయ స్థానిక నాయకులకే అందుతున్నాయి. వీళ్ళ రికమెండేషన్ లేకుండా బ్యాంకులు పేదలకు రుణాలు ఇవ్వడం లేదంటు తాము కృష్ణాజిల్లాలో "నీటిపారుదల సౌకర్యాలు, రుణభారాలు" పై నిర్వహించిన సర్వే వివరాలను కా॥ సోనీ తెలియజేశారు.

తర్వాత "గ్రామీణ పేదలు - రైతాంగంపై ఋణభారంపై కా॥ సోనీ ప్రతిపాదించిన తీర్మానాన్ని, డిమాండ్స్‌ను సభ చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించింది. ✪

భూమిపోరులో అమరవీరులు

తెలంగాణ పోరులోన-అమరుడైన కొమరయ్య
పిక్కోలు కొండల్లో-కోరనన మంగన్న
పోరులోన ముందు నిలిచి-మాకు దారి చూపినారు
తుది వూపిరి వున్నదాక-శత్రువుతో పోరినారు
కొండమొదలు గిరిజనులు-అదే బాట పట్టినారు
రాజులన్న లచ్చమన్న-అడుగు ముందుకేసినారు
విల్లంబులు పట్టుకోని-వింటిబద్ద సారించి
మన్యప్రాంత వీరుడైన - అల్లూరికి తమ్ములంటు
నేలతల్లి ముక్తి కొరకు - పోరులోన నేలకొరిగి
భూమిపోరు ఇదేనంటు - మరోసారి చూపినారు

"గ్రామీణపేదలు, రైతాంగంపై ఋణభారం"

ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

ప్రొ॥ కె.ఆర్.చౌదరి , (రిటైర్డు ప్రొఫెసర్)ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం)

శర్మగారు మాట్లాడుతూ అనేక ఘటనలు చెప్పారు. ప్రభుత్వం ఇతర వ్యాపార సంస్థలు వసూలు చేయు విధానం మొ॥నవి. చెప్పారు. గ్రామీణ రుణభారానికి కారణాలు కూడా చర్చిస్తే బాగుంటుంది. చాలా జిల్లాల్లో రైతాంగ నష్టాల గురించి చర్చిస్తున్నాం. ఎక్కడికి పోయినా ఆకలి చావులు విన్పిస్తున్నాయి. లక్షలాది చిన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు వలసలు పోతున్నారు. ఈజిల్లా లోనే రెంటచింతల కౌలురైతులు మూత్ర పిండాలు అమ్ముకున్న విషయం మనకు తెలుసు. పారిశ్రామిక, వ్యాపార, ఉద్యోగ వర్గాలకు లాగా రైతుకు కూడా అప్పు అవసరము. ఉరివేసుకోవడానికి తాడు ఎంత అవసరమో వ్యవసాయానికి కూడా అప్పు అవసరమే. ప్రభుత్వం ఏంచేస్తుంది. అప్పు ఇచ్చే బాధ్యత నుండి కూడా తప్పుకొంది. వాణిజ్య, వ్యవసాయక మార్క్ఫెడ్లాంటి సంస్థాగత అప్పులు రైతులు తీసుకొంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్నా .... వేలకోట్ల రూపాయలు అప్పు ఇస్తున్నారు. వ్యవసాయానికి అప్పు చేయడం తప్పనిసరైంది. గతంలో ఈ పరిస్థితి లేదు. వ్యవసాయం వ్యాపారం అవుతోంది. రసాయన ఎరువుల వాడకం పెరిగింది. భూమి 35% మాత్రమే సాగునీ టిక్రింద వుంది. 65% మెట్టప్రాంతంలో ఉంది. ఇప్పటికీ మన వ్యవసాయం వెనకబడే వుంది. వరి దిగుబడి 10 నుండి 35కి పెరిగింది. ఇతర దేశాల్లో ప్రపంచ వరిలో 58, మొక్కజొన్న 98 స్థానాలు, 130 మందిలో మనస్థానం ఇది. అందువల్ల రైతుకి ఆదాయాలు తక్కువగా వస్తున్నాయి. వరంగల్ జిల్లాలో వందలమంది ఆత్మహత్యలకి కల్తీమందులు, ఎరువులే కారణాలు. ప్రభుత్వం సెక్యూరిటీ తీసుకోవడం విచిత్రం. రైతాంగానికి సంబంధించిన వ్యవసాయశాఖలోని అధికారుల్ని తీసివేసి రైతులను సాంకేతిక పరిజ్ఞానానికి దూరం చేస్తున్నారు. మార్కెట్లో కొన్ని లోపాలున్నవి. వినియోగదారులు చెల్లించే పైకం కూడా రైతులకు చేరడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కాదుకదా! మద్దతు ధర కూడా రైతుకి ఇవ్వడం లేదు. వ్యాపారస్తులు దీన్ని సాకుగా తీసుకొని కారుచౌకగా పంటల్ని కబళిస్తున్నారు.

ప్రభుత్వరుణ విధానాన్ని మనం పరిశీలిస్తే 1980 దశకం నుండి ఇప్పటివరకు సంస్థాగత ఋణాలు తగ్గాయి. ఇంకా తగ్గించమని కొన్ని సంస్థలు సిఫార్సు చేశాయి. ఈ బ్యాంకులు జనం కోసంకాదు. దీనివల్ల పేదలకు ఉప యోగం లేదు. వ్యవసాయం పేరుతో, ఆగ్రో ఇండస్ట్రీస్లపేరిట వ్యాపారులకి అప్పులు ఇస్తున్నారు. దీన్ని కూడా రైతులకే ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. హైటెక్ అగ్రికల్చర్ లాంటి వాటివల్ల క్రాప్లోన్స్ని తగ్గిస్తున్నారు. మనుషులు చేయాల్సినపనిని యంత్రాలు చేస్తున్నాయి. బ్యాంకులు ఋణాలు ఈ యంత్రాలకే ఇస్తున్నారు. ప్రపంచబ్యాంక్ చెప్పేదాని ప్రకారం - మార్కెట్రేటుకే ఆ విధానంలోనే ప్రభుత్వం రైతులకి ఋణాలి వ్వాలి. కొన్ని ప్రాంతాల్లో నెలకి 10% అప్పులు కూడా వున్నాయి. సొసైటివాళ్లు అప్పుకోసం అవమానించినందువల్ల ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భారతరైతు అప్పుల్లో పుట్టి, పెరిగి, ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు అనేది అక్షరాలా నిజం. ఆ అప్పులే వారసత్వంగా వస్తున్నాయి. విద్యుత్ విషయంలో మెట్ట ప్రాంత రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏప్రిల్ 1 నుండి 1429 రకాల సరుకుల దిగుమతిపైన ఆంక్షలు ఎత్తివేశారు. దీనివల్ల మన సరుకులకు గిరాకి, గిట్టుబాటుధర ఉండవు. వ్యవసాయం మరింత సంక్షోభంలో పడుతుంది. రైతులు ఆత్మహత్యకి దగ్గరౌతారు. బ్రిటీషు ప్రభుత్వంచేసిన ఋణ విమోచన చట్టంను వదిలేసారు. బీహార్లోనే కాక మద్రాసు ప్రభుత్వం కూడా శర్మగారు చెప్పిన చట్టాన్నే చేసింది. భూములు జప్తుచేయకూడదు. అనేది కూడా చట్టంలో ఉంది. 1938-40లలో ఇది అమలులో ఉంది. అప్పుల వివాదాల్ని రాజీచేసే సంస్థలుండేవి. ఈ చట్టాలన్నీ కాగితాలకే పరిమితమై ఉన్నాయి.



ఆచరణలోలేవు. ఉత్తర భారతదేశరైతులు ఋణాల ఊబిలో ఉండగా ఋణ మాఫీ చట్టంచేసారు. దీనివల్ల అనేక మంది రుణ విముక్తులయ్యారు. కాబట్టి ఈ విధంగా ఋణాలు రద్దుచేయడం మంచిది. దీన్ని వ్యతిరేకించడం కరెక్టు కాదు. ఈ వైపుగా చట్టాలు చేస్తే సరిపోదు. అమలులో పెట్టాలి. సంస్థాగత ఋణాలు పెంచాలని కూడా నేను భావిస్తున్నాను. వడ్డీ వ్యాపారస్తుల్ని కంట్రోల్ చేయడానికి కొన్ని సంస్థలు ఏర్పాటుచేయాలి. సెక్యూరిటీలు లేకుండా ఋణాలు ఇవ్వాలి. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయకుండా ఎన్ని చట్టాలుచేసినా ఫలితం ఉండదు. సాగునీరు కల్పించడం వ్యవసాయాభివృద్ధికి ఎంతో అవసరం. "రైతుబంధు" లాంటి పథకాలు రైతులకి అందడంలేదు. గిట్టుబాటుధర కల్పిం చాలి. ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకుంటున్నది. వ్యవసాయరంగంలో తన బాధ్యతల్ని విస్తృతం చేయాలి. ఏ దేశంలోనైనా వ్యవసాయాభివృద్ధి ప్రభుత్వ ప్రోత్సాహంతోనే జరిగింది. కానీ మన ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నది. ఇవన్నీ జరగాలంటే ప్రభుత్వవిధానాల్లో మార్పుకావాలి. రైతు అనుకూల విధానాలు చేపట్టాలి. దీనికై మనం పోరాడాలి. డిమాండ్స్ను రూపొందించి రైతు కూలీలంతా సంఘటితంగా పోరాడాలి.

"గ్రామీణ పేదలు-రైతాంగంపై ఋణభారం"పై తీర్మానం

10-15 సంవత్సరాల క్రితం ఒకసారి గుంటూరు, ప్రకాశంజిల్లాలోని ప్రత్తిపాడు-పర్చూరు ప్రాంతాల్లో ప్రత్తి రైతులు 20-30 మంది అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకొన్నారని మనకు తెలుసు. 1982 నుండి బ్రతుకుదెరువు లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొంటున్న విషయం మనకు తెలుసు. అయితే గత 4-5 సంవత్సరాలుగా రైతుల ఆత్మహత్యలు చాలా ఎక్కువయ్యాయి. ఒక్క వరంగల్లు జిల్లాలోనే 450 మంది ప్రాణాలు తీసుకొన్నారు. ఈ ఆత్మహత్యలు నేడు ఆంధ్ర ప్రదేశ్‌కే పరిమితమైనవిగా కూడా లేవు. తమిళనాడు, కర్నాటక,మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా రైతులు చాలా ఎక్కువ సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకొంటు న్నారు. ఇవి యింకా పెరిగే దుశ్శకునాలు ఎల్లెడలా కనిపిస్తున్నాయి.

దీనికి గల కారణాల గురించి అనేక అధ్యయనాలు జరిగాయి, జరుగుచున్నవి. ఈ అధ్యయనాలు రైతుల దివాళాస్థితికి, ఆత్మహత్యలకు చెపుతున్న ముఖ్య కారణాలు ఈ విధంగా వున్నాయి.

1. సహకార పరపతి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రైతులకు దీర్ఘకాలిక రుణాలిచ్చే 1960-70 నాటి విధానాలను ప్రభుత్వాలు ఎత్తి వేయటం. ఇచ్చిన వరకైనా వాటిని భూస్వాములకు యివ్వటం.
2. 1972 తర్వాత రైతులకు కమర్షియల్ బ్యాంకుల ద్వారా ఇవ్వటం ప్రారంభించిన రుణాలను, సరళీకరణ ఆర్థిక విధానాల్లో బాగా తగ్గించి వేయటం.
3. బ్యాంకులు కుడా రుణాలపై చక్రవడ్డీ వసూలు చేయడం.
4. గ్రామాల్లోని భూస్వాములు, పట్టణాల్లోని వ్యాపారుల నుండి నూటికి రూ॥ 3, రూ॥ 6 వడ్డీకి అప్పు తెచ్చుకోవాల్సిన పరిస్థితి.
5. నాసిరకం పురుగుమందులు, విత్తనాలు, ఎరువుల వల్ల దిగుబడి దారుణంగా పడిపోవటం.
6. ప్రపంచబ్యాంకుకి అనగా అమెరికాలాంటి సామ్రాజ్యవాదదేశాలకు అమ్ముడుపోయిన పాలకులు, ఆ సామ్రాజ్యవాద దేశాల చౌక వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలోకి వరద లాగా అనుమతించటం వల్ల మన రైతుల పంటలకు గిట్టుబాటు ధరేగాక ఉత్పత్తి ధర కూడా లభ్యంకాకపోవటం.
7. ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల ఎరువుల ధరలు, పురుగు మందుల ధరలు, కరెంటు ఖర్చు, నీటి తీరువా ఖర్చులు తీవ్రంగా పెరిగాయి.
8. ఐ.టి.డి.ఏ. వంటి సంస్థలున్నా గిరిజనులకు ఋణసౌకర్యం అందుబాటులో లేకపోవటమేకాక, భూస్వాములు గిరిజనుల పేరిట రుణాలు తెచ్చుకుంటున్నారు. నోటీసులతో అధికారులు గిరిజనులను వేధిస్తున్నారు. మైదాన ప్రాంతాల నుండి వెళ్ళిన గిరిజనేతర వడ్డీ వ్యాపారులు కొద్దిపాటి అప్పులిచ్చి గిరిజనుల భూములను గుంజుకొన్న ఎన్నో ఘటనలు శ్రీకాకుళ రైతాంగపోరాట కాలంలో వెలుగులో కొచ్చాయి. ఇప్పటికీ పరిస్థితి అలానే కొనసాగుతోంది. అప్పులు తిరిగి తీర్చేందుకు తమ వ్యవసాయ, అటవీ ఉత్పత్తులను షావుకార్లకు కారుచౌక రేట్లకు అమ్ముకోవాల్సి వస్తోంది. గిరిజనుల శ్రమలో ఒక ప్రధానభాగం వడ్డీ దోపిడీకే పోతోంది.

ఈ అన్ని కారణాలవల్ల రైతులకు వస్తున్న ఆదాయం అవుతున్న ఖర్చుకన్నా తక్కువగా వుంటున్నది. అప్పు పేరుకు పోతున్నది. దానికి చక్రవడ్డీ తోడవుతుంది. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, బ్యాంకుల వాళ్ళు రైతుల భూములు, ఇల్లు-వాకిలి, చివరకు ఇల్లాళ్ళ మెడల్లోని మంగళ సూత్రాలను సహితం వేలం వేస్తున్నారు. ఈ బాధలను భరించలేక రైతాంగం పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. కాని ఈ ఆత్మహత్యలవట్ల మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి స్పందన అత్యంత క్రూరంగా వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రచురించిన వ్యవసాయ రంగ శ్వేతపత్రం ఈ సమస్యను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క రైతు వ్యతిరేక విధానాలను ఈ మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ క్రింది ముఖ్య అంశాలతో వ్యవసాయరంగ విధానాన్ని సాధించుకోవటం కోసం రైతాంగం ఉద్యమించాలని ఈ మహాసభ పిలుపునిస్తోంది.

1. వ్యవసాయరంగాన్ని ప్రాధాన్యతా రంగంగా ప్రకటించాలి.
2. వంటభూముల అభివృద్ధికి 8% బారువడ్డీకి దీర్ఘకాలిక ఋణాలుఇవ్వాలి.
3. పంటలు పండించటంకోసం రైతుకు ఖర్చయ్యేదాంట్లో 80% మేర 4% బారు వడ్డీ చొ॥న మధ్యకాలిక రుణాలు యివ్వాలి.
4. ప్రపంచబ్యాంకు ఆదేశిత విధానాలకు ప్రభుత్వాలు తలవంచరాదు.
5. పంట పండించడానికి అయ్యే ఖర్చుపై 25% చేర్చి గిట్టుబాటుధరగా ప్రకటించి, ఆ ధరకే వ్యవసాయ ఉత్పత్తులను కొనే ఏర్పాటు ప్రభుత్వం చేయాలి. ఇంతకన్నా తక్కువ ధరకు కొనే వారిని శిక్షించే చట్టాలు తేవాలి.
6. రైతులకు నాసిరకం ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) (వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు) అమ్మే వ్యాపారులను కఠినంగా శిక్షించే చట్టాలనుచేసి, అమలుచేయాలి.
7. అసలుపై 10శాతం బారువడ్డీమించి ఇచ్చిన ప్రైవేటు వ్యాపారుల రుణాలు చెల్లవని వెంటనే ప్రభుత్వం చట్టం చేయాలి. అసలుకు రెట్టింపు మించిన భాగాన్నంతటిని రద్దుచేస్తూ ప్రభుత్వం చట్టం చేయాలి.

సెషన్ 2

'గ్రామీణ పేదల భూమి సమస్య-ప్రభుత్వ సంస్కరణలు-చట్టాలు'



వేదికపై ఎడమనుంచి : జె.వి. చలపతిరావు, కొల్లిపర వెంకటేశ్వరరావు, కనమతరెడ్డి అంజిరెడ్డి (అధ్యక్షులు), సి.భాస్కరరావు

8-04-2001 మధ్యాహ్నం జరిగిన 2వ సెషన్‌కు రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కా॥ కనమతరెడ్డి అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. కా॥ అంజిరెడ్డి "గ్రామీణ పేదల భూమి సమస్య-ప్రభుత్వ సంస్కరణలు-చట్టాలు" అంశాన్ని వివరిస్తూ, దేశంలోని ప్రతి గ్రామంలో రైతుకూలీలున్నారు. వీళ్ళంతా ఐక్యమై ఉద్యమించాలి. అందుకు దేశంలోని కమ్యూనిష్టు విప్లవకారులుగా మనమంతా ఐక్యంకావాలి. కొండ మొదలు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వం చేయాల్సిన భూసంస్కరణలు మనము చేసాము. గోదావరి జిల్లాలో కూడా అంతే. మనము ఎక్కడైనా పట్టాభూములు పంచగలిగామా? అని ప్రశ్నించుకుంటే అదిలేదు. కాబట్టి అలా జరగాలంటే మనం విప్లవానికి సిద్ధం కావాలి. అప్పుడు ప్రజలకు అధికారం వస్తుంది. భూముల్ని పంచగలుగుతాము. గ్రామ రాజ్యాల్ని ఏర్పాటు చేయగలిగితేనే ఇది సాధ్యమవుతుంది. తర్వాత ఈ అంశంపై ముఖ్యవక్తగా విచ్చేసిన యం.యల్.కమిటీ రాష్ట్ర కార్యదర్శి కా॥ కొల్లిపర వెంకటేశ్వరరావు ప్రసంగించారు.



"భూసంస్కరణ చట్టాల అమలు కొరకు ఉద్యమించాలి"

కామ్రేడ్ కొల్లిపర వెంకటేశ్వర రావు, గ్రామీణ పేదల సంఘం

కామ్రేడ్స్!

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) అధ్యక్షులు కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి గారు 'గ్రామీణపేదలు-భూమిసమస్య - ప్రభుత్వ సంస్కరణలు-చట్టాల' గురించి మాట్లాడవలసిందిగా నన్ను ఆహ్వానించారు. ఇది అమరులు కామ్రేడ్ కొల్లా వెంకయ్యగారి నాయకత్వాన పనిచేసిన మాకు, మార్క్సిస్టు-లెనినిస్ట్ కమిటీ (ఆంధ్రప్రదేశ్)కి, మా 'గ్రామీణ పేదల సంఘానికి' ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాం. అందుకు మీకు మా ధన్యవాదములు.

పురాతన కాలంలో భూయాజమాన్యం

భూమి సమస్య అనేది చాలా క్లిష్టమైనది మరియు చాలా కీలకమైనది. భారతదేశంలో భూ సంబంధాలు పురాతన కాలం నుండి నేటి వరకు అనేక మార్పులు చెందుతూ వచ్చాయి.

పురాతనకాలంలో మనుస్మృతి ప్రకారం భూమిపైగల చెట్టును మొట్టమొదటగా కొట్టిన వానిది లేక భూమిని దున్నినవానిదే ఆ భూమి. దక్షిణ భారతదేశంలో గ్రామ భూములన్నీ గ్రామ సభలకుచెందినవిగా సమిష్టిగా ఉండేవి. రాజుకు భూమిపై ఆస్తిహక్కులేదు. అతనికి గ్రామస్థులు ఉత్పత్తి చేసిన దానిలో "భాగ" హక్కు మాత్రమే గలదు. ఆనాడు ఉత్పత్తి చేసిన దానిలో 1/4వ వంతు వరకు రాజుకు చెల్లించవలసిన సాంప్రదాయిక భాగంగా ఉండేది.

సమాజ పరిణామక్రమంలో వ్యవసాయం అభివృద్ధి అవుతూ దానికి అనుబంధంగా చేతివృత్తులు అభివృద్ధి అయినాయి. వేరు వేరు వృత్తులు చేసేవారే వేరువేరు కులాల వారు అయినారు. ప్రపంచంలో ఇతర దేశాలలో కూడా ఈ అభివృద్ధి క్రమం ఉన్నప్పటికీ, మన దేశంలో మాత్రమే ఒక వృత్తిని చేస్తున్న కులం వారు పుట్టుకతోనే ఆ కులవృత్తిని చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. రాజ్యం కూడా ఈ వర్ణాశ్రమ ధర్మాన్ని లేక కులధర్మాన్ని పాటించాలనీ నియమ నిబంధనలు ఏర్పరచింది.

వాటిని గూర్చి కారల్‌మార్క్స్ ఇలా అన్నారు:


"ఈనాటి వరకు సాగిన ఆ చిన్న అత్యంత పురాతన భారత సమాజాలు (కమ్యూనిటీలు) భూమి అందరికీ చెందినది అన్న దానిపై ఆధారపడినాయి. వ్యవసాయం, చేతివృత్తులు ఒకదానితో మరియొకటి (పడుగుపేకలలా) సమ్మిళితమై మారనటువంటి శ్రమ విభజనపైన పనిచేస్తున్నది. (మార్క్స్ కేపిటల్ వాల్యూమ్ నెం1 పేజి 337 ఎడిషన్ 1977 మాస్కో) ఇదంతా మొగలు చక్రవర్తుల పూర్వకాలంలోనిది.

మొగలు చక్రవర్తుల కాలంలోకొన్ని పరిమిత హక్కులు లభించాయి.

1. రైతుకు భూమిని వారసత్వంగా ఆక్రమించుకొని ఉండే హక్కు గలదు.

2. అయితే-భూమిని అమ్మటం కాని, కొనటం గానీ చేయడం లేదు.

3. వస్తురూపంలో నున్న శిస్తును వసూలు చేయటానికి పాటను పెట్టి ఆ స్థిరమైన రెవిన్యూను రాజుకు చెల్లించే పాటదారులుగా, రాజుకు-రైతులకు మధ్య దళారులుగా జమిందారులు ఉద్భవించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో ఒక ప్రాంతం తరువాత



మరొక ప్రాంతాన్ని ఆక్రమించుకున్న తరువాత భూమి అంతా రాజ్యానిదై రాజ్యం ఒక పెద్ద భూస్వామి అయ్యింది. పంట పండిందా లేదా అనేదానితో సంబంధం లేకుండా స్థిరమైన శిస్తు నగదురూపంలో చెల్లించవలసిన పద్ధతి ప్రవేశపెట్టబడింది. 1793లో లార్డ్‌కారన్‌వాలిస్ జమిందారులకు వారికి గల ఎస్టేటులపై ఆస్తి హక్కును కల్పించారు. దానితో రైతులు జమిందారుల యొక్క కౌలుదారులుగా మారారు. అంతేకాకుండా బ్రిటీష్‌పాలనా కాలంలో 'అమ్మటానికి, కొనటానికీ వీలైన వ్యాపార సరుకుగా భూమి మారింది. కరువు పరిస్థితులు ఏర్పడిన కాలంలో భూమిని అమ్మివేసి సాంప్రదాయికంగా వస్తున్న హక్కులను కోల్పోయి రైతులు - 'కూలీలు'గా మారారు. బ్రిటీష్‌వారు చేనేత కార్మికులకు తక్కువ జీతాలిచ్చి వారి నరుకులను బలవంతంగా తీసుకొని (కొన్ని సందర్భాల్లో దొంగతనంగా కూడా) దేశీయ సరుకులపై అధిక సుంకం విధించి, విదేశీ పారిశ్రామిక





వస్తువులను చౌకగా దిగుమతి చేసి చేతి వృత్తులను దెబ్బతీశారు. చేతివృత్తుల వారు కూడా వ్యవసాయ కార్మికులుగా మారారు.

అలా రైతులలో అత్యధిక భాగమూ మరియు చేతి వృత్తుల వారు గ్రామీణ పేదలుగా మారారు.

మరొకవైపున బ్రిటీష్ వారికి అనుకూలంగా వున్న రైతులలో ఒక చిన్న భాగమూ, వడ్డీ వ్యాపారులూ భూస్వాములుగా మారారు.

భూస్వామ్య పద్ధతులు

ఆంధ్రప్రాంతంలో మూడు భూస్వామ్య పద్ధతులుకలవు

1. జమీందారీ పద్ధతి 2. ఇనాందారీ పద్ధతి 3. రైత్వారీ పద్ధతి.

జమీందారీ పద్ధతి : జమీందారులు బ్రిటీష్ ప్రభుత్వానికి స్థిరమైన శిస్తు చెల్లించేవారు. కానీ జమీందారులు మాత్రం రైతుల నుండి అధికంగా శిస్తును వసూలు చేయటమే కాకుండా, వారికిష్టమొచ్చిన రీతిలో శిస్తును పెంచారు. ఉదాహరణకు మునగాల పరగణాలలో 1802 నుండి 1933 వరకు బ్రిటీష్ ప్రభుత్వానికి జమిందారులు చెల్లించవలసినది 4008 రూ॥లు మాత్రమే. కానీ అదేకాలంలో జమీందారుల ఆదాయం మాత్రం 6012 రూ॥లు నుండి 1,30,000 రూ॥లకు పెరిగింది. ఇలాగే ఇతర జమీందారులు కూడా చేశారు.

1906లో మద్రాస్ ల్యాండ్ ఎస్టేట్ చట్టము వచ్చింది. దీని ప్రకారం సామూహిక భూమిపై జమీందారులకు సొంతహక్కు వచ్చింది. ఆ భూములను కౌలుకిస్తూ వచ్చారు. ఈ చట్టం ప్రకారం "ముఠా ముస్తాదారు" ముఖాసాదారు అనే భూస్వామ్య వర్గాలు ఏర్పడ్డాయి.

ఇనాందారీ పద్ధతి : రాజు మెప్పు పొందిన ఉద్యోగస్తులకు, సమాజానికి సేవలందించే వారికి ఇచ్చిన భూములను "ఇనాం" భూముల నేవారు. ఈ "ఇనాం" భూముల స్వభావం కొన్నిశ్రేణుల వారికి "బహుమతి"గా యిచ్చినవిగా ఉంటాయి. ఒక గ్రామం కానీ లేదా కొన్ని గ్రామాలను కలిపి బహుమతిగా యిస్తే "మేజర్ ఇనాం" (శోత్రీయం) గానూ, గ్రామంకన్నా తక్కువభాగం బహుమతిగా యిస్తే మైనర్ ఇనాం" (ఖండిక)గా పరిగణించేవారు. ఇనాందార్లుకూడా శిస్తు వసూలుచేయుటకు మాత్రమే హక్కుదార్లు.

రైత్వారీ పద్ధతి : దీనిని 1792లో మద్రాస్ ప్రోవిన్స్‌లో ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిలో భూమిని సాగుబడి చేసే రైతు ప్రభుత్వానికి నేరుగా శిస్తు చెల్లించవచ్చు. ప్రభుత్వాధికారి రైతు నుండి "శిస్తు"వసూలు చేస్తాడు. అయితే ప్రభుత్వానికి శిస్తు చెల్లించే ప్రాతిపదికపై తమకు అనుకూలంగా ఉన్నవారికి పెద్దపెద్ద సారవంతమైన భూఖండాలకు రైత్వారి పట్టాలు యిచ్చారు.

బెంగాలు ల్యాండ్ రెవిన్యూ కమీషన్‌వారి నివేదిక ప్రకారం మద్రాస్ రాష్ట్రంలో జమిందారులు ఎకరాకు 6 అణాలు చెల్లిస్తే, రైత్వారీ ప్రాంతంలో రైతులు ఎకరానికి రూ॥ 2-50 పైసలు చెల్లించారు. నగదు రూపంలో శిస్తు 'నిర్బంధలెవీ' విధానం వలన రైతాంగం ఋణభారంలో మునిగిపోయింది.

1931-34 సంవత్సరాల మధ్య మద్రాసు రాష్ట్రంలో కోటి ఎకరాలకుపైగా భూమి వడ్డీ వ్యాపారులు, వ్యాపారస్తుల చేతుల్లోకి మారిందని అంచనా వేయబడింది.

జమీందారీ విధానమును ఇంగ్లీషు వారి యొక్క "భూస్వామ్య విధానం" చిత్రీకరణ గానూ, "రైత్వారీ విధానం" ఫ్రెంచివారి రైతు యాజమాన్య విధానం యొక్క చిత్రీకరణ గానూ - కారల్‌మార్క్స్ పేర్కొన్నారు.

జమీందారి విధానంలో లాగానే రైత్వారీ విధానంలో కూడా భూస్వాములు ఉన్నారు.

జమీందారీ విధానం రద్దు చేసినప్పుడు ఆయా ప్రాంతాల్లో రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లైంది.

హైదరాబాదు రాష్ట్రంలో భూస్వామ్య విధానాలు : హైదరాబాదు రాష్ట్రాన్ని నిజాం ప్రభువులు పరిపాలించేవారు. వీరి పాలనాకాలంలో భూస్వామ్యవిధానంలో ఐదు పద్ధతులు కలవు. 1. జాగీర్దారీ పద్ధతి 2. సంస్థానాలు 3. ఇనాందారీ పద్ధతి. 4. సర్పెఖాస్ పద్ధతి 5. ఖాల్సా లేదా దివానీ లేదా రైత్వారీ పద్ధతి.

జాగీర్దారీ పద్ధతి : నైజాం నవాబుకు ప్రత్యేకంగా సేవ చేసినవారికి ఉచితంగా దానపూర్వకంగా యిచ్చిన గ్రామాలను 'జాగీర్' అనేవారు. జాగీర్ యొక్క యజమానిని జాగీర్దార్ అనేవారు. వీటిలో కొన్ని నైజాంకు కౌలు చెల్లించేవీ, కౌలు చెల్లించనవసరం లేనివీ ఉండేవి. ఈ జాగీర్‌లు హైదరాబాదు రాష్ట్రంలో 6,535 గ్రామాల్లో 40 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం వరకు వ్యాపించి ఉండేవి. 1949 నాటికి 1500 మంది జాగీర్దార్లు ఉన్నారు.

సంస్థానాలు : చిన్నచిన్న ప్రాంతాలకు హిందూ రాజులు అధిపతులుగా ఉండేవారు. వారికి పరిపాలనాధికారాలు ఉండేవి. హైదరాబాద్ రాష్ట్రంలో 5 పెద్ద సంస్థానాలతో కలిపి మొత్తం 14 సంస్థానాలుండేవి. 5 సంస్థానాల్లో పరిపాలన అంతా సంస్థానాధిపతులదే. వీరి అధీనంలో 497 గ్రామాలు 5,030 చ॥మైల్ విస్తీర్ణం భూమి ఉండేది.

ఇనాందారీ పద్ధతి : కొన్ని విధులను నిర్వహించినందుకు పారితోషికంగా ప్రభుత్వం ఈ భూములను దానిపై వచ్చే శిస్తును పొందే హక్కును పూర్తిగానో, పాక్షికంగానూ యినాందార్లకు సంక్రమింపజేసింది.

సర్పెఖాస్ : ఇది నిజాం సొంత ఖర్చులకోసం నిర్దేశించిన భూమి లేదా గ్రామాలు, 1374 గ్రామాల్లో 5,682 చ॥మైళ్ళ విస్తీర్ణం నైజాం సొంత ఖర్చులకింద ఉండేది.

ఖాల్సా లేదా దివానీ లేదా రైత్వారీ : ఇది హైదరాబాదు రాష్ట్రంలో 60% విస్తీర్ణంలో

ప్రభుత్వ ప్రత్యక్ష పాలనక్రింద ఉండేది. ప్రభుత్వ యంత్రాంగమే శిస్తు వసూలు చేసేది. ఈ ప్రాంతలో సర్వే సెటిల్‌మెంటు విధానాన్ని 1875లో ప్రవేశపెట్టటానికి ముందు మధ్య దళారీల పద్దతి ఉండేది. శిస్తును వసూలుచేసే అధికారం 'వేలం' వేసి మధ్యవర్తులకు యిచ్చారు. వారినే దేశ్‌ముఖ్‌లు, సర్ దేశ్‌ముఖ్‌లు, దేశాయ్, సర్ దేశాయ్ అని పిలిచేవారు. వీరికి శిస్తు వసూలు చేసే అధికారం ఉండటం వలన అనేక మార్గాల ద్వారా అనేక వేల ఎకరాలు తమ పేర్లమీద రాసుకొని 1875 తర్వాత అతి పెద్ద భూస్వాములుగా చెలామణి అయ్యారు.

60% ప్రత్యక్ష నిజాం పాలన క్రింద ఉండగా 40% విస్తీర్ణం జాగీర్దార్‌లు, సంస్థానాధిపతులు, ఇనాందార్లు, సర్వెఖాస్‌ల క్రింద ఉన్నది. 1948లో జమీందారీ వ్యవస్థ రద్దుకాక పూర్వం మద్రాసు రాష్ట్రంలోని రైత్వారీ ప్రాంతంలో భూస్వాములకు సగటు భూమి 100 ఎకరాలు ఉండేది. ఆంధ్రప్రాంతంలోని 6 జిల్లాల్లో (విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ, నెల్లూరు, చిత్తూరు) 448 మంది జమీందార్లుండేవారు.

తూర్పుగోదావరి జిల్లాలోని మొత్తం భూమిలో 70%, నెల్లూరు జిల్లాలో 50% భూమి జమిందారుల అధీనంలో ఉండేది. ఆనాటి విశాఖజిల్లా పరిధిలో (ఇప్పటి శ్రీకాకుళం, విజయనగరం) భూవిస్తీర్ణములో 181 జమీన్‌ల క్రింద 32 లక్షల 75 వేల ఎకరాల సాగుభూమి ఉండేది. సగటున ఒక్కొక్కరికీ 16 వేల ఎకరాలు ఉండేది.

జమీందారులు భూమిశిస్తుతో పాటు ఇంటిపన్ను, వృత్తిపన్ను, మగ్గం పన్ను, అనేక అక్రమపన్నులు నిర్బంధంగా వసూలు చేసేవారు. జమీన్‌దారులు ఇళ్ళల్లో ఏ శుభకార్యం జరిగినా రైతులు, కౌలుదారులు విధిగా చేసే వెట్టిచాకిరీతోపాటు కట్నాలూ, కానుకలు చెల్లించవలసి ఉండేది. నైజాం జారీ చేసిన ఫర్మానాలో 82 రకాల అక్రమ నిర్బంధ వసూళ్ళుండేవి. వీటితో విసిగి వేసారిన రైతాంగం తిరుగుబాటు చేసింది. 1937లో ఆంధ్రరైతులు ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు రైతు యాత్ర జరిపారు. జమీందారీ విధానం రద్దు కొరకు ఉద్యమం నిర్వహించబడింది. 1936-40 సంవత్సరాల మధ్య జమీందారులపై రైతులు తిరుగుబాట్లు చేశారు. ఆంధ్ర ప్రాంతంలోని కృష్ణా జిల్లా మునగాల పరగణా లో సత్యాగ్రహం రూపంలో తిరుగుబాటు చేశారు. మందస (శ్రీకాకుళం జిల్లా)లో రైతాంగ తిరుగుబాటు సంఘర్షణ రూపం తీసుకొన్నది. ముగ్గురు రైతులు పోలీసు కాల్పుల్లో మరణించారు.

ఆంధ్ర ప్రాంతంలో జమీందారీ విధానం రద్దు : 1938లో ప్రకాశం కమిటీ రిపోర్టు ఆధారంగా తయారుచేసిన మద్రాస్ ఎస్టేట్ రద్దు-రైత్వారీకి మార్పు బిల్లు 1949 ఏప్రిల్ 19న శాసనసభ ఆమోదం పొంది 1950లో రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం పర్మినెంట్ సెటిల్‌మెంట్ ఎస్టేట్ గ్రామీణ భూములు, అడవులు, గనులు, ఖనిజాలు భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోకి వచ్చాయి. జమీందారులకు నష్టపరిహారాన్ని చెల్లించారు. సొంత సేద్యం కోసం సారవంతమైన వేలాది ఎకరాల భూమి వీరికి వదలి వేయటం జరిగింది. దీనితో జమీందారులు పెద్దపెద్ద భూస్వాములుగా మారారు. ఆంధ్రప్రాంతంలో జమీందారీ వ్యతిరేకపోరాటాల తీవ్రత ఎక్కువగా ఉన్నందున - జమీందారీ రద్దు చట్టం అత్యంత వేగంగా తీసుకురావటం జరిగింది.

పైన మనం తెలంగాణా ప్రాంతంలో భూమి ఏ విధంగా కొద్ది మంది భూస్వాముల, పరిపాలకుల చేతుల్లో ఉన్నదో స్థూలంగా పరిశీలించాం. నైజాం కానీ ఇతర పాలకులు కానీ భూమిపై ఆధారపడి నిత్యం శ్రమించే రైతులనూ, పేదలనూ నిత్యం అక్రమ వసూళ్ళు, నిర్బంధం, రైతుల భూములను ఆక్రమించుకోవటం, వెట్టిచాకిరీలతో హింసించారు. నైజాం ప్రజలపై దోపిడీ పీడన పెరిగింది.

1940 నుండి కమ్యూనిస్టుపార్టీ తెలంగాణా ప్రాంతంలో పనిచేయటం ప్రారంభించింది. 1946లో రైతాంగం సాయుధ పోరాటానికి సిద్ధమైంది. రైతులుప్రజా కమిటీలను ఎన్నుకున్నారు. భూస్వాములు రైతుల నుండి వివిధ రూపాల్లో అన్యాక్రాంతం చేసుకున్న భూములను ప్రజాకమిటీలు స్వాధీనం చేసుకొని రైతులకిచ్చివేశాయి. ఇలా ప్రజా కమిటీలు పనిచేస్తుండగా కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం-సైన్యాలను నైజాం రాష్ట్రానికి పంపి, పోలీస్‌చర్య జరిపి, భూస్వాములకు గ్రామాల్లో అధికారాన్ని తిరిగికట్టబెట్టింది. ఈ సందర్భంలో రైతుకూలీలు 4000 మందికిపైగా భూమి దక్కించుకోవటం కోసం అమరులైనారు. 10 లక్షలమంది వివిధ రూపాల్లో చిత్రహింసలకు గురై జైళ్ళపాలైనారు. మొట్టమొదటిసారిగా ఈ పోరాటం దున్నేవారికే భూమి నినాదం, భూమికోసం, భుక్తికోసం పోరాటం అనే నినాదాలు దేశరైతాంగం ముందుంచింది. ఆంధ్రప్రాంతంలో మాదిరిగానే తెలంగాణాలో కూడా 1949 ఆగస్టు 15న "హైదరాబాద్ జాగీర్ల రద్దు చట్టం" ప్రకటించారు. దీని ప్రకారం జాగీరు భూములను, సర్వెకాస్ భూములను - రైత్వారీ భూములుగా ప్రకటించారు. 1949 సెప్టెంబర్ 14న మరొక "హైదరాబాద్ జాగీర్ల రద్దు" నిబంధనల చట్టాన్ని రూపొందించారు. దాంతో పెద్ద జాగీర్లను ప్రభుత్వం 3 రోజుల్లో (18 నుండి 20 తేదీ వరకు) మిగతా జాగీర్లను 10 రోజుల్లో (20 నుండి 29 వరకు) స్వాధీనం చేసుకొన్నది. ఈ చట్ట ప్రకారం 18 కోట్లు నష్టపరిహారం జాగీర్దార్లకు ఇవ్వాలని నిర్ణయించారు. 1990 జులై వరకు 23.97 కోట్లు చెల్లించారు. ఇంకా (1990 జులై లెక్క ప్రకారం) 99.56 కోట్లు చెల్లించవలసియున్నది.

దేశంలో 40 శాతం భూమి మధ్యవర్తుల క్రింద ఉన్నది. అంటే పైన పేర్కొన్న వివిధ తరహాల్లో భూస్వామ్య పద్దతుల క్రింద వున్నది. 1948లో జమీందారీ వ్యవస్థ రద్దుచేయాలని చట్టం తేబడింది. ఆ జమీందార్లకు నష్టపరిహారం చెల్లించటానికి 600 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. 1969 నాటికి వారికి 270 కోట్ల రూపాయలు చెల్లించబడింది. అది కాంగ్రెస్ ప్రభుత్వం కాకుండా కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్నట్లైతే నష్టపరిహారం ఏమీ చెల్లించకుండా ఈ వ్యవస్థను రద్దు చేసివుండేది.

కౌలుదారులు - భూమి సమస్య: ఆంధ్రరాష్ట్రంలోనూ, తెలంగాణాలోను కౌలుదారులుగా వున్న గ్రామీణపేదల పరిస్థితిని పరిశీలించుదాం.

కౌలుదారుల సమస్య భూస్వామ్య విధానంతోపాటు వచ్చింది. ఇది జమీందారీ

విధానం ఉన్న ప్రాంతంలోనే కాకుండా - రైత్వారీ ప్రాంతంలో కూడా ఉన్నది. జమీందారీ విధానం రద్దు కావటంతో జమిందారుల సొంతభూములుగా చెప్పబడు తున్న భూములను, వూర్వం సాగుచేస్తున్న వ్యవసాయదారులు ఆ భూస్వాములకు కౌలుదారులయ్యారు. మాజీ జమీందారులు భూస్వాములయ్యారు. వ్యవసాయదారులు కౌలుదారులయ్యారు. మాజీ జమిందారులు తాము సొంత సేద్యం చేసుకుంటామని చెప్పి, పాత కౌలుదారులను భూమినుండి వెళ్లగొట్టారు. కొత్త కౌలుదారులను నోటి (ఓరల్ ఎగ్రిమెంట్ ఆన్ లీజ్) కౌలు మీదే పెట్టు కున్నారు. రికార్డులను బట్టి కౌలుదారులు తగ్గినట్లుగా కనబడుతుంది. నిజానికి కౌలుదారులు పెరిగారు.

కౌలుదారీ రక్షణ చట్టాలు వచ్చిన తర్వాత అవి కౌలుదారీ భక్షణ చట్టాలుగా మారాయి.

తెలంగాణాలో కౌలుదారీ చట్టాలు : హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచనను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 1950 జూన్ 10న ఈ చట్టాన్ని ప్రకటించింది. 1951లో సవరణలు చేశారు. ఈ చట్టాన్ని బట్టి-

1. వివిధ మత ధర్మసంబంధ 'ఇనాం' భూములకు తప్ప అన్ని వర్గాల భూములకు ఈ చట్టం వర్తిస్తుంది.

2. 1933-43 మధ్యకాలంలో వరుసగా ఆరు సం॥లు తక్కువ కాకుండా భూములను కౌలుచేస్తున్న వారిని లేదా 1948 సంవత్సరం నుండి 6 సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్నవారిని "రక్షిత" కౌలుదారులుగా గుర్తిస్తారు.

3.కౌలుదారులను - కౌలుకు తీసుకున్న కాలంలో కౌలు సక్రమంగా, సరైన సమయంలో చెల్లిస్తున్నప్పుడు తొలగించే వీలులేదు.

4.రక్షిత కౌలుదారుడు తాను సేద్యం చేస్తున్న భూమిని ప్రభుత్వానికి, భూ తనఖా బ్యాంకుకు, సహకార బ్యాంకుకు తనఖా పెట్టుకోవచ్చు.

5. కౌలు పరిమాణం మెట్టభూముల విషయంలో భూమి రెవిన్యూ కంటే 4 లేక 5 రెట్లు మాగాణి భూములకు 3 లేదా 4 రెట్లు ఉండవచ్చును.

6.భూస్వామి శ్రమరూపంలో కానీ, ఇతర బహుమానాల రూపంలో ఎటువంటి కౌలు పొందరాదు.

7. రక్షిత కౌలుదారు మెట్టభూమి అయినచో భూమిశిస్తుకు 60 రెట్లు, మాగాణి అయినచో భూమిశిస్తుకు 24 రెట్లు 6 సంవత్సరాలలో 12 కిస్తీలలో నగదు చెల్లిస్తే పట్టాదారు అవుతారు.

1953లో కౌలు-వ్యవసాయ భూముల సవరణ చట్టం హైదరాబాదు చేయబడింది. ఈ శాసనం రక్షిత కౌలుదారుడికి తాను సేద్యం చేసే భూమి తాను కొనటానికి అవకాశం ఇచ్చింది. భూస్వామి కూడా ముందు కౌలుదారునికే భూమిని అమ్మజూపాలి.

1950 కౌలుదారీ చట్టానికి వివిధ సంవత్సరాలలో చేసిన సవరణల ప్రకారం 1992 వరకు 2,39,310 రక్షిత కౌలుదారులు న్నారు. వీరి అధీనంలో 14,25,944 ఎకరాల భూమి ఉంది. కౌలుదార్లకు యాజమాన్యపు హక్కును లభింపజేసే 38ఇ సెక్షన్ ప్రకారం 6,65,288 ఎకరాలకు సంబంధించిన 1,06,965 మంది కౌలుదార్లు యాజమాన్యపు హక్కు సర్టిఫికెట్లు పొందారు. కాని దానిలో 4,64,288 ఎకరాలకు సంబంధించిన 75,193 మంది కౌలుదార్లు మాత్రమే వాస్తవికంగా భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ చట్టం ప్రకారం భూస్వామి సొంత వ్యవసాయం కోసం కౌలుదార్లను బేదఖల్ చేసే స్వేచ్ఛ ఉండటం వల్ల నమోదుచేయని, దాచివుంచిన, మాట పూర్వకమైన కౌలు ఒప్పందాలు పెరిగాయి.

ఆంధ్ర ప్రాంతంలో కౌలువిధానాలు : ఈ ప్రాంతంలో రెండు రకాల కౌలుదారులున్నారు. 1. జిరాయితీ హక్కున్న కౌలుదారులు 2. ఏ హక్కులు లేని కౌలుదారులు.

జిరాయితీ హక్కు ఉన్న కౌలుదారులు : జిరాయితీ హక్కున్న కౌలుదారులకు కౌలు చెల్లిస్తున్నంతకాలం రక్షణ వంశపారంపర్యంగా ఉండేది. చెల్లించవలసిన కౌలు పరిమాణంలో మార్పు హెచ్చుగా ఉండకపోవడం, అభివృద్ధి కార్యక్రమాల ఖర్చును భూస్వామి భరించటం, భూస్వామి తన భూమి అమ్మాలనుకున్నా మొదట కౌలుదారునికి కొనే అవకాశం ఇవ్వటం మొదలైన రక్షణ లుండేవి. జిరాయితీ హక్కు వున్న కౌలుదారులు తక్కువగా వుండేవారు.

ఏ హక్కు లేని కౌలుదారులు: వీరు అధికంగా ఉండేవారు. 1956లో ఆంధ్ర వ్యవసాయ కౌలు దారుల రక్షణ ఆర్డినెన్స్ జారీ చేసి కౌలుదారుల బేదఖలును నిరోధించటం జరిగింది.

తెలంగాణాలో కౌలుదారులు సేద్యం చేస్తున్న కౌలు భూములను న్యాయమైన ధరలకు భూస్వాముల నుండి కొనటానికి చట్టాలను రూపొందిస్తే - ప్రక్కనే ఉన్న ఆంధ్ర రాష్ట్ర కౌలుచట్టాల్లో ఈ విషయమే ఎత్తలేదు.

ఈ సమస్యపై చేయదగిన డిమాండ్లు

1. తెలంగాణా ఏరియాలో కౌలుదారీ వ్యవస్థపై వున్న నిషేధాన్ని ఎత్తివేయాలి.
2. వివిధ కౌలుదారీ పద్ధతులను (అనగా నోటిమాట, ఏక్‌సాల్ మొదలైనవి) రికార్డు చెయ్యాలి.
3. అడంగల్/పహనీలలో కౌలుదారులకు ప్రత్యేక నిలువు వరుస వుండాలి.
4. పశ్చిమ బెంగాల్‌లో చేసినట్లు ఆపరేషన్ బార్గా విధానం ప్రాతిపదికగా కౌలుదార్ల నమోదును నిర్ణీత తేదీలోగా ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలి.
5. గ్రామాలలో నివశించని భూకామందులకు చెందిన భూముల్లో కౌలుకి సాగు చేస్తున్న కౌలుదార్లు అంతిమంగా భూములకు సొంతదార్లు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.



6. కౌలుదార్లుగాని, వారి సంఘాలుగాని, లేక వారికి తోడుగా నున్న వారి మాటపైన వారికి రక్షణ కల్పించటానికి చట్టానికి సవరణలు చెయ్యాలి.
7. కౌలుదార్లు చెల్లించవలసిన కౌలు తగ్గించాలి.
8. సొంత వ్యవసాయం పేరుతో కౌలుదారులను తొలగించి మరల నోటిమాటపైన కౌలుకివ్వటాన్ని నిషేదించాలి. అటువంటి భూస్వాములపై శిక్షణా చర్యలు తీసుకోవాలి.
9. కౌలుదారుడు విధిగా ప్రభుత్వ ఖజానాలో కౌలును జమచేసేటట్లుగా చర్యలు చేపట్టాలి.
10. కౌలుకిచ్చే భూములు విధిగా ఆడంగల్‌లో నమోదు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలి.
11. భూ కామందులు భూమిని అమ్మదలచినప్పుడు ముందుగా కౌలుదారునికి అమ్మజూపేటట్లు చట్టంలో సవరణ చెయ్యాలి.
12. ఆంధ్రప్రదేశ్ అంతటికి ఒకే చట్టాన్ని తెలంగాణా ప్రాంతచట్టంలో గల అన్ని మంచి లక్షణాలు వుండేటట్లుగా చెయ్యాలి.
13. కౌలుదార్లకు ఋణసౌకర్యాన్ని కల్పించాలి.

1961 సంవత్సరపు భూసంస్కరణల చట్టం: 1958 సంవత్సరంలో రూ॥ 5300 నికర ఆదాయం వచ్చేది ఆధారంగా గరిష్ట పరిమితిని నిర్ణయించాలనే బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. దానిని తరువాత కేంద్ర ప్రభుత్వ సూచనలమేరకు నికర ఆదాయం రూ॥ 3600 లకు తగ్గించి 1961లో రాష్ట్రమంతటికి వర్తించే విధంగా భూ కమతాలపై గరిష్టపరిమితి చట్టాన్ని ప్రకటించింది. ఈ చట్టంలో కుటుంబంలో ప్రతిసభ్యుని ఒక యూనిట్‌గా తీసుకొని, ప్రతి యూనిట్‌కు కుటుంబ కమతానికి 4 1/2 రెట్లు భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించడం జరిగింది.

ఈ చట్టం వల్ల 30 లక్షల ఎకరాల మిగులు భూమి లభిస్తుందని అంచనావేసారు. కాని ఆంధ్ర ప్రాంతంలో 4,305 ఎకరాలు, తెలంగాణా ప్రాంతంలో 22,995 ఎకరాలు మిగులుభూమిగా ప్రకటించబడినప్పటికి మొత్తంగా 2,384 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది.

చట్టంలో లోపాలు : 1. 1958 సంవత్సరంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన బిల్లు మూడు సంవత్సరాల తర్వాత 1961 సంవత్సరంలోగాని చట్టంగాక పోవడం వల్ల భూస్వాములు తమ భూములు చట్టపరిధిలోకి రాకుండా బినామి మార్పుల ద్వారా రక్షించుకున్నారు.

2.కుటుంబం అంతటిని ఒక యూనిట్‌గా తీసుకోకుండా, ప్రతివ్యక్తిని ఒక యూనిట్‌గా తీసుకోవటంతో గరిష్ట పరిమితి చాలా ఎక్కువ అయింది.

3.దేవాలయ భూములు, చెరుకు పండించే భూములు, కాఫీ, తేయాకు, రబ్బరు, పండ్లతోటలు మొదలైనవాటిని ఈ చట్టపరిధిలోకి రాకుండా మినహాయించారు. దానివల్ల ఒక్కచల్లపల్లి జమీందారు పంచదార ఫ్యాక్టరీ క్రింద 3500 ఎకరాలు మినహాయింపు పొందాడు.

1973 సంవత్సరపు భూగరిష్ట పరిమితి చట్టం : భూసంస్కరణల అమలును గురించి చర్చించటానికి 26-9-1970న కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఆచట్టాలలో వున్న లోపాల వలననే భూసంస్కరణలు వైఫల్యం చెందాయని ఆ సమావేశం అభిప్రాయపడింది. ఆ సమావేశం భూసంస్కరణల కమీషన్‌ను ఏర్పాటు చేసి సరియైన చట్టాలను రూపొందించుటకు భూసమస్యలన్నింటిని ఆ కమీషన్‌కు అప్పజెప్పింది. ఆ కమిషన్ చేసిన సూచనల మేరకే ఆంధ్రప్రదేశ్ 1973 సంవత్సరపు భూ గరిష్టపరిమితి చట్టం రూపొందించబడింది. 1972 సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ విధానసభ, విధాన పరిషత్‌లు ఈ చట్టానికి సంబంధించిన బిల్లును ఆమోదించాయి. దానిని 1973 జనవరి 1వ తేదీన రాష్ట్రపతి ఆమోదించటంతో 1973 సంవత్సరపు మొదటి చట్టం అయ్యింది. ఈ చట్టం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో గల 39వ ఆర్టికల్‌లోని (బి), (సి) క్లాజుల క్రింద సాంఘిక, ఆర్థిక అసమానతలు, భూమి కేంద్రీకరణలను తొలగించటానికి చేయబడింది. 31 (బి) ఆర్టికల్ వలన పార్లమెంట్‌కు లభించిన అధికారంతో రాజ్యాంగానికి జరిపిన 34వ సవరణగా రాజ్యాంగం యొక్క 9వ షెడ్యూల్‌లో యీ చట్టాన్ని జేర్చారు. దీని ప్రకారం ఈ చట్టం అమలులో క్రిందికోర్టులు జోక్యం చేసుకొన కూడదు. 1975 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్‌బెంచ్ ఈ చట్టం రాజ్యాంగ బద్ధమైంది అని తీర్పు యిచ్చింది. 1974 సంవత్సరంలో ఈ చట్టాన్ని అమలు జరుపుటకు అవసరమైన ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది. ప్రాథమిక భూసంస్కరణ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయుట, చట్టం వలన మిగులు తేలిన భూమిని స్వాధీనం చేసుకొనుట, ప్రభుత్వానికి లభ్యమైన భూమిని పంపిణీ చేయుటకు ఉపయోగించవలసిన నిష్పత్తి మొదలగు అంశాలు రూల్స్‌లో పొందుపర్చారు. 1975 జనవరి 1 నుండి భూకామందులు తమకు గల భూముల వివరాలు గల పత్రాలను (డిక్లరేషన్లు) ప్రాథమిక భూసంస్కరణల అధికారుల వద్ద దాఖలు చేయమని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

1971 జనవరి 24 తరువాత జరిగిన భూ కమతాల మార్పు అనగా భూకామందు తన అధీనంలో వున్న భూమిని విక్రయం, దానం, భోగ్యపు తాకట్టు, వినిమయం సెటిల్‌మెంటు, అప్పగింత, ట్రస్టులకు బదిలీ ద్వారా లేదా ఏదైనా రీతిలో బదిలీ చేసిన భూముల మార్పుచెల్లవని, భూగరిష్టపరిమితిని నిర్ణయించేటప్పుడు, ఆ భూములు కూడా లెక్కలోకి తీసుకోబడతాయని యీ చట్టం నిర్దేశించింది.

ఈ చట్టం ప్రకారం కుటుంబ పెద్ద, అతని భార్య ముగ్గురు పిల్లలు గల 5గురుకు మించని కుటుంబం ఒక యూనిట్. వీరికి నిర్దేశించిన గరిష్టపరిమితి వైశాల్యం గల భూమి ప్రామాణిక కమతం. కుటుంబ సభ్యులు 5గురుకి మించిన యెడల ఒక్కొక్కరికి 1/5 వంతు ప్రామాణిక కమతం చొప్పున లెక్కకట్టి మొత్తం భూమి రెండు ప్రామాణిక కమతాలకు మించరాదు అని నిర్దేశించింది.

సెక్షన్ 28 ప్రకారం ఇతర చట్టాలలో ఏ మున్నప్పటికీ 1/73 చట్టమే చెల్లుతుంది.

సెక్షన్ 26 ప్రకారం క్రింది కోర్టులు ఈ విషయంలో జోక్యంకలుగు జేసుకోరాదు.

1976లో రాష్ట్ర హైకోర్టు యిచ్చిన అపసవ్యపు తీర్పు

ఆష్రాపుద్దీన్‌కు ఆం.ప్ర. ప్రభుత్వానికి మధ్య వచ్చిన ఒక కేసు విషయంలో 17.9.1976న రాష్ట్ర హైకోర్టు తీర్పుచెప్తూ 24.1.1971కు ముందు అమ్మకపు ఒప్పందాలు జరిగినట్లయితే అవి రిజిష్టరు కాకపోయినా

చెల్లుబడి అవుతాయని చెప్పింది. ఈ తీర్పును ఆధారం చేసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూమిని కూడా భూస్వాములకు తిరిగి యిమ్మని క్రిందికోర్టులు తీర్పులు యిచ్చాయి.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొన వలసినది సంతరావూరు గ్రామ మిగులుభూమి పట్టాదారుల పోరాటం. ప్రకాశంజిల్లా సంతరావూరు గ్రామంలో ఒక భూస్వామి నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న మిగులు భూమిని 56 మంది పేదలకు పంచింది. వారు ఆ భూమిపై పట్టాలు పొందిన తరువాత 3 సం॥లు సాగుచేసారు. ఆ తరువాత కోర్టు తీర్పుల పేరుతో పేదలకు యిచ్చిన పట్టాలను రద్దుచేసి జిల్లాకలెక్టర్ అనుమతితో రెవిన్యూ డివిజన్ అధికారులు ఆ భూమి నుండి వైదొలగవలసిందిగా పేదపట్టాదారులకు 15.8.80న నోటీసులు యిచ్చారు. వారు భూమినుండి తొలగుటకు నిరాకరించగా 144 సెక్షన్‌ను పెట్టి తప్పుడు కేసులుపెట్టి జైళ్ళలో నిర్బంధించారు. వారికి జిల్లాకోర్టు బెయిల్ యివ్వటానికి నిరాకరించగా హైకోర్టుకు వెళ్ళి బెయిల్ తెచ్చుకోవలసి వచ్చింది. 1973 సం॥పు చట్టంలో కోర్టుతీర్పుల పేరుతో ప్రభుత్వం యిచ్చిన పట్టాలను రద్దుచేయటానికి వీలు కల్పించనందున పేదలకు యిచ్చిన పట్టాలను రద్దుచేయటం చట్టబద్దం కాదు అని గ్రామీణ పేదల సంఘం ప్రభుత్వానికి విజ్ఞాపన చేసింది. ఆ విజ్ఞాపనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవిన్యూ (జి) డిపార్టుమెంటు "కోర్టు యిచ్చిన ఆర్డరుపై పట్టాలను రద్దుచేయటానికి అధికారాన్ని తీసుకుంటూ 1973 సం॥ చట్టానికి గల రూల్స్‌ను సవరిస్తూ 22.10.'80ను జి.వో. యం.యన్. 46434 జి.వో.ను జారీ చేసింది. దీని మీదట కోర్టు ఆర్డరుపై పట్టాలను రద్దు చేయటానికి అవకాశం లేనప్పుడు సవరించిన రూల్స్ కూడా చెల్లవు (చట్టబద్దం కావు)అని ఆందోళన సాగించటం జరిగింది. అంతిమంగా మిగులు పట్టాలను రద్దుచేయాటాన్ని ఆపివేయాలని, అవసరమైతే భూస్వామికి నష్టపరిహారాన్ని చెల్లించాలని శ్రీ టి. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా గల రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించి వివాదాస్పద జీ.వోను వెనక్కు తీసుకుంటూ 25.1.82న మరొక జీ.వో.ను జారీచేసింది. సంతరావూరు పేదలపైన పెట్టిన క్రిమినల్ కేసులు ఉపసంహరించబడ్డాయి. వీరి పోరాటం శ్లాఘనీయం. కానీ యిప్పటికీ కోర్టుతీర్పుల పేరుతో పేద పట్టాదారులను అక్రమంగా భూమి నుండి వెళ్ళగొట్టుతూనే వున్నారు.

ఇదే సందర్భంలో మరొక అంశాన్ని కూడా గమనించాలి. భూబదలాయింపు పత్రాల ద్వారా భూకామందు తన భూమి 24.1.'71కి ముందు కొనుగోలుదారు అధీనంలో, సాగులో వున్నది అని చెప్పాడు. దీనిని నిర్ధారణ చెయ్యాలంటే సాగు చేసిన వారి పేరున సాగు రెవిన్యూ రికార్డులో వ్రాయబడి, భూమిశిస్తు చెల్లించిన రశీదులుండాలి. ఇది చట్టంలో గల ఉపవివరణలో స్పష్టంగా వుంది. కాని సంతరావూరులోని పేదలు 1976లో పట్టాలు పొందే వరకూ ఆ భూమి ఒరిజినల్ భూకామందు పేరుతోనే రెవెన్యూ రికార్డులలో సాగుచేయబడినట్లుగా నమోదు అయ్యింది. భూకామందులు దాఖలు చేసిన అప్పీలు పిటీషన్ మీద ప్రభుత్వం తరపున దాఖలు చేసిన కౌంటరులో ఈ వివరాలను పొందుపర్చలేదు. భూకామందుల ప్రభావానికి లోనైన రెవిన్యూ అధికారులు, ప్రభుత్వ న్యాయవాదులు, జడ్జీలు రెవిన్యూ రికార్డులను పరిశీలన చెయ్యకుండా చట్టం యొక్క ప్రయోజనాన్ని వమ్ముచేస్తున్నారు. పేదలు రెవిన్యూ రికార్డుల నకళ్ళను సంపాయించి విచారణలో దాఖలు చేయవలసి వచ్చింది. భూకామందు తప్పుడు అప్పీలుచేసి, కోర్టును తప్పుదారిపట్టించి తనకు అనుకూలంగా తీర్పు సంపాదించినట్లయితే రూ. 1000/- జరిమానా విధించాలనివుంది. ఈ విషయాలను తెలిసి కూడా దీనికి సహకరించిన ఉద్యోగి కూడా ఈ శిక్షకు పాత్రుడవుతాడు. మిగులుభూమి సాగుదారులు యిందు గురించి పిటీషన్ పెట్టినా జిల్లా కలెక్టరు పట్టించుకోలేదు.

1982 సుప్రీంకోర్టు తీర్పు, ఆ తరువాత

1976లో హైకోర్టు యిచ్చిన అవసవ్యపు తీర్పును రద్దుచేయవలసిందిగా నాటి చెన్నారెడ్డిగారి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. కాని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చేలోగా హైకోర్టు భూకామందులకు అనుకూలంగా యిచ్చిన తీర్పును నిలుపు దలచేయవలసిందిగా స్టే ఆర్డరును కోరలేదు.



సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వ అప్పీలుపై 5 సం॥ల తరువాత హైకోర్టు తీర్పు సరికాదు అంటూ 5-1-1982న తీర్పు యిచ్చింది. ఈ తీర్పువెలువడిన తరువాత అపసవ్యపు హైకోర్టు తీర్పు ఫలితంగా భూకామందులకు తిరిగి యిచ్చివేసిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొనుటకు వీలుగా భూసంస్కరణల చట్టానికి తగు సవరణలను చేయాలని, దానికి ముందుగా అసెంబ్లీ సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్సును తీసుకురావాలని కా॥కొల్లా వెంకయ్యగారు నాటి కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రులు శ్రీ భవనం వెంకట్రాంగారు ఆ తరువాత శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగార్లకు ఎన్నికలయిన తరువాత తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావుగార్కి విజ్ఞప్తిచేశారు. శ్రీ యన్.టి.రామారావుగారు, ప్రభుత్వ అధికారులు కా॥ కొల్లా వెంకయ్యగారితో కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆ తరువాత చట్టమునకు చేయవలసిన సవరణ బిల్లును కూడ తయారు చేయించారు. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టవలసిన సమయం వచ్చేటప్పటికి "మన రైతన్నలు (అంటే భూకామందులు-రచయిత) అబద్దమాడుతారా" అంటూ ఆ సవరణను అసెంబ్లీలో ప్రవేశపెట్టటాన్ని వాయిదావేశారు.

అదే శ్రీ యన్.టి. రామారావుగారు 19.9.'89న భూసంస్కరణల చట్టానికి మరొక సవరణను తీసుకువచ్చారు. ఆ సవరణ ఉద్దేశ్యం భూకామందులు వ్రాసిన బినామి

పత్రాలను చట్టబద్ధంచేయటం. ఈ బిల్లును అసెంబ్లీచే ఆమోదింపజేయగా; ప్రజాస్వామిక వాదులూ, పేదలూ, వారి సంఘాలు బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన ఫలితంగా నాటి రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి దానిని ఆమోదించకుండా శాసనసభకు త్రిప్పిపంపారు. 1982 సుప్రీంకోర్టు తీర్పు తరువాత మన రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం అమలు గురించి పై విధంగా పోరాటం జరుగుతుండగా కా॥ కొల్లా వెంకయ్యగారు భూసంస్కరణల చట్టాన్ని అమలుపర్చవలసిందిగా రాష్ట్ర-కేంద్రప్రభుత్వాలకు ఆదేశాలనివ్వవలసిందిగా సుప్రీంకోర్టును కోరుతూ 1987లో పబ్లిక్ లిటిగేషన్ పిటీషన్‌ను దాఖలుచెయ్యటం జరిగింది. అప్పటికే 1984లో సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఏడిద చక్రధరరావు పిటీషన్‌ను వేసి వున్నందున దానిపై విచారణ పూర్తయిన పిదప యీ పిటీషన్‌ను పరిశీలనకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. చక్రధరరావు తదితర భూస్వాముల పిటీషన్‌లపై 29.3.1990న సుప్రీంకోర్టు రాజ్యాంగపీఠం తీర్పుచెప్తూ 1982 నాటి తమ తీర్పు సక్రమమైందని, 1976 హైకోర్టు తీర్పు ఒక తప్పిదమని చెప్పింది. కా॥ కొల్లా వెంకయ్యగారు వేసిన పిటీషన్‌పై 8.7.1991న సుప్రీంకోర్టు తీర్పు చెప్తూ ఇలా చెప్పింది.

"దీని పర్యవసానంగా (అంటే చక్రధర రావు పిటీషన్‌పై తీర్పు) పిటీషనర్ కోర్కెను ఆమోదిం పవలసి వుంటుంది. గాబట్టి మేము మా ముందు ప్రతివాదిగా వున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, దాని అధికారులను ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి) చట్టము 1973ను అమలుపరుచుటకు ఫలప్రదమైన చర్యలు తీసుకోవాలనీ, ప్రతి అధికారి యీ కోర్టు నిర్ణయాన్ని దృష్టిలో వుంచుకొని తమ ముందున్న కేసులను తక్షణము పరిష్కరించాలనీ, యీ చట్టాన్ని ఫలప్రదమైన మార్గంలో అమలుజరపాలనీ ఆదేశిస్తున్నాం".

ఇలా స్పష్టమైన ఆదేశాన్ని సుప్రీంకోర్టు యిచ్చినా యిప్పటి వరకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపానపోలేదు.

ఆ విధంగా 1975 జనవరిలో భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయుట ప్రారంభించగా 1 సం॥ 9 నెలలకే చట్టాన్ని నిర్వీర్యంచేసే తీర్పును హైకోర్టుయిచ్చింది. దానిని సరిచేయుటకు 15 సం॥లు పట్టినా దానిని సక్రమంగా ఇప్పటికీ అమలుచేయటంలేదు. భూకామందులు దాఖలుచేసిన భూములను వర్గీకరణ చేయుటకు ప్రైమరీ భూసంస్కరణల ట్రిబ్యునల్స్ తాలూకా తహశీలుదారులను వంపుతున్నారు. వీరు భూకామందుల ప్రభావానికిలోనై వర్గీకరణలో అవకతవకలకు పాల్పడుతున్నారు. మరియు భూసంస్కరణల చట్టం చేసిన తరువాత నీటిపారుదల ప్రాజెక్టులు కట్టిన ఫలితంగా మెట్టభూములు మాగాణి భూములుగా మారినా వానిని చట్టపరిధిలోకి తీసుకురావటంలేదు. క్రింది కోర్టులను, పరిపాలనా విభాగాన్ని వినియోగించుకొని చట్టపరిధి నుండి భూకామందులు తప్పుకొనుటకు ప్రయత్నిస్తూవుండగా రాజకీయ విభాగమైన అసెంబ్లీ కూడ వారికి దోహదవడుతున్నది. 1977 సం॥లో భూసంస్కరణల చట్టానికి సవరణ చేయబడినది. దాని ప్రకారము ప్రతి మేజరు కుమారునికి ఒక అదనపు యూనిట్‌ను కేటాయించినది. ఇది మొదటి చట్టం వలన లాభాన్ని తగ్గించినట్లయింది.

భూసంస్కరణలచట్టం అమలు జరిగిన తీరు

1970 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 4 హెక్టార్ల కంటే హెచ్చుగావున్న కమతాలు 9.22 లక్షలు వున్నాయి. డిక్లరేషన్లు దాఖలు చేసిన వారి సంఖ్యమాత్రం 4.42 మాత్రమే.

1976-77 లెక్కల ప్రకారం అంధ్ర జిల్లాలో నాలుగు హెక్టార్‌ల కంటే హెచ్చు పరిమాణంగల కమతాల సంఖ్య 2,53,837 ఉండగా, 1,49,549 డిక్లరేషన్లు ట్రిబ్యునల్స్‌కు సమర్పించారు. అంటే సుమారు 41 శాతం కమతాలు చట్టపరిధిలో వున్నప్పటికీ డిక్లరేషన్లు దాఖలు చెయ్యలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు హెక్టార్లకంటే హెచ్చు భూమిగల కమతపుదార్ల దగ్గర గల భూమి82,15,611 హెక్టార్లుండగా 2,80,965 హెక్టార్లు మాత్రమే మిగులుభూమిగా ప్రకటించడం జరిగిందని ఒక పత్రం ద్వారా తెలుస్తున్నది.

ప్రజలకు కనబడకుండా చేసిన ప్రజాపత్రాలు

1973 సం॥పు చట్టం ప్రకారం జనవరి 1, 1975 తేదీలోపున రెండు పంటలు పండించే 10 ఎ॥పైగా భూమిగలవారు డిక్లరేషన్ యివ్వాలి. ఈ డిక్లరేషన్‌లను ఆయా గ్రామాలలో ప్రకటించాలి. భూసంస్కరణల ట్రిబ్యునల్స్ యీ పత్రాలను పరిశోధించి మిగులుభూమి విస్తీర్ణాన్ని తేల్చుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు అనే పేరు మీద 1978లో ప్రభుత్వం ఒక చిన్న పుస్తకాన్ని ప్రచురించింది. దాని ప్రకారం 59,515 డిక్లరేషన్‌లు యివ్వగా 12.84 లక్షల ఎకరాల మిగులుభూమి వున్నట్లుగా తేలింది. దీనిని 1991లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా వారు జరిపిన పున:పరిశీలన వలన తేలిన మిగులుభూమి 14.15 లక్షల ఎకరాలు అని తెలిసింది. బాధ్యత గల ప్రజానాయకులు, అధికారులు; గ్రామీణ పేదల సంఘాల, రైతుకూలీ సంఘాల నాయకులు యీ పత్రాలను పరిశీలించటానికి అవకాశంయిస్తే మిగులుభూమి మరింత ఎక్కువ గాగలదని బయటపడగలదు.

నేటి కర్తవ్యం : 1)1989 జూన్‌లో ప్లానింగ్ కమిటి ఏర్పరచిన సదస్సులో నాటి ప్లానింగ్ మంత్రి వెలిబుచ్చిన అభిప్రాయంమేరకు భూగరిష్ట పరిమితిని 10 ఎకరాలకు తగ్గించేటట్లుగా ఆందోళన చెయ్యాలి.

2) 1977 సం॥లో భూసంస్కరణల చట్టానికి చేసిన సవరణను తొలగించి మేజరు కొడుకును కూడ కుటుంబంలోని ఒక సభ్యునిగానే పరిగణించేటట్లు చెయ్యాలి.

3)రాజీవ్‌గాంధీ 1987లో ముఖ్య మంత్రుల సమావేశంలో సూచించినట్లుగా 323-బి ఆర్టికల్ క్రింద ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచెయ్యాలి.

బంజరుభూములు

జమీందారీ, జాగీర్దారీ, ఇనాందారీ రద్దుచట్టాలు చేయబడిన తరువాత ఈ చట్టాలు చేసేనాటికి సాగుకాని భూమంతా ప్రభుత్వానికి దఖలుపడింది. రాష్ట్రంలో విస్తారమైన సాగుకు లాయికీ అయిన బంజరు, పోరంబోకు భూమి లక్షలాది ఎకరాలువుంది.

రెవిన్యూబోర్డు స్టాండింగ్ ఆర్డరు ప్రకారం 2 1/2 ఎ॥ మాగాణిగాని, 5 ఎ॥ మెట్టగాని భూమివున్న రైతు ప్రభుత్వం యొక్క భూమిని అనుభవించుటకు అనర్హుడు. అనర్హులైన భూకామందుల ఆక్రమణలో గ్రామగ్రామాన భూమివుంది.

ఈ భూమిని ఎస్.సి., ఎస్.టి.లకు 50 శాతం, బి.సి.లకు 33 శాతం, ఓ.సి.లకు 17 శాతం చొప్పున పంచాలి. బంజరు పోరాటాల ఆందోళన ఫలితంగా బంజరు భూములకు పట్టాలివ్వడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నియమించబడ్డారు.

బంజర్లలో రెండు రకాలు గలవు.

1. ప్రభుత్వ బంజరు 2. ఫారెస్టు బంజరు

ప్రభుత్వ బంజరు : ఇది రెవిన్యూశాఖ ఆధ్వర్యాన వున్నది.1969 క్రాష్ ప్రోగ్రాం క్రింద బంజర్లను పేదలకు పంచమని కేంద్రప్రభుత్వం ఆదేశాలు యిచ్చినప్పటికి బంజర్ల పంపకం జరగటంలేదు. పేదల సాగులో వున్న బంజర్లకు పట్టాలివ్వాలని, ధనికులు అధీనంలోగల బంజర్ల నుండి వారిని తొలగించి పేదలకు ఆ బంజర్లను పంచాలని ఆందోళన చెయ్యాలి.

ఫారెస్టు బంజరు : మైదాన ప్రాంతాలలో యీ ఫారెస్టు బంజర్లలో ఏ విధమైన అడవులు లేకుండా చిన్న చిన్న తుప్పలు, పొదలు వున్నాయి. కొందరు ధనికులు అధికారులతో కుమ్మక్కై వీటిని అమ్ముకుంటున్నారు. ఈ భూముల నుండి ధనికులను తొలగించి వీటిని పేదలకు పంచిపెట్టాలి. పేదల సాగులోవున్న భూములకు పట్టాలివ్వాలి. గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోటి ఎకరాల బంజరును పంచుతామని వాగ్దానంచేశారు. కాని ఎన్నికల తరువాత ఆ వాగ్దానాన్ని మరచిపోయినట్లుగా కనబడుతున్నది. ఎన్నికల సమయంలో యిచ్చిన వాగ్దానం మేరకు బంజర్లను పేదలకు పంచాలని ఆందోళన చెయ్యాలి.

దేవాదాయ, ధర్మాదాయ భూములు

రాష్ట్రంలో దేవాదాయ, ధర్మాదాయ భూములు 3 లక్షల ఎకరాలున్నది. సంబంధిత అధికారులను ఆకట్టుకొని గ్రామాలలో గల భూకామందులైన పెత్తందార్లు నామమాత్రపు కౌలుకు తీసుకొని నబ్‌లీజుకు యిచ్చి అక్రమార్జనకు పూనుకొంటున్నారన్న విషయం కాదనలేని వాస్తవం. బహిరంగంగా కౌలు పాటలు జరిపినట్లు రికార్డుల్లో వ్రాస్తున్నారు తప్ప, సంబంధిత ఉద్యోగులూ, గ్రామ పెత్తందార్లు కలిసి రహస్యంగా పాటలు జరుపుతున్నారు. గ్రామాల్లో ట్రస్టు కమిటీలున్నా మేనేజింగ్ ట్రస్టీ పెత్తనంతోనే యీ తంతు జరుగుతున్నది. కౌలు చెల్లించ కుండా ఫిఫాల్టరు అయిన వారిని తొలగించి పాట పెట్టుటకు జిల్లా ఎండోమెంటు ఆఫీసరు పూనుకొంటే టెనెంట్సు యాక్టును అడ్డంపెట్టుకొని హైకోర్టులో పిటీషన్‌పెట్టి స్టే ఆర్డరు సంపాయించి భూమి నుండి తొలగకుండా అనుభవిస్తున్నవారూ వున్నారు. ఈ అంశముపై పలు సందర్భాలలో ప్రభుత్వ పరంగా, ఎండోమెంటు శాఖ పరంగా, ప్రజా సంఘాల పరంగా ప్రకటనలు జరుగుతున్నాయి తప్ప నవ్యమైన చర్యలు తీసుకొనుటలో ప్రభుత్వము విఫలమౌతూవుంది. ఈ భూము లను బహిరంగ వేలంవేసి, తద్వారా లభ్యమైన నగదును బ్యాంకులో డిపాజిట్టుచేసి, దానిపై వచ్చే వడ్డీతో దేవాలయాల, నంస్థల కార్యకలాపాలు సాగించవచ్చని ప్రభుత్వం చేసే ప్రకటన సవ్యమైందికాదు.

తీసుకోవలసిన చర్యలు

1.కౌలుదారుకున్న స్వంతభూమితో కలుపు కొని 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట అట్టిపెట్టి ఆ పైన గల భూమిని భూమిలేని పేదలకు, చిన్న, సన్నకారు రైతులకు దఖలు పరచాలి. న్యాయసమ్మతమైన కౌలు నిర్ణయించాలి తప్ప వేలం వేయరాదు.

2.యస్.సి. కార్పొరేషన్ వారి నిధులతో కొని పేదలకు భూవసతి కలుగజేయటం కొనసాగుతుంది.

కనుక యస్.టి., బి.సి. ఓ.బి.సిలకు ప్రస్తుత మున్న నిష్పత్తి ప్రకారం ఈ భూములు కౌలు రూపంగాకానీ, ప్రభుత్వనిధులతోకొని, వాయిదాల పద్ధతితో చెల్లించులాగున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రజా సంఘాలు, రైతు-కూలి సంఘాలు, ప్రజా స్వామికవాదులు వారి పార్టీలు యిందుకు పూనుకోవాలి.


అటవీ ప్రాంతంలోని భూములు

అటవీ ప్రాంతంలో బ్రిటీష్ హయంలో 1917లో భూ(మి) బదలాయింపు రెగ్యులేషన్‌ను గిరిజనుల రక్షణకు తెచ్చారు. దాని ప్రకారం ప్రభుత్వ అనుమతితో గిరిజనేతరులు ఏజన్సీ ప్రాంతాలలో భూమిని కొనుగోలు చేసే అవకాశం వచ్చింది. ఇది అమలు జరగకుండానే భూబదలాయింపు జరిగిపోయేది. ఈ అవకాశం 1959లో తొలగించబడింది. అనగా షెడ్యూల్డ్ ప్రాంతాలలో (ఏజన్సీ ప్రాంతాలలో) గిరిజనేతరులు భూమిని పొందే అవకాశంలేకుండా పోయింది. గిరిజనులకు రక్షణ కల్పించబడింది. 1970లో వచ్చిన నవరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసులకు తప్ప వేరెవ్వరికీ భూబదలా యింపుచేయడానికి వీలులేదు. దీని ప్రకారం రుజువు చేసుకోవల్సిన బాధ్యత (బర్డన్ ఆఫ్‌ప్రూఫ్) గిరిజనేతరులపై వుంది. గిరిజన ప్రాంతాలలో యిటువంటి నిబంధన (రెగ్యులేషన్) వచ్చినప్పటికీ భూమి బదలాయింపు సాగిపోతూనేవచ్చింది. 1983 నుండి గిరిజన ప్రాంతాలలో ప్రవేశించిన గిరిజనేతరులు భూములను ముమ్మరంగా కొనుగోలుచేస్తూవచ్చారు. 1902లో మరియు 1933లో భూముల రీసెటిల్‌మెంటు సర్వేజరిగినను, గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు గల భూమిహక్కు రక్షింపబడలేదు ఇందుమూలముగా గిరిజన భూపోరాటాలు తీవ్రమైనాయి.

పోరాటాల ఫలితంగా చట్టాలలో ప్రజలకు అనుకూలమైన కొన్నిమార్పులు వచ్చాయి. ఆ చట్టాలను అమలు చేయించుకోవటానికి కూడ పోరాటాలు అవసరం అని పై చరిత్ర అంతా తెలియజేస్తున్నది. రైతుకూలీ సంఘాలు గ్రామీణ పేదల సంఘాలు, రైతుసంఘాలు వ్యవసాయకూలీ సంఘాలు సమిష్టిగా కృషి చేసిననాడే ఏ కాస్తనైనా సాధించుకోగలం. లేని యెడల పేదలకు ఇప్పటికే పెద్దనష్టం జరిగిం దని, ఇంకా జరుగునని అందరం గుర్తించటం అవసరం.

జె.వి.చలపతిరావు, ప్రపంచీకరణ వ్యతిరేక వేదిక

రైతుకూలీ సరఫరా ఉద్యమ నాయకులు



భూమి ఎవరిది అనే ప్రశ్నకు సమాధానంగా అది వ్యక్తిగత ఆస్తిగా ఎలా పరిణామంచెందిందో, స్వాతంత్ర్యం తరువాత ఈ 50 సం॥లో ఎలా మారిందో వివరించాల్సి ఉంది. నూతన ఆర్థిక విధానం, గ్లోబలైజేషన్‌లు మన రాజకీయ వ్యవస్థను భూ సమస్యపై ఎలా ప్రభావితం చేస్తున్నాయో మనం అలోచించాలి. విజన్ 2020 చిన్న కమతాలను రద్దు చేయాలని చెప్తుంది. ఈ పరిస్థితుల్లో భూసంస్కరణలను ఎలా అమలు చెయ్యాలో ఆలోచించండి. రైతాంగం వ్యవసాయం నుండి పారిపోతుంది. రైతులు చేసుకొంటున్న వాటిని ఆత్మహత్యలుగా గుర్తిస్తే ఎక్స్‌గ్రేషియో ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం వాటిని గుర్తించనంటుంది.

భారత నిర్దిష్ట వ్యవస్థ, పరిణామంగురించి చెప్పేటపుడు మన ధర్మాన్ని మర్చిపోకూడదు. భూమిని మెజార్టీ వర్గాల ప్రజలు ఎందుకు పొందలేకపోయారు. భారతదేశంలో వృత్తుల మధ్య సమన్వయం పాశ్చాత్య దేశాలలో లాగా కాకుండా భిన్నంగా జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మన దేశ ప్రత్యేక పరిస్థితే కానీ దీనిలో కుల వ్యవస్థ ఇమిడివుంది. ప్రజా ఉద్యమాల ఫలితంగా - పాలక వర్గాల ఉద్దేశాలు ఏమైనా - కొన్ని చట్టాలువచ్చాయి. వాటిని మనం ఉపయోగించాలా? వద్దా? తప్పనిసరిగా ఆ చట్టాలను అమలుచేయాలని డిమాండ్ చేయాలి. రాజకీయంగా వెలివేయాలి. 30 సం॥లుగా దున్నే వానికే భూమి నినాదంతో పోరాటం చేస్తున్నా ఫలితాలు పునాదుల్ని కదిలించేవిగా లేవనే వాదనలు కూడా ఉన్నాయి.

తెలంగాణా పోరాటం దున్నేవానికే భూమి నినాదాన్ని ఎజెండామీదకు తెచ్చింది. భూమి లేని నిరుపేదల గురించి కూడా మాట్లాడు కోవాల్సివుంది. భూమిలేని వాళ్ళకు రుణ విమోచన, భూమిపై హక్కు సమస్యఉన్నది. అనేక ఉద్యమాలలో వేలాది ఎకరాల భూస్వాముల భూములు పడావు పడి ఉన్నాయి. పూర్వం భూస్వాములకు అనుకూలంగా ఉన్న ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇపుడు పోలీసులకు అప్పజెప్తున్నారు. గతంలో ఉద్యమాలు సాగిన ప్రాంతంలో ఇపుడు తిరిగి భూస్వాముల హవా (ఆధిక్యం) నడుస్తున్నది. ఏజెంట్ల ద్వారా రాజకీయ అధికారాన్ని కొనసాగిస్తున్నారు.

వేములవాడ దేవాలయంలో బ్రాహ్మణ పూజారి- జంగాల పూజారి అని ఇద్దరు ఉన్నారు. ఈ నాటికీ వెలమ భూస్వాముల ఆధిపత్యం కొనసాగుతున్నది.

ఇంకొకటి జెండర్ సమస్య - చంద్రబాబు దాని మీద ఆధారపడిఉన్నాడు. రైతుకూలీ సంఘంలో 50 ఏళ్ళు కలిసి పనిచేస్తున్నా కూడా మహిళలు యాక్టివ్ గా ముందుకొస్తున్నారా?

ఒక ప్రజాస్వామిక సంస్కృతిని గ్రామాల్లో అభివృద్ధి పరచక పోవడం సమస్యగాఉంది. ఈ విషయంలో రైతుకూలీ ఉద్యమాలు ఎందుకు విఫలమయినాయో చూసుకోవాలి. నిర్దిష్టతకు వెళ్ళకపోతే, ఎంత ఆర్గనైజ్ చేసినా వృధా అవుతుంది.

1/70 వచ్చిన తర్వాతే ఆదివాసీలపట్ల మన అవగాహన సృష్టంగా ముందుకొచ్చింది. ఆదివాసీ, దళిత, మైనార్టీ, మహిళావిముక్తి కార్యక్రమం లేకుండా ముందుకు పోలేము.

రైతుకూలీ సంఘం ఓరియెంటేషన్ కూడా అలోచించాలి. పట్టా భూములపట్ల వైఖరి ఎలా ఉండాలి? కొన్ని కట్టుబాట్లు, కొన్ని పరిమితుల్లో డిమాండ్లు మనవి పార్షియల్‌గా ఉన్నాయి.

కులం ఉందా లేదా అనేచర్చ చాలా కాలంగా సాగుతుంది. యంత్రం వచ్చిన తర్వాత కూలి రేట్ల సమస్య ఏమిటి?

చంద్రబాబు - వాజ్‌పేయ్‌లపైనే కాదు- ఆత్యహత్యలమీదే కాదు మౌలిక సమస్యలపై పోరాటం నడపాల్సిన అవసరముంది.

కా॥ సి.భాస్కరరావు

ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మాట్లాడుతూ- "సామ్రాజ్యవాదం చాపక్రింద నీరులాగా 20 సం॥ల క్రితమే 3వ ప్రపంచదేశాల్లోని మార్క్సిస్ట్-లెనినిస్ట్ ఉద్యమాల్ని దెబ్బతీసేందుకు అనేక సిద్ధాంతాల్ని ప్రచారం చేసిందన్నారు. మొదట భూముల పంపకం అంటే వేరే వాడి ఆస్తిని దోచుకోవడమేగదా అని ప్రచారం చేశారు.

అయితే భూమి, నీరు, గాలి వంటివి ప్రకృతి ప్రజలకిచ్చిన వరాలు. వీటిని అనుభవించే హక్కేతప్ప ఇవి అమ్మకపు సరుకులుగా మారరాదన్నది సహజ న్యాయసూత్రం. భూకేంద్రీకరణను బద్దలు కొట్టి దున్నేవానికే భూమిపై హక్కు ఉండాలన్న నినాదం బలంగా రంగంమీదికి వచ్చేసరికి దోపిడీ పాలకవర్గాలు భూసంస్కరణల చట్టాలు తేక తప్పలేదన్నారు. ఇండియాలో ఇందిర, పాకిస్తాన్‌లో భుట్టోవంటి వారు భూసంస్కరణల ప్రాశస్త్యాన్ని గురించి చెప్పారు. అయితే తాము చేసిన చట్టాలను అమలుపరచే నిజాయితీ ఈ పాలకులకు లేకపోయిందన్నారు. కేరళలో భూసంస్కరణల చట్టం తెచ్చిదాన్ని ఎంతో పరిమితంగా అమలుపరచపూనుకున్నందుకే అక్కడి లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని కేంద్రం 356వ అధికరణం క్రింద రద్దు చేసిందన్నారు.

భూకేంద్రీకరణ రూపాలు కూడా మారుతున్నాయని కోస్తాజిల్లాలో ఒకప్పుడు బ్రాహ్మణ కులాల చేతుల్లో వున్న భూమి శూద్ర అగ్రకులాలు సాధించుకున్నాయని, ఇపుడు పట్టణాల్లోని నయా సంపన్నవర్గాలు గ్రామాల్లోని భూములను కొనుగోలు చేస్తున్నాయన్నారు. ఈ భూకేంద్రీకరణ రద్దుకోసం దున్నేవానికే భూమికోసం పోరాడే హక్కు ప్రజల ప్రజాతంత్ర హక్కని వక్కాణించారు.

కా॥ వర్మ :- రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ 'ప్రజా ఉద్యమాలను ప్రభుత్వాలు ఒకవైపున నిరంకుశంగా అణచివేయటం మరోవైపున ప్రజల్ని మభ్యపెట్టేందుకు బూటకపు సంస్కరణలు చేయటం జరుగుతుందని, ఈ చట్టాల వలన భూమి సమస్య పరిష్కారం కాదని విజయనగరం జిల్లా రైతాంగ ఉద్యమ అనుభవాలతో జోడించి చెప్పారు. గిరిజనుడి

పేరున పట్టావున్న 7 ఎకరాల భూమిని గిరిజనుడికి దక్కనీయకుండా భూస్వామ్య వర్గం చట్టాలను తుంగలో తొక్కి పెద్దఎత్తున దాడులకు పాల్పడిందనీ, ఈ సమస్యలోని వర్గ రాజకీయమే ప్రధాన కారణమనీ, కావున మనకు విప్లవ భూసంస్కరణలు కావాలనీ, ఇవి వ్యవసాయక విప్లవంతోనే సాధ్యమనే విషయాన్ని చెప్తూ'' కా॥ వర్మ ముగించారు.

కా॥ బొల్లిముంత సాంబశివరావు :- రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ- ప్రభుత్వ విధానాల ఫలితంగా కొన్ని మధ్యతరగతి, పేదరైతులు ఉన్న కొద్దిపాటి భూమిని కూడా అమ్ముకుంటున్నారని, ఈ విధంగా భూమిలేని ప్రజల సంఖ్యపెరుగుతున్నది. ఈ పరిణామాల్లో భూసంబంధాల్లో మార్పు రావాలంటే వ్యవసాయక విప్లవమే పరిష్కారమార్గమని చెప్పారు.

చర్చ అనంతరం-రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర సహాయకార్యదర్శి కా॥ జె. కిషోర్‌బాబు 'గ్రామీణ పేదల భూమి సమస్య-సంస్కరణలు, చట్టాలు'పై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా చర్చ తర్వాత సభ దానిని ఆమోదించింది.

(31వ పేజీ తరువాయి)

పిలుపునిస్తోంది. ఈ ఉద్యమానికి బాసటగా నిలవాల్సిందిగా కార్మికవర్గానికి, మధ్యతరగతి రైతాంగానికి, చిన్నవ్యాపారవర్గాలకు, దేశభక్తి యుత, ప్రజాతంత్ర శక్తులందరికీ మహాసభ విజ్ఞప్తిచేస్తోంది.

1. **భూగరిష్ట పరిమితి చట్టాల ప్రకారం మిగులు భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. చట్టపరిధి నుండి తప్పించుకునేందుకు భూస్వాములు చేసిన బినామీ భూబదలాయింపులను రద్దుచేయాలి. ఈ అంశంపై కోర్టులో పెండింగ్‌వున్న కేసులను పరిష్కరించి ఆ 5 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకోవాలి.**
2. **భూపరిమితి చట్టాలలోని లొసుగులను తొలగించాలి. భూసారం, నీటివనరుల అందుబాటు తదితర అంశాలను పరిగణనలో తీసుకుని సీలింగు పరిమితి ఏ ప్రాంతానికి ఎంత అన్నది నిర్ణయించాలి. పరిశ్రమలకు అనుబంధ భూములకు, వండ్లతోటల భూములకును (హార్టికల్చర్) సీలింగు చట్టం వర్తించరాదన్న నిబంధనను తొలగించాలి. అన్ని రకాల ప్రభుత్వ బంజర్లను నిరుపేదలకే పంచాలి.**
3. **భూస్వాముల, పెత్తందార్ల అక్రమ స్వాధీనంలోవున్న (పేదల పేర్లతో పట్టాలువున్న సందర్భాల్లో కూడా) సీలింగు భూములను, బంజర్లను తక్షణం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలి. దళితుల, రైతు కూలీల పేరడి. ఫారాలున్న భూములను వారికే స్వాధీనంచేయాలి.**
4. **ఈనాం భూములను, దేవాలయ భూములను, శ్రోత్రియం భూములను వేలంవేసే పద్ధతిమాని పేదరైతాంగా నికివ్వాలి.**
5. **కౌలుదారీ చట్టాలను పటిష్టంచేసి అమలు పరచాలి. కౌలుదార్లకు రక్షణ కల్పించాలి. "దున్నేవానికే భూమి దక్కాలన్న" డిమాండ్‌తో భూచట్టాల అమలుకై, లొసుగుల తొలగింపుకై పోరాడమని రైతుకూలీలకు రైతుకూలీ సంఘం రాష్ట్ర మహాసభ పిలుపు నిస్తోంది.**

ఏజన్సీలో ఎర్రజెండా

ఎగిరిందీ ఎర్రజెండా
కదిలిందీ ప్రతీ కొండా
గిరిజన సంఘాలెలిశాయీ
దుర్జనుల కెదురు నిలిచాయి ॥ఎగిరిందీ॥

నిలిచిందీ ఎర్రజెండా
పిలిచిందీ వారి కండా
గిరిజన సంఘాలెలిశాయి
దుర్జనుల కెదురు నిలిచాయి ॥ఎగిరిందీ॥

సంఘశక్తిగా పాలేర్లు
సాధించారు పలుసార్లు
మంచి పాగాకు - చలికి కంబళి
తగిన జీతం - చద్దిసంకటి ॥ఎగిరిందీ॥

అదిగదిగో - వ్యవసాయపు కూలి
కోతకు మోతకు - యిమ్మనె కూలి
సంఘం చెప్పిన - కూలిరేటుకూ
భంగంలేక సాధించాడు ॥ఎగిరిందీ॥
కొండల ప్రక్కన - బండలు గొట్టే
గిరిజనుడా యిటు రావయ్యా
ఓ.... గిరిజనుడా యిటు రావయ్యా
పుట్టల ప్రక్కన చెట్టులు గొట్టే
గిరిజనుడా యిటు రావయ్యా
ఓ గిరిజనుడా యిటు రావయ్యా
అండ నుండు - మన ఎర్రజెండా
నీ తోడు వచ్చెను - నీడ నిచ్చెను ॥ఎగిరిందీ॥

రెప రెప రెప రెప - మంటుందదిగో
అర్రులు చాస్తూ - అరుణ పతాకం
నిలువుగ దోచే - భూమిస్వాములు
గొప్పలు మెప్పులు - యికపై చెల్లవు ॥ఎగిరిందీ॥

అదిగో దుగ్గేరు

అదిగో దుగ్గేరు కొండ...మా
బంగారు మెట్టును-ముట్టేది ఎవడు?
పాండవుల కొండతోఢీ-కొనే దెవడు? ॥అదిగో॥

అల్లూరి కొండలు మావి- ఆహా
వల్లమల కొండలు మావి - ఆహా
కొమరం భీరం కొండ మాది - ఆహా
చిలకల గుట్టడవి మావి - ఓహో
కొండా కొండా కలిసి-దండుగా నిలబడ్డ
పోరు చరితల గెడ్డ- ఇదిగో ఇదిగో ॥అదిగో॥

కొమరన్న కొండలు మావి- ఆహా
పిలిగూరి కొండలు మావి- ఓహో
కోరన్న కొండలు మావి - ఆహా
సాలూరు కొండలు మావి- ఓహో
పాపికొండల నడుమ-కొండల్ని కుదిపిన
కొండమొదలు గుండె-మాదీ మాదే ॥అదిగో॥

'గ్రామీణ పేదల భూమి సమస్య - ప్రభుత్వ సంస్కరణలు - చట్టాలు' పై తీర్మానం

భూమి, గాలి, నీరు ప్రకృతి మానవుడికి అందించిన గొప్ప సంపదలు. ఈ మూడింటిని ఏ పరిస్థితుల్లో కూడా వరుకుగా మారనివ్వరాదు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల విధానాలతో భారతదేశంలో భూమి జమీందారుల, ఇనాందారుల తదితరుల గుత్తసొత్తుగా మారిపోయింది. క్రమక్రమంగా అది అమ్మకం-కొనుగోలు వరుకుగా మారిపోయింది. ఆ పరుకులో 80 శాతం వాటా 10 శాతం జమీందారుల తదితరుల గుత్తసొమ్ముగా వుండేది. దీనివల్ల పాలంలో వాస్తవంగా పనిచేసే అశేష రైతాంగం భూమిహీనులుగా - భూదాసులుగా వుండిపోయేవారు. దీనివల్ల పంటల దిగుబడి కూడా చాలా తక్కువగావుండేది.

జమీందారీ విధానానికి (ఫ్యూడలిజం) వ్యతిరేకంగా ప్రపంచవ్యాపితంగా 18వ శతాబ్ది నుంచే అనేక ఉద్యమాలు జరిగాయి. భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతోపాటు, జమీందారీ వ్యతిరేక ఉద్యమాలు నడిచాయి. దున్నేవాడికే భూమి చెందాలనే డిమాండు ముందుకొచ్చింది. ఆ డిమాండు సాధనకై ఆనాటి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో గొప్ప మిలిటెంటు పోరాటాలు జరిగాయి.

1938లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహాసభ కూడా ఈ డిమాండుతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

1947 ఆగస్టు 15న అధికారమార్పిడి జరిగిన వాటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు "దున్నేవాడికి భూమినిచ్చే" పాలసి అమలు చేయటానికి అత్యంత అనుకూలంగా వున్నాయి. కాని కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అలాంటి చట్టాన్ని చేయకుండా వివిధ అరకొర చట్టాలను 1948-78 కాలంలో నింపాదిగా చేసాయి. చాలా పరిమితులతో కూడిన దున్నేవాడికే భూమినిచ్చే చట్టాన్ని 1957లో కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు ప్రభుత్వం చేయటం వల్లనే ఆ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం 1959లో ఆర్టికల్ 356ను వయోగించి రద్దుచేసిందని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి.

1948 నాటి నుంచి 1978 వరకు కౌల్దారీ రక్షణ చట్టాలను భూమి సీలింగు చట్టాలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేసాయి. ఆ చట్టాలన్ని లొసుగులమయం. కౌల్దారులలో 5 శాతానికి మించి ఎక్కడా రక్షణ లభించలేదు. కౌళ్ళు తగ్గకపోగా విపరీతంగా పెరిగాయి. అన్ని చోట్లా కౌల్దారులు భూములనుంచి వెళ్ళ గొట్టబడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో హత్యలు చేయబడ్డారు. కౌల్దారి చట్టాలన్ని కాగితాలకే పరిమితమయ్యాయి.

సీలింగ్ చట్టాల వరిస్థితి కథ దీనికి భిన్నంగాలేదు. ఏ భూస్వామికీ ఒక్క ఎకరా భూమిపోలేదు. ఏ భూమిహీనుడికీ ఈ చట్టాల ద్వారా ఒక్క ఎకరా భూమి లభించలేదు.

1947 ముందునాటి జమీందారీ విధానం స్థానంలో నేడు భూస్వామ్యవిధానం పాగు తోంది. ఫలితంగా నాటికి 70 మంది గ్రామీణ ప్రజలు భూమిహీనులుగానే వున్నారు. నేటికీ 6 శాతం భూస్వాముల చేతుల్లో 35% భూమి కేంద్రీకృతమైవుంది. ఈ భూకేంద్రీకరణ ఫలితంగా భూమిపై శ్రమ చేసేవారంతా కౌలు రైతులుగాను, వ్యవసాయ కూలీలుగాను వున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం కూడా భూముల నుండి పంటల వుత్పత్తి పెరగాల్సింది పోయి తగ్గిపోతోంది. గ్రామీణ ప్రజల ఆదాయం పెరగకుండా దేశంలో పారిశ్రామిక వుత్పత్తుల అమ్మకాలు పెరగవు. పారిశ్రామిక అభివృద్ధి జరగకుండా విద్యావంతులకు ఉపాధి అవకాశాలు పెరగవు; సమాజం ఆధునీకరణ చెందదు.

అందువల్ల వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి జరగాలన్నా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్నా భూముల పంపకం జరగాలి. 'దున్నేవానికే భూమి' అన్న విధానం అమలులోకి రావాలి. అర్థఫ్యూడలిజం రద్దు కావడమన్నది ప్రజలందరి ప్రజాతంత్ర డిమాండు.

అయితే భూస్వాములకు, సామ్రాజ్యవాదులకు ఏజెంటుగిరి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూగరిష్ట పరిమితి చట్టాలను కూడ రద్దు చేస్తున్నాయి. గిరిజనుల భూము లను గిరిజనేతరులకు బదలాయింపులు నిషేధించే 1/70 చట్టాన్ని గిరిజనుల హక్కుల రక్షణకు రాజ్యాంగంలో పొందుపరచిన 5వ షెడ్యూలును ఎత్తివేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయి. పేదలకు దక్కాల్సిన బంజర్లు, దేవాలయ భూములను అమ్మివేస్తున్నారు. వీటన్నిటిని కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతామనీ, లీజుకిస్తామనీ ప్రకటిస్తున్నారు. వన సంరక్షణ సమితుల అధీనంలో వేలాది ఎకరాల భూముల్ని రిలయన్స్‌లాంటి కంపెనీలకు ఇప్పటికే అప్పగించారు. లక్షల ఎకరాలు ఇలా అప్పగించే పథకాలు సిద్ధంగా వున్నాయి. చిన్న కమతాల వ్యవసాయం గిట్టుబాటు కాదని ప్రభుత్వాలు వ్యవసాయవిధానంలో చెప్పి దీనికి పరిష్కారం భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనంటున్నాయి.

అంటే జరగాల్సిన దానికి సరిగ్గా వ్యతిరేకంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. భూములను దున్నేవారికే అప్పగించడానికి బదులు చిన్నరైతుల చేతులలోని భూములను గుంజుకోజూస్తున్నారు. కార్పొరేటీకరిస్తున్నారు. ఈ భూస్వాములు, పట్టణ ప్రాంతాల్లోని బడా వ్యాపారులు, బడా పారిశ్రామికవేత్తలు-దేశాన్ని మొత్తంగా దోచుకుతింటున్న అమెరికా తదితర దేశాల్లోని బహుళజాతి సంస్థలకు ఈ దేశంలో పునాదిగా వున్నారు. దీని వలన దేశంలోని రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు, చేనేత వృత్తులవారు, చిన్నవర్తకులు దారుణ సంక్షోభంలోవున్నారు.

ఈ పరిస్థితిలో మంచి బయటపడాలంటే దున్నేవాడికి భూమి దక్కటమొక్కటే మార్గం.

అందుకోవం వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, సన్నకారు రైతాంగం ఉద్యమించాలని ఈ మహాసభ ఆ వర్గాల ప్రజలందరికీ పిలుపునిస్తోంది. ఈ ఉద్యమానికి అండదండ లందించినపుడే తమ బ్రతుకులు కూడా బాగుపడే పరిస్థితి వస్తుందని గమనించమని కార్మికులు, మధ్యతరగతి రైతులు, ఇతర సెక్షన్ల ప్రజలకు ఈ మహాసభ గుర్తుచేస్తూవుంది.

దీర్ఘకాలిక లక్ష్యంలో భాగంగా ఈ క్రింది తక్షణ డిమాండ్ల కోసం ఉద్యమించాల్సిందిగా రైతుకూలీలకు, సన్న, చిన్నకారు రైతాంగానికి

(మిగతా 30వ పేజీలో)


సెషన్ 3

"కరువు-గ్రామీణ పేదల వలసలు"



ప్రసంగిస్తున్న ప్రా॥ అబ్దుల్ నూర్‌భాషా, అధ్యక్షులు కా॥ మందా జార్జి

మహాసభల చివరిరోజు (9-04-2001) ఉదయం సెషన్‌లో 'కరువు-గ్రామీణ పేదల వలసలు' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సెషన్‌కు రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా॥ మందా జార్జి అధ్యక్షత వహించారు. ఆయన తన అధ్యక్షోపన్యాసంలో ఈనాడు కరువు, వరదలనేవి ప్రకృతి కారణాలుగా లేవని, పాలకులనుసరిస్తున్న విధానాల ఫలితాలేనని చెప్పారు. పాలకులు కొన్ని ప్రాంతాలను నిరంతర క్షామపీడిత ప్రాంతాలుగా ఉంచుతున్నారని, సంవత్సరానికి 5,6 నెలలు పనులు లేకుండా పోతున్నాయని, ఉన్న అరా, కొరా పనులకుకూడా యంత్రాలను ఉపయోగించడంతో పెద్ద ఎత్తున వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలు నిత్యకృత్యమైనాయని పేర్కొన్నారు.



హరిత విప్లవం పేరుతో ఎక్కువ దిగుబడికోసమని విదేశీ వంగడాలను వ్యాప్తిచెందించారు. దీనికి అధిక ఎరువులు, పురుగు మందులు వాడాల్సివచ్చింది. ఫలితంగా వచ్చిన అధిక దిగుబడి పెట్టిన పెట్టుబడులకు సరిపోయింది. రైతుకు అధిక లాభాలేమి రాలేదు. మరో వైపు వ్యవసాయాన్ని చిన్నచూపుచూస్తూ పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ఐ.యం.యఫ్., డబ్ల్యు.టి.వోలు మన మీద, వ్యవసాయం మీద ప్రధానంగా నూతన ఆర్థిక, వ్యవసాయ విధానాల పేరుతో దాడిచేస్తున్నాయి. విదేశీ దిగుమతుల్ని ప్రోత్సహించి మన వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నాయి. గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నాయి. విదేశీ వస్తువులు మీద సుంకాలు తగ్గిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్చల్లో ఛాంపియన్‌గా ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ సభల్లో ఈ విషయాన్ని లోతుగా చర్చిద్దాం.

కరువు, వలసలకు కారణమైన సామ్రాజ్యవాదం, డబ్ల్యు.టి.ఓ.ల పై పోరు తీవ్రంచేయాలి

అబ్దుల్ నూర్‌భాషా, అసోసియేట్ ప్రొఫెసర్ నాగార్జునాయూనివర్సిటీ

ఇక్కడ ఇంతకుముందు నాకంటే పెద్దవాళ్ళు అనుభవంగలవారు మాట్లాడారు. నేను వినాలనుకున్నాను. కానీ కొన్ని కారణాల వల్ల వినలేకపోయాను. నేను 10 రోజు క్రితం విశాఖ వెళ్ళినపుడు అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో సుమారు 1200 మంది కూలీలు వలసపోతు కన్పించారు. ఇపుడు ఎపుడూలేనంతగా కరువు ఏర్పడింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రభుత్వం ప్రాధాన్యతాక్రమాన్ని మార్చుకొని వ్యవసాయాన్ని చిన్నచూపుచూస్తున్నారు. ఈ రోజు ఇంత తీవ్రకరువుకు కారణం వనరులు, నిధులు లేకకాదు. దీనికి ప్రభుత్వమేకారణం. వ్యవసాయం దెబ్బతిన్నా పరిశ్రమలు కూడా ప్రజలకు పనులు చూపలేకపోయాయి.

నీటి పారుదలపై శ్రద్ధచూపడంలేదు. 1970 నుండి ఇప్పటివరకు అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో పెట్టి, ఖర్చులు పెట్టకుండా ఉన్నదని దితిబి (కాగ్) నివేదిక ఆంధ్ర ప్రభుత్వాన్ని నిందించింది. కేంద్ర ప్రభుత్వం తన ప్రణాళికల్లో 3% నుండి 6% నీటిపారుదలపై ఖర్చులకి కేటాయించింది. దేశంలో కరువుకు నీటిపారుదల సమస్యమాత్రమే కారణం కాదు. పంటల నియంత్రణ - విదేశాల అవసరాల మేరకు జరగడం కూడా ముఖ్యమైన కారణం. మనం మాత్రమే కాదు "వరల్డ్‌వాచ్" (అమెరికన్ సంస్థ) కూడా భారత్‌లో వాణిజ్య పంటలు ఇలాగే పండిస్తే 2020 నాటికి అన్నపూర్ణగా కాక అడుక్కుతినే దేశంగా మారుతుందని అన్నది. ఇది మనపంటల్ని అధ్యయనం చేసిచెప్పినమాట. ఆంధ్రని స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేస్తానని మన ముఖ్యమంత్రి చెబుతున్నాడు. ఇక్కడ ఒకపూట తినేవాళ్ళు నాకుతెలుసు. ఇంత భయంకరమైన కరువు దగ్గరుంచుకొని వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ స్వర్ణాంధ్ర అని చెప్పడం దగా చేయడమే. 80% మందికి తిండికి కరువు, 20%మందికి బంగారం అందించడమే స్వర్ణాంధ్ర అంటే. భారత మొత్తంలో నీటికి, కూటికి కరువు రాబోతుంది. ప్రభుత్వం మనకిచ్చే వాగ్దానాలన్నీ అబద్దాలే. నిరుద్యోగం తీవ్రం కాబోతుంది. కరువు తీవ్రం కాబోతుంది. యునెస్కో, యుఎన్ఓ ఇచ్చే రిపోర్టులు ఇదే చెబుతున్నాయి. మనందరికీ కష్టాలు అర్థమైనాయి. కానీ మేధావులు కొందరు ఆంధ్రా అభివృద్ధి చెందుతుందంటున్నారు. ప్రపంచబ్యాంకువల్ల అభివృద్ధి జరుగుతుందంటున్నారు. ఉద్యమాల్ని, పరిణామాల్ని శాస్త్రీయంగా పరిశీలించాలి. ప్రభుత్వాలకు సామ్రాజ్యవాదం గొప్పగా వుంది. అప్రజ్వామిక విధానాలకి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాల్ని మేధావి వర్గం ఒకటి విమర్శిస్తుంది. దాన్ని మనం ఛేదించాలి. డబ్బున్న వారికి కావలసిన సౌకర్యాలు ప్రైవేటీకరణ వల్ల కలుగుతున్నాయి. అందువల్ల వాళ్లు దాన్ని సమర్థిస్తున్నారు.


గ్రామీణ పేదలు కొంతమంది మత్తుపదార్థాలకు అలవాటుపడ్డారు. వాళ్లు దేశం గురించి, నిరుద్యోగం, సమస్యలకు మూలకారణాలను తెలుసుకోగలగడం కష్టమే. పైగా పాలకవర్గాలు రకరకాల సంస్కృతులను వెదజల్లి యువతను ప్రక్కదారి పట్టిస్తున్నారు.

మనకు తిండి కరువు ఏర్పడితే ప్రభుత్వాలకు డాలర్ కరువు ఏర్పడింది. ఫలితంగా రొయ్యలసాగు చేయించారు. డాలర్స్ కొరకు రొయ్యల రేట్ల వల్ల భారతీయులు ఎవరూ వీటిని తినలేకపోతున్నారు. రొయ్యల చెరువులవల్ల కలిగిన పరిణామాలు మేం కనుగొన్నాం. వీటివల్ల కూలీలకు కూలీపని లేదు. వీటివల్ల మంచినీళ్ల వనరులన్ని కలుషితమైపోయి మంచినీళ్ల కరువు ఏర్పడింది. దీన్ని అభివృద్ధి అంటున్నారు. ఇది పెట్టుబడిదారి, భూస్వాములకు మాత్రమే అభివృద్ధి. 80%మందికి అది నిరుద్యోగాన్ని, కరువును ఇచ్చింది. మంచినీరుకూడా ప్రభుత్వం సరఫరా చేయడం లేదు. కృష్ణానది ఒడ్డున వున్న మంగళగిరికి మంచినీటి సరఫరా కోసం చందాలు వసూలు చేసుకోనున్నారు. మంచినీటి పాకెట్లపేరుతో ఈ రోజు పెద్దవ్యాపారం జరుగుతుంది. కరువు నివారణకి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చూపించే మార్గాలు కరువుని తీవ్రం చేసేవి మాత్రమే. ఇవి వాటి నిర్ణయాలు కావు. ప్రపంచబ్యాంకు, డబ్ల్యు.టి.వో చేస్తున్న నిర్ణయాలు. విజన్ 2020 కూడా అంతే. దీనిలో నీటిపారుదల గురించి ఎలాంటి ప్రస్తావనలేదు. 22 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి గురించి ఇది మాట్లాడలేదు. దీనిపై ఆర్.సి.యస్ ఉద్యమించాలి. మనందరి జీవితాలు ప్రపంచబ్యాంకు, డబ్ల్యు.టి.వో చేతుల్లోకి వెళ్ళాయి. డబ్ల్యు.టి.వో లో అందరికీ సమాన అవకాశాలున్నాయి కదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ రాజకీయంగా ఇండియా అమెరికా చేతుల్లో ఉంది. అప్పులతో కంట్రోలు చేస్తుంది. అమెరికా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వల్ల అక్కడ రైతు చీప్‌గా పండిస్తాడు. కాని మనకి అవి లేనందున దిగుబడిని ఎక్కువ రేట్లకు అమ్మాల్సివస్తుంది. దీనివల్ల డబ్ల్యు.టి.వో తో పోటీ పడలేకపోతున్నాము. వ్యవసాయరంగానికి నిధులు సమస్యగా మారాయి. ఏప్రిల్ 1 నుండి 724 వస్తువులు ఇక్కడికి దిగుమతి చేసుకొవడానికి అనుమతినిచ్చారు. కేరళలో కొబ్బరి నూనె దిగుమతి వల్ల అక్కడి కొబ్బరి రైతులు గిట్టుబాటు ధరలకు దూరమయ్యారు. పాల ఉత్పత్తి మీద కొన్ని కోట్లమంది బతుకుతున్నారు. పాలపొడి దిగుమతి వల్ల చాలా నష్టం జరుగుతోంది. 20 సం॥లుగా సంగం డైరీ పాలు ఎక్కువయ్యాయనలేదు. ఇపుడు ఆ పని జరిగింది. పాలు పట్టడం కొన్ని రోజులు మానివేశారు. రైతు కూలీలనే కాక అనేక వృత్తులవారిని ఈ విధంగా 'పని'కి 'ఉపాధి'కి దూరం చేస్తున్నారు. టూరిజం కోసం విశాఖలో జాలర్లను చేపలు పట్టకుండా నిషేధించారు. దీనివల్ల వారి ఉపాధి దెబ్బతిని నిరుద్యోగం పెరిగింది. భూసంస్కరణలు అమలు జరపమని ప్రకటించారు. కరువు ప్రకృతివైపరిత్యం వల్ల రావడం లేదు. పారిశ్రామికవేత్తల కోసం, భూస్వాములకోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల ఏర్పడింది. తెల్లకార్డుల ద్వారా బియ్యం సరఫరాల్ని జరుపుతున్న ప్రభుత్వాలు ఆ కార్డుల్ని రద్దుచేశారు. ఎఫ్.సి.ఐ వద్ద 4 1/2 కోట్ల టన్నుల ఆహారధాన్యాల నిల్వ ఉన్నది. కాబట్టి వ్యాపార పంటలు పండించమంటున్నారు. కాని బియ్యాన్ని కొనే శక్తి మన పేదలకు లేదు. పనికి ఆహారపధకం పెట్టి నిల్వ వున్న ఆహారధాన్యాలన్ని ప్రజలకు పంచాలి. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ధనికులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. 80% గ్రామీణ పేదల జీవితాలు దుర్భరంగా, మరింత తిరోగమన దిశలో వున్నాయి.

మనం ఎంత వేగంతో డబ్ల్యుటివో ని వ్యతిరేకిస్తూ, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్నామో కొంతమంది మేధావులు ప్రభుత్వాన్ని అంత సమర్థిస్తున్నారు. మత్తుపదార్థాలకు బానిసలవుతున్న వారిని చైతన్యపరచాలి. మార్గాలను మీరు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

కరువు నివారణకు భూమిసమస్య సాగునీటి సమస్య కీలకమైనవి

కా॥ మండ్ల సుబ్బారెడ్డి



మనం నిన్న సాయంత్రం భూమి సమస్య పై చర్చించాము. మరి ఈ రోజు గ్రామీణ పేదలు కరవు, వలసల సమస్యపై చర్చను అబ్దుల్ నూర్‌భాషా గారు ప్రారంభించారు. తరువాత తెలంగాణా వీరోచిత పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన వారిలో ఒకరైన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు భూమి సమస్యపై మాట్లాడిన విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. నేను ఎందుకు ఈ విషయాన్ని చెబుతున్నానంటే చాలామంది నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తిచేస్తే కరవు నివారించవచ్చని అనుకుంటున్నారు. కాని ఇది కరెక్టు కాదు. నీటికంటే కూడా భూమి కీలకమైనది. అసలు భూమి లేకపోతే సాగుదల ఎక్కడుంటుంది. నీరుత్రాగడానికి, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు ఉపయోగపడవచ్చుగానీ పేదవాడికి భూమి లేకపోతే వాటి ఉపయోగం ఎంత? అందుకు గాను నేను ముఖ్యంగా చెప్పేదేమిటంటే భూమి సమస్య కీలకమైనదని. భూమి సమస్యలో అంతర్భాగమే నీటిసమస్య. రెండింటికి మధ్య అవినాభావ సంబంధముందని నా ముఖ్యోద్దేశం.

దీనికి సంబంధించిన పాలసీ విషయాలు మన దృష్టిలో వుండాలి. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనదేశాన్ని 53ఏళ్ల కిందట ప్రత్యక్షంగా పరిపాలించిన రోజులలో నేటి మాజీ జమీందార్లు, మాజీ ఈనాందార్లు, భూస్వాములు చేతుల్లో ప్రధానంగా భూమి కేంద్రీకరించబడివుంది. మనరాష్ట్రంలో 4 కోట్ల 50 లక్షల 50 వేల ఎకరాల భూమి వుంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దీని పంపిణీకోసం రైతు కూలీలు చేసిన పోరాటాలను అణచివేసి భూస్వాములను, జమీందారులను కాపాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సాంఘికంగా అండగా వుండి ఏజంటుగిరి చేసిన భూస్వామ్య వర్గాన్ని వారు కాపాడారు. దున్నేవాడికే భూమి నినాదంతో భూస్వాముల భూమిని పేద ప్రజలకు పంచాలన్న మన నినాదాన్ని మాటల్లో కాకుండా ఆచరణలో నిరాకరిస్తూ వచ్చారు. దేశంలో ప్రజాతంత్రవిప్లవం రాకూడదనే పాలసీకి వాళ్లు వచ్చారు. అందుకే భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించారు. అందుకే మన రైతుకూలీ సంఘం నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని లక్ష్యంగా పెట్టుకోవలసివచ్చింది. భూస్వామ్య వర్గం సరే! భారత బూర్జువావర్గం గూడా ఈ విప్లవంలో భాగమైన భూమి, భుక్తి, దోపిడీ అణచివేతలనుండి విముక్తికోసం జరిగే పోరాటాలను వ్యతిరేకిస్తూ వచ్చింది. ప్రజా ఉద్యమాలను రక్తపుటేరుల్లో ముంచింది. దేశాన్ని ప్రజాతంత్రీకరణ మార్గంలోకి రాకుండా నిరోధిస్తూవుంది.

ఇక చేపట్టిన అభివృద్ధి చర్యలను పరిశీలిస్తే సామ్రాజ్యవాదులు వారి లాభం చూసుకోకుండా ఏది చేయలేదు. వారికి గిట్టుబాటు లేకుండా అంటే ఖర్చుకంటే ఆదాయం తక్కువైతే నీటిపారుదల (ఇరిగేషన్)ప్రాజెక్టులు కట్టకూడదని నిబంధన పెట్టుకున్నారు. బ్రిటీష్ ఇంజనీర్ కాటన్‌దొర బ్రిటీష్ ప్రభుత్వానికి నష్టాలు రావని, నీటితీరువా రూపంలోనూ, ఉత్పాదకత పెరగడంతో పరోక్ష ఆదాయం పెరుగుతుందనీ నచ్చచెప్పడమేకాక, లక్షలాది ప్రజలు కరువు వాతపడి ఈప్రదేశం నిర్మానుష్యంగా మారే ప్రమాదాన్ని తప్పించే బాధ్యత వుందని హెచ్చరించాడు. గోదావరిపై ధవళేశ్వరం ఆనకట్ట, కృష్ణానదిపై విజయవాడ ఆనకట్ట, పెన్నానదిపై సోమశిల రిజర్వాయర్‌లు కట్టించాడు. బ్రిటీష్ అధికారైనప్పటికి ప్రజాస్వామిక భావన, మానవత్వం మిగిలివున్నవాడు. అతన్ని మనం గౌరవించాలి. అభినందించాలి. ఈ సామ్రాజ్యవాదుల తీరు ఆనాడు ఈనాడు కూడా ఒకేలాగ వుంది.

మనదేశ పాలకులయిన భూస్వామ్య, బూర్జువావర్గాలు నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదుల అడుగులకు మడుగులొత్తేరు. నేడు అమెరికా తదితర సామ్రాజ్యవాదుల అడుగు జాడలలో నడుస్తున్నారు.

53 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ కరువు నివారణ, వరద నివారణ కాలేదు. భూమికి, నీటికి ఎంత సంబంధం వుందో కరువు నివారణ, వరద నివారణకు అంతే సంబంధం వుంది. వరదలను నివారించడానికి సైన్సు (ఇంజనీరింగ్) అభివృద్ధి చెందివున్న సామ్రాజ్యవాద దేశాలు, మనకు ఆ సైన్సుని అందజేయడం లేదు. మన దేశ ఇంజనీర్లకు అవకాశం కల్పించడానికి ఈ దోపిడి ప్రభుత్వాలు సిద్ధంగా లేవు. ఇక్కడ కూడ దోపిడీ వర్గాలకు ఒకపాలసీ వుందనేది స్పష్టం. కరువుని పెంచిపోషించి కూలీలను కూలీలుగా వుంచడమే ఆ పాలసీ. రైతుకూలీలకు భూమి పంపకం చేస్తే వ్యవసాయ కూలీలు పేద, మధ్యతరగతిగా మారి కొంతమేరకు స్వయం పోషకం ఆ మేరకు స్వేచ్ఛపొందుతారు. ఇలాజరిగితే దోపిడీశక్తులకు ఒక దోపిడీమార్గం మూసుకుపోతుంది. రైతుకూలీల చేతిలో భూమి వుంటే తమ భూములలో చాకిరిచేసేవాళ్లు ఉండరు. అలాగే నీటిపారుదల సౌకర్యం ఉన్నప్పుడు ఆ సౌకర్యం లేనప్పటికంటే రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగౌతాయి. ఇలా మెరుగుకావడం మూలంగా కొత్త ఆలోచనలు, కొత్త చైతన్యం వస్తుంది. అలాంటి చైతన్యం పెరగకుండా అణగిమణగివుండే దుస్థితిలోనే రైతుకూలీలుండాలని దోపిడీ వర్గాలు కోరుకుంటున్నాయి.

భూస్వామ్యులు, బడా బూర్జువాలు, సామ్రాజ్యవాదులు ఒకపాలసీగానే శాశ్వత కరువు పీడితప్రాంతాలుగా కొన్ని ప్రాంతాల నుంచుతున్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల అడుగుజాడల్లోనే నడుస్తున్నాయి.

మూడు దఫాలుగా భూసంస్కరణ చట్టాలనీ, సవరణ చట్టాలనీ చేసి చట్ట పరిమితికి మించి వున్న మిగులు భూములను పంచటంలేదు. గిరిజన చట్టాల ప్రకారం గిరిజనుడికి దక్క వలసిన భూమి గిరిజనుడికి ఇవ్వలేదు. దీనికి కారణం స్పష్టంగానే కన్పిస్తుంది. భూమిని పంచినట్లయితే గ్రామీణ పేదలు వ్యవసాయ దారులుగా మారుతారు. వ్యవసాయ ఉత్పాదకత అభివృద్ధి చెందుతుంది. అలా జరిగితే భూస్వాముల ఆధిపత్యం దెబ్బ తింటుంది. వారి భూములలో పనిచేసే కూలీలుండరు. కనుక కూలీ వ్యవస్థను కాపాడుకోవడం వారి నైజం. కూలీలలను కూలీలుగానే ఉంచాలనే దోపిడీ విధానం వారిది. భూములను పేదలకు పంచిన వెంటనే నీటివసతి కోసం పోరాటం ప్రారంభమౌతుంది. కనుక భూములను గ్రామీణ పేదలకు పంచకూడదన్న విధానాన్ని అనుసరిస్తున్నది.

మన రాష్ట్రంలో 4 కోట్ల ఎకరాల భూమిలో దాదాపు కోటి ఎకరాల భూమి పడావుగా పడివుంది.ఈ పడావుగా పడివున్న భూములను పంచడానికి ఏ ప్రభుత్వం సిద్ధంకాలేదు. పి.వి. నరసింహారావు భూమి 1050 ఎకరాలు ఇప్పుడు బీడుగా వుంది. బీడుగా వున్నా సంతోషిస్తారుగానీ పూటకు తిండిలేని పేదప్రజలకు పంచడానికిష్టపడరు. అది వారి పాలసీ.

రాయలసీమ, తెలంగాణా, ఉత్తరాంధ్రాలు 53 సంవత్సరాల దోపిడీ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదు. శాశ్వత కరువు నివారణకు పూనుకోవడం లేదు. ఒంగోలు, కృష్ణా పశ్చిమ ప్రాంతాలలో కూడా కరువు పరిస్థితులున్నాయి. ఈ ప్రాంతాలలో గూడా కొన్ని కాలువలు, ప్రాజెక్టులున్నప్పటికి అవకత వకలతో నిర్మించబడి, అసమగ్రంగా పడి వున్నాయి. మనదేశంలో కరువు, ఆకలి చావులకు వందల సంవత్సరాల చరిత్రవుంది. వీటికి కారణం దేవుడు, ప్రకృతి కనికరించక పోవడమేనని ఈ ప్రభుత్వం, పాలకులు చెబుతున్నారు. ఇంకా గిరిజనులు అడవిని నాశనం చేయడం వలనని చెబుతున్నారు. కానీ గ్రామీణ పేదలకు భూమి పంపకం చేయక పోవడం నీటివనరులు కల్పించకపోవడం కారణమని ఒప్పుకోరు. ప్రజల జీవితాలతో, బ్రతుకులతో ఆటలాడుకొంటున్నారు.

వంశధార, ఝుంఝూవతి ప్రాజెక్టు నిర్మాణంలో ఆంధ్రా, ఒరిస్సా ప్రభుత్వాలు విభేదాలు పెట్టుకొని ప్రజల మధ్య ఘర్షణను వ్యాపింపచేయాలన్న కుట్రతో వ్యవహరిస్తున్నారు. దోపిడీ వర్గాల విభజించు, పాలించు సూత్రం ప్రకారం ఒక ప్రాంతానికి మరోక ప్రాంతానికి, ఒక రాష్ట్రనికి మరో రాష్ట్రానికి మధ్య తగాదాలు పెట్టేపనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ మధ్య రెండు నెలల క్రితమే అంతరాష్ట్ర తగాదాకు సంబంధించి భారీ నీటిపారుదల ప్రాజెక్టుల మంత్రి మండవ వెంకటేశ్వరరావు గారు ఒరిస్సాకు వెళ్లి వచ్చారు.ఆయన ఒరిస్సా వెళ్లకముందు మేము అనేకసార్లు రిప్రజంటేషన్ చేశాము. రాయల సీమ, తెలంగాణా సంగతి సరేసరి, ఉత్తరాంధ్రలో కూడా కరువు, వలసలు పెరిగిపోతున్నాయి. ఝుంఝూవతి ప్రాజెక్టు సమస్య 25 సంవత్సరాలుగా పెండింగ్ లో వుంది అనగా "వెళ్లుతున్నాను సుబ్బారెడ్డీ, వెళ్లి మాట్లాడుతాను" అని చెప్పారు. నేను కూడా ఆ ప్రాంత ప్రజలకు మాటిచ్చాను. " ప్రభుత్వం కనుక త్వరగా నిర్మించకపోతే ఉద్యమాన్ని నిర్మిద్దామని" ప్రజలు ఏంచేద్దామని ఎదురుచూస్తున్నారు. మంత్రిగారు ఒరిస్సా నుంచి తిరిగివచ్చిన తరువాత కలిస్తే ఝుంఝూవతి పరిష్కారం కావచ్చునేమో అని సుబ్బారెడ్డి అన్నారు.

క్రిష్ణానదికి 3 వేల టి.ఎం.సి.ల నీరు గ్యారంటీ వాటర్ అయినా ఇంకా వరదనీరువుంది. ఎస్.ఆర్.బి.సి. (శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్) ఎస్.ఎల్.బి.సి. (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) పూర్తిచేయండి. నల్లగొండ కరువు సమస్య పరిష్కారమౌతుంది. గాలేరు, హంద్రి నీవా పూర్తిచేయండి శాశ్వత కరువునివారణ మార్గం దొరుకుతుంది. కరువులో వుంచదలచుకున్న ప్రభుత్వం వీటికి ఒక్కపైసా కేటాయించలేదు.

కర్నాటక, ఆంధ్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ ప్రజలను ఉద్రేకపరచాలని చూస్తున్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కట్టారు. 110 టి.యం.సి. రిజర్వాయర్‌కు. 1964లో జవహర్‌లాల్ నెహ్రు హయాంలో శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు మూడింట ఒక వంతు ఇసుక, మట్టి కప్పబడిపోయిది. కాకతీయ కాలువ కూడా పూర్తికాలేదు. అదేమని అడిగితే మెట్ట వాణిజ్య వంటలువేయండి మేం పెట్టుబడులు పెడతామంటున్నారు. సామ్రాజ్యవాదులు కమీషన్లకి లొంగిపోయి మన ముఖ్యమంత్రులు, మంత్రులు ప్రాజెక్టులను పూర్తిచేయడం లేదు. తక్షణ కరువు నివారణ కొరకు బ్రిటీష్‌వాళ్లు చట్టంచేశారు గంజిపోసి పనిచేయించుకోమని. వీటికి కేటాయించిన కోట్లాది రూపాయలు స్వాహా అవుతున్నాయి. మంత్రులు కాంట్రాక్టర్లు తినేస్తున్నారు. 1947లో జవహర్ లాల్ నెహ్రు రాయలసీమ కరువు సందర్భంగా అనంతపురం వచ్చారు. గంజికేంద్రాలను సందర్శించారు. గంజి కేంద్రంలో గంజి ఆయనకిచ్చారు. ఇదేమిటి మంచినీరులాగానే వుందని ఆశ్చర్యపోయాడు. ఇదీ గంజికేంద్రాల స్థితి. కరువు పేరుతో కోట్లు కేటాయించి మానవత్వం గూడ లేకుండా తినేసిన తీరది. మన రాష్ట్రంలోనే కాదు బెంగాల్ రాష్ట్రం ఆరోజుల్లోనే తీవ్రమైన కరువుకి గురైంది. నాటికి నేటికి పాలకవర్గాలు కరువు నెదుర్కొడానికి మూల సమస్యలను పట్టించుకోవడం లేదు. శాశ్వత నివారణ చర్యలకు పూనుకోవడం లేదు.

కమ్యూనిష్టు పార్టీ కరువుకి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించడం సహకారాలను సమీకరించడం చేసింది. అదే సందర్భంలో వ్యవసాయ విప్లవ కార్యక్రమం చేపట్టింది. 1946-47 లో విప్లవ వీర తెలంగాణాలో జమీందారులు, ఇనాందార్లు, దొరల చేతుల్లో కేంద్రీకరించబడిన భూమిలో 10 లక్షల ఎకరాలు గ్రామీణ పేదలు పంచుకున్నారు. 3 వేల గ్రామాలలో గ్రామరాజ్యాలేర్పడ్డాయి. అప్పులు రద్దుచేయబడ్డాయి. వడ్డీలు తగ్గించారు. చెరువులు త్రవ్వించారు.

ప్రజలు భూమిని పంచుకొన్నారు. నీటిని పంచుకొన్నారు. గ్రామాలలో భూస్వామ్య అధికారం తొలగించి పేదల అధికారం నెలకొల్పుకున్నారు. వెంటనే 50 వేల సైన్యాలను పంపాడు "మానవతావాది నెహ్రు, సోషలిస్టు

నెహ్రూ'' ఆ ప్రజాపోరాటాన్ని, ఆప్రజా విజయాలను నాశనం చేశాడు. రక్తపుటేరుల్లో ముంచాడు. కొండమొదల్లో భూమి గిరిజన సంఘం నాయకత్వాన ప్రజలపరం అయి వుండకపోతే ప్రక్కనే పొంగిపారే గోదావరి వున్నా ప్రయోజనం ఏమిటి? గిరిజన సంఘం నాయకత్వాన గిరిజనులందరు మాకు భూమి వుంది; ఇక నీరుకావాలి - చెక్‌డ్యాములను కట్టించమని ఆందోళన చేశారు. సాధించు కున్నారు.

అందుకే భూమికోసం జరిగే పోరాటం సాగునీటికోసం జరిగే పోరాటం అవినాభావ సంబంధం కలిగివుండాలంటున్నాం.

మన ఉత్పత్తులు పెరగడానికిభూమి, నీరు శ్రమజీవులైన గ్రామీణ పేదల చేతుల్లో వుంటేతప్ప మన ఉత్పత్తులను పెంచలేం. దేశాన్ని పరాధీనంలో వుంచే విధానం కాబట్టి ప్రజల భూములు ప్రజలకు పంచడానికి నిరాకరిస్తున్నాయి ప్రభుత్వాలు. సామ్రాజ్య వాదుల చేతులలో దేశ ప్రజల జీవితాలనుంచు తున్నాయి. విదేశాలనుంచి 1400 రకాల వస్తువులను ఎటువంటి అడ్డు, ఆటంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి పూనుకుంటున్నాయి. దేశప్రజల స్వయం సమృద్ధిని వ్యతిరేకిస్తున్నాయి. మనదేశం అభివృద్ధి అయిందనీ, ప్రజలు సుభిక్షంగా వున్నారని, 60% నీటిపారుదల సౌకర్యా లేర్పడ్డాయని, దేశం స్వయంపోషకంలో వుందని చెప్పే ప్రభుత్వాలకు, ఈ 1400 రకాల వస్తువులను ఎటువంటి ఆంక్షలు లేకుండా అతి తక్కువ పన్నులతో దిగుమతి చేసుకోవలసిన అవసరమేముంది? మీరు మా దేశంలో ఏ ప్రాంతమైనా వెళ్లండి మీ సరుకులు అమ్ము కోండి, మా ప్రజలను దోచుకోండని చెప్పడమే ఇది.

మన ప్రభుత్వానికి 6 లక్షల కోట్ల రూపాయల విదేశి అప్పు, 3 లక్షల కోట్ల రూపాయల స్వదేశి అప్పు వున్నాయి. దీన్ని చెల్లించేభారం ఎవరిమీద పెడుతున్నది. ప్రజలమీదనే ముఖ్యంగా శ్రమజీవులమీదనే. స్విట్జర్లాండులో 3 లక్షల 20వేల కోట్లరూపాయలు మనదేశ ఉన్నత కుటుంబాల వారు దాచుకొన్నారని ఎ.బి.కె. ప్రసాద్ రాశారు. పొద్దున్నే పేపర్ తెరచిన వెంటనే కనబడేవి కుంభకోణాలు. ఫిబ్రవరి నెలలోనే నీటికరువేర్పడింది. నీరు-మీరు, మీరు-నీరు అని చంద్రబాబు ప్రభుత్వం గమ్మత్తులు చేస్తున్నాడు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, నేడు అధికారంలో వున్న బి.జె.పి. (ఎన్డీయే) ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులకు గులాంగిరి చేస్తున్నాయి. కోట్లాది రూపాయలు ముడుపులందుకొంటూ అవమానకర, దివాళా కోరు ఒప్పందాలను సిగ్గుఎగ్గు లేకుండా అమలుజరుపుతున్నాయి.

ఎన్నో చట్టాలున్నాయి. ఎన్నో పథకాలు రూపొందించబడ్డాయి. ఏవి పోరాటం చేయకుండా అమలుజరపబడవు. పోరాట ఫలితంగా చట్టాలు చేసి, పథకాలు రూపొందించి ప్రజల కళ్లనీళ్లుతుడవాలకుంటున్నాయి ప్రభుత్వాలు.

గిరిజన భూమికోసం 1/70 చట్టం అమలుజరుపమని పోరాటం చేయవలసి వచ్చింది. భూసంస్కరణ చట్టాలు, సవరణ చట్టాలుగానీ నీటిపారుదల పథకాల రూప కల్పనగానీ, రూపొందించిన పథకాల అమలు కోసం గానీ పోరాటం చేయకుండా ఏమీ జరగదు. ప్రజాందోళన చేసివుండకపోతే నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిర్మించ బడేవి కావు. నాగార్జున సాగర్ కుడికాలువ ఇంకా పూర్తికాలేదు. ఎడవకాలువ రూపొందించి చాలా సంవత్సరాలు అయినా పశ్చిమ కృష్ణా జిల్లాకు నీరులేదు. తెలుగుగంగ 630 కోట్ల రూపాయలు భిక్షమెత్తికడతానని ఎన్.టి.రామా రావు శపథం చేశాడు. ఆయన వారసులు దానినింకా పూర్తి చేయలేదు. దాని ఖర్చు 3 వేల కోట్లరూపాయలకు పెరిగింది.

గత 53 సంవత్సరాల అనుభవం మనకు నేర్పుతున్నదేమిటి? పాలకులుఎన్ని చట్టాలు, సంస్కరణలు చేసినా; ఆ పథకాలు రూపొందించినా ప్రజాందోళన పోరాటల ఫలితంగానే ఏమేరకైనా అమలయ్యాయి.

తక్షణ, శాశ్వత కరువునివారణ చర్యల కొరకు పోరాడుతూనే, దోపిడి వ్యవస్థను సమూలంగా మార్చేందుకు విశాల ప్రజానీకాన్ని సంసిద్ధం చేయాలి. తగిన పోరాట నినాదాలను, పోరాట రూపాలను నిర్ణయించుకోవాలి. వాటిని ప్రాతిపదికగా చేసుకొని కష్టజీవులందరినీ సమీకరించాలి. ఇదేనేడు మనముందున్న కర్తవ్యం. దీనిని దృఢదీక్షతో మనం సాగించాలి.

"కరువు - గ్రామీణ పేదల వేలసీలు....

(39వ పేజీ తరువాయి)

తాయి. తద్వారా నిరుద్యోగ సమస్య కూడ పరిష్కారమవుతుంది. ఈ క్రింది డిమాండ్లను ఈ మహాసభ ముందుకు తెస్తోంది.

1గోదావరిజలాలన్నిటిని వినియోగంలోకి తేవాలి. గోదావరి, కృష్ణానదులను అనుసంధానంచేయాలి. పెద్ద చిన్న నదులలోని నీటివంతటిని వినియోగంలోకి తెచ్చేలా మీడయం, మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర నీటిపారుదల పథకం అమలుపరచాలి. ప్రాంతాలవారీగా రాయల సీమ- తుంగభద్ర సమాంతర కాలువ, గాలేరు, నగరి, హంద్రినీవా, తుంగ భద్ర హైచ్.ఎల్.సి. ద్వారాను, ఇతర పథకాల ద్వారా చెరువులు నింపాలి. గండి కోటకు తెలుగుగంగ నీరివ్వాలి.

ఉత్తరాంధ్ర- మహానది, గోదావరి లింకు కాల్వ. ఇందులో 800 టి.ఎం.సిలు ఉత్తరాంధ్రకు కేటాయింపు-వాగావళి, వంశధార, జంఝావతి- బాహుదా

తెలంగాణ- గోదావరిపై ఎగువన ఆనకట్టలు- ప్రాణహితపై ఎత్తిపోతల పథకాలు హైద్రాబాద్‌కు గోదావరి నీరందించి, సింగూరు నీటిని మెదక్, నిజామాబాద్‌ల కందించాలి.

దక్షిణకోస్తా-వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల, తెలుగుగంగలు పూర్తిచేయాలి.

2. కరువు ప్రాంతాలన్నిటిలో భూములను అభివృద్ధిచేసే బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలి. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి. ఉపాధిహామీ పథకం (ఇ.ఎ.ఎస్) అమలుపరచాలి.

3.కరువు ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టే పథకాలు నేటికీ పొక్లెయిన్లవంటి యంత్రాలు వాడకుండా నిషేధించాలి. మానవులకు పని కల్పించాలి.

4.తప్పనిసరి వలసలు వెళ్ళే కూలీలకు ప్రభుత్వం రవాణాసౌకర్యం కల్పించాలి. పని ప్రాంతాల్లో కనీస సదుపాయాలు అమలయ్యేలా చూసే బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలి.

5.వ్యవసాయ విద్యుత్ సబ్సిడీలు కొన సాగించాలి. శ్లాబు పద్ధతిన మెట్టప్రాంతానికి ప్రాధాన్యతనిచ్చి కనీసం రోజుకు 9 గంటల పాటు విద్యుత్‌సరఫరా చేయాలి. డీజిల్‌ను నీటిఇంజన్లకు తగ్గింపుధరలకు అందించాలి.


6.కరువుకు గురయ్యే ప్రాంతాల్లో మంచినీటి సరఫరా, పశువులమేత సరఫరాకు ప్రభుత్వం నిర్దిష్టచర్యలు చేపట్టాలి.

"కరువు-గ్రామీణ పేదల వలసలు"పై వివిధ జిల్లా ప్రతినిధుల అభిప్రాయాలు

"కరువు వెనుక పాలకవర్గాల రాజకీయ ప్రయోజనాలున్నాయి"


కా॥ ఎస్. లలితకుమారి, ఒంగోలు

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



"ప్రభుత్వమే కరువుకు కృత్రిమంగా కల్పిస్తున్నది. ప్రకాశంజిల్లా పడమర ప్రాంతాలు వర్షాధారంగా ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తే 5 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఎన్నికల పుడు ప్రస్తావిస్తున్నారు, మినహా దాని అమలుకై నిర్దిష్టమైన చర్యలు చేపట్టడంలేదు. ఈ ప్రాజెక్టు పూర్తిగాకూండా ఉంటేనే అక్కడి గనులలో కారుచౌకగా కూలీలు దొరకుతారు. ప్రాజెక్టు పూర్తికాకపోవటం వెనుక ఉన్న రాజకీయం ఇది. పొగాకుకు క్రాప్‌హాలిడే ప్రకటించటం వల్ల కందుకూరు ప్రాంతం నుండి లక్షమంది కూలీలు వలసలుపోయారు. బుంగపోత వ్యవసాయం చేస్తున్నవారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించటంలేదు. వ్యవసాయంపై రైతాంగానికి విసుగు పుట్టిస్తున్నారు. ఆక్వాకల్చర్ వచ్చాక పేదలకు డి పట్టాలిచ్చామని చెప్తున్నా కానీ, కొద్దిమంది పెట్టుబడిదారులు మాత్రమే ఆ ప్రాంతంలో రొయ్యల్ని సాగుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మనం పోరాటాల ద్వారానే ఈ సమస్యలని పరిష్కరించుకోగలమ"ని కా॥ లలితకుమారి ముగించారు.


కా॥ సునీత, నెల్లూరు



నెల్లూరు జిల్లాలో మొత్తం 3 ప్రాంతాలు కరువు వాతపడ్డాయి. సోమశిల క్రింద కొంతభాగం మాత్రమే పండుతుంది. మిగిలినదంతా మెట్ట,ఉదయగిరి, వెంకటగిరి, రాపూరు గ్రామాలలో వ్యవసాయకూలీలెవ్వరూ ప్రస్తుతం అక్కడలేరు. అందరూ వలసలు పోయి ఉన్నారు. ఇక్కడ కరువు ఇప్పటిది కాదు. ముఖ్యంగా రాపూరు ఏరియాలో నిరంతరం కరువు ఉంటుంది. అక్కడ గంజిదొరకడం కూడా ప్రస్తుతం కష్టమైపోయింది. తిండిలేక టి.బి. జబ్బుతో అక్కడి వ్యవసాయ కూలీలు ప్రతీరోజు మరణిస్తున్నారు. సగంమందికి ఆ వ్యాధి ఉంది. కనీసమైన తిండి, వైద్యం లేక చనిపోతున్నారు. ఈ పరిస్థితి కారణంగా పేదరికం, మూఢనమ్మకాల వల్ల వైద్యం చేయించుకోక చనిపోయి ఏదో ఒక కారణం చెప్పుకొని తృప్తి పడుతున్నారు. ఈ పాలకులు రాపూరు ప్రాంత ప్రజల్ని మనుషులుగా కూడా గుర్తించడంలేదు. నీటిపారుదల వల్ల సంపన్నులైన ప్రజల్ని మాత్రమే వాళ్ళు మనుషులుగా చూస్తున్నారు. ఈ బాధల్ని మర్చిపోవడానికి అక్కడి యువకులు కల్లుతాగి ఆ మత్తుతో తృప్తి పడుతున్నారు. తెలుగుగంగ, సోమశిలను పూర్తిచేసి సాగునీరు ఇవ్వనందున కరువుతో ప్రజలు బాధ పడుతుంటే ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. ఈ ప్రాంతంలో 200 అడుగుల లోతులో కూడా నీరు దొరకడంలేదు.

ఈ సభల సందర్భంగా ఆ ప్రాంత రైతుల వద్ద మనం ప్రచారానికి వెళ్లినపుడు వాళ్ళు మన కార్యక్రమాల్ని మెచ్చుకుంటున్నారు. కాని ఆ ప్రాంత నిమ్మ రైతుల సమస్యల్ని కూడా మనం టేకప్ చెయ్యాలని వాళ్ళు భావిస్తున్నారు. కరువులో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు మన మీద, పోరాటాల మీద విస్వాసం ఉంచారు. పాలకవర్గాల కుట్రల్ని, ఓటు రాజకీయాల్ని అర్థం చేసుకున్నారు. తెలుగుగంగ క్రింద చిన్న కాలువల్ని ప్రజలు తవ్వుకొని సాగుచేసుకొంటుంటే దాన్ని రాజకీయనాయకులు మేం సాధించాం అని చెప్పుకోవడాన్ని ప్రజలు ఖండిస్తున్నారు. రొయ్యల చెరువుల వల్ల ఆ ప్రాంతంలో పాలాలు పనికిరావడంలేదు. పనిలేక కూలీలు వలసపోతున్నారు. ఈ సమస్యల్ని మనం గమనిస్తున్నాం. తెలుగుగంగను, సోమశిలల్ని పూర్తి చెయ్యడానికి డబ్బు లేదని చెప్తూ మోసం చెయ్యడాన్ని ప్రజలు అర్థం చేసుకొంటున్నారు.

శీలం స్వామి. నల్గొండ



తెలంగాణాలో ఏ జిల్లాకి వెళ్ళినా కరువు విలయతాండవం చేస్తుంది. ఆదిలాబాద్ నుండి అనంతపురం వరకు కరువు ఉన్నది. పాలమూరు ప్రాంతం వెళ్ళినట్లయితే ఏ ఒక్క గ్రామానికి వెళ్ళిన 75% మంది మనకు కనిపించరంటె ఎంత దుర్భరమైన పరిస్థితి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంత కరువు వుందో మనం చూడొచ్చు. ఈ సమాజాన్ని కుదిపి వేస్తున్న సంఘటన ఒకటి జరుగుతుంది. దాన్ని వెలికి తీయాల్సిన పరిస్థితుంది. ఏమనగా లంబాడీ వాళ్ళు తినడానికి తిండిలేక చేసుకోవడానికి వ్యవసాయానికి నీళ్ళు లేక ఎక్కడో ఒక చోట బోరుపడితే కరెంటు లేక వాళ్ళ కన్నబిడ్డలను అమ్ముకొంటున్నారు. ఎందుకు అమ్ముకొంటు న్నారో అందరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా వుంది. దీనివెనకాల రాజకీయాలు లేవా అనేది పాలక వర్గాల కుట్ర వుందని మనం ఆలోచించాల్సి వుంది. అందుకనే కరువు ఎస్.ఎల్.బి.సి., శ్రీరాంసాగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో నీళ్ళకోసం జలసాధన ఉద్యమం సాగుతోంది. అలాగే నల్గొండ జిల్లాలో పోచంపాడు కాలువ ఉద్యమం నేను ఆ నీళ్ళ కోసం ఉద్యమం. సమయంలో పుట్టానని చెప్పాను. 20 సం॥ల నుంచి నీళ్ళకోసం ఉద్యమం జరుగుతున్నది. ఆనాడు నల్గొండ లోని అన్ని రాజకీయ పార్టీలు భూస్వాముల భూములకి నీళ్ళు అందించడానికి

చూస్తున్నారని అనాడు అందరూ అన్నారు. కాంగ్రెస్ పార్టీవాళ్ళు మన జిల్లాకు నీళ్ళు రావాలంటారు, కానీ మన ఆందోళనకి కొంత మందే వచ్చారు. మిగతా పార్టీవాళ్ళందరూ దీన్ని వ్యతిరేకించారు. ఏది ఏమయినాగాని ఎన్నికల సందర్భములో పోచంపాడు కాలువ, గోదావరి నీళ్ళు తీసుకొస్తామని చెప్పకుండా ఎన్నికలలో నిలబడుటలేదు. 1983లో 1985లో జరిగిన ఎన్నికలలో రాసినటువంటి నినాదాలు నేటికి మనకు కనబడతాయి. అంటే నీళ్ళ గురించి చెబితేగాని ఓట్లు పడవనే స్థితికి దిగజారి ప్రజల దుస్థితి గురించి జాలిగా మాట్లాడి ఓట్లు వేయించుకొని వారికి మొండిచెయ్యి చూపిస్తున్నారు. అనేక రకాల వనరులు ఉన్నా కాని రైతాంగం కరువుతో చస్తున్నారు. ప్రభుత్వం నీరు-మీరు కార్యక్రమం చేపట్టింది. ఆకాశంనుండి నీరు పడకుండా ఇంకుడు గుంటల్లో నీళ్ళు ఎక్కడనుండి వస్తాయని అడిగితే సమాధానం ఉండదు. అక్కడ వాగులు, వంకలు ఎన్నో వున్నాయి. హైదరాబాదు నుండి సూర్యాపేట వరకు మూసీనది ప్రవాహంలో ఆగుతున్న నీళ్ళన్ని మొత్తం కలుషితమైన నీరు. నల్గొండ తాగడానికి నీళ్ళులేక 30 సం॥ల వయసు వారు మునలివాళ్ళు అవుతున్నారు. కాళ్ళన్నీ వంకర్లుపోతున్నాయి. నల్గొండజిల్లాలో ఇప్పటికీ 5సం॥ల వరకు పిల్లవాడు కదలడు, నడవడు. ఇట్లాంటి ఉదాహరణలు చాలావున్నాయి. డిఫ్లోరోసిస్ ప్లాంటని చెప్పి అనేకం పెట్టారు. ఆచరణలో వాళ్ళు ఏమీ చేయడంలేదు. నల్గొండ జిల్లాకు నాగార్జున సాగర్ నీళ్ళను పుష్కలంగా అందించవచ్చు అంటున్నారు. అదికూడా సాధ్యంకాదని చెప్పి కొంతమేరకు ఇవ్వగలమని చెపుతున్నారు. కృష్ణానది నుండి హైదరా బాదుకు నీళ్ళని చెప్పి అచ్చట పెద్ద ఉద్యమం జరిగింది. కోదండ పూర్‌లో పెద్ద ఉద్యమం జరిగింది. ఆ సంద ర్భములో జరిగినకాల్పుల్లో ఒక వ్యక్తి చని పోయాడు. ఇదంతా ప్రజలనుంచి వచ్చినటు వంటి నిరసన. ఎన్నికల్లో 475 నామినేషన్లు వేసి నిరసన తెలియజేసినప్పటికీ శ్రీరామసాగర్ ఎడమకాలువను జతచేయడంలేదు. దానికి తగినన్ని నిధులు కేటాయించకుండా చేస్తున్నారు. వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లాల్లో శ్రీరామసాగర్ ఉన్నతీరు ఉన్నట్లుగా ఉన్నందున అక్కడ చేపలు పట్టేవాళ్లు అంత పెద్ద ఆందోళన చేపట్టారు. కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలకు వెళ్ళినా కరువు సమస్య విలయ తాండవం చేస్తున్నది. అన్ని జిల్లాల నుంచి వలసలు వెళ్లిపోతున్నారు. మా జిల్లాలకు నెల్లూరు, ఒంగోలు జిల్లాలనుండి ఇక్కడికి వలసలు వచ్చారు. ఎందుకంటే వాళ్లు తక్కువ కూలీతో ఎక్కువ పని చేయించు కోవచ్చు. కాబట్టి ఇక్కడ వుండే వాళ్ళు అడిగినంత కూలీఇస్తేనే చేస్తారు. కాబట్టి మరి ఇలాంటి జలసాధనకై, వలసలు అరికట్టడానికి జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని చెపుతూ ముగిస్తున్నాను.

పి.నాగరాజు అనంతపురం



రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ప్రజల జీవన విధానంలో కరువు అనేది ఒకభాగం అయిపోయింది. రాయల సీమ అనేక దాశాబ్దాలుగా కరువుకాటకా లకు నిలయం. అందులో అనంతపురం జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అనంతపురంలో పరిశీలిస్తే బ్రిటీష్ కాలం నుంచి ఆ తరువాత వచ్చిన పాలకవర్గాలు అనంతపురం జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమ య్యారు. ఈ జిల్లాలో 14 మంది యమ్.యల్.ఏలు, ఒక యమ్.పిలు వున్నప్పటికీ కరువుపట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తున్నది. వర్షాలపైనే ఈ జిల్లా ఆధారపడివుంది. ఈ పాలక వర్గాల నిర్లక్ష్యంవైఖరి వల్ల అనంత పురం జిల్లా కరువుకు నిలయమైంది. తరిమెల నాగిరెడ్డి కాలం నుండి ఇప్పటికీ కరువు సమస్యపైన ఆందోళనలు సాగు తున్నాయి. కరువుకి గురిఅయి తినడానికి తిండిలేక తమ అడ పిల్లలను బొంబాయిలో వేశ్యా గృహాలకు అమ్మివేస్తున్నారు. వేశ్యా గృహాల్లో ఎయిడ్స్ వ్యాధితో వారి జీవితాలు పాడువు తున్నాయి. అనంతపురం జిల్లా శాశ్వతం గా కరువునుంచి బయటపడుటకు శివరామకృష్ణ ఇంజనీరు గారు సూచిం చారు. కాని ప్రభుత్వం అమలుచేయలేదు. మొత్తం అనంతపురం జిల్లాలో లక్షలాది మంది ప్రజలు బెంగుళూరుకో, తిరుపతికో, బొంబాయికో వలసలు వెళ్ళిపోతున్నారు. పశువులకు మేతలేక అమ్ముకొంటున్నారు. వేరుశనగపంటపై ఆధారపడి బతుకుతున్న రైతాంగం ఈరోజు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తక్షణ కరువు సమస్యపై అందరూ ఐకమత్యంగా పోరా డితే తప్ప ఈ సమస్య పరిష్కారంకాదనే చెపుతున్నారు.

కా॥ చంద్ర శివయ్య, కృష్ణా



మా ప్రాంతంలో కృష్ణానది ప్రవహిస్తున్నాగాని అదిమెట్టభూమిగానే వుంది. తూర్పు కృష్ణాజిల్లా చాలా గొప్పగా వుందని మేము చెప్పుకునేవాళ్లం. కాని ఆ ప్రాంతంలో కూడా వ్యవసాయ కూలీలకు పనులు లేవు. జన్మభూమిలో ఒక అధికారి చెప్పాడు. వ్యవసాయపనులకు మిషన్లు ఇస్తాం, కూలీల ఎద్దడి రైతులకు వుండదని, మరి కూలీల పరిస్థితి ఏమిటని అడిగితే, మీకు పశువులిస్తాం మేపుకోండని అన్నారు. వాటిని మేపడానికి మాకు భూమికావాలికదా అంటే సమాధానం లేదు. కాబట్టి మన శక్తిపై మనం నిలబడి పోరాడాలని అన్నారు.

తాండ్ర ప్రకాష్, శ్రీకాకుళం



చివరగా- రైతుకూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా॥ తాండ్ర ప్రకాష్ 'కరువు-గ్రామీణ పేదల వలసలు' అంశంపై తీర్మానాన్ని సభ ముందు ప్రతి పాదించగా చర్చించి సభ ఆమోదించింది.

"కరువు - గ్రామీణ పేదల వలసలు"పై తీర్మానం

"కరువును పెంచి పోషిస్తున్న పాలకుల విధానాలపై పోరాడుదాం "

దేశవ్యాపితంగా నిరంతరంగా కరువుకు గురయ్యే ప్రాంతాలుగా కొన్ని ప్రసిద్ధి చెందాయి. బ్రిటీష్ కాలంలో బెంగాల్ కరువు వంటి వాటిలో కోట్లాది ప్రజలు చనిపోయారు. వలసపాలకులు కొన్ని ప్రాంతాలను కరువు పీడిత ప్రాంతాలుగా వుంచడం ద్వారా తమకు కావలసిన కూలీలను నరఫరా చేసే ప్రాంతాలుగా వాటిని మిగిల్చారు.

దేశీయ దోపిడీ పాలకులు కూడా అదే విధానాలను కొనసాగిస్తున్నారు. ఫలితంగానే ఒరిస్సాలోని కలహండి, రాజస్తాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఆంధ్రలోని రాయలసీమ, పాలమూరు వంటి ప్రాంతాలు కరువుకు ప్రసిద్ధి చెందాయి. నీటివనరులు అందుబాటులో వున్నా, అందుకవసరమైన విజ్ఞానం ఎంతో పెరిగినా వాటిని వినియోగంలోకి తెచ్చే చిత్తశుద్ధిలేనందువల్లే ఈ ప్రాంతాలు శాశ్వత కరువుపీడిత ప్రాంతాలుగా కొనసాగుతున్నాయి.

ఆంధ్రాలో రాయలసీమ జిల్లాలు, ఉత్త రాంధ్ర జిల్లాలు, తెలంగాణాలోని మహబూబ్ నగర్, నల్లగొండ తదితర జిల్లాలు కరువుకు ప్రసిద్ధిగాంచాయి. ఈ ప్రాంతాల నుండి పనులకోసం వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో వలసపోతున్నారు. చిన్నరైతులు కూడ పంటలువేసి వర్షాలు పడక పంటలు ఎండిపోయి అప్పులవూబిలో కూరుకుపోతున్నారు. చిన్న, మధ్యతరగతి రైతు కుటుంబాలకు కూడ సీజనల్‌గా పనులకోసం వలసలు తప్పడం లేదు.

వలసలు వెళ్ళే కూలీలు పట్టణాలు, నగరాల్లో అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. పనులకోసం వచ్చి జబ్బులకు గురయి తిరిగి స్వగ్రామాలకు చేరి మంచాన పడుతున్నారు. జబ్బులునయం చేయించుకునే శక్తిలేక అనారోగ్యంతో చనిపోతున్నారు. ఆకలితో, అర్ధాకలితో అర్ధంతరంగానే బతుకులు ముగించుకుంటున్నారు. వలసలు వచ్చిన చోట కూలీలు పనికి వెళ్ళివస్తూ రోడ్డు ప్రమాదాల్లో పదులసంఖ్యలో చనిపోయారు కూడ.

దక్షిణ, సెంట్రల్ కోస్తాజిల్లాల్లో, తెలంగాణా జిల్లాల్లో నీటిపారుదల ప్రాజెక్టులు లేని ప్రాంతాలన్నింటిలో వర్షాలు పడడంలో ఏ కొద్దిపాటి తేడా వచ్చినా తిండిలేక, పనులులేక వ్యవసాయ కూలీలు దుర్భరమైన అవస్థలు పడుతున్నారు.

రాష్ట్రంలో అందుబాటులోని నదీవనరులను వినియోగంలోకి తెచ్చే సమగ్ర నీటి పారుదల పథకం అమలుజరిపితే ఈ ప్రాంతాలన్నిటి కరువునూ నివారించవచ్చు. ప్రాజెక్టుల కోసం ప్రజలు దశాబ్దాలుగా ఆందోళన చేస్తున్నారు. ఫలితంగా పాలకులు శంఖుస్థాపన రాళ్ళువేసి ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. అయితే అందుకోసం అవసరమైన నిధులు కేటాయించడంలేదు. ఒకే ప్రాజెక్టుకు మారిన ముఖ్యమంత్రులంతా శంఖుస్థావనరాళ్ళు వేసిన సందర్భాలు కూడ చూశాం. కానీ ప్రాజెక్టులు పూర్తికావడంలేదు, నీరు రావడంలేదు.

రాష్ట్రంలో గోదావరి నదీజలాల్లో మూడింట రెండువంతులు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. అనేక జిల్లాల్లో చిన్ననదులు, వీర్లు అనేకం వున్నాయి. చిన్న, మధ్యతరహా ప్రాజెక్టు అనేకం నిర్మించేందుకు ఇంజనీర్లు, రైతుసంఘాలు పలుప్రతిపాదనలు ముందుకి తెచ్చారు. గోదావరి, కృష్ణానదులను అనుసంధానం చేయకుండా రాయలసీమ కరువు నివారణ సాధ్యంకాదు. గోదావరిపై ఎగువన పథకాలు చేపట్టకుండా తెలంగాణ జిల్లాల కరువు పరిష్కారం కాదు.

ఏదో ఒక సాకుతో నీటిపారుదల పథకాలను పాలకులు ఉద్దేశపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు తాజా ఆదేశాల ప్రకారం నీటి పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు పూర్తిగా కత్తిరించారు. ఇప్పటికే సర్వే జరిగివున్న ప్రాజెక్టుల ఆఫీసులను కూడ మూసివేస్తున్నారు.

కరువుపీడిత ప్రాంతాల్లో భూగర్భ జలాలను వినియోగంలోకి తెచ్చేందుకు రైతాంగమే స్వయంగా చొరవ చేస్తున్నారు. అప్పోసప్పోచేసి బోరుబావులు తవ్వుకుంటున్నారు. అయితే ఈ నీటిని తోడుకునేందుకు అవసరమైన కరెంటును కూడ ప్రభుత్వం నరఫరా చేయడంలేదు. లోవోల్టేజితో మోటార్లు కాలిపోయి రైతులు వేల రూ॥ తిరిగి అప్పులు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాల ప్రకారం వ్యవసాయ మోటర్లకు నరఫరాచేసే విద్యుత్ ఛార్జీలను కూడ అసాధారణంగా పెంచారు. శ్లాబుపద్ధతి లోహార్స్‌పవర్ లెక్కన వసూలు చేస్తున్న పద్ధతికి బదులు వ్యవసాయ మోటార్లకు కూడా మీటర్లు బిగించమనీ, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ రద్దుచేయమనీ ప్రపంచబ్యాంకు వత్తిడి చేస్తోంది. పాలకులు అందుకు సిద్ధపడుతున్నారు. విద్యుత్తులేని ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్లు వాడే రైతాంగం డీజిల్ ధరల పెరుగుదలతో అవస్థలు పడుతున్నారు.

కరువు ప్రకృతి సృష్టించిందికాదు. పాలకుల విధానాలవల్లే ప్రజలు దుర్భరమైన కరువుకు గురవుతున్నారు. ప్రత్యేకించి వ్యవసాయ కూలీలు, చిన్నరైతులు ఈ కరువు ప్రభావానికి తీవ్రంగా గురవుతున్నారు. పొట్ట చేత బట్టుకుని పనులకోసం వలసలు వెళ్తున్నారు.


శాశ్వత వరద నివారణ జరగాలన్నా, కరువు నివారణ జరగాలన్నా సమగ్ర నీటిపారుదల పథకం అమలుకావాలి. రాష్ట్రంలో పెద్ద చిన్న నదులు, వాగులు, వంకలలోని నీటిని వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన నీటి పథకాలను అమలుపరచాలి.

అందుకే కరువునివారణకోసం, వలసలు అరికట్టడానికి ప్రజావ్యతిరేక పాలకులపై రైతుకూలీలు, నన్న, చిన్నకారురైతాంగం పోరాడాలి. ఈ పోరాటానికి మిగతా ప్రాంతాల రైతాంగం, కార్మికవర్గం, మధ్యతరగతి ప్రజలు మద్దతునందించాలి. కరువు అరికట్టగలిగితేనే పారిశ్రామిక వస్తువుల అమ్మకాలు పెరుగు

(మిగతా 36వ పేజీలో)

సెషన్ 4

సంస్థాగత కార్యక్రమం



వేదికపై ఎడమనుంచి: కామ్రేడ్స్ శీలం స్వామి, సి.నాగరాజు, యస్.లలితకుమారి, ప్రసంగిస్తున్న కా॥ ఎం.ఎస్.

9-04-2001 మధ్యాహ్నం ప్రారంభమైన ప్రతినిధుల సభకు కా॥ ఎస్. లలిత, కా॥ సి. నాగరాజు , కా॥ శీలం స్వామి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. స్టీరింగ్ కమిటీగా కా॥ మండ్ల సుబ్బారెడ్డి, కా॥ కె. కోటయ్య, కా॥ డి.వి.యన్. స్వామి, కా॥ కిషోర్‌బాబు, కా॥ వర్మ వ్యవహరించారు.

మొదటగా రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యదర్శి కా॥ కోటయ్య సంస్థ ప్రణాళిక, నిబంధనావళిని వివరించారు. చర్చ అనంతరం స్వల్పమార్పులు, చేర్పులతో మహాసభ ఏకగ్రీవంగా ప్రణాళికనూ నిబంధనావళినీ ఆమోదించింది.



రైతుకూలీ ఉద్యమ ఆశయాలు - కర్తవ్యాలు

రైతుకూలీసంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి కా॥ కె.కోటయ్య సంస్థ ప్రణాళిక వివరణ



భారతదేశం ప్రకృతిసిద్ధ వనరులకు నిలయం. నిరంతరం పారే జీవనదులు, సారవంతమైన విస్తృత వ్యవసాయ భూములు, భూగర్భ (జల, ఖనిజ) సముద్ర వనరులు, అటవీ సంపద పుష్కలంగా వున్న జీవగడ్డ. అపారమైన మానవ శ్రమశక్తి గల దేశం. ఇన్ని వున్నా మన ప్రజల బ్రతుకుల్లో వెలుగురేఖలు ప్రసరించలేదు. తిండి, గుడ్డ, గూడు సమస్య లింకా పరిష్కరించబడలేదు. చదువు, సంస్కృతి, విజ్ఞానాలకు బదులు నిరక్షరాస్యత, నిరుద్యోగం, మౌఢ్యం, అజ్ఞానం రాజ్యమేలుతున్నాయి. ఒక్కమాటలో భారత ప్రజల బ్రతుకు చీకట్లో తడుములాటగా వుంది.

1947లో అధికారమార్పిడి జరిగిన తర్వాత కూడా భారతదేశ భూస్వామ్య, బడా బూర్జువా వర్గాలు సామ్రాజ్యవాదుల అడుగు లకు మడుగులొత్తే విధానాలనే అనుసరిం చాయి. గ్రామీణ పేదలు-రైతాంగం, వ్యవసాయ కూలీలు, గ్రామీణ చేతివృత్తుల వారు, ఇతర మైనారిటీలు - అధికారమార్పిడికి ముందూ, ఆ తర్వాత కూడా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించారు. మునగాల, కాళీపట్నం, వెంకటగిరి, మందసా రైతాంగ పోరాటాలు నేటి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం, చల్లపల్లి రైతాంగ పోరాటాలు ప్యూడలు జమీందార్లు, రాజులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలే. భూమికోసం, భుక్తికోసం, ప్యూడలిజం నుండి విముక్తి కోసం జరిగిన పోరాటాలే.

ఆనాటి ఆంధ్రలో అనేక సాంఘిక సంస్కరణోద్యమాలు సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలో భాగంగా జరిగాయి. భూమికోసం, కూలిరేట్ల కోసం, అధికపన్నులు, అధికకౌళ్లకు వ్యతిరేకంగా, సాంఘిక అణచి వేతకు వ్యతిరేకంగా, గ్రామీణ పేదలు సాగిం చిన పోరాటాలు ప్యూడలు దోపిడీ వర్గాలను ఖంగుతినిపించాయి. ఆ ఉద్యమాల ఫలితంగా పెరిగిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం వర్గ పోరాట శక్తిగా సంఘటితపడింది. అన్ని ఎస్టేటు, జమీందారీ ప్రాంతాలలో రైతాంగ పోరాటాలు విజృంభించాయి. వందలు, వేల ఎకరాలు గల భూస్వామ్యవర్గంపై గ్రామీణ పేదలు దండెత్తారు. ఎన్నో పాక్షిక విజయాలనూ, కొన్ని పూర్తి విజయాలనూ సాధించారు. ప్యూడలు అధికారాన్నీ, పెత్తనాన్నీ సవాలుచేసి గ్రామీణ పేదలు-రైతు కూలీలు, ఇతరగ్రామీణ వృత్తుల వారు నిలబడ్డారు. ప్యూడలు సంకెళ్లను తెంచివేయగల మహాశక్తిగా ముందుకొచ్చారు. 'బాంచను నీ కాల్మొక్కుతా దొరా' అనే తెలం గాణా గ్రామీణ పేదలు ప్యూడలు దొరల దోపిడీ దౌర్జన్యాలూ, సాంఘిక అణచివేతలకు వ్యతిరేకంగా సాగించిన అద్వితీయమైన పోరాటం నవాబుల, దొరల పీచమణచివేసింది.

దేశ వ్యాపితంగా సాగిన అనేక రైతాంగ పోరాటాలు నాటి తిరువాన్కూరు - కొచ్చిన్‌లో పున్నప్రవాయలార్, మహారాష్ట్రలోని వర్లి, గుజరాతులోని జునాగఢ్, బెంగాలులో తెభాగా, బీహారులో భక్నన్, నాటి పంజాబాబులోని పాటియాలా రైతాంగ పోరాటాలు మహత్తర శక్తిగా సాగాయి. వీటితో కార్మికుల సమరశీల పోరాటాలు, నావికుల తిరుగుబాటు బ్రిటీషు సామ్రాజ్యవాదానికి సాంఘిక పునాదిగానూ, రాజకీయ వత్తాసుగానూ వున్న ప్యూడలు దళారీ బూర్జువా వర్గాలను హడలెత్తించాయి. బ్రిటీషు సామ్రాజ్యవాదం ప్రజల చేతులలోకి అధికారం పోవటం కంటే, తన సేవకులైన ప్యూడలు, దళారీ వర్గాల చేతికి అధికారాన్ని అప్పగించి తన సామ్రాజ్యవాద దోపిడీ ప్రయోజనాలను కాపాడుకోవాలనుకుంది. ఆ విధంగా అధికార బదలాయింపు జరిగింది.

1947లో అధికారంలోకి వచ్చిన స్థానిక పాలకవర్గాలపై ప్యూడలు, దళారీ బూర్జువా వర్గాలపై కూడా ప్రజా పోరాటాలు కొన సాగాయి. ప్యూడలు వర్గాల పరిరక్షణ - ప్రజా పోరాట విజయాలను వమ్ముచేయటమన్న విధానాలను అవి అనుసరించాయి. దోపిడీ వర్గాల కత్తికి రెండువైపులా వదును పెట్టు కున్నాయి. ప్రజా ఉద్యమాలను అణచడానికి నిర్బంధం, సంస్కరణలు అన్న ద్వంద్వ విధానాలనే అనుసరించాయి.

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం, ఎస్టేటు జమీలలో ప్రజల తిరుగుబాట్లు, భూస్వామ్య దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పేద రైతాంగ వ్యవసాయ కూలీలు సాగించిన పోరాటాలు ఫలితంగా పాలకవర్గాలు వినోబా భావే భూదాన కార్యక్రమం, ఎస్టేటు ఎబాలిషన్ (రద్దు), జమీందారీల రద్దు, భూగరిష్ట పరిమితి చట్టాలు, కౌల్దారీ రక్షణ చట్టాలు, కనీసవేతన చట్టాలు తెచ్చాయి. పోరాడుతున్న ప్రజలపై మత్తు గుళికల ఫలహారంలాంటి ఈ సంస్క రణలు - చట్టాలను పాలకవర్గాలు కుమ్మరిం చాయి. పోరాట విస్తృతిని, గమనాన్ని, గమ్యదిశనూ మార్చే ఎత్తులను ప్రయోగించింది.

రైతాంగ ఉద్యమ రాజకీయ నాయకత్వం పాలకవర్గాల ఎత్తులకు లోనయ్యింది. రైతాంగ ఉద్యమ విజయాలను, ఫలాలను ప్రజలు పోగొట్టుకోవలసి వచ్చింది. కొన్ని విజయాలను కొంతకాలం మాత్రం నిలబెట్టుకోగలిగారు. అన్నిటికన్నా ముఖ్యమైనది రైతాంగ పోరాటాలు రాజకీయ ఆయుధాన్ని కోల్పోవడమన్నదే. రైతాంగ ఉద్యమాల పాలిట శాపంగా మారిన ఘోరపరిణామమిది.

అయినప్పటికీ, రైతాంగం అప్పటి వరకూ నేర్చుకున్న వర్గపోరాట ఆయుధంతో ఆ తర్వాతికాలంలో ఎన్నో పాక్షిక సమస్యలపై

పోరాటాలు సాగించారు. బంజరు భూములు, సాగునీటి ప్రాజెక్టులు, మురుగునివారణ, అధికపన్నులకు వ్యతిరేకంగా పెద్దపెద్ద ప్రజా సమీకరణలు, సత్యాగ్రహ పోరాటాల ద్వారా కొన్నింటిని సాధించారు. అయితే మౌలిక సమస్య అయిన భూమి సమస్య పరిష్కారం కాకపోవటం వలన, ప్రభుత్వ సంస్కరణలు బూటకమైనవి కావటం వలన 1960 దశకంలో రైతు కూలీలు మిలిటెంటు పోరాటాలకు దిగవలసి వచ్చింది. భూస్వామ్య వర్గాలతో ఘర్షణకు తలపడవలసి వచ్చింది. చట్టాలు - నంస్కరణలు ప్రజలకు కొరగానివిగా మారాయని స్పష్టమౌతున్న సమయమిది.

సామ్రాజ్యవాదుల దోపిడీకి మరెన్నో మార్గాలను భారత పాలకులు తెరిచి వుంచారు. వ్యవసాయరంగంలో సామ్రాజ్యవాద దోపిడీ దుష్పలితాలను రైతాంగం అనుభవించింది. వ్యవసాయరంగ సంక్షోభం అన్ని రంగాలకూ విపత్తును కల్పించింది. కష్టజీవులైన భారత రైతాంగపు, కార్మికవర్గపు భ్రమఫలితాలు వారు సృష్టించిన సంపదలు సామ్రాజ్యవాద దేశాలకు ప్రవహింపచేసుకున్నారు. అంతేకాదు భారత మేధావుల మేధస్సును కూడా సామ్రాజ్యవాద దేశాలకు ప్రవహింపచేసుకున్నారు. మన రూపాయిని అమెరికా డాలరు శాసించింది.

1950 దశకంలో సాధించుకున్న విజయాలు మరింత వమ్ముకాసాగాయి. భూస్వాముల దౌర్జన్యకాండ మితిమీరసాగింది. పేదరైతులు, వ్యవసాయ కూలీలపై ఎస్.సి., ఎస్.టి., బి.సిలపై భూస్వామ్య అగ్రకుల శక్తులు స్వైర విహారానికి పూనుకున్నాయి. ఈ పరిస్థితులలోనే ప్రజలు ఎన్నో మిలిటెంటు పోరాటాలకు దిగారు. ఒకవర్గం కాదు అన్ని వర్గాల ప్రజలు మిలిటెంటు పోరాటాలకు దిగారు. నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన పోరాటాలు మరోసారి మార్గనిర్దేశం చేసే స్థాయికి చేరాయి. మళ్లీ పాలకవర్గాలు ఉద్యమాలను కఠినంగా అణచివేయటం, చట్టాలు - సంస్కరణల ద్వారా ప్రక్కదారి పట్టించడమన్న ద్వంద్వ నీతినే అమలు జరిపారు.

సహకార వ్యవసాయం, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల రూపకల్పన, సాంద్ర వ్యవసాయం, పైరుపచ్చ విప్లవం, సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుగుణమైన వ్యవసాయ విద్య, వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, బ్యాంకుల జాతీయకరణ లాంటివన్నీ ప్రజలను మరోసారి భ్రమలలో ముంచడానికి సామ్రాజ్య వాద ఉచ్చుని బిగించడానికి తీసుకొచ్చాయి.

రాజభరణాల రద్దు, ముఠాదారీ, మాల్ గుజారీ పద్ధతుల రద్దులాంటివన్నీ చిత్తశుద్ధితో చేసినవికాదు. ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి, దాని ఫలితంగా పెరుగుతున్న మిలిటెంటు పోరాటాలపై నీళ్లు చల్లడానికే చేశారు.

ప్రపంచ వ్యాపితంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు (వియత్నాం, అంగోలా, లావోస్, కంబోడియా మొదలగు) అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్థానిక భూస్వామ్య శక్తులకు, సామ్రాజ్యవాద దురాక్రమణలకు వ్యతిరేకంగా ఆనాడు సాగిన విప్లవోద్యమాలు కూడా నాటి భారత రైతాంగ పోరాటాలకు ప్రేరణనిచ్చాయి.

దీనితో ప్రజా ఉద్యమాలు అలలు అలలుగా సాగుతూనే వున్నాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ ఉద్యమాలను అదుపు చేయగలిగామని పాలకవర్గాలు అనుకుప్పటికీ, తమ సామ్రాజ్యవాద అనుకూల, భూస్వామ్య అనుకూల విధానాల వలన పెరుగుతున్న ప్రజా అసంతృప్తి, దాని మూలంగా వస్తున్న పోరాటాలను చూసి అవి భయపడ్డాయి. 1975లో ఎమర్జెన్సీ పాలన విధించి ప్రజా ఉద్యమ వెల్లువలను ఆపాలని ప్రయత్నించాయి. ప్రజాస్వామిక హక్కులను కాలరాచి, పాశవిక నిర్బంధాన్ని అమలు చేయటంతోపాటుగా, 20 అంశాల కార్యక్రమం వంటి నినాదాలతో సంస్కరణల భ్రమలలో ప్రజలను ముంచెత్త జూసాయి. సామ్రాజ్యవాద, దోపిడీ వర్గాల ప్రయోజనాలను శక్తివంతంగా అమలు జరపలేని ఏ మంత్రివర్గమూ ఎక్కువకాలం నిలవలేని స్థితి ఏర్పడింది.

అధికార బదలాయింపు తర్వాత పాతికేళ్లలో సామ్రాజ్యవాద దోపిడీ వటవృక్షంలా పెరిగింది. దేశ ఆర్థిక మీటలన్నింటిపైనా అదుపును పొందింది. వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి అనబడేది దారిద్ర్యజన మహాసముద్రం మధ్య దోపిడీ వర్గాలకు ఐశ్వర్య ద్వీపాలను సృష్టించింది. ప్రజలను మోసగించే సంస్కరణల బూటకత్వం బయటపడటంతో దోపిడీ పాలకులు వ్యూహాన్ని మార్చి వ్యవస్థాపరంగా మార్పులు తెచ్చే నంస్కరణల నినాదాల స్థానంలో, తక్షణమే ప్రజలకు ఉపశమనాన్ని కలిగిస్తాయన్న వాదనతో ప్రజాకర్షక విధానాలను ప్రవేశపెట్టారు. దీనితోపాటే ఎమర్జెన్సీ నాటి నిర్బంధ చట్టాలన్నింటినీ రోజువారీ చట్టాలుగా మార్చారు. రూపం మార్చినప్పటికీ, నిర్బంధం - సంస్కరణల ద్వంద్వ విధానమే ఇది. ఎమర్జెన్సీ తదనంతర వరిస్థితిలో పెల్లుబికిన ప్రజా ఉద్యమాలను అణచడం కోసం అనుసరించిన వ్యూహమిది.

దీనితో ప్రజా ఉద్యమాలను అదుపు చేయగలిగామని పాలకవర్గాలు భావించినప్పటికీ, సామ్రాజ్యవాదుల దోపిడీ దాహం తీర్చటానికి దేశ వనరులన్నింటినీ వారి పాదాక్రాంతం చేసేందుకు చర్యలు తీసుకోవటంతో ఆర్థిక, రాజకీయ సంక్షోభం మరింత తీవ్రమయింది. 80వ దశకంలో ఐయంయఫ్ వద్ద ఋణం తీసుకుని సామ్రాజ్యవాద కబంధహస్తాలు విస్తరింపచేశారు. 90వ దశకంలో ఇది నూతన ఆర్థిక విధానాల రూపం తీసుకుంది. ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థలను ముందుపెట్టి, తమ పెట్టుబడి ఎగుమతికీ, దోపిడీకి ఎలాంటి ఆటంకం లేకుండా, అన్ని దేశాలనూ తన స్వంత మార్కెట్టుగా మార్చుకునే ప్రపంచీకరణ నినాదాన్ని సామ్రాజ్యవాదులు ముందుకు తెచ్చారు. దీనితో దేశ ప్రజల జీవనరంగాలన్నింటినీ సామ్రాజ్యవాదం కబళించనారంభించింది.

నీటిపారుదలా ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రచారం ఒకవైపునా, ప్రాజెక్టుల నిర్మాణఖర్చు, నిర్వహణ ఖర్చు రైతులే భరించాలన్నవాదంతో నీటితీరువా పెంపుతో కాలువల క్రిందసాగునూ, విద్యుత్తు, డీజిలు ధరల పెంపుతో రైతుల కష్టనష్టాలలో ఏర్పాటు చేసుకున్న బోర్లు క్రిందిసాగునూ భారంగా మార్చటం మరోవైపునా; ఎరువులు, తదితర వ్యవసాయ అవసరాల ధరల పెంపు ఒక వైపున, వీటిపై నియంత్రణ అన్నదే లేకుండా నకిలీల వ్యాప్తి మరోవైపున; వ్యవసాయ మార్కెట్ల నుండి ప్రభుత్వ సంస్థల ఉపసంహరణతో ధరలపై అదుపు వదలివేయటం లాంటి విధానాలతో రైతాంగాన్ని అప్పులపాలు చేసి వినాశనానికి గురిచేశారు. దీనికి పరిష్కారంగా కాంట్రాక్టు,

కార్పోరేటు సాగును వారే సూచిస్తున్నారు. దేశప్రజల అవసరాలు తీర్చటమన్న లక్ష్యంతో కాకుండా, సామ్రాజ్య వాద గుత్తాధిపతుల వ్యవసాయ సరుకుల ఉత్పత్తుల అమ్మకాలకూ, వారికి అవసరమైన ముడిసరుకులు పండించే విధంగానూ మన వ్యవసాయరంగాన్ని మలిచే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు.

ఈ విధానాల ఫలితంగా ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి పోరాటాలను ప్రక్కదారి పట్టించేందుకు పాలకవర్గాలు పూనుకున్నాయి. కొన్ని గడ్డిపరకలను విదిలించి, సహాయం కోసం తమవైపు ఎదురుచూసే విధంగా ఆశలు కల్పించి, ప్రజా చైతన్యాన్ని మొద్దుబార్చడానికి వివిధ దారిద్ర్యనిర్మూలనా పథకాలను ప్రారంభించారు. ఏ పాలకముఠా అధికారంలోకి వచ్చినా, పాత పథకాలకే పేరులు మార్చి కొత్త పథకాలుగా చెలామణి చేశాయి. నేటి సామాజిక వ్యవస్థలో చిన్నపాటి మార్పును తెచ్చే సంస్కరణల ఊసెత్తడమే మానుకున్నారు. గొర్రెలు, బర్రెల పెంపకం, కిలో రెండు రూ॥ల బియ్యం, మధ్యాహ్న భోజన పథకం, ఆడపిల్ల పుడితే బ్యాంకులో డిపాజిట్టు, వృద్ధాప్య పింఛన్లు వంటి ప్రజాకర్షక పథకాలను కుంభవృష్టిలా కురిపించారు. అయినా ఏ పథకాన్ని సజావుగా అమలు జరిపింది లేదు. నిధులన్నీ అధికార, నాయకగణాల జేబులలోకి చేరాయి.

అయినా ప్రజా చైతన్యం అణగారిపోలేదు. జాతీయ ప్రజాస్వామిక ఆకాంక్షలు, డిమాండ్లు రూపంలో తరచుగా ముందుకొచ్చింది. ఈశాన్య భారత్, కాశ్మీర్‌లలో కల్లోలం, 80లలో అస్సాములో, పంజాబులో అశాంతి, ఝార్ఖండ్, గుర్ఖాలాండ్ వంటివి ఈ ఆకాంక్షల ప్రతిబింబమే. తమ ప్రాంతం, తమ జాతి, తమ కులం అభివృద్ధిని కోరుతూ ఉద్యమాలుగా ఇవి రూపుదిద్దుకునే ప్రయత్నం చేశాయి. పాలకవర్గాలు వీటి నాయకత్వాలను చేజిక్కించుకుని వీటిని మరొక సెక్షన్ ప్రజలకు వ్యతిరేక ఉద్యమాలుగా నడిపించారు. కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను రగిల్చారు. ప్రజలను సంఘటితపడకుండా చీల్చారు. అర్థికరంగంలో సామ్రాజ్యవాదుల చొరబాటు విస్తరణ, వాటి మద్దతుతో భూస్వాముల ప్రాబల్యం పెరుగుదలకు సమాంతరంగా రాజకీయరంగంలో మతోన్మాదమూ, తదితర వైషమ్యాలు పెరుగుతూ రావటం యాదృచ్ఛికం కాదు. కుట్రతో ఒక ప్లాను ప్రకారం అమలు జరిపారు.

తమ దోపిడీ పెరిగిన కొద్ది, దానికి ప్రతి ఘటన కూడా పెరుగుతుందని తెలిసిన సామ్రాజ్యవాదులు సరళీకరణ, ప్రైవేటీకరణ వంటి విధానాలతోపాటుగా, ప్రజలను జోకొట్టే వ్యూహాలను కూడా రూపొందించి భారత పాలకులతో అమలు జరిపిస్తున్నారు. ప్రజాకర్షక పథకాల బూటకత్వం బట్టబయలు కావటంతో ప్రభుత్వేతర సంస్థలను ముందుకు తెచ్చారు. సామ్రాజ్యవాద, ప్రభుత్వ నిధులతో అభ్యుదయ పదజాలం వల్లిస్తూ, స్వశక్తితో అభివృద్ధి సాధించాలన్న ప్రచారంతో ప్రజలను పోరాటపథం నుండి మళ్లించి, దోపిడీ వ్యవస్థకు హాని జరగని కార్యకలాపాలలోకి ప్రజల సృజనాత్మకశక్తిని మళ్లించ చూస్తున్నాయి. డ్వాక్రా గ్రూపులు, వన సంరక్షణ సమితులు, సిఎంఇవైలు ఇలా ఏర్పడినవే.

ఇవన్నీ కూడా తమ ప్రయోజనాలకు పూర్తి రక్షణ యివ్వలేవని గిట్టుబాటుధరల కోసం రైతులు, తమ భూములకోసం గిరిజనులు, మెరుగైన వేతనాల కొరకు వ్యవసాయకూలీలు సాగిస్తున్న పోరాటాలు దోపిడీదారులకు స్పష్టం చెయ్యటంతో, పాశవిక నిర్బంధకాండను అమలుజరుపుతున్నాయి. రాష్ట్రాలే తామరతంపరగా నిర్బంధ చట్టాలు చేస్తున్నాయి. ప్రజాస్వామిక హక్కులకు రాజ్యాంగ బద్దత లేకుండా చేస్తున్నాయి. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు, రక్షణలను రద్దు చేస్తున్నాయి. దీనితోపాటు నిర్బంధ యంత్రాంగాన్ని రాజ్యాంగ చట్టానికీ, న్యాయవ్యవస్థకీ అతీతమైన శక్తిగా రూపొందిస్తున్నాయి.

రష్యాలో వక్రీకరించబడిన సోషలిజం కూలిపోవటాన్నే నిజమైన సోషలిజానికి ఓటమిగా, తత్పర్యవసానంగా పెట్టుబడిదారీ విధానమే మానవాళికి శరణ్యమని సాగిస్తున్న ప్రచారం కూడా ప్రజా ఉద్యమాలను అణచడానికుద్దేశించి సాగిస్తున్నదే. రైతాంగ ఉద్యమ రాజకీయ నాయకత్వపు పాలకవర్గాల తోకపుచ్చుకుపోయే స్థితి, అనైక్యతా కూడా దీనికి తోడ్పడ్డాయి.

భూస్వామ్య విధానం, సామ్రాజ్యవాదం భారత ప్రజలకు ప్రధాన శత్రువులు. భూస్వామ్య విధానం సామ్రాజ్యవాదానికి సామాజిక వునాదిగా వుండగా, సామ్రాజ్యవాదం భూస్వామ్య విధానాన్ని రక్షిస్తున్నది. భారత రైతాంగమూ, ఇతర ప్రజల అభ్యున్నతికి ఇవి రెండూ ఆటంకాలు. వీటిని నాశనం చేయకుండా భారత సమాజం పురోగమించ లేదు. కనుకనే నేటి భారతదేశంలో ప్యూడలు వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవం కొరకు జరిగే పోరాటం, సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విముక్తికోసం జరిగే పోరాటం విడదీయరాని విధంగా పెనవేసుకుని వున్నాయి.

కనుకనే సామ్రాజ్యవాదాన్ని ఆర్థిక రంగానికో, పారిశ్రామిక రంగానికో పరిమితమైనదిగానో, భూస్వామ్య విధానాన్ని వ్యవసాయ రంగానికి పరిమితమైనదిగానో రైతుకూలీ ఉద్యమం పరిగణించలేదు. వ్యవసాయాభివృద్ధికి సహాయం పేరిట సామ్రాజ్యవాదులు అమలు జరిపించిన పైరుపచ్చ విప్లవంతో వ్యవసాయ రంగంలోకి సామ్రాజ్యవాదుల పెరుగుతున్న చొరబాటునూ, దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక వెనుకబాటుతనాన్ని శాశ్వతం చేయటాన్ని 30 ఏళ్ల క్రితమే గమనంలో వుంచుకుంది. ఈ విధానం కొనసాగింపుగానే నేటి ప్రపంచీకరణ వ్యూహం దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాదులకు ముడిసరుకును సరఫరా చేసేదిగానూ, సామ్రాజ్యవాద కంపెనీల సరుకులకు మార్కెట్టుగానూ రూపొందించ టాన్ని కూడా గమనిస్తున్నది.

దీని ఫలితమేమంటే గ్రామీణ ప్రాంతంలో భూస్వామ్యవిధానం బలీయమౌతుంది. వ్యవసాయరంగం సామ్రాజ్యవాదానికి తోకగా మారుతుంది. కౌలుదార్లు, పేదరైతులను బలవంతంగా భూముల నుండి తొలగించటం, మరో ఉపాధి సౌకర్యం ఏర్పడకుండా వ్యవసాయకూలీ జనాభా పెరగటం, "క్రింది కులాల"పై "అగ్ర"కులాల ఆధిపత్యం పెరిగి భూస్వాములకు, పేదరైతులకూ, వ్యవసాయ కూలీలకూ మధ్య రాజకీయ, ఆర్థిక, సాంఘిక జీవనరంగాలన్నిటా పోరాటాలు ఉధృత మౌతాయి.

(మిగతా 44వ పేజీలో)

ఉద్యమాన్ని పెంచుకుంటూ నిర్మాణాన్ని పటిష్టం చేసుకుందాం!

రెండవ అంశంగా రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర అధ్యక్షులు కా॥ మండ్ల సుబ్బారెడ్డిగారు గత శతాబ్దకాలంగా రాష్ట్ర వ్యాపితంగా వివిధ జిల్లాలలో సాగుతున్న రైతాంగ, గిరిజన ఉద్యమాలను, ఐక్యకార్యాచరణ కార్యకలాపాలను, ప్రతినిధుల ముందుంచారు. చర్చ అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.కా॥ ఎం.ఎస్. చేసిన ప్రసంగం పూర్తిపాఠాన్ని ఈ దిగువనిస్తున్నాం.

కార్యకలాపాల నివేదిక ప్రాతపూర్వకంగా మీకందించటం జరిగింది. 1996 జూన్‌లో మన రాష్ట్రస్థాయి నిర్మాణాన్ని పునఃసంఘటితం చేసే కృషిని చేపట్టాం. ఈ క్రమంలో మనం సాగించిన కార్యకలాపాలను స్థూలంగా మీ ముందుంచాం. కొన్ని ముఖ్యాంశాలను నేను ప్రస్తావిస్తాను.

సవరణల పేరిట 1 ఆఫ్ 70 రెగ్యులేషన్‌ను వమ్ము చేయటానికి చంద్రబాబు ప్రభుత్వం పూనుకుంది. దీనికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర అభిప్రాయాన్ని సమీకరించేందుకూ, ప్రజాందోళనను విస్తరించేందుకూ జూలై నెలలో రాజమండ్రిలో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించాము. మేధావులనూ, వివిధ సంస్థలనూ ఆహ్వానించాము. సదస్సు మర్నాడే హైద్రాబాదులో ధర్నా నిర్వహించి గవర్నరుకు మెమోరాండం ఇచ్చాం. అన్ని రకాల కార్య క్రమాలనూ సాగించటంతో చంద్రబాబు ప్రభుత్వం వెనక్కు తగ్గింది. "నాకిలాంటి ఆలోచనే లేదే. నా బుర్రలో లేనిది మీకెలా ఎక్కించుకున్నారు" అని ఎదురు అడగటం మొదలుపెట్టాడు.

ఆ ఏడాదే ప్రపంచబ్యాంకు షరతుల మేరకు పన్నులు వేయబూనుకున్నాడు. ప్రత్యక్ష పన్నులనూ, నీటితీరువాను తగ్గించండి అంటూ మనం స్వంతంగానూ, ఐక్యకార్యాచరణ ద్వారానూ తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో పెద్దయెత్తున ఆందోళన చేశాము. ఇతర జిల్లాల్లో కూడా ఆందోళన చేశాం. (కలాపాల నివేదిక 7వ పేజీ)

1996 అక్టోబరులో దుగ్గేరులో అక్కడి రైతుకూలీ సంఘాన్ని ధ్వంసం చేయాలనీ, గిరిజనోద్యమాన్ని నాశనం చేయాలనే లక్ష్యంతో దోపిడీపాలక వర్గాల విధానానికి అనుగుణ్యంగా అక్కడి భూస్వాములు ఏకమై, పోలీసులతో షరీకై దుగ్గేరులో వున్న ఆఫీసుపై దాడి చేశారు. ఆ దాడిని ఎదుర్కోవటంలో మన కార్యకర్తలకు, స్త్రీలకూ, ప్రజలకూ గాయాల య్యాయి. రక్తం చిందింది. తిరిగి మనవాళ్లు అందుబాటులో వున్న రాళ్లతో ఆత్మరక్షణ చేసుకున్నారు. అయినా మనపైనే కేసులు పెట్టారు. ఎక్కడ, ఎప్పుడు, ఏమి జరిగినా మనపై కేసులు తప్పటంలేదు. నాటి నుండి నేటి వరకూ, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాల్లోనే కాకుండా మన నిర్మాణం వున్న 17 జిల్లాల్లోనూ ఏదో ఒక రకమైన తప్పుడు కేసులు, క్రిమినల్ కేసులు, హత్యాప్రయత్న కేసులు అనేకమంది కార్యకర్తలపైనా, శ్రేయోభిలాషులపైనా, ప్రజలపైనా కొనసాగుతున్నాయి. ఈ తీవ్ర నిర్బంధాన్ని ఎక్కడికక్కడ ఎదుర్కొంటున్నాము.

1997లో నక్సల్‌బరీ పోరాటం ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో అమరవీరుల స్మారక కార్యకలాపాలు చేపట్టాం. విజయవాడలో ఒక సదస్సు, ప్రదర్శన జరుపుకున్నాం. అదే సందర్భంలో నక్సల్బరీ పోరాట ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు జిల్లాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాం.

1997లోనే పశ్చిమగోదావరిలో గిరిజనోద్యమం విస్తృతమై మిలిటెంటు రూపం తీసుకుంది. ఆ సందర్భంగా బి.డి.శర్మగారు మన ఏరియాలో పర్యటించారు. 1997 నవంబరు 4న కారం పార్వతిని కాల్చింది మీకందరకూ తెలుసు. మాజీ జమీందారు రాంపండు, రెవిన్యూ డిపార్టుమెంటుతో షరీకై, పోలీసుశాఖతో షరీకై వేల రూపాయలు లంచాలిచ్చి, వందలాది పోలీసులను వెంట బెట్టుకుని రాంపండు జీవుల్లో వచ్చి

(43వ పేజీ తరువాయి)

నేటి ఈ పరిస్థితి ప్రజలు గతంలో ఎప్పటికంటే నిర్మాణాత్మకంగా సంఘటితం కావలసిన ఆవశ్యకతను, అవసరాన్నీ తెలియ జేస్తున్నది. అందుకే రైతుకూలీ సంఘం ప్రణాళికాబద్ధంగా తన కర్తవ్యాలను పూర్తి చేయడానికి నిశ్చయాత్మకంగా పూనుకుంటు న్నది. ఈ క్రింది ప్రణాళికాంశాలను రైతుకూలీల ముందు వుంచుతున్నది.

గ్రామీణ ప్రజలను నవ్యైక్యంగా, సంఘటితంగా నడిపించటానికి రైతుకూలీ సంఘం తన మౌలిక కర్తవ్యాలను నిర్దేశించు కొంటున్నది. అవి: ఒకటి:- దున్నేవానికే భూమి కేంద్ర నినాదంగా వ్యవసాయక విప్లవ విజయంకోసం, దీనిలో భాగమైన ఎ) కనీస వేతన చట్టాలు, బి) సంక్షేమ, సహకార పథకాలు అమలుకోసం; రెండు:-ఎ) శాశ్వత కరువు నివారణకు చర్యలు, బి) వ్యవసాయ వుత్పత్తి దారుల ఇక్కట్ల నివారణకు చర్యలు చేపట్టాలి. మూడు:- వివిధ పీడిత వర్గాల ప్రజలు చేసే పోరాటాలకు సంఘీభావం ప్రకటించటం, ప్రజాతంత్ర హక్కులకోసం జరిగే పోరాటాలకు అండదండలివ్వడం; నాలుగు:- సామ్రాజ్యవాద-అగ్రరాజ్యాల దోపిడీ, దురాక్రమణలకు వ్యతిరేకంగా సాగే పోరాటాల్లో భాగస్వాములు కావటంలాంటి ముఖ్య కర్తవ్యాలను నిర్దేశించు కొంటున్నది.

ఖబడ్దార్

శ్రీకాకుళ జిల్లాలో
ఆకలిగొను గిరిజనుడు
అర్జునిలా విల్లుపాచి
బరితెగించి దుమికాడు
నైజాంలో రజాకార్ల
కాంగిరేను పోలీసుల
వల్లగొండ జబ్బశక్తి
మళ్ళీ రుచి దొరుకునులే
తెలంగాణ వీరజాతి
తెగువ మరలజూపునులే

మనుగోపాల గిరిజనులపై కాల్పులు సాగించాడు. కాల్చింది పోలీసులు కాదు సుమా. కాల్చింది మాజీ జమీందారు రాంపండు. ఒప్పుకున్నది పోలీసు అధికారులు. కారం పార్వతి రక్తం చిందింది. మనం అప్పుడు హైద్రాబాదులో వున్నాం. అక్కడి నుండి తిరిగి వచ్చే సందర్భంలో వేల మంది గిరిజనులు ఏలూరులోదిగి కలెక్టరాఫీసు ముందు ధర్నా చేశారు. ఆ తర్వాత తగిన చర్యలు తీసుకుంటా నని కలెక్టరు మేడంగారు అన్నారుగానీ తీసుకున్న చర్యలేమీ లేవు. ఈనాటికీ వారి మీద కేసులు పెట్టలేదు. మనం ప్రైవేటు కేసుపెడితే ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అయినా మాజీ జమీందారు భూములను ఆక్రమించు కునేందుకు ప్రారంభమైన ఉద్యమం గిరిజన, గిరిజనేతర పేదల ఐక్యతతో ఈనాటికీ కొనసాగుతున్నది. అందుకనే ఏదో విధంగా ఈ ఉద్యమాన్ని అణచడానికి పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయి. భూస్వాములు, మాజీ జమీందారు, పోలీసులతోసహా, ఇతర విప్లవ సంస్థలని పేరు పెట్టుకున్నవాళ్లు కూడా సాగిస్తున్న విచ్ఛిన్నాలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ వస్తున్నాం. 1 ఆఫ్ 70 చట్టాన్ని మరింతగా అమలు చేసుకోవలసిన అవసరం కారం పార్వతి రక్తం చిందిన తర్వాత, ముందుకు వచ్చింది. రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమం తీసుకురావాల్సిన అవసరం. ఆ ఉద్యమానికి సంఘీభావం సమీకరించవలసిన అవసరం. దీనికోసం ఇతరులతో ఐక్యకార్యా చరణ జరపవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ కర్తవ్యం ఈనాటికీ మన నిర్మాణం ముందున్నదని మీకు గుర్తు చేస్తున్నాను.

శ్రీకాకుళం, విజయనగరంజిల్లాల్లో గత 10 ఏళ్లుగా తీవ్ర నిర్బంధం సాగుతున్నది. వందల మందిపై అనేక కేసులు, ఒకరిపైనే 20, 30 కేసులు ఉన్న స్థితి కూడా విజయనగరంజిల్లాలో వుంది. తూర్పు, పశ్చిమగోదావరుల్లో వుంది. దీనిని త్రిప్పికొట్టి కార్యక్రమాన్ని సాగిస్తున్నాము. జైళ్లలో పడుతున్నాం. కోర్టుల చుట్టూ తిరుగు తున్నాం. అన్ని యిబ్బందులనూ అధిగమిస్తూ నిలకడైన ఉద్యమాన్ని నిర్మించుకుంటూ, విస్తృత పరుచుకునే కృషిలో అక్కడి కార్యకర్తలు, ప్రజలు సంఘం నాయకత్వాన కృషి చేస్తున్నారన్న విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి.

1998 జూలైలో అనంతపురంజిల్లాలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా మనం పనిచేస్తున్నాం. మిగులు భూముల పంపకానికి అక్కడ సంఘం కృషి చేస్తున్నది. కణేఖల్ మండలం బొమ్మనహాళ్‌లో భూస్వాముల ఆక్రమణలోని 28 ఎకరాల మిగులుభూమిని పేదలకు పంచాలని మనం ఆందోళన చేస్తున్నాం. తమకు ఎదురు తిరుగుతున్నారన్న కోపంతో, ఏ విధమైన ఘర్షణలూ జరగకుండానే పాశవికంగా 28 మందిని భూస్వాములు గొడ్డళ్లతో నరికారు. చావుదెబ్బలు కొట్టారు. కాళ్లు, చేతులు విరిగాయి. రెండుకాళ్లు విరిగిన కా॥ గుత్తన్న ఇక్కడే వున్నాడు. ఘోరమైన ఈ దాడి విషయంలో రాష్ట్ర వ్యాపితంగా, స్థానికంగా ఆందోళన చేయటంలో మనం విఫలమైనాము అని అందరి దృష్టికి తెస్తున్నాను.

వేలాది ప్రజల వద్దకు వెళ్లి లక్షలాది రూపా యలు చందాలు పొంది, భూమికొరకు, భుక్తికొరకు, విముక్తికొరకు పోరాడుతూ శ్రీకాకుళం జిల్లాలో అసువులర్పించిన అమర వీరుల స్థూపాన్ని శ్రీకాకుళంలో నిర్మిం చాము. 1998 మే 28న ఆ స్థూపాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. ఆ జిల్లా అప్పటి ఎస్.పి, ఇప్పుడు గుంటూరుజిల్లా ఎస్.పి ఈ స్థూపావిష్కరణ సభను నిషేధించాడు. సభను మనం వాయిదా వేసుకున్నాం. తిరిగి ఒక సంవత్సరంలోపే ప్రజలతోటే ఆ స్థూపాన్ని ఆవిష్కరిస్తామని సంఘం ప్రకటించింది. 1999 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కా॥ ముత్యాలుతో నామినేషన్ వేయించి, 2 వేల మందితో ఊరేగింపు జరిపి, బహిరంగసభ జరిపి తరువాత స్థూపం వద్దకు వెళ్లి జండాలు పాతి స్థూపాన్ని ఆవిష్కరించాము. ఇతర రాష్ట్రాల నుండి నాయకులు వచ్చారు. మనందరం ఉన్నాం. స్థూపాన్ని ఆవిష్కరించు కున్నాం. ఇది చరిత్రలో లిఖింపదగిన విషయం. పిబ్యుజికి చెందిన ముగ్గురిపేర్లు వ్రాసారు. వాటిని తొలగిస్తే పర్మిషన్ ఇస్తానని ఎస్.పి. అన్నాడు. ఏ పార్టీకి చెందినవారైనా శ్రీకాకుళంలో ప్రజలకొరకు రక్తం చిందించిన వారి పేర్లన్నీ చెక్కాం. ఒక్కపేరు తొలగించేది లేదు అని చెప్పాం.

1999 సెప్టెంబరులో దుగ్గేరుసంతలో గిరిజనులకు పెద్దవ్యాపారులకూ మధ్య జరిగిన గొడవను సాకుగా తీసుకుని గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించారు. ఒక నిజనిర్ధారణ కమిటి వచ్చింది. వారు వాస్తవాలను వెలుగులోకి తెచ్చి ఆందోళన చేశారు. అయినా భూస్వాములు, పోలీసులు కాలుదువ్వే చర్యలు మానుకోలేదు. నవంబరు 17న ఏం జరిగిందో నేను వివరించనక్కరలేదు. దుగ్గేరు వరినవర 40-50 గ్రామాలలో రైతుకూలీ సంఘాన్ని నాశనం చేయాలని కుట్రపన్ని ప్రభుత్వం భూస్వాములకు అండగా నిలిచింది. టిడిపి, కాంగ్రేసుకు చెందిన కమ్మ భూస్వాములందరూ ఏకమై మూడు, నాలుగు వందల మందితో బాకులు బల్లాలతో ట్రాక్టరు, లారీల్లో వచ్చి దుగ్గేరుపై దాడి చేశారు. నాలుగైదు వందల మంది గిరిజనులు రాళ్లు రప్పలు, వడిసెలలు, అందుబాటులో వున్న ఆయుధాలతో ఆత్మరక్షణ చేసుకున్నారు. భూస్వాములనూ, వారి రౌడీలను తరిమి కొట్టారు. జీపును అంటబెట్టారు. మనం ప్రతిఘటించకపోయి వుంటే, ఆత్మరక్షణకు పూనుకోకపోయి వుంటే, ఏ 50 మందో వందమందో స్త్రీలు, పురుషులు చనిపోతే ఆశ్చర్యపడవలసిందేమీ వుండనంత స్థాయిలో దాడికి దిగారు. ఈ ప్రతిఘటనలోనే జెన్ని తిరుపతి అనే 18 సం॥ల యువకుడు మిలి టెంటు కార్యకర్త రక్తాన్ని చిందించాడు. అమరుడయ్యాడు. తర్వాత వారివైపు తాగి తందనాలాడినతను చనిపోయాడన్న సంగతి తెలుసు. మన ముత్యాలుపైన కేసు వుంది. అనేక మంది స్త్రీలపైన కూడా కేసు వుంది. కా॥ అరుణలాంటివాళ్లు మూడు నెలలు జైల్లో వుండి వచ్చారు.

అప్పలసూరి వర్ధంతి సభ జరిపితే, నాపైన, వర్మ, అరుణ, రణధీర్ తదితరులపైన మా ఉపన్యాసాలు ప్రమాదకరమైనవంటూ కేసు పెట్టారు. రేపు రాత్రికే బయలుదేరి ఆ కేసు వాయిదాకు వెళ్లాలి. అలాగే కా॥ కిషోర్, నాగరాజులు దౌర్జన్యంగా ఫండ్స్ వసూలు చేస్తున్నారని రిపోర్టు వచ్చిందంటూ కేసు పెట్టారు. అలాగే నాపైన కిషోర్, కొటిరెడ్డి, రమాన్సీలపైనా దౌర్జన్యంగా వనమాళ్లు

చేస్తున్నారంటూ విశాఖజిల్లాలో తప్పుడు కేసు పెట్టారు. కరువు సదస్సుకు సన్నాహాలు చేస్తుంటే ఇలాంటి తప్పుడు కేసే కా॥ సునీత, లక్ష్మి, రమణయ్యల మీద గూడురులో బనాయించారు. రకరకాల కొత్తకేసులు, కొత్త నిర్బంధ విధానాలను చంద్రబాబునాయుడు ప్రభుత్వం అవలంభిస్తున్నదని చెప్పడానికే ఇదంతా పేర్కొన్నాను.

కా॥ విశ్వమోహన్‌రెడ్డి, మరియమ్మలు అనేక సంవత్సరాలుగా వల్నాడు ఏరియాలో భూస్వాములకు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, గూండాలకు వ్యతిరేకంగా ప్రజా కార్యక్రమాలు తీసుకుని పనిచేస్తున్నారు. ఉద్యమలు నిర్మిస్తున్నారు. వాళ్ల మీద అనేక కేసులు పెట్టారు. దాడులు చేశారు. మర్డరు కేసులు, హత్యా ప్రయత్న కేసులు పెట్టారు. వాళ్లు చనిపోయినా ఆ కేసులు సాగుతూనే వున్నాయి. మిగిలినవారు కేసులకు తిరుగుతూనే వున్నారు. వల్నాడు మిలిటెంటు ఉద్యమాన్ని ప్రభుత్వం సహించలేకపోయింది. ఒక రకంగా చెప్పాలంటే భయపడింది. ఎస్.పి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఘోరహత్య గురించి మీ కందరికీ తెలుసు. ఆ కామ్రేడ్స్ అమరులైనారు. వారు ఈ రోజు మన ముందు లేకపోయినా ఆ కామ్రేడ్స్ లక్ష్యాన్ని వరివూర్తి చేయవలసిన బాధ్యత మన ముందుంది. పల్నాడు ఏరియాలో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, గూండా వ్యతిరేక మిలిటెంటు ఉద్యమాన్ని త్వరలో నిర్మించడానికి నాయకత్వం, కార్య కర్తలు, ప్రజలు పూనుకోవాలనీ, అలా కృషి చేయటానికి రాజకీయంగా, మానసికంగా సంసిద్ధులు కావాలనీ మీకందరికీ నేను గుర్తు చేస్తున్నాను.

మన రైతుకూలీ ఉద్యమాలు గురించి చాలా సందర్భాల్లో మాట్లాడుకున్నాం. జిల్లాల మహాసభల్లో చర్చించుకున్నాం. నివేదికలో ఐదారు పేజీల్లో రాసాము. దీనిని మీరు చర్చించండి. మార్పులు చేర్పులు వుంటే తెలియజేయండి. వాటిని చేర్చుతాము లేదా నూతన కార్యవర్గం ఆలోచిస్తుంది.

ఇక ముగింపుగా, మనం భూమి కొరకు, భుక్తికొరకు మాత్రమే కాక విముక్తికొరకు కూడా పోరాడుతున్నాం. ఈ దోపిడీ వ్యవస్థను సమూలంగా కూలద్రోయటానికి ప్రజాతంత్ర చైతన్యాన్ని పోరాట చైతన్యాన్ని ప్రజలకు, మేధావులకు, విద్యార్థులకూ, ఉద్యోగస్తులకూ కల్పించాలి. భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్య వాద వ్యతిరేక, దోపిడీవర్గాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి. వివిధ రైతు, కూలీ సంఘాలు, రైతుసంఘాల నాయకత్వాన ప్రజలను సమీకరించి ఆర్థిక, రాజకీయ, సాంఘిక డిమాండ్లను ప్రతిబింబించే కార్యక్రమాన్ని రూపొందించుకుని ఐక్య కార్యాచరణ ఉద్యమాన్ని నడిపించేందుకు మనం తీవ్రంగా కృషి చేయాలి. కేవలం మన రైతుకూలీ సంఘం నాయకత్వాన్నే ప్రజలు న్నారని అనుకోవద్దు. మన స్వంతకాళ్లపై నిలబడి, మన ఉద్యమాన్ని నిర్మించుకుంటూ, ఇతర ఉద్యమాలకు సంఘీభావం తెలుపుతూ, మన ఉద్యమానికి సంఘీభావం పొందుతూ సమన్యల ప్రాతిపదికన ఐక్యకార్యాచరణ ఉద్యమాన్ని నిర్మించవలసిన కర్తవ్యాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.

మన రైతుకూలీ సంఘానికి చిత్తూరు, కడప, రంగారెడ్డిజిల్లాల్లో తప్ప, తెలంగాణాలో కొంత నిర్మాణం చిన్నదిగా ఉన్నప్పటికీ, మొత్తం 20 జిల్లాల నుండి ప్రతినిధులు వచ్చారు. వేల మంది ప్రారంభ సభలో, ప్రదర్శనలో పాల్గొన్నారు. 900 మంది ప్రతినిధులు నిన్న, ఈ రోజు పాల్గొన్నారు. కొన్ని జిల్లాల్లో నిర్మాణం బలహీనంగా వుంది. మరికొన్ని జిల్లాల్లో మరింత బలపరచుకోవలసిన అవసరం వుంది. కనుక ఇప్పుడు ఉద్యమాన్ని నిర్మించుకుంటూనే పాక్షిక విజయాలతో ఒక్కొక్క అడుగూ ముందుకు వేసుకుంటూనే, మన నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలి. దీనికోసం కొన్ని జిల్లాల్లో మన ఉద్యమ రాజకీయ వలుకుబడికి అనుగుణంగా వదల మందిని సభ్యులుగా చేర్పించారు. జిల్లా మహాసభలు జరిగాయి. కొన్ని జిల్లాలు జరగాల్సి వుంది. మే నెలలోగా జరుపుదామనుకుంటున్నాం. నిర్మాణాన్ని క్రమేపీ పెంపొందించుకుంటూ పటిష్టం చేసుకోవాలి. దీనికోసం అధ్యయనాన్ని పెంచాలి. రాజకీయ తరగతులు నిర్వహించుకోవాలి. సంఘం ప్రణాళికను పఠించాలి. ఆ విధంగా మన రాజకీయ చైతన్యాన్ని, వినాశనాన్ని పెంచుకోవాలి. ఈ మాటలతో రాష్ట్ర కార్యవర్గం తరఫున కార్యకలాపాల నివేదికను మీ ముందుంచుతున్నాను. చర్చించండి. ✪

కొంగు నడుముకు చుట్టవే

కొంగు నడుముకు చుట్టవే చెల్లెమ్మా- కొడవళ్ళు చేపట్టవే చెల్లెమ్మా
పసిపాప లేడ్చినా పాలియ్యనివ్వడు-నడుములెత్తకుండ వాట్లేయమంటాడు
ఉరిమురిమి చూస్తాడు ఊరి దొరగాడు

బతుకుతెరువుకని బలుసాకు తినుకుంటు-పచ్చని నీ బతుకు పచ్చనోట్లకు కట్టె
మనసు పంపుకొని మానమమ్ముకొని-సిరిమల్లె చెల్లెమ్మా చిచ్చు నీ బతుకయ్యె
అందమయిన బతుకులే చెల్లెమ్మా- అంగట్లో సరుకాయవే చెల్లెమ్మా
దొరల కామానికి దోపిడయ్యేకన్న- రక్కసుల చేతుల్లో చిక్కి చచ్చేకన్న
బాంచ బతుకులతోటి బూడిదయ్యేకన్న-పోరుబాటలోన రాలిపోయిన మేలే

ఎర్రజెండ వెలుగులో చెల్లెమ్మా-పోరుబాటలే తీయాలె చెల్లెమ్మా
దొరలు ఉన్నన్నాల్లు- దోపిడి ఉన్నన్నాలు-మగవాల పెత్తనపు సంకెళ్ళున్నాల్లు
ఉత్పత్తిలో నీకు హక్కులేనన్నాల్లు-ఈతిబాధలు పోవు కోటి తప్పులు పోవు
బంధనాలను తెంచుకో చెల్లెమ్మా- బందూకునే నీవు అందుకో చెల్లెమ్మా

వీర నిర్మలమ్మ చెల్లి స్నేహలత-సరస్వతి పద్మ అంకమ్మ బాటల్లో
దొరల దోపిడీ పోను-కూలి రాజ్యం రాను
కత్తివై నువు మెరువవే చెల్లెమ్మా- కదన శంఖమూదవే చెల్లెమ్మా

నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రతినబూనుతున్న నూతన కార్యవర్గ సభ్యులు

రాష్ట్రసంఘ నూతన కార్యవర్గాన్ని కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు ప్రతిపాదించారు. దీనిని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎన్నికైన 19 మంది కార్యవర్గ సభ్యులు ఆఫీసు బేరర్లను (కార్యనిర్వాహక వర్గాన్ని) ఎన్నుకున్నారు.

అధ్యక్షులు

కా॥ మండ్లసుబ్బారెడ్డి

(ఆయన మరణానంతరం కా॥ ఝాన్సీ ఎన్నికయ్యారు)

ఉపాధ్యక్షులు

కా॥ కనుమతరెడ్డి అంజిరెడ్డి (ప.గోదావరి) (1.8.2001న మరణించారు)

కా॥ మానం రామారావు

కా॥ సి.నాగరాజు (అనంతపురం)

కార్యదర్శి

కా॥ కె.కోటయ్య

సహాయ కార్యదర్శులు

కా॥ జె.కిశోర్‌బాబు

కా॥ తాండ్ర ప్రకాష్ (శ్రీకాకుళం)

కా॥ శీలం స్వామి (నల్గొండ)

కోశాధికారి : కా॥ యద్దనపూడి సోని (కృష్ణా)

కార్యవర్గ సభ్యులు

కా॥ వర్మ (విజయనగరం)

కా॥ వనచర్ల సుబ్బారావు (తూ.గోదావరి)

కా॥ ఇల్లా రామిరెడ్డి (తూ.గోదావరి)

కా॥ మందాజార్జి (కృష్ణా)

కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు (గుంటూరు)

కా॥ బి.సాంబశివరావు (గుంటూరు)

కా॥ బి.రఘు (గుంటూరు)

కా॥ ఎస్. లలిత (ప్రకాశం)

కా॥ డి.వి.ఎన్.స్వామి (ప్రకాశం)

కా॥ మండ్ల రామ సుబ్బారెడ్డి (కర్నూలు)

కా॥ జి.సునీత (నెల్లూరు నుండి విస్తృత సమావేశంలో ఎన్నికయ్యారు)

కొత్తగా ఎన్నికైన కార్యవర్గం తరపున కార్యదర్శి కా॥ కోటయ్య-మహాసభ సంస్థను పటిష్టవంతంగా, శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తామన్న విశ్వాసంతో మమ్మల్ని ఎన్నుకున్నదనీ, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకొనేలా మరింత పెంచుకునేలా కార్యవర్గం కృషి చేస్తుందని చెప్పినపుడు ప్రతినిధులంతా హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. చివరగా వివిధ రాజకీయ పరిణామాలపై రైతాంగ, ప్రజా సమస్యలపై కార్యవర్గ సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలను సభ ఆమోదించింది.

చివరగా, నిర్వహణ కమిటివైపు నుండి కా॥ డి.వి. యన్.స్వామి మాట్లాడుతూ-మీటింగ్ హాల్‌కు పర్మిషన్ ఇవ్వని దశ నుండి అనేక ఆటంకాలను ఎదుర్కొంటూ ఈ మహాసభలను విజయవంతం చేసుకున్నాం. దాదాపు 150 మంది జిల్లాలోని ప్రముఖులు, మేధావులు, వివిధ వృత్తి, వ్యాపార సంఘాలు, దళిత, ప్రజాసంఘాలు, ఆహ్వాన సంఘంగా ఏర్పడి కృషి చేసిన ఫలితంగానే ఈ మహాసభను జయప్రదంగా ముగించుకోగలిగాం. దీన్ని విజయవంతం చేయటంలో కృషిచేసిన ఆహ్వాన సంఘం, ఉపన్యాసకులు, సోదరసంస్థల ప్రతినిధులు, కళాబృందాలకు, వివిధ రూపాల్లో సహాయ సహకారాలందించిన వారికి, జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రచురణ సిబ్బందికి, వలంటీర్స్‌కు, ప్రతి ఒక్కరికీ విప్లవాభివందనలు తెలియజేశారు. అధ్యక్షవర్గం ముగింపు వచనాలతో సభ ముగిసింది.

మహాసభ ఆమోదించిన తీర్మానాలు

మహాసభ ప్రస్తుత అంతర్జాతీయ, కేంద్ర, రాష్ట్రవిధానాలు ఇతర రైతాంగ సమస్యలపై, నిర్బంధాలపై వివిధ తీర్మానాలను ఆమోదించింది. తీర్మానాల సంక్షిప్త పాఠాన్ని అందిస్తున్నాము.

1. మూడవ ప్రపంచదేశాలపై ఐ.యం.యఫ్., వరల్డ్‌బ్యాంకు, డబ్ల్యు.టి.ఓల ద్వారా సాగిస్తున్న దోపిడి అణిచివేతలను ఖండిస్తూ, ఇరాక్‌పై అమెరికన్ సామ్రాజ్యవాదుల సైనిక దాడులను ఖండిస్తూ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా దక్షిణకొరియా, ఇండోనేషియా, ఈజిప్టు, అర్జెంటీనాలలో సాగుచున్న ప్రజా పోరాటాలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ.....
2. దేశభక్తి, జాతీయతల ముసుగు తొలగే విధంగా బి.జె.పి.-యన్.డి.ఎ కేంద్ర ప్రభుత్వమంత్రుల ఉన్నతస్థాయి ఉద్యోగుల సైనిక సామాగ్రి కొనుగోలు కుంభకోణాన్ని 'తహల్కా' బట్టబయలు చేసింది. దీనితో ప్రజల దృష్టిని మళ్లించేందుకు మతోన్మాదాలను రెచ్చగొట్టే దానిలో భాగంగా చేవెళ్లలో క్రిష్టియన్ కూటములపై ఆర్.యన్.యస్. గుండాలు దాడిచేయడం, కాన్పూర్‌లో మత ఘర్షణలను సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బి.జె.పి. ప్రభుత్వం తీవ్రస్థాయిలో అవినీతిలో కూరుకుపోయిందని వెల్లడించిన ఈ కుంభకోణంలో దోషులందరిని కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేస్తూ....
3. వ్యవసాయ రంగంలో కరువు, ఆధునిక యంత్రాలవల్ల, క్రాప్ హాలిడేల వంటి విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధిలేకుండా పోయింది. పనికి ఆహార పథకం, ఉపాధి హామి పథకం తదితర కరువు ప్రాంతాల పథకాలను కూడా ప్రభుత్వాలు అమలు పరచకుండా తాను చేపట్టే పనులన్ని ఆధునిక యంత్రాలతోనే కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. ఈ విధానాలను ఖండిస్తూ రైతుల కూలీల వలనలు నివారించాలని, కరువు సహాయక, నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ.....
4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చేనేతరంగం ఎంతో కాలంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ సంక్షోభం పర్యవసానమే కరీంనగర్ జిల్లాలలో ప్రస్తుతం వెలికివచ్చిన నేత కార్మికుల ఆత్మహత్యలు, వ్యవసాయం తరువాత దేశంలో రెండవ పెద్ద వృత్తి అయిన చేనేత రంగాన్ని రక్షించాలని, నూతన జౌళి విధానాన్ని ఉపసంహరించాలని, నేత కార్మికుల ఆత్మహత్యలను నివారించే తక్షణ, శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేస్తూ....
5. రైతు పండించిన పంటలకు గిట్టుబాటుధరలు కల్పించని ప్రభుత్వం సామ్రాజ్యవాదుల, వరల్డ్‌బ్యాంక్, ఐ.యం.యఫ్. షరతుల కను గుణంగా గిట్టుబాటు కాని వంటలు వండించ వద్దని ప్రబోధిస్తున్నారు. పొగాకు పంటలకు క్రాప్ హాలిడే ప్రకటించి లక్షలాదిమంది రైతు, కూలీల బ్రతుకులతో చెలగాట మాడుతున్నారు. వరి, చెఱకు, వేరుశెనగ పంటలు పండించవద్దని చెబుతున్నారు. పంటలపై వసూలుచేసే వివిధ పన్నులలో కొంత మొత్తాన్ని రివాల్వింగ్ ఫండ్‌గా ఏర్పరచి రైతాంగానికి గిట్టుబాటు ధర చెల్లించేందుకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ, క్రాప్ హాలిడే ప్రకటించడాన్ని ఖండిస్తూ.....
6. ఏజెన్సీ నుండి గిరిజనులను ఖాళీచేయించి, భూస్వాములకు, సామ్రాజ్యవాదుల బహుళజాతి కంపెనీలకు ఏజెన్సీలోని సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగా 1/70 చట్టాన్ని రద్దుచేసే యత్నాల్ని ఖండిస్తూ రాజ్యాంగంలోని గిరిజనులకు రక్షణగా వున్న 5వ షెడ్యూలును సవరించాలని చేసే కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలని ఖండిస్తూ.....
7. అరెస్టుచేసిన వ్యక్తిని ఎంతకాలమైన లాకప్‌లో పెట్టుకొనే అధికారాన్ని, బలవంతపు స్టేట్‌మెంట్‌ను సాక్ష్యంగా పరిగణింపచేసే విపరీత అధికారాలను పోలీసులకు కట్టబెట్టే, ప్రజా ఉద్యమ నాయకులను నిర్బంధంపాలుచేసి, ప్రజా ఉద్యమాలను అణచివేసే కుట్రలో భాగంగా చేసిన సంఘటిత నేరాల అదుపు చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ.....
8. బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీలను కత్తిరించి కోల్డ్‌స్టోరేజీలకు, వ్యవసాయ పరిశ్రమలకు భారీ మొత్తాల్లో సబ్సిడీని ప్రకటించటాన్ని ఖండిస్తూ, ఫుడ్ కార్పొరేషన్ ద్వారా ధాన్యం కొనుగోలును కొన సాగించాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ...
9. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రకటించిన వ్యవసాయక విధానాలు వ్యవసాయరంగ సమస్యలని పరిష్కరించేవిగా కాక భూములను, వనరులను కార్పోరేట్ సంస్థలకు, సామ్రాజ్యవాదులకు అప్పచెప్పేవిగా వున్నాయి. ఈ వ్యవసాయ విధానాలను ఖండిస్తూ, వ్యవసాయరంగ నిపుణుల సూచనలను పరిగణనలోనికి తీసుకొని వ్యవసాయరంగ సమస్యలు పరిష్కరించేలా విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ...
10. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాంగ్లీ జిల్లాలో గిరిజనులు అడవిమీద, అటవీ సంపద మీద తమ హక్కులకోసం పోరాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు కాల్పులు జరిపి 11మంది గిరిజనులను పొట్టన పెట్టుకుంది. వారి ఉద్యమానికి మద్దతునిస్తూ ప్రభుత్వ పాశవిక నిర్బంధాన్ని ఖండిస్తూ...
11. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో భూస్వామ్య పెత్తందారీ శక్తులు, అరాచక మాఫియా శక్తులతో పాటు పోలీసులు కూడా సాగిస్తున్న అత్యాచారాలు నానాటికి పెరుగుతున్నాయి. ఈ హత్యలు, అత్యాచారాల పర్వాన్ని నిలుపు దల చేసేందుకు కఠినచర్యల్ని చేపట్టాలని డిమాండ్‌చేస్తూ...
12. రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులపై, వివిధ భూ పోరాటాల సందర్భంగా గిరిజన, దళిత రైతు కూలీలపైన పోలీసులు బనాయించిన అక్రమకేసులన్నింటిని ఎత్తివేయాలని డిమాండ్‌చేస్తూ....
13. ప్రజా ఉద్యమ నాయకుల్ని ఎన్‌కౌంటర్‌ల పేరిట కాల్చిచంపటాన్ని ఖండిస్తూ...
14. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కనీసపాటి నిరసన ప్రదర్శనలు కూడా ప్రభుత్వం సహించలేకపోతుంది. ఫెర్నాండేజ్ విజయవాడ రాక సందర్భంగా జరిగిన నిరసన ప్రదర్శనపై లాఠీచార్జీ తాజా ఉదాహరణ. నిరసన తెలిపే కనీస ప్రజాస్వామ్య హక్కును కాల రాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ....
15. వ్యవసాయ ఆహార ఉత్పత్తులన్నింటిపై పరిమాణాత్మక ఆంక్షలను కొనసాగించాలని దేశీయ ఉత్పత్తులకు రక్షణ కల్పించాలని డబ్లు.టి.ఓ. నుండి భారతదేశం బయటకు రావాలని డిమాండ్ చేస్తూ .... మహాసభ తీర్మానించింది.

మహాసభల సన్నాహంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం ప్రచురించిన కరపత్రం - 1

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి !

మిత్రులారా !

రాష్ట్రంలోని గ్రామీణ జీవితాలు మనుపెన్నడూ లేనంత రోదనలు, వేదనలతో నిండుకుంటున్నాయి. సంవత్సరాల తరబడి కరువు పీడిస్తుండడంతో కొన్ని జిల్లాల్లోని విస్తారమైన ప్రాంతాల నుండి లక్షలమంది పొట్టనింపుకోడానికి పనుల కోసం వెతుక్కుంటూ వలసలు పోతున్నారు. మరోవైపు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా - ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడ లభించక రైతాంగం మరింత అప్పుల వూబిలోకి దిగబడ్డారు. వ్యవసాయరంగంలో ఈ దుస్థితిపట్ల రైతుకూలీలేగాదు-వ్యవసాయ శాస్త్రవేత్తలూ, ఆర్థికవేత్తలూ ఆవేదనను, ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు.

సామ్రాజ్యవాదులకు దాసోహ ఫలితమే ఈ సంక్షోభం

1947లో బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి 'స్వాతంత్ర్యం' పొందామని ప్రకటించిన తర్వాత పాలకులు అనుసరించ మొదలెట్టింది స్వతంత్ర పంథా కాదు. స్వతంత్ర పంథా అని భ్రమపడిన వాళ్ళ కళ్ళు కూడ ఈ పదేళ్ళకాలంలో తెరిపిడి పడ్డాయి. ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్), ప్రైవేటీకరణ నినాదాలతో సామ్రాజ్యవాదం డంకెల్ ఒప్పందాన్ని ప్రపంచదేశాలపై రుద్దింది. ప్రపంచవాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) నేర్పరచి పేదదేశాల వ్యవసాయానికి ఉరివేసేందుకు ప్లాను చేసింది. అమెరికా లాంటి సంపన్న దేశాలు వ్యవసాయ సబ్సిడీలిస్తూనే మనలాంటి దేశాలపై సబ్సిడీల రద్దుకు వత్తిడి తెచ్చాయి. వారికి జోహుకుం అంటూ కాంగ్రెసుపాలకులు ఒప్పందంపై సంతకం చేయగా యునైటెడ్ ఫ్రంటు, బిజెపి పాలకులు వాటినే మరింత వేగంగా అమలు పరుస్తున్నారు. మన వ్యవసాయోత్పత్తుల మార్కెట్‌ను దెబ్బతీస్తాయని స్పష్టమవుతున్నా 1429 రకాల ఉత్పత్తుల దిగుమతులపై ఆంక్షలు తొలగించారు. దాని ఫలితంగానే వరి, మొక్కజొన్న వంటి ధాన్యాలేగాక - పప్పు దినుసులు, అపరాలు, మిర్చి చెరకు వంటి పంటలే గాదు - ఇబ్బడి ముబ్బడిగా పామాయిలు దిగుమతి వల్ల వేరుశనగ, నువ్వులు, కొబ్బరి, ఆముదం వంటి నూనె పంటలకు రేట్లు అమాంతంగా పడిపోయాయి. పాగాకు మార్కెట్‌ను నియంత్రించే సామ్రాజ్యవాదులు ఆ పంటకు క్రాప్ హాలిడే (పంట మానేయాలని) ప్రకటింపజేసింది. ఎరువులు, పురుగుమందుల్లో కల్తీ, పంట నివ్వని నాశిరకం విత్తనాలు, వ్యవసాయరంగానికి బ్యాంకు అప్పుల దిగకోత, పెరిగిన కరెంటు ఛార్జీలు, విద్యుత్‌కోత వంటి అవాంతరాలన్నీ ఎదుర్కొని పంట పండించినా మార్కెట్ లేకపోవడంతో చివరకు రైతాంగం సేద్యాన్ని వదిలి మరేదైనా వృత్తిని ఎంచుకుందామా అన్న ఆలోచనలు సాగిస్తున్నారు. 3, 4 సం॥లుగా రైతాంగపు ఆత్మహత్యలు, కిడ్నీల అమ్మకాల వంటి వార్తలన్నీ సంక్షోభపు తీవ్రతకు దర్పణాలు.

పెరుగుతున్న కరువు ఈ విధానాల ఫలితమే

అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను తట్టుకుని పంట పండాలంటే నీటివనరుల నిల్వ వనరులు, పారుదల వ్యవస్థ, మురుగునీటి వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలి. సమిష్టిగా సాగాల్సిన ఈ కర్తవ్యాలను నిర్వహించగలిగేది ప్రభుత్వమే. అయితే వీటి నిర్వహణకు కూడ ప్రభుత్వం బాధ్యత వహించ కూడదని, బడ్జెట్ నిధులు కత్తిరించాలనీ - ఆ భారం సౌకర్యం పొందే రైతులపైనే మోపాలనీ ప్రపంచబ్యాంకు షరతు విధించింది. అందు కోసమే సాగునీటి సంఘాలేర్పరచారు. పాత కాలం నుండీ వున్న చెరువులకు రిపేర్లు, మేనేజిమెంటు చేయకుండా వాటిని ధ్వంసం చేశారు. పెద్దా, చిన్న నదులపై ప్లాను చేసిన ప్రాజెక్టులు పేపర్లకే పరిమితమయ్యాయి. దీని ఫలితంగానే రాయలసీమ, తెలంగాణ, ఉత్తరాంధ్రలోని విస్తారప్రాంతాలు నిత్యకరువు పీడిత ప్రాంతాలయ్యాయి. కోస్తా జిల్లాల్లోని పశ్చిమ, మెట్టప్రాంతం పరిస్థితి అంతే. ప్రాజెక్టుల పనులు పక్కనపెట్టి 'నీరు-మీరు' పేరిట వక్కదారి వట్టించే వనికిమాలిన కార్యక్రమాన్ని తెలుగుదేశం చేపట్టింది.

రైతుకూలీల పొట్టలు కొడుతున్న యాంత్రీకరణ

కరువు పరిస్థితి నెలకొన్నవుడు ప్రత్యామ్నాయ పనులు చూపేందుకు గ్రామీణ పేదల ఉపాధి హామీ పథకం (ఇఏఎస్) వంటి వాటిని పాలకులు ప్రకటించారు. ఇవి అమలవడం లేదు. ఇరిగేషన్, రోడ్ల నిర్మాణం వంటి ప్రభుత్వం నిర్వహించే కాంట్రాక్టు పనులేమైనా చేవట్టినా భారీ యంత్రాలతోనే నిర్వహిస్తున్నారు. నాట్లువేసే యంత్రాలు, కోత యంత్రాలు, పంటలను ఆరబెట్టే యంత్రాల వంటివి ఎన్నోరంగం మీదికి వచ్చాయి. వీటికి తోడు రాష్ట్రంలో లక్షల మందికి సీజనల్ ఉపాధి కల్పించే పాగాకు పంట లేకపోవడంతో గ్రామీణ నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. వేలాది గ్రామాల్లోని వ్యవసాయ కూలీల కాలనీల్లోని ఇళ్ళన్నిటికీ తాళాలు వడ్డాయి. పొట్ట చేతవట్టుకుని వట్టణాలకు, నగరాలకు వలసపోయారు. మురికివాడల్లో తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాలే పొగొట్టుకుంటున్నారు.

అంతరిస్తున్న గ్రామీణ వృత్తులు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర చేతివృత్తులపై ఆధారపడ్డ వారూ ఉపాధి కోల్పోతున్నారు. చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి, మేదరి, వడ్రంగం, చర్మకార వంటి వృత్తులన్నీ దెబ్బతిన్నాయి. ఆధునిక విజ్ఞానాన్ని వీరి వృత్తులకు జోడించి సులభతరం చేసేందుకు ప్రభుత్వాలు తోడ్పడకపోగా-యాంత్రీకరణ, ప్రత్యామ్నాయ ఉత్పత్తులు ఈ వృత్తులను దెబ్బతీశాయి. పెంకుల పరిశ్రమ వంటివి సిమెంటు ఉత్పత్తులతో మూలపడి లక్షల మంది ఉపాధిని దెబ్బతీశాయి. గొర్రెలు, మేకల వల్ల పర్యావరణానికీ, అడవులకు నష్టం వస్తున్నదంటూ వాటి పెంపకాన్ని నిషేధిస్తానన్నాడు చంద్రబాబు. నూతన జౌళి విధానం (టెక్స్‌టైల్ పాలసీ) వల్లనూ, చేనేతకు కేటాయించిన

రకాలను యంత్రాలపై తయారు చేయడం వల్లనూ వృత్తిపై మనుగడ సాగించడం కష్టమై ఆకలి, ఆర్థాకలి, అనారోగ్యాలకు బలవడమేగాక చేనేతకారులు ఆత్మహత్యలకు కూడ తల పడ్డారు. మత్స్యకారులు మరబోట్లు ధాటికి తట్టుకోలేక పోతున్నారు. వెనుకబడ్డ వర్గాల కోసం చంద్రబాబు చేపట్టిన 'ఆదరణ' పథకం అభాసుపాలయ్యింది.

గిరిజన సంపద - భూముల ధారాదత్తానికి కుట్ర

'నాగరికత'కు దూరంగా అడవుల్లో నివసించే ఆదివాసులు భూమి, అడవి, సంపద, సంస్కృతిల పరిరక్షణ కోసం బ్రిటీష్‌కాలం నుండి తిరుగుబాట్లకు, పోరాటాలకు పూనుకున్నారు. 60లలో సాగిన శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం ఫలితంగా ఆంధ్రలో 1/70 గిరిజన భూబదలాయింపు నిషేధ చట్టం తెచ్చారు. అయినా దాన్ని అమలుపరచని ఫలితంగా 60శాతం గిరిజన భూముల్ని వారి నుండి లాగేసుకున్నారు. ఆ చట్టం అమలు కోసం గిరిజనులు పోరాడుతుంటే ప్రభుత్వం ఆ చట్టాన్నే రద్దు చేయడానికి కుట్రలు చేస్తోంది. కేంద్రస్థాయిలో బి.జె.పి. ప్రభుత్వం రాజ్యాంగంలోని 5వ షెడ్యూలుకే ఎసరు పెడుతోంది. విశాఖజిల్లా చింతపల్లి ప్రాంతంలో బాక్సైట్ (అల్యూమినా) ఫ్యాక్టరీని దుబాయి కంపెనీకి అనుమతిచ్చి భూములు కట్టబెట్టజూస్తోంది. వనసంరక్షణ సమితులకు ప్రపంచబ్యాంకు నిధులు కత్తిరించిందంటూ రిలయన్స్ కంపెనీకి వేలాది ఎకరాల భూములు కేటాయిస్తూ జీ.వో.నెం.112 విడుదల చేశారు. కరువు పరిస్థితులవల్లను, ఫారెస్టులో పనులు లేనందువల్లనూ వేలాది గిరిజనులు మైదాన ప్రాంతాలకు వలస వస్తున్నారు.

నూతన వ్యవసాయవిధానం - భూముల కార్పొరేటీకరణకు కుట్ర

విజన్ 2020లోను, వ్యవసాయ కార్యాచరణ పత్రంలోను, తాజా వ్యవసాయ వ్యూహపత్రంలోను వ్యవసాయరంగపు సంక్షోభానికి గల కారణాలను తలకిందులుగా చిత్రించారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ఎకరాకు వచ్చే దిగుబడులను (ఉత్పాదకతను) పెంచడమే పరిష్కారమన్నారు. చిన్న కమతాలు గిట్టుబాటు కావనీ, చిన్నరైతులు కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టడమే మార్గమంటున్నారు. వ్యవసాయంపై ఆధారపడే ప్రజల శాతాన్ని 70 నుండి 27 శాతానికి తగ్గించాలంటున్నారు. ప్రపంచబ్యాంకు అధ్యయనాల, ఆదేశాల పత్రాల నకళ్లు తప్ప ఇవి వేరుకాదు. అందుకే ప్రగతిశీల మేధావులు ప్రధాన రైతు సంఘాలన్నీ వీటిని తిరస్కరించి, ప్రత్యామ్నాయాల్ని సూచిస్తున్నారు. పాలకులు చెవికెక్కించుకోకుండా బ్యాంకు ఆదేశాల్నే అమలు పరచపూనుకుంటున్నారు.

భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమ నిర్మాణమే లక్ష్యంగా

వ్యవసాయరంగంలో సంక్షోభానికి, దుస్థితి కంతటికీ మూలం పాలకులనుసరిస్తున్న భూస్వామ్య, సామ్రాజ్యవాద అనుకూల విధానాలే పేరుకు భూసంస్కరణల చట్టాలు, కౌల్దారి చట్టాలు, కనీస వేతన చట్టాలు, అంటరానితనపు నిషేధం వంటి చట్టాలు ఎన్ని చేసినా పాలకులకు వాటిని అమలుపరిచే ఉద్దేశం లేదు. ప్రజలు ఉద్యమించి నిలదీసిన సందర్భాల్లో - వాటిని అణచేందుకు నిర్బంధం ప్రయోగిస్తూ మరోవైపు బుజ్జగించేందుకు అంతో ఇంతో భ్రమలు ప్రజలకు కల్పిస్తున్నారు. నేటికీ భూముల కేంద్రీకరణ, ఫ్యూడల్ దోపిడి, అణచివేత గ్రామీణ ప్రాంతాల్లో కీలక సమస్యలుగా సాగుతున్నాయి. మరోవైపు సామ్రాజ్యవాదం తన పరికరాలను అమ్ముకునేందుకు, వ్యవసాయ వంటల మార్కెట్‌ను తన కంట్రోలులో వుంచుకునేందుకు అనువైన విధానాల్ని బడా బూర్జువా, భూస్వామ్య పాలకులచే అమలు జరిపించుకోగలుగుతోంది. ఈ దోపిడీ పీడనలను నిర్మూలించి ప్రజల ప్రజాతంత్ర అధికారాన్ని స్థాపించడమే లక్ష్యంగా రైతుకూలీ సంఘం కృషిచేస్తోంది.

సమస్యల పరిష్కారానికై - నిర్బంధాన్నెదుర్కొంటూ

రైతుకూలీలను సంఘటితపరుస్తూ - బంజరు, పోరంబోకు, దేవాదాయ, ఫారెస్టు బంజరు, మిగులు భూముల స్వాధీనం కోసం ఉద్యమాలు నిర్మించి రాష్ట్ర వ్యాపితంగా వేలాది ఎకరాలు ఆక్రమింప జేసింది. వ్యవసాయ కూలీరేట్ల పెంపుదల కోసం, కరువు పనుల కోసం అందోళనలు చేసి సాధించింది. గిరిజన భూచట్టం 1/70 అమలుకోసం, భూస్వాముల నుండి భూముల స్వాధీనం కోసం, అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరకోసం, సంతల్లో దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను సమీకరిస్తోంది. సముద్రతీర ప్రాంతంలోని బంజరు భూముల స్వాధీనం కోసం పోరాటాలు ఆర్గనైజు చేసింది. గ్రామీణ దళితులపైన, మహిళలపైన సాంఘిక దౌర్జన్యాలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఆందోళనోద్యమాలు నిర్వహించింది. రాయలసీమ, తెలంగాణాలోను, కోస్తాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీటి పథకాల కోసం వలు ఆందోళనలను వ్యయంగాను, ఇతరులతో కలసి ఐక్య కార్యాచరణలోను కృషి చేస్తోంది. రైతాంగపు పంటలకు గిట్టుబాటు ధరలకోసం పలు సందర్భాల్లో మిలిటెంట్ ఆందోళనలలో పాల్గొన్నది. ఇటీవల తెలుగు దేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల వ్యతిరేక ఉద్యమంలో తన వంతు కృషి చేసింది. రైతాంగ ఉద్యమాలపైన, ఇతర ప్రజా ఉద్యమాలపైన పాలకుల, పెత్తందార్ల దాడులు, అణచివేతలకు వ్యతిరేకంగాను సంఘీభావ ఉద్యమాలు నిర్మించింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సంఘీభావం దృష్టితో కృషి సాగిస్తోంది.

ఈక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా మనుగోపాలలో భూముల కోసం సాగుతున్న పోరాటంలో కారం పార్వతిని పోలీసుల సమక్షంలోనే జమీందారు రాంపండు కాల్చి చంపాడు. విజయనగరం జిల్లా దుగ్గేరుపై భూస్వామ్య, పెత్తందారీ వర్గాల హత్యాకాండలో జెన్ని తిరుపతిని బలిగొన్నారు. గుంటూరుజిల్లా వినుకొండ, ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతాల్లో రైతుకూలీ ఉద్యమాన్ని నిర్మించినందుకు తె.దే.ప్ర.ప్రభుత్వ పోలీసులు కామ్రేడ్ విశ్వమోహనరెడ్డి, మరియమ్మలను అరెస్టుచేసి ఎన్‌కౌంటర్ కథ సృష్టించారు. వివిధ జిల్లాల్లో వేలాది మంది రైతాంగం, రైతుకూలీ సంఘనేతలపై వందలకొద్దీ తప్పుడు కేసులతో రాజ్యం రైతుకూలీ ఉద్యమాన్ని అణచజూస్తోంది.

అయినా తన లక్ష్యసాధనకోసం రైతుకూలీ సంఘం మునుముందుకే సాగుతోంది. ప్రస్తుతం వ్యవసాయరంగంలో సంక్షోభం తీవ్రతరమౌతున్న నేపథ్యంలో దాన్ని ఎదుర్కొనేలా రైతాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తోంది. దీనికి ఆర్థిక, హార్థిక సహకారాన్ని అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రచురించిన కరపత్రం - 2

మిత్రులారా!

రైతుకూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర మహాసభలను 2001, ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో గుంటూరులో నిర్వహించాలని నిర్ణయించడమైనది. ఈ మహాసభలకు మన గుంటూరు ప్రాంతం ఆతిథ్యం ఇవ్వటం మనకెంతో ఘనతను తెచ్చిపెట్టేది.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వాన సాగిన చీరాల-పేరాల పన్నుల నిరాకరణ ఉద్యమం, పర్వతనేని వీరయ్యచౌదరి నాయకత్వాన సామూహికంగా గ్రామాధికారుల హోదాలకు రాజీనామాలు ఇచ్చి సాగించిన పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమం, కన్నెగంటి హనుమంతు నాయకత్వాన నడిచిన పల్నాడు పుల్లరి వ్యతిరేక పోరాటం, భూమికోసం-గట్ల ఉద్యమంగా సాగిన గాజులంక జమిందారి వ్యతిరేక పోరాటం మొదలైనవన్ని గుంటూరు ప్రాంతంలో సాగిన రైతు ఉద్యమ ప్రముఖ ఘట్టాలు.

సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా, కులాధిక్యత, అరే, ఒరే, అసే, ఒసే అనే ఈసడింపు పిలుపులకు వ్యతిరేకంగా సమానత్వంకోసం, మానవ గౌరవం కోసం బంజర్లు, ఫారెస్టు, చెరువు గర్భం భూములకోసం, వ్యవసాయ కూలిరేట్ల పెంపుదలకోసం నాటి వ్యవసాయ కూలీలు, పేదరైతాంగం అనేక ఉద్యమాలు, పోరాటాలు సాగించిన ప్రాంతం కూడ ఇదే. 1935లో జమిందారీ విధానాలకు వ్యతిరేకంగా, కౌలు రైతుల రక్షణకోసం అమరులు కొమ్మారెడ్డి నత్యనారాయణమూర్తి, ఆచార్య ఎన్.జి.రంగా, చలసాని వానుదేవరావు మొదలగు ప్రముఖుల నాయకత్వంలో ఇచ్ఛాపురం నుండి మద్రాస్ వరకు 1500 మైళ్ళు సాగిన రైతు రక్షణ యాత్రలో ఈ ప్రాంతం నుంచి ఎందరో ఉద్యమస్ఫూర్తితో పాల్గొన్నారు.

1947 ఆగస్టు 15 అనంతరం దేశం స్వపరిపాలన అనుభవించిన కాలంలో కూడా ప్రత్యేక తెలుగురాష్ట్రం కోసం, ఈ ప్రాంత అభివృద్ధికోసం, సాగర్ ప్రాజెక్టుకోసం, రైతు పంటలకు మార్కెట్ సౌకర్యాల కోసం, రుణాలకోసం అదనపు శిస్తుల తగ్గింపుకోసం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకోసం, జీవితావసర వస్తువుల పెంచిన ధరల తగ్గింపుకోసం, మాతృభాషలో విద్యాబోధన కోసం సాగిన ఉద్యమాల్లో మన గుంటూరు ప్రాంతం ప్రముఖపాత్ర వహించింది. బండ్ల కార్మికులు, ముఠా కార్మికులు, పొగాకు, జూటు తదితర కార్మికుల సంఘటిత పోరాటాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం.

పాలకుల నోటి నుండి స్వర్ణాంధ్రప్రదేశ్ అనే మాటను తెలిపి లేకుండా వింటున్న ఈ కాలంలో రైతుకూలీల కృషికి, పోడిపంటలకు ప్రశస్తిగాంచిన ఈ గుంటూరు ప్రాంతంలోని రైతుకూలీలు జరుగుబాటుకు తమ కిడ్నీలను అమ్ముకోవలసిన దుస్థితిని అనుభవిస్తున్నారు. వ్యవసాయానికి, పంటకు పెట్టిన పెట్టుబడిని, తెచ్చిన రుణాన్ని తీర్చలేక ఆత్మగౌరవాన్ని పోగొట్టుకోలేక ఆత్మహత్యల నెంచుకునే దుస్థితిని అనుభవిస్తున్నారు. ఇలాంటి ఘోరవిపత్తు మన రైతుకూలీ ప్రజానీకానికీ, దేశానికీ దాపురించుతున్న సమయంలో దానికి సంబంధించిన పూర్వపరాలన్నిటిని, విషయాలన్నిటినీ మన గుంటూరు నగరంలో జరుగనున్న రాష్ట్ర మహాసభలు చర్చించ నున్నాయి. ఈ మహాసభల్లో సందేశాలు ఇవ్వటానికి, విషయాలు వివరించటానికి జస్టిస్ (రిటైర్డ్) పి.ఏ.చౌదరి, దున్నేవానిదే భూమి అనే నినాదంతో పోరాటం సాగించిన నర్జల్లరి రైతాంగ ఉద్యమ నాయకులు కానూ సన్యాల్, గిరిజన హక్కులకోసం, రైతాంగ రుణ విమోచన కోసం, ఆందోళన సాగిస్తున్న ఐఏయస్ (రిటైర్డ్) భారత జనాందోళన్ నాయకులు బి.డి.శర్మలాంటి ప్రముఖులు తదితర ఉద్యమకారులు వచ్చి తమ అమూల్య అనుభవాలను అందించడానికి అంగీకరించారు. ఈ మహానభల కార్యక్రమాలన్నింటినీ విజయ వంతం గావించటానికి మన గుంటూరు ప్రాంత వాసులందరం మనవంతు కృషిచేద్దాం.

గుంటూరు
11.03.2001

అభివందనలతో
ఆహ్వాన సంఘం

ఆహ్వాన సంఘం

గౌరవాధ్యక్షులు :

డా॥ కాసరనేని సదాశివరావు, M.S, Ex.M.L.A.

అధ్యక్షులు :

డా॥ కె.రాజారామ్మోహనరావు, M.S.F.I.C.S., D.S.C, (Hons)
ఎక్స్ వైస్-ఛాన్సలర్, నాగార్జున యూనివర్సిటీ

భీమిరెడ్డి సుబ్బారెడ్డి ,అడ్వకేట్, గుంటూరు.

బొల్లిముంత శివరామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం, తెనాలి.

బి.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి, భారత నాస్తిక సమాజం, నిడమర్రు.

ఇ.ఎల్.నారాయణ, రిటైర్డ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్, బాపట్ల.

పేర్ని భూషణం, రిటైర్డ్, ఇన్‌కంటాక్స్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత మహాసభ, గుంటూరు.

ఆతుకూరి ఆంజనేయులు, అధ్యక్షులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, గుంటూరు.

తాడిపర్తి రామ్మోహనరావు, అడ్వకేట్, గుంటూరు.

వై.కోటేశ్వరరావు, (వై.కె), అడ్వకేట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహాజన ఫ్రంట్, గుంటూరు.

మోదుగుల పాపిరెడ్డి , అడ్వకేట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమతాపార్టీ, గుంటూరు.

చెరుకూరి సత్యన్నారాయణ, అడ్వకేట్, మాజీ అధ్యక్షులు, గుంటూరు బార్ అసోసియేషన్.

నట్టువ సత్యన్నారాయణ, అడ్వకేట్, అధ్యక్షులు, గుంటూరు బార్ అసోసియేషన్.

కొత్తపల్లి రవిబాబు
ప్రధాన కార్యదర్శి, జనసాహితి (వి.పి.) రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎస్‌విఆర్‌ఎమ్‌కాలేజి, నగరం

సి.భాస్కరరావు
ప్రధాన కార్యదర్శి, ఓపిడిఆర్ (వి.పి) కెమిస్ట్రి లెక్చరర్, ఎస్‌విఆర్‌ఎమ్‌కాలేజి, నగరం.

మన్నవ రాజకిషోర్
ప్రిన్సిపాల్, అంబేద్కర్ డిగ్రీ కాలేజి, తెనాలి

డా॥ అబ్దుల్ నూర్‌బాషా M.Com, M.Phil., Phd.
అసోసియేట్ ప్రొఫెసర్, కామర్స్ డిపార్ట్‌మెంట్, నాగార్జున యూనివర్సిటీ

డా॥ కొల్లా రాజమోహన్, M.S.,చిలకలూరిపేట.

ఈదర గోపీచంద్, ప్రధాన కార్యదర్శి, అశ్లీల ప్రతిఘటనావేదిక, నర్సరావుపేట.

అంగడి చెన్నయ్య,గుంటూరు కార్యదర్శి, సి.పి.ఐ. (యం.యల్) ప్రజాపోరు.

జొన్నల అంజిరెడ్డి,రైతు నాయకులు, మాజీ సర్పంచ్, నంబూరు.

కొడాలి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, విప్లవ కార్మిక సమాఖ్య, గుంటూరు.

వి.కోటేశ్వరరావు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ అండ్ పంచాయితి వర్కర్స్ ఫెడరేషన్, గుంటూరు.

సి.జగన్నాధం,మున్సిపల్ కార్పోరేటర్, గుంటూరు.

భీమవరపు గురవారెడ్డి
కార్యదర్శి, రాష్ట్ర పంచాయితీ సర్పంచ్‌ల సంఘం, ప్రొద్దుటూరు.కార్యదర్శి

కార్యదర్శి :

ముత్తిరెడ్డి శ్రీరాములు
గుంటూరుజిల్లా అధ్యక్షులు, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఉపాధ్యక్షులుసహాయ కార్యదర్శులు

యద్దనపూడి సోనీ,కృష్ణాజిల్లా కార్యదర్శి , రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)

యస్.లలితకుమారి
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-ప్రకాశంజిల్లా, రైతుకూలీ సంఘం (వి.పి)

బి.రఘు,గుంటూరుజిల్లా కార్యదర్శి , రైతుకూలీ సంఘం (వి.పి)

కోశాధికారి :-

మానం రామారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)

సభ్యులు

శ్రీహరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్, పొన్నూరు.
యం.జె.మాణిక్యరావు,ఎక్స్ యం.యల్.సి., గుంటూరు.
అంబటి ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, చిలకలూరిపేట.
తురకా ఆల్ఫ్రెడ్, పంచాయితి సర్పంచ్, నిడమర్రు.
జి.వి.నారాయణదొరమాజీ జడ్.పి.టి.సి. సభ్యులు, రేపల్లె.
కొండా శివరామిరెడ్డి,కార్యదర్శి, అవగాహన, గుంటూరు.
పీతా వెంకటేశ్వర్లు,సర్పంచ్, నిజాంపట్నం.
ఆలపాటి రామస్వామి,మాజీ సర్పంచ్, పెదకాకాని.
కె.రమేష్, నవోదయ బుక్ హౌస్, గుంటూరు.
బొంతల వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి, రజకజన సేవాసంఘం, మంగళగిరి.
రామనాధం జగన్మోహన్‌రావు,అధ్యక్షులు, జిల్లా చేనేత కాంగ్రెస్, భట్టిప్రోలు.
షేక్ ఖాజావలి, అధ్యక్షులు, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, గుంటూరు.
పాశం రవీంద్రయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, బి.సి.సంఘం, గుంటూరు.
ఉగ్గం పాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి, బి.సి. మహాసభ, గుంటూరు.
తాటికొండ వర్ధింహారావు,జిల్లా నాయకులు, నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం, గుంటూరు.
వాకా రామగోపాల్‌గౌడ్, అడ్వకేట్, జిల్లా అధ్యక్షులు, గౌడసంఘం, మంగళగిరి.
పి.ప్రసాదరావు,అడ్వకేట్, జిల్లా కార్యదర్శి, శాలివాహన సమన్వయ సంఘం, గుంటూరు.
ధవశ్వరపు శేషగిరిరావు,జిల్లా నాయకులు, విశ్వబ్రాహ్మణసంఘం, గుంటూరు.
రౌతు లాలు,కార్యదర్శి, రెల్లి మహాజన యువజనసంఘం, గుంటూరు.
శివయ్య,యం.సి.పి.ఐ. నాయకులు, నకరికల్లు.
చింతలపూడి రాములు, యం.సి.పి.ఐ. నాయకులు, గుంటూరు.
పెమగొండ లక్ష్మీనారాయణ, అడ్వకేట్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, అరసం, గుంటూరు.
యు.జానకిరాజు, అడ్వకేట్, బి.యన్.పి. నాయకులు, గుంటూరు.
కాట్ల శేషయ్య,గ్రామీణ వేదలసంఘం, జిల్లా నాయకులు, చిలకలూరిపేట.
నాయుడు గోపి, గంగోత్రి వ్యవస్థాపక అధ్యక్షులు, పెదకాకాని.
శాఖమూరి పాంబశివరావు యాదవ్, జిల్లా అధ్యక్షులు, సమాజవాదిపార్టి, పొన్నెకల్లు
మన్నవ హరిప్రసాద్, అడ్వకేట్, జిల్లా నాయకులు, గ్రామీణ వేదల సంఘం, గుంటూరు.
ఎప్.ఆదివారాయణ, అడ్వకేట్, కన్వీనర్, శ్రామికజన సమాఖ్య, గుంటూరు.
చెరుకుమిల్లి సింగా, అరసం, ప్రజాభారతి సంపాదకులు, తెనాలి.
డా॥ పాపినేని శివశంకర్, లెక్చరర్, తాడికొండ.
డా॥ హేమంతీదేవి, యం.బి.బి.యస్.డి.జి.ఓ., చిలకలూరిపేట.
డా॥ టి.రాజారావు, యం.బి.బి.యస్. ప్రజావైద్యశాల, నిడుబ్రోలు.
డా॥ ఆలూరి మాధవరావు, యం.బి.బి.యస్. మోతడక.
డా॥ వి.భాస్కరరావు,యం.యస్. (ఓపిహెచ్ఓ), గుంటూరు.
బి.ఎల్.నారాయణ, జర్నలిస్ట్, తెనాలి.
పింపోద్రి శ్రీనివాసరెడ్డి, జిల్లాసంయుక్త కార్యదర్శి, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, మంగళగిరి.
కొలుగుపూడి రూపస్, జిల్లా ఉపాధ్యక్షులు, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, మంగళగిరి.
సోమపావి బ్రహ్మానందరెడ్డి, అడ్వకేట్, గుంటూరు.
పి.రాజారావు, అడ్వకేట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపిసిఎల్‌సి, గుంటూరు.
జె.వర్సిహంరావు, అడ్వకేట్, జిల్లా నాయకులు, ఓపిడిఆర్, గుంటూరు.
జంపని చెన్నకేశవరావు, అడ్వకేట్, జిల్లా అధ్యక్షులు, ఓపిడిఆర్, రేపల్లె.
జి.శివనాగేశ్వరరావు, అడ్వకేట్, మానవహక్కుల వేదిక, తెనాలి.
వి.హనుమంతరావు, లెక్చరర్, జిల్లా కార్యదర్శి, ఓపిడిఆర్, భట్టిప్రోలు.
నావల్ కుమార్, అడ్వకేట్, జిల్లా ఉపాధ్యక్షులు, ఏపిసిఎల్‌సి, గుంటూరు.
అంకాల వెంకటేశ్వర్లు, అడ్వకేట్, ఓపిడిఆర్ జిల్లా నాయకులు, సత్తెనపల్లి.
ఉయ్యూరు బాపిరెడ్డి, అడ్వకేట్, మాజీ అధ్యక్షులు, బార్ అసోసియేషన్, మంగళగిరి.

జె.ఎస్.ఆర్.కృష్ణయ్య, అడ్వకేట్, రైతు నాయకులు, తెనాలి.
కొప్పుల ఫిలిప్స్, మోతడక
చిగురుపాటి కోటేశ్వరరావు, పొన్నెకల్లు.
ముప్పాళ్ళ నూరయ్య, పొన్నెకల్లు.
నండూరి పాలు, పొన్నెకల్లు.
మాచవరపు శివప్రసాద్, పొన్నెకల్లు.
దొడ్డా వెంకటేశ్వరరెడ్డి, ముఠామేస్త్రీ, జయలక్ష్మీ టుబాకో కంపెనీ, పొన్నెకల్లు.
కోకు శివారెడ్డి, బాపట్ల.
సూర్యచంద్రరావు, గుంటూరు.
రేఖా రమేష్, మంగళగిరి.
గిడుతూరి చంద్రం, హేతువాదసంఘం, గుంటూరు.
నాదెండ్ల ఆంజనేయులు, రైతు, నడిగడ్డవారిపాలెం, వినుకొండ.
కృష్ణమూర్తి, రిటైర్డ్ టీచర్, సాతులూరు.
ఘంటా శీతారామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), గూడవల్లి.
బొల్లిముంత పాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), కాకర్లమూడి.
సింహాద్రిలక్ష్మారెడ్డి, గుంటూరుజిల్లా సహాయ కార్యదర్శి, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), కాజ.
దావబోయిన భాస్కరరావు, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), పెదకాకాని.
కర్రి మోషే, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), నంబూరు.
నెమలికంటి ఏసుపాదం, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), తాడికొండ.
దూళిపాళ్ళ వర్సింహారావు, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), చెన్నుపల్లివారిపాలెం.
జానం భాస్కరరావు, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), వేటేరు.
షేక్ బాషావలి, జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.), పెదకాకాని.
నీలాద్రి రాంబాబు, రైతుకూలీ సంఘం, టి.యన్.నగర్, కొండమోడు, పిడుగురాళ్ళ.
దాసరి పిచ్చయ్య, ఎన్.జి.ఓ. సంఘం మాజీ జిల్లా నాయకులు, రేపల్లె.
కె.సోమేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు, ఏ.పి.యన్.జి.ఓ అసోసియేషన్, గుంటూరు.
కె.సి.హెచ్.వెంకయ్య, జిల్లా కార్యదర్శి, ఏ.పి.యన్.జి.ఓ అసోసియేషన్, గుంటూరు.
ఆర్.రామభద్రరావు, మజ్దూర్ యూనియన్, ఏ.పి.యస్.ఆర్.టి.సి., తెనాలి.
మోపిదేవి నాగరాజు, ఎంప్లాయిస్ యూనియన్, ఏ.పి.యస్.ఆర్.టి.సి. రేపల్లె.
యం.వర్సింహారావు, ఉపాధ్యక్షులు, చైతన్య వర్కర్స్ యూనియన్, హేమలత టెక్స్‌టైల్స్, పెదకాకాని.
కృష్ణారావు,కోశాధికారి, మెర్క్యూరీ కేబుల్ వర్కర్స్ యూనియన్, ఆటోనగర్, పెదకాకాని.
వి.వెంకట కోటయ్య, కార్యదర్శి, టింబర్ లాగుబండ్ల మురా కార్మిక సంఘం, తెనాలి.
అవ్వారు సత్యకృపాల్‌డాంగే, కార్యదర్శి, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, మంగళగిరి.
షేక్‌వలి,.వి.కె.నాయుడు కూరగాయల మార్కెట్ చిల్లర వర్తక సంక్షేమ సంఘం, గుంటూరు.
కె.వి.రామిరెడ్డి, కార్యదర్శి, గుంటూరు, బులియన్ జ్యూయలరీ మర్చంట్స్ అసోసియేషన్.
దొంతా పోలయ్య, ఏపిఎఫ్‌టియు నాయకులు, గుంటూరు.
దూపాటి అప్పారావు, జిల్లా అధ్యక్షులు, ఏ.పి. రైతుకూలీ సంఘం, ప్రత్తిపాడు.
బి.మల్లేశ్వరి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు, గుంటూరు.
కాట్రగడ్డ హనుమంతరావు, అరుణోదయ కళామండలి, గుంటూరు.
రాచకొండ శివ, సి.పి.ఐ (ఎం.ఎల్) ప్రజాపోరు నాయకులు, మంగళగిరి.
పి.శ్రీనివాసరెడ్డి, ఏపిఎఫ్‌టియు నాయకులు, గుంటూరు.
దేవరశెట్టి వెంకటస్వామి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, గుంటూరు.
ఉల్లిగడ్డల వాగేశ్వరరావు, జిల్లా నాయకులు, ఏ.పి.రైతుకూలీ సమాఖ్య.
కె.మునలయ్య, ట్రేడ్ యూనియన్ నాయకులు, కారంపూడి.
కె.చెన్నయ్య, ట్రేడ్ యూనియన్ నాయకులు, పిడుగురాళ్ళ.
కాలువ శ్రీధర్, ట్రేడ్ యూనియన్ నాయకులు, గుంటూరు.
మిరియాల సాంబశివరావు,ట్రేడ్ యూనియన్ నాయకులు, గుంటూరు.
బి.భాస్కర్, సెక్రటరీ-ది గుంటూరు నగర ఆటోవర్కర్స్ యూనియన్.

(మిగతా 53వ పేజీలో)

రైతు కూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) డిమాండ్ల పత్రం - కంపుత్రం 4

1. గ్రామీణ వ్యవస్థపై భూస్వామ్య, అగ్రకుల పెత్తనాలు అరికట్టాలి.
2. భారత వ్యవసాయక రంగంపై సామ్రాజ్యవాద పెత్తనాన్ని, జోక్యాన్ని నివారించాలి.
3. డబ్ల్యు.టి.ఓ. నుండి భారత ప్రభుత్వం వైదొలగాలి.
4. భూపంస్కరణల స్థానంలో చేపట్టనున్న కార్పోరేట్ వ్యవసాయాన్ని ఆపివేయాలి.
5. రైతాంగం పండించిన మద్దతు ధరలను ప్రకటించాలి.
6. అన్నిరకాల పంటలను మార్కెట్ ఒడిదుడుకుల నుండి కాపాడాలి.
7. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి.
8. త్రాగునీరు, సాగునీరు గ్యారంటీకై లింకు పథకాలను చేపట్టాలి.
9. రైతాంగంపై ఋణభారాలను తగ్గించాలి.
10. గిరిజన జీవన, సాంప్రదాయాలను రక్షించాలి.
11. గిరిజన హక్కుల పరిరక్షణకై చేసిన చట్టాలను అమలు జరపాలి.
12. 1/70 చట్ట సవరణ ప్రయత్నాలను విరమించాలి.
13. గిరిజనుల కోసం చేసిన 5వ షెడ్యూలను అమలు జరపాలి.
14. గిరిజన స్వయంపాలిత ప్రాంతాల హక్కును కాపాడాలి.
15. కరువు పీడిత ప్రాంతాల ప్రజల్ని ఆదుకోవాలి.
16. గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకై చర్యలు చేపట్టాలి. పని గ్యారంటీ కల్పించి, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి.
17. ఫ్యాక్టరీల మూసివేతను ఆపి పట్టణ ప్రాంతాల కార్మికులను ఆదుకోవాలి.
18. చేనేత తదితర వృత్తిదారులను ఆదుకోవాలి.
19. అంటరానితనం, దళితులపై దౌర్జన్యాలను అరికట్టాలి.
20. కుల నిర్మూలనకై సాగుతున్న ఉద్యమాలకు బాసటగా ఉండాలి.
21. ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీల హక్కులను పరిరక్షించాలి.
22. ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలపై మతోన్మాద దాడులను నిలిపివేయాలి.
23. దేవాదాయ ధర్మాదాయ భూములను భూమిలేని పేదలకు పంచాలి.
24. ఫారెస్టు, బంజర్లు, చెరువుపోరంబోకు, నదులలోని లంకలను భూమిలేని పేదలకు ఇవ్వాలి.
25. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు, స్త్రీలకు, అన్నిరంగాలలో అన్నిస్థాయిల్లో రిజర్వేషన్ అమలు జరపాలి.
26. కల్తీఎరువులు, పురుగుమందుల్ని అరికట్టాలి.
27. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధకాండను ఆపివేయాలి.
28. రైతు కూలీలపై అగ్రకుల, భూస్వామ్య, పెత్తందార్ల దుర్మార్గాలను అరికట్టాలి.
29. ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాల్లో స్త్రీ, పురుషుల సమానత్వం అమలుకి పూనుకోవాలి.
30. కష్టజీవి మహిళలపై భూస్వామ్య, పెత్తందార్ల, లంపెన్ల లైంగిక వేధింపులను అరికట్టాలి.
31. ఉద్యోగినుల, విద్యార్థినుల, మధ్యతరగతి కుటుంబాల స్త్రీలపై పురుషాహంకార దాడులను అరికట్టాలి.
32. ఎన్‌కౌంటర్ హత్యలను సాగించకూడదు.
33. అన్నిరంగాల ప్రైవేటీకరణను మానివేయాలి.

(52వ పేజీ తరువాయి)

బత్తుల సీతారామయ్య, ఏఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు, పెదకాకాని.
జగ్గారపు మబ్బారావు, జిల్లా నాయకులు ఏఐఎఫ్‌టియు, మంగళగిరి.
కౌతవరపు సీతారామయ్య, ప్రజాతంత్ర చేనేత సంఘం నాయకులు, పేటేరు
కొర్రపాటి ఆదినారాయణ, జిల్లా నాయకులు ఏఐఎఫ్‌టియు, తాడేపల్లి.
ఆకురాతి పాంబయ్య, ప్రజాతంత్ర చేనేత సంఘం నాయకులు, మంగళగిరి.
ఎం.శోభారాణి, స్త్రీ విముక్తి నాయకులు, నిజాంపట్నం.
టి.శ్రీదేవి, స్త్రీ విముక్తి నాయకులు, గుంటూరు.
ఎం.రుక్మిణి, స్త్రీ విముక్తి నాయకులు, పెదకాకాని.
మోపిదేవి ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు, నవయువ సమాఖ్య, నిజాంపట్నం.
కూరపాటి కోటయ్య, నవయువ సమాఖ్య నాయకులు, మంగళగిరి.
కె.అజిత, జిల్లా కన్వీనర్, పి.డి.యస్.ఓ, గుంటూరు.
పి.భాస్కరరావు, ఏఐఎఫ్‌టియు నాయకులు, గుంటూరు.
మందా జార్జి, కృష్ణాజిల్లా అధ్యక్షులు, రైతుకూలీ సంఘం (ఏ.పి.), నందిగామ.
టి.పూర్ణచంద్రరావు, ఏఐఎఫ్‌టియు కృష్ణాజిల్లా నాయకులు, విజయవాడ.
పిండిజల సుబ్బారావు, పెసిడెంటు, వేటపాలెం చేనేత సొసైటీ ప్రకాశంజిల్లా.
చావలి సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు, ఓపిడిఆర్, ఒంగోలు.
వేజెండ్ల రామారావు, ఉపాధ్యక్షులు, ఆలిండియా టుబాకో గ్రోయర్స్ అసోసియేషన్, ఒంగోలు.
పి.గోవిందయ్య, రాష్ట్ర కోశాధికారి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ఒంగోలు.

శ్రీకాకుళం వీర శ్రీకాకుళం

శ్రీకాకుళంర-వీర శ్రీకాకుళంరా
వీర యోధులనే కన్న గడ్డ శ్రీకాకుళంరా ॥శ్రీ॥
గిరులు తరులు సంపదలతో నిండియుండెరా
వంశధార నాగావళి వన్నె దెచ్చెరా ॥శ్రీ॥
అదిగదిగో అటు చూడు అదేనంట వుద్దానం
వుద్దానం కాదురా వుద్యమాల వనంరా ॥శ్రీ॥
చరిత్రలో నిలిచిన బెబ్బులినే చూడరా
పాపరాయుడంటేనే శత్రువ్ పాడలి నచ్చెరా ॥శ్రీ॥
అడవులందు నివసించే ఆదివాసులోయ్
భారత విప్లవ పోరుకు మూల పురుషులోయ్ ॥శ్రీ॥
వెంపటావు, కైలాసం వెలిగించిన జ్యోతిరా
శ్రీకాకుళ చీకట్లను చీల్చి వెలుగు నిచ్చెరా ॥శ్రీ॥
తామాడ గణపతి వుద్దానం బిడ్డరా
త్యాగమూర్తి పంచాది శ్రీకాకుళం వెలుగురా ॥శ్రీ॥
విప్లవ కవి పాణిగ్రాహి కీర్తించిన భూమిరా
వీరులనే కన్న గడ్డ వీర శ్రీకాకుళంరా ॥శ్రీ॥
దేశానికి వెలుగుబాటు శ్రీకాకుళంరా
భావితరం బతుకుబాట శ్రీకాకుళంరా
అనుసరించరా అదే తోవరా..... ॥శ్రీ॥

విజయవంతంగా జరిగిన రైతుకూలీ సంఘం రాష్ట్ర విస్తృత సమావేశం

నూతన అధ్యక్షులుగా కా॥ ఝాన్సీ ఎన్నిక

రైతుకూలీ సంఘం రాష్ట్ర విస్తృత సమావేశం జూలై 19, 2001నాడు హైదరాబాద్ నగరంలో జరిగింది. సంస్థ నిర్మాణం వున్న అన్నిజిల్లాల నుండి ఆయాజిల్లాశాఖల కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితులు 70 మంది సమావేశంలో పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులుగా మహాసభలో ఎన్నికైన కా॥ ఎమ్మెస్ మరణంతో ఆయన స్థానంలో నూతన అధ్యక్షుని ఎన్నుకునేందుకు, వుద్యమకర్తవ్యాలు చర్చించేందుకు సమావేశం జరపాలని రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం నిర్ణయం మేరకు ఈ సమావేశం జరుపుకుంటున్నామంటూ కార్యదర్శి కా॥ కోటయ్య సమావేశ ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్స్ నాగరాజు, ముత్తిరెడ్డి శ్రీరాములు, నూతనంగా కార్యవర్గంలోకి ఎన్నికయి కా॥ ఝాన్సీలను అధ్యక్షవర్గంగా వ్యవహరించి సమావేశం నిర్వహించాల్సిందిగా ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

కా॥ ఎమ్మెస్ మరణం రైతాంగ వుద్యమానికి తీరనిలోటని చెబుతూ, రైతాంగ వుద్యమం కోసం ఎమ్మెస్ కృషిని శ్లాఘిస్తూ, ఆ కామ్రేడ్‌కు విప్లవ జోహార్లు చెప్తూ సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥ జె.కిషోర్‌బాబు ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ఆమోదిస్తూ సభ 2 నిముషాలపాటు మౌనం పాటించి ఎమ్మెస్‌కు జోహార్లు తెలిపింది. కళాకారులు ఆయనపై పాటలు పాడారు.

కార్యదర్శి కోటయ్య మహాసభల అనంతర కృషి వివరించారు. గుంటూరు పట్టణంలో రాష్ట్ర సభలు నూతన ఉత్తేజాన్ని నింపాయని, పట్టణ ప్రజలపై ప్రత్యేకించి మేధావులు, రాజకీయవర్గాలపై పెద్ద ప్రభావాన్ని పడవేశాయన్నారు. సభల్లో నవయువకునిలా పాల్గొన్న ఎమ్మెస్ కొద్దిరోజులకే మరణించారని, ఆ దుఃఖాన్ని దిగమింగుకొంటూ ఆయన అంత్యక్రియలలోను, సంతాపసభలలోను రాష్ట్ర వ్యాపితంగా కామ్రేడ్స్ అందరూ పాల్గొన్నారన్నారు.

గిరిజన ప్రాంతాల్లో గడచిన 3, 4 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పెద్దఎత్తున నిర్బంధం ప్రయోగిస్తూ వేలాదిమంది గిరిజనులపై క్రిమినల్ కేసులు పెడుతున్న తీరును వివరించారు. గిరిజనులు స్వాధీనం చేసుకున్న భూములను కూడ భూస్వాములకు అప్పగించేందుకు పోలీసు యంత్రాంగం ప్రయత్నిస్తున్నదనీ, 1/70 చట్ట రద్దుకు, 5వ షెడ్యూలు ఎత్తివేతకు జరుగుతున్న కుట్రలను వివరించారు. బి.డి.శర్మగారి నేతృత్వంలోని ఢిల్లీలో రైతాంగ సమస్యలపైన, గిరిజన సమస్యలపైన జరిగిన సమావేశాలకు మన కామ్రేడ్స్ హాజరయ్యారని వివరించారు. నెల్లూరు, గుంటూరుజిల్లాల ఉద్యమాలపై పోలీసు నిర్బంధం అమలవుతున్న తీరును వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిపిందనీ, ఎన్నికల సందర్భంగా కూడ పేదలపై పాలకవర్గాలు హింసను ప్రయోగించిన తీరును, కొన్నిచోట్ల ఓట్లు కూడా వేయకుండా అడ్డుకున్న తీరునూ వివరించారు. వ్యవసాయ సీజను ఆరంభమవుతున్న సందర్భంలో కరువు తీవ్రంగా వుందనీ, సమస్యపై కార్యాచరణకు ఉపక్రమించాలనీ పిలుపునిచ్చారు.

అనంతరం కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు గారు కా॥ ఎమ్మెస్ స్థానంలో నూతన అధ్యక్షుని ఎన్నుకోవాలని చెపుతూ గత 30 సం॥లుగా నిబ్బిన్న బాధ్యతలు స్వీకరించి రైతాంగ వుద్యమ కృషిలో నిమగ్నమవుతున్న కా॥ ఝాన్సీని ఆ స్థానానికి ప్రతిపాదించారు. సమావేశం ఆ ప్రతిపాదనకు హర్షం వెలిబుచ్చుతూ ఏకగ్రీవంగా కా॥ ఝాన్సీని అధ్యక్షులుగా ఎన్నుకుంది. సమావేశ నిర్ణయాన్ని ఆమోదిస్తూ కా॥ ఝాన్సీ- ఎమ్మెస్ అధ్యక్షులుగా చాలా శక్తిమంతంగా వ్యవహరించారు. ఆయన స్థానాన్ని నేను ఒక్కతినే భర్తీచేయాలనడం కంటే అందరం సమిష్టిగా కృషిచేస్తేనే ఆయన లేనిలోటును పూడ్చుకోగలుగుతామనీ, నేను శక్తివంచన లేకుండా బాధ్యతలు నిర్వహించేందుకు కృషి చేస్తానని" వినమ్రంగా సభ ముందు ప్రతిన చేశారు.

భోజన విరామ అనంతరం రెండవ సెషన్‌లో వివిధ జిల్లాల నుండి హాజరైన కామ్రేడ్స్ ఆయా జిల్లాల్లో రైతాంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను, మనం చేపట్టవలసిన కార్యక్రమాలను సభ దృష్టికి తెచ్చారు. తక్షణం ముందుకొస్తున్న సమస్యలపై ప్రత్యేకించి కరువు, వ్యవసాయ కూలి రేట్లు, భూములు, 1/70 చట్టం అమలు తదితరాల కోసం ఆందోళన చేపట్టాలని సమావేశం పిలుపునిచ్చింది. సమావేశం ముందు కింది తీర్మానాలను సంక్లిప్తంగా అధ్యక్షులు కా॥ ఝాన్సీ వివరించారు.

1. 1/70 చట్టాన్ని యుధ్ధాతధ్ధంగా కొనసాగించాలని, అమలుపరచాలని, రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఎత్తివేతకు జరుగుతున్న ప్రయత్నాలను ఉపసంహరించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర, కేంద్ర పాలకులు కుట్రలను తిప్పికొట్టేందుకు సంఘటిత గిరిజనోద్యమ నిర్మాణానికి పిలుపునిస్తూ-
2. ఖమ్మంజిల్లా గుత్తికోయలను పౌరులుగా గుర్తించ నిరాకరిస్తూ, ఆ గ్రామాలను పదే పదే తగులబెట్టడాన్ని ఖండిస్తూ
3. ప.గోదావరిజిల్లాలో భూములకోసం పోరాడుతున్న వేలాది గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు విచ్చలవిడిగా సాగించి, భయోత్పాతం కల్గిస్తున్న పోలీసు యంత్రాంగ వైఖరిని ఖండిస్తూ, అక్రమ కేసులన్నిటినీ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ
4. రాష్ట్రంలో కరువు ప్రాంతాలను ప్రకటించిన ప్రభుత్వం సహాయక చర్యలను

చేపట్టకపోవడాన్ని ఖండిస్తూ-రైతాంగానికి పాత అప్పులు రద్దుచేసి, కొత్త అప్పు లివ్వాలనీ, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలనీ, ఎఫ్.సి.ఐ గోదాముల్లో ముక్కిపోతున్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ,

5. గుంటూరుజిల్లాలో కామ్రేడ్స్ అంగడి చెన్నయ్య తదితరులపై పోలీసులు అక్రమకేసులను ఖండిస్తూ, వాటిని ఎత్తివేయాలనీ, రౌడీషీట్లను రాజకీయ నాయకులపై పెట్టే విధానాన్ని ఖండిస్తూ, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,
6. విభిన్న జిల్లాల్లో పాలకవర్గ శక్తులు, ధనాఢవర్గాలు పేదలపై ప్రయోగించిన హింసను ఖండిస్తూ, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,
7. వ్యవసాయ కూలిరేట్లలో కాంట్రాక్టు విధానం కూలీలపై దోపిడీని పెంచుతున్న దనీ, దానిని రద్దుచేయాలనీ, కూలిరేట్లు పెంచాలని డిమాండ్‌చేస్తూ,
8. విజయనగరం, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం తదితరజిల్లాల్లోని దేవాదాయ, ఇతర ప్రభుత్వ భూములను పేదలకు ఉచితంగా పంచాలని డిమాండ్ చేస్తూ,
9. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు పెట్టడాన్ని ఖండిస్తూ, వుచితంగా రైతాంగానికి విద్యుత్ అందించాలని డిమాండ్‌చేస్తూ,
10. చేనేత కార్మికులు, రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వ విధానాలే కారణమనీ, వీరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ, హత్యలకు కారణమైన ప్రభుత్వ విధానాలను మార్చాలని డిమాండ్‌చేస్తూ,
11. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన వ్యవసాయ విధానాలను ఉపసంహరించాలని డిమాండ్‌చేస్తూ,
12. వున్న నిరుద్యోగానికి తోడు పరిశ్రమల మూతవల్ల లక్షలాది కార్మికులు వీధిన పడుతున్నారు. పరిశ్రమల మూసివేతను ఖండిస్తూ, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ,
13. ప్రభుత్వాల దోపిడి, వివక్షాపూరిత విధానాలే వేర్పాటువాద వుద్యమాలకు దారితీస్తున్నాయనీ, అయితే వేర్పాటు వుద్యమాలు సమస్యలు పరిష్కరించవనీ-రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి అమలు పరచాలనీ, నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ,
14. కల్తీ విత్తనాలను, ఎరువులు, పురుగు మందులలో కల్తీని నివారించాలనీ-ప్రభుత్వం వీటి నక్రమ సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలనీ, నాణ్యతకు బాధ్యత వహించాలని డిమాండ్‌చేస్తూ,
15. పొగాకు క్రాప్‌హాలిడే విధానాన్ని ఖండిస్తూ,
16. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ల పేరిట రాజకీయ కార్యకర్తలనేగాక, దొంగల పేరిట విచ్చల విడిగా పోలీసులు చేస్తున్న హత్యలను ఖండిస్తూ

సమావేశం తీర్మానించింది.

పాల్గొన్న కార్యకర్తలంతా సమావేశ ఆద్యం తమూ శ్రద్ధతో, చర్చలలో నిమగ్నమయ్యారు. పై తీర్మానాల అమలుకోసం, రైతుకూలీ వుద్యమ నిర్మాణం కోసం దీక్ష పూనుతూ కర్తవ్య నిర్వహణకు పునరంకితమయ్యేందుకు ప్రతినబూనుతూ సమావేశం ముగించుకుని తమ తమ ప్రాంతాలకు తరలివెళ్ళారు.

ఎలచ్చన్లు


మల్లొచ్చినాయిరో
మాయదారి ఎలచ్చన్లు

రాబందులు రంగేసుకు
రాసిల కలమంటున్నయి
పులులేమొ ముసుగేసుకు
మేకల మేమంటున్నయి
మొన్న గెద్ద నిన్న పిలక
నిన్నటి పులి నేడు మేక
గెద్దలేవొ పిలకలేవొ
తెలవక మేం సత్తుంటే

మాలోల్లమంటావు

మాలోల్ల మంటావు మాదిగల మంటావు
మాట మాటాడితే దూర ముండంటావు
నీ రక్తమెట్లుండెరో...దొరోడా-మా
రక్తమెరుపుండెరో....దొరోడా

కులము, మతము లేక -పేద ప్రజలందరితో
కలిసిపోతూ మేము కదలి వస్తున్నాము
ఉన్నవాళ్ళ రాజ్యము...ఓరోరి-
వూడగొట్టేస్తాముర...ఒరోరి
పేదవాళ్ళ రాజ్యము...ఓరోరి-
పాధించుకుంటాముర...ఓరోరి



అభినందనములతో...



ఫోన్ నెం.(08592)
56232, 56295

బి.వి.సుబ్బయ్య రెసిడెన్షియల్ స్కూల్

పేర్నమిట్ట, ఒంగోలు, ప్రకాశంజిల్లా

With Best Compliments:

ANIL PRABHAS PRIVATE LIMITED

HOTEL SAROVAR

5-9-22, Secretariat Road

HYDERABAD - 500 063

Ph: 237638

JJA

రైతు కూలీ సంఘం (ఆంప్ర) రాష్ట్ర అధ్యక్షులు

కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి కి

విప్లవ జోహార్లు



జననం : 1920

మరణం : 24-4-2001

మన అధ్యక్షుడు మండ్ల సుబ్బారెడ్డి యికలేడు

ఏప్రిల్ 7,8,9 తేదిలో గుంటూరులో మన మహాసభలో కనిపించిన మన అధ్యక్షుడు మండ్ల సుబ్బారెడ్డి మన మధ్యలేడు. మహాసభలు విజయవంతంగా జరుపుకొని అత్యంత ఆనంద ఉద్వేగభరిత హృదయంతో 10వ తేది పత్రికావిలేఖరుల సమావేశంలో కూడా మాట్లాడి శ్రీకాకుళంజిల్లా నరసన్నపేట కోర్టు వాయిదాకి బయలు దేరారు. ఆ రాత్రి నుంచే అస్వస్థతకుగురై, ఏప్రిల్ 24వ తేదీన విశాఖలో తుదిశ్వాస విడిచారు. 10రోజులపాటు మృత్యువుతో పోరాడి అమరుడయ్యాడు. రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) బాధతప్త హృదయంతో అధ్యక్షులు కా॥ ఎమ్మెస్‌కి జోహార్లర్పిస్తున్నది.

రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర మహాసభల సన్నాహక కృషిలో భాగంగా నడివేసవిలో అనేక జిల్లాలు తిరిగి జిల్లా మహాసభల్లో పాల్గొని కార్యకర్తల సమావేశాలు నిర్వహించడం : విరాళాలు వసూలు చేయడం నుంచి మహాసభల ఏర్పాట్లను పర్యవేక్షించడం : ప్రారంభసభ, ఊరేగింపు, ప్రతినిధులసెషన్‌లలో ఆయన నిమగ్నమై బాధ్యతలు నిర్వహించిన దృశ్యాలు మరువలేనివి.

ప్రారంభసభాధ్యక్షుడిగా ఉపన్యాసం, కరువు-వలసలు సమస్యలపై ఉపన్యాసం, రాష్ట్ర కార్యకలాపాల నివేదికపై వివరణ, సభలో పాల్గొన్న వారందరికీ ఎంతో ఉత్తేజాన్ని కలిగించాయి.

రైతుకూలీ ప్రజానీకం, కార్యకర్తలు వేదికపై తమ నాయకుడి ఉపన్యాసాలనువింటూ, వారి గుండెలనిండా వున్న అభిమానాన్ని పరస్పరం మాట్లాడుకోవడం గమనించదగ్గ విషయం.

1936లో, చిన్నవయస్సులో, వ్యవసాయదారుడిగా వున్నప్పుడే రైతాంగ పోరాటాలతో, జాతీయోద్యమంతోను ప్రభావితుడయ్యాడు కామ్రేడ్ ఎమ్మెస్. నాటి నుండి తుదిశ్వాస విడిచే వరకు, పీడిత ప్రజల విముక్తికొరకు : ప్రత్యేకంగా రైతుకూలీల విముక్తికొరకు అహర్నిశలు శ్రమించిన ఆందోళనకారుడు, రైతాంగ విప్లవయోధుడూ, మార్క్సిస్టు, లెనినిస్టూ కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి.

1920లో కర్నూలుజిల్లా వెలుగోడు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఎమ్మెస్ 1936 నాటికే రైతువృత్తిని వదిలి రైతుసంఘ కార్యకర్త జీవితాన్ని ఎంచుకున్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆ పోరాట విస్తరణ కోసం నల్లమల ఫారెస్టులో 3 సం॥ల పాటు గెరిల్లా దళానికి బాధ్యత వహించారు. యావదాస్తిని తృణప్రాయంగా అమ్మివేసి ఉద్యమ నాయకత్వానికి అప్పగించారు. హంతక రాజకీయాలున్న కర్నూలుజిల్లాలో రైతు ఉద్యమ నిర్మాణానికి మూడు దశాబ్దాలపాటు కృషి చేశారు. 1969 నుంచి కుట్రకేసులు ఎదుర్కొన్నారు. 1969 నుండి రహస్యజీవితం. జైలుజీవితం అనుభవించారు. 1975 ఎమర్జెన్సీ మూలంగా రహస్యజీవితంలోకెళ్ళారు, ఆకాలంలో ఉద్యమ నిర్మాణ కృషి సాగించారు. భూముల సాధనకోసం, జలవనరుల సాధనకోసం ఆందోళనోద్యమాలు నిర్మించారు. 1984లో వెలుగోడులో తెలుగుగంగ ముంపు రైతులకు నష్టపరిహారంకోసం వుద్యమానికి స్వయంగా నేతృత్వం వహించి చారిత్రాత్మక విజయం సాధించారు. రాయలసీమ కరువుకు వ్యతిరేకంగానూ, రాయలసీమ అభివృద్ధి కొరకు సాగిన సమైక్య ఆందోళనలో ఆయన పాల్గొన్న తీరు ఇతర రాజకీయ శ్రేణులకు కూడా స్ఫూర్తినిచ్చింది. దళిత, గిరిజనోద్యమాలకు ఆయన కొండంత అండగా నిలిచారు. విజయనగరం, ఉభయగోదావరిజిల్లా గిరిజనుల మనస్సుల్లో శాశ్వత స్థానాన్ని పొందారు. గుంటూరు, అనంతపురంజిల్లాల రైతుకూలీ ఉద్యమాలకు ఆయన ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. నెల్లూరు, ఒంగోలు, కృష్ణాజిల్లా రైతుకూలీ ఉద్యమాలకు సన్నిహితంగా బాసటగా నిలిబడ్డారు.

6 సం॥ల జైలుజీవితం , 14 సం॥ల అజ్ఞాత జీవితం గడిపారు. కోర్టులలో కేసులను స్వయంగా వాదించు కున్నతీరూ, 1971లో నందికొట్కూరు కోర్టులో "నరహంతక జలగం వెంగళరావును ఉరితీయాల"ని ఆయన చేసిన ప్రకటనా ఎమ్మెస్ వర్గ పోరాటతత్వానికి, వర్గ శత్రువుపట్ల కరకుదనాకి నిదర్శనం.

1986లో రైతుకూలీ పేదల సంఘం సంస్థాపక కార్యదర్శిగా, 1991లో రైతుకూలీ సంఘంలో ఐక్యమైన నాటి నుండి చనిపోయే వరకు రాష్ట్ర అధ్యక్షులుగా సంస్థకు నేతృత్వం వహించారు.

కా॥ ఎమ్మెస్ మరణం పీడిత ప్రజావుద్యమాలకు ప్రత్యేకించి రైతాంగ ఉద్యమానికి తీరనిలోటు. అయినా కన్నీరు వత్తుకుంటూనే విప్లవ విజయంపట్ల కార్మిక-కర్షక రాజ్య స్థాపనపట్ల కామ్రేడ్ ఎమ్మెస్ ఎంత అచంచల విశ్వాసంతో కృషి చేశారో అంతే విశ్వాసంతో విప్లవ విజయం కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతామని ప్రతిన బూనుదాం.

రైతు కూలీ సంఘం (ఆంప్ర) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కనమతరెడ్డి అంజరెడ్డికి

విప్లవ జోహార్లు



జననం : 1917 మరణం : 2001

కనమతరెడ్డి అంజిరెడ్డికి విప్లవ జోహార్లు !!

రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) రాష్ట్ర ఉపాధ్యక్షులు పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కనమతరెడ్డి అంజిరెడ్డి 2001 ఆగస్టు 1వ తేది రాత్రి గం. 10. 10ని.లకు ప్రగడవరం (వ।।గోదావరిజిల్లా) గ్రామంలో అమరులయ్యారు. 84 సంవత్సరాల నిండు జీవితంలో 64 సంవత్సరాల కాలం పీడిత ప్రజల కోసం, కష్టజీవులకోసం, నిర్విరామంగా శ్రమించారు. నిరాడంబరంగా జీవించారు. 2001, జూలై నెలలో హైదరాబాదులో జరిగిన రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కా।। అంజిరెడ్డి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివాసీ హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పడి ఆగస్టు 4,5 తేదిలలో పశ్చిమగోదావరిజిల్లా ఏజెన్సీ మండలాల్లో పర్యటించాలని రాష్ట్రకార్యవర్గం నిర్ణయించింది. ఈ పర్యటనలో ప్రధాన పాత్ర వహించవలసిన కా।। అంజిరెడ్డి ఈలోపునే తీవ్ర అస్వస్థతకు గురయ్యి మరణించటం దిగ్భ్రాంతికి గురిచేసింది.

కా।। అంజిరెడ్డి తన 20 సంవత్సరాల వయసులో మొదట జాతీయోద్యమంలోనూ, తర్వాత రైతాంగ ఉద్యమంలోనూ ప్రవేశించారు. 1942లో పశ్చిమగోదావరి జిల్లా ప్రగడవరంలో కమ్యూనిస్టు పార్టీ సెల్లు ఏర్పడింది. నాటి నుండీ చనిపోయేవరకూ కా।। అంజిరెడ్డి ఎర్రజెండాను చేతపట్టి, పీడిత ప్రజలపక్షాన నిలబడ్డారు. అంకంపాలెం మొఖాసా భూములను పేదప్రజలు దక్కించుకొనేలా చేయడంలో ఆయనది నాయకత్వ పాత్ర. రంగాపురం గ్రామాన్ని, కాలనీని ఏర్పచడంలోనూ, ఆ ప్రాంతంలో సాగిన జమీందారీ, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలోనూ కా।। అంజిరెడ్డి నాయకత్వం వహించారు. ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం సాగుతున్న కాలంలో నైజాంకి ఆనుకొని వున్న ప్రాంతాల కమ్యూనిస్టులను ప్రభుత్వం అరెస్టు చేస్తున్న కాలంలో కా।। అంజిరెడ్డి డిటెన్యూగా 4 1/2 సంవత్సరాలు (1948-52) కడలూరు జైలులో గడిపారు. 7వ తరగతి వరకు చదువుకొన్న కా।। అంజిరెడ్డి జైలులోనే ఇంగ్లీషు, హిందీ నేర్చుకున్నారు. సిద్ధాంత గ్రంథాలను అధ్యయనం చేయటం, చేయించటం చేశారు. తర్వాత కా।। అంజిరెడ్డి ప్రగడవరం గ్రామానికి 13 సం।।లు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక అవుతూ వచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం తపన పడ్డారు.

1964- 69 సంవత్సరాలలో కమ్యూనిస్టుపార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా వుంటూనే 1969లో జరిగిన టి. నర్సాపురం రైతుకూలీ సదస్సు అనంతరం టి. నర్సాపురం, చింతలపూడి, జీలుగుమిల్లి ప్రాంతాలలో ముందుకు వచ్చిన రైతుకూలీ పోరాటాలలో కా।। అంజిరెడ్డి ముఖ్యపాత్ర వహించారు. వట్టి నారాయణరావు దౌర్జన్యం కేసులో కా।। అంజిరెడ్డిని ప్రభుత్వం అరెస్టుచేస్తే ప్రగడవరంలో బంద్ జరిగింది. ప్రజలపక్షాన నిలబడినందుకు గానూ కా।। అంజిరెడ్డిని ప్రభుత్వం 1971 జనవరిలో టాడా కేసు కింద అరెస్టుచేసి తన ఫాసిస్టుతత్వాన్ని చాటుకుంది. ఆ కేసు నేటికీ నడుస్తూనే వుంది. 1992 మర్రిగూడెం భూపోరాటంలో కా।। వేగేశ్న సత్తిరాజుగారు అమరులైనారు తర్వాత ఆ పోరాటాన్ని, ప్రజలు సాధించుకున్న విజయాలను నిలబెట్టుకొనేందుకు కా।। అంజిరెడ్డి తీవ్రంగా కృషి చేశారు. ఫలితంగా 80 ఎకరాల భూస్వాముల జిరాయితీ భూములు, 300 ఎకరాల బీడు భూములకు పట్టాలు వచ్చాయి. పోలవరం ప్రాంతంలో ఉన్న గిరిజన భూపోరాటాలలో 1992నుండి కా।। అంజిరెడ్డి మమేకమయ్యారు. అక్కడి ఉద్యమ ప్రతి అవసరంలోనూ వెన్నంటి నిలిచారు.

కా।। అంజిరెడ్డి కమ్యూనిస్టు రాజకీయాలలో ప్రవేశించిన కాలం ఉజ్జ్వలమైనది. ఆ ఉద్యమాలు వెనుకపట్టు పట్టిన తర్వాత ఈనాడు ప్రజల కోసం పనిచేయడం పిచ్చితనంగా ఎంచబడుతున్న తరుణంలో కూడా కా।। అంజిరెడ్డి మార్క్సిస్టు సిద్ధాంతంపై తన విశ్వాసాన్ని ఏ మాత్రం సడలించలేదు. ఆయన నిరాడంబరత, నియమబద్ధత, రాజకీయ, నిర్మాణ విషయాలలో సూత్రబద్ధమైన వైఖరి నేటి కార్యకర్తలకు ఆదర్శప్రాయమైనవి.

అమరులకు విప్లవ జోహార్లు



కామ్రేడ్ పురుషోత్తమ్ పాలీ

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలో ఆదివాసి ప్రజల కోసం కృషిచేస్తూ అమరుడయ్యారు.



కొండమొదలులో **కామ్రేడ్స్ మడెం లక్ష్మయ్య, కుంజం రాజు**ల స్మారక స్తూపాలు



కామ్రేడ్ మోషే - సోమయ్య

కొండ మొదలు గిరిజన ఉద్యమాలలో 60నుండి 81 చనిపోయె వరకు.



కామ్రేడ్ కారం పార్వతి



కామ్రేడ్ జెన్ని తిరపతి



కామ్రేడ్ పీతా శివన్నాధం

రైతు కూలీ సమస్యలపై పని చేస్తు గూండాల దాడులకు బలైనారు.



కామ్రేడ్ కమల

13 సంవత్సరాల వయస్సు నుండి రైతుకూలీ, గిరిజన ఉద్యమంలో, కళారంగంలో కృషిచేసి అనారోగ్యంతో మరణించింది.

జిల్లాల మహాసభలు, సదస్సులు



ఉభయగోదావరి జిల్లా మహాసభలో ప్రసంగిస్తూన్న కామ్రేడ్ కనమతరెడ్డి, అంజిరెడ్డి, వేదికపై ఎడమ నుంచి కామ్రేడ్స్ చిట్టిబాబు, ఇల్లా రామిరెడ్డి, వనచర్ల సుబ్బారావు, మండ్ల సుబ్బారెడ్డి, జె. కిషోర్‌బాబు



కృష్ణాజిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కె.ఆర్.చౌదరి, వేదికపై ఎడమ నుండి కామ్రేడ్స్ మండా జార్జి, జె.జగన్, పి.జస్వంతరావు, భార్గవశ్రీ.




గుంటూరుజిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న కామ్రేడ్ మరియమ్మ, వేదికపై కామ్రేడ్స్ వెంకటేశ్వర్లు, విశ్వ మోహనరెడ్డి, ముత్తిరెడ్డి శ్రీరాములు



ఉభయగోదావరిజిల్లాల సారా వ్యతిరేక సదస్సులో ప్రసంగిస్తున్న కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి



రాజమండ్రిలో జూలై 10, 1995న 170 చట్టం రద్దు వ్యతిరేక రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న కామ్రేడ్ జోగారావు, వేదికపై ఎడమ నుంచి జనార్థనరావు, ఇల్లా రామిరెడ్డి, బి.డి. శర్మ, జయప్రకాష్‌రావు, ఎమ్మెస్.



అనంత పురం సదస్సులో కామ్రేడ్ యం.యస్.



కరువుపై గూడురు సదస్సులో ప్రసంగిస్తున్న కామ్రేడ్ మిప్పాళ్ల భార్గవశ్రీ, వేదికపై సునీత, సి. పెద్దన్న, జె. కిషోర్ బాబు.



కృష్ణాజిల్లా సదస్సులో ప్రసంగిస్తున్న వి. హనుమంతరావు: వేదికపై ఎడమ నుంచి దివికుమార్, జస్వంతరావు, మండ్ల సుబ్బారెడ్డి, పి.వి. ఆర్.భాస్కరరావు, వై.సోని

జిల్లాలలో సభలు, ప్రదర్శనలు



కొవ్వూరులో ఫిబ్రవరి, 1992లో జరిగిన గిరిజన, గిరిజనేతర, పేదల రాష్ట్ర సదస్సు సందర్భంగా జరిగిన ఊరేగింపు అగ్రభాగ దృశ్యం.



జూలై 10, 1996 రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర సదస్సు సందర్భంగా పతాకావిష్కరణకు హాజరైన నాయకులు.



విశాఖలో సెప్టెంబరు 18, 2000న జరిగిన ఆదివాసీ హక్కుల వేదిక నాయకత్వాన జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న గిరిజనులు.



విశాఖలో గిరిజన కార్పొరేషన్ ఆఫీసు ముందు ధర్నా చేస్తున్న వేలాది గిరిజనులు.



విజయనగరంజిల్లా రైతుకూలీ సంఘం జిల్లా మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ దృశ్యం



విశాఖపట్నంలో మే 7, 1917న జరిగిన బహిరంగ సభలో గిరిజన మహిళల మధ్యలో ప్రముఖ రచయిత్రి మహాశ్వేతాదేవి.



విజయనగరంలో మే 7, 2000న జరిగిన జెన్ని తిరుపతి సంస్మరణ సభలో రెడ్ శాల్యూట్ చెప్తున్న గిరిజన ప్రజలు.



విజయనగరంలో మే 7, 2000న కామ్రేడ్ జెన్ని తిరుపతి సంస్మరణ సభ సందర్భంగా వేలాది ప్రజల నుండి రెడ్ శాల్యూట్ స్వీకరిస్తున్న కామ్రేడ్స్ ఎమ్మెస్, కానూ సన్యాల్, కొల్లిపర వెంకటేశ్వరరావు.

అమరవీరుల సభలు...



ఉపన్యసిస్తున్న వారు గొరకల రాంబాబు (అమరులైనారు)



ఎడమ నుండి కుడివైపుకి చివరన కూర్చున్నవారు గుబ్బల సుబ్బారావు (అమరులైనారు)



కృష్ణా జిల్లా అమరవీరుల సంస్మరణ సభ సంధర్భంగా చల్లపల్లి 'అమర్ నగర్'లో ఎర్రజెండా ఆవిష్కరణచేస్తున్న కామ్రేడ్ ఎమ్మెస్



ఇసుక పల్లి అమరవీరులు



హైదరాబాద్‌లో ధర్నా



20-8-97 వెలుగోడులో ధర్నా



చెరువు లోతట్టు భూమికోసం వాకాతిప్ప దళితుల ఆందోళన



శ్రీకాకుళం జిల్లాలో ఎర్రజెండా కామ్రేడ్ ఎమ్మెస్ ఆవిష్కరణ

అనుబంధాలు


★ మనుగోపాల గిరిజనుల పోరాటం
★ బొమ్మనహాళ్‌లో భూస్వామ్య శక్తులఘాతుకం
★ దుగ్గేరు గిరిజనులపై భూస్వాముల దాడి
★ గుంటూరు జిల్లాలో పురోగమిస్తున్న రైతుకూలీ ఉద్యమం
★ దుగ్గేరు అలజడులపై అధ్యయన బృందం
★ 1/70 చట్టాన్ని సవరించే ప్రయత్నాన్ని ప్రతిఘటించండి
★ అక్రమసారాపై కోరాఫుట్‌జిల్లా అదీవాసీల పోరాటం
★ గద్దమడుగు గిరిజనుల జీవించేహక్కుకై పోరాటం
★ అణచబడ్డ ప్రజలంతా తిరగబడండి
★ అనంతపురం జిల్లాలో శోత్రీయం భూములకోసం పోరాటం
★ పల్నాటి ఏరియాలో భూములకోసం పోరాటం
★ ప్రకాశం జిల్లాలో భూముల కోసం పోరాటం
★ కృష్ణాజిల్లాలో మిగులుభూములు, ఇళ్ళస్థలాలకోసం పిలుపు
★ కృష్ణా మిగులు జలాల పంపకంకోసం - కా॥ ఎమ్మెస్

★ పోచంపాడు వరదకాలువ కోసం
★ అనంతపురం జిల్లాలో కరువు నివారణకోసం
★ ప్రకాశం జిల్లాలో కరువు నివారణ కోసం
★ విజయనగరం జిల్లాలో కరువునివారణ కోసం
★ నెల్లూరు జిల్లాలో తెలుగుగంగ జలసాధన కోసం
★ పశ్చిమకృష్ణాలో కరువు నివారణ కోసం
★ గోదావరి జిల్లాల్లో తుపాను బాధిత ప్రజల పోరాటం
★ కృష్ణానది వరద నివారణలో ప్రభుత్వ వైఫల్యం
★ డంకెల్ ప్రతిపాదనలపై పోరాటాలకు సిద్ధంకండి
★ డంకెల్ డ్రాఫ్టుపై ప్రధానమంత్రికి బహిరంగ లేఖ
★ పత్తి రైతుల ఆత్మహత్యలపై
★ రొయ్యల రైతాంగ సమస్యలపై
★ పొగాకు రైతుల సమస్యలపై
★ ఉప్పురైతుల సమస్యలపై
★ నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులపై పోలీసు కాల్పులు



మనుగోపాల గిరిజనులపై పోలీసుల, భూస్వాముల హత్యాకాండను ఖండించండి! గిరిజనుల న్యాయమైన పోరాటాన్ని బలపరచండి!!

ఒకప్పుడు అక్కడ ప్రభుత్వం లేదు. గంగోలి ఎస్టేటుదారు అనబడే హుకుంపేట జమీందారే అక్కడ పాలకుడు. ఇపుడు ప్రభుత్వం అనేది ఉంది. అయితే ఆ ప్రభుత్వం ఈ జమీందారు కనుసన్నల లోనే నడుస్తుంది. కాదు. కాదు. జమీందారే స్వయం గా ప్రభుత్వాన్ని నడుపు తాడు. జాతీయోద్యమ కాలంనుంచి ప్రజా వ్యతిరేకులుగా నిలచిన ఈ కుటుంబం అనేక అక్రమ పద్ధతుల ద్వారా 3,600 ఎకరాల భూమి సంపా దించింది. ఎన్నో దౌర్జ న్యాలు, దుర్మార్గాలు చేసింది. చేయించింది. ఇటీవలే ఏజెన్సీ గిరిజన సంఘం మనుగోపాల గ్రామ మహిళా కమిటి సభ్యురాలు కామ్రేడ్ కారం పార్వతి నిండు ప్రాణాన్ని జమీందారు రాంపండు, వీసుబాబులు బలికొనడం వారి దుర్మార్గపు నరహంతక చరిత్ర యొక్క కొనసాగింపే. చనిపోవాల్సిన కా॥ మిడియం రాజు, సున్నం రాములమ్మ, మిడియం భూదేవి తదితర గిరిజనుల చిందిన నెత్తుర్లో తడిసిన హుకుంపేట మాజీ జమీందారు హోతా శ్రీరామచంద్రమూర్తి అనే రాంపండు అతని సోదరుడు విశ్వేశ్వరరావు అనే వీసుబాబులు, పోలీసు అధికార్లు కలసి మనుగోపాల, కుంకాల ప్రాంతాల గ్రామాల గిరిజన పోరాటాన్ని అణచేందుకు ఇటీవల కుట్రలు పన్నారు.



మనుగోపాల కాల్పులకి నిరసనగా కలెక్టరుతో రైతుకూలీ సంఘ ప్రతినిధులు

పాతకుంకాల, కొత్త కుంకాల, జిళ్ళెళ్ళగూడెం, పేండ్రాల, మనుగోపాల గిరిజనులు అనేక సంవత్సరాలుగా తమ పెద్దలు మోళ్ళుపీకి, పోడుకొట్టిన భూములను హుకుంపేట జమీందారీ కుటుంబం అన్యాక్రాంతంకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇదంతా 1917 నుంచి షెడ్యూలు ప్రాంతాల భూబదలాయింపుల నిరోధక చట్టం అమలులో ఉన్న ప్రాంతాలే. 1947 తర్వాత ప్రభుత్వం షెడ్యూలు ప్రాంతంగా ప్రకటించిన గ్రామాలే. ఏజెన్సీ గిరిజన సంఘ నాయకత్వాన ఇటీవల కాలంలో సాగుతున్న గిరిజన పోరాటం మరల ప్రజలను ఐక్యపరిచింది. పోరాటం మరల రంగంమీదకు వచ్చింది.

కొనసాగుతున్న మనుగోపాల, కుంకాల గిరిజన ఉద్యమం

1968లో ప్రారంభం అయి ఎంతో నిర్బంధాన్ని ఎదుర్కొని భూపోరాటం సాగిస్తూ భూములను నిల బెట్టుకున్న ప్రాంతంగా కొండమొదలు గిరిజన ఉద్యమం ఉంది. కొండమొదలు ఉద్యమ ప్రేరణతో దేవీపట్నం, పోలవరం మండలాల్లో గత 10 సంవత్సరాలుగా భూములకోసం ఉద్యమం క్రమంగా నిలదొక్కుకుంటున్నది. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లో గిరిజన పోరాటం సాగుతూ ఉంది. ఈ క్రమంలో పోలవరం మండలం వెంకటరెడ్డి గూడెం, రామన్న పాలెం, గుంజవరం గ్రామాల గిరిజనులు గిరిజన సంఘ నాయకత్వాన సంఘటితపడి భూపోరాటం ప్రారం భించారు. 1993 నుండి కుంకాల ప్రాంతంలో ఏజన్సీ గిరిజన సంఘం తన ప్రచార కార్యకలా పాలు సాగిస్తూ వచ్చింది. పోరాట చరిత్ర కలిగిన కుంకాల ఏరియాలోని ఐదారు గ్రామాల గిరిజన ప్రజానీకం (మనుగోపాల, పేండ్రాల, జిళ్ళెళ్ళ గూడెం, కొత్త కుంకాల, పాత కుంకాల తదితర) 1992 నుండి తమ మధ్య భూస్వాములు నృష్టించిన అనైక్యత నుండి బయటపడి ఐక్యం కావడం ప్రారం భించారు. పాత కుంకాల గ్రామంకి చెందిన కొక్కెర చంద్రయ్య గారి భూమిని జమీందారు మనిషి అయిన సద్గురు మూర్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడు. ఈ అన్యాయాన్ని వ్యతిరేకించిన కొక్కెర చంద్రయ్య గారిని, వారి కుటుంబ సభ్యులను అక్రమంగా అరెస్టు చేశారు. వారి అరెస్టులను ఖండిస్తూ చంద్రయ్యగారి భూమి చంద్రయ్యగారికే దక్కాలని గిరిజన సంఘం రంగంలోకి దిగింది. గిరిజన ప్రజలంతా జమీందారుకి వ్యతిరేకంగా చంద్రయ్యగారి వెనక నిలబడ్డారు. గిరిజనులు అనైక్యత నుంచి బయట పడి క్రమంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా భూమి సమస్యపై పిటీషన్లు పెట్టటం ప్రారంభిం చారు. 1996 నాటికి గిరిజనులు పిటీషన్లు పెట్టటమే మాజీ జమీందారు రాంపండు కి ఆగ్రహం కల్గించింది.

1996 మార్చి, సంఘటన :

ఈ ఫ్యూడల్ భూస్వామి గిరిజనులకి ఒక పాఠం నేర్పాలని నిర్ణయించుకున్నాడు. 1996 మార్చి 19, 20 తేదీలలో ఉగాది పండగ సందర్భంగా రెండు ట్రాక్టర్లు నిండా గుండాలతో, బాంబులతో మను గోపాల, కుంకాల గ్రామాలపై దాడికి వెళ్ళాడు. 19వ తేదీన కుంకాల, 20వ తేదీన మనుగోపాల గ్రామా లపై దాడి చేసాడు. పంటలు దొంగిలించారు. బంగారం అపహరించారు. మహిళలను అవమాన పరిచారు. కారం వెంకటేశ్వరరావు అనే గిరిజన నాయకుడిని కిడ్నాప్‌చేసి చిత్రహింసలు పెట్టారు. కాళ్ళు పట్టుకొమ్మని గ్రామాల యువకులను ఆదేశించాడు. పాగాకు బ్యారన్ మంటల్లో పడవేస్తానని కాళ్లు చేతులు కట్టి తోయమని తన అనుచరులకి ఆజ్ఞాపించాడు. ఈ విధంగా బీభత్సం సృష్టించిన ఆ చీకటి రాత్రులను ఆ గ్రామాల ప్రజలు ఎన్నటికి మరచిపోరు. రాంపండు

సాగించిన ఈ బీభత్సకాండ ఇతర గ్రామాల గిరిజనులలో ఆగ్రహావేశాలను కల్గించింది. ఏజెన్సీ గిరిజన సంఘం సహజంగానే స్పందించింది. ఏప్రియల్ నెలలో ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వేయి మందికి పైగా గిరిజనులు మండల కార్యాలయాన్ని ముట్టడించారు. రాంపండుపై యస్.సి., యస్.టి. అత్యా చారాల చట్టం క్రింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరు అనుమతి లేనిదే నేనేం చేయ లేనని యం.ఆర్.వో. చేతులెత్తేశాడు. గిరిజన సంఘం కుంకాల, మనుగోపాల గిరిజన ప్రజలను కదలించి అండగా నిలచింది. ఫలితంగా 1996 ఏప్రియల్ అనంతరం మనుగోపాల, కుంకాల ప్రాంత గిరిజనులు 300 ఎకరాల మామిడి, జీడిమామిడి తోటలను స్వాధీనం చేసుకుని పంటలను సమిష్టిగా పంచుకున్నారు. మరో 50 ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిని స్వాధీనం చేసుకుని జొన్నపంటను పండించుకుని సమిష్టిగా పంచుకున్నారు. 1997 తొలకరిలో జమీందారు చేసిన కుట్రలకు ప్రభుత్వం పూర్తిగా వత్తాసు పలికింది.

ఇదే సమయంలో (జూన్) పోలచర్ల, పి.రాజవరం సంఘటన అనంతరం పోలీసు యంత్రాంగం ప్రభుత్వ విధానంలో భాగంగా గిరిజన ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం అమలు జరిపింది. రెడ్డిగణపవరం, పోలచర్ల, పండువారిగూడెం తదితర గ్రామాలలో డి.యస్.పి బ్రహ్మారెడ్డి అమలు జరిపిన నిర్బంధ కాండకి నిరసనగా ప్రజాతంత్ర ఉద్యమం ముందుకు వచ్చింది. హైకోర్టు ప్రభుత్వ వైఖరిని ఖండించి రెడ్‌క్రాస్‌ను గిరిజనుల వైద్య సదుపాయం కొరకు పంపించింది. ప్రభుత్వ పోలీసుల నిర్లక్ష్య, నిర్బంధ పద్ధతులను హైకోర్టు విమర్శించింది. డి.యన్.పి. బ్రహ్మారెడ్డి స్థానంలో ప్రభుత్వం కోటేశ్వరరావుని తీసుకొచ్చింది. సెప్టెంబరు 24న హైద్రాబాదులో జరిగిన గిరిజన, గిరిజనేతరుల సమావేశం ప్రభుత్వం గిరిజన పోరాటాలను అణచడానికి కృతనిశ్చయంతో ఉందనీ, అయితే ప్రజాతంత్ర వాదులను మోసగించే వంచనా శిల్పాన్ని జోడించాలని నిశ్చయించుకుంది అని అర్థం అయింది. 1996 ఆగస్టు బూసరాజుపల్లి సంఘటన నుంచి రెవిన్యూ యంత్రాంగాన్ని పక్కనపెట్టి పోలీసులకే ఏజెన్సీను కట్టబెట్టాలన్న నిర్ణయాన్ని బ్రహ్మారెడ్డి బదిలీ తర్వాత కూడా కొనసాగించాలనే నిర్ణయించుకుంది.

ప్రభుత్వ అండతో మరల 1997 సెప్టెంబరు నుంచి రాంపండు కొత్త కుట్రలను రూపొందించుకున్నాడు. 1996లో పిటీషన్ పెట్టినందుకే దాడులు చేసిన రాంపండు భూములు ఆక్రమించుకొన్నందుకు రెచ్చిపోయి కుట్రలను తీవ్ర పరిచాడు.

ప్రజాశత్రువుల దాడి

నాల్గవతేదీ తెల్లవారుఝామున ప్రశాంతంగా ఉన్న మనుగోపాల గ్రామంపై శత్రు సైనికులు దాడిచేసినట్లు యస్.పి. రవిగుప్త నాయకత్వంలో 200 మంది పోలీసులు పెద్దగా అరుస్తూ మనుగోపాల గ్రామంపై టియర్‌గ్యాస్ వేస్తూ వచ్చారు. ప్రజలు నిబ్బరంగానే టియర్‌గ్యాస్ నుండి రక్షణ తీసుకుంటూ పోలీసులను నిలవేసారు. మహిళలు రాంపండు, వీసుబాబు లను తీసుకెళ్ళకుండా అడ్డుకుంటూ యం.ఆర్. వో. రావాలని స్పష్టం చేసారు. డి.యస్.పి. యం.ఆర్.వో అక్కడ ఉన్నారు. అక్కడ మాట్లాడుకుందాం రమ్మంటూ మైదాన ప్రాంతం వైపు ప్రజల్ని నెట్టుకుంటూ తెస్తుంటే మహిళలు పోలీసులను, డి.యస్.పి చర్యలను నిరసిస్తూ ఉండగా గిరిజనులు, ముఖ్యంగా మహిళలు నిబ్బరం ప్రదర్శించారు. ప్రజల నిబ్బరం ఫ్యూడల్ శక్తులకు వణుకు పుట్టించింది. ఆ వణుకులో నుంచి రాంపండు, వీసుబాబులు పట్టరాని ఆవేశంతో ఊగి పోయారు. పోలీసుల నుంచి తుపాకులు లాక్కుని కాల్పులు సాగించారు. ముందు కా॥ మిడియం రాజు నేల కూలాడు. తర్వాత కామ్రేడ్ కారం పార్వతిని కాల్చేసారు. మిడియం భూదేవి, నున్నం రాములమ్మలను కాల్చగా గాయపడ్డారు. తమ పథకం పూర్తిచేసుకుని కొన ఊపిరితో కొట్టుకుంటున్న గిరిజనులను అలాగే వదిలివేసి ఎలాంటి కనికరం లేకుండా దొంగల్లా పారిపోయారు. అసలు ఎవరు గాయవడ్డారన్నది చూసుకోకుండా వెళ్ళిపోయారంటే వీళ్ళ అమానుషత్వం పిరికితనం అర్థం అవుతుంది.

తర్వాత పోలీసులు, భూస్వాములు ప్రచారం చేసినట్లు గిరిజనులు ఆవేశంతో, కక్షతో ఉండే ఉంటే 3వ తేదీనుంచి 4వతేదీ ఉదయం వరకూ 24గంటల పాటు మనుగోపాల గ్రామంలో ప్రశాంతంగా ఉండ గలిగేవారు కాదు. భూమి సమస్యపై మాట్లాడాల్సిన యం.ఆర్.వో. వస్తాడని, వస్తున్నాడని చెప్పి వంచించుతూ గిరిజనులపై మారణ హోమం జరిపి మరోసారి జమీందారు రాంపండుకి వ్యతిరేకంగా గిరిజనులు పోరాడకుండా "బుద్ధి" చెప్పేందుకే పోలీసులు ఈ దాడికి రూపకల్పన చేసారు.

కాల్పులు జరిగిన వెంటనే ప్రజలు సమీక్రతులైనారు. గిరిజన సంఘ కార్యకర్తలే గాయపడిన వారిని తమ స్వంత ఖర్చుతో ఎంతో ఇబ్బందులు పడి కాకినాడ హాస్పటల్‌లో చేర్చారు. అనంతరం రాష్ట్ర వ్యాపితంగా ఏర్పడిన నిరసన చూసి ప్రభుత్వం గాయపడిన వారికి వైద్య సహాయం అంద చేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది.

మరునాడు అంటే నవంబరు 5వతేదీన పార్వతి భౌతికకాయాన్ని ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రజలకి అందరికీ చూసే అవకాశం లేకుండా ఖననం చేయాలని పూనుకుంది. గిరిజన ప్రజానీకం ఈ కుట్రలన్నింటినీ గమనించారు. గిరిజన సంఘ కార్యకర్తలు, అల్లూరి సీతారామరాజు యువజన సంఘ సభ్యులు నవంబరు 5న రాస్తారోకో చేశారు. మనుగోపాల గ్రామంలో అన్ని గ్రామాల గిరిజనులు సమావేశం అయ్యారు. కామ్రేడ్ పార్వతికి జోహార్లు చెప్పి భూపోరాటాన్ని కొనసాగించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. అనేక పోరాటాల ఫలితంగా చట్టం కల్పించిన పెసా, వన్ ఆఫ్ సెవన్టీ అమలు కోసం సాగుతున్న పోరాటం ఆపబోమని ప్రతిజ్ఞ చేశారు.

ఈవిధంగా కుంకాల, మనుగోపాల భూపోరాటం తరతరాలుగా గిరిజనులు చేస్తున్న భూపోరాటంలో భాగమే. శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాటం నుంచి ఈనాటి వరకూ సాగుతున్న గిరిజన ఉద్యమంలో భాగమే. ఎన్ని అవాంతరాలు వచ్చినా, అడ్డంకులు ఎదురైనా గిరిజన ప్రజా ఉద్యమం వెనకంజవేయదు.

ఈనాడు మనుగోపాల, కుంకాల గిరిజనులు ఆ మాటకు వస్తే పశ్చిమగోదావరిజిల్లా గిరిజనులు వంటరివారుకాదు. శ్రీకాకుళం ఉద్యమం ప్రేరణతో కొనసాగుతున్న విజయనగరం గిరిజనోద్యమం వారికి అండగా ఉంది. కొండమొదలు, దేవీపట్నం, తూర్పుగోదావరి గిరిజన పోరాటాలు వీరిని వెన్నంటి ఉన్నాయి. ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాద్, ఆదివాసీ, రైతుకూలీ ఉద్యమాలు బాసటగా నిలుస్తాయి. రాష్ట్రవ్యాపితంగా ఎందరో ప్రజాతంత్ర శక్తులు మనుగోపాల దాడిని ఖండిస్తూ నిలిచారు. రాష్ట్రవ్యాపితంగా భూస్వాములచే పీడించబడుతున్న పేద రైతాంగం, దళిత ప్రజలు అండగా ఉంటారు. జీవిత భద్రతకోసం పోరాడుతున్న కార్మికవర్గ పోరాటాలు జీవించే హక్కుకోసం సాగుతున్న గిరిజన పోరాటాలకి అండగా ఉంటాయనే విశ్వాసంతో గిరిజనోద్యమం ఉంది.

అంతిమంగా రాంపండులు, పోలీసు అధికారుల కుట్రలు వమ్ముఅయి ఓడించ బడతాయి. గిరిజన ఉద్యమం పీడిత ప్రజల ఉద్యమంలో భాగంగా విజయవంతం అయి తీరుతుంది.

జోహార్ కామ్రేడ్ కారం పార్వతి!


గిరిజన రైతుకూలీ ఉద్యమాలు వర్థిల్లాలి!!

(ఏజన్సీ గిరిజన సంఘం, ప.గోదావరిజిల్లా
15.11.'97న
విడుదల చేసిన బుక్‌లెట్ సంక్షిప్త రూపం)

అనంతపురంజిల్లా బొమ్మనహాళ్ గ్రామంలో రైతుకూలీ సంఘం సభ్యులపైనే, ప్రజలపైన భూస్వామ్యశక్తుల ఘాతుక అమానుష దాడులను ఖండించండి!

అది 17.7.98 ఉదయం 6 గంటల సమయం. బొమ్మనహాళ్ గ్రామంలో భూస్వామ్య పైశాచికత్వం వీరంగం ప్రారంభించిన సమయం. బీహారులో భూస్వామ్య గూండా ముటాలు దాడులు చేస్తున్న తరహాలోనే ఇక్కడ భూస్వామ్య, గూండా ముఠాలు రైతుకూలీ సంఘం సభ్యుల ఇళ్లపై విరుచుకుపడ్డాయి. వేటకొడవళ్లు, గొడ్డళ్లు, ఇనుపరాడ్లతో ఆదమరపులోవున్న సభ్యులను నరకడం ప్రారంభించారు. ఈ గూండా గుంపు చేసిన దాడులలో ముప్పైఒక్క మంది తీవ్రంగా గాయ పడ్డారు. వీరిలో కొంత మంది వికలాంగులయ్యే ప్రమాదం వుంది.

బొమ్మనహాళ్ గ్రామంలో అగ్రకుల భూస్వామ్య శక్తులు అన్ని అధికారాలను గ్రామ వనరులను, డీలర్‌షిప్‌లను తమ కబంధహస్తాల్లోనే వుంచు కొన్నారు. మాజీ సమితి అధ్యక్షుడు రామప్ప కుటుంబం దౌర్జన్యాలకు, దాడులకు అంతులేదు. ప్రజలను ఎన్నిరకాలుగా దోచుకోవాలో అన్ని రకాలుగా దోచుకుంటున్నారు. చౌకడిపో చౌకడిపో కాదు. అది అధిక ధరల డిపో. తూనికలు, కొలతలు శుద్ధ తప్పుడువి. అగ్రకుల దురహంకారానికి హద్దేలేదు. సి.పి.ఐ (యం.యల్)-జనశక్తి అభ్యర్థికి పోలింగ్ ఏజంట్‌గా రైతుకూలీ+వడ్డెర కులస్తుడు కూర్చున్నాడు. పోలింగ్ బూత్‌కి అగ్రకుల భూస్వామి వచ్చినప్పుడు లేవలేదని కులంపేరుతో దూషిస్తూ బయటకు లాగి కొట్టాడు. అతని కొడుకు మోహన్‌బాబు అగ్రకుల దురహంకారానికి నిదర్శనం మాత్రమే.



భూస్వాముల అమానుషదాడికి గురైన రైతుకూలీ సంఘం సభ్యులలో ఒకరు

భూమి సమస్య-భూస్వామ్యశక్తులు

అనంతపురంజిల్లాలో గూడ భూసంస్కరణలు అమలుజరపలేదు. దొంగల్లు, పాముదుర్తిలాంటి భూస్వామ్య కుటుంబాలు వేల ఎకరాలు భూమిని కైవసం చేసుకొన్నాయి. కర్నాటక సరిహద్దు రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, హిందూపూర్ ప్రాంతాలలో కూడ భూస్వామ్య శక్తులు కొన్ని వేల ఎకరాల భూమిని కైంకర్యం చేపుకున్నాయి. భూసంస్కరణల చట్టాలు, బంజరు భూములు పేదలకు పంచడంలాంటి ప్రభుత్వ హామీలు నెరవేర్చలేదు. జమీందారీ, ఈనాందారీ రద్దు చట్టాలు చేసినప్పటికీ అనంతపురంజిల్లాలోనే 1 లక్ష ఎకరాలు శ్రోత్రీయం భూములు, 34 వేల ఎకరాల దేవాలయ భూములు, బినామీ పేర్లతో భూస్వామ్యశక్తులే అనుభవిస్తున్నారు. పేద, భూమిలేని రైతుల అనుభవంలో వున్న భూములను గూడ అధికార యంత్రాంగం అండదండలతో కబ్జాచేసి అనుభవిస్తున్నారు.

రైతుకూలీ పేదలు ఈ భూముల కోసం సంఘటితపడసాగారు. 1990 నుంచీ ఈ ఆందోళనా ఉద్యమం మొదలయింది. జిల్లా అధికారులకు మెమోరాండాలు సమర్పించారు, ప్రదర్శనలు చేశారు.

రైతుకూలీ ఉద్యమం

1990లో రైతుకూలీ పేదల సంఘం నాయకత్వాన మొదలైన ఉద్యమం రైతుకూలీ సంఘం-రైతుకూలీ పేదల సంఘం రెండు ఒక్కటిగా ఏర్పడిన తర్వాత కూడ సాగింది. అది 1995 నుంచి విస్తృత రూపం ధరించింది.

రాయదుర్గం, బళ్లారిలకు సమీపంలో వున్న బొమ్మనహాళ్, గోవిందవాడ, కొత్తపల్లి, కణేకల్లు, బెనకల్లు, మళ్యాం, రాయదుర్గం తదితర గ్రామాలలోని రైతుకూలీలు గూడ రైతుకూలీ సంఘంవైపు ఆకర్షితులయ్యారు. భూస్వామ్యదోపిడీ దౌర్జన్యా లకు వ్యతిరేకంగా రైతుకూలీ సంఘాల నిర్మాణం చేసు కున్నారు. భూస్వాముల అనుభవంలోని భూముల కోసం, తూనికలు, కొలతలలో వారు చేస్తున్న అక్రమాలకు, చౌకడిపో ద్వారా దోపిడీ, అగ్రకుల దురహం కారం, దౌర్జన్యాలకు వ్యతి రేకంగా నిటారుగా నిలబడ్డారు. శ్రోత్రీయం భూములు, దేవాలయ భూములు స్వాధీనం చేసుకున్నారు. అధికార యంత్రాంగం గూడ రైతుకూలీ ఉద్యమ హేతు బద్ధతకు, సంఘటిత శక్తికి తలవొగ్గక తప్పలేదు.

రాష్ట్ర ప్రభుత్వం కనుసన్న లలో బొమ్మనహాళ్ అగ్రకుల భూస్వామ్య శక్తులు, స్థానిక అధికార యంత్రాంగం రైతుకూలీ ఉద్య మాన్ని నెత్తురుటేరులలో ముంచడానికి కుట్ర పన్నాయి. కమ్మ పెత్తందార్లకు కృష్ణారెడ్డనే రెడ్డి పెత్తందారు, గుండా నాయకుడు తోడయ్యాడు. సారా కాంట్రాక్టర్లు తోడయ్యారు. రైతుకూలీలలో పెరిగిన చైతన్యం వీరందరికీ కంటగింపుగానే వుంది. రైతుకూలీ ఉద్యమాన్ని అణగదొక్కడానికి అందరూ కుమ్మక్కయ్యారు.

అసలు బొమ్మనహాళ్‌లో ఏం జరిగింది

బళ్లారి నివాసి ముండ్ల భూస్వామికి చెందిన సర్వే నెం.32, 37లోని 28 ఎకరాల మిగులు భూమిని ప్రభుత్వమే షెడ్యూల్డ్ కులాలకు చెందిన ముసలప్ప తదితరుల పేర పట్టాలిచ్చింది. బొమ్మనహాళ్ అగ్రకుల భూస్వాములు 1. వి.ఎ.వో. పయ్యావుల సీతారామప్ప, 2) మాజీ సమితి అధ్యక్షుడు పయ్యావుల రామప్ప, 3) మండల ఉపాధ్యక్షుడు బాబు, 4) ఉమేష్ తదితరులు రెవిన్యూ అధికారులను పట్టుకొని ఎస్.సిల పేర బినామీగా వుంచి 28 ఎకరాలు అనుభవిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సహజంగానే పట్టించుకోలేదు. 1996 సంవత్సరం నుండి అనేకమార్లు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా - తీసుకెళ్లగా ధర్మవరం ఆర్.డి.వో. గ్రామానికి వచ్చి పరిశీలించి బినామీ

లను రద్దుపరచి అర్హులైన పేదవారికి పట్టాలిస్తామని హామీనిచ్చారు. ఈ హామీని అమలు జరపకుండా రెవిన్యూ యంత్రాంగం భూస్వాములతో కుమ్మక్కయింది.

గ్రామ రైతు కూలీ సంఘం ఈ బినామీ అనుభవాన్ని అడ్డుకోవాలని నిర్ణయించుకొంది. ఈ భూములలో భూస్వాములను నాగళ్లు దున్న నీయకుండా అడ్డుకోవాలనుకున్నారు.

16.7.98వ తేదీన భూస్వాముల బంధు వర్గంలోని ఆంజనేయులు, ఆదెప్ప, హనుమంతప్ప కుమారులు భూములు దున్నడానికి వెళ్లగా గ్రామ రైతు కూలీ సంఘం సభ్యులు స్త్రీ పురుషులు 30 మంది వెళ్లి అభ్యంతరం చేశారు. రెవిన్యూ అధికారులు యిచ్చినహామీ ప్రకారం ఈ బినామీదార్లను తొలగించి పేదలకు భూమి పంచే వరకు దున్న కూడదని అడ్డుకొన్నారు. భూస్వాముల బంధువులు "మేము దున్నేదే. మీకు దిక్కున్న వారికి చెప్పుకోండి" అని దౌర్జన్యంతో హూంకరించారు. దానితో రైతు కూలీ సంఘం సభ్యులు నాగళ్లకు అడ్డంగా బైఠాయించి కూర్చున్నారు. భూస్వాముల బంధువులు "రేపు మీ అంతు చూస్తామని" హెచ్చరించి వెళ్లిపోయారు.

విజృంభించిన పైశాచికత్వం

16వ తేదీ రాత్రి పన్నిన పథకం ప్రకారం క్రూర భూస్వామ్య శక్తులు రైతుకూలీల నివాస ప్రాంతాలకు వెళ్లి రైతు కూలీలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడారు. "మేము భూమి దున్నుతున్నాము చేతనైతే రండి" అని హెచ్చరించి పొలానికి చేరుకొని తిరిగి వచ్చారు. గ్రామంలో గల రైతుకూలీ సంఘం సభ్యుడు వడ్డె శ్రీనివాసులు తన ఇంటికి వెళుచుండగా మొదట దాడిచేశారు. ముందుగా సిద్ధం చేసుకొన్న వేట కొడవండ్లు, గొడ్డండ్లు, రాడ్లతో వి.ఎ.ఒ. సీతారామప్ప తదితరుల నాయకత్వాన చుట్టుప్రక్కల గ్రామాలలో నమీకరించిన మూకతో ఒక్కసారిగా వెంబడించారు. ప్రాణాలను రక్షించుకోవడానికి గురుస్వామిగారి ఇంటిలోకి దూరుతున్న సమయంలో గొడ్డళ్ళతో కిరాతకంగా నరికారు. అక్కడే శ్రీనివాసులు పడిపోయాడు. వెంటనే గురుస్వామి ఇంటిలోనికి వారిగుండాలు ప్రవేశించి టి.వి., ఫ్యాన్‌లు తదితర సామాగ్రిని ధ్వంసం చేశారు. ప్రక్కనే ఉన్న హనుమంతు కిరాణా బంకును ధ్వంసం చేసిన భూస్వామ్య మూకలు కేకలు వేసుకొంటూ మారణాయుధాలు ప్రదర్శిస్తూ పోలీసుస్టేషను మీదుగా వడ్డె క్యాంప్ చేరుకొన్నారు. మూక మీదికి వస్తుంటే భయానికి లోనైన ప్రజలు మిద్దెల మీదికి ఎక్కారు. రెండు గుంపుల మధ్య పోలీసులు చేరుకొని "మీరు మిద్దెల మీది నుండి దిగిరండి, వారిని వెనక్కి పంపుతామని" నమ్మించి క్రిందికి దించారు. భూస్వాముల గుంపులో నుండి గలాట రామన్న ముందుకొచ్చి పోలీసులను మీరు వెళ్ళిపొండి అని హెచ్చరించడంతో వారు వెళ్ళిపోయారు.

వారు అటు వెళ్ళిపోతుండగానే క్రిందికి దిగుతున్న ఒక్కొక్కరిని మారణాయుధాలతో క్రూరంగా నరికి కొట్టంలో కుప్పగా ఒకరి మీద ఒకరిని జంతువుల వలె పడవేశారు. వారి శరీరాల నుండి కారిన రక్తం గడప మూల వరకు పారింది. కుప్పగా పడిపోయిన వారిలో వడ్డె వెంకటేష్ బాధతో మూల్గితే బ్రతికున్నాడని తిరిగి వచ్చి రెండు చేతులు, కాళ్ళు నరికి వెళ్ళిపోయారు. అడ్డం వచ్చిన మహిళలను జట్టుపట్టుకొని ఈడ్చి కొట్టారు. ఇంతే కాకుండా క్రిష్ణాపురానికి చెందిన రైతుకూలీ సంఘం సభ్యులు బస్సు దిగుతుండగా దుండగులతో చేతులు కలిపిన క్రిష్ణాపురం దళిత వన్నూరమ్మను అత్యాచారం చేయడానికి ప్రయత్నించిన ముద్దాయి క్రిష్ణారెడ్డి వారికి చూపించి దాడి చేయించాడు. వారిలో ముగ్గురికి తీవ్రమయిన గాయాలు తగిలాయి.

బీహారు భూస్వామ్య గుండాలు దాడులు చేసిన తరహాలో జంతువులను వేటాడినట్లుగా వేటాడి 31మందిని గాయపరిచారు. 28 మంది బళ్ళారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రైతుకూలీ సంఘ సభ్యుడైన గుత్తన్న ఆంజనేయులు తీవ్రంగా గాయపడగా బెంగుళూరు తరలించారు. వారిలో దాదాపు 14మంది నేటికి మృత్యువుతో పోరాడుతున్నారు.

ఈ బీభత్స మారణకాండకు కారణం స్పష్టంగానే వుంది. రాష్ట్ర వ్యాపితంగా రైతుకూలీ సంఘం నాయకత్వంలో రైతు కూలీలు నిరంతరాయంగా పోరాడుతున్నారు. బడాబూర్జువా, భూస్వామ్య, సామ్రాజ్యవాద కూటమి ఈ దేశంలో భూసంస్కరణలను ఇతర గిరిజన హక్కుల చట్టాలను అమలు పరుస్తున్న తీరుకిదొక మచ్చుతునక మాత్రమే. అదివాసీ, గిరిజన ప్రాంతాల్లో రైతుకూలీ సంఘ నాయకత్వాన సాగుతున్న పోరాటాలు న్యాయమైనవి. భూమి, భుక్తి, విముక్తి అన్న లక్ష్యంతో సాగుతున్న పోరాటాలివి. ఈ పోరాటాలను అణచడానికి బడా బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వం అనేక రూపాలలో ప్రయత్నిస్తున్నది. బ్లాక్‌లా నల్లచట్టాలను తయారుచేసి శ్రమజీవుల పోరాటాలపైన, వారికి నాయకత్వంవహిస్తున్న కమ్యూనిస్టు విప్లవకారులపైన ప్రయోగించుతున్నది.

భూస్వామ్య శక్తులను పరిరక్షిస్తున్న ప్రభుత్వ అణచివేత విధానాలను, భూస్వామ్య శక్తులు, పెత్తందార్ల పైశాచిక దాడుల నుంచి తట్టుకోవడానికి పీడిత ప్రజలు మరింత సంఘటిత పడాలి. అన్ని కులాలలోని పీడితవర్గ ప్రజలు ఐక్యం కావాలి. ముఖ్యంగా నిమ్న కులాల ప్రజలు మరింత ఐక్యంగావలసి వుంది. ప్రజాతంత్ర శక్తులు రాజకీయ పార్టీలు ఈ దాడులను ఖండించాలని; భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడుతున్న గ్రామీణ పీడిత ప్రజలకు అండదండలవ్వాలనీ, అనంతపురం జిల్లా రైతుకూలీ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

మా డిమాండ్లు

- 17.7.1998న రైతు కూలీ సంఘం సభ్యులపై దాడిచేసిన భూస్వామ్య గుండాలను కఠినంగా శిక్షించాలి.
- ఈ రాక్షస దాడిలో గాయపడిన 28 మందికి ఒక్కొక్కరికి 50,000 రూపాయలు నష్ట పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి.
- వడ్డె వెంకటేశ్ ఇంటికి నిప్పంటించిన ఫలితంగా అగ్నికి ఆహుతైన 15 బస్తాల ధాన్యం, 15వేల రూపాయల నగదు ఇతర సామాగ్రి మరియు గురుస్వామి, హనుమంతు ఇళ్ళల్లో ధ్వంసానికి గురైన ఆస్తికి నష్టపరిహారం చెల్లించాలి.
- వివాదానికి మూలమైన సర్వే నెంబరు 32, 37 భూమిలోనికి ఎవరిని ప్రవేశించకుండా 145వ సెక్షన్ విధించి అమలు పర్చాలి.
- ఈ రాక్షసకాండకు మూలకారకుడైన ప్రభుత్వ ఉద్యోగి వి.ఎ.ఒ. సీతారామప్పను వెంటనే సస్పెండ్ చేసి శిక్షించాలి.

దుగ్గేరు ఏరియా గిరిజనులపై....

(61వ పేజీ తరువాయి)

నాయకులపై నిన్నటి వరకు ఈ పెత్తందారీ వర్గాలు దాడులు చేస్తే ఈ రోజు నుండి పోలీసులు దాడులు ప్రారంభించారు. అణచబడ్డ గిరిజనుల కోసం పోరాడుతున్న రైతుకూలీ సంఘం నాయకులను అమాయక గిరిజనులపై హింసాత్మక దాడులు చేసిన భూస్వామ్య పెత్తందార్లను ఒకేగాట కట్టి మా సంఘ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్న పోలీసు అధికారుల వైఖరులను ఖండిస్తున్నాము. ఈ అక్రమ అరెస్టులను కార్యకర్తలపై నిర్బంధాన్ని ఆపాలని జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

1. భూస్వాములచే హత్య చేయబడిన కా॥ జెన్ని తిరుపతికి విప్లవజోహార్లు!
2. రైతుకూలీ సంఘ నాయకుల, సంఘ గిరిజనుల అరెస్టులను ఖండించండి!
3. గిరిజనులపైన, జిల్లా రైతుకూలీ సంఘ నాయకులపైన బనాయించిన కేసులన్నింటినీ ఎత్తివేయాలి.
4. పీడిత ప్రజల కొరకు పోరాడుతున్న రైతు కూలీ సంఘాన్ని, ప్రజాసంఘాలను అణచివేసే కుట్రలను ఖండించండి!
5. దుగ్గేరు ఏరియా భూస్వామ్య, పెత్తందారీ వర్గాల దాడులను అన్నిరంగాల ప్రజలు నిరసించండి!
6. గిరిజన, గిరిజనేతర పేదల ఐక్యత వర్ధిల్లాలి!

(విజయనగరంజిల్లా రైతుకూలీ సంఘం ప్రచురించిన కరపత్రం సంక్షిప్తం.)

దుగ్గేరు ఏరియా గిరిజనులపై భూస్వాముల హంతక దాడులను ఖండించండి!!

నవంబరు 17వ తేదీ సాయంకాలము 3 గంట లకు విజయనగరం జిల్లా మక్కువ మండలం లోని దుగ్గేరు ఏరియా గిరిజను లపై ఈ ఏరియా భూస్వామ్య పెత్తందార్లైన మామిడి వెంకట నాయుడు, మామిడి సత్యమూర్తి, మామిడి ప్రసాద్, తుండ రాఘవయ్య మరియు ఈ ప్రాంతానికి వలస వచ్చిన కొంతమంది కమ్మ పెత్తం దార్లు మక్కువలో వున్న పేదలను తీను కునివచ్చి మారణా యుధాలతో దాడి చేశారు. ఈ దాడి నుండి గిరిజనులు ఆత్మరక్షణ చేసుకొని వుండకపోతే పదులసంఖ్యలో గిరిజనులు ప్రాణాలు కోల్పోయి వుండేవారు. ఈ గుండా రౌడీమూక కామ్రేడ్ జెన్ని తిరుపతి తలపై ఇనుపరాడ్లతో కొట్టి చంపారు. 18 సంవత్సరాలు వయస్సు కలిగిన కామ్రేడ్ జెన్ని తిరుపతికి రైతుకూలీ సంఘం విప్లవ జోహార్లు తెలుపుతున్నది. మక్కువ నివాసి పేద కుటుంబీకుడైన బురాడ ఆదయ్య మరణానికి కూడా కారకులు ఈ పెత్తందార్లే.



భూస్వాముల దాడిలో మరణించిన కా॥ జెన్ని తిరుపతి


ఈ దాడి హఠాత్తుగా జరిగిందేమికాదు. గత రెండు నెలల నుండి ఈ వర్గాలు గిరిజనులపై దాడులు ఉధృతం చేస్తూ వచ్చారు. దుగ్గేరులో వారం వారం జరిగే సంతలకు వెళుతున్న వ్యాపారస్తులను అడ్డుకొని సంతలు జరగనివ్వలేదు. మక్కువలో బస్సు ఎక్కటానికి వెళ్లే గిరిజనులపై భౌతికదాడులకు పూనుకున్నారు. అక్టోబరు 20వ తేదీన సాలూరులో జరిగే బహిరంగ సభకు వెళ్లటానికి గిరిజనులు ఏర్పాటు చేసుకున్న వాహనాలను మామిడి వెంకటనాయుడే స్వయంగా అడ్డుకుని వెనక్కు పంపాడు. రైతుకూలీ సంఘ మండల కన్వీనర్ బస్సు ఎక్కటానికి మక్కువ వెళ్లినతనిపై భౌతికంగా దాడి చేశారు. పెత్తందార్లు చేస్తున్న ఈ దాడులను ఆపవలసిందిగా గిరిజనులు పోలీసులకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. దుగ్గేరు గిరిజనుల పరిస్థితిని అధ్యయనం చేయడానికి వచ్చిన మేధావులు, ప్రజాతంత్ర వాదులు, రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి బి.డి.శర్మగారు, రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు 20.10.99 జిల్లా అధికారులను కలిసి గిరిజనులపై దాడి జరిగే ప్రమాదముందని వివరించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని దాడులు ఆపవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అణచబడుతున్న గిరిజనులపై ఆధిపత్యం కోసం పెత్తందారీ భూస్వామ్యవర్గాలు చేసిన దాడి స్వభావాన్ని పూర్తిగా మరుగుపరిచి రెండువర్గాల మధ్య ఘర్షణ అంటూ ప్రకటనలిస్తున్నారు. ఇక్కడ పెత్తందార్లు, వలనవచ్చిన కొంతమంది భూస్వాములు, కలప అక్రమ వ్యాపారులు, కుమ్మక్కయి సమాజంలో అతిహీనమైన జీవితాలను గడుపుతున్న అమాయక గిరిజనులపై క్రూరమైన దాడి జరిపితే రెండు వర్గాల మధ్య ఘర్షణ అంటూ భూస్వాముల క్రూరత్వాన్ని బయట ప్రపంచానికి వెల్లడి కాకుండా తప్పుదారి పట్టించే ప్రకటనలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. నవంబరు 17వ తేదీన జరిగిన దాడిని రైతు సంఘానికి, రైతు కూలీ సంఘానికి మధ్య ఘర్షణ అంటూ కొద్దిమంది కుటిలవాదులను ముందుకు తెస్తున్నారు. రైతుకూలీ సంఘం గత 8 సంవత్సరాలుగా గిరిజనులను, గిరిజనేతర పేదలను ఐక్యపరుస్తూ ఫ్యూడల్ అణచివేత, పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది. రైతుకూలీ సంఘం పోరాటాలు నిర్వహించే క్రమంలో వేలాదిమందిని ఐక్యపరిచింది. ఒకనాడు ప్రభుత్వాధికారులను, భూస్వాములను చూస్తే బెదిరిపోయే గిరిజనులను సంఘటిత పరిచి చైతన్యవంతులనుచేసి, జీవించే హక్కు కోసం పోరాడుతున్నామని చెప్పగలిగే స్థాయిని పెంచింది. ప్రజల ఐక్యతను చూసి సహించలేక ఈ దోపిడివర్గం కొద్దిమంది అమాయకులను ప్రలోభపెట్టి తమవైపు తిప్పుకున్నది. వీరికే రైతు సంఘం అనే ముద్రవేశారు. భూస్వాముల దౌర్జన్యాలను, దాడులను, రైతుకూలీ సంఘం జిల్లా నాయకత్వంపై అసత్య ప్రచారాలను చేయటానికే ఈ రైతుసంఘాన్ని ఒక వేదికగా చేసుకున్నారు. రైతుసంఘం భూస్వామ్య, పెత్తందారీ వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్నది. రైతు కూలీ సంఘం భూస్వామ్య, పెత్తందారీ వర్గాల దోపిడీ దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ ఈ దోపిడీ నుండి పీడిత ప్రజల విముక్తికై పోరాడుతున్నది. కనుక ఈ రెండు సంఘాలకు మధ్య ఘర్షణ అంటే భూస్వామ్య పెత్తందార్లకు, అణచివేతకు గురికాబడుతున్న గిరిజనులకు మధ్య ఘర్షణ తప్ప మరేమి కాదు.

దుగ్గేరు ఏరియా భూస్వామ్య, పెత్తందార్లు అణచబడ్డ గిరిజనులకు అండగా వుండి నాయకత్వం వహిస్తున్నందుకు జిల్లా రైతుకూలీ సంఘ నాయకత్వంపై తప్పుడు ప్రచారాలతో కరపత్రాలు వేశారు. జిల్లా నాయకత్వాన్ని హత్య చేస్తే తమ దోపిడీకి అడ్డువుండదంటూ మారణాయుధాలతో, జీపులతో దాడులు కాశారు. చైతన్యవంతులవుతున్న గిరిజనులు వీరి దౌర్జన్యాలను ప్రశ్నించిన ప్రతి సందర్భంలోను, రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడైన కామ్రేడ్ వర్మను హత్య చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. రైతుకూలీ సంఘం నాయకులపైన గిరిజనులపైన ఈ పెత్తందారీవర్గం అక్రమంగా ఎన్నో కేసులలో ఇరికించి కోర్టుల చుట్టూ తిప్పించి కక్ష సాధిస్తున్నారు. నవంబరు 17వ తేదీన దుగ్గేరు ఏరియా గిరిజనులపై ఈ పెత్తందారీ మూకలు చేసిన హంతకదాడులలో పాల్గొన్నవారిలో కొంతమందిని పోలీసులు తప్పనిసరై అరెస్టులు చేయవలసి వచ్చింది. దాడికి గురైన గిరిజనులపైన, రైతుకూలీ సంఘనాయకులపైన కూడా కేసులు బనాయించి పోలీసు అధికారులు దాడికి పూనుకున్నారు. భూస్వాములు హత్య చేసిన కామ్రేడ్ జెన్ని తిరుపతి అంత్యక్రియలు పూర్తయిన వెంటనే పోలీసులు అరెస్టులు చేయడం ప్రారంభించారు. రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు కామ్రేడ్ అరుణను, నవయువ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శ్రీహరిని పార్వతీపురంలో 19వ తేదీ రాత్రి అరెస్టు చేశారు. ఇంకా రైతుకూలీ సంఘం నాయకులను అరెస్టు చేయడానికి గాలింపు చర్యలు ప్రారంభించారు. వీరందరిని అక్రమకేసులలో ఇరికించి అరెస్టులు చేయడానికి సకల సన్నాహాలలో వున్నారు. దుగ్గేరు ఏరియా గిరిజనులపైన రైతుకూలీ సంఘ

(మిగతా 60వ పేజీలో)

బూటకపు ఎన్‌కౌంటర్ హత్యాకాండలో కామ్రేడ్స్ విశ్వమోహనరెడ్డి, మరియమ్మల మృతి

గుంటూరుజిల్లాలో పురోగమిస్తున్న రైతుకూలీ ఉద్యమం



పిడుగురాళ్ళలో కామ్రేడ్స్ విశ్వమోహనరెడ్డి, మరియమ్మల అంతిమయాత్ర దృశ్యం

కడప జిల్లాలో సంపన్న కుటుంబంలో పుట్టి చిన్నవయస్సులోనే పీడిత వర్గ రాజకీయాలను స్వీకరించారు. జిల్లా తొలితరపు కమ్యూనిస్టు నాయకుడు వై.ఈశ్వర రెడ్డి అనుచరుడిగా కమ్యూనిస్టు రాజకీయాలలోకి ప్రవేశించి 1971 ఎన్నికలలో ఆయన తరఫున ప్రచారం చేశాడు. ఆ వెంటనే తన 20-22 సంవత్సరాల వయస్సులో విప్లవ రాజకీయాలలోకి ప్రవేశించాడు. జీవితంలో కష్టాల్ని శ్రమజీవులపై భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలు నిత్యం అమలుజరిగే క్రౌర్యాన్ని స్వయంగా చూశాడు. వాటికి గురయ్యాడు. 1975 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని ఎదుర్కొంటూ రిక్షాలు తొక్కాడు. హోటళ్ళలో పనిచేశాడు. పళ్ళపొడి తయారుచేసి ఇల్లిల్లు తిరిగి అమ్మాడు. ఏ వృత్తిచేపట్టినా ఆ రంగపు కష్టజీవులను సంఘటిత పరిచాడు. రచయితగా జీవితపు లోతులను తరచి చూశాడు. ప్రజారాజకీయాలలోనే కాక విలక్షణమైన రచయితగా ఎన్నో నవలలు రాశాడు. సమాజపు అట్టడుగు స్థానంలో వున్న అన్ని రకాల అణచివేతలకు గురవుతున్న స్త్రీ, పురుషుల జీవిత వాస్తవికతను తన రచనలలో అద్దం పట్టాడు. సొంత ప్రచారం కెరియరిజం వంటి వాటికి దూరంగా ఏ ప్రచారం, ఆర్భాటం లేకుండా గుర్తింపు సమస్యల దరిచేరకుండా నిలచిన విశిష్టమైన ప్రజా రచయిత కామ్రేడ్ విశ్వమోహన్. అలజడే జీవితంగా, ఆందోళనే ఊపిరిగా, పోరాటమే లక్ష్యంగా జీవించాడు. దోపిడీ పీడక వర్గాలపట్ల నిశితమైన శ్రామికవర్గ దృష్టితో వ్యవహరించాడు. ప్రజా శత్రువుల పట్ల నిర్దాక్షిణ్యమైన ద్వేషం, పీడిత ప్రజలపట్ల అంతులేని ఔదార్యం ప్రదర్శించాడు. ఉన్నత మానవతా విలువలతో ఆదర్శప్రాయమైన జీవిత విధానాన్ని అనుసరించాడు. ఆయన ఔదార్యం మానవత్వపు ఔన్నత్యం ను కొందరు దుర్వినియోగపరచినా మరికొందరు తప్పుగా అర్థం చేసుకున్నా నిబ్బరంగా నిలిచాడు.

కామ్రేడ్ విశ్వమోహన్ మౌలికంగా భారత ప్రజల విముక్తి ప్రజా విప్లవ పంథాలోనే సాధ్యమని నమ్మిన కామ్రేడ్. అతివాద ధోరణుల ప్రభావంతో కొంత కాలం సాగినప్పటికీ అనుభవం నుంచీ, అధ్యయనం నుంచీ క్రమంగా ప్రజాపోరాట పంథాను స్వీకరించి ప్రజల చైతన్యం కోసం ప్రజా ఉద్యమం కోసం నిరంతరం శ్రమించాడు. బయట ఉన్నా, జైలులో వున్నా, బహిరంగంగా వున్నా, రహస్యంగా వున్నా పీడిత ప్రజలకు గొప్ప ప్రేరణ ఉత్తేజాలను కల్గించాడు. పల్నాడు నుండి దొనకొండవరకు సాగుతున్న కార్యకలాపాలకు సంఘటిత నిర్మాణ రూపం యివ్వాల్సిన అవసరాన్ని గుర్తించి దాని కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సమయంలో భూస్వాముల, పోలీసుల ఉన్నతస్థాయి కుట్ర కామ్రేడ్ ప్రాణాలను బలిగొంది. కామ్రేడ్ విశ్వమోహన్ పీడిత వర్గ ప్రజల ఉత్తమ పుత్రుడు. నమ్మిన ఆశయం కోసం, ఆదర్శాల కోసం ఆత్మ బలిదానం చేసి అమరత్వం పొందిన ధన్యజీవి.

కా॥ మరియమ్మ

కామ్రేడ్ మరియమ్మ అట్టడుగు దళిత శ్రామిక కుటుంబంలో పుట్టి గృహిణిగా, క్రైస్తవ భక్తురాలుగా శ్రమచేసి జీవిస్తూ 1995లో పిడుగురాళ్ళ లెనిన్ నగర్ కాలనీలో ఇల్లువేసుకుని ఉద్యమంలో అడుగు పెట్టింది. నిత్యం తన కళ్ళముందు సాగుతున్న దాడులు, నిర్బంధం, అణచివేతలకు వ్యతిరేకంగా స్పందించి రైతుకూలీ ఉద్యమంలో చేరింది. తన కుటుంబంతోపాటు ఇతరుల గురించి ఆలోచించాలనే చైతన్యాన్ని పొందింది. కార్య కలాపాల్లో పాల్గొన్నది. తరిమెల నాగిరెడ్డి (టి.ఎన్) నగర్ నిర్మాణంలో కృషిచేసింది. 95 డిశంబరు రాజుపాలెం భూపోరాటాలకు అండగా వెళ్ళింది. ప్రజ లను చేలో దిగితే కాల్చుతామని బెదిరిస్తున్న పుడు ఇతర మహిళలకు ధైర్యాన్నిస్తూ కామ్రేడ్ మరియమ్మ చేలోదిగి కాల్చ మన్నందుకు పోలీసులు తీవ్రంగా కొట్టారు. ఆంబోతు మాన్యం భూపోరా టంలో భూమిని పంటను కాపాడుకునేందుకు ముందు నిలిచి తీవ్రంగా దెబ్బలు తిన్నది. అంతకు ముందు తలపై తగిలిన దెబ్బ, చేయి విరిగిన గాయం బాధించుతున్నా తెగువతో, ధైర్యంతో నిలిచింది. ప్రజా ఉద్యమ వ్యతిరేకులను నిలదీసింది. టి.యన్.నగర్‌లో రౌడీగూండాలు దాడిచేసి "ఈమే నాయకురాలం' 'టూ రోకలి బండతో తల పగలకొడితే కాఫీపొడితో తలఅద్దు కుంటూ వారిని ప్రతిఘటించింది. ఆందోళన చేసింది.

ఫిబ్రవరి 97లో ప్రజల ప్రతిఘటనలో చిన్నారి ఏసు ముఠా చావుదెబ్బ తిన్నపుడు పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి శారీరకంగా, మానసికంగా హింసిం చారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నపుడే కామ్రేడ్ మరియమ్మ భర్త చనిపోయారు. దీనిని పురస్కరించుకొని పిడుగురాళ్ళలో యజమానులు పెత్తందార్లు మరియు ప్రజా వ్యతిరేకశక్తులు కామ్రేడ్ మరియమ్మపై నీచమైన ప్రచారం గావిస్తుంటే తట్టుకుని నిలబడింది. అలా ఎన్నో ఎడతెగని ఆటుపోట్లను, అవమానాలను తట్టుకుని పీడిత ప్రజల ఆశయం కోసం నిలిచి పోరాడింది. కసాయిగుళ్ళకెరయై అమరత్వం పొందింది.

పీడిత ప్రజల కోసం అంకితమై నిర్విరామంగా కృషిచేస్తూ పోలీసుల, భూస్వాముల కుట్రల ఫలితంగా పోలీసు కాల్పులలో ప్రాణాలు కోల్పోయి

అమరులైన, త్యాగధనులైన కామ్రేడ్ విశ్వమోహన రెడ్డి, మరియమ్మలకు సి.పి.ఐ (యం.యల్) - జనశక్తి యూనిటీ ఇనీషియేటివ్ విప్లవ జోహార్లర్పిస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు ఆప్తులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

విస్తృతి చెందిన రైతుకూలీ ఉద్యమం

పల్నాడు, వినుకొండ, దొనకొండ ప్రాంతాలలో అనేక ఆటుపోట్ల మధ్య సాగుతున్న రైతుకూలీ ఉద్యమమే విశ్వమోహనరెడ్డి. కామ్రేడ్ విశ్వమోహన్ రెడ్డి నాయకత్వాన పల్నాడు ప్రాంతంలో ఉద్యమ కార్యకలాపాలు ప్రారంభమయ్యేనాటికి భూస్వాముల, పెత్తందార్ల ఆక్రమణలో బంజర్లు, దేవాలయ భూములు, ఫారెస్టు బంజర్లు వున్నాయి. పేదలకు దక్కకుండా మరికొన్ని భూములను ఈ శక్తులే కైంకర్యం చేయాలనే కుట్రలూ సాగుతున్నాయి. దీనితోపాటు పీడిత ప్రజలపైన ముఖ్యంగా దళితులు మహిళలపైన తీవ్రమైన పీడన అణచివేతలు, క్వారీ యజమానుల, సున్నం బట్టీ యజమానుల నిలువుదోపిడీ; - పెత్తందార్ల యజమానుల కనుసన్నలలో సాగే గుండాయిజం, పోలీసు అత్యాచారాలతో పల్నాడు అట్టుడుకుతూ వుంది. ఇలాంటి స్థితిలో దోపిడీ దౌర్జన్యాలను ప్రతిఘటించటం మాట అటుంచి - ప్రశ్నించటమే ఘోరమైన నేరంగా దోపిడీ శక్తులు భావిస్తూ ఉండేవి. సరిగ్గా ఈ సమయంలోనే రైతుకూలీ ఉద్యమం ప్రారంభమైంది.

కొండమోడు ప్రాంతంలో ఖాళీ బంజరు భూమిలో ప్రజలు ఐక్యంగా ఇళ్ళు నిర్మించుకుని వారికివారే చందా వేసుకొని, కరెంటు వేయించుకొన్నారు. బోర్లు త్రవ్వుకున్నారు. ప్రజల ఈ సమిష్టితత్వాన్ని పెత్తందార్లు సహించలేకపోయారు. పెత్తందార్లు ప్రభుత్వం కలిసి 1995లో రెండుసార్లు, 1997 ఫిబ్రవరిలో ఒకసారి కొండమోడు, తరిమెల నాగిరెడ్డి నగర్‌ను సమూలంగా నేలమట్టం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు స్వయంగా పొక్లెయినర్లతో ఇళ్ళను, బోర్లను పీకివేయించారు. ప్రజలు ప్రతిఘటించి ఇళ్ళు నిర్మించుకుంటే గుండాలు దాడులు చేశారు. ప్రజలను నిరంతరం ఘర్షణలలో మునిగి ఉండాలని ఆశించారు. ప్రజలు విధిలేక ప్రతిఘటించి గుండాలను చావుదెబ్బ తీశారు. దానితో చాపక్రింద నీరులా కాలనీని విచ్ఛిన్నం చేయాలని మరో కుట్ర చేశారు. వందలాది ప్రజలను, కామ్రేడ్ విశ్వమోహన్‌రెడ్డి, మరియమ్మలను అనేక అక్రమ కేసులలో ఇరికించారు.

అదేవిధంగా పల్నాడు ఏరియా పిడుగురాళ్ల, రాజుపాలెం, బెల్లంకొండ మండలాల్లో భూస్వాముల పెత్తందార్ల స్వాధీనంలోని వందలాది ఎకరాల ఫారెస్టు, బంజరు, దేవాదాయ సత్రం భూములు పేదజనం స్వాధీనపరచుకున్నారు. దీనికొరకు పేద ప్రజలు ముఖ్యంగా కామ్రేడ్ విశ్వమోహన్‌రెడ్డి, మరియమ్మలు ఎన్నో దాడులను కేసులను ఎదుర్కొన్నారు.

వినుకొండ మండలం దొండపాడు గ్రామంలో మండల అధ్యక్షుడు బత్తుల మన్నేపల్లి కుటుంబం, బద్దెపూడి వెంకటేశ్వర్లు కుటుంబం, గ్రామంలోని ప్రజలందరి ఊరి చెరువు లీజు ఆదాయ వ్యవహారాలన్నీ తమ గుప్పెట్లో వుంచుకుని లక్షలాది రూపాయలు దిగమింగడం, గ్రామంలోని దేవుని మాన్యం భూములను చేతుల్లో వుంచుకుని పేద పూజారుల కడుపులు కొట్టడం, ఇంకా వెనుకబడిన మైనారిటీ కులస్తుల ఆస్తులు యధేచ్ఛగా స్వాధీనం చేసుకోవడం, యింకా దొంగతనాలు చేయడం, స్త్రీలపై అత్యాచారాలు చేయడం వీరికి మంచినీళ్ల ప్రాయం. ఈ విధంగా ప్రజలపై వీరు సాగిస్తున్న దౌర్జన్యాలకి అంతులేదు. వీరు జరిపించిన హత్యలకు లెక్కలేదు. ఇలాంటి స్థితిలో రైతుకూలీ సంఘాన్ని ప్రజలు వినుకొండకు ఆహ్వానించారు. మాకూ సంఘం పెట్టండని కోరారు.

దశాబ్దాలుగా అణచివేతకు గురైవున్న వినుకొండ మండల ప్రజలు రైతుకూలీ సంఘం నాయకత్వం క్రింద కదిలారు. ఇంతవరకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు దిగమింగుతున్న పెత్తందార్లను నిలవేశారు. చేపల సొసైటీ సభ్యులకి న్యాయమైన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనితో గంగవైర్రులెత్తిన మన్నెపల్లి, బద్దెపూడి కుటుంబాలు ప్రజలపై హింసాకాండకు పూనుకొన్నాయి. బాంబులతో దాడిచేశారు. రైతుకూలీ సంఘం నాయకులను హత్యచేసేందుకు పథకం వేసి దాడిచేశారు. వారి పథకం విఫలమై ప్రజల తిరుగుదాడితో పరారయ్యారు. అపుడు ఈ భూస్వామ్య పెత్తందార్లకు ప్రాణాల విలువ తెలిసి వచ్చింది. వినుకొండ ప్రాంతంలో దొండపాడు, పానకాలపాడు, ఉప్పలపాలెం గ్రామాలలో ప్రజలు కదిలి బంజరు పోరంబోకు భూములను భూస్వాముల చేతుల నుండి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బొల్లాపల్లి మండలంలో అనేక గ్రామాలలో ప్రజలు భూములపై కదిలారు. సంఘం భూస్వాములకు కంటగింపయింది. దానిని నాశనం చేయడానికి కంకణం కట్టుకొన్నారు.

గుంటూరు జిల్లాలో సాగుతున్న ఈ పోరాటాల ప్రేరణతో ప్రకాశం జిల్లా దొనకొండకి ఈ పోరాటాలు పాకాయి. త్రిపురాంతకం పుల్లల చెరువు దొనకొండ మండలాల్లో అనేక గ్రామాలలో ప్రజలు కామ్రేడ్ విశ్వమోహన్‌రెడ్డిని తీసుకొని వెళ్ళి మీటింగులు జరిపించారు. భూములలోకి కదిలారు. అడవిలో పడ్డ నిప్పు ఏవిధంగా అడవంతా వ్యాపిస్తుందో మొత్తం గుంటూరు ప్రకాశం జిల్లాల్లోని 9 మండలాలకు వ్యాపించిన భూపోరాటాలు, భూస్వాములను, ప్రభుత్వాన్ని గంగవెర్రులెత్తించాయి. పల్నాడు ప్రాంతంలో ఎంత భూమి భూస్వాముల గుప్పిళ్ళలో ఉందో; ప్రజలలో ఎంత భూకాంక్ష దాగివుందో, వ్యవసాయ విప్లవం నేటికీ ఎంత ప్రాధాన్యతను కలిగివుందో, కామ్రేడ్ విశ్వమోహన్‌రెడ్డి నాయకత్వంలో రైతుకూలీ సంఘం సాగించిన కృషితోనే వెల్లడయింది. విస్తరిస్తున్న రైతాంగ ఉద్యమాన్ని ప్రజలలో వెల్లివిరుస్తున్న భూపోరాట కాంక్షను దీక్షను చూసి కలవరపడ్డ భూస్వామ్య పెత్తందార్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో హత్యకు పథకాలు పన్నారు. రౌడీలతో కామ్రేడ్ విశ్వమోహనరెడ్డిని హత్య చేయటం సాధ్యంకాదని తేలిన తరువాతనే పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగింది. రౌడీలతోనే హత్య గావించడం సాధ్యమయివుంటే; దానిని విశ్వమోహనరెడ్డికి గుండా ముఠాలకు మధ్య తగవుగా చిత్రించి విశ్వమోహనరెడ్డి రాజకీయ ఆదర్శాలను తేలికపరచవచ్చని పాలకవర్గాలు ఆశించాయి. అది నెరవేరకపోవటంతోనే అధికార యంత్రాంగం భూస్వామ్య పెత్తందారీవర్గాలు ఈ కుట్రలు పన్నాయి.

కుట్రపూరిత పథకంలో భాగమే ఈ కిరాతక హత్యాకాండ

వ్యాపిస్తూ వున్న రైతుకూలీ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసి, పేద ప్రజలు ఉద్యమంలో సంఘటితపడకుండా నిర్వీర్యపరిచేందుకు నాయకులను భౌతికంగానే తుదముట్టించాలనే రాజకీయ నిర్ణయంలో భాగంగానే యస్.పి. పూర్ణచంద్రరావు నాయకత్వంలో పోలీసు యంత్రాంగం వ్యవహరించింది.

చివరకు భూస్వామ్య పెత్తందారీ ఏజెంట్లు, ఇన్‌ఫార్మర్ల ద్వారా కామ్రేడ్ విశ్వమోహన్‌రెడ్డి, మరియమ్మల ఆచూకి తెలుసుకుని ప్రకాశం జిల్లాలో పట్టుకుని కిరాతకంగా కాల్చిచంపారు. 12వ తేది తెల్లవారుఝామున వీరిని కాల్చి చంపిన వెంటనే 13న పిడుగురాళ్ళలో జనశక్తి "బాధితుల' ' పేరుతో పోలీసుస్టేషన్‌లో ఒక సమావేశంను 14న దొండపాడులో 15న నర్సరావుపేటలో పోలీసుల చేతనే మరో సమావేశం ఏర్పాటుచేసి విశ్వమోహన రెడ్డి, మరియమ్మల హత్యలను కప్పిపుచ్చుకునేందుకు దుష్ప్రచారం మొదలెట్టారు.

పోలీసు యంత్రాంగపు ఈ చర్యలు, ఈ అధికార దుర్మదాంధత - సంస్కారవంతులు, మానవతామూర్తులు, పీడిత ప్రజల పక్షపాతులు, వర్గపోరాట యోధులు అయిన కామ్రేడ్స్ నెందరినో బలిగొంది. అయితే వారి ఆశయాలను, లక్ష్యాలను చంపలేకపోయింది. తక్కువస్థాయి ప్రచారాలు హంతకచర్యలు ప్రజా చైతన్యం ముందు నిలవలేవు. ప్రజా పోరాట జ్వాలల్లో మాడిమసైపోతాయ్. ఇది చరిత్ర చాటిన సత్యం.

(జనశక్తి 1.5.2000)

దుగ్గేరు అలజడులు-ఒక అధ్యయనం అధ్యయన బృందం ప్రాథమిక నివేదిక



I.ముందుమాట: విజయనగరంజిల్లా మక్కువ మండలంలో, మండల కేంద్రమగు మక్కువకు 13 కి.మీ దూరంలో పర్వతశ్రేణుల పాదాల వద్ద సెలయేరు ఒడ్డున దుగ్గేరు గ్రామముంది. ఈ గ్రామమే ఈ ప్రాంత రైతుకూలీ సంఘానికి కేంద్రంగా వుంది. దుగ్గేరు గ్రామం చుట్టుప్రక్కల పొలాలన్నీ పామాయిలు తోటలతోను, అరటి తోటలతోను, వరి పంటతోను నిండి వున్నాయి.

దుగ్గేరు గ్రామంలోను, మక్కువ గ్రామంలోను గిరిజన, గిరిజనేతరులకు మధ్య స్పర్థలు తీవ్ర స్థాయికి చేరాయని, కొట్లాటలు జరుగుతున్నాయని, మండలంలోని నాలుగు సంతలు కొన్ని వారాలుగా మూసివేయబడ్డాయని మాకు తెలిసింది. పౌర, ప్రజాస్వామ్య హక్కుల సంఘాల కార్యకర్తలుగా వున్నవాళ్ళమూ, బహుజనుల శ్రేయోభిలాషులుగా ఉన్నవాళ్ళమూ, శాస్త్రీయ ఆలోచనలతో వున్న కొంతమంది మేధోవృత్తులలో వున్నవాళ్ళమూ కలసి ఈ ప్రాంత పరిస్థితిని అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాము. సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ ప్రతిపాదనలను ప్రతిపాదించాలని నిర్ణయించుకున్నాం. ఈ బృందంలోని సభ్యులంతా ఒకటీ, రెండూ దశాబ్దాలుగా ఈ విధమగు కృషిలో అనుభవమున్నవారే.

అధ్యయన బృందం క్రిందివారితో ఏర్పడింది.

1. ఛైర్మన్: ఎం.టి.ఖాన్ (ఏపిసిఎల్‌సి రాష్ట్ర నాయకులు)
2. కన్వీనర్: సి.భాస్కరరావు (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓపిడిఆర్)

సభ్యులు:

1. ప్రొఫెసర్ కె.ఆర్‌చౌదరి (ఆగ్రో-ఎకనమిస్టు, ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం)
2. పి.రత్తయ్య, హైకోర్టు అడ్వకేట్
3. పి.సూర్యప్రకాశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి.యస్.పి.
4. ఎం.బాలయ్య, బిఎస్‌పి
5. డి.వెంకటేశ్వర్లు, ఆఫీసర్, నారమ్, హైదరాబాద్.
6. సి.హెచ్.నారాయణరావు, ఓపిడిఆర్, విశాఖపట్నం.
7. పరకాల సుధాకర్, అడ్వకేట్, మానవహక్కుల వేదిక

తొమ్మిదిమంది సభ్యుల ఈ అధ్యయన బృందం 19.10.99 మంగళవారం దుగ్గేరు, మక్కువ, సాలూరు గ్రామాలలో పర్యటించింది. 20 గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 200 మంది జాతాపు గిరిజన స్త్రీ, పురుషులతోను, రైతుకూలీ సంఘం నాయకులతో దుగ్గేరులో చర్చలు జరిపాము. మక్కువలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు రమేష్‌బాబుతో మాట్లాడాము. అదే గ్రామంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకట నాయుడుతోను, అక్కడికి చేరిన 50, 60 మంది గ్రామస్తులతోను చర్చించాము. అదే రోజు రాత్రి సాలూరులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీతో నుదీర్ఘంగా మాట్లాడాము. ఐటిడిఏ ఆఫీసరు 22.10.99 వరకు సెలవులో వుండటం వలన వారిని కలవలేక పోయాము.

ఈ ప్రాంత సమస్యలపై గత 8 మాసాలుగా విజయనగరంజిల్లా పత్రికల్లో వచ్చిన రిపోర్టులను, 1996 అక్టోబరులో ఓపిడిఆర్ నిజ నిర్ధారణ కమిటీ ప్రచురించిన నివేదికను పరిశీలించాము.

సౌలభ్యం కోసం మా అధ్యయన విషయాలని 4 అంశాలుగా విభజించుకున్నాము.

1. గిరిజన భూమి సమస్య, వారి స్థితిగతులు
2. రైతు కూలీ సంఘం కార్యక్రమాలు
3. గిరిజనేతరుల ఆరోపణలు
4. వివిధ ప్రభుత్వశాఖల పనితీరు

II. సంక్షిప్త నివేదిక: 1. దుగ్గేరు చుట్టుప్రక్కల ఇరవై గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల్లో 80% మంది గిరిజనులు. వారు తరతరాలుగా ఇక్కడే నివసిస్తున్నారు. అయినప్పటికీ ఇది షెడ్యూలు ఏరియాగా ప్రకటించబడలేదు. ఈ గ్రామాల్లోని సారవంతమైన భూమి చాలా వరకు గిరిజనేతర అగ్రకుల, మధ్యస్థ కులాల్లోని కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంది. ఒకనాటి తమ భూముల్లోనే గిరిజనులు కూలీలుగా మారిన పరిస్థితి. గిరిజనులు కొద్దిపాటి పోడుభూములు కలిగి వున్నారు. అన్‌రిజర్వు ఫారెస్టులోని అటవీ ఉత్పత్తులను సేకరించి అమ్ముకోవటం ద్వారా కొద్దిపాటి ఆదాయాన్ని పొందుతూ వుంటారు. వీరి అమ్మకం, కొనుగోళ్లు ప్రధానంగా సంతల్లో జరుగుతూ వుంటాయి. సంతలకు గిరిజనులు అరటి గెలలు, పసుపు, కందులు, కంపచిక్కుడు, వలసీలు, పనస, మామిడి, బత్తాయి, కమలా, ఎర్రఅరటి, అమృతపాణి, తేనె, చింతపండు, అడ్డాకులు, కొండచీపుర్లు, వంట చెరుకు మొ॥ అమ్మకానికి తెస్తారు. వ్యాపారుల నుండి ఉప్పు, నూనె, కిరోసిన్ మొ॥ నిత్యజీవితావసర సరుకులు కొనుక్కుంటారు. అమ్మకం, కొనుగోళ్లు బార్టర్ పద్ధతిలోను, డబ్బు పద్ధతిలోను జరుగుతాయి. సంతల్లో తూనికలు, కొలతలకు ప్రభుత్వంవారు నిర్దేశించిన పరికరాలను వ్యాపారస్తులెవరూ వాడటంలేదు. కొద్ది సం॥ క్రితం వరకు వ్యాపారులు గిరిజనుల సరుకులను మోసపూరితంగా కారుచౌకగా కొంటూ వుండేవారు.

గిరిజనులకు అడవి తల్లిలాంటిది. అడవి యందలి రకరకాల భూముల్లో వుండే పనస, మామిడి పంట వారికి ఒక ఆదాయ వనరే కాకుండా, ఆహార వనరు కూడా. అలాంటి చెట్లను మక్కువ గ్రామంలోని మరికొన్ని గ్రామాలలోని కొంతమంది కలప వ్యాపారస్తులు దొంగతనంగా నరికించుకొని ఎడ్లబళ్ళపై రాత్రిళ్ళు తరలించుకు పోతుంటారు. ఈ కలప స్మగ్లింగ్‌ను మెడంగి

తదితర కొండపై గ్రామాల గిరిజనులు అటకాయిస్తున్నారు. ఫారెస్టు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకొచ్చారు. కానీ ఫారెస్టు అధికారులు స్మగ్లర్లపై చర్యలేమీ తీసుకోలేదు. ఇందువలన గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారు.

గిరిజనుల అత్యంత ప్రధానమైన సమస్య భూమి సమస్య. గిరిజనుల భూములన్నీ ఒక క్రమంలో కొద్దిమంది గిరిజనేతరుల చేతులలోకి వెళ్ళిపోయాయి. 10 సం॥ క్రితం వరకు గిరిజనులు వారి పూర్వీకులు ఈ భూముల్లోనే వెట్టిచాకిరీ చేస్తుండేవారు. 1975 ప్రాంతాలలో 'డి' ఫారం పట్టాలు, వాటి ఆధారంగా 1997లో పట్టాదారు పాసుపుస్తకాలు రెవిన్యూశాఖ వారు ఇచ్చారు. గాని ఆ భూములు ఎక్కడున్నాయో నేటి వరకు రెవిన్యూ వాళ్ళు చూపించలేదు. దాదాపు 8 సం॥ నుండి గిరిజనులే, గిరిజనేతరుల భూస్వాముల అన్యాక్రాంతంలో వున్న భూములను గుర్తించి, వాటిని ఆక్రమించి సాగుచేసుకుంటున్నారు. పరోక్ష భూకామందుల భూములను ముఖ్యంగా వైశ్యులకు చెందిన భూములను గతంలో కమ్మ, కాపు కులాలకు చెందిన రైతులు కౌలుకి చేస్తుండేవారు. గత ఐదారు సం॥రాలుగా గిరిజనులు సంఘ బలిమితో ఆ భూములను కౌలుకి తీసుకోగలిగారు. భూకామందులకు ఎకరాకు ఐదారు బస్తాలు కౌలు చెల్లిస్తున్నారు.

దుగ్గేరుపై ఎత్తున వున్న ఆంధ్రా-ఒరిస్సా ఏజన్సీ ప్రాంతంలో ఒకప్పుడు దొంగసారాను పెద్దఎత్తున కాస్తూ వుండేవారు. ఇందుకోసం సారా వ్యాపారులు గిరిజనులను ఉపయోగించుకొనేవారు. గిరిజనులు అంతా సారా త్రాగుడుకు బానిసలుగా వుండేవారు. గత పది సం॥రాలుగా గిరిజనులు ఈ సారామత్తు నుంచి క్రమంగా బయటపడటమే కాకుండా సారా బట్టీలపై దాడిచేసి వాటిని ధ్వంసం చేశారు.

తమ జీవితం గత పది సం॥రాల్లో కొంత మెరుగుపడడానికి, తాము అనేక దుర్వసనాల నుండి బయటపడడానికి, కొంతమంది మైదాన భూస్వాముల పెత్తందార్ల, వ్యాపారుల అక్రమాలను అడ్డుకోడానికి రైతుకూలీ సంఘం ఏర్పడటమే ఏకైక కారణం అని గిరిజనులంతా ముక్తకంఠంతో అధ్యయన బృందానికి చెప్పారు. గిరిజనేతర పేదలతో తమకెలాంటి వైరుధ్యంలేదని చెప్పారు. **రెవెన్యూ, అటవీ, తూనికలు, కొలతలు శాఖల వారు చట్టాన్ని అమలుచేయకపోవడం వలనే తాము సంఘం నేతృత్వంలో చట్టం అమలుకు పూనుకోవలసి వచ్చిందని తెలియజేసారు.**

2. గిరిజనులను వారి న్యాయమైన సమస్యలపై సంఘటితం చేయడానికి మాత్రమే రైతుకూలీ సంఘం ఏర్పడిందిగానీ, వేరెవ్వరి మీద దౌర్జన్యం చేయడానికి రైతుకూలీ సంఘం ఏర్పడలేదని ఆ సంఘ నాయకులు డి.వర్మ, ఊయక ముత్యాలు అధ్యయన బృందానికి చెప్పారు. రెవిన్యూ యంత్రాంగం, ఫారెస్టు యంత్రాంగం, తూనికలు-కొలతలు యంత్రాంగం, పోలీసుయంత్రాంగం సంక్షేమ చట్టాలను, పథకాలను ఈషణ్మాత్రం కూడా అమలుచేయకపోవటం వలన గిరిజనులు తీవ్ర దోపిడీకి గురౌతున్నారని, వాటిని తమ సంఘం సరిజేస్తుందని చెప్పారు. కనుక చట్టానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న తమ సంఘ సభ్యులపై చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపణ చేయడం, కేసుల్లో ఇరికించడం అక్రమమని తెలియజేసారు.

3.మక్కువ సర్పంచ్ వెంకటనాయుడు, అక్కడకి చేరిన అనేక మంది గిరిజనేతరులు కలప దొంగవ్యాపారం, సంతల్లో అక్రమాలు, రెవిన్యూ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించటంలేదని అంగీకరించారు. ఒకప్పుడు తమ వద్ద అణుకువగా వుండే గిరిజనులు, వారి రకరకాల సమస్యలతో తమ వద్దకు వచ్చే గిరిజనులు, ఈ రోజున సంతల్లో తమని ఎదిరిస్తున్నారని మా బృందానికి చెప్పారు. దుగ్గేరు సంతలో రైతుకూలీ సంఘందే రాజ్యం అయిపోయిందని పేర్కొన్నారు. 23.9.99న తమ గ్రామస్తులను కొందరిని రైతుకూలీ సంఘానికి చెందిన ముత్యాలు, సింహాచలం కొట్టారని అందుకు వర్మ వత్తాసు వుందని కనుక ఆ ముగ్గురి అంతు చూడకుండా వదలమని చెప్పారు. 23.9.99న తమపై జరిగిన దాడికి ప్రతిగానే 24.9.99 మక్కువ సంతలో తాము ఇద్దరు గిరిజనులపై దాడిచేసి కొట్టామని చెప్పారు. రైతుకూలీ సంఘం ఏర్పడిన తరువాతే దుగ్గేరు గిరిజనులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయని ఆక్రోశం వెళ్ళబుచ్చారు.

4.23.9.99నాడు దుగ్గేరు సంతలో జరిగిన ఘర్షణపై వెంటనే గిరిజనులపై కేసు బుక్ చేసిన మక్కువ ఎస్.ఐ., 24.9.99న మక్కువలోని తమ పోలీసుస్టేషన్ సమీపంలోనే గిరిజనులపై దాడిచేసిన సోడవరపు శంకర్రావు, సోడవరపు శాంతారావు, కజ్జల అప్పన్న, తేలు శ్రీరాములు తదితరులపైన ఐటిడిఏ పి.ఓ. కల్పించుకున్న తరువాత మాత్రమే కేసు పెట్టారు. రైతుకూలీ సంఘానికి చెందిన అగ్రకుల నాయకులు వారి స్వార్థం కోసం గిరిజనులను రెచ్చగొడుతున్నారని సాలూరు సి.ఐ.గారు మా కమిటీతో అన్నారు. బక్కరైతుల భూముల్ని కూడా ఆక్రమిస్తున్నారని పదే పదే అన్నారు. కొన్ని ఉదాహరణలు చెప్పండి అని మా బృందం ఆయన్ని కోరగా ఒక ఉదాహరణ కూడా చెప్పలేక పోయారు. తనకు జస్టిస్‌తో పనిలేదని చట్టాన్ని అమలుచేయడమే తన కర్తవ్యమని, చట్టాన్ని అమలు చేస్తానికి కాల్చిపారేస్తానికైనా వెనుకాడనని ఆయన ఘంటాపథంగా చెప్పారు. అయితే డి.వర్మ తమ డిపార్ట్‌మెంట్ వారిపై దాడులు చేయటంలేదు. కనుక అతన్ని కాల్చవలసిన అవసరం తనకు లేదని పేర్కొన్నారు.

అధ్యయన బృందం సిఫార్సులు

పరిస్థితి మొత్తాన్ని పరిశీలించిన మా బృందానికి ఆ ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా వుందని స్పష్టమైంది. గిరిజనేతరులలోని కొంతమంది స్వార్థపరులు సమస్యను గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య సమస్యగా వక్రీకరిస్తున్నారు. కానీ వాస్తవానికి సమస్య స్థానిక ధనిక రైతులు, వలస ధనిక రైతులు, అక్రమ కలపవ్యాపారులు, సంతల్లోని అక్రమ వ్యాపారులు మరియు గిరిజనులకు మధ్య సమస్యగా వుంది. ఈ సమస్య ఈ స్థితికి చేరడానికి రెవిన్యూ యంత్రాంగం, ఫారెస్టు యంత్రాంగం, తూనికలు, కొలతలు యంత్రాంగం యొక్క నిర్లక్ష్య గిరిజన వ్యతిరేక వైఖరే ప్రధాన కారణం. అలాగే ప్రతి ఘర్షణ సందర్భంగా పోలీసు అధికారులు గిరిజన వ్యతిరేక వైఖరిని తీసుకోవడం వలన గిరిజనులు పోలీసు యంత్రాంగంపై కూడా విశ్వాసాన్ని కోల్పోతున్నారు.

కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రింది చర్యలు చేపట్టాలని మా అధ్యయన బృందం విజ్ఞప్తి చేస్తున్నది.

1. 1992 నుంచి ఇప్పటి వరకు గిరిజనులపైన, రైతుకూలీ సంఘ కార్యకర్తలపైనా పెట్టిన కేసులన్నింటినీ ఎత్తివేయాలి. గిరిజనేతరులపై పెట్టిన ఒకటి, రెండు కేసులను కూడా ఎత్తివేయాలి.
2. 3 మాసాల కాలంలో రెవిన్యూ యంత్రాంగం ఆ ప్రాంతంలోని బంజరుభూములన్నింటినీ గుర్తించి గిరిజనులకు, దళితులకు పంపిణీ చేయాలి.
3. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ కలప దొంగ రవాణాని అరికట్టాలి.
4. కొలతలు-తూనికలుశాఖ సంతలలో వ్యాపారులు చేస్తున్న అక్రమాలను అరికట్టాలి.
5. జిల్లా మేజిస్ట్రేట్ చొరవ తీసుకొని గిరిజనులు, గిరిజనేతరుల మధ్య న్యాయపూరిత సామరస్య వాతావరణం ఏర్పరచడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి.
6. విజయనగరంజిల్లాలోని గిరిజన మెజారిటీ గ్రామాలన్నీ గుర్తించి వాటిని షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించే చర్యలను వెంటనే ప్రారంభించి 1 సం॥ కాలంలోగా ఆ పనిని పూర్తిచేయాలి. ✪

గిరిజనుల భూములపై పేద ప్రజల మధ్య చిచ్చు రగిల్చే కుట్రలకు బలికాకండి!

గిరిజన, గిరిజనేతర పేదల హక్కుల పరిరక్షణ కమిటీ, ఏజన్సీ గిరిజనసంఘం, రైతుకూలీ సంఘాల పిలుపు

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లో గత రెండు సంవత్సరాలుగా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. మోసంతోనూ, అక్రమంగానూ, చట్ట విరుద్ధంగానూ భూస్వాములు తమనుండి లాగివేసుకున్న భూములను తిరిగి పొందేందుకు గిరిజనులు సంఘటితంగా పోరాడుతుండగా, వారి పోరాటాన్ని అణచివేసే కుట్రలో భాగంగా భూస్వాములు, రాజకీయ నాయకులు, అధికార యంత్రాంగంలోని ఒక సెక్షను కలిసి గిరిజనులపైకి గిరిజనేతర పేదలను రెచ్చగొట్టి వైషమ్యాలను కల్పించిన ఫలితంగానే ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. ఈ విధంగా పేదప్రజలను చీల్చి భూస్వాములను కాపాడేందుకు దోపిడీ ప్రభుత్వం పూనుకుంది. గిరిజనుల పట్లగాని, గిరిజనేతర పేదల పట్లగానీ వారు ఈనాడు కురిపిస్తున్న ప్రేమ మొసలి కన్నీరన్న సంగతి ప్రజాశ్రేయస్సును కోరేవారందరికీ అర్థమవుతుంది.

ప్రభుత్వ దుర్మార్గం

1917 చట్టాన్నిగానీ, 1959 చట్టాన్నిగానీ, 1/70 చట్టాన్నిగానీ ప్రభుత్వం ఏనాడూ అమలు జరుపకపోగా, భూస్వాముల అక్రమాలకు అండగా నిలుస్తూ వచ్చింది. అడవిని దోపిడీ వర్గాలకు కట్టబెట్టి, అడవిని నాశనం చేస్తున్నారంటూ గిరిజనులను తరిమివేసే చర్యలను తీసుకున్నది. విసిగి వేసారిన గిరిజనులు పోరాడటం ప్రారంభించగానే, తానే చట్టాలను అమలు చేస్తానంటూ ముందుకొచ్చి, భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలను కప్పిపుచ్చుతూ, గిరిజనేతరులందరినీ ఏజెన్సీ నుండి ఖాళీ చేయిస్తానంటూ బెదిరించి, పేదలను చీల్చి, వైషమ్యాలను సృష్టించింది. అదే సమయంలో, గిరిజనులను జైళ్ళపాలు చేసి, తుపాకీ కాల్పులకు గురిచేసి, పాశవిక నిర్బంధకాండతో విరుచుకుపడింది. ఇదే దుర్మార్గపు నాటకాన్ని ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పశ్చిమగోదావరిలో సాగిస్తున్నది. గిరిజనులు ఆందోళన ప్రారంభించగానే, 1/70 రెగ్యులేషన్‌ను పటిష్టంగా అమలు జరుపుతామంటూ, భూస్వాముల ఆక్రమణలోని భూములను వదలి అటవీ బంజర్ల పంపకం నాటకాన్ని ప్రారంభించింది. కామయ్య గూడెంలో 40 ఎకరాలు గిరిజనులకు పట్టాలిచ్చినా, భూమి భూస్వాముల ఆధీనంలోనే వుంది. దర్భగూడెంలో 30 ఎకరాలు అటవీ బంజరుగా గుర్తించినా, భూస్వాముల అధీనంలో వుందంటూ పంచే చర్యలు తీసుకోలేదు. మరో వైపున గిరిజనేతరులందరినీ ఏజెన్సీ నుండి ఖాళీచేయిస్తానని ప్రకటనతో బెదిరిస్తూనే, 1/70ని సవరిస్తానంటూ ఆశలు కల్పించింది. ఆ విధంగా గిరిజనేతరులను గిరిజనులపైకి రెచ్చగొట్టింది. ఇప్పటికున్న పోలీసు బలగాలు చాలవంటూ శాంతి భద్రతల రక్షణ పేరిట ప్రత్యేక సాయుధ బలగాలను మోహరించింది. ఒక్కొక్క భూస్వామి అధీనంలో, భూగరిష్టపరిమితి చట్టానికి విరుద్ధంగా, వందలాది ఎకరాలున్నా, కిమ్మనకుండా వూరుకొంది. భూస్వాములను కాపాడేందుకే ప్రభుత్వం సిద్ధంగా వుందని మరోసారి స్పష్టం చేసుకొంది.

రెవిన్యూ అధికారుల కుమ్మక్కు

చట్టాన్ని అమలు జరపవలసిన రెవిన్యూ యంత్రాంగమే భూస్వాములతో కుమ్మక్కు అయింది. భూ బదలాయింపులను చూసీ చూడనట్లు మిన్నకుండటం, కొన్ని సందర్భాలలో రిజిస్టరు చేయటం సాగించింది. గిరిజనుల పోరాటం ప్రారంభం కాగానే సర్వే పేరుతో గిరిజనులను ఆపేందుకు చూశారు. దళితుల సాగులోని భూములను చూపించి, అవి బంజర్లే దున్నుకోమని చెప్పారు. జీలుగుమిల్లి ఎం.ఆర్.ఓ. "లక్ష్మీపురం దళితులు సాగుచేస్తున్న 25ఎకరాలు దున్నలేరు గానీ కొనకళ్ల నాగేశ్వరరావు 480 ఎకరాలు కావాలా?" అంటూ గిరిజనులను దళితుల భూమి దున్నుకొనమని ప్రోత్సహించాడు. బూసరాజుపల్లిలోని 200 ఎకరాలలో దళితులు సాగుచేస్తున్న 25 ఎకరాలనూ, దున్ను కొనమని బుట్టాయగూడెం ఎం.ఆర్.ఓ. గిరిజనులను రెచ్చగొట్టాడు. భూస్వాముల భూములు కాపాడేందుకు ఇటు దళితుల భూమిలోకి గిరిజనులను పంపారు. అటు దళితులను భూస్వాములు సమీకరించి గిరిజనులపై దాడికి సాధనాలుగా వాడుకొనేందుకు అవకాశం కల్పించారు. సింగన్న గూడెంలో గిరిజనేతర పేద రైతు సాగులోని మూడు ఎకరాలకు పోలవరం ఎం.ఆర్.ఓ. గిరిజనులకు పట్టాలిచ్చి తగాదా పెట్టాడు. ఈ కుట్రలు కూడా ఎక్కువ కాలం సాగకపోవటంతో, తాము వెనక్కు తప్పుకుని పోలీసు యంత్రాంగాన్ని ముందు పెట్టారు. డి.యస్.పి. బ్రహ్మారెడ్డి సృష్టించిన బీభత్సం, ఇటీవల మనుగోపలలో హత్యాకాండ ఇందువల్లనే జరిగాయి.

ఈ హఠాత్తు ప్రేమ ఎప్పటినుండి

భూస్వాములు ఏజెన్సీ భూములనే కాదు, దళితులు, గిరిజనేతర పేదలు బాగు చేసిన పోరంబోకు, బంజరు, ప్రాజెక్టు భూములను కూడా ఆక్రమించారు. కొంగవారి గూడెం ప్రాజెక్టు భూముల కొరకు పోరాడిన తాడవాయి, జొన్నవారి గూడెం, స్వర్గవారి గూడెం, లక్ష్మీపురం తదితర గ్రామాల దళితులను, పేదలను అణచి వేసేందుకు వారు బీభత్సకాండ సాగించి ఎంతోకాలం (1992) కాలేదు. తాడువాయి భూస్వాములు తోటిరైతులనే మోసగించి భూములు కాజేశారు. గిరిజనేతర రైతుల సమస్య గురించి ఈనాడు పదే పదే మాట్లాడుతున్న జిల్లా మంత్రి కోటగిరి విద్యాధర రావు ఏనాడైనా రైతుల సమస్యలు పట్టించుకున్నాడా? ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన పథకం వల్ల రెండకరాల రైతు కూడా బోరు వేయించుకునే అవకాశం ఏర్పడగా ఆ సంగతే పట్టించుకోకుండా 8 నెలలు గడిపాడు. తెలిసిన తర్వాత ఈ వందెకరాల "రైతు" ప్రభుత్వ సొమ్ముతో తన భూమిలో నాలుగు బోర్లు వేయించుకున్నాడు. అయినా రైతాంగానికి దాని గురించి చెప్పలేదు. ఇతర మార్గాలలో తెలుసుకున్న రైతులు సంవత్సరాంతం దగ్గర పడటంతో, నిధులు మురిగిపోయే భయంతో నానా అగచాట్లూ పడ్డారు. మనుగోపాలలో ప్రజలపై కాల్పులు సాగించి కారం పార్వతిని హత్యచేసిన హుకుంపేట జమీందారును వెంట తిప్పుకుంటూ, అతనితో పత్రికా ప్రకటన లిప్పించి ప్రజలపై నిందా ప్రచారం సాగిస్తున్నాడు. భూస్వాముల మద్దతుతో ఎం.ఎల్.ఏగా ఎన్నికయిన సింగం దొర, గిరిజన, గిరిజనేతర పేదల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదు. తన మామ రాజారావు కోసం తూటి గుంట గిరిజనులను రెచ్చగొట్టి అనేకమంది గిరిజనుల ప్రాణాలను హరించాడు. తెల్లవరం, పెద్దూరు, మామిడిగొంది గిరిజనులు సాగు చేసిన భూమిలో పంట కోతకు రాగానే, దూరగ్రామంలో వున్న గిరిజనులను ఆ పంట కోసుకొమ్మని రెచ్చగొట్టి ప్రజలందరితో అసహ్యించుకోబడ్డాడు. గిరిజనుల మధ్యన, గిరిజనుల, గిరిజనేతర పేదల మధ్యనా విద్వేషాలు రగిల్చి భూస్వాముల ప్రయోజనాలు రక్షించటమే వీరందరి లక్ష్యమని ప్రతి సందర్భంలోనూ వెల్లడయింది. దీని కోసమే వీరు గిరిజనేతర పేదలను రెచ్చగొడుతున్నారు. కరటం రాంబాబు వంటి భూస్వాములు గిరిజనేతరుల నాయకులుగా అవతారమెత్తారు.

ప్రదర్శనలు, బందులు సాగిస్తున్నారు. ఇటీవల కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాలలో షెడ్యూల్డు ఏరియాకు చెందని గిరిజనేతరులతో ఆందోళన చేయించటం తమ దోపిడీ ప్రయోజనాలకు రాజకీయంగా రక్షణ కల్పించుకొనే ప్రయత్నమే.

రైతాంగ సమస్యలకు కారకులెవరు?

పశ్చిమగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం, మెట్ట ప్రాంతాల అభివృద్ధిని పాలకులేనాడు పట్టించుకోలేదు. రైతాంగమే స్వయంగా సాగు సాగించారు. స్వంత వనరులతో బోర్లు తవ్వించుకున్నారు. గిరిజనేతర రైతుల సమస్యల గురించి కన్నీరు కారుస్తున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆచరణలో రైతాంగ వ్యతిరేక చర్యలు తీసుకొంది. వాణిజ్య స్థాయిలో వ్యవసాయంలో పెట్టుబడి పెట్టగలిగిన "రైతులకు" (భూస్వాములే అంత పెట్టుబడులు పెట్టగలరు) మద్దతు నిచ్చే చర్యలు తీసుకోవాలన్న ప్రపంచ బ్యాంకు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించిన చంద్రబాబు నాయుడు పేద, మధ్య తరగతి రైతాంగానికి సాగు నష్టదాయకమయ్యే, భూస్వాములకు లాభదాయక మయ్యే చర్యలు తీసుకున్నాడు. దీనిలో భాగమే ఎరువుల ధరల పెంపు, నీటితీరువా, విద్యుత్తు ఛార్జీల పెంపు. పెంచిన ఎరువుల ధరలతో రైతాంగం అప్పుచేసి పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి కల్పించారు. నీటితీరువా పెంచి భారం పెంచారు. విద్యుత్తు రేట్లు పెంచినా, రోజుకు 9 గంటలు కూడా సరఫరా చేయకుండా రైతాంగం బోర్లు, బావుల ప్రక్కనే కాపరాలు సాగించవలసిన స్థితిలో పడవేశారు. అయినా పంటలు చేతికొచ్చే సరికి గిట్టుబాటు ధరలు లేకుండా చేశారు. మిర్చి, ప్రత్తి, పొగాకు రైతాంగం కారు చౌకకు పంటను తెగనమ్ముకున్నారు. శీతల గిడ్డంగిలో పెట్టుకున్నా ఆ ఖర్చు కూడా కలిసిరాని నాసి ధరే మిర్చికి ఈనాటికీ పలుకుతోంది. బడా బూర్జువాలకు లాభాలు చేకూర్చేందుకు, దిగుమతులు పెంచి, ప్రత్తి, వేరుశనగ వంటి పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేశారు. వరికి మద్దతు ధర ప్రకటించినా, ఎఫ్.సి.ఐ. కొనుగోలు కేంద్రాలను తగ్గించి, ఆలశ్యం చేసి రైతాంగాన్ని మధ్య దళారులకు వదలివేసింది. పెట్టుబడులు పెట్టి, ఫలసాయం వచ్చేవరకూ ఆగగలిగే భూస్వాములు, బడావ్యాపారులు, అవినీతితో సంపాదించిన అధికారులు, కాంట్రాక్టర్లు మొదలగువారు వందల ఎకరాలను కొని పంట పొలాలను పండ్ల తోటలుగా మార్చుకొంటున్నారు. దీనికి బ్యాంకు లోన్లు పొందుతున్నారు. ఆర్థిక పరిపుష్టిని పొందుతున్నారు. కాగా పేద, మధ్య తరగతి రైతాంగం నడుములు విరిగి ఋణగ్రస్తులౌతున్నారు.

రైతాంగం పట్ల వీరి ప్రేమ ఎంత బూటకమో ప్రజలకు అనుభవంలోనిదే. మేము మరొకసారి ఆ అనుభవాన్ని గుర్తు చేస్తున్నాము. నీటితీరువా పెంపు తగదంటూ ఆందోళన సాగించిన కాల్దారి రైతాంగంపై పోలీసులనుసిగొల్పి ఇద్దరి ప్రాణాలను హరించిందీ ప్రభుత్వం. రైతు సమాఖ్య ఆధ్వర్యంలో రైతాంగం సాగించిన ఆందోళనపై జిల్లాలోని పలు ప్రాంతాలలో లాఠీఛార్జి జరిపించింది. చివరకు రైతు ఉద్యమాన్ని అణచివేసేందుకు ముఠాలు కట్టి రైతు సమాఖ్యను చీల్చి ముక్కలు చేసేవరకు కోటగిరి విద్యాధరరావు నిద్రపోలేదు.

ఒక్కసారి ఆలోచించండి! రైతాంగాన్ని సమస్యల సుడిగుండంలోకి నెట్టి, అదేమని అడిగితే కాల్పులు సాగించి, వారి సమాఖ్యను ముక్కలు చేసి, రైతాంగాన్ని దివాళా తీయించే తమ విధానాలకు ప్రతిఘటన లేకుండా చేసుకున్న ఈ రాక్షస ప్రభుత్వానికి, స్వార్థపర నాయకులకు ఇప్పుడు రైతాంగంపై ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చింది? అసలు సమస్యల నుండి వారి దృష్టి మళ్ళించి, గిరిజనులను వారికి శత్రువులుగా చూపెట్టి, తమ దోపిడి పాలనను కాపాడుకొనేందుకేనని అర్థం కావటం లేదా? గిరిజనులకు ఏ కొద్దిపాటి అభివృద్ధి చర్యలు చేపట్టని ప్రభుత్వం, పదే పదే గిరిజనుల అభివృద్ధికి చర్యల గురించీ, రిజర్వేషన్ల గురించీ మాట్లాడి, గిరిజనేతర పేదలలో అసూయా బీజాలు నాటటం లేదా? గిరిజనుల వల్లనే తమకు నిధులందటం లేదన్న తప్పుడు భావనను వ్యాప్తి చేయటం లేదా? గిరిజనులు తమ భూములను లాగివేసుకొని తరిమివేయ జూస్తున్నారన్న తప్పుడు అవాస్తవాన్ని ప్రచారం చేసి వారిలో అభద్రతా భావాన్ని వ్యాప్తి చేయటం లేదా? మరి వాస్తవంగా గిరిజనులు కోరుతున్నదేమిటి?

గిరిజనుల స్నేహ హస్తం

అడవితల్లి సాక్షిగా, పాపికొండల పాదాల సాక్షిగా, చల్లగా జాలువారుతున్న గోదావరి తరం గాల సాక్షిగా, బ్రిటీషు వలస పాలన స్థాపన నాటి నుండి గిరిజనుల జీవితాలు వారివి కాకుండా పోయాయి; నేల తల్లికి దూరమయ్యారు; అడవి ఒడి చేరకుండా నెట్టివేయబడ్డారు; ఆహార ఉత్పత్తి స్థాయి నుండి ఆహార సేకరణ స్థాయికి వెనక్కి నెట్టబడ్డారు. అడవి జంతువులతో సమరం జరిపి బ్రతుకు సాగించే వారి జీవితాలు చీకటిమయ మయ్యాయి. నల్లపాలకులు దీనినే కొనసాగించారు. ఫలితంగా ఆధునిక జీవితం గిరిజనేతరులకు అందించిన అభివృద్ధి మేరకైనా, వారి కనుచూపు మేరలో చేరక వెనుకబాటుతనంలో కూరుకు పోయారు. వారిని మిగిలిన భారత ప్రజల స్థాయికి చేర్చటం కోసమైనా, కొన్ని ప్రత్యేక రక్షణలు, సదు పాయాలు కల్పించాలి. వీటికోసమైనా గిరిజనులు రక్తతర్పణ చేయాల్సి వచ్చింది. కోరుకొండ సుబ్బా రెడ్డి నుండి ద్వారబంధాల చంద్రయ్య వరకు, రంప తిరుగుబాటు నుండి మన్యం పోరాటం వరకు, శ్రీకాకుళం గిరిజనోద్యమం నుండి గోదావరిలోయ పోరాటాల వరకూ, గిరిజనులు సాగించిన త్యాగమయ పోరాటాల ఫలితంగానే 1917, 1959, 1970 చట్టాలను ప్రభుత్వం చేసింది. అయినా వాటినే నాడు అమలు జరుపలేదు.

ఈనాడు పశ్చిమ గోదావరి గిరిజనులు కోరుతున్నది ఈ చట్టాలను అమలు జరపమనే. తమ భూములను తమకు అప్పగించమనే. ప్రజలందరూ బలపరచవలసిన న్యాయమైన, చట్ట బద్ధమైన డిమాండు ఇది.

అయితే దోపిడీ వర్గాలు, వారి ప్రభుత్వం గిరిజనుల న్యాయమైన డిమాండును వక్రీకరించి దుష్ప్రచారం సాగిస్తున్నారు. గిరిజనోద్యమం గిరిజనేతరులకు వ్యతిరేకమైనదిగా చిత్రిస్తున్నారు. గిరిజన, గిరిజనేతర పేదల మధ్య విద్వేషాలను రగుల్చుతున్నారు. భూస్వాములను కాపాడుతున్నారు. దీనికి భిన్నంగా గిరిజన సంఘాలలో సంఘటితపడిన గిరిజనులు, గిరిజనేతర పేదలకు తమ స్నేహహస్తాన్ని చాపే వుంచారు. వారు భూస్వాముల అక్రమ ఆధీనంలో వున్న భూములను స్వాధీనం చేసుకుని సాగు చేసుకుంటున్నారు. ఎన్నడూ గిరిజనేతర పేదల భూములను ఆక్రమించలేదు. తమతో కలసి పోరాడిన గిరిజనేతర పేదలకు తమతోపాటుగా భూమిని పంచి ఇచ్చారు. కొండమొదలు ప్రాంత భూములన్నీ చట్ట ప్రకారం గిరిజనులకే చెందినప్పటికీ, గిరిజనేతర పేద, మధ్య తరగతి రైతుల భూములను స్వాధీనం చేసుకోలేదు. అదే సమయంలో, భూస్వామి శివయ్య పాత్రుడి కులానికి చెందిన వ్యవసాయ కూలీలకు కూడా తలా ఒక ఎకరం గిరిజనులు పంచియిచ్చారు. గిరిజనులపై అనేక దుర్మార్గాలకు పాల్పడ్డ పెళ్ళి చేయాల్సిన కూతురుందంటూ గిరిజన సంఘానికి విజ్ఞప్తి చేసిన భూస్వామి కోడలుకు బ్రతికేందుకు కొంత భూమిని యిచ్చారు. పోలవరం మండలం వెంకటరెడ్డి గూడెం గిరిజనులు భూస్వామి నోరి సోమ సుందరం ఆక్రమించిన భూమి కొరకు పోరాడుతుండగా, గిరిజనేతర పేదరైతు సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల భూమికి పోలవరం ఎం.ఆర్.వో. గిరిజనుల పేర పట్టాలిచ్చి స్వాధీన పర్చుకొమ్మని ప్రోత్సహించారు. అయితే గిరిజనులు సమిష్టిగా ఆ భూమిలోని పంటను కోసి, గిరిజనేతర రైతుకు యిచ్చి, తమ మధ్య వైషమ్యాలను సృష్టించ చూసిన కుట్రను వమ్ముచేశారు.

అలాగే సింగనవల్లిలో గిరిజనేతర పేదరైతు సాగులోని 3 ఎకరాలకు గిరిజనులకు పట్టాలివ్వగా, సంఘ నాయకత్వంలో పట్టాలిచ్చిన గిరిజనుడూ, గిరిజనేతర పేదరైతు చర్చించుకుని చెరిసగం పంచుకుని కలిసి జీవిస్తున్నారు. తూటిగుంట ఏరియాలో భూస్వాములు విద్వేషాలు రగిల్చేందుకు ఎన్ని కుట్రలు సాగించినా, వాటిని అధిగమించి గిరిజన, గిరిజనేతర పేదలు ఐక్యతను సాధించారు. మూడు భూస్వామ్య కుటుంబాలకు వ్యతిరేకంగా తమ పోరాటమని ప్రకటించి, కూలీరేట్లు, సొసైటీ ఋణాలు, ఎరువులు, ఐటిడిఏ స్కీములు, వరద బాధిత సమస్యలపై కలిసి పోరాడారు. భూస్వాముల ఆక్రమణలో వున్న 150 ఎకరాల బంజరును గిరిజన, గిరిజనేతర పేదలు కలిసి స్వాధీనం చేసుకున్నారు. సింగన్నపల్లి ఏరియాలో 30 ఎకరాలు, తెల్లవరం ఏరియాలో 30 ఎకరాలు స్వాధీనం చేసుకుని ఉమ్మడి వ్యవసాయాన్ని సాగిస్తున్నారు.

భూస్వామ్య పదఘట్టనల క్రింద నలుగుతున్న ప్రజలందరూ ఐక్యం కావాలన్న, ఎవరి కష్టాలైనా అందరివేనన్న చైతన్యం వున్నందువల్లనే, జిల్లాలో రైతాంగ ఆందోళనపై నిర్బంధం సాగిన ప్రతి సందర్భంలో గిరిజనులు ఎలుగెత్తి ఖండించారు. ఆగష్టు 15న కొయ్యలగూడెంలో జరిగిన రైతాంగ సమాఖ్య సదస్సుకు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. సెప్టెంబరు 7న తణుకులోనూ, 10న నల్లజర్లలోనూ జరిగిన సదస్సులలో పాల్గొని కాల్దారి కాల్పులను ఖండించి, గిరిజన సంఘ వైఖరిని తెలిపారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద దోపిడీ పై కలసి పోరాడుదామని విజ్ఞప్తి చేశారు. ఎక్కడో 300కి.మీ. దూరాన వున్న దుగ్గేరు గిరిజనులు 400మంది కాల్దారి కాల్పులను నిరసిస్తూ ప్రదర్శన చేశారు.

అయినా గిరిజనోద్యమం సంఘటితంగా లేని ప్రాంతాలలో కొన్ని పొరపాట్లు జరిగాయి. గిరిజనులు భూస్వాములపై పోరాడకుండా దారి మళ్ళించేందుకు, రెవిన్యూ యంత్రాంగం దళితులు సాగుచేస్తున్న భూమి గిరిజనులదని చెప్పారు. దీనితో బూసరాజుపల్లిలో గిరిజనులకు దళితులకు మధ్య ఘర్షణ జరిగింది. తరువాతగానీ జరిగిన కుట్రను వారర్థం చేసుకోలేక పోయారు. అర్థమైన తర్వాత దళితులు-గిరిజనులు ఐక్యమయ్యారు. అలాగే గిరిజనేతర పేదలతో కూడా ఘర్షణలు జరిగాయి. పోలవరం మండలం, కొండ మొదలు అనుభవాలతో గిరిజనులు వీటిని అధిగమించి గిరిజనేతర పేదలతో ఐక్యమయ్యే కృషిని సాగిస్తున్నారు.

ఇక్కడ ఒక వాస్తవాన్ని ప్రజలందరి దృష్టికీ తీసుకు వస్తున్నాము. గిరిజనులు సంఘం నాయకత్వంలో సంఘటితంగా వున్న పోలవరం, జీలుగుమిల్లి ప్రాంతాలలో దోపిడీ శక్తులు ఇలాంటి ఉద్రిక్తతనూ, ఘర్షణలనూ రెచ్చగొట్ట లేకపోవటం యాదృచ్ఛికంగాదని గమనించాలి. గిరిజనులు సాచిన స్నేహహస్తాన్ని గిరిజనేతర పేదలు అందుకున్నందునే భూస్వామ్య శక్తుల కుట్రలు విఫలమయ్యాయి.

కొన్ని శక్తులు సాగిస్తున్న విచక్షణారహిత, బాధ్యతా రహిత ప్రచారం కూడా గిరిజనులను పొరపాటు పడేట్లు చేసింది. ఇప్పటికీ ఈ శక్తులు పేర్లు మార్చుకుని ఇవే ప్రయత్నాలను చేస్తున్నాయి. ఈ విచ్ఛిన్న శక్తుల పట్ల గిరిజనులు తగిన మెలకువ వహిస్తారు.

ప్యూడలు వ్యవస్థ అణచివేత, సామ్రాజ్యవాద దోపిడీలతో దివాళా తీసి, పాట్ట చేతపట్టుకొని మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు తరలివచ్చారు గిరిజనేతర పేదలు. ఇక్కడికొచ్చినా భూస్వామ్య దోపిడీ దౌర్జన్యాలే వారిని క్రుంగ దీస్తున్నాయి. గిరిజనులను నిర్లక్ష్యం చేసినట్లుగానే, గిరిజనేతర పేదలను కూడా ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదు. ఎంత పంట పండించినా, ఎన్ని శిస్తులు, పన్నులు కట్టినా, గిరిజనేతరుల పిల్లలకు విద్యా సౌకర్యాలు తగినంతగా లేవు; ఆస్పత్రులుండటం, ఒకవేళ ఉంటే డాక్టర్లుండటం అరుదైన విషయం. మెజారిటీ గ్రామాలకు పక్కా రోడ్లు కూడా లేవు. అడవిని నాశనం చేసే ప్రభుత్వ విధానాలతో వారి వ్యవసాయాలు కుంటుపడు తున్నాయి. అర్థ భూస్వామ్య, అర్థ వలస దోపిడి కాడి క్రింద గిరిజనులతోపాటు గిరిజనేతర పేదలు కూడా అణగారి పోతున్నారు.

గిరిజనేతర పేదలకు విజ్ఞప్తి

ఆరుగాలం కష్టించి పనిచేస్తూ, గోదావరి నీరు త్రాగుతూ, అడవి తల్లి ఒడిలో బ్రతుకుతున్న మనమందరం ఒక్కటే.అన్నదమ్ములంగా బ్రతక వలసిన మన మధ్య గిరిజన-గిరిజనేతర; గిరిజన-దళిత; దళిత-ఉన్నతకుల తగాదాలు పెడుతున్న భూస్వాముల కుట్రల పట్ల మెలకువగా వుండి త్రిప్పికొడదాం. భూస్వామ్య శక్తులకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వమూ, రెవిన్యూ, పోలీసు అధికారుల దుర్మార్గాన్ని కలిసికట్టుగా ఎదిరిద్దాం. గిరిజన, గిరిజనేతర పేదల, అన్ని కులాల పేదల పోరాట ఐక్యతను సాధిద్దాం. రండి సాచిన మా స్నేహహస్తాన్ని అందు కోండి.

చెమట చుక్క విలువ తెలియని వాడికే నెత్తుటి చుక్క విలువ కూడా తెలియదు. అందుకే గోదావరి ఒడ్డున నెత్తుటేరులు పారించడానికి భూస్వాములు కుట్రలు చేస్తున్నారు. దీన్ని గమనించండి. భూస్వామ్య విధానం మన ఉమ్మడి శత్రువని గుర్తించండి. గిరిజన-గిరిజనేతర పేద, మధ్య తరగతి రైతాంగ ఐక్యతను సాధిద్దాం. దున్నేవానికే భూమికోసం సమైక్య పోరాటాన్ని సాగిద్దాం. రండి సంఘటిత పడదాం, సమైక్యమవుదాం. ముందుకు రండి.

వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాదుల దోపిడికి వప్పజెప్పి, అటవీ సంపదను బడా బూర్జువాల లాభాలకు వనరుగా మార్చి మన బ్రతుకులను సమస్యల సుడిగుండంలోకి తోస్తున్నారు. అధిక శిస్తులు, నీటి తీరువా పన్నులు, ఆకాశాన్నంటే విద్యుత్తు, ఎరువులు, పురుగు మందుల రేట్లతో మన మూలుగులు పీల్చి వేస్తున్నారు. మార్కెట్టుపై గుత్తాధిపత్యంతో మన శ్రమ ఫలమైన పంటలను కొల్లగొట్టుకు పోతున్నారు. ఈ సామ్రాజ్యవాద, బడా బూర్జువా దోపిడీకి స్వస్తివాచకం పలుకుదాం. కలసి రండి. గిరిజన, గిరిజనేతర పేదలు, రైతు కూలీలు, కార్మిక, కర్షకులు, ప్రజాతంత్ర శక్తులు, మేధావులు అందరితో భుజం భుజం కలిపి హక్కులకై ఉద్యమిద్దాం రండి!

భూస్వామ్య, సామ్రాజ్యవాద దోపిడీ రద్దుకై పోరాడుదాం రండి!

ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం

ఇట్లు

మండ్ల సుబ్బారెడ్డి, అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం.

మానం రామారావు, ఉపాధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం.

ఇల్లా రామిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు.
గిరిజన, గిరిజనేతర పేదల హక్కుల పరిరక్షణ కమిటి.

కుంజం రామారావు, ఉపాధ్యక్షులు,
ఏజెన్సీ గిరిజన సంఘం, పశ్చిమ గోదావరి జిల్లా

ఊయక ముత్యాలు,
రాష్ట్ర కమిటి సభ్యులు, విజయనగరం జిల్లా అధ్యక్షులు, గిరిజన, గిరిజనేతర పేదల హక్కుల పరిరక్షణ కమిటి.

కుండ్ల గంగరాజు, ఉపాధ్యక్షులు,
ఏజెన్సీ గిరిజన సంఘం, తూర్పు గోదావరి జిల్లా

వర్మ,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, విజయనగరం జిల్లా.

గుబ్బల సుబ్బారావు, అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం,
తూర్పుగోదావరి జిల్లా.

కనమతరెడ్డి అంజిరెడ్డి, అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం,
పశ్చిమగోదావరి జిల్లా.

"గిరిజన భూముల చట్టాన్ని సవరించే ప్రయత్నాన్ని ప్రతిఘటించండి!"

గిరిజన, గిరిజనేతర పేదల హక్కుల పరిరక్షణ కమిటీ - రైతుకూలీ సంఘాల పిలుపు

ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనుల భూముల పరాయీకరణను ఆపేందుకన్న ప్రకటిత లక్ష్యంతో 1/70 రెగ్యులేషన్‌ను తెచ్చారు. 3 ఏళ్లు గడిచినా, చట్టాన్ని కాగితాలకే పరిమితం చేశారు తప్ప ఏనాడు అమలుజరపలేదు. ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనుల భూములు అన్యాక్రాంతమవటం సాగిపోతూనే వుంది. 1990 దశకంలో గిరిజన భూముల అన్యాక్రాంత సమస్య తిరిగి అజెండా మీదకు వచ్చింది. అన్యాక్రాంతమయిన తమ భూములను స్వాధీనం చేసుకునేందుకు గిరిజనులు ఉద్యమించారు. ఉన్నత న్యాయస్థానాలు చట్టాలనమలు జరవమని ఆదేశాలిచ్చినా ప్రభుత్వం ఖాతరు చెయ్యలేదు. గిరిజనోద్యమంపై పాశవిక నిర్బంధానికి పూనుకుంది. రీ సర్వే తతంగంతో గిరిజనులను నిరంకుశాధికార యంత్రాంగపు సాలెగూడులో ఇరికించేందుకు ప్రయత్నించింది. ఏజన్సీ ప్రాంతాలలో గిరిజన-గిరిజనేతర పేదల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టేందుకు పూనుకుంది.

1 ఆఫ్ 70 రెగ్యులేషన్ ఫలితంగా గిరిజనేతర పేదలకు అనేక చిక్కులేర్పడుతున్నాయనీ, కనుక 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట వారు కలిగి వుండే విధంగా చట్టాన్ని సవరిస్తామనీ ప్రకటించింది. గిరిజనులు ఈ మోసాన్ని ఎదుర్కొన్నారు. చట్టాన్ని నవరించరాదంటూ నినదించారు. గిరిజనేతర పేదలను వెళ్లగొట్టాలని తాము కోరుకోవటంలేదని, వారితో కలిసి జీవించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా వున్నామనీ, తమ పోరాటం భూస్వాములపైనే ననీ స్పష్టం చేశారు. చట్టాన్ని సవరించే పేరిట భూస్వాములకు భూములు కట్టబెట్టడమూ, గిరిజనేతర పేద రైతాంగాన్ని భూమి నుండి దూరం చేయటమూ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గిరిజనేతర పేదరైతాంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక ప్రేమంటూ లేదనీ మొసలికన్నీరు కారుస్తున్నదనీ, అటవీ సంపదనూ, వనరులను బడా బూర్జువాలకూ, సామ్రాజ్యవాదులకూ కట్టబెట్టడమే అసలు లక్ష్యమనీ స్పష్టం చేసింది.

గత మూడేళ్లలోనూ 1 ఆఫ్ 70 వంటి చట్టాలు లేని ఇతర రాష్ట్రాలలో అటవీ సంపదలను దోపిడీ వర్గాలకు కట్టబెడుతున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, గుజరాత్‌లలో వేలాది ఎకరాల అటవీ భూములను పామ్ ఆయిలు తోటల పెంపకం పేరిట రిలయన్సు కంపెనీకి అప్పజెప్పారు. అడవులలో వేలాది సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన జీవవైవిధ్యాన్ని నాశనంచేసి, భూసారకోతనూ అడవి వినాశనాన్ని తెచ్చేవిధంగా పేపరుమిల్లులకు లీజుకిచ్చారు. ప్రమాదకర రసాయన పరిశ్రమలకూ ఇక్కడే అనుమతినిస్తున్నారు. అణువ్యర్థ పదార్థాలతో గిరిజనుల జీవితాలను నాశనం చేస్తున్నారు. గనులపేరిట అడవినీ గిరిజనుల జీవనాన్ని నాశనం చేశారు.

ఇప్పుడు బాక్సైట్ ఖనిజాన్ని వినియోగించే పరిశ్రమను స్థాపించే పేరిట గిరిజనుల హక్కులను కాలరాయటానికి పూనుకుంది. విజన్-2020 పత్రంలో గిరిజనుల ప్రయోజనాల పేరిట విస్తారంగా లభ్యమయ్యే ఖనిజాన్ని వాడుకోకుండా వుండటం తెలివితక్కువతనమనీ, ఆ పని ప్రైవేటు కంపెనీలకు అప్పగించడానికి చట్టంలో వున్న ఆటంకాలను తొలగించాలనీ చెప్పారు. దీనిలో గిరిజనుల గురించి చెప్పింది ఈ రెండు వాక్యాలే. ఇప్పుడు దీనికి కార్యరూపమివ్వడానికి పూనుకుంది. విశాఖపట్టణం ఏజన్సీ చింతపల్లి ప్రాంతంలో బాక్సైట్ ఖనిజ నిక్షేపాలున్నాయనీ, వీటిని వెలికి తీసేందుకు దుబాయి కంపెనీ ముందుకు వచ్చిందనీ, అల్యూమినా ప్లాంటును స్థాపించేందుకు 1 ఆఫ్ 70 రెగ్యులేషన్ ఆటంకంగా వుందనీ, కనుక ఈ చట్టాన్ని సవరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది సాధ్యంకాకపోతే లేక ఆలశ్యమయితే, ఒక ప్రభుత్వ సంస్థను ఏర్పరచి, దానికి భూముల ప్పగిస్తామనీ, అది భూములను అల్యూమినా కంపెనీకి లీజుకిస్తుందని, ఆ విధంగా చట్టాన్ని బైపాస్ చేస్తామనీ మంత్రి ప్రకటించారు. దీనివల్ల గిరిజనులకు దాదాపు 4 వేల ఉద్యోగాలు వస్తాయని, పార్టీలే తప్ప గిరిజనులెవ్వరూ ఈ సవరణను వ్యతిరేకించటంలేదని గిరిజనశాఖా మంత్రి చెప్పారు.

చింతపల్లి ప్రాంతంలో అల్యూమినా ప్లాంటు నిర్మాణ ప్రతిపాదన 15 ఏళ్ల నుంచీ నలుగుతూనే వుంది. ఎన్నికలలో నాయకులు వాగ్దానాలు చేస్తూనే వచ్చారు. 80లలో ఫ్రెంచి కంపెనీ, అమెరికా కంపెనీ, రష్యాలు ముందుకు వచ్చాయి. తరువాత వెనక్కు తప్పుకున్నాయి. బాక్సైట్ ఖనిజాన్ని శుద్ధి చేయటానికి అత్యధిక నీరు కావాలి. గని తవ్వకాలు ఓపెన్ కాస్ట్ గనుక అడవి, కొండలు సర్వనాశనమవుతాయి.



ప్రతిఘటనకు విల్లంబు సారించిన గిరిజనుడు

వాగులు, సెలయేళ్లు, నదులు పూర్తిగా కలుషితమైపోతాయి. ఆ ప్రాంతంలో ప్రజలు జీవించటమే అసాధ్యమౌతుంది. ఒరిస్సాలోని గందమర్ధన్ ప్రాంతాన్ని బాల్కో (భారత్ అల్యూమినియం కంపెనీ పేరు భారత్‌కానీ ఇది అమెరికా-ఫ్రెంచి సామ్రాజ్యవాదుల కంపెనీ) మరుభూమిగా మార్చివేసింది. అక్కడి ప్రజలు ఒరిస్సా అంతటా భిక్షగాళ్లుగా తిరుగుతున్నారు. పర్యావరణాన్ని ప్రజల జీవనాన్ని పరిరక్షించే విధంగా ఖనిజ వినియోగం చేయటానికి సామ్రాజ్యవాదులు ఇష్ట పడనందునే విశాఖ అల్యూమినా ఫ్యాక్టరీ రాలేదు.

బాక్సైట్ నుండి అల్యూమినా తయారు చేయటానికి ఖనిజమెలా ముఖ్యమో, విద్యుత్తు కూడా ఒక ముడి సరుకే. ఈ విద్యుత్తును కారు చౌకగా ప్రభుత్వం నుండి పొంది, అల్యూమినాను తరలించుకుపోయి కొద్దిఖర్చుతో అల్యూమినియం లోహాన్ని తయారుచేసి అధికలాభాలు సామ్రాజ్యవాద కంపెనీలు పొందుతాయి. అంటే దేశ ఖనిజవనరులను కారుచౌకగా తరలించుకు పోతాయి. దుబాయి కంపెనీ దీని వెనుక సామ్రాజ్య వాద బహుళజాతి కంపెనీ వుంటుంది. ఇంతకంటే తీవ్రమైన దోపిడీకి పూనుకుంటున్నది. ఇక్కడ 4500 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతా నంటున్నది. కానీ అల్యూమినా తయారీకి అవసర మయ్యే విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం నెలకొల్పటానికే 7500 కోట్ల రూపాయలు అవసరమౌతాయి. అంటే బాక్సైట్ ఖనిజాన్ని వెలికితీసి శుద్ధిచేసి తరలించుకుపోతారు. బైలదిల్లా నుండి కాకిరాయిని తరలించినట్లుగానే అల్యూమినా ప్లాంటును ఈ కొద్ది పెట్టుబడితో స్థాపించటం సాధ్యంకాదు.

బాక్సైట్ ఖనిజ వనరులను దేశ ప్రయోజనాలు రక్షించే విధంగా వినియోగించుకోవటం కష్టమేమీ కాదు. పర్యావరణం దెబ్బతినకుండా, ప్రజాజీవనం నాశనం కాకుండా ఖనిజాన్ని తీసి, అల్యూమినా, దాని నుండి అల్యూమినియం తయారుచేస్తే ఉపయోగమే. అదే నిజమైన అభివృద్ధి అవుతుంది. కానీ సామ్రాజ్యవాదుల సేవలో తలమునకలవు తున్న పాలకులకు ఇది పట్టదు.

కనుక దేశ ఖనిజసంపదతో సామ్రాజ్యవాదుల జేబులు నింపటానికి పూనుకున్నారు. 1 ఆఫ్ 70ని సవరించేందుకు పూనుకున్నారు. దీనికోసం అన్నిరకాల శాసనధిక్కారాలకూ వారు పూను కుంటున్నారు.

ఎల్.టి.ఆర్. (1 ఆఫ్ 70) చట్టంలోని సెక్షను 3(1) ప్రకారం ఏజన్సీ ప్రాంతాలలోని భూములను గిరిజనేతరులకు బదలాయించరాదు. గనుల తవ్వకం పేరిట ప్రైవేటు వ్యక్తులకూ, సంస్థలకూ భూమిని బదలాయించే విధంగా ఈ సెక్షన్‌ను ప్రభుత్వం సవరించబూనుకుంది. విశాఖజిల్లా అనంతగిరిలో రంగురాళ్ల తవ్వకాలను లీజుకివ్వ టానికి ప్రభుత్వం పూనుకున్నప్పుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి రామస్వామి అలా చేయరాదని 1997 జూలైలో తీర్పునిచ్చారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వానికి కూడా బదలాయించరాదనీ, రాజ్యాంగంలోని 15వ షెడ్యూలు ప్రకారం గిరిజనుల ఆర్థిక, సామాజిక పురోభివృద్ధి ప్రాతిపదికగా ఉండాలన్నది రాజ్యాంగ ఉద్దేశమని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకే ఉంది. గనుక రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును ఏ రూపంలోనూ ధిక్కరించరాదు. దీని కను గుణంగానే నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ కేస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కూడా ఇదే ఆదేశాలను ఇచ్చింది. అయినా ఒక నామకేవాస్తే ప్రభుత్వ సంస్థకు లీజుకిచ్చినట్లు నాటకమాడి, సామ్రాజ్య వాదులకే కట్టబెట్టి, దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని, రాజ్యాంగ చట్టపరిధిలోని స్వతంత్ర సంస్థనూ ప్రభుత్వం మోసం చేయపూనుకుంది.

గిరిజన శాసనసభ్యులతో ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ ఉంది. ఏజన్సీ ప్రాంతాలకు గిరిజనులకు సంబంధించిన ఏ శాసనచర్యనైనా ఈ కమిటీ ఆమోదించాలి. 1 ఆఫ్ 70 చట్టాన్ని సవరించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను గతంలో ఈ కమిటీ నిరాకరించింది. ఇప్పుడు కూడా ఏప్రిల్ 12న, మే 10న జరిగిన కమిటీ సమావేశం ఏకగ్రీవంగా సవరణను తిరస్కరించింది. ఇటీవల జరిగిన మూడవ సమావేశంలో ఈ సవరణలనే అజండాగా పెట్టారు. టి.డి.పి., ఎం.ఎల్.ఏలు సవరణలు సమర్థించారు. కాగా కాంగ్రెసు, సి.పి.ఐ, సి.పి.యం., సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలకు చెందిన ఎం.ఎల్.ఏ.లు తిరస్కరించారు. ఈ కమిటీలో షెడ్యూలు కులాలు, జాతుల జాతీయ కమీషన్ ప్రతినిధి కూడా సవరణలను వ్యతిరేకించారు. అయినా ప్రభుత్వం సవరణలను కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించింది.

రెండు నెలల్లో మూడు సమావేశాలు జరపటం, తప్పుడు ప్రచారానికి పూనుకోవటం, అత్యున్నత న్యాయస్థానాన్ని, రాజ్యాంగబద్ధ కమీషన్ ఆదేశా లను తిరస్కరించబూనుకోవటం, సామ్రాజ్య వాదుల సేవలలో ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాయటానికి, వారి జీవితాలను నాశనం చేయ టానికి ఎంత తహతహలాడుతున్నదో తెలుపుతున్నది.

రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులను తీసు కున్నా, బైలదిల్లా కాకిరాయి గనులను తీసుకున్నా వీటిపై ఆధారపడిన రామగుండం థర్మల్ కేంద్రం, ఎరువుల కార్పోరేషన్, విశాఖస్టీలు మొదలగు ప్రభుత్వరంగ సంస్థలలోనే గిరిజన ఉద్యోగుల శాతమెంత? అడవి నాశనమై ఉపాధి కోల్పోయిన ప్రజలెంతమంది? ఇక ప్రైవేటు కంపెనీలు గిరిజనులకు ఉద్యోగాలిస్తాయనటం కన్నా మోసం మరొకటుండదు.

ఇది చింతపల్లి ప్రాంతపు అల్యూమినా సమస్య మాత్రమే కాదు. ఈ నవరణలు అమలు ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాలన్నిటా దుష్ప్ర భావాలుంటాయి. అల్యూమినా ప్లాంటు నిర్మాణమే అనుమానాస్పదంగా వుంది. ఆ సాకుతో చట్టం లోని సెక్షను 3 (1)ని సవరిస్తే, గిరిజనుల భూములను ప్రైవేటు కంపెనీలకూ, వ్యక్తులకూ కట్టబెట్టేందుకూ విస్తృతాధికారాలు ప్రభుత్వానికి వస్తాయి. భూగర్భంలోని ఖనిజాలు, భూమిపైని అడవితో సహా లీజుకిస్తే, గిరిజనుల భూములన్నీ ప్రైవేటు ఆస్తిగా మారి, గిరిజనులను తరిమివేస్తారు. లాభార్జనే ప్రధానమైన బడా బూర్జువా, సామ్రాజ్య వాద కంపెనీలకు ఏజన్సీ ప్రాంత వనరులూ, సంపదలను కొల్లగొట్టేందుకున్న ఆటంకాలన్నీ తొలగుతాయి. గిరిజనులకు ప్రజలకూ మిగిలేది వినాశనమే.

వీరోచిత శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత పాలకులు చేసిన 1/70 చట్టాన్ని అమలుజరపమనీ, భూస్వాముల అక్రమాలను నిరోధించమనీ గిరిజనులు సాగిస్తున్న పోరాటాల వరంవర నేటికీ సాగుతున్నది. ఈ చట్టం అమలుకు సాగిన పోరాటంలోనే 1982లో కొండమొదలులో కుంజం రాజులు, మడి లక్ష్మయ్యలూ, 1997లో మనుగోపాలలో కారం పార్వతి ప్రాణాలను బలిదానం చేశారు. ఈ చట్టం అమలుకు పోరాడుతున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలోని ఏజన్సీ ప్రాంత గిరిజనులపై ప్రభుత్వ పాశవిక నిర్బంధం కొనసాగుతున్నది. ఇంద్రవెల్లిలో గోండు ప్రజలపై ప్రభుత్వం సాగించిన హత్యా కాండ భూపోరాటాల అణచివేత కోసమే. అదిలా బాద్ నుండి వరంగల్, కరీంనగర్, ఖమ్మంలలో గిరిజన పోరాటాలు సాగుతున్నాయి. విజయ నగరంజిల్లా దుగ్గేరు ప్రాంత గిరిజనులు తమ గ్రామాలను షెడ్యూలు ప్రాంతంలో కలపాలనీ, తమ భూములను తిరిగి అప్పగించాలనీ పోరాడు తున్నారు. గత ఏడాది భూస్వాములు చేసిన దాడిలో 17 సం॥ గిరిజన యువకుడు జన్ని తిరుపతి అమరుడయ్యాడు.

ఈ న్యాయమైన గిరిజన పోరాటాలను అణచి వేసే కుట్రలో భాగంగానే, ప్రభుత్వం ఈ సవరణకు పూనుకుంది. ఎన్ని సాకులు చెప్పినా ప్రజలను మోసగించలేకపోయింది. సర్వత్రా నిరసన వ్యక్తమౌతున్నది. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘం, లంబాడీ హక్కుల భేరి, ఆదివాసి ఉద్యోగుల సంఘం తదితర సంఘాలు ఆందోళన లకు పిలుపునిస్తున్నాయి.

(మిగతా 71వ పేజీలో)

అక్రమసారాకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న గిరిజనులపై పోలీసు నిర్బంధాన్ని ఖండించండి !

కోరాపుట్, రాయఘడ జిల్లాల చషీమూలియా ఆదివాసీ సంఘం డిమాండ్

కోరాపుట్ జిల్లా బందుగాం బ్లాక్‌లో గిరిజనులు తమ గ్రామాల్లో ఏరుల్లా ప్రవహిస్తున్న నాటుసారాకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. చషీమూలియా ఆదివాసీ సంఘం ద్వారా పొందిన చైతన్యంతో తమ దారుణమైన, దుర్భరమైన జీవితాలకు గల కారణాలను గ్రహిస్తున్నారు. తమ బ్రతుకులను, ఆరోగ్యాలను కాల్చుకుతింటున్న సారాను బందు పెట్టించారు. గిరిజనుల అజ్ఞానాన్ని అమాయకత్వాన్ని, వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని వారిపై సాంఘికంగా రాజకీయంగా పెత్తనం, దౌర్జన్యాలు సాగిస్తూ సారాకు బానిసలుగా మార్చి గిరిజనుల కష్టాన్ని దోచుకోవటమేకాక వారి భూములను కూడా దురాక్రమణ చేస్తున్న సారా వ్యాపారస్థులు, షావుకార్లు గిరిజనులలో వస్తున్న చైతన్యాన్ని భరించలేకపోతున్నారు. గిరిజనులు కళ్ళు తెరిస్తే తాము ఇన్నాళ్ళుగా సాగిస్తున్న దోపిడీ దౌర్జన్యాలు, లక్షల రూపాయల అక్రమ సంపాదనలు సాగవని సంఘంపై, సంఘ నాయకులపై కత్తిగట్టారు. సంఘాన్ని నాశనం చేస్తామని, స్థానిక సంఘ నాయకురాలు పైడమ్మను చంపుతామని బాహాటంగా ప్రకటించారు. అయినా ఈ దోపిడీ దారుల కుట్రలను, బెదిరింపులను, దాడులను గిరిజనులు త్రిప్పి కొడుతూ సంఘం నాయకత్వంలో సారాకి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూనే వున్నారు.

జనవరి 20వ తేదీన మేకవాడ గ్రామంలో ఇరువురు గిరిజనుల మధ్య వచ్చిన తగాదాను పరిష్కరించి ఐక్యత కాపాడటానకి మేకవాడ గిరిజనుల కోరికమీద సంఘం నాయకురాలు కొండగొర్రి పైడమ్మ మరియు కేశుభద్ర, మత్తూరు తదితర గ్రామాల సంఘంమెంబర్లు మేకవాడ గ్రామం వెళ్ళారు. గిరిజనుల ఐక్యతను సహించలేని ఆ గ్రామ సారా వ్యాపారులు అలమండ, బంకినీ, చుట్టు ప్రక్కల గ్రామాల సారా వ్యాపారస్థులు, షావుకార్లతో కల్సి గిరిజనులకు వ్యతిరేకంగా కుట్రచేసి వేల రూపాయలు పోగుచేసి నారాయణపట్నం, బందుగాం పోలీసు స్టేషన్లలోని పోలీసు అధికారుల చేతులు తడిపారు. చుట్టు ప్రక్కల గ్రామాల గిరిజనులు మేకవాడ గ్రామంలోని తమ ఇళ్ళపై దాడిచేసి ధ్వంసం చేసారని, తమను చంపబోయారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు. దీనిని ఆసరాగా చేసుకుని పోలీసులు నారాయణపట్నం ఎస్.ఐ. ఆధ్వర్యంలో మేకవాడ గ్రామంపై దాడిచేసి గిరిజనులను చావబాది పైడమ్మ, మరో 17మంది గిరిజనులను అక్రమంగా అరెస్టుచేసారు. హత్యాప్రయత్న నేరం క్రింద కేసుపెట్టి రిమాండ్‌లో వుంచారు. ఫిబ్రవరి 6వ తేదీన పైడమ్మ సొంత గ్రామమైన పెద బంకినీలో దొంగసారా అమ్ముతున్న సొండీలను గిరిజనులు అడ్డుకున్నందుకు సొండీలు ఇచ్చిన తప్పుడు రిపోర్టుతో పోలీసులు తుపాకులతో బంకినీపై దాడిచేశారు. అక్రమ అరెస్టులను ప్రతిఘటించిన గిరిజన మహిళలను తీవ్రంగా గాయపరచి 14మంది గిరిజనులను అరెస్టుచేసి జైల్లో పెట్టారు. చషీములీయా ఆదివాసీ సంఘం నాయకత్వంలో గిరిజనులు అక్రమ సారాను వ్యతిరేకించటం వలన తమ అక్రమ సంపాదన పడిపోయిన సారా వ్యాపారస్తులు, సారా తయారీకి బెల్లం తదితర సరుకులను సప్లైచేస్తున్న షావుకార్లు, వీరి అక్రమ సంపాదనలో నెలనెలా వాటాలు పొందుతున్న పోలీసు తదితర అధికారులు, కుమ్మక్కయ్యి గిరిజనులపై నిర్బంధం అమలు జరపడానికి వాస్తవాలను కప్పిపుచ్చి పత్రికలలో తప్పుడు ప్రకటనలిస్తున్నారు.

చషీములియా ఆదివాసీ సంఘం గిరిజనులు, గిరిజనేతర పీడిత ప్రజల జీవితాల్లో మౌలిక మార్పుకోసం, వారి హక్కులకోసం బడాసారా వ్యాపారస్తులు, దళారీ షావుకార్లు, భూస్వామ్య శక్తులు ప్రజలపై సాగిస్తున్న దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది. కొన్ని శక్తులు ప్రచారం చేస్తున్నట్లు చషీములియా ఆదివాసీ సంఘం సమాజంలో అణచబడ్డ కులాలకి వ్యతిరేకం కాదు. తమ దోపిడీని ప్రశ్నించకుండా సజావుగా సాగించుకోవటానికి దోపిడీ వర్గాలు లంచగొండి అధికారులు గిరిజనులు-గిరిజనేతర పేదలు మధ్య ఘర్షణలు పెంచటానికి ఈ విధమైన తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారు. వీరి కుట్రల నుండి బయటపడి అణగారిన వర్గాల ప్రజలంతా సంఘంలో చేరి దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తున్నాం.

కా॥ కొండగొర్రి పైడమ్మ, మరో 31మంది గిరిజనులను అక్రమ అరెస్టులు సాగించటాన్ని ఖండించి, గిరిజనోద్యమానికి మద్దతు నీయవలసిందిగా ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులను కోరుతున్నాం. నారాయణ పట్నం యస్.ఐ. నాయకత్వంలో పోలీసులు గిరిజనులపై సాగిస్తున్న దాడులపై జిల్లా ఉన్నాతాధికారులు జోక్యం చేసుకుని న్యాయన్యాయాలు పరిశీలించి గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం.

(విజయనగరం జిల్లా రైతుకూలీసంఘం నాయకత్వాన పనిచేస్తున్న కోరాపుట్, రాయఘడ జిల్లాల చషీములియా ఆదివాసీ సంఘం, 24.2.1999న ప్రచురించిన కరపత్రం)

(70వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, గిరిజన, గిరిజనేతరపేదల హక్కుల పరిరక్షణ కమిటీ 1989 నుండీ ఈ సవరణలను వ్యతిరేకిస్తూ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. 1996లో రాజమండ్రిలో డా॥ బి.డి.శర్మ తదితర మేధావులు హాజరయిన రాష్ట్ర సదస్సులో సవరణ ప్రయత్నాలను ఖండించాము. సవరణలకు వ్యతిరేకంగా సాలూరు, రంపచోడవరం, భద్రాచలంలలో సదస్సులు నిర్వహించాము. ఇప్పుడు మళ్ళీ 1/70 సవరించే ప్రభుత్వ ప్రయత్నాలనూ, ఆ పేరిట గిరిజన హక్కులను భూపోరాటాలను గిరిజనేతర పేదల హక్కులను కాలరాచేందుకు సాగిస్తున్న కుట్రలనూ వమ్ముచేసేందుకు విశాలమైన ప్రజాప్రతిఘటనకు సిద్ధపడదామని గిరిజనులు, గిరిజనేతర పేదలు, గిరిజన ఉద్యమాలతో సంబంధాలు వున్న సంఘాలు, వేదికలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

చింతపల్లి అల్యూమినా ఫ్యాక్టరీ పేరిట 1/70 చట్టాన్ని సవరించే కుట్రలను ప్రతిఘటించాలనీ, భూస్వాముల, సామ్రాజ్యవాద కంపెనీల, రియల్ ఎస్టేట్ భూకబ్జాదారుల స్వార్థంకోసం మనదేశ ప్రకృతినీ, ప్రజలనూ, ప్రధానంగా గిరిజనులను బలిపశువులను చేయచేస్తున్న ప్రభుత్వ దుష్టపథకాలను త్రిప్పికొట్టాలనీ, గిరిజనుల భూమిహక్కు, జీవించేహక్కు రక్షణకూ పోరాడాలనీ పిలుపునిస్తున్నాము. *(6.7.2000)*

తిరగమల్లు

అడవి మనది కాదంటా
- కొండ మనది కాదంటా, నీ
గుండె నీది కాదంటా
- పేగూ నీది కాదంటా!
పేగుగోపి పాట్టగొట్టిరో
- ఈ అడవి బిల్లు
పేగూ నీదె గుండె నీదెరో
- ఆ తిరగమల్లు ॥అడవి॥

గద్దమడుగు గ్రామాన్ని స్మశానంగా మార్చిన ఫారెస్టు అధికారులు గిరిజన ప్రజల జీవించే హక్కును గుర్తించండి!!

ప్రజలారా!

ఈ ఆధునిక యుగంలో, 50 ఏళ్ళ స్వతంత్ర భారతంలో ఈనాటికి సరైన తిండి, ఇల్లు, కట్టు కోవడానికి బట్టలేకుండా కొండకోనల్లో గిరిజనులు బతుకుతున్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు గిరిజన ప్రజల జీవితాలకు శాపంగా మారుతున్నాయి. ఆదివాసీల సాంప్రదాయక జీవన విధానమైన వలస. స్థిర నివాసం, పోడు వ్యవసాయం తరతరాలుగా సాగు తున్నది. భద్రాచలం డివిజన్ ఫారెస్టులో గిరిజనులు బస్తర్‌నుండి అనేక సంవత్సరాల క్రితం వలస వచ్చి పోడు వ్యవసాయం చేసి పంట భూములుగా మార్చి స్థిరనివాసం ఏర్పాటుచేసుకున్నారు. మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీకి వలస వచ్చి వందలాది ఎకరాల గిరిజనుల భూములు కాజేసిన గిరిజనేత రులకి రక్షణ కల్పించాలనే పేరుతో గిరిజన చట్టాలను రద్దుచేయడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో గిరిజనులకు జీవించే స్వేచ్ఛను కల్పించకుండా తరిమివేయాలని అమానుష చర్యలకు పాల్పడుతున్నది.

ఏ రక్షణా లేని గుత్తికోయ గిరిజనుల బతుకులు

భద్రాచలం ఏజెన్సీలో పూంగుట్ట, పావుర్లంక, గద్దమడుగులాంటి అనేక గ్రామాల గిరిజనులు పదుల సంవత్సరాలనుండి స్థిరనివాసమున్నా ప్రభుత్వపరంగా గుత్తికోయ గ్రామాలకు గుర్తింపు లేదు. ఓటుహక్కు, రేషన్‌కార్డులు, గిరిజన అభివృద్ధి పథకాల మాటదేవుడెరుగు. కాని అనేక సంవత్స రాలుగా నిత్యం వేధింపులకు గురిచేస్తూ దాడులు చేయిస్తూ గ్రామాలు గ్రామాలనే కాల్చి బూడిద చేస్తూ ప్రభుత్వం తన స్వభావాన్ని ఆచరణలో చూపుతున్నది. 1993-94 నుండి చింతూరు మండల పరిధిలోని పూంగుట్ట గిరిజనులని ఫారెస్టు డిపార్టుమెంటు అనేక ఇబ్బందులకు గురిచేసింది. గ్రామాన్ని తగులబెట్టారు. పంటలని ధ్వంసం చేసారు. గ్రామ పెద్దలని, యువకులని చావబాది భయానక వాతావరణం సృష్టించారు. నెలల తరబడి సబ్‌జైళ్ళలో, వరంగల్ సెంట్రల్ జైలులో నిర్బంధించారు. పూంగుట్టలో జరుగుతున్న ఘోరాన్ని ఆదివాసీ సంఘీభావ కమిటి కన్వీనర్ డా॥ జనార్థనరావు, జయప్రకాశ్ రావు, భారత జనాందోళన అధ్యక్షులు, మాజీ షెడ్యూలు కులాల జాతుల జాతీయ కమీషనర్ డా॥ బి.డి.శర్మగారు, పత్రికల ద్వారా బయటి ప్రపంచానికి వెల్లడిజేసి ప్రజల తరపున నిలబడ్డారు. గిరిజనులు స్వేచ్ఛగా జీవించే హక్కును గుర్తించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. హైకోర్టు కూడా పూంగుట్ట గ్రామాన్ని ఖాళీ చేయించవద్దని ఫారెస్టు డిపార్టు మెంటుకి ఉత్తర్వులు జారీ చేసింది. 1996లో వన సంరక్షణ సమితి పథకంలో భాగంగా ఫారెస్టు డిపార్టుమెంటు గ్రామంలో మంచినీటి బోరుని వేశారు. ఖాళీగా వున్న అడవిలో కాకుండా గిరిజనులు సాగుచేస్తున్న పంటభూముల్లో మొక్కలు నాటారు. పంట పండించుకునే భూమి లో మొక్కలు నాటారు. పంట పండించుకునే భూమిలో మొక్కలు నాటితే మేమెలా బతకాలని ఫారెస్టు అధికారులని ప్రజలు ప్రశ్నించి మొక్కలు నాటటాన్ని వ్యతిరేకించారు. దీనితో కక్ష సాధింపుగా గ్రామంలో వేసిన మంచినీటి బోరుని ఎండా కాలంలో పీకివేసి నిండా రాళ్ళు కూర్చారు. ఏనాటికైనా పూంగుట్టని లేపేస్తామని ఈనాటికీ హెచ్చరికలు చేసి ప్రజల్ని భయపెడుతున్నారు. పావుర్లంక గిరిజనుల్ని కూడా ఫారెస్టు అధికారులు నిత్యం అనేకవేధింపులకి గురిచేస్తున్నారు. రెండుసార్లు గ్రామాన్ని తగులబెట్టి పంటలని ధ్వంసం చేశారు. భద్రాచలం సబ్‌జైలులో గ్రామ పెద్దలని పెట్టారు. ఫారెస్టు అధికారులు ఏనాడు ఏ చర్యకు పాల్పడతారో అని పావుర్లంక గ్రామ గిరిజనులు బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారు.

వరుసగా రెండుసార్లు దగ్ధమైన గద్దమడుగు

స్థానిక గిరిజన గ్రామాల పెద్దల సహకారంతో నిర్మించుకున్న గద్దమడుగు గ్రామాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు ఇప్పటికే రెండుసార్లు కాల్చి బూడిద చేసింది. గతంలో అడవిలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న గ్రామాలపై ఫారెస్టు అధికారులు, సిబ్బంది మాత్రమే దాడులు నిర్వహిస్తే ఇప్పుడు గిరిజన ప్రజల్ని కూడా ఉపయోగిస్తున్నారు. గద్దమడుగు గ్రామంపై జరుపుతున్న దాడుల్లో ఫారెస్టు అధికారులు, ప్రభుత్వము, వన సంరక్షణ సమితి నిర్వహిస్తున్న గిరిజన ప్రజలని ముందు పెట్టి దాడులు చేయించినప్పటికి ఇది ముమ్మాటికి ఫారెస్టు డిపార్టుమెంటు గిరిజనులపై చేస్తున్న దాడే. ఈ దాడులు కేవలం గుత్తికోయల మీద జరుగుతున్న దాడులుగా మాత్రమే భావించవద్దు. ఇవి భవిష్యత్తులో అన్ని గిరిజన తెగల మీద ఫారెస్టు డిపార్టుమెంటు దాడులకు సిద్ధమవుతుంది. జూన్-జూలై నెలల్లో వేసిన వరిచేలను పూర్తిగా పశువులు మేపారు. సెప్టెంబరు 2వ తేదీన గిరిజన ప్రజలచేత దాడిచేయించి 8మందిని తీవ్రంగా కొట్టి భద్రాచలం సబ్‌జైలులో నెలరోజులు నిర్బంధిం చారు. అక్టోబరు 29న విడుదలయిన వెంటనే నవంబరు 3వ తేదీన మరలా దాడిచేయించి గ్రామాన్ని తగులబెట్టి, వంటసామాగ్రి, తిండి గింజలు ఎత్తుకుపోయి, బంధువులుగా వచ్చిన వారితో సహా 13మందిని వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించారు. ఈవిధంగా భయోత్పాతం సృష్టిస్తూ జరుగుతున్న ఘటన ఫారెస్టు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రోత్సాహంతో కొన్ని స్వార్థపరశక్తులు వెనుక ఉండి నడిపిస్తున్నాయి.

గిరిజన ప్రజలకు సహకరించండి! అండగా నిలవండి !!

బస్తర్ ప్రాంతంలో అక్కడి ప్రభుత్వాలు గిరిజనుల వ్యవసాయ అభివృద్ధికి నరయిన విధానాలు అమలు పరచకపోవటంతో పంటలు పండక గిరిజన ప్రజలు నిత్యకరువుతో కుటుంబా లుగా వలసలు పోయి వ్యవసాయానికి అనువైన చోట స్థిరనివాసం ఏర్పరచుకొని బతుకుతున్నారు. ఈవిధంగా భద్రాచలం ఏజన్సీకి బస్తర్ నుండి బతుకు తెరువు కొరకు గిరిజన వలసలు జరుగు తున్నాయి తప్ప దౌర్జన్యంగా అడవిభూమి ఆక్రమణ కానే కాదు. అమాయక గిరిజన ప్రజలకు అండనిచ్చి వారి అభివృద్ధికి వాస్తవికదృష్టితో విధానా లను రూపొందించి అమలు చేయాల్సిందిపోయి వారి నాశనాన్ని కోరుతూ ప్రభుత్వాలు నిలువ నీడ లేకుండా చేస్తున్నాయి. జిల్లా అధికార యంత్రాం గం రాజకీయ నిర్ణయంలో భాగంగా ఫారెస్టు డిపార్టుమెంటు సమన్వయంతో స్థిరపడ్డ గొత్తికోయ గిరిజనులను తరిమివేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం ఆదివాసీలపై ఇటువంటి నీతిమాలిన పద్ధతులను విడనాడి వారి జీవితాలకు గ్యారంటీ కల్పించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడయినా స్వేచ్ఛగా, స్వతంత్రంగా బతికే గిరిజనుల సాంప్ర దాయక హక్కును గుర్తించాలని కోరుతున్నాము. అడవికి ఆదివాసీకి సరిహద్దులు ప్రభుత్వం నిర్ణయించింది తప్ప ప్రజలు నిర్ణయించలేదు. కనుక తోటి గిరిజనులకు సహకారాన్ని అందించా లని ఫారెస్టు డిపార్టుమెంటు చేస్తున్న దాడుల్లో భాగస్వామ్యం కావద్దని, వారికి పావులు కావద్దని ఈ విధమైన చర్యలు మన గిరిజన జాతిని మనమే అవమానపరుచుకోవటం అవుతుందని స్థానిక గిరిజన ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాము. గిరిజనుల పక్షం నిలబడే సంస్థలు, సంఘాలు, పత్రికలు గిరిజనాభివృద్ధిని కోరే మేధావులు, వ్యక్తులు గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసించి వారికి అండగా నిలబడాలని, ఫారెస్టు డిపార్టుమెంటు దాడులు కేవలం గొత్తికోయల మీద మాత్రమే కాదని, గిరిజన తెగల ఉనికినే నాశనం చేస్తుందని, కనుక దీనిని మానవహక్కుల సమస్యగా ముందుకు తేవలసిన అవసరం ఉందని తెలియపరుస్తున్నాము.

ఇట్లు

ఆదివాసీ సంఘీభావ కమిటి (ఆంధ్రప్రదేశ్)

భారత్ జనాందోళన్ (ఆంధ్రప్రదేశ్) గిరిజన గిరిజనేతర పేదల హక్కుల పరిరక్షణ కమిటి (ఆం.ప్ర) ఏజెన్సీ గిరిజన సంఘం

ఉభయ గోదావరి జిల్లాలు

భద్రాచలం, 10.11.1999.

"అణచబడ్డ ప్రజలంతా తిరగబడండి" అన్న బుక్‌లెట్ నుంచి :

అన్నరకాల పీడనలకి వ్యతిరేకంగా పోరాడుదాం

మనదేశంలో ఎన్నో వందల సంవత్సరాలుగా అనేకమంది కుల, మత అసమానతలు పోవాలని ఉద్యమాలు చేశారు. బ్రహ్మనాయుడు చాపకూడు భోజనాలు, వీరశైవం, వీరవైష్ణవ భక్తి ఉద్యమాలు కులవ్యవస్థను నిరసించాయి. కానీ ఆనాటి భూస్వామ్య రాచరిక వ్యవస్థకి, కులంకి ఉన్న సంబంధాన్ని అవి గుర్తించలేదు. ఫలితంగా ఆ ఉద్యమాలు విఫలం కావడమే కాదు అవే కొత్త కులాలుగా ఏర్పడ్డాయి. బ్రిటీష్ వలసవాదం ప్రవేశంతో వలస అర్ధఫ్యూడల్ సమాజంగా మన దేశం మారింది. ఈ సమయంలో హిందూమత అమానుషత్వానికి, అణచివేతకి వ్యతిరేకంగా జ్యోతిబా పూలే చేసిన పోరాటం ఎంతో విలువైనది. ప్రజాస్వామికమైనది. ఆ తర్వాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ కుల సమస్యను తీవ్రమైన తపనతో నిరసిస్తూ హిందూ మత భావజాలంపై దాడి చేశారు. హిందూ మత సాంఘిక అణచివేతను ఖండించారు. బ్రిటీష్ కాలంలోనే బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాలు వచ్చాయి. ఒక క్రమంలో ఈ ఉద్యమంలోని శక్తులు భూస్వాములు అవుతూ, పెట్టుబడిదార్లుగా మారుతున్న కొద్ది వీరే నయా బ్రాహ్మణులుగా మారిపోయారు.

భారతదేశంలో కులసమస్యను అర్థం చేసుకోవడము అంటే భూమి సమస్యను అర్థం చేసుకోవడమే. 1947 తర్వాత కొనసాగుతున్న భూస్వాముల, దళారీ పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల దోపిడీ వ్యవస్థలో భూమి సమస్యతో సాంఘిక అణచివేత వివక్షత సమస్య ముడిపడి వున్నది. భూమికోసం పోరాటం, వ్యవసాయక విప్లవమే భూస్వాముల ఆర్థిక, రాజకీయ, సాంఘిక పీడనలను నేలమట్టం చేస్తుంది. దళితుల న్యాయమైన ప్రజాస్వామిక వాంఛలను నెరవేరుస్తుంది. అర్థ వలస-అర్థఫ్యూడల్ సమాజంకి వ్యతిరేకంగా సాగే నూతన ప్రజాస్వామిక విప్లవం అంటే మనదేశంలోని అసమాన భూసంబంధాలను విప్లవాత్మకంగా ప్రజాస్వామీకరించడం. ఈ నూతన ప్రజాతంత్ర విప్లవమే ప్రజల మధ్య సాంఘిక సంబంధాలలో నిజమైన ప్రజాస్వామిక వాతావరణం సృష్టించేందుకు పునాదిని ఏర్పరుస్తుంది. నూతన ప్రజాస్వామిక రాజ్యం. అంటే ప్రజారాజ్యం, భూస్వాముల అన్ని దోపిడీ, పీడనల పునాదిని కూల్చివేసి, అన్ని పీడిత వర్గాల అభివృద్ధికి బాట వేస్తుంది. కుల దురహంకారం ప్రోత్సహించే వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తుంది. ప్రజలలో వున్న కుల అంతరాలను విద్యా, సాంస్కృతిక రంగాలలో ప్రచారం ద్వారా సాంస్కృతిక విప్లవ క్రమంలో తొలగిస్తుంది. మన రాష్ట్రంలో తెలంగాణా, శ్రీకాకుళ సాయుధ పోరాటాలు, తెలంగాణా, గోదావరిజిల్లాల ప్రజా ప్రతిఘటన ఉద్యమాల అనుభవాలు తెలుపుతున్నది ఏమంటే వర్గ ఉద్యమమే క్రమంగా పీడిత ప్రజలను కుల అడ్డుగోడలను పక్కనబెట్టి ఐక్యం చేయగలదు అన్నది. అందువల్ల కుల నిర్మూలన లక్ష్యంతోటి సాగే దళితుల న్యాయమైన ప్రజాస్వామిక వాంఛలు వర్గ ఉద్యమంలోనే నెరవేరుతాయి. దీర్ఘకాలిక వ్యవసాయ విప్లవ ఉద్యమమే పీడిత ప్రజల ఆత్మగౌరవం, ఆత్మరక్షణలను చివరకు రాజ్యాధికారం సాధిస్తుంది. ఈ విప్లవ ఉద్యమ విజయమే స్త్రీలపై సాగుతున్న అన్ని పీడనల నుంచి రక్షణ కల్పిస్తుంది. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మార్గం వేస్తుంది.

మన పోరాట నినాదాలు

గ్రామంలోని భూస్వాముల చేతులలోని మిగులు, బంజరు, పుంతలు, దేవుని మాన్యాలు, చెరువుగట్లు, ఇతర రకాల భూములన్నింటినీ దళితులు, భూమిలేని పేదలకి దక్కాలి.

దళితులపై జరుగుతున్న అన్ని అత్యాచారాలు, దాడులను అరికట్టాలి. దాడులకి బాధ్యులైన భూస్వాముల, పెత్తందార్ల కుటుంబాల ఆస్తులను స్వాధీనం చేసుకొని గ్రామ దళిత, పేదలకి పంచాలి.

కౌలు దోపిడీ, వడ్డీ దోపిడీలు అన్నికులాల పేదల పైన రద్దు కావాలి. ప్రభుత్వం భూమిలేని వ్యవసాయకూలీలు, చిన్న, మధ్యతరగతి రైతులకి నామమాత్రపు వడ్డీకి రుణాలు, సబ్సిడీలు ఇవ్వాలి.

దళితుల ఆత్మగౌరవం, పీడిత ప్రజల ఆత్మ రక్షణల కొరకు పోరాడే హక్కు ప్రజాస్వామిక హక్కుగా గుర్తించాలి.

విద్యాలయాలు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలుజరపాలి. అందరికీ విద్య, అందరికీ ఉపాధి నినాదంగా విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలి.

భూస్వాముల కుట్రల నుంచి దళితులం, పేదలం అంతా వర్గ ఉద్యమాలలో, పోరాటాలలో ఐక్యం అవుదాం.

దళితులపై సాగుతున్న అన్నిరకాల అణచివేతలను కలిసికట్టుగా ప్రతిఘటిద్దాం. ఇతర పేదన్నలపై సాగుతున్న దోపిడీ పీడనలను ప్రతిఘటిద్దాం.

పేదన్నలారా, కుల పీడనకి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న దళితన్నతో భుజం భుజం కలుపుదాం.

దళితన్నలారా, అన్నిరకాల పీడనలకి వ్యతిరేక పోరాటంలో అణచబడుతున్న అందరం కలిసి పోరాడుదాం.

కారంచేడు, చుండూరు, నీరుకొండ ఇంకా దేశంలో భూస్వాముల దౌర్జన్యాలకి బలైన సోదరులకి విప్లవ జోహార్లు.

తెలంగాణా, శ్రీకాకుళం సాయుధ పోరాటంలో అమరులైన వారికి, తెలంగాణా జిల్లాల ప్రతిఘట నోద్యమ అమరులకి, గోదావరి గిరిజన ఉద్యమంలో అమరులైన వారికి విప్లవ జోహార్లు.

దళిత, గిరిజన, మహిళలపై సాగుతున్న అన్ని రకాల అణచివేతలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజాస్వామిక ఉద్యమాలను వర్గపోరాటంలో భాగంగా ముందుకు తీసుకొనిపోదాం.

దళితుల, రైతుకూలీ పేదల, మహిళల, గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి

(రైతుకూలీ సంఘం, రాష్ట్ర కమిటీ 14.4.1996న ప్రచురించిన "అణచబడ్డ ప్రజలంతా తిరగబడండి" అన్న బుక్‌లెట్‌లోని చివరిభాగం)

అనంతపురంజిల్లాలో....

(74వ పేజీ తరువాయి)

భూమితల్లిని ఈ భూస్వాముల చెరనుండి విముక్తి చేయాల్సిన ప్రభుత్వం పైకేమి చెప్పినా ఈ భూస్వాములకే వంత పాడుతున్నది. ప్రజలు సంఘటితమై, సరైన నాయకత్వం క్రింద పోరాడిన ప్రాంతాలలో భూమిపై హక్కును సాధించుకున్నారు. తుంగేపల్లి శోత్రీయం భూమి 100 ఎకరాలను శోత్రీయందారులు, భూస్వామి కలిసి స్వాహా చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను రైతులు, రైతు కూలీ సంఘం నాయకత్వంలో సంఘటితంగా ఎదుర్కొని భూమిపై తమ హక్కును నిలబెట్టుకుంటున్నారు. ఇదేవిధంగా విరుపాపురం - చెర్లోపల్లి (పెనుగొండ తాలూకా) శోత్రీయంలో రైతులు శోత్రీయందారుల దుర్మార్గాలను రైతు కూలీ సంఘం నాయకత్వంలో సంఘటితంగా ఎదుర్కొని 350 ఎకరాలకు పట్టా సాధించుకున్నారు.

రైతాంగం సంఘటింగా ఉద్యమించడం ద్వారా మాత్రమే శోత్రీయం భూములు, దేవాలయ భూములు, బంజరు భూములు, మిగులు భూములను తమ హక్కుగా సాధించుకోగలుగుతారు. ఈ డిమాండ్లలో బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నంలో భాగంగానే పై సమస్యలపై రైతుకూలీ సంఘం జూన్ 10వ తేదీన రైతాంగ సదస్సును నిర్వహిస్తున్నది. ఈ సదస్సులో పాల్గొని ఉద్యమ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందిగా రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాము. రైతాంగం యొక్క ఈ న్యాయమైన, ప్రజాస్వామిక ఉద్యమానికి సంఘీభావం, మద్దతు తెలుప వలసిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

అనంతపురంజిల్లాలో లక్ష ఎకరాలకు పైగా ఉన్న శోత్రీయం భూములను పేదరైతాంగానికి పంచి, పట్టాలివ్వాలి!

అనంతపురం జిల్లా రైతుకూలీ సంఘం డిమాండ్

రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి; జమీందార్లు పోయారు, జమీనులు పోయాయి; భూస్వాములు పోయారు. వారి మిగులు భూములు పోయాయి అని ప్రభుత్వం గొంతు చించుకొని ప్రచారం చేస్తున్నది. ప్రభుత్వం ఉప్పుతిని బ్రతుకుతున్న మేధావులు కూడ సభలలో, సమావేశాలలో, రచనలలో ఇదే పల్లవిని ఆలపిస్తుంటారు. భారత దేశం 21వ శతాబ్దంలోకి ప్రయాణిస్తున్నదని, భూస్వామ్యం దేశంలో నశిస్తున్నదని వీరు ఊదర గొడ్తుంటారు. కానీ ఇప్పటికీ భూమిపై వాస్తవంలో ఎవరికి హక్కు ఉన్నదనే అంశాన్ని పరిశీలిస్తే భూస్వామ్య సమాజపు గర్భం విప్పిచూస్తే భూస్వామ్య విధానం యొక్క విశ్వరూపం సాక్షాత్కరిస్తుంది.

ప్రభుత్వ చట్టాలు, వాటి అమలు పచ్చి బూటకమని, అది కేవలం ప్రజలను మోసగించేందుకు ఉద్దేశించిన నయవంచన మాత్రమేనని ప్రభుత్వ లెక్కలు, రికార్డులే తెలియజేస్తాయి. అనంతపురంజిల్లాలో దాదాపు లక్ష ఎకరాల శోత్రీయం భూములున్నాయని ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఎస్టేట్ రద్దు చట్టం (1948) ప్రకారం ఇదంతా ప్రభుత్వం యొక్క స్వాధీనం కావాలి. ఈ భూమిపై వాస్తవ సాగుదార్లెవరో గుర్తించి ప్రభుత్వం వారికి రైత్వారీ పట్టాలివ్వాలి. కానీ, ఈ చట్టం చేసిన ప్రభుత్వం ఈ చట్టప్రకారం ఎస్టేట్లను, ఈనాములను స్వాధీనం చేసుకోవడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. సాగుదార్లను గుర్తించడానికి ఏ ప్రయత్నం చేయలేదు. ఈ చట్టాల గురించి ఎక్కడో ఒక చోట విని తాము సాగుచేస్తున్న భూములకు పట్టాలు సంపాదించుకుందామని ప్రయత్నించిన రైతాంగం అవినీతి అధికారుల చేతుల పాలయ్యారు. భూస్వాముల గూండా దాడులకు గురయ్యారు. కోర్టుల పాలయ్యారు. పోలీసుస్టేషన్ల పాలయ్యారు. చివరకు కొందరు హత్యలకు కూడా గురయ్యారు. రైతులు ఇన్ని ఇక్కట్లకు గురైనా ఈ ప్రభుత్వానికి చీమకుట్టి నట్లైనా లేదు.

శోత్రీయందారులు ఒక్కొక్కరు వందల, వేల ఎకరాలను తమ చేతుల్లో మిగుల్చుకోవడానికి చేసిన దుర్మార్గపు ప్రయత్నాలన్నీ పేర్కొనాలంటే ఒక పెద్ద పుస్తకం రాయాల్సి వుంటుంది. మచ్చుకు ఒకటి రెండు కేసులను పరిశీలిస్తే వీరి దుర్మార్గాలు వెల్లడవుతాయి. ఈ శోత్రీయం భూముల కుంభకోణాలలో రాయదుర్గం తాలూకా, కణేకల్లు మండలంలోని రాచిమర్రి (లక్ష్మేరి) శోత్రీయం, అనంతపురం మండలంలోని బ్రాహ్మణపల్లి శోత్రీయం, కదిరి తాలూకా ఓబులదేవుల చెరువు మండలం తంగేడికుంట శోత్రీయాల విషయాలు దుర్మార్గాలకు అద్దంపట్టేవి.

రాచిమర్రి శోత్రీయం అసలు బ్రాహ్మణ కులానికి చెందినది కాగా అది ప్రస్తుతం కమ్మ కులానికి చెందిన, జిల్లాలో ప్రముఖ డాక్టరుగా పేరు గడించిన ముత్తుబారి వెంకటస్వామి అజమాయిషీలో ఉన్నది. ఈయన జిల్లాలో ప్రముఖ బి.జె.పి. నాయకుడు కూడా. 1991 పార్లమెంటు ఎన్నికలలో ఈయన బి.జె.పి. అభ్యర్థిగా పోటీ చేసాడు. ఈ శోత్రీయం కింద వున్న భూమి 1561 ఎకరాలు. ఎస్టేటు రద్దు చట్టం తర్వాత కూడా ఈ భూమి ప్రభుత్వ స్వాధీనం కాలేదు. 1972 భూసంస్కరణల చట్టం క్రింద కూడా ఈ భూమి మిగులుభూమిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. ఈ భూమిలో కొంతభాగాన్ని వీరు అమ్ముకున్నారు. మరికొంత భాగంపై రైతులకు పట్టాలు తెచ్చారు. అయితే ఈ రైతులు తమ పట్టాలనెప్పుడూ చూసుకోలేదు. ఆ పట్టాలన్నీ వెంకటస్వామిగారి గుప్పిట్లోనే వున్నాయి. కొందరు రైతులకు భూములు అమ్మినట్లుగా చేసి వారు తమకు బాకీపడినట్లుగా ప్రామిసరీ నోట్లు రాయించుకున్నాడు. పట్టా కాగితాలు, ప్రామిసరీ నోట్లు అన్నీ గుప్పిట్లో పెట్టుకొని రైతుల వద్ద నుండి ప్రతి సంవత్సరము కౌలు వసూలు చేస్తున్నాడు. ఈ భూములు సరిపోనట్లు పక్కనే వున్న సారవంతమైన వంక పోరంబోకు భూమిని కూడా అక్రమించుకున్నాడు. ఇక్కడి సహకార సంఘం, పంచాయితీ వగైరాలన్నీ ఇతను తన అనుచరుల ద్వారా కంట్రోలు చేస్తున్నాడు. ఈ సహకార సంఘం నుండీ రైతులు అప్పులు పొందింది ఎప్పుడూ లేదు. 1561 ఎకరాల భూమి ఏ రికార్డుల ప్రకారం, ఏ చట్టాల ప్రకారం ఇతని కంట్రోలులో వుందో తేల్చి వంద సంవత్సరాలకు పైగా ఈ భూమిని సాగుచేస్తున్న రైతాంగానికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఏ ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.

బ్రాహ్మణపల్లిలో ఇదేవిధంగా 1687 ఎకరాల శోత్రీయం భూమిపై కమ్మకులానికి చెందిన కొందరు పెత్తనం సంపాదించి ఇప్పటికీ 800 ఎకరాల భూమిని కలిగివున్నారు. ఇదేవిధంగా తంగేడికుంటలో 8 వేల ఎకరాల శోత్రీయం భూమిని భూస్వాములు, శోత్రీయందారుల వారసులు కలిసి అనుభవిస్తున్నారు. ఈరకంగా పేర్కొంటే మొత్తం జిల్లాలోని శోత్రీయం భూములలో వాటిని సాగుచేస్తున్న రైతులకు పట్టాలు లభించింది కేవలం కొన్ని వందల ఎకరాల్లో మాత్రమే. అది కూడా వారు అనేక వ్యయ ప్రయాసలకులోనై సాధించుకున్నవే.

మరి ప్రభుత్వం చేసిన ఎస్టేట్ రద్దు చట్టం, భూసంస్కరణల చట్టం ఏమైనాయి? 1972 భూసంస్కరణల చట్టం ప్రకారం అనంతపురం జిల్లాలో తేలిన మిగులు భూమి 40 వేల ఎకరాలు మాత్రమేనట. ఇది కూడా 29వేల మంది వద్ద నుండి సేకరించినదట. అంటే సగటున ఒక్కొక్కరు ఎకరంన్నర భూమిని ప్రభుత్వానికి స్వాధీన పరిచారన్నమాట. ఒక్కొక్క భూస్వామి వద్ద వందలు, వేల ఎకరాలలో మిగులు భూములుంటే ఎకరానో, అర్ధ ఎకరానో మిగులు భూమిని మాత్రమే స్వాధీనపరిస్తే ఈ ప్రభుత్వం దానినే మహాప్రసాదంగా స్వీకరించి తాను చేపట్టిన భూసంస్కరణలు విజయం గురించి ప్రకటలిస్తున్నది. ఎంత సిగ్గుచేటు.

దాదాపు లక్ష ఎకరాలున్న శోత్రీయం భూములన్నీ వాస్తవంలో ఆ భూములను సాగుచేస్తున్న పేద రైతాంగానికో లేక ఏమాత్రం భూమిలేని కూలీలకో చెందాలి. వీటితోపాటు జిల్లాలో వున్న దాదాపు 2 లక్షల 50వేల ఎకరాల దేవాలయ భూములను కూడా ఎక్కువభాగం భూస్వాములు, పెత్తందార్లు మాత్రమే నామమాత్రపు కౌలుకు తీసుకొని అనుభవిస్తున్నారు. ఇవిలేక మరికొన్ని లక్షల ఎకరాల్లో ఉన్న బంజరుభూములు, పోరంబోకు భూములు కూడా ఎక్కువభాగం భూస్వాముల, పెత్తందార్ల చేతుల్లోనే వున్నవి. ఇక భూస్వాములు బీనామీ పట్టాలతో అనుభవిస్తున్న మిగులు భూములు మరికొన్ని లక్షల ఎకరాలలో వున్నాయి. భూమిని హిరణ్యాక్షుడు చుట్టుముట్టి చంకలో పెట్టుకున్నాడన్న పురాణగాథల్లోలాగా ఈ భూస్వాములు, శోత్రీయందారులు భూమిని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు.

(మిగతా 73వ పేజీలో)

పల్నాడు ఏరియాలో దేవునిమాన్యం, ఈనాంభూములు, పోరంబోకు, ఫారెస్ట్ బంజరు, అన్నిరకాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి !

గుంటూరు జిల్లా రైతుకూలీ సంఘం పిలుపు



మార్చి 5, 1997న అంబోతుమాన్యములో కందికోత కోస్తున్న సంఘం కార్యకర్తలు

మిత్రులారా!

సజ్జజొన్న కూళ్ళు, నర్పంబులు, తేళ్ళు-నాగులేటి నీళ్లు, నాపరాళ్ళు-పలనాటి సీమ వల్లె టూళ్ళు, అని ఏనాడో కవి శ్రీనాధుడు వల్నాటి ప్రాంత పరిస్థితిని వర్ణించి చెప్పాడు. 1964లో నందికొండ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చే వరకు ఈ వరిస్థితిలో మార్పులేదు. సాగర్ కాలవ నీటితో బీడుగా వడివున్న భూములన్నీ పచ్చపచ్చగా చిగురించాయి. ప్రజలు 'సామిబువ్వ'ను తరచుగా తినగలిగారు. కాలవ క్రింద భూమినంతా ముందు చూపుతో భూస్వాములు, బడా వ్యాపారులు కబ్జా చేసి పంట పొలాలుగా మార్చుకున్నారు - పెద్ద పరిశ్రమలు స్థాపించుకున్నారు. పేద ప్రజల్ని పొలాలలో, పరిశ్రమల్లో కూలీలుగా చాకిరీలు చేయించుకుంటూ పెద్ద ఎత్తున సంపదల్ని పోగేసుకుంటున్నారు. దేవాదాయ, ధర్మాదాయ, ఈనాం, సత్రం, పోరంబోకు, రెవిన్యూ, ఫారెస్టు బంజరు, ఆంబోతుమాన్యం తదితర రూపాల్లోనున్న ప్రభుత్వ భూములను కూడా బినామీ పేర్లతో భూస్వాములు, పెత్తందార్లే ఈనాటికీ అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితి మరాలి-దున్నేవానికే భూమి దక్కాలి - అన్ని రకాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి.

కానీ, గత 50 సంవత్సరాలుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలన్నీ పేద ప్రజల్ని ఉద్ధరించటానికే కంకణం కట్టుకున్నామని మాటలెన్ని చెప్పినప్పటికీ నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి. కష్టజీవుల బ్రతుకుల్లో మార్పేమి రాలేదు-దున్నుకోవటానికి చారెడు భూమిలేదు-నిలవనీడకోసం జానెడు జాగా లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు చెప్పేమాటలనే, చేసిన చట్టాలనే అమలు చేయమని డిమాండ్ చేస్తూ అధికార్లు, మంత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. నిరుపయోగంగా ఉన్న బంజర్లను సాగుకు అనువుగా చేసి పంట పండిస్తే తమ పొట్టగడవటమే గాక జాతీయ ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అందుకే, ఆ భూములతోపాటుగా భూస్వాములు, పెత్తందార్లు ఇంతకాలం తేరగా అనుభవిస్తున్న ప్రభుత్వ భూములను కూడా ప్రజలు అక్రమించుకోవటానికి, తలదాచుకోను గూడుకోసం కాలనీల నిర్మాణానికి రైతుకూలీ సంఘం నాయకత్వాన నిలచిపోరాటానికి సిద్ధమై భూముల్లోకి దిగారు.

గత మూడు సంవత్సరాల కాలంలో పల్నాడు ఏరియాలోని అనేక మండలాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని పేదలు సాగుచేసుకున్నారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెంలో దేవరకొండ శ్రీరామ్మూర్తి అక్రమంగా ఆక్రమించుకొన్న కాశమ్మసత్రం పాలం 26 ఎకరాలు ప్రజలు దున్ని నాట్లు వేశారు. రాజుపాలెం మండలం గంగిరెడ్డిపాలెం, చొటపాపాయిపాలెం, బ్రాహ్మణ వల్లి, అనుపాలెం, దేవరంపాడు తదితర గ్రామాల్లో దేవాలయ పొలాలు, వాగుపోరంబోకు, ఈనాం భూములను పేదలు ఆక్రమించుకొని నాట్లు వేశారు. కారంపూడిలో కాలవ క్రింద నున్న రాళ్ళు రప్పలతో నిరుపయోగమైన 8 ఎకరాలు చెన్నకేశవ మాన్యంలో పేదలు ఇళ్ళు వేసుకున్నారు. ఆంబోతు మాన్యం 350 ఎకరాలను పేదలు తువ్వలునరికి, కొంతభాగం మోళ్ళు తీసి సాగుకు అనువుగా చేసుకుని 70 ఎకరాలలో పంటవేసుకున్నారు. పిడుగురాళ్ళలో పిల్లుట్లరోడ్డులో నున్న 70 ఎకరాల మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నిరుపయోగమైన భూమిలో 500 కుటుంబాల ప్రజలు ఇళ్ళు వేసుకొని కాలనీకి 'లెనిన్‌నగర్'గా పేరు పెట్టుకొని నివాసముంటున్నారు. కొండమోడు వద్ద నున్న 20 ఎకరాల నిరుపయోగమైన ఫారెస్టు బంజరులో 250 కుటుంబాల కూలీనాలీ పేదప్రజలు కాపుర ముంటూ 'టి.యన్.నగర్'గా పేరు పెట్టుకొని గత 3 సంవత్సరాలుగా నివాసముంటున్నారు.

ఇంతకాలంగా అణిగిమణిగి వున్న పేదప్రజలు చైతన్యవంతులై భూమి, భుక్తికోసం, తమ హక్కులసాధన కోసం నిలబడటాన్ని సహించలేని ప్రభుత్వం, రెవిన్యూ, ఫారెస్టు, పోలీసు యంత్రాంగం, భూస్వాములు, పెత్తందార్లు-వారి రౌడీ గూండాలు, విప్లవ ముసుగులో విద్రోహులు, పాలక పార్టీల రాజకీయ నాయకులు, దళారులు, భూకబ్జాదారులు, పరిశ్రమల యజమానులు కుమ్మక్కై పేదప్రజలు సాగుచేసుకుంటున్న లేదా నివాస

ముంటున్న భూముల నుండి పారద్రోలటానికి కుట్రలు, కుయుక్తులు, నిర్బంధాలు, అక్రమ కేసులు, అరెస్టులు, లాఠీచార్జీలు, భౌతికదాడులకు పాల్పడ్డారు. వల్నాడు ఏరియా రైతుకూలీ నాయకుడు కా॥ విశ్వమోహనరెడ్డిని భౌతికంగా నిర్మూలించటానికి అనేకమార్లు ప్రయత్నించారు. సుమారు 700 మంది పేద ప్రజలు, సంఘ నాయకులు, కార్యకర్తలపై ఇరవై అక్రమ కేసులు బనాయించి నిరంతరం కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. అయినా ప్రజలు మొక్కవోని ధైర్యంతో అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూ తమ జీవన పరిస్థితుల మెరుగుదల కోసం సంఘ చైతన్యంతో ముందుకే సాగుతున్నారు.

టి.యన్.నగర్ ఇళ్ళ కూల్చివేత - ఫారెస్టు, పోలీస్ అధికారుల ఫాసిస్టు బీభత్సం

ఈ నిర్బంధకాండ కొనసాగింపుగానే, కొండ మోడు టి.యన్.నగర్‌లోని 250 నిరుపేద కుటుంబాల ఇళ్ళను పోలీసు, ఫారెస్టు, రెవిన్యూ యంత్రాంగం కలగలిసి ఫిబ్రవరి 21వ తేదీన పొక్లియినర్‌తో కూల్చివేసి నేలమట్టం చేశారు. ఎలాంటి ముందు నోటీసు లేకుండా మూడు నం॥ల నుండి కావురముంటున్న ఇళ్ళను దుర్మార్గంగా తొక్కించివేసి ఫాసిస్టు బీభత్సాన్ని సృష్టించారు. ఈ ప్రాంతం నుండే బైపాస్ రోడ్డు వడుతుందనే వార్తలు వెలువడటంతో ఈ భూముల విలువ మరింత పెరిగింది. ఇప్పటికీ ఈ భూముల్లోకి చొచ్చుకు వచ్చిన మిల్లు యజమానులు హరిశ్చంద్ర తదితరులు, భూకబ్జా దారులు, రౌడీ గూండాలు కుమ్మక్కై జనవరి 8న టి.యన్.నగర్ పేదప్రజలపై పెద్దఎత్తున దాడిచేసి అనేకమందిని గాయపరిచి భయభ్రాంతుల్ని చేసి పేదలను ఆ భూములనుండి తరిమి వేయాల నుకున్నారు. పిడుగురాళ్ళ లెనిన్‌నగర్‌పై కూడా దాడిచేశారు. ఆ తర్వాత నెలరోజులపాటు వీరి దౌర్జన్యాలు సాగాయి. ఫిబ్రవరి 7న మరొకసారి టి.యన్.నగర్‌పై దాడికి పాల్పడడంతో, ప్రజలు సంఘటితంగా త్రిప్పి కొట్టారు. ఈ ఘర్షణను సాకుగా తీసుకొని విశ్వ మోహనరెడ్డి మరి 13మంది పై హత్యకేసు బనాయించారు. ఫిబ్రవరి 21న ఎస్.పి. ఆదేశాలతో, పోలీసు, ఫారెస్టు యంత్రాంగం కదిలివచ్చి టి.యన్.నగర్‌ను కూల్చివేసే దుర్మార్గానికి ఒడిగట్టారు. ప్రజలు తమ కష్టార్జితం తోవేసుకున్న మూడు బోరింగుపంపులను నాశనం చేశారు. అయినప్పటికీ ప్రజలు ఆ భూమిని వదిలిపెట్టలేదు. కూల్చిన ఆ శిధిలాల నుండే శక్తిని కూడగట్టుకొని తిరిగి గుడిసెలు నిర్మించుకుంటూ, చలికి, ఎండకూ అక్కడే నిలబడి పోరాడుతూ, అనేక ప్రాంత ప్రజలకు ఉత్తేజంగా నిలిచారు. న్యాయమైన వారి పోరాటానికి మద్దతుగా లెనిన్ నగర్ మరియు ఇతర ప్రాంతాల ప్రజలు అండగా నిలబడ్డారు. టి.యన్.నగర్ కూల్చివేత చేదు అనుభవాలతో తాము మూడు సంవత్సరాలుగా నివాసముంటున్న లెనిన్‌నగర్ ఇళ్ళస్థలాలకు వెంటనే పట్టాలివ్వాలని ఉద్యమిస్తున్నారు.

ప్రభుత్వాల, పాలక రాజకీయ నాయకుల కల్లబొల్లి కబుర్లు, వాగ్దానాలు ఇక ఏమాత్రం వారిని ఉపశమింపచేయలేని పరిస్థితుల్లో ప్రజలు ఎక్కడి కక్కడ ప్రభుత్వ విధానాలకు, భూస్వాముల, బడా వ్యాపారుల, రౌడీ గుండాల దోపిడీ, దౌర్జన్యాలు, అణచివేతలకు వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. వారి ఆగ్రహం, వారి పోరాటం న్యాయమైనది. అంతిమ విజయం న్యాయానిది-ప్రజలదే పల్నాడు ఏరియా ప్రజల న్యాయమైన పోరాటానికి అన్ని రకాల సహాయ సహకారాలందించ వలసింది గానూ, అన్ని రకాల ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ 20.3.1997న పిడుగురాళ్ళలో జరుగు ప్రదర్శన-బహిరంగ సభలను విజయవంతం చేయవలసిందిగా ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ఉద్యమాభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

డిమాండ్స్

- పల్నాడు ఏరియాలోని దేవాలయ భూములు; ఆంబోతు మాన్యం ఇతర అన్ని రకాల ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి.
- కొండమోడు, టి.యన్.నగర్, పిడుగురాళ్ళ, లెనిన్‌నగర్ వాసుల ఇళ్ళ స్థలాలకు ఆంబోతు మాన్యం సాగుదార్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలి.
- టి.యన్.నగర్ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. పీకేసిన బోరింగ్‌లను రిపేర్ చేయించాలి.
- టి.యన్.నగర్ ఇళ్ళను కూల్చివేసిన ఫారెస్ట్, పోలీసు అధికారులను కఠినంగా శిక్షించాలి.
- పల్నాడు ఏరియా పేదలు, సంఘకార్యకర్తలు, నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులన్నింటినీ ఎత్తివేయాలి. విశ్వమోహనరెడ్డి తదితరులపై బనాయించిన హత్యకేసును ఎత్తివేయాలి.

(గుంటూరు జిల్లా రైతుకూలీ సంఘం 12.31997న ప్రచురించిన కరపత్రం)

లెనిన్‌నగర్, ది.30.7.95.

పేద ప్రజలకు విజ్ఞప్తి!

పిడుగురాళ్ళ టౌనుకు ఉత్తరంవైపు నిరుపయోగమైన 70 ఎకరాల స్థలంలో ఇప్పటికే వందలాది నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరిని తొలగించి ఆ స్థలాన్ని ఆక్రమించాలని దళారీలు, గూండాలు, సారాయి అమ్మకందారులు, రౌడీలు, రాజకీయ వినాయకులు అనేక ప్రయత్నాలు చేసినా పేద ప్రజలు సమైక్యంగా ఎదురొడ్డి నిలచిపోరాడారు; ఆ స్థలం తమదేనని స్పష్టంచేసి, కాపురాలు చేసుకుంటు న్నారు. ఈ పోరాటానికి నాయకత్వం వహించి నిలచిన ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం కార్యకర్తల నిరంతర కృషి, శ్రమ ఇందుకు తోడయిందని పేద ప్రజలందరికీ తెలిసిన విషయమే! ఎక్కడా ఇండ్లులేని పేద ప్రజలు ఇంకా ఈ ప్రాంతానికి రావాలనీ, వచ్చి రైతు-కూలీ సంఘం కార్యకర్తలను కలసి, ఈ స్థలంలో నివసించే ఏర్పాటు చేసుకోవలసినదిగానూ, ఎట్టి ఆక్రమణదారులనైనా ఎదిరించి, ఈ స్థలం పేదలకు దక్కేలా మా కార్యకర్తలు మీకు సహకరించగలరని మనవిచేస్తూ, నిరుపేదలు లెనిన్‌నగర్‌లోని మా కార్యాలయంలో కలుసుకోవలసినదిగా కోరుతున్నాము.

ఇట్లు

లెనిన్‌నగర్, ది.30.7.95. **ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం, పల్నాడు ఏరియా.**

పేద ప్రజలకు విజ్ఞప్తి!

దేవరంపాడు గుడివద్ద నుండి తెట్ల చెరువు వరకూ వ్యాపించిన ఆంబోతు మాన్యంలోని దాదాపు 350 ఎకరాల సాగుపాలం నిరుపయోగంగా పడివున్న క్రమంలో వందలాది రైతు-కూలీలు ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం నాయకత్వం క్రింద గత సంవత్సరం అక్టోబరు నెలలో ఆక్రమించారు. తమదికాని ఆ పాలం తమదేనని వాదిస్తూ, ఫారెస్టు అధికారులు ఇప్పటికే 9 కేసులను నమోదుచేసి వందలాది నిరుపేదలను అరెస్టు చేసినా, లెక్కచేయక ఆ పాలం తమదేనని, దాన్ని సాధించుకుంటామని ధృడనిశ్చయంతో వందలాది నిరుపేద రైతులు, పట్టువిడవకుండా పోరాడుతున్నారు. ఆ క్రమంలోనే ఆ పాలం సాగుకు అనుకూలంగా తయారు చేసుకుని పంట వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఈ చుట్టు ప్రాంతాల గ్రామాలలోని పేద రైతులు కూడా వచ్చి, ఈ పాలం సాగు చేసుకోవలసినదిగా ఆహ్వానిస్తున్నాం. పేదవాడు ఈ దేశంలో ఏ మూలన వున్నా పేదవాడే; ఏ ప్రాంతం వారికయినా తిండి కావాలి; దాని కొరకు కొంత పాలం కావాలి; దాన్ని సంపాదించుటకు ప్రాంతీయ బేధాలు అవసరంలేదు. అందువల్ల పేద ప్రజలు కలసి వచ్చి, ఆ పాలం సాగు చేసుకుని తమ జీవన భృతి మెరుగుపరచుకోవలసినదిగా కోరుతున్నాము.

ఇట్లు

లెనిన్‌నగర్, ది.30.7.95. **ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం, గుంటూరుజిల్లా కమిటీ.**

అన్నిరకాల బంజరు, పోరంబోకు, దేవాదాయ, ధర్మాదాయ భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలి

ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం డిమాండ్



ఈతముక్కల దేవుడిమాన్యం భూమిలో పంటనూర్పిడి చేసుకుంటున్న దృశ్యం

రైతు-కూలీ సోదరులారా!

తరతరాలుగా సముద్రతీర ప్రాంతములోని ప్రజలు వ్యవసాయం సముద్ర వేటలపై ఆధారపడి జీవిస్తున్నారు. పూర్వం నుండి అతి పురాతనమైన, కఠోరమైన బుంగపోత సేద్యం ద్వారా ఆహార ధాన్యాలను పండించు కొని జీవించేవారు. స్పింక్లర్ల సేద్యం వచ్చిన తర్వాత కూరగాయలు, పూల చెట్లతో పాటు వేరుశనగ, శామ, పసుపు లాంటి వ్యాపార పంటల విస్తీర్ణం పెరిగింది. ఈ ప్రాంతం లోని భూములు మూడు రకాలుగా ఉన్నాయి. తీరం నుండి గ్రామాలను ఆనుకొని ఉన్న ఇసుక భూముల్లో వేరుశనగ, శామ, పసుపుపంటలు గ్రామాల నుండి బకింగ్ హామ్ కెనాల్ వరకు ఉన్న భూమిలో ఆకుతోటలు, వరిపంటలు, బకింగ్‌హామ్ కెనాల్‌కు అవతల ఒడ్డు నుండి రొయ్యలు, ఉప్పుపంటలను పండిస్తున్నారు. స్పింక్లర్ల సేద్యం ప్రారంభమయిన తర్వాత బంజరు, పోరంబోకు భూములన్నీ బినామీ పేర్లతో అన్యాక్రాంత మయ్యాయి. వీటికితోడు సామ్రాజ్యవాదుల నీలి విప్లవం పేరుతో విసిరిన వలలో చిక్కుకుని పేదరైతాంగం, కూలీల జీవనం ఛిద్రమైంది. గ్రామాల చుట్టూ రొయ్యల చెరువులు వ్యాపించటమే కాక చెరువుల్లో మంచినీటిని వాడుతుండటంతో బావుల్లో, బోరుల్లోని మంచినీరు ఉప్పునీరుగా మారిపోయి సాగు, త్రాగునీరుకు తీవ్రమైన క్షామం ఏర్పడింది. ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో బయటనుండి మంచినీటిని ట్రాక్టర్ల ద్వారా సప్లయి చేసే పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో ప్రజలు గ్రామాలు వదలి వలసపోయే ప్రమాదం ఏర్పడింది. దీనితో ఇప్పటిదాకా సెంటు, కుంట భూమిపై ఆధారపడి జీవిస్తున్న పేదలు తమ జీవనాధారమైన భూములను అమ్ముకోవలసిన దుస్థితికి నెట్టివేయబడ్డారు. మరోవైపు రెవిన్యూ అధికారులు ధనాశజూపి భూములను పెత్తందార్లకు, భూస్వాములకు కట్టబెట్టారు. అధికారుల అండదండలతో పట్టాదారునకు పట్టాలు తెలియ నివ్వకుండా పెత్తందార్లు పట్టాదారులను సొంత భూముల్లోనే కూలీలుగా పనిచేయించు కుంటున్నారు. అంటే పట్టాలు పేదల పేరున భూములు భూస్వాముల చేతుల్లో ఉన్నాయి. వందల ఎకరాల దేవాలయ భూములకు కూడా నామమాత్రపు కౌలు ఇస్తూ రొయ్యలు, చేపల చెరువులకు, వ్యాపార పంటలకు బినామీ పేర్లతో మరలా కౌలుకు ఇచ్చి వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్న పెత్తందార్లు ఈ ప్రాంతంలో ఉన్నారు.

కొత్తపట్నం ప్రాంతంలో ఉప్పుపంటకు యోగ్యమైన సుమారు 6000 ఎకరాల భూమిలో ప్రభుత్వానికి అతి తక్కువ లీజు చెల్లించి సుమారు 2000 ఎకరాల భూమిలో ఉప్పు పంటను, 1000 ఎకరాల భూమిని రొయ్యల చెరువులుగా మార్చుకుని భూస్వాములు తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. మొత్తం భూమిలో కేవలం 500 ఎకరాల భూమిని మాత్రమే పేదలు ఉప్పును పండించుకొని జీవిస్తున్నారు. మిగిలిన భూమిని కూడ ఆ పేదలు సాగులోకి తెచ్చుకొని ఉప్పు పండించుకోవటానికి ప్రయత్నించగా ఆ భూమిని కూడా పేదలకు దక్కనీయకుండా రాజకీయనాయకులు, రౌడీల అండదండలతో కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారు. మండలంలోని ఈతముక్కల, మడనూరు ప్రాంతాలలో వందల ఎకరాల బంజరు, పోరంబోకు, దేవాదాయ భూముల్ని స్థానిక పెత్తందార్లు, భూస్వాములు అనేక తరాలుగా తమ చేతుల్లో పెట్టుకొన్నారు. స్పింక్లర్ల సేద్యం, ఆకుతోటలతో పాటు రొయ్యల చెరువులపై వచ్చిన ఆదాయాలు పెత్తందార్లకు మరింత దురహంకారాన్ని పెంచాయి. ఈ ప్రాంతం లోని మూలవనరు అయిన భూమిపై పెత్తందార్లది, భూస్వాములదే పెత్తనం. అన్నిరకాల సేద్యాలు వీరి చేతుల్లోనే ఉన్నాయి. భూమిలేని నిరుపేదలంతా ఐక్యంగా బంజరు భూములకై ఉద్యమించకుండా, పేదలలో కొందరిని ప్రలోభ పెట్టి పెత్తందార్లు కుట్ర పూరితంగా కులాలపేరుతో, ముఠాల పేరుతో చీల్చి పెత్తనం సాగిస్తున్నారు.

భూమిలేని నిరుపేదలంతా సంఘటితంగా పోరాడకుండా భూములు దక్కవనే చైతన్యాన్ని అనేకసార్లు అనేక ప్రచార రూపాల ద్వారా ప్రజలకు రైతు-కూలీ సంఘం అందించటం జరిగింది. ఫలితంగా ఈతముక్కలలో దేవాదాయ మాన్యం భూములు సుమారు 150 ఎకరాలు భూమిలేని నిరుపేదలైన యస్.సి., యస్.టిలు సంఘటితంగా రైతు-కూలీ సంఘం నాయకత్వాన ఆక్రమించుకుని భూములను సాగులోకి తెచ్చుకోవడం జరిగింది. పెత్తందార్లు కేసులు పెట్టి, పేదలను ప్రలోభాలకు గురిచేసి చీలికలు తీసుకరావడానికి ప్రయత్నించినప్పటికీ రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో పేదలందరూ పెత్తందార్ల కుట్రలను త్రిప్పికొట్టారు. ప్రస్తుతం భూమి పేదల స్వాధీనంలో ఉంది.

ఈతముక్కల, చుట్టునాలుగు గ్రామాలకు చెందిన అన్ని కులాలలోని పేదలు ఒంగోలు మార్కెట్ నుండి మారు బేరానికి కూరగాయలు తెచ్చుకొని ఈతముక్కల మార్కెట్‌లో అమ్ముకొని జీవిస్తున్నారు. అయితే పంచాయితీ ప్రెసిడెంట్ 50,000 రూ॥ల వరకు వేలం పాటలు నిర్వహించి

(మిగతా 78వ పేజీలో)

అర్హులైన పేదవర్గాలకు మిగులు భూములు, ఇళ్ళస్థలాలు, రేషన్‌కార్డుల సాధనకోసం పోరాటమార్గం చేపట్టాలి!

కృష్ణాజిల్లా రైతుకూలీ సంఘం పిలుపు

ఎన్.టి.ఆర్ ప్రభుత్వకాలంలోనే అనేక పథకాలు, ప్రకటనల ఆర్భాటం ఎక్కువగా వుంటే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అధికారాన్ని నిలెబట్టుకోవటానికి లెక్కకు మించి ప్రకటనలు, పథకాలు గుప్పిస్తు న్నారు. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించే వాగ్దానాలను గుమ్మరిస్తున్నాడు. రాష్ట్ర ఖజానా ఒట్టిపోయివున్న స్థితిని కప్పిపుచ్చుకోవడానికి 'ప్రజల వద్దకు పాలన', 'శ్రమదానం'లాంటి ప్రహసనాలను సాగిస్తున్నారు. పేద, మధ్యతరగతి వర్గాలను భ్రమల్లో ముంచటానికి, వారిని ప్రక్కమార్గం పట్టించడానికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రధానంగా మిగులు భూముల పంపిణీ, అటవీ, బంజరు, దేవాలయ భూముల పంపిణీ, ఇళ్ళ స్థలాలు-ఇళ్ళ నిర్మాణం పథకాలను, తెల్లరేషన్ కార్డులను అత్యధిక సంఖ్యలో పంపిణీ చేసేదానికి కొన్ని నెలల్లోనే రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నది. ఇందులో అసలు వాస్తవాలు ఏమిటి?

మిగులు, బంజరు, అటవీ, దేవాదాయ భూముల పంపిణీ గురించి

కృష్ణాజిల్లాలో 'భూసంస్కరణలచట్టం' క్రింది ప్రకటించిన భూమి అతిస్వల్పం మాత్రమే ఎక్కువభాగం భూమిని భూస్వాములు అక్రమ మార్గాల్లో పోకుండా జాగ్రత్తపడ్డారు. ఎంత 'జాగ్రత్త' పడ్డ చల్లపల్లి రాజా కుటుంబం 17,000 ఎకరాల మిగులు భూములకు 2,700 ఎకరాలను 'మిగులు' భూమిగా ప్రకటించక తప్పలేదు. ఈ 'మిగులు' భూమిని ప్రకటించడానికి 'గట్ల పోరాటం' నడిపిన కా॥ చల్లపల్లి నారాయణరావులాంటి ఎందరో అమరవీరులు రక్తం చిందించారు. ఆ తర్వాత వివిధ దశలలో పోరాటాలు జరిగాయి. ఈ 2,700 ఎకరాల మిగులు భూమిలో ఈనాటికి సుమారు 700 ఎకరాలు కోర్టు వివాదాల పేరుతో పేదలకు దక్కకుండా 'మిగిలి' వుంది. ఇప్పుడు నాయుడు ప్రభుత్వం కోర్టు వివాదాలను త్వరగా పరిష్కరించి పేదలకు భూములను పంచుతానంటున్నది. 700 ఎకరాలలో భాగమైన పాగోలు (నందనంతోట) 47 ఎకరాల భూమిని 18.11.95న రైతుకూలీ సంఘం నాయకత్వాన ఆక్రమించుకొని పుట్టలు పెట్టినా ఈనాటికీ ఆ భూములను కోర్టు వివాదం పేరుతో పేదలకు పంచలేదు. రెవిన్యూశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తిరిగి 14.12.'95న పాగోలు పేదలు రైతుకూలీ సంఘం నాయకత్వాన పోలీసుల, రెవిన్యూ అధికారుల బెదిరింపులను అధిగమించి భూముల్లో గట్లు పెట్టారు. ఆచరణలో చల్లపల్లి రాజా 'మిగులు' భూములు ఇంకా పేదలకు దక్కలేదు. ఈ భూముల సాధనకోసం పేద వర్గాల ఆందోళన సంఘటిత రూపం తీసుకొంటున్నది.

బంజరు భూముల విషయానికొస్తే జిల్లాలో లక్ష ఎకరాలకు పైగానే బంజరు భూములు ఉన్నాయి. ఇందులో దాదాపు 50 వేల ఎకరాలు జిల్లా తీరప్రాంతంలో ఉన్నాయి. తీరప్రాంత బంజరు భూముల్లో రొయ్యలు పండటంతో ఈ భూములకు ఊహించరాని గిరాకీ పెరిగింది. ప్రభుత్వ పాలసీ ప్రకారం కూడా బంజరు భూములు పేదవర్గాలకే దక్కాల్సి వుండగా అవి ప్రభుత్వాల అపసవ్య విధానాల ఫలితంగా బడా పెట్టుబడిదారులు, ధనిక-పెత్తందారీ వర్గాలు అత్యధిక భాగం భూమిని అనుభవిస్తున్నారు. బంజరు భూములపై హక్కు ఉన్న పేదవర్గాలు ఈ భూములపై కూలీలుగా దిగజార్చబడ్డారు.

జిల్లాలో నిరుపయోగంగా ఉన్న ఫారెస్టు బంజరుభూమి 1,65,000 ఎకరాలు వుంది. ఇందులో కొంత భూమిని మాత్రమే ముఖ్యంగా నూజీవీడు ప్రాంతాలలో సుమారు 3 వేల హెక్టార్ల భూమిని పేదలు ఆక్రమించుకొన్నారు. ఆక్రమించుకొన్న పేదవర్గాలపై 502 అక్రమ కేసులను పోలీసులు పెట్టారు. వీరులపాడు మండలం వేమకుంటలో 600 ఎకరాల అటవీ బంజరు భూమి సాధనకోసం చాలా కాలంగా ఆందోళన సాగుతున్నది. చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోటి ఎకరాల అటవీ భూములను వ్యవసాయ కూలీలకు పంపిణీ చేస్తానని ప్రకటించాడు. కానీ ఆచరణలో ఆక్ర మించుకొంటున్న పేదలపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారు.

దేవాలయ భూముల్లో అత్యధికభాగం గ్రామాల్లోని భూస్వాములు, పెత్తందార్ల చేతుల్లో ఉన్నాయి. ఈ భూములను ఆయా గ్రామాల్లోని పేదవర్గాలకు పంపిణీ చేయాలని ఆందోళనలు

(77వ పేజీ తరువాయి)

దళారులకు అప్పగించటానికి ప్రయత్నించగా రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో కూరగాయలు అమ్ముకునే పేదలందరూ సంఘటితంగా ఎదు ర్కొని దళారులకు అధిక పన్నులు చెల్లించలేమని వేలంపాటలను నిలిపివేశారు. మోటుమాల గ్రామానికి ఆనుకొని వున్న రొయ్యల చెరువులకు మంచినీటిని వాడుతుండటంతో బోరుల్లో, బావుల్లో నీరు ఉప్పునీరుగా మారిపోతుండటంతో గ్రామంలోని ప్రజలందరూ సంఘం నాయకత్వాన రొయ్యల చెరువులకు మంచినీటి వాడకాన్ని నిలిపివేయడం జరిగింది. గ్రామానికి ఆనుకొని ఉన్న కాల్వ పోరంబోకును కొందరు పెత్తందార్లు కాజేయటానికి కుట్ర చేయటాన్ని సంఘబలంతో ఎదుర్కొని 7 ఎకరాల భూమిని నిలుపుకోవటం జరిగింది.

మోటుమాల గ్రామంలో మైనార్టీ దూదేకుల కులానికి చెందిన వారి ఉప్పు పండించే 2 ఎకరాల భూమిని స్థానిక పెత్తందారీ కబ్జాచేసి, భూమి నుండి వెళ్ళగొట్టి, అక్రమ కేసులు బనాయించి, జైలులో పెట్టించి, ఇంటిపైకి రౌడీలతో దాడి చేయించి, ఊరు వదలి వెళ్ళే పరిస్థితి తెచ్చాడు. ఈ పరిస్థితు లలో రైతు-కూలీ సంఘం, దూదేకులు పెత్తందారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎదిరించి అతను కబ్జా చేసిన భూమిలో మైనార్టీ దూదేకులను నిలబెట్టింది.

పాదర్తి పంచాయితీ వలసపాలెం ఆనుకొని వున్న 50 ఎకరాల ఇసుకభూమిని సి.పి.ఐ పెత్తందార్లు బినామీ పేర్లతో కబ్జా చేయుటకు ప్రయత్నించగా రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో ఎదుర్కొని భూమిలేని నిరుపేదలకు పంచటం జరిగింది. సంఘబలంతో పోరాడి 50 ఇళ్ళు సాధించుకోవటం జరిగింది.

అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ళస్థలాలు లేనివారికి ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అనేక ప్రజా సమస్య లపై రైతు-కూలీ సంఘం నాయకత్వాన ఆందోళన చేసి కొన్ని విజయాలు సాధించుకోవటం జరిగింది.

రైతు-కూలీ సోదరులారా!

ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆకలి, దరిద్రం, ధరలు, నిరుద్యోగం పెరిగిందే కాని తగ్గలేదు. దీనితో సామాన్యుని జీవనం దినదినగండంగా మారింది. భూ సంస్కరణల చట్టాలని, కౌలుదారీ చట్టాలని, బంజరు భూమి పంపిణీ అని పేద ప్రజలను మభ్యపెట్టి ఓట్లు గుంజుకుంటున్నారు తప్ప పేదవాడికి సెంటు భూమి పంచింది లేదు. పేదలు తమ బాధల పరిష్కారానికై ఉద్యమించ కుండా, ఐక్యం కానీయకుండా పాలకులు, పెత్తందార్లు, కులాలు, మతాలు, ముఠాల పేరుతో ముక్కలు ముక్కలుగా చీల్చి మనమధ్య తగాదాలు పెడ్తున్నారు. వారి కుట్రలను ఎదిరించి మన జీవన పరిస్థితుల మెరుగుదలకై ఐక్యంగా ఉద్యమిద్దాం.

(ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం 9.5.1999న ప్రచురించిన కరపత్రం)

సాగుతున్నాయి. అయితే ప్రభుత్వం ఈ భూములను మార్కెట్ రేటుకు వేలం వేసి ధనిక వర్గాలకు కట్టబెట్టాలని చూస్తున్నది. మరోవైపు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పేదలకు ఇళ్ళ స్థలాలుగా ఇస్తామని దేవుడి మంత్రి ప్రకటిస్తున్నారు. నేటికీ ఆచరణలో ఇక్కడ సెంట్ భూమిని కూడా పంచలేదు.

కృష్ణానదీతీరం వెంట ఉన్న లంకభూములను అనేక సంవత్సరాల నుంచి సాగుచేసుకొంటున్న పేదవర్గాలు వాటికి పట్టాలు కావాలని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

ఇండ్ల స్థలాలు-ఇండ్ల నిర్మాణ పథకాలు

జిల్లాలో 4 కోట్ల రూ.ల వ్యయంతో అర్హులైన వారందరికీ ఇళ్ళస్థలాలు మంజూరు చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి హనుమంతరావు నవంబర్ '95లో ప్రకటించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 4 నెలల్లో 3 లక్షల మందికి పక్కా ఇళ్ళు నిర్మించి ఇస్తున్నట్లు, అవసరం అయితే మరో 2-3 లక్షల ఇళ్ళు మంజూరుకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఇవన్నీ ఆర్భాటపు ప్రకటనలుగానే మిగిలిపోయాయి. ఇళ్ళస్థలాల కోసం జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఆందోళనలు సాగుతున్నాయి.

చల్లపల్లి రాజా మిగులు భూముల్లో విజయవాడ రోడ్డులో ఉన్న 227 ఎకరాలు గత 10 సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి వుంది. రెండు వేలకు పైగా లబ్దిదారులను గుర్తించినప్పటికీ నేటికీ ఇళ్ళస్థలాల పంపిణీ జరగలేదు. చల్లపల్లి కోమలా నగర్‌లో రోడ్డు మార్జిన్‌లో వుంటున్న ఇళ్ళను ప్రత్యామ్నాయ స్థలాలు చూపించకుండా దౌర్జన్యంగా పీకితే రైతుకూలీ సంఘం నాయకత్వాన అధికారుల బెదిరింపులను ప్రతిఘటించి తిరిగి అదే స్థలంలో ఇళ్ళు వేసుకున్నారు. నేటికీ రోడ్డు మార్జిన్‌లో వుంటున్న కుటుంబాలకు ఇళ్ళస్థలాలు కేటాయించలేదు. క్రితం సంవత్సరం నాగాయలంకలో రోడ్డు మార్జిన్‌లో ఉంటున్న పేదకుటుంబాలు ఇళ్ళస్థలాల కోసం ఆందోళన చేశారు.

అలానే బందర్‌లో 70 ఎరుకల కుటుంబాల వారు ఇళ్ళస్థలాల కోసం అనేకసార్లు ఆందోళనలు చేశారు. బందర్ టౌన్‌లోని భాస్కరపురంలో 50 సెంట్ల భూమిలో నివాసం వుంటున్న 36 కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని, రామానాయుడుపేట సెంటర్‌లో ఉంటున్న 30 తోపుడు బళ్ళ కుటుంబాలకు ఇళ్ళస్థలాలు కేటాయించాలని, రోల్లుగోల్లు వర్కర్స్ 250 కుటుంబాలకు పెడన రోడ్డులో తవుడు మిల్లు ప్రక్కన ఉన్న స్థలం కేటాయించాలని, రాడార్ ప్రక్కన ఉన్న 10 ఎకరాల స్థలాన్ని 1100 మంది లబ్దిదారులకు పంచాలని నిర్ణయించినా ఈనాటికీ పంచకపోవటంపట్ల వివిధ రూపాల్లో ఆందోళనలు సాగుతున్నాయి. నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఎస్.సి., ఎస్.టి., బి.సి పేదవర్గాలు ఇళ్ళస్థలాల కోసం, పక్కా ఇళ్ళ గృహనిర్మాణం కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నారు.

పేదలకు ఇళ్ళస్థలాల పంపిణీకి జిల్లాలోని నాలుగు రెవిన్యూ డివిజన్లలో 338 ఎకరాలను సేకరించామని, భూముల కొనుగోలుకు 341 లక్షల రూ. నిధులు ఉన్నాయని, 16 వేల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నామని జాయింట్ కలెక్టర్ ఆదిత్యనాథ్ దాస్ ప్రకటించి 2 నెలలు కావొస్తుంది. ఈనాటికీ పట్టాలు ఫైళ్ళలో మూల్గుతున్నాయి.

ఇంతకీ పెద్ద హంగామాగా జరుగుతున్న ఇళ్ళస్థలాల పంపిణీ పథకంలో ప్రభుత్వ తాజా నిర్ణయాల ప్రకారం లబ్దిదారునికి 2 సెంట్ల భూమిని మాత్రమే కేటాయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఇస్తున్నట్లుగా 5 సెంట్లు ఇళ్ళస్థలాలకు కేటాయించాలని ఆందోళన సాగుతున్నది. అలానే పట్టణ-నగర ప్రాంతాల్లో ఇప్పటికీ ఇళ్ళస్థలాలు ఆక్రమించుకొని ఉంటున్న పేదవర్గాలకు 60 గజాలకు మించిన స్థలానికి మార్కెట్ రేటు చెల్లించాలని ప్రభుత్వం 508 జీ.వో.ను విడుదల చేసింది. దీనిపై 100 గజాలకు మించి ఉన్న స్థలాన్ని నామమాత్రం ధరకు విక్రయించాలని, వార్షిక ఆదాయ పరిమితిని 18 వేలకు పెంచాలని, 508 జీ.వోను రద్దుచేయాలని, విజయవాడ నగరంలో అనేక ప్రజాసంఘాల నాయకత్వాన గత నవంబర్ నెల నుంచే ఆందోళనలు సాగుతున్నాయి.

విజయవాడ నెహ్రూనగర్‌లో పేదవర్గాల ఇళ్లను ఆక్రమించుకోవటానికి యం.ఎల్.ఏ. రత్నకుమారి స్వయంగా రౌడీశక్తులతో అర్ధరాత్రి దాడిచేస్తే-ఆమెపై ఈనాటికీ ఎటువంటి చర్యా తీసుకోనందుకు నిరసనగా గుడిసెవాసుల సమాఖ్య నాయకత్వాన నేటికీ ఆందోళన సాగుతున్నది.

రాష్ట్రంలో పేదలకు 3 లక్షల పక్కా ఇళ్ళు నిర్మించటానికి 400 కోట్ల రూ. విడుదల అయ్యాయని గృహనిర్మాణ శాఖామంత్రి కె.జయరాం ప్రకటించారు. ఆ మంత్రిగారే స్వయంగా గృహనిర్మాణ సంస్థ సిబ్బంది కుంభకోణాలవల్ల అనేక కోట్ల రూపాయలు గల్లంతు అవుతున్నాయని ప్రకటించారు. చంద్రబాబునాయుడు 4 నెలల్లో 3 లక్షల మందికి ఇళ్ళు నిర్మించి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇవన్నీ కాకి లెక్కలని ఈ ప్రభుత్వం ఆచరణ చూస్తే ఎవరికైనా అర్థమౌతుంది. ఇళ్ళస్థలాలుగానీ, పక్కాఇళ్ళు నిర్మాణంగానీ లబ్దిదారులు పొందాలంటే స్థానిక ఎం.ఎల్.సి సిఫార్సు కావాలని నాయుడు ప్రభుత్వం విధాన నిర్ణయం చేయడం వెనకాల పేదవర్గాల ఉద్ధరణ కంటే పదవుల 'ఉద్ధరణ' ఉందనేది బహిరంగ రహస్యం. అంతేగాక జనవరి 11న జరిగిన మంత్రివర్గ సమావేశం ఇళ్ళస్థలాల పంపిణీకి లబ్దిదారునికి 12 వేల ఆదాయం పరిమితిని నిర్ణయించింది. పరోక్షంగా ఈ రూపంలో కోతను విధించ బూనుకొంది. పక్కా గృహ నిర్మాణ వ్యయాన్ని 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి మార్కెట్ రేట్లతో 12 వేల రూపాయలతో ఇల్లు కట్టడమంటే పేదవర్గాలు చావటానికి వేరే సమాధులు అవసరంలేదని ప్రకటించడమే.

పేదవర్గాలకు పక్కా ఇళ్ళు కట్టించి ఇస్తానని ప్రచారం చేసుకొంటున్న ప్రభుత్వం విజయవాడలోని గిరిపురం పేదలు 8 వేల రూపాయల బ్యాంక్ రుణంతో ఇల్లు కట్టుకొంటే ఆ 8 వేల బ్యాంక్ రుణానికి చక్రవడ్డీ వేసి 32 వేల రూపాయలు కట్టాలని, లేకపోతే పక్కాఇళ్ళను వేలం వేస్తామని బ్యాంకులు కోర్టుద్వారా బెదిరిస్తున్నాయి. ఈ అప్పును పూర్తిగా రద్దు చేయాలని, కోర్టులో కేసులను రద్దు చేయాలని గిరిపురం వాసులు సివిల్ కోర్టుల ముందు ఇప్పటికి అనేకసార్లు ఆందోళన చేశారు. కానీ ఈనాటికీ కోర్టు వేధింపులు జరుగుతూనే ఉన్నాయి.

రేషన్‌కార్డుల పంపిణీ-తతంగం

జిల్లాలో నూతన రేషన్‌కార్డులను ఫిబ్రవరిలోగా పంపిణీ చేస్తానని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 41 లక్షల రేషన్ కార్డుల్లో 93 లక్షల తెల్లకార్డులున్నాయి. కే.జి రెండు రూపాయల బియ్యం పథకానికి ఉపయోగపడే తెల్లకార్డులను బోగస్ కార్డుల ఏరివేత పేరుతో తగ్గించివేయటానికి రెవిన్యూ అధికారులకు అసాధారణ అధికారాలు ఇచ్చింది. కార్డుల ఏరివేత కోసం అడ్డగోలు నిబంధనలు పెట్టింది. ఉదాహరణకు ఇంట్లో గచ్చు ఉంటే, కరెంట్, రేడియో లాంటివి ఉన్నా తెల్లకార్డులను పీకేస్తారు. గతంలో ఆరువేల ఆదాయ పరిమితి ఉన్న వారికి మాత్రమే తెల్లకార్డు పొందే అర్హత ఉంది. దీని ఫలితంగా 50% పేదవర్గాలు తెల్లకార్డులు పొందకుండా అధికారికంగా ఏరివేతను అమలుపర్చారు. ఆరువేల ఆదాయపు అర్హతను 15 వేలకు పెంచాలని చాలాకాలంగా పేదవర్గాలు ఆందోళనలు సాగిస్తున్నాయి. జనవరి 11వ తేదీన చంద్రబాబునాయుడు మంత్రివర్గం ఆదాయపు పరిమితిని 11 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది కన్నీటి తుడుపు చర్య మాత్రమే.

చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రకటనలు, వాగ్దానాలు, అంకెలగారడీలు రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నది. బడా భూస్వాములకు, కాంట్రాక్టర్లకు, పారిశ్రామిక వర్గాలకు కల్పిస్తున్న రాయితీలతో పోల్చినట్లయితే పేదవర్గాల కడుపులు కొట్టివారి ఆస్తులను పెంచే విధానాన్ని అనుసరిస్తున్నది. తమ ప్రచార ఆర్భాటపు జిమ్మిక్కులను గమనిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాలు భూమి, తిండి, గూడు, బట్టలాంటి మౌలిక సమస్యల సాధనకోసం రాజీలేని పోరాటమార్గం చేబడుతున్నారు.

(రైతుకూలీ సంఘం-కృష్ణాజిల్లా కమిటీ ఫిబ్రవరి 14న బందరులో జిల్లా సదస్సు సందర్భంగా 15.1.96న ప్రచురించిన కరపత్రం సంక్షిప్తం.)

2000 సం॥లోపు కృష్ణా మిగులు జలాలను పంపకం చేయటమంటే కరువు పీడిత ప్రాంతాలకు ద్రోహం చేయటమే

కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి

కృష్ణామిగులు జలాలు ఆధారంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన తెలుగుగంగ పథకం మీద మహారాష్ట్ర- కర్నాటక రాష్ట్రాలు లేవ నెత్తిన అభ్యంతరాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తిరుపతిలో ఏర్పాటు చేసిన మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం ఇదమిద్దంగా ఏమీ తేల్చకుండానే వాయిదా పడింది.

మిగులు జలాలపై చర్చ జరగలేదని చెన్నారెడ్డి చెప్పాడు. తెలుగుగంగ ప్రాజెక్టుకు 29 టి.ఎం.సి.ల కృష్ణమిగులు జలాలని వినయోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినట్లు కర్నాటక ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్ బెంగుళూరులో చెప్పారు తిరిగి మైసూరులో ఆగస్టు 22న ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. నీటి పంపకం పరిష్కారంగా నాలుగు ప్రతిపాదనలు రూపొందించి ఆయా అసెంబ్లీలలో చర్చించిన తరువాత ఒక నిర్ణయానికి రావాలనుకున్నారు.

అవి: 1 బచావత్ అవార్డు కాలపరిమితి ముగిసే 2000 సం॥ వరకూ ఆగకుండా కృష్ణానదీ ప్రవాహం లోని సగటు 2390 టి.ఎం.సి.లను ఇప్పుడే పంపకం చేసుకోవాలి.

2. తెలుగుగంగకు అవసరమైన 29 టి.ఎం.సి.ల నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించు కునేందుకు అనుమతించాలి. అయితే బచావత్ అవార్డులోని స్కీము (బి) నిర్దేశించిన నిష్పత్తిలో కర్ణాటక, మహారాష్ట్రలకు మిగులుజలాలలో వాటా యివ్వాలి. ఈ పంపకం శాశ్వతం. 2000 సం॥ తర్వాత దీనిని పునఃపరిశీలించరాదు.

3. అవార్డు మూడు రాష్ట్రాలకూ కేటాయించిన నీటి పంపకాన్ని 2000 సం॥ తర్వాత కూడా కొనసాగించాలి. అంతవరకూ 29 టి.ఎం.సి.ల మిగులు నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించుకునేం దుకు మిగతా రెండు రాష్ట్రాలు అభ్యంతరము చెప్పవు. అయితే 2000 సం॥ తర్వాత మిగులు నీటిని వినియోగించుకునేటప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఈ నీటిపై హక్కులేదు.

4. కృష్ణా మిగులు నీటిని వినియోగ సమస్యను ఇచ్చి పుచ్చుకునే వైఖరితో శాశ్వతంగా పరిష్కరిం చాలి. (ది హిందూ, 23.8.90)

సమావేశం ముగిసిన పిదప జరిపిన పత్రికా విలేఖరుల గోష్టిలో ముఖ్యమంత్రుల వైఖరులు వ్యక్తమయ్యాయి. చెన్నారెడ్డి "ఈ ప్రతిపాదనలలో" ప్రతి ఒక్కటి ఒక "సమగ్ర సూత్రమ"నీ ప్రతి పక్షాల నాయకులతో కూడా చర్చించి వీటిలో ఒక దానిని అమలు చేస్తామనీ అన్నాడు. కాగా కర్నాటక ముఖ్యమంత్రి ఈ "సూచనలు" నిర్ణయాలు కావన్నారు. వివాద పరిష్కారానికి వీటిలో ఒక దానిని అమలుపరచాలన్నారు. మహారాష్ట్ర ముఖ్య మంత్రి పావర్ విబేధాలు తగ్గి పోయాయనీ, బచావత్ అవార్డును అమలుచేయటం సులభం కాదని తేలిందని అన్నాడు.

2000 సం॥ వరకూ మిగులు నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించుకొనే హక్కు వుందని బచావత్ అవార్డు, ఆ తర్వాతి వివరణలు స్పష్టం చేసినా, బచావత్ అవా ర్డును అమలుపరచటం కష్టమని పావర్ వాదిస్తు న్నాడు; వీరేంద్ర పాటిల్‌కు అదింకా వివాదంగానే కన్పిస్తు న్నది. కాగా చెన్నా రెడ్డికి ఈ ప్రతిపాదనలు "సమగ్ర సూత్రాలు"గా కన్నిస్తున్నాయి. ఈ పరి స్థితిలో మిగులు నీటిపై ఆంధ్రప్రదేశ్‌కున్న హక్కును చెన్నారెడ్డి ప్రభుత్వం బలిపెడు తున్నదన్న ఆందోళన సహజంగా తెలుగు ప్రజలకు కలుగు తున్నది. తత్ఫలితంగా, కృష్ణా మిగులు జలాల పంపకం ఇప్పుడే జరగాలా? 2000 సం॥ తర్వాత జరగాలా? అన్న ప్రశ్నలు ప్రజలలోనూ, రాజకీయ పార్టీలలోనూ తీవ్ర చర్చనీ యాంశమైంది.

మిగులు జలాల విషయమై బచావత్ అవార్డు వివరణ

కృష్ణానది జలాల పంపిణీకి సంబంధించి కేంద్రప్రభుత్వం 1969 సం॥లో బచావత్ కమీషన్‌ను నియమించింది. ఈ కమీషన్ ముందు కర్నాటక-మహారాష్ట్ర-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు 4 సం॥లు తమ తమ వాద ప్రతివాదనలు సాగించిన తరువాత 1973 సం॥లో బచావత్ కమీషన్ తన తీర్పును ప్రకటించింది.

కృష్ణానదిలో ప్రవహించే నీటి పరిమాణం విషయంలో మూడు రాష్ట్రాలు ఒక అంచనాకు వచ్చాయి. విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద వున్న రివర్‌గేజి అంచనాలను ప్రామాణికంగా తీసు కున్నారు. 1894 నుండి 1971 వరకు అంటే 78 సం॥ల పాటు ప్రకాశంబ్యారేజివద్ద చేరిన నీటిని, బ్యారేజి ఎగువున వినియోగించిన నీటిని కలిపి అంచనాలు రూపొందించటం జరిగింది. ఆ అంచనాల ప్రకారం కృష్ణానదిలో గరిష్ట ప్రవాహ పరిమాణం 1956-57 సం॥లో 4166 టి.ఎం.సి.లు (శతకోటి ఘనపుటడుగులు) కాగా కనిష్ట ప్రవాహ పరిమాణం 1818-19లో 1007 టి.ఎం.సి.లు సగటు వార్షిక ప్రవాహ పరిమాణం 2390 టి.ఎం.సి.

ఆహా! గోదావరి లోయలో

ఆహా! గోదావరి లోయలో అగ్గి మండుతుందో-భళిరభళి
ప్రతిఘటనా పోరాట బాటలో ప్రజలు రవ్వలైరో-నాయనా
ప్రజలు రవ్వలై-పోరువీరులై-పాపిదొరల గుండెల్లో కత్తులై ॥ఆహా॥

దొరలజూసి తమకాళ్ళ చెప్పులే చేతబట్టి నోళ్ళు-నాయనా
దాసునంటు, నీ బాంచెనంటు మరి అణిగిమణిగినోళ్ళు.....
అన్నల పిలుపుతో కన్నులెర్రనై-కలిగినోని ఈ రాజ్యం కూల్చగ ॥ఆహా॥

జీతనాతములు, వెట్టి చాకిరి చేసి విసిగినోళ్ళు....నాయనా
పుట్లుకు పుట్లు పంటలు దీసి పూటకు లేనోళ్ళు....నాయనా
రాటుదేలి రణ ధీరవీరులై పోటీగ రైతు కూలి రాజ్యముకు ॥ఆహా॥

పోలీసోడి తూటదగిలి, పారిన నెత్తుర్లే...తమ్ముడా
భూమితల్లి ఎరుపెక్కి పోరు సెగలు గక్కుతుందో....నాయనా
బుగులు చెంది భూస్వాములు దొరలు
భూములిడిసి భూస్వాములు దొరలు పరుగులు దీసిండ్రో...నాయనా
పట్నం ఉరికిండ్రో....నాయనా ॥ఆహా॥

కరీంనగర్ కల్లోల జిల్లాలో కత్తుల వంతెన్లో...తమ్ముడా
ఖాకీ పోలీసు క్యాంపుల మధ్యను లారీ మోత చూడో
నెత్తురు మడుగుల పుట్టిన పోరు పల్లె లేపిందో...నాయన ఢిల్లీకి ప్రాకిందో ॥ఆహా॥

లుగా లెక్కవేసారు. మొత్తం 78 సం॥లలోనూ, 58 సం॥లలో కృష్ణాలో ఏడాదికి సగటున 2060 టి.ఎం.సి.లకు మించినీరు పారింది. మిగిలిన 20 యేండ్లలోనూ 1000-2060 టి.ఎం.సి.ల మధ్య సగటు ప్రవాహం వుంది. ఈ లెక్కల ఆధారంగా ప్రతి 100 సం॥లలోనూ 75 సం॥లు నమ్మకంగా నికరంగా పారే నీరు 2060 టి.యం.సి.లు వుంటుందని మూడు రాష్ట్రాలు బచావత్ ముందు అంగీకరించాయి. బచావత్ ఆ మేరకే వాటాలువేసి ఆంధ్రప్రదేశ్‌కు 800, కర్నాటకకు 700, మహారాష్ట్రకు 560 టి.యం.సి.ల చొప్పున జలాల పంపకం చేయటం జరిగింది. ఆ విధంగా కేటాయింపులు జరుగగా మిగిలిన నీరు 330 టి.యం.సి.లు (2390-2060=330) వుంటుందని మూడు రాష్ట్రాలు అంగీకరించినదే. అయితే కర్నాటక-మహారాష్ట్రలు నదికి ఎగువున వుండడంతో వారు బచావత్ కేటాయింపులకు తగ్గకుండా నీటిని వుపయోగించుకోవటానికి వీలుంటుందనీ, అదే ఆంధ్రప్రదేశ్ విషయంలో ప్రతి వంద ఏళ్ళలోనూ 25 సం॥లపాటు నీటి కొరత ఏర్పడే ప్రమాదముందని బచావత్ కమీషన్ అభిప్రాయ పడింది. అందువల్ల కృష్ణా మిగులు జలాలను 2000 సం॥ మే 31 తేదీ వరకూ అంటే తిరిగికొత్త కమీషన్ ఏర్పడి బచావత్ ఇచ్చిన కేటాయింపుల్ని సమీక్షించే వరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యధేచ్ఛగా వినియోగించుకోవచ్చునని బచావత్ కమీషన్ స్పష్టం చేసింది.

పాతికేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 800 టి.యం.సి.ల కంటే తక్కువ నీరు లభ్యమవుతుంది గాబట్టి శ్రీశైలం-నాగార్జున రిజర్వాయర్లకు క్రెస్ట్‌గేట్లు ఏర్పాటు చేసుకుని నీటిని అధికంగా నిల్వచేసుకొన్న దరిమిలా సంవత్సరాలలో వినియోగించుకోవటానికి (క్యారీఓవర్ కెపాసిటీ) కూడా బచావత్ ఆంధ్రప్రదేశ్‌కు హక్కునిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు మిగులుజలాల కేటాయింపు విషయంలో కర్నాటక లేవనెత్తిన అభ్యంతరాలకు బచావత్ కమీషన్ 1976 సం॥లో వివరాలు ఇచ్చింది. సముద్రంలో వృధాగాపోయే మిగులు జలాలని వినియోగించుకోవటం కోసం ఆంధ్రప్రదేశ్ కొత్తప్రాజెక్టు నిర్మాణాలని చేపట్టే విషయంలో పరిమితులు ఏవీ విధించటం లేదని కమీషన్ తన వివరణలో స్పష్టం చేసింది. కమీషన్ ఇచ్చిన హక్కుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెండు ప్రధాన రిజర్వాయర్లయిన నాగార్జున సాగర్, శ్రీశైలంలో క్రెస్ట్‌గేట్లు నెలకొల్పింది. కమీషన్ ఇచ్చిన భరోసాలతో రెండు రిజర్వాయర్లలో 180 టి.యం.సి.ల క్యారీఓవర్ కెపాసిటీ పెంచుకుంది. మిగులుజలాలను ప్రక్కకు పెట్టినట్లయితే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రమైన అన్యాయం జరుగుతుందనటంలో సందేహంలేదు.

శ్రీశైలం ప్రాజెక్టు ఆరివినష్టం క్రింద 33 టి.యం.సి.లు, జూరాల ప్రాజెక్టుకు 17/1/2 టి.యం.సి.లు, తరువాత శ్రీశైలం కుడిబ్రాంచి కాలువకు 19 టి.ఎం.సి.లు కేటాయించటం జరిగింది. ఈ పథకాలకు మినహా కరువు ప్రాంతాలైన రాయలసీమ-మహబూబ్‌నగర్-నల్గొండ జిల్లాలలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టేందుకు కృష్ణానదిలో నికర జలాలు లేవనేది గమనించవలసి వుంటుంది.

ఇటీవల ఒక సమావేశంలో చీఫ్ ఇంజనీర్ డా॥ శ్రీరామకృష్ణయ్యగారు మాట్లాడుతూ "కృష్ణానీటిని మనకు 811 టి.ఎం.సి.లు కేటాయించినప్పటికీ పై రాష్ట్రాలు కొన్ని పెద్ద ప్రాజెక్టులను నిర్మించటంవల్ల విస్తృత స్థాయిలో పై రాష్ట్రాలు మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి చేయడంవల్ల వేల సంఖ్యలో పెర్కులేషన్ టాంకులు కట్టటం వల్ల పై రాష్ట్రాలు వుపయోగించే నీటిశాతం కేటాయింపులకన్నా ఎక్కువ అవుతున్నది. ఇందువల్ల ఉత్తరోత్తర రాబోయే రోజుల్లో మన రాష్ట్రానికి కేటాయించిన నీటికంటే తక్కువ నీరు వచ్చే అవకాశముంది. మిగులుజలాల్లో కొంత వాటా వాళ్ళకు యివ్వటంవల్ల మన ప్రాజెక్టులకు వారు ఆమోదిస్తారనే వుద్దేశ్యాలు కొన్ని వున్నాయి. మిగులు జలాల విషయంలో ఇటువంటి వాదనలే మనకు వుంటే భావితరాలు మనను క్షమించవు".

ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు కృష్ణలో మిగులుజలాలే లేవని మొదట ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రిగారే కృష్ణానదిలో 150 టి.ఎం.సి.ల దాకా మిగులు జలాలున్నట్లు నిపుణులు ప్రకటిస్తున్నారని, మూడు రాష్ట్రాలు పంపకం చేసుకున్నట్లయితే మనకు 50 టి.ఎం.సి.ల మిగులు జలాలు లభిస్తాయని తెలుగుగంగకు 29 టి.ఎం.సి.లు, శ్రీశైలం ఎడమకాలువకు (నల్గొండ జిల్లాకు) మిగతా మిగులు నీటిని వుపయోగించుకోవచ్చునే వాదన లేవదీయటం జరిగింది. ఆగస్టు 22న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రతిపాదించిన 4 సూత్రీకరణలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు బచావత్ కమీషన్ ఇచ్చిన తీర్పు ప్రకారం 2000 సం॥ వరకూ కృష్ణానదిలో ప్రవహించు మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్ వినియోగించుకునే హక్కును వదులుకోవటానికి సంసిద్ధంగా వున్నట్లు ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి ధోరణి కనపడుతుందనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనిస్తున్నారు.

మొదటి ప్రతిపాదన ప్రకారం, అవార్డు కాలపరిమితి ముగియకుండానే, మొత్తం నీటిని తిరిగి పంపకం చేసుకోవాలి. ప్రస్తుతం అవార్డు ప్రకారము తమకు అన్యాయం జరిగిందనీ, నీటిలో తమకెక్కువ రావాలనీ మూడు రాష్ట్రాలు వాదించుకుంటాయి. ఇది మరిన్ని విభేదాలకు, మరిన్ని ట్రిబ్యునల్స్ నియామకానికీ తద్వారా వివాదాలను సాగలాగడానికి దారితీస్తుంది. మిగులు నీటిపై ఆంధ్రప్రదేశ్‌కున్న హక్కును వదులుకోవాల్సి వస్తుంది.

రెండవ ప్రతిపాదన, మిగులు నీటిపై ఆంధ్రప్రదేశ్‌కున్న హక్కును పూర్తిగా గుర్తించదు. తెలుగుగంగకు అవసరమైన 29 టి.ఎం.సి.ల నీటిని, మిగులు జలాలలో మిగతా రెండు రాష్ట్రాలకు వాటాయిచ్చి మాత్రమే ఆంధ్రప్రదేశ్ పొందగలుగుతుంది.

మిగులునీటిపై ఆంధ్రప్రదేశ్‌కున్న హక్కును మూడవ ప్రతిపాదన అసలు గుర్తించటంలేదు. 2000 సం॥ వరకు 29 టి.ఎం.సి.లు మాత్రమే వినియోగించుకోవచ్చుననీ, ఆ తర్వాత హక్కు లేదని చెప్పుతున్నది.

ఇక నాల్గవ ప్రతిపాదన చెప్పినట్లు, మిగులునీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనటం అభిలషణీయమేకానీ, ఒక స్పష్టమైన అవార్డు వుండగా, దాని కాలపరిమితి మరొక 10 సం॥లో ముగుస్తుండగా, ఇప్పుడే ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పంపకం జరగాలనటం, మిగులు నీటిపై ఆంధ్రప్రదేశ్‌కున్న హక్కును వదులుకోమనటం ప్రవాహపు దిగువనున్న రాష్ట్రంగా దాని ఇబ్బందులను పట్టించుకోక పోవటమే.

కనుక 2000 సం॥ లోపల కృష్ణా మిగులు జలాలను పంచుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడటమంటే ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానంగా కరువు ప్రాంతాలైన రాయలసీమ-మహబూబ్‌నగర్-నల్లగొండజిల్లా ప్రజలకు ద్రోహం చేయటమే.

పాలకుల నిర్లక్ష్యం

43 సం॥ల "స్వతంత్ర" దేశంలో నేటికీ ఒక ప్రక్క కరువు మరొక ప్రక్క వరదలతో ప్రజలు సతమతమవుతున్నారు. దేశంలో మన రాష్ట్రంలో అవసరమైన నీరు వున్నప్పటికీ అందుకనుగుణ్యమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టనందువలననే నేటికీ శాశ్వత కరువు నివారణగానీ, శాశ్వత వరద నివారణగానీ జరగలేదనేది స్పష్టంగా కనపడుతున్నది.

మనదేశంలో 143 మిలియన్ హెక్టార్ల భూమి సాగులో వుంది. 110 మిలియన్ హెక్టామీటర్ల నీరు వుంది. ప్రస్తుతం వున్న పంటల విధానాన్ని తీసుకుంటే ఒక్కొక్క హెక్టార్ భూమికి 2.2 అడుగుల నీరు కావలసి వుంటుంది. 110 మిలియన్ హెక్టామీటర్ల నీటిని 140 మిలియన్ హెక్టార్లకు పైగానే భూమికి నీరందించవచ్చు.

నీటి విషయంలో ఆంధ్రప్రదేశ్ యావత్ భారతదేశంలో మంచి పరిస్థితిలో వున్నది. మన రాష్ట్రంలో 11.7 మిలియన్ హెక్టార్ల భూమి సాగులో వున్నది. 12 మిలియన్ హెక్టా మీటర్ల నీరు వుంది.

రాష్ట్రంలోని పంటల విధానాన్ని తీసుకుంటే ఒక హెక్టారు భూమికి 75 హెక్టా మీటర్ల నీరు కావలసి వుంటుంది. దీని ప్రకారం రాష్ట్రంలో వున్న జలసంపదతో సుమారు 16 మిలియన్ హెక్టార్ల భూమికి నీరందించవచ్చు. దీనిని బట్టి 1/3వ వంతు నీరు మన అవసరాలకి మించి వుందని చెప్పవచ్చు.

బచావత్ అవార్డు ప్రకారం కృష్ణానది నుండి 811 టి.ఎం.సి.ల నికరజలాలు, గోదావరినది నుండి 1495 టి.ఎం.సి.ల నికరజలాలు మన రాష్ట్రానికి కేటాయించటం జరిగింది. గోదావరి నది నుండి ప్రతి సంవత్సరం 600 నుండి 1000 టి.ఎం.సి.ల మిగులుజలాలు ప్రవహిస్తున్నాయి. కృష్ణానది నుండి 330 టి.ఎం.సి.ల మిగులుజలాలు ప్రవ హిస్తున్నాయి. పోచంపాడు ప్రాజెక్టు, ధవళేశ్వరం ఆనకట్ట, బారేజ్ దాకా 500 టి.ఎం.సి.లకు లోపే స్టోరేజి చేసి నీటిని వినయోగించుకోవటం జరుగుతూ వుంది. ప్రస్తుతం అమలులో వున్న ప్రాజెక్టులు గాకుండా ప్రభుత్వ ప్రతిపాదనలోవున్న పోలవరం, ఇచ్చంపల్లిలాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినా, యింకా 500 టి.యం.సి.ల నికరజలాలు గోదావరిలో మిగిలి వుంటాయి. ఈ నికరజలాలలను గోదావరి నుండి కృష్ణకు మరలిం చటం ద్వారా కరువు ప్రాంతాలైన రాయలసీమ-తెలంగాణా జిల్లాలైన మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల భూములకు నీరందించవచ్చు.

అనేక సంవత్సరాలుగా గోదావరి నుండి నేటి వరకూ నికరజలాలు, మిగులు జలాలు కలిసి సుమారు 2000 టి.యం.సి.ల నీరు ప్రతి సంవత్సరం సముద్రం పాలవుతున్నది. (అంటే రెండు కోట్ల ఎకరముల భూమికి ఒక కారు పంటకు సరిపడే నీరు) కృష్ణానదిపై నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం జరిగిన తరువాత కూడా ప్రతి సంవత్సరం సగటున 300 టి.ఎం.సి.ల నీరు సముద్రం పాలవుతున్నది. (అంటే ముప్పై లక్షల ఎకరముల భూమికి ఒక పంటకు సరిపడే నీరు).

ఈ సంవత్సరం ఆగస్టు నెలలోనే ఇంజనీర్లు అంచనా ప్రకారం కృష్ణానది నుండి సుమారు 300 టి.ఎం.సి.లు, గోదావరి నుండి సుమారు 1000 టి.ఎం.సి.లు సముద్రం పాలయ్యాయి. (అంటే ఒకకోటి ముప్పై లక్షల ఎకరముల భూమికి ఒక కారు పంటకు సరిపడునీరు.) గోదావరి వరదల ద్వారా ప్రతి సంవత్సరము ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు కోటానుకోట్ల రూపాయలు నష్టానికి గురికావటం జరుగుతూ వుంది. లక్షలాది ప్రజల ఇళ్ళు జలమయిపోతున్నాయి. వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోవటం జరుగుతూ వుంది. వరదకు గురైన గ్రామాల ప్రజలు తిండిలేక, వైద్య సౌకర్యాలు లేక తలదాచుకోవటానికి నీడలేక పేదప్రజలు దీనావస్థస్థితిలో గడుపుతూ వచ్చారు. ఈ దురవస్థకు ప్రధాన కారణం 43 సం॥లుగా పరిపాలిస్తూ వచ్చిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి నదికి ప్రధానమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టకపోవటం, శాశ్వత వరద నివారణకు అవసరమైన చర్యలు చేపట్టక పోవటమే.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి నప్పటికీ నేటికీ గుంటూరుజిల్లాలోనే నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతం కొంత వుంది. ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలలో మేజర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టనందు వల్ల ప్రతి సంవత్సరం ఏదో ఒక మూల ప్రజలు కరువుకు గురవుతూనే వున్నారు.

తెలంగాణా జిల్లాలోని కొన్ని జిల్లాలలో కొన్ని ప్రాంతాలు తప్ప నీటిపారుదల సౌకర్యాలు లేక ప్రతి సంవత్సరం ప్రజలు కరువుకు గురవుతూనే వున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా నెల్లూరు, ప్రకాశంజిల్లాలు సస్యశ్యామలంగా పంట పండించుకోవచ్చునని ఆ ప్రాంత ప్రజలు అనేక సంవత్సరాల నుండి ఎదురు చూశారు. కానీ ప్రకాశంజిల్లాలో కొన్ని తాలూకాలలో కొంత ప్రాంతంలో మాత్రమే నీటిపారుదల సౌకర్యాలు కలుగజేయడం జరిగింది. నెల్లూరుజిల్లాలో నేటికీ కొన్ని తాలూకాలు మెట్టప్రాంతాలుగానే వున్నాయ నేది గమనించాలి. ఇక రాయలసీమ, కంభం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, పొదిలి (ప్రకాశం జిల్లా) వగైరా తాలూకాల పరిస్థితిని, మహబూబ్ నగర్, నల్గొండజిల్లాల పరిస్థితిని పరిశీలిద్దాం.

రాయలసీమ దుస్థితి

రాయలసీమ శాశ్వత కరువు నివారణకు 43 సం॥లుగా పరిపాలిస్తూ వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నీటిపారుదల సౌకర్యాలు అతి తక్కువని చెప్పవచ్చు. రాయలసీమ చరిత్రంతా కరువుల చరిత్రే. కరువుపీడిత ప్రాంతంగా తయారైంది. అనేక సం॥లుగా లక్షలాది ప్రజలు కరువుకు గురౌతూ వచ్చారు. 2 సం॥ల కొకసారి కరువు వస్తూనే వున్నది. ప్రతి ఏటా ప్రతిజిల్లాలో ఏదో ఒక మూలన కరువు వుంటూనే వుంది. పంటలు పండక, పశువులకు మేతలేక, పనిచేద్దా మంటే పనులు లేక సంవత్సరం సంవత్సరానికి పేద ప్రజల వలస పెరుగుతూనే వున్నది. నీటికరువు-సరే సరే-వర్షపాతం కూడా ప్రతి సంవత్సరం తరుగుతూనే వున్నది. అనంతపురం పరిస్థితి మరింత ఘోరంగా వుంటుంది. ఈ జిల్లాలో 1070 చెరువులున్నాయి. వరుసగా 10 సంవత్సరాలుగా దాదాపు చెరువులకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదంటే కరువు తీవ్రత ఎలా వుంటుందో వూహించుకోవచ్చు. ప్రపంచంలోనే ఇథియోపియా తరువాత అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా అనంతపురంజిల్లా అనేది గమనించవలసిన ముఖ్యాంశం. 10 సం॥లకు పూర్వమే కేంద్రప్రభుత్వ రిపోర్టు ప్రకారమే అనంతపురంజిల్లా ఎడారిగా మారే ప్రమాదముందని ప్రకటించటం జరిగింది. కానీ నేటి వరకూ ఎడారిగా మారకుండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన చర్యలేమీ లేవు. ఈ పరిస్థితిని పరిశీలించినప్పుడు కేంద్రంలో, రాష్ట్రం లో పరిపాలిస్తూ వచ్చిన బడా బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రభుత్వాలు రాయలసీమ అందులో అనంతపురంజిల్లా ప్రజల జీవితాలతో ఎట్లా చెలగాటమాడుతూ వచ్చాయో ఒక కోటి ఇరవై లక్షల ప్రజలు గమనిస్తూనే వున్నారు.

బ్రిటీష్ వలస పాలకులు దేశంలోని వివిధ రాష్ట్రాల, వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సృష్టించిన ఆర్థిక-సాంఘిక అసమానతలను గత 43 సం॥లుగా పాలిస్తూ వచ్చిన కాంగ్రెస్ పాలకులు (ప్రధానంగా) కొనసాగిస్తూ, పెంచి పోషిస్తున్న ఫలితంగానే ప్రజలు అతి నికృష్ట జీవితాన్ని గడుపుతూ వున్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల పాలనలోనూ, 43 సం॥ల కాంగ్రెస్ పాలనలోనూ (ప్రధానంగా) రాయలసీమలో నేడు నిర్మాణం లోవున్న ప్రాజెక్టులు 1. కె.సి.కెనాల్, 2. తుంగభద్ర లోలెవల్, 3. హైలెవల్ కాల్వలు తప్ప మేజరు ప్రాజెక్టులేమీ లేవు. మొత్తం మేజరు మీడియం ప్రాజెక్టుల నిర్మాణాలకు యిప్పటి వరకూ 122 టి.ఎం.సి.ల నీరు మాత్రమే కేటాయించటం జరిగింది. ఈ కేటాయింపు నీటిలో 3/4 వంతు కూడా సక్రమంగా తుంగభద్ర నుండి నీరు సరఫరా జరుగటం లేదంటే ఆశ్చర్యం లేదు.

తుష్కప్రియాలు

అనేక సం॥లుగా రాయలసీమ ప్రజలు, వివిధ రాజకీయపార్టీలు ఆందోళన సాగిస్తూ వచ్చిన ఫలితంగా 1983వ సం॥ యన్.టి.రామారావుగారి తెలుగుదేశం ప్రభుత్వం 29 టి.ఎం.సి.ల కెపాసిటీ కలిగిన తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టటం జరిగింది. (కృష్ణమిగులు జలాలలో) ఈ ప్రాజెక్టుకు నేటికీ జలవనరుల శాఖ శాంక్షన్ చేయలేదు. ప్రాజెక్టు పని సాగుతూ వుంది. 600 కోట్ల రూపాయ లతో 6 సం॥లలో పూర్తి చేస్తామని రామారావు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభమై 7 సం॥లు దాటింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రాజెక్టు వ్యయం ఇప్పటికే 1100 కోట్లకు పెరిగింది. ఇప్పటికీ మన ప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వం ఇచ్చిన మొత్తం ఖర్చు పెట్టినది 350 కోట్లు మాత్రమే. ప్రాజెక్టు నిర్మాణం యిప్పటికి 1/4 వంతు మాత్రమే పూర్తయ్యిందనేది గమనించాలి.

ఈ ప్రాజెక్టును 1993 నాటికి పూర్తిచేస్తామని చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించినప్పుడు 2000 కోట్లతో 20వ శతాబ్దం లోపలనే పూర్తిచేస్తే సంతోషించవచ్చు.

రాయలసీమ, కంభం, మార్కాపురం, గిద్దలూరు తాలూకాల ప్రజలు, రాజకీయ పార్టీలు పెద్దయెత్తున ఆందోళన చేసినదాని ఫలితంగా యన్.టి.రామారావు ప్రభుత్వం రాయలసీమకు పయోగపడే ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి పథకాలు తయారు చేయించారు.

1. గాలేరు-నగరి ప్రాజెక్టు: ప్రధానంగా కడప-చిత్తూరుజిల్లాల కుపయోగపడుతుంది. కృష్ణ వరదనీటితో ఈ ప్రాజెక్టు ద్వారా (30 టి.ఎం.సి.లు) 3 లక్షల ఎకరాలకు ఒక పంటకు నీరందించవచ్చు. ఈ పథకాన్ని రూపొందించి, శంకుస్థాపన చేయటం మాత్రం జరిగింది.
2. హంద్రీ-నీవా ప్రాజెక్టు: ఇది ప్రధానంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాల కుపయోగపడుతుంది. తుంగభద్రా వరద నీటితో సుమారు 6 లక్షల ఎకరాల భూమికి నీరందించవచ్చు. చాలాచోట్ల నీటిని లిఫ్ట్ చేయాల్సుంటుంది. ఈ ప్రాజెక్టు గురించిన ప్రాథమిక సర్వే మాత్రమే జరిగింది.
3. తుంగభద్ర హైలెవల్ సమాంతర కాలువను చేపడతామని కర్నాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామని రామారావు ప్రభుత్వం వాగ్దానం చేస్తూ వచ్చింది. కర్నాటక ప్రభుత్వం యీ ప్రాజెక్టు నిర్మాణానికి అంగీకరించిందని ఈ మధ్యనే చెన్నారెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. తుంగభద్ర నుండి 25 టి.ఎం.సి.ల నీటిలో 2 లక్షల 50 వేల ఎకరాలకు ఒక పంటకు నీరు లభిస్తుంది.
4. వెలిగొండ ప్రాజెక్టు: ఈ ప్రాజెక్టు కంభం, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, పొదిలి, ఉదయగిరి వగైరా తాలూకాలకు నీరందించగలుగుతుంది. శ్రీశైలం రిజర్వాయరు నుండి 60 టి.యం.సి.ల వరదనీటితో 6 లక్షల ఎకరాలకు ఒక పంటకు నీరందించవచ్చు. ఈ ప్రాజెక్టు ప్రాథమిక సర్వే మాత్రం పూర్తయ్యింది.
5. చిత్రావతి రిజర్వాయరు: కడపజిల్లాకుపయోగపడే ఈ పథకం నిర్మాణాన్ని పరిశీలిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. 20 టి.ఎం.సి.ల నీటితో రెండు లక్షల ఎకరాలకు నీరందించవచ్చు.
6. శ్రీశైలం ఎడకాలువ: 30 టి.ఎం.సి.ల కృష్ణా నది వరదనీటితో నల్గొండజిల్లాకుపయోగపడే ఈ కాలువను నిర్మిస్తామని గత ప్రభుత్వం పథకాన్ని మాత్రం రూపొందించింది.
7. జూరాల ప్రాజెక్టు: రాయలసీమ లాగానే కరువు ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఇది మేజర్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ద్వారా 17 1/2 టి.ఎం.సి.ల నీటితో 1 లక్షా 70 వేల ఎకరాలకు ఒక పంటకు నీరందించవచ్చు. ఇప్పటికి 7 సం॥లుగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతున్నా 1/3వ వంతు మాత్రమే వర్క్ జరిగిందనేది గుర్తించాలి!
8. భీమా ప్రాజెక్టు: అనేక సం॥లుగా మహబూబ్‌నగర్‌జిల్లా ప్రజలు, పార్టీలు ఆందోళన సాగిస్తున్నా. కరువు ప్రాంతమైన ఈ ప్రాజెక్టు విషయం పాలకవర్గాలు పరిశీలిస్తూనే వున్నారు. కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే వున్నారు. ప్రతి ఎన్నికల సందర్భంలో ప్రజలకు వాగ్దానాలు కురిపిస్తూనే వున్నారు.

సంకుచిత రాజకీయాలకు బలి

1983లో తెలుగుగంగ ప్రాజెక్టుకు శంఖుస్థాపన జరిగినప్పుడు కర్నాటక, మహారాష్ట్ర ముఖ్య మంత్రులుకానీ, ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఏమాత్రం అభ్యంతరం తెలియజేయలేదు. 1985 నుండి తెలుగుగంగ ప్రాజెక్టు కృష్ణానది మిగులు జలాలతో నిర్మిస్తున్న ప్రాజెక్టంటూ వంకపెట్టి కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అభ్యంతరాలు తెలుపటం ప్రారంభించాయి. తెలుగుగంగకు ఇవ్వవలసిన వివిధ అనుమతులను కేంద్రంలోని కాంగ్రేసు ప్రభుత్వం జాప్యంచేస్తూ వచ్చింది. కర్నాటకలోని జనతాదళ్ ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టేందుకు, రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం కర్నాటక ప్రజలకు అన్యాయం చేస్తున్నదంటూ కర్నాటక రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమకు ఎన్టీఆర్ అన్యాయం చేస్తున్నాడంటూ గగ్గోలు పెట్టిన కాంగ్రేస్ నాయకులు, తమ పార్టీ ప్రభుత్వం రావటంతో మాట్లాడకుండా పోతున్నారు. దేశాభివృద్ధి సమస్యను సంకుచిత రాజకీయాలకు వాడుకున్న కాంగ్రేసు పార్టీ ఇప్పుడు మూడు రాష్ట్రాలలోనూ తమ పార్టీ ప్రభుత్వమే ఏర్పడి, కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ అధికారం చేజిక్కించుకోవటంతో ఇరుకునపడింది. తాను రెచ్చగొట్టిన రీతిలోనే నేషనల్ ఫ్రంట్ కూడా రాష్ట్ర ప్రభుత్వాలను ఇరుకునపెట్టే ప్రయత్నాలు చేస్తుందన్న భయంతో ఏదో రకంగా కేంద్రం జోక్యం లేకుండా పరిష్కారం చేసుకొమ్మని రాజీవ్‌గాంధీ ముఖ్య మంత్రులను ఆదేశిస్తున్నాడు. దీనితో సంప్రదింపుల పర్వం ప్రారంభమైంది. పులిపై స్వారీ చేస్తున్న వేటగాడి పరిస్థితిలో కాంగ్రేసుపార్టీ పడింది.

ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నా నదీజలాల కేటాయింపు అవసరమనే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ కృష్ణానదిలో ప్రస్తుతం నికర జలాలు దాదాపు లేవనేది అందరికీ తెలిసిన విషయమే. పైన సేర్కొన్న ప్రాజెక్టులకు నికర జలాలనెలా సమకూర్చాలనేదే ప్రస్తుతం చర్చనీయాంశంగా వుంది. కృష్ణానదిలో నికరజలాలు లేకపోయినా రాయలసీమ, తెలంగాణా, ఉత్తరాంధ్ర కరువుప్రాంతాలన్నింటికీ సరిపడే నికర జలాలు గోదావరినదిలో పుష్కలంగా లభిస్తాయి. కనుక గోదావరి నుండి కృష్ణా నదికి అవసరమైనంత నీటిని మరల్చవచ్చు. కరువు ప్రాంతాలకు నీరందించవచ్చు.

బచావత్ అవార్డు ప్రకారం గోదావరి నీటిని కృష్ణకు మరల్చాలంటే 45 టి.ఎం.సి.లు మనం వాడుకుంటే 35 టి.ఎం.సి.లు కర్నాటక, మహారాష్ట్రలకు కేటాయించాలనే షరతు అందులో వుంది. అంటే దీనర్థం 2000 సం॥ వరకూ గోదావరి నది నుండి 45 టి.ఎం.సి.లు మాత్రమే కృష్ణకు మరల్చి యీ నికరజలాలతోనే తెలుగుగంగ ప్రాజెక్టుకు, నల్లగొండజిల్లాకుపయోగపడే శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టవచ్చుననే గతంలో జలగం వెంగళరావు అభిప్రాయానికి ప్రస్తుత ముఖ్యమంత్రి చెన్నారెడ్డి అభిప్రాయానికి ఏ మాత్రం తేడా లేదనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రజలు గమనించవలసిన అతిముఖ్యాంశం.

బచావత్ అవార్డు 2000 సం॥ మే 31 నాటికి ముగుస్తుంది. అంతకులోపలనే గోదావరి, కృష్ణా నదులలో లభ్యమయ్యే నికరజలాలను వుపయోగించుకునేందుకు కరువు ప్రాంతాలకుపయోగపడే పై ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టి అమలు జరిపేందుకు వెంటనే సమగ్రమైన నీటిపారుదల పథకాలని రూపొందించి, అందుకవసరమైన నిధులను కేటాయించి వాటిని అమలుజరిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు-ప్రధానంగా రాయలసీమ, మహబూబ్‌నగర్, నల్లగొండజిల్లా ప్రజలు-అన్ని రాజకీయపార్టీలు తీవ్రమైన ఆందోళనా వుద్యమాన్ని నిర్మించటానికి సంసిద్ధం కావలసిందని విజ్ఞప్తి చేస్తున్నాం.

పోచంపాడు వరదకాలువ సాధనకై సమిక్యంగా ఉద్యమిద్దాం!

నల్గొండ జిల్లా రైతుకూలీ సంఘం పిలుపు

కరువుబాధిత ప్రజలారా!

మనకు "స్వాతంత్ర్యం" వచ్చి గత 53 సంవత్సరాల నుండి పాలకులెందరో మారిపోయారు. పోతుపోతూ వారు మన తలరాతలు మార్చకపోగా పేదప్రజల బతుకులను ఆగాధంలోకి తోశారు. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లు మన తెలంగాణా జిల్లాలను, రైతుకూలీ, పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు దినదినగండంగా మారి చివరికి చితికి శల్యమై పోతున్నాయి. నల్లగొండ జిల్లాలో మిరియాలగూడెం హుజూర్‌నగర్‌లలో కొన్ని మండలాలు మినహా దాదాపు 50 మండలాల్లో కరువురక్కసి కరాళనృత్య కేళి ప్రజలు అనుభవిస్తున్నదే. ఇదే కరువు ప్రాంతాలను ఆనుకొని ఉన్న మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలోని పరిస్థితి ఇంతే. ఈ పరిస్థితి అంతా గత నేటి పాలకులకు తెలియందికాదు. తెలిసీ ఈ ప్రాంత రైతు-కూలి, పేద, మధ్యతరగతి ప్రజలు చొక్కకూలీలుగా మారే పరిస్థితులను కల్పిస్తున్నారు. ఈ ప్రాంతాల కిరువైపులా గోదావరి, కృష్ణానదుల్లో సం॥లో సుమారు 200 రోజులు వరదనీరు ప్రవహిస్తున్నది. అత్యధిక శాతం నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది. ఆ నీటిని మళ్లించటం ద్వారా కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేయవచ్చు. అయితే శాశ్వత కరువు నివారణ పథకాలు, గోదావరీ జలాల వినియోగానికి సంబంధించిన పథకాలన్నీ పాలకులు చెత్తబుట్టకు దాఖలు చేశారు.

ఈ ప్రాంతాలు (నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, కరీంనగర్) తీవ్ర దుర్భిక్షానికి గురై ఎడారిగా మారే ప్రమాదాన్ని గత రెండు దశాబ్దాల నుండి శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తూనే వున్నారు. మన ప్రాంతంలో ఏనాడు సగటు వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటినాయి. అనేకచోట్ల నాలుగువందల ఫీట్లు బోర్లువేసినా, దుమ్మూ ధూళి తప్ప నీళ్ళు రావు. కొద్దోగొప్పో వచ్చినా ఆ నీరు పంటలకుగానీ, త్రాగటానికి గాని ఉపయోగపడవు. ఫ్లోరిన్ నీటితో ఈ జిల్లా ప్రజలు 30సం॥లకే ముసలివాళ్లు అవుతున్నారు. ఇక సాగు, త్రాగునీరు కరువై బ్రతుకు భారమై, గుండెచెరువై దిక్కుతోచని స్థితిలో కాస్తాకూస్తో ఉన్న భూమిని పడావుపెట్టి సంసారాలు గడవక, అప్పులపాలై, ఉన్నభూమిని అమ్మటమో లేక తాకట్టు పెట్టటమో జరుగుచున్నది. పని పశువులను, పాడి గేదెలను కటిక వానికి అమ్మి పొట్టచేత పట్టుకొని రోజువారి కూలీలుగా మారి భార్యాబిడ్డలతో సుదూర ప్రాంతాలకు వలసవెళ్లి దుర్భర జీవితాలు గడుపుతున్నారు.

కరువుకు కారకులెవరు? ముమ్మాటికీ పాలకులే. అలనాటి నైజాము నవాబుతో సహా నేటి పాలకులు ఇంజనీరింగ్ మేధావులు రూపొందించిన పథకాలు అమలు చేయక మన ప్రాంత వ్యవసాయ రంగంపై సవతి తల్లి ప్రేమ ఒలకబోస్తున్నందువల్లే మనకు ఈ దుర్భర దారిద్ర్యం. పాలకుల నిర్లక్ష్యం మూలంగా కరీంనగర్, మెదక్, వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీరు, జంటనగరాలకు త్రాగునీటి కొరత ఏర్పడింది. కనుక ఈ పరిస్థితులను అధిగమించాలంటే పాలకులు ఇకనైనా కళ్ళుతెరిచి కరువు నివారణ పథకాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి.

వరదకాలువ అభివృద్ధి కోసం సూచనలు

ఎన్నో ఏళ్ళుగా సాగు-త్రాగు నీటి కోసం ఎదురుచూసి కళ్ళుకాయలు కాసి నల్లగొండ, వరంగల్, మెదక్, కరీంనగర్ రైతాంగంతోపాటు ప్రజలంతా 1980 నుండి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించిన దాని ఫలితంగా 1984 సం॥లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ చేర్యాల, జనగామ పర్యటనల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి సమక్షంలోనే తెలంగాణా ఎగువ ప్రాంతాలకోసం ఎత్తిపోతల పథకం రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం రిపోర్టు పంపితే తాను అన్నివిధాలా తోడ్పడతానని ప్రకటించింది. వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీ వారు రూపొందించిన నల్లగొండ వరదకాలువ పథకాన్ని ప్రభుత్వం ముందుంచగా అది నేటికి మూలనపడి ఉంది. 1984లోనే నల్లగొండ కరువు బాధిత రైతాంగం రూపొందించిన నల్లగొండ వరదకాలువ పథకాన్ని కూడా పట్టించుకోలేదు.

1993 జూన్ 30న ఎట్టకేలకు నాటి ప్రధాని పి.వి.నరసింహారావు "పోచంపాడు (శ్రీరాంసాగర్) వరదకాలువ"గా శంకుస్థాపన చేసిన ఈ పథకానికి అనేక పరిమితులున్నాయి. దీనిని అభివృద్ధి పరిచేవిధంగా కరీంనగర్ మెట్టప్రాంతాలకు మొత్తంగా మెరక దిగువ ప్రాంతాలు, వరంగల్, నల్లగొండ ఎగువ ప్రాంతాలతో సహా మొత్తం ప్రజల ప్రయోజనానికి అనుగుణ్యంగా సిరిసిల్లా-కరీంనగర్ జలవనరుల సదస్సులు విలువైన సూచనలు చేశాయి. వాటి కనుగుణ్యంగా వరదకాలువ పథకాన్ని అభివృద్ధి చేసే బదులు క్రమక్రమంగా కాలం గడిచినకొద్దీ శంకుస్థాపన నాటి పథకాలు ఇంకా కుదిస్తున్నట్లు 1995 మార్చినెలలో ఉదయం దినపత్రిక బయట పెట్టింది.

ముష్కల్ వద్ద ప్రారంభమయ్యే ఈ కాలువ కోనరావుపేట వద్ద కోరుట్ల పెద్దవాగుపై నిర్మించాల్సిన రిజర్వాయర్‌లోకి చేరుతుంది. అటునుండి ఎగువ-దిగువ మూనేరు రిజర్వాయర్లు మధ్య దువ్వాడ వద్ద నిర్మించనున్న మరో రిజర్వాయరును కలుపుతుంది. దీనికి మధ్య మూనేరు అని పేరు పెట్టారు. ఇచ్చట నుండి 96 అడుగుల ఎత్తుకు ఎత్తిపోతల ద్వారా వరంగల్‌జిల్లా, మెదక్‌జిల్లా అల్లాపూర్, చౌడారం, మేడిపల్లి దాటి సాగర్‌చర్ల, అక్కిరెడ్డిపల్లి మీదుగా బద్దిపడగకు వంచెయ్యాలి. వద్దిపడగ నుండి గ్రావిటి (సహజకాలువ) ద్వారా వరంగల్ జిల్లా గౌరవేల్లి మినీరిజర్వాయర్‌కు చేరిన తర్వాత జనగామ ఎగువగుండా నల్లగొండజిల్లా ఆలేరు దిగువ గుండా రాయగీర్-వీరవెల్లి మీద నుండి వల్లగొండకు ఎగువన మూసీనదిలో ఈ వరదకాలువ కలుస్తుంది. గత 40-50 సంవత్సరాలుగా రామన్నపేట, మోత్కూరు (పాత) ప్రజల డిమాండుగా ఉన్న భీమలింగం ప్రాజెక్టును నిర్మించి ఈ వరదకాలువ ద్వారా నింపవీలున్నది. ఈ కుదించిన పథకం వల్ల సుదీర్ఘకాలంగా కరువుకు గురయ్యే పై నాలుగు జిల్లాల ఎగువ ప్రాంతాలకు ప్రయోజనమేమీ ఉండదు.

50వేల క్యూసెక్కుల ప్రవాహశక్తిగల హెడ్ రెగ్యులేటరు నిర్మించాలి


శ్రీరాంసాగర్ ఎత్తిపోతల కోసం ముష్కల్ వద్ద నిర్మించే హెచ్ రెగ్యులేటర్ 50వేల క్యూసెక్కుల నీరు ప్రవహించేవిధంగా నిర్మించాలి. ఎందుకంటే గోదావరి నదికి ఈ ప్రాంతంలో వరద 100 రోజులలోపే వుంటుంది. కాబట్టి త్వరత్వరగా బాలన్సు రిజర్వాయర్లు నింపడానికి ఇంత ప్రవాహ శక్తిగలదైతేనే ఉపయోగం. ఇందులో 20 వేల క్యూసెక్కుల నీరు ఎత్తిపోతలకు వినియోగించుతూ మిగతా 30 వేల క్యూసెక్కులు గ్రావెటీ ద్వారానే కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో మరో 7-8 లక్షల ఎకరాలకు ఉపయోగపడేవిధంగా బాలన్సింగు రిజర్వాయర్లు, పాతచెరువు, కుంటలను అభివృద్ధి పర్చి సాగు, త్రాగునీరందించవచ్చు.

కోరుట్ల రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల ద్వారా అప్పర్ (ఎగువ) మానేరుకు లిఫ్ట్ చేయాలి అప్పర్ మానేరు రిజర్వాయర్‌ను తదనుగుణంగా అభివృద్ధి చేయాలి. అటు నుండి మెదక్‌జిల్లా సిద్దిపేట పట్టణం మీదుగా చేర్యాల (పాత) తాలూకా కొమరవేల్లి నుండి కాకతీయులకాలంలో నిర్మించబడి

(మిగతా 89వ పేజీలో)

అనంతపురంజిల్లా తీక్షణ శాశ్వత కరువు నివారణకై ఉద్యమించండి!

అనంతపురంజిల్లా రైతుకూలీ సంఘం పిలుపు



ధర్నాలో ప్రసంగిస్తున్న కా॥ సి. పెద్దన్న

ప్రజలారా!

ప్రపంచములో ఇథియోపియా తరువాత అత్యంత తక్కువ వర్షపాతం గల అనంతపురంజిల్లాలో నేడు తీవ్రమైన కరువు ఏర్పడింది. ఎక్కడ చూసినా వర్షాలు లేక ఎండిపోయిన చెరువులు, బీడుపడ్డ భూములు, బక్కచిక్కిన పశువులు, నీటిమట్టం తగ్గిన బావులు, ఎండిపోయిన వంటలు, ఇలా హృదయ విదారకమైన దృశ్యాలు జిల్లా అంతటా కన్పిస్తున్నాయి. వేరుశెనగ పంటలకు పెట్టిన పెట్టుబడి కూడ రైతాంగానికి తిరిగి రాలేదు. దాదాపు 1000 కోట్ల రూపాయల పంట రైతాంగానికి అందకుండా పోయింది. వ్యవసాయ కూలీలు వలస వెళ్ళి పోతున్నారు. రైతాంగము పశువులకు మేత లేక కసాయిసంతలకు అమ్మివేసే పరిస్థితి ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో త్రాగడానికి నీరు దొరకని పరిస్థితి వున్నది. జిల్లాలోని 1,070 చెరువులలో నీరు లేక, చెరువు క్రింద వున్న భూములు బీడుగా వున్నాయి. హెచ్.ఎల్.సి. క్రింద వున్న చివరి భూములకు నీరు అందడంలేదు.

ఇంతటి తీవ్ర కరువును ఎదుర్కొంటున్న రైతాంగానికి హెచ్.ఎల్.సి. ద్వారా సరఫరా చేస్తున్న నీరు డిసెంబరు 15వ తేది వరకే వదలుతామని అందువలన రెండవ పంట వేయవద్దని జిల్లా కలెక్టరు ప్రకటించడము, రైతాంగానికి గోరుచుట్టుపై రోకటిపోటులా తయారైంది. ఈ సంవత్సరము ఒక నెల ఆలస్యంగా నీరు వదలినందువలన ఆలస్యంగా నారుపోసుకున్న రైతాంగము వరి పంట కూడ చేతికి అందకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు. కరువుకు గురి అయిన రైతాంగానికి అదనంగా నీరు వదిలి ఆదుకోవలసిన ప్రభుత్వము, డిసెంబరు 15కే నీరు ఆపివేయాలనడం చూస్తే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది వాస్తవము కదా! తుంగభద్ర డ్యాములో ఇటీవల వర్షాల వలన వచ్చిన నీటిని సముద్రానికి వదిలేస్తున్న ప్రభుత్వము, రైతుల పంటలకు నీరు లేదని చెప్పడము జిల్లా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. హెచ్.ఎల్.సి. నీటిని ఫిబ్రవరి ఆఖరుదాకా వదలాలని, హెచ్.ఎల్.సి. అందుబాటులో వున్న చెరువులకు నీరు వదలి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుకూలీ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూంది.

ఇంత ఘోరమైన కరువు కోరల్లో ప్రజలు సతమతం అవుతుంటే ఎన్నికైన ప్రతినిధులు, మంత్రులు సారా వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారు. సారా అమ్మకాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో లాభదాయకంగా వుండే విధంగా ఏర్పాట్లు కొరకు ప్రాకులాడుతున్నారు. జిల్లామంత్రి జె.సి. దివాకర్‌రెడ్డి గారు, ఉన్నత అధికారులను పంపి పరిశీలన నివేదికలు అందిన తరువాత జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటిస్తామని చెప్పి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాడు. ఆకలితో, దప్పికతో ప్రమ్గుతున్న ప్రజలు ప్రతిఘటనకు సిద్ధం అవుతున్నారు. జిల్లా అంతటా కరువు తాండవిస్తున్నా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించకుండా ప్రభుత్వము నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తున్నది.

19వ శతాబ్దము నుండి ఇప్పటిదాకా 32 సార్లు అనంతపురంజిల్లా కరువుకు గురి అయింది. కరువు ఏర్పడిన సందర్భాలలో కొన్ని లక్షలు ఖర్చుపెడుతూ ప్రజల కన్నీటి తుడుపు చర్యలు చేపట్టి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. భూస్వాములు, ధనిక రైతులే ఈ కరువుకు ఆందోళన చెందుతూ వుంటే ఇక పేద, మధ్యతరగతి రైతాంగ పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచిం చండి. ఇందిరాగాంధీ అధికారములో వున్నపుడే అనంతపురంజిల్లా ఎడారిగా మారిపోతుందని నిపుణుల కమిటీ ప్రకటించినప్పటికీ, ఎడారిగా మారకుండా వుండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు నామ మాత్రమే. 200 నుంచి 300 అడుగుల వరకు బోర్లు వేసినా నీరు రావటం లేదు. వున్న నీరు ఉపయోగించుకుందామంటే విద్యుత్‌కోత విధించి ప్రభుత్వాలు రైతులకు ఏ అవకాశము లేకుండా చేస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కరువు నివారణకు అవసరమైన ప్రాజెక్టుల నిర్మాణము కొరకు జిల్లా ప్రజలు బ్రిటీష్ ప్రభుత్వము కాలం నుండి ఆందోళనలు చేస్తున్నారు. ఫలితంగా 1937లో మద్రాసు ప్రభుత్వము కాలంలో శ్రీబాగ్ ఒడంబడిక జరిగింది. ఈ ఒప్పందాల ప్రకారము రాయలసీమ అవసరాలు తీరిన తరువాతే మిగతా ప్రాంతాలలో ప్రాజెక్టులు నిర్మాణము చేయాలి. కానీ 1947 నుండి అధికారములో కొనసాగిన కాంగ్రెసు ప్రభుత్వము రాయలసీమపట్ల ప్రధానంగా అనంతపురంజిల్లా పట్ల పూర్తిగా నిర్లక్ష్యవైఖరిని అవలంబించింది. 1990 నుండి అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెసు ప్రభుత్వం జిల్లాలో అవసరమైన హంద్రీ-నీవా పథకాలకు బడ్జెట్‌లు, నిధులు కేటాయించకుండా అనంతపురం జిల్లాను శాశ్వత కరువుజిల్లాగా వుండిపోవాలనే పద్ధతులను అవలంబిస్తూ వచ్చింది.

కావున ప్రజలు ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించడం తప్ప వేరే మార్గము లేదు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా సారా వ్యాపారంలో మునిగితేలుతున్న ఎం.ఎల్.ఏ.లను మంత్రులను ఎక్కడికక్కడ నిలవేయటానికి ప్రజలు సిద్ధపడవలసినదిగా రైతుకూలీ సంఘం పిలుపునిస్తోంది. జిల్లాలో వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు రాజకీయ భిన్నాభిప్రాయాలు వున్నప్పటికీ జిల్లా శాశ్వత కరువు నివారణకై సమైక్య పోరాటాన్ని, ఉద్యమాలను నిర్మించటానికి కలిసి రావలసినదిగా రైతుకూలీ సంఘం విజ్ఞప్తి చేస్తూంది.

(సంక్షిప్తం చేసిన అనంతపురంజిల్లా రైతుకూలీ సంఘం 2.12.'92న ప్రచురించిన కరపత్రం)

ప్రకాశంజిల్లాలో అన్నిమండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం డిమాండ్

ఎన్నడూలేని విధంగా జిల్లాలో కరువు పరిస్థితి వికటాట్టహాసం చేస్తున్నది. పచ్చనిపైర్లతో కళకళ లాడవలసిన భూములు బీటలుబారి వేడి సెగలను వెదజల్లుచున్నవి. నీరు కరువై కంది, పొగాకు, పత్తి, వరి, వేరుశనగ, నువ్వు వంటి పైర్లు ఎండి పోతున్నాయి. 300 కోట్ల రూ॥ల దాకా పంటనష్టం సంభవించింది. బావులు, చెరువులు ఎండిపోయి గొంతు తడుపుకోవడానికి ప్రజలు మంచినీటికోసం తల్లడిల్లుతున్నారు. నీరు, మేత కరువై గత్యంతరం లేక పశువులను రైతులు కబేళాలకు అమ్ము తున్నారు. పనులు లేక పూటగడవక ప్రాణాలు నిలుపుకుందామనే ఆశతో వలసలు వెళ్ళే కూలి జనంతో బస్‌స్టేషన్‌లు కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికి 30వేలకు పైగా కూలీలు వలసలు వెళ్ళారు. పరిస్థితి ఈ విధంగానే ఉంటే కొద్ది కాలంలోనే సంఖ్య రెట్టింపు అవుతుంది. గత సం॥ పొగాకు, పత్తి, సుబాబుల్ వంటి పంటలకు గిట్టుబాటు ధరలేక దీనావస్థలో ఉన్న రైతాంగానికి గోరుచుట్టుపై రోకటిపోటులా ఈ సం॥ కరువు యొక్క భయానక పరిస్థితులతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది.

కరువుకి కారణాలు

జిల్లాలోని వ్యవసాయం యిప్పటికీ వర్షా ధారంపై ఎక్కువగా ఆధారపడటం పాలకుల రైతు వ్యతిరేక విధానాలకు దర్పణం పడుతున్నది. గత సం॥లో సెప్టెంబరు నాటికి 54.4 మి.మి వర్షం పడితే యిప్పుడు 10.5 మి.మీ వర్షం మాత్రమే పడింది. ఫలితంగా తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడి నది. సాగరు నుంచి వచ్చే నీరే జిల్లాకు ప్రధాన నీటివనరుగా ఉన్నది. ఈ కాలువ ద్వారా 5 లక్షల ఎకరాలకు పైగా సాగునీటిని అందించాలి. అందుకు 4,500 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలి. కాని కాలువకు యింతవరకు రావలసి నంత నీరు విడుదల చేయకపోగా నేటి కరువు పరిస్థితులలో కూడా 2500 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో ఒంగోలు, అద్దంకి తదితర బ్రాంచ్ కాలువలలో తగినంత నీరు లేక రైతులు భూమి సాగు చేయడం అసాధ్యం అయిపోతున్నది. ఒక్క అద్దంకి బ్రాంచ్ కాలువ క్రిందే 40వేల ఎకరాలలో యిప్పటికీ నాట్లు పడక రైతులు తల్లడిల్లుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో లక్ష 81వేల ఎకరాలలో నాట్లు వేయవలసి ఉండగా కేవలం 48 శాతం భూములలో మాత్రమే అతికష్టం మీద వరినాట్లు వేశారు. ఆ భూములు కూడా నీటి ఎద్దడి మూలంగా పైరు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. మిగతా భూములను సాగుచేయగలమనే ఆశ నీరుగారిపోయింది. సాగరు కాలువలకు రావలసి నంత నీటిని విడుదల చేయడంలో పాలకుల, అధికార యంత్రాంగం యొక్క నిరంకుశ ధోరణే అందుకు కారణం. దీనికితోడు కరెంట్ కోత, లోవోల్టేజి సమస్యల వలన బోర్లు, బావులు, ఎత్తిపోతల పథకముల ద్వారా సాగయ్యే భూము లకు నీరు అందక వేసిన పైర్లు ఎండిపోతున్నాయి.

నదీ జలాల వినియోగంలో వైఫల్యం

తీవ్రమైన అనావృష్టిని కూడా తట్టుకొని భూము లకు సాగునీటిని అందించగల నీటి వనరులు జిల్లాలో అపారంగా ఉన్నాయి. వాటిని వినియోగం లోకి తేవడంలో పాలకుల వైఫల్యమూలంగా ఆ నీటి వనరులన్ని సముద్రం పాలయి రైతులు కరువుకోరల్లో బలవుతున్నారు. గుండ్లకమ్మ నదికి మల్లవరం వద్ద రిజర్వాయర్, ఉలిచి వద్ద చెక్‌డ్యాం, తమ్మవరం వద్ద రిజర్వాయర్, పాలేరు నదిపై పాలేటిపల్లి గ్రామం వద్ద రిజర్వాయర్, టంగు టూరు మండలంలో చెక్‌డ్యాం, మూసీనదిపై టంగుటూరు మండలం పొందూరు గ్రామం వద్ద ఆనకట్ట నిర్మాణం, ఎర్రోబనపల్లె వద్ద రిజర్వాయర్, చిలకలేరు వాగుపై చెక్‌డ్యాం, మన్నేరు నదిపై మన్నేటికోట వద్ద చెక్‌డాం, మరియు ముదిగొండ, దోర్నపు వాగులపై చెక్‌డాంలను నిర్మించడం ద్వారాను, గుండ్లకమ్మ, పాలేరు, మూసీ నదులను కలిపే పథకం అమలు పరచడం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందించవచ్చును. సాగరు కుడికాలువ రెండవదశ, వెలుగొండ ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా ఎడారిగా మారుతున్న జిల్లా లోని పశ్చిమప్రాంతాన్ని సస్యశ్యామలం చేయ వచ్చును. జిల్లాని పట్టి పీడిస్తున్న కరువు రక్కసిని తరిమి కొట్టవచ్చు.

రైతులేనిదే రాజ్యం లేదని, దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలని, నిరంతరం జపం చేసే పాలకులు పన్నుల రూపేణా రైతుల నుండి కోట్లాది రూ॥లు వసూలుచేస్తూ, ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంకుల నుండి వేలాదికోట్ల రూ॥లు అప్పులు తెస్తున్నా పాలకులు నీటిపారుదల పథకాలకు నిధులు కేటాయించకుండా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారు. ఈ నిజాన్ని రైతాంగం గ్రహించాలి.

సహాయక చర్యలు చేపట్టని ప్రభుత్వం

కరువు నివారణలో విఫలమైన రాష్ట్ర పాలకులు అధికారులు సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. జిల్లా అంతట తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఉన్నా అక్కడక్కడ చిరు జల్లులు పడ్డాయనే కుంటిసాకుతో 40 మండలా లను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి, సహాయక చర్యలకు ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకున్నారే తప్ప అందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 3 నెలలకు ముందే కరువు పరిస్థితులు నెలకొన్న దాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టలేదు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు సరఫరా చేయడంలో విఫలమైనారు. సాగుకోసం ఋణాలను అందిం చడం లేదు. వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం తోపాటు, పనులు కల్పించి వలసలు నివారణకు చర్యలు తీసుకోలేదు. నిత్యజీవిత వస్తువులను చౌకధరలకు పేదలకు సరఫరా చేసే చర్యలు చేపట్టలేదు. మంచినీటిని, పశువుల మేతను అందించడంలో విఫలమయ్యారు. ఈ విధంగా యింతవరకు కరువువాతపడ్డ ప్రజలకు ఎలాంటి సహాయం అందించని చంద్రబాబు ప్రభుత్వం వందలాది కోట్ల రూపాయలను కాంట్రాక్టరుల జేబులు నింపడానికి, రోడ్లు వెడల్పు కార్యక్రమం పేరుతో ఖర్చు చేస్తున్నది.

ప్రజల కర్తవ్యం

రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పాలకులు ఓట్లకోసం, సీట్లకోసం బూటకపు వాగ్దానాలు చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించ కుండా, ఆచరణలో భూస్వాముల, బడా పెట్టుబడిదారుల, విదేశీ దోపిడీదారుల ప్రయోజనా లను కాపాడటమే వీరి విధానమని ప్రజలు గ్రహించి, వీరి ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతిఘటిస్తూ, కరువు సహాయమనేది చంద్రబాబు భిక్ష కాదని, అది ప్రజల హక్కని చాటుతూ ప్రజలందరూ తక్షణ, శాశ్వత కరువు నివారణ చర్యల సాధనకై ఉద్యమించాలి.

(రైతుకూలీ సంఘం-ప్రకాశంజిల్లా కమిటీ, 28.9.99న ప్రచురించిన కరపత్రం సక్షిప్తం.)

ప్రభుత్వం సృష్టించిన కరువు నివారణకు సమిక్యంగా ఉద్యమించండి!

విజయనగరంజిల్లా రైతుకూలీ సంఘం పిలుపు

ప్రజలారా!

గత 15 సంవత్సరాల కాలంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ఉత్తరాంధ్రను కరువు రక్కసి ముట్టడించింది. విజయనగరం జిల్లాలోని సాగుభూమిలో 80% వర్షాధారమైనది. ఫలితంగా ఈ ఏడాది కొన్ని మండలాలలో 20%, 30% మాత్రమే లాభాలు పూర్తయ్యాయి. గత సంవత్సరము కరువు వలన కోట్లాది రూపాయల పంట నష్టం జరిగింది. వ్యవసాయమే ఒక జూదంగా మారిన పరిస్థితుల్లో తెచ్చిన అప్పులను సకాలంలో తీర్చలేని రైతాంగం దివాళాతీసి భూములను కోల్పోతున్నారు. రైతుకూలీలు పనులు లేక, రాజమండ్రి, ఏలూరు, తణుకు వంటి దూర ప్రాంతాలకు వేల సంఖ్యలో వలసలు పోతున్నారు. గజపతి నగరం వంటి ప్రాంతాలలో రైతుకూలీలు నర్సీపట్నం, చింతపల్లి, అడవీ ప్రాంతాలకు పోయి టేకువేర్లను త్రవ్వుకొని తెచ్చి గ్రామాల్లో తిరిగి అమ్ముకొని బ్రతుకులీడుస్తున్నారు. కొన్ని గ్రామాలలో నిరుపేదలు ఆకలి చావులకు గురౌతుంటే మిగిలిన ప్రాంతాలలోని ప్రజలు జీవచ్ఛవాలుగా వున్నారు. చేతివృత్తులవారు, మహిళలు, దళితులపై కరువు భారం అధికంగా వుంది. ఈ రకంగా కరువు రక్కసి ప్రజలను పీడిస్తున్నది. 'ఎద్దు పుండు కాకికి ముద్ద' అన్నట్లు ఈ 'కరువు నీడ'లో భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు అమానుషంగా వ్యవహరించి పేదరైతుల నుండి భూములను కొల్లగొడుతున్నారు. రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో గోగు, సరుగుడు మొదలైన పంటలు పండిస్తుంటే, వీటిపై ఆధారపడి మార్వాడీలు, దళారీ వ్యాపారులు తమ సంపదలను పెంచుకొంటున్నారు. విశాఖపట్నం వంటి మహానగరాలలోని బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలకు, ఈ కరువు పరిస్థితి అతిచౌకగా శ్రామికశక్తిని అందిస్తున్నది. అశేష ప్రజల జీవితాల్లో బుగ్గిపోస్తూ, అతి కొద్దిమంది సంపన్నులకు మరింత సౌభాగ్యాన్ని చేకూరుస్తున్న ఈ కరువుకు బాధ్యులెవరు?

1947 ఆగస్టు 15న బ్రిటీష్ ప్రభువుల నుండి అధికారాన్ని పొందిన భారత పాలకవర్గాలు సామ్రాజ్యవాద, దళారీ బూర్జువా, భూస్వామ్య శక్తులకు సేవ చేయడమే తమ పవిత్ర కర్తవ్యంగా స్వీకరించాయి. ఫలితంగా అశేష పీడిత ప్రజల సమస్యలు, వారి అవసరాలు, ప్రయోజనాలు విస్మరించబడ్డాయి. నూటికి 80% ప్రజలు ఆధారపడి వున్న వ్యవసాయ రంగం దేశ ప్రజల అవసరాలను తీర్చేవిధంగా అభివృద్ధి చెందలేదు. ప్రాచీన భారతదేశంలోని చెరువులు, కుంటలు, కాలువలపై ఆధారవడిన వ్యవసాయాన్ని, నీటిపారుదల వ్యవస్థని పట్టించుకోని బ్రిటీష్ వారి ఇరిగేషన్ పాలసీని భారత పాలకవర్గాలు వారసత్వంగా స్వీకరించాయి. ఫలితంగా వందలాది చెరువులు కాలువలు పూడికతో నిండిపోయి, పిచ్చి మొక్కలు మొలిచి, గండ్లు పడి వ్యవసాయానికి ప్రాణప్రదమైన నీటిపారుదల వ్యవస్థ దెబ్బతిన్నది. వ్యవసాయరంగంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తీవ్ర సంక్షోభం కరువుకు పునాదిగా వుంది. గ్రామాల్లో భూమి కేంద్రీకరణ, భూస్వామ్య దోపిడీ నేటికీ బలంగా వున్నాయి. కరెంట్ లోవోల్టేజి ఎరువుల ధరల పెంపు, బ్లాక్ మార్కెటింగ్, నీటి తీరువా, పన్నుల పెంపు, అధికార్ల లంచగొండితనం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేని పరిస్థితి మొత్తం వ్యవసాయరంగాన్ని సంక్షోభంలో పడవేశాయి. మరొక వైపు బడా కలప స్మగర్లు తమస్వార్థ ప్రయోజనాల కోసం అడవులను ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వం దీనిని అడ్డుకోకపోగా, వారితో కుమ్మక్కైనది. అడవుల విధ్వంసం యొక్క ఫలితం వర్షాలపై బడుతున్నది. ఈ రకంగా చెరువులతో కూడిన నీటిపారుదల వ్యవస్థను పట్టించుకోని ఇరిగేషన్ పాలసీ, వ్యవసాయ అభివృద్ధిని ఆటంకపరుస్తున్న పాలకవర్గ విధానాలు అడవుల విధ్వంసానికి కారణమైన పాలకవర్గాల కుమ్మక్కుల ఫలితంగా దేశంలో కరువు సృష్టించబడి బలంగా పోషించబడుతున్నది. ఏకకాలంలో కరువు, వరదలు రాష్ట్ర ప్రజలను అల్లకల్లోల పరుస్తున్న వైనాన్ని చూస్తుంటే నేటి పాలకవర్గాలకు సమగ్రజల వనరుల నిర్వహణ ప్రణాళికలేదని స్పష్టమౌతున్నది.

నాగావళి, సువర్ణముఖి, వేగావతి, చంపావతి, గోస్తనీ మొదలైన అనేక నదులు, వాటి ఉపనదులపై అనేక చిన్న, పెద్ద ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా జిల్లాలో లక్షలాది ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయి. నాగావళి నదిపై తోటపల్లి దగ్గర పెద్ద జలాశయాన్ని నిర్మించడం ద్వారా నిత్యం కరువుకు గురౌతున్న చీపురుపల్లి ప్రాంతంవరకు అనేక వందల గ్రామాలకు నీటిసదుపాయం కలిగించవచ్చు. అధికారులు దీని గురించి ప్రతిపాదనలు పంపినా పట్టించుకున్న నాధుడే లేదు. 23,700 ఎకరాలకు సేద్యపు నీటి సౌకర్యాన్ని కల్గించే లక్ష్యంతో 1976లో శంఖుస్థాపన చేయబడిన వెంగళరాయసాగర్ ప్రాజెక్ట్ నేటికీ పూర్తయ్యే దాఖలాలు లేవు. 24,640 ఎకరాలకు సాగునీరు అందించడానికై 1976లోనే నిర్మాణం ప్రారంభించబడిన జంఝావతి ప్రాజెక్టు పని పూర్తిగా ఆగిపోయింది. 9000 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో 1983లో ప్రారంభించబడిన ఆంధ్ర ప్రాజెక్టు పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. వీటి అంచనా వ్యయాలు విపరీతంగా పెరగడమేగాక, ఎప్పటికప్పుడు ఈ ప్రాజెక్టుల పూర్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వాగ్దానాలు చేయడం రాజకీయ నాయకులకు ఫ్యాషన్ అయినది. చిత్రకోట బొడ్డువలస రిజర్వాయర్, మడ్డువలస ప్రాజెక్టు మొదలగు అనేక చిన్న ప్రాజెక్టుల నిర్మాణం కూడా ముందుకు సాగడం లేదు. ఏజన్సీ ప్రాంతంలో ఐ.టి.డి.ఏ. నిర్మించిన మెజారిటీ చెక్ డ్యామ్‌లు నిరుపయోగంగా వున్నాయి. ఉదా : మక్కువ మండలంలోని నంద్ చెక్‌డ్యామ్, కొమరాడ మండలంలోని కుంభికోట చెక్‌డ్యామ్ వలన సెంటు భూమికి కూడా నీరు అందటం లేదు. ఈ నిర్మించబోయే ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులయ్యే రైతాంగానికి ఎటువంటి నష్టం జరగకుండా వారికి మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి వుంది.

పీడిత ప్రజలు కరువుతో అల్లాడిపోతుంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతుపై వాన పడినట్లు వున్నది. తీరుబడిగా, అసమగ్రంగా కరువు నివేదికలు తయారుచేసి, నామమాత్రంగా కరువు ప్రాంతాలను ప్రకటించి చేతులు దులుపుకొంటున్నారు. సి.యం. ఉపాధి కల్పన పథకం వంటి వాటితో రోడ్ల నిర్మాణం చేపట్టారు. దీని వలన రైతు కూలీలకు ఒరిగింది ఏమీ లేదు. కరువుతో చని పోవడమా లేదా పోరాటంలో నేలకొరగడమా అనేది ప్రజలు తేల్చుకోవాలి. ఈ క్రింది తక్షణ, శాశ్వత కరువు నివారణ చర్యల అమలు కోసం ప్రజలు పెద్దఎత్తున కదిలి సంఘటిత ఆందోళన చేయవల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం పిలుపు నిస్తున్నది. ఈ క్రమంలో జరుగనున్న కరువు సదస్సు, బహిరంగ సభలను విజయవంతం చేయవల్సిందిగా జిల్లాలోని ప్రజాతంత్రవాదులు, ప్రజలకు, మేధావులకు రైతుకూలీ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

శాశ్వత కరువు నివారణకు ఉద్యమిద్దాం
త్రాగునీరు - సాగునీరుకై ఆందోళన చేపడదాం

(విజయనగరం జిల్లా రైతుకూలీ సంఘం, 25.9.1994న ప్రచురించిన కరపత్రం)

గూడూరులో తెలుగుగంగ జలసాధన - కరువు సమస్యలపై

నెల్లూరు జిల్లా రైతుకూలీ సంఘం నాయకత్వాన సదస్సు

నెల్లూరు జిల్లా వరుసగా 3వ సంవ త్సరం కూడా కరువు వాత పడింది. నవంబరు నెల పూర్తి కావస్తున్నా రావూరు, కలువాయి, చేజర్ల, పొదలకూరు మరియు గూడూరు డివి జనులోని 17 మండ లాల్లోని 90% చెరువు లలో చుక్కనీరు కూడా లేదు. కావలి డివిజనులో ముందుగా పడిన వర్షాల వలన చెరువులలోకి నీరుచేరినా అక్టోబరు, నవంబరులలో వర్షాలు లేనందున పైరు చేతికి అందివస్తుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు లక్షలా ఇరవై వేల ఎకరాల్లో వరిసాగు జరగవలసి ఉండగా, డెల్టాలో 80వేల ఎకరాల్లోను, చెరువుల కింద 75వేల ఎకరాల్లో మాత్రమే నాట్లువేశారు. రెండు లక్షల 65వేల ఎకరాలలో నాట్లు కూడా వెయ్యని పరిస్థితి, చెరువుల కింద సాగు చేసిన రైతులు త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. 50వేల ఎకరాల్లోని మినుము మరియు అపరాల పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయి. పాగాకు పంట క్రాప్ హాలిడే మూలంగా కావలి మెట్టప్రాంత రైతులు మినుము పంటలకు మరలి దివాళాతీసే దిశగా ఉన్నారు. గూడూరు డివిజనులోని మెట్ట ప్రాంతాల్లో సాగుచేయబడుతున్న నిమ్మచెట్లకు నీరు చాలక పూత, పిందెలు రాలిపోతున్నాయి. బోర్లువేసి కనీసం చెట్లు బ్రతికించుకొందామన్నా రోజుకు నాలుగు గంటలు కూడా కరెంటు లేక చెట్లు ఎండిపోతుంటే రైతులు నిస్సహాయులై దిగాలు పడిపోతున్నారు. పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధరలేక నిమ్నరైతులు అప్పుల పాలౌతున్నారు. మెట్టప్రాంతాల్లోని రొయ్యల సాగుదారులు నీరు చాలక ఇబ్బంది పడుతున్నారు.

గ్రామాలలో తీవ్రమైన దుర్భిక్షం వలన వ్యవసాయ కూలీలు బ్రతుకు దెరువుకోసం ముసలి వారిని, పిల్లలను దిక్కులేనివారిగా ఇంటిదగ్గర వదిలివేసి వేలాదిగా పట్టణాలకు వలసపోతున్నారు. పట్టణాలకిపోయిన వారు ఉండేందుకు వసతులు లేనందున, ప్రతిరోజు పనిదొరకక, దళారుల కమీషనుల వలన కూలిగిట్టక అప్పులతోను, మలేరియాలాంటి జబ్బులతోను సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. పనులు లేక మధ్యతరతగతి రైతాంగపు బిడ్డలు పట్టణాలలోని హోటళ్లలో పనులకు కుదురు తున్నారు. అనేక గ్రామాల్లో ప్రజలు ఇప్పటికే త్రాగునీరు సమస్యను ఎదుర్కొంటున్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే జనవరి, ఫిబ్రవరి నెలలకి గుక్కెడు మంచినీరు కూడా దొరకదు. మూగజీవాలు పశుగ్రాసం త్రాగునీటి కొరతతో అల్లాడుతున్నాయి. కలుషిత నీటిని వందలాది పశువులు ఒకే దగ్గర త్రాగడంతో జబ్బులకు గురై చనిపోతున్నాయి.

కరువు పాలకవర్గాల సృష్టే

మూడు సంవత్సరములనుండి రైతాంగం దుర్భిక్షంతో బాధపడుతుంటే పాలకులకు చీమకుట్టినట్టైనా లేదు. రాపూరు, వెంకటగిరి, డక్కిలి మండలాల్లోని ఎగువ ప్రాంతాల గుండా తెలుగుగంగ కాలవ పోకుండా దారి మళ్లించారు. ప్రధాన సాగునీటి వనరులైన చెరువులకు సంవత్సరాలు తరబడి మరమ్మత్తులు చేయడం లేదు. ప్రపంచబ్యాంకు పుణ్యమా అని అటవీ శాఖవారు అడవులలో పెద్దపెద్ద కాలువలు త్రవ్వి చెరువులకు నీరురాకుండా అడ్డుకట్టలు వేస్తు న్నారు. చెరువులను నిర్లక్ష్యం చేసి ఇంకుడు గుంటలే అన్నిటికీ పరి ష్కారమార్గమని చంద్రబాబు ఊదరకొడు తున్నాడు.

తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టులను పూర్తి చేయని ప్రభుత్వం

78 టి.యం.సి. లనీరు నింపవలసిన సోమశిల డ్యాంలో 36 టి.యం.సిలు, 69 టి.యం.సిల నీరు నింప వలసిన కండలేరు డ్యాంలో 18 టి.యం.సి ల నీరు మాత్రమే నింపు తున్నారు. (1 టి.యం.సి నీటితో 25వేల ఎకరాల భూమి సాగవుతుంది.) 30 సంవత్సరములు గడిచినా ప్రభుత్వం మునక గ్రామాలకు నష్టపరిహారం చెల్లించి గ్రామాలు ఖాళీ చేయనందున డ్యాంలను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపలేకున్నారు. చేజెర్ల, కలువాయి, పొదలకూరు, నెల్లూరు రూరల్ మండలాలలో 41 చెరువులకు 41 వేల ఎకరాల మాగాణి, మెట్టభూములకు నీరు అందించాల్సిన సోమశిల దక్షిణకాలువ 1977లో మొదలు పెట్టి ఇప్పటికీ పూర్తిచేయలేదు. 1983లో ఎన్.టి.రామారావుచే ప్రారంభించబడి 10సం॥లకే పూర్తి కావల్సిన తెలుగుగంగ ఇప్పటికీ చెన్నైకి త్రాగునీరు అందించే మొదటిదశకు మాత్రమే పరిమితమైంది. చేజర్ల, పొదలకూరు, వెంకటాచలం మండలాలలోని మరియు గూడూరు డివిజనులోని 17 మండలాలలోని 2 లక్షలా 54వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన రెండవదశ ప్రారంభం లోనే వుంది. పంటకాలువలతో నిండిన రెండవదశ పూర్తి చేయుటకు 250 కోట్లు అవసరమైతే ఇప్పటికి 25కోట్లు కూడా ప్రభుత్వం కేటాయించలేదు. సోమశిల నుండి కండలేరుకు నీరు తెచ్చే వరదకాలువ పనులు పూర్తికానందున పెన్నానది వరదనీరు సముద్రానికి చేరుతుంది. ప్రభుత్వం నిధులు కేటాయించడంలో తీవ్ర జాప్యం

దేశచరిత్రలు

ఏ దేశచరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం.

నరజాతిత్ర సమస్తం
పరస్పరాహరణోద్యోగం :
నరజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహసిక్తం.

బలవంతులు దుర్బల జాతిని
బానిసలను కావించారు;
నరహంతలు ధరాధిపతులై
చరిత్రమున ప్రసిద్ధి కెక్కిరి.

రణరంగం కాని చోటు భూ
స్థలమంతా వెదకిన దొరకదు:
గతమంతా తడిసె రక్తమున,
కాకుంటే కన్నీరులతో

నైషమ్యం, స్వార్థపరత్వం,
కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్థలు,
మాయలతో మారుపేర్లతో
చరిత్రగతి నిరూపించినవి.

చిరకాలం జరిగిన మోసం,
బలవంతుల దౌర్జన్యాలూ,
ధనవంతుల పన్నాగాలూ
ఇంకానా! ఇకపై చెల్లవు.

ఒక వ్యక్తిని మరొక్క వ్యక్తీ,
ఒక జాతిని వేరొక జాతీ,
పీడించే సాంఘిక ధర్మం
ఇంకానా? ఇకపై సాగదు.

చేసినందునే ప్రాజెక్టులు పూర్తికావడం లేదు. ప్రాజెక్టుల్ని సకాలంలో పూర్తి చెయ్యకుండా వ్యయం విపరీతంగా పెంచి నిధులు లేవంటూ ప్రారంభించిన ప్రాజెక్టుల్ని ప్రభుత్వం మూలపడవేస్తుంది. ఉదాహరణకు : తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణ అంచనా నేటికి 600 కోట్ల నుండి 2500 కోట్లకు చేరుకుంది. ఇందులో 1240 కోట్లు ఇప్పటికే కేటాయించగా ఇంకా 1260 కోట్లు కేటాయించాల్సిన అవసరముంది. అయితే ఈ సంవత్సరం కేవలం 80 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో 68కోట్లు నిర్వహణకు సిబ్బంది జీతభత్యాలకు పోగా, మిగిలిన 12కోట్లు ఏమూలకు సరి పోతాయి? ఇంకా వెచ్చించిన నిధులలో అత్యధిక భాగం కాంట్రాక్టర్ల, రాజకీయ దళారుల, నిరంకుశ అధికారుల జేబుల్లోకి చేరుతున్నాయి. భారీ నీటిపారుదల శాఖామంత్రి "తెలుగుగంగ చీలుకాలువలకి కేటాయించిన నిధులు ఉపయోగపడక గంగలో కలిసిపోతున్నాయి" అని అంటున్నాడంటే నిధుల దుర్వినియోగం ఎంత తీవ్రంగా వుందో అర్థమవుతుంది. సోమశిల, కండలేరులలో నిల్వచేయగలిగిన నీరు, మరియు ఈ డ్యాంలకు వచ్చిన వరదనీటిని కాలువల ద్వారా చెరువులకు మళ్ళించగలిగిన 40 టి.యం.సిల నీటితో కలుపుకొని మొత్తం 187 టి.యం.సిల నీరు ఈ ప్రాజెక్టులు పూర్తియితే మనకు లభ్యమవుతుంది. 3 సంవత్సరములు వర్షాలు లేకపోయినా నిల్వచేసుకొన్న నీటితో సంవత్సరమునకు ఒక కారు పంట పండించుకోవచ్చును.

ప్రపంచబ్యాంకు, చంద్రబాబుల రైతాంగ వ్యతిరేక విధానాలు సన్నకారు, మధ్యతరగతి రైతులు తమ భూములను పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అమ్ముకునేట్లుగా చేస్తున్నాయి. అంతిమంగా రైతులకు వేలాది ఎకరాలతో నిండి కార్పొరేట్ వ్యవసాయ క్షేత్రాలలో కూలీలుగా దిగజారే దుస్థితి దాపురించబోతుంది.

పోరాటమే మనముందున్న మార్గం

సోమశిల తదితర ప్రాజెక్టులను రైతులు ఆందోళన ద్వారా సాధించుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినప్పుడల్లా డెల్టారైతులు నీటికోసం ఆందోళన చేయడం మనము తరచూచూస్తున్నదే. ఇటీవలి నెలల్లో జిల్లాలోని కావలి, జలదంకి రైతాంగం రోడ్డుమీద బైటాయించి కావలి కాలువకు నీటిని సాధించుకున్నారు. చిత్తూరు, నెల్లూరు జిల్లాలోని రైతులు తెలుగుగంగ నీటి కోసం ప్రభుత్వ అధికారులను మంత్రులను నిలవేసి కొన్ని చెరువులు నింపుకున్నారు. ప్రస్తుతం వలసలు పోవలసిన దుస్థితి వ్యవసాయ కూలీలకే కాక మధ్యతరగతికి కూడా దాపురించింది. అనారోగ్యం, ఆకలి, అర్థాకలితో ప్రాణాలను బలితీసుకుంటున్న ఈ దుర్భర కరువును సృష్టిస్తున్న పాలకుల విధానాలపై పోరాడడం తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గం లేదు. కరువు ప్రాంతాల అన్నింటిలో ప్రజలకు తక్షణం ఉపాధి కల్పించాలని, సాగునీరు, తాగునీరు, నీటి సదుపాయాలకోసం, ఇతర చర్యలకోసం, జిల్లాలోని విభిన్న ప్రాంతాలన వసరమైన డిమాండ్లను కార్యక్రమాలని చర్చించి రూపొందించుకొనుటకు 21.12.2000న గూడూరులో జరుగుతున్న ఈ జిల్లాస్థాయి సదస్సులో రైతాంగము, పీడిత ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.

(నెల్లూరు జిల్లా రైతుకూలీ సంఘం, గూడూరులో 21.10.2000న కరువు సమస్యపై సదస్సు సందర్భంగా ప్రచురించిన కరపత్రం సంక్షిప్తం)

(84వ పేజీ తరువాయి)

ప్రస్తుతం తెగిపోయివున్న ప్రోలయరాజు చెరువు గండిని పూడ్చి రిజర్వాయరుగా అభివృద్ధి చేయాలి. ఇంకా చెరువులను అభివృద్ధి చేసి నింపటం ద్వారా మెదక్, వరంగల్ జిల్లాలోని అవసరాలను తీర్చవచ్చు. ప్రోలయరాజు చెరువు నుండి (డీప్ కట్ ద్వారా) సహజకాలువగానే ఆలేరు నదిపై భాగాన నిర్మించిన గందమాల చెరువుకు కలపాలి. గందమాల చెరువును మీడియం రిజర్వాయరుగా అభివృద్ధి చేయాలి. గందమాల రిజర్వాయర్ నుండి షామీర్‌పేటకు గనక పాడిగించినట్లయితే నల్లగొండ జిల్లా ఎగువ ప్రాంతాలకు సాగు, త్రాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. అలాగే జంట నగరాల దాహార్తిని తీర్చవచ్చు. ఇంకా ఈ కాలువను కృష్ణా, గోదావరి లింక్ కాలువగా అభివృద్ధి చేయటానికి వీలుకావల్సినంత ఉన్నది.

కాకతీయ కాలువ రెండోదశ ఇరువది సంవత్సరములుగా మూలనపడి వుంది. దాని ద్వారా వరంగల్ దిగువ ప్రాంతాలు, ఖమ్మం ఎగువ ప్రాంతాలు, నల్లగొండ దిగువ ప్రాంతాలకు సాగు, త్రాగునీరందుతుంది. దాని అమలుకోసం కూడా నిరంతరం ఆందోళనోద్యమాన్ని నిర్మించాలి.

అందుకే మిత్రులారా! పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి సంబంధించినవి వాటంతటవిగా మనందరికీ రావు. అందుకు పాలకులు ప్రతిబందకంగా ఉంటారని మన జీవిత సత్యం తెలుపుతున్నది. మననోటి కాడి కూడు గుంజుకుంటున్న, అందకుండా చేస్తున్న ఈ దమననీతిని ఎదిరించి మనమంతా సమైక్యంగా పోరాడటం ద్వారా సాగు-త్రాగు నీటిని సాధించుకోవచ్చు. కావున పార్టీ బేధంతో నిమిత్తం లేకుండా మన కందరికీ నీరు కావాలి లేకుంటే బ్రతుకులేదు. పుట్టినగడ్డను వదిలి పోకుండా మన ప్రాంతం ఎడారి కాకుండా మన మన జిల్లాలను ప్రాంతా లను కాపాడుకుందాం రండి! రండి!! కదలిరండి కాలవకోసం! వరదకాల్వ కోసం!!

(రైతుకూలీ సంఘం-నల్లగొండజిల్లా కమిటీ ప్రచురించిన కరపత్రం.)

కష్టపడే ఓ రైతా

- కడింగుల రాంనర్సయ్య

కష్టపడే రైతా-కండ్లు దెరువుము రైతా
కరువు కాలామొచ్చే- ఓ రైతూ రాజా
కాలం కాకపోయె-ఓ రైతు రాజా ॥కష్టా॥

మండే ఆకలి తోటీ-మాడి చచ్చూటాయే
బతుకు మారకపోయే- ఓ రైతూ రాజా
మెతుకు దొరకక పోయే- ఓ రైతూ రాజా ॥కష్టా॥
భూమి దున్నీ నీవూ-సాగు జేసీనావూ
నారు బోసీనావు-ఓ రైతూ రాజా
నాటు బెట్టీనావూ-ఓ రైతూ రాజా ॥కష్టా॥
వడగాల్పులతోటీ-వరికి పురుగూబట్టీ
వనరు లేకాపాయే-ఓ రైతూ రాజా
వడ్లూ పండకపోయే-ఓ రైతూ రాజా ॥కష్టా॥
బాయిల నీళ్ళూ లేక-కరంటు సక్కగ రాక
పాలం పారాదాయే-ఓ రైతూ రాజా
పాట్టనిండదాయే-ఓ రైతూ రాజా ॥కష్టా॥
ఆయిలింజము దెచ్చి-మళ్ళి బాయికి పెడితె
డీజల్ దొరకదాయే-ఓ రైతూ రాజా
దివాల్ దీస్తీవయ్యో-ఓ రైతూ రాజా
చెమట దీసి నీవూ-చేను గోసీనావూ ॥కష్టా॥
కూప్ప గొట్టీ నావూ-ఓ రైతూ రాజా
కల్లం లేపీనావూ-ఓ రైతూ రాజా ॥కష్టా॥
బండిమీదా ధాన్యం-బస్తీకి తోల్తే
పాట పాడేరయ్యో- ఓ రైతూ రాజా
పాడు జేసీరయ్యో-ఓ రైతూ రాజా ॥కష్టా॥
తిన తిండిలేకా-కట్టు బట్టలులేకా
అప్పులోల్లూ వస్తె-ఓ రైతూ రాజా
అన్ని గట్టీనావా-ఓ రైతూ రాజా ॥కష్టా॥
ఈడేరిన బిడ్డా యింటిలోనా వుండే
ఇంట్ల గింజలు లేవూ-ఓ రైతూ రాజా
ఇంట్ల సైసలు లేవూ-ఓ రైతూ రాజా ॥కష్టా॥
నీవు అందరితోటి-కలిసి మెలిసీ వుండి
నీవు సంగం గట్టో-ఓ రైతూ రాజా
రైతు సంగం గట్టో-ఓ రైతూ రాజా
నీవు సంగం గడితే-ఓ రైతూ రాజా
బాగుపడ్తావు రైతా-ఓ రైతూ రాజా ॥కష్టా॥

పశ్చిమకృష్ణాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి!

కృష్ణా జిల్లా రైతుకూలీ సంఘం పిలుపు



నందిగామలో కరువుపై జిల్లా సదస్సు సందర్భంగా ఊరేగింపు అగ్రభాగం

దేశంలోని అనేక రాష్ట్రాలు ముఖ్యంగా గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కరువు పోటీపడి కరాళ నృత్యం చేస్తున్నది. మన రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 18 జిల్లాల్లోని 688 మండలాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించ బడ్డాయి. ఈ 688 మండలాలు కూడా ఒక్కసారి ప్రకటించ లేదు. ఆయా జిల్లాల్లోని అధికార పార్టీ నాయకుల వత్తిడి వలన లిస్టులో చేర్చబడ్డా యన్నది బహిరంగ రహస్యం. అయితే రాష్ట్రంలో ధాన్యాగారంగా పేర్గాంచిన కృష్ణాజిల్లాలో సగభాగంగా వున్న పశ్చిమ కృష్ణాలోని 20 మండలాలు సుదీర్ఘకాలంగా కరువుతో పీడించబడుతున్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన కంటి తుడుపు లిస్టులోకి కూడా నోచుకోబడలేదు. '93లో 13 మండలాలను ప్రకటించి వాటిల్లో చందర్లపాడు మండలాన్ని అత్యంత కరువు పీడిత మండలంగా ప్రకటిం చింది. ఆ తర్వాత '97లో నందిగామ, జగ్గయ్య పేట, తిరువూరు, మైలవరం కరువు ప్రాంతాలుగా ప్రకటించింది. వీటిని కూడా అధికారపార్టీ నాయకుల వత్తిడితో ప్రకటించింది. ఇప్పుడు తాజాగా రెండు నెలల క్రితం ప్రకటించిన రాష్ట్ర లిస్టులో అసలు జిల్లా పేరే గల్లంతైంది. '93లో, '97లో పశ్చిమకృష్ణాలోని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని అన్ని రాజకీయ పక్షాలతోపాటు అధికారపార్టీ నాయకులు కూడా ఆందోళనలు చేశారు. ఈ సంవత్సరం పశ్చిమ కృష్ణాలోని మండల వరిషత్తులన్నీ కరువు మండలాలుగా ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. రైతు-కూలీ సంఘాలు వివిధ స్థాయిల్లో ఆందోళనలు కొనసాగించాయి. ఇవన్నీ చెవిటివాని ముందు శంఖం వూదిన చందంగానే మిగిలి పోయాయి. అయితే కరువు మండలాలుగా గుర్తించిన కాలంలో అయినా ఆయా మండలాల్లో కరువు పారిపోయిందా? అసలు చర్యలు తీసుకున్నారా?

ఆకలితో అలమటిస్తున్న పేదవర్గాలు

ప.కృష్ణాల్లోని దాదాపు అన్ని మండలాల్లో ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లోని పేదవర్గాలు ఆకలితో అలమటి స్తున్నారు. ఈ ప్రాంతాల్లో పనులుండేది చాలా కొద్ది రోజులు. ఆ రోజుల్లో స్త్రీలకు రు.20, పురుషు లకు రు.50లు కూలీ ఇస్తే బాగా ఇచ్చినట్టు. పనులు లేని కాలంలో ఎక్కువ నెలలు ఇతర జిల్లాలకు కుటుంబాలతో సహా వలసలు వెళ్ళి కూలీ పనులు చేసుకొని తిరిగి స్వస్థలాలకు వచ్చేటప్పటికి కరువు గడపకాడ కూర్చొని ఆహ్వానిస్తుంది. కుంటా, సెంట్ వున్న పేద రైతులు, మధ్యతరగతి రైతులు కూడా వచ్చిడి మెతుకులతోనే పొట్టనింపు కొంటున్నారు. చివరికి త్రాగటానికి మంచినీళ్ళు లేక ఈ ప్రాంతంలోని అనేక గ్రామాల ప్రజలు దాహంతో అల్లాడుతున్నారు.

గిట్టుబాటు కాని పంటలు

ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావం వల్లన రైతులు అన్ని పంటల్లో నష్టం పొందారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో తెల్లబంగారంగా పేర్గాంచిన ప్రత్తిపంట రైతుల జీవి తాలతో చెలగాటమాడు తున్నది. దళారుల చేతుల్లో పత్తి వ్యాపారం కేంద్రీకరించబడి వుండటం వల్ల ప్రత్తి పంట బాగా పండినా, పండకపోయినా ముఖ్యంగా పేద, మధ్య తరగతి రైతులు నానా అవస్థలుపడుతున్నారు. చివరికి రైతుకి ఈ వంట జూదంలా తయారై ఆశనిరాశల మధ్య చిక్కిశల్యమై పోతున్నాడు. సిసిఐ లాంటి ప్రభుత్వ కొను గోలు సంస్థలు రైతుల పాలిట శాపాలుగా మారాయి. కంచికచర్ల మండలంలో ప్రత్తిపంట సర్వనాశనం కావటంతో పంటకు తగు నష్ట పరిహారం చెల్లించాలని మండలపరిధిలో సర్వసభ్య సమావేశం తీర్మానం చేయాల్సి వచ్చింది. మిర్చి పంట కూడా దాదాపుగా ఇదే విధంగా రైతుని పీల్చిపిప్పి చేస్తున్నది. మిర్చి రైతులు ఎక్కువభాగం వడ్డీ వ్యాపారుల, పురుగుమందు వ్యాపారుల విష కౌగిళ్ళలో నలిగిపోతున్నారు. సాగునీరు గ్యారంటీ లేనందున, చెరువులు, కుంటలు, వాగులపై ఆధారపడి సాగుచేస్తున్న వరి పంట కూడా రైతు కళ్ళ వెంట నీళ్ళు పెట్టిస్తున్నది.

జూదంలా మారిన పంటలతో విసిగిపోయిన రైతులను బడా వ్యాపార వర్గాలు సుబాబుల్, పామాయిల్‌లాంటి పంటలను సబ్సిడీల ఆశ చూపించి వేయిస్తున్నారు. పామాయిల్ రైతులు పంట దిగుబడి సరిగా రాక, గిట్టుబాటు ధర తగ్గిపోవటంతో క్రమంగా పామాయిల్ తోటలను నరికేస్తున్నారు. సుబాబుల్ పంటకు కూడా ఇదే పరిస్థితి వచ్చింది. కంచికచర్ల మరికొన్ని ప్రాంతాల్లో చాలా కాలంగా వేస్తున్న పొగాకు పంటకు సరైన గిట్టుబాటు ధరరాక ప్రతి సీజన్‌లో పొగాకు రైతాంగం ఆందోళనలు సాగిస్తూనే వున్నారు. పొగాకు బోర్డు పంట అధికంగా పండిందనే పేరుతో 'క్రాప్‌హాలిడే' ప్రకటించి రైతాంగాన్ని అసలు సమస్య నుండి ప్రక్కమార్గం పట్టించింది.

సమగ్ర సాగునీటి పథకాల రూపకల్పనలో నిర్లక్ష్యం

ప.కృష్ణాకు సాగర్ ఎడమకాలువ నుంచి సాగు నీరు అందించే పథకం ఉన్నప్పటికీ ఆచరణలో సాగర్ ఎడమకాలువ నల్గొండ, ఖమ్మంజిల్లాలు దాటి కృష్ణాజిల్లాలోకి వచ్చేటప్పటికీ ప.కృష్ణాలోని భూములు కాలువ చివర భూములుగా మారి పోయాయి. నీటి నియంత్రణ, యాజమాన్యంపై ఇరిగేషన్ శాఖకు సరైన పట్టులేనందువల్ల నీటి రాజకీయాలు పై చేయి సాధించి ప.కృష్ణాకు సాగర్ జలాలు మేకపోతు మెడ క్రింద స్తన్యాలుగా మారిపోయాయి. చంద్రబాబు ప్రభుత్వం నీటి సంఘాలను ప్రవేశపెట్టి నీటిని కూడా ప్రైవేటీకరణ చేసే దానిలో భాగంగా ఎన్ఎస్పి టేకులపల్లి సర్కిల్‌ను, జగ్గయ్యపేట డివిజన్‌ను మూసివేయ టానికి రంగం సిద్ధం చేసింది. సాగర్ ఎడమకాల్వ క్రింద వున్న దామలూరు, శనగపాడు, కంచెల, ఏటూరు, చెవుటూరు, మూలపాడు, ఇబ్రహీం పట్నం, వేంపాడు, బాపులపాడు మేజర్లకు వాటి క్రింద వున్న బ్రాంచి కాల్వలకు నీరు సరిగా చాలినంత అందకపోవటంతో సకాలంలో నీటిని విడుదల చేయకపోవటం వలన ప.కృష్ణాలోని భూములకు గ్యారంటీ సాగునీరు లభించ నందువల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు.

నందిగామ మండలంలో కొన్ని గ్రామాలకు మునేటి కాల్వకు (పోలంపల్లి ప్రాజెక్టు) పాడిగింపు కాల్వ ద్వారా సాగునీరు అందక రైతాంగం పంటల నష్టాలను పొందుతున్నారు. ప.కృష్ణాలో చెరువులపై ఆధారపడి పంటలు పండిస్తున్నా, చెరువుల్లో నీరులేక, వాటికి పూడికలు తీయించనందున ఎక్కువశాతం పంటలను నష్టపోతున్నారు. వీటిల్లో ముఖ్యమైనది గన్నవరం మండలంలో గల బ్రహ్మయ్యలింగం చెరువు. అలానే విజయవాడ థర్మల్ స్టేషన్ నుండి వచ్చే నీరు ఉపయోగించుకొని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, గన్నవరం, విజయవాడ రూరల్ ఉంగుటూరు, బాపులపాడు, ఆగిరిపల్లి మండలాల్లోని 64 గ్రామాల్లోని 56 వేల ఎకరాలకు సాగునీరిచ్చే 'తారక రామ ఎత్తిపోతల పథకం' ప్రపంచబ్యాంకు షరతుల గ్రహణంపట్టి ఆఫీసులకే పరిమితమైంది. అలాగే 1908లోనే ముక్త్యాలరాజా చేత ప్రజా ఉద్యమంగా సాగిన కృష్ణానదిపై పులిచింతల ప్రాజెక్టు ఈనాటికీ ఆఫీస్ ఫైళ్ళలో మూలుగు తున్నది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు అంచనాలు పెరిగినా ప్రయోజనం మాత్రం డెల్టా భూముల నీటిరక్షణకు గ్యారంటీ ప్రాజెక్టుగా కుదించారు.

కృష్ణానది, మునేరు, వైరాఏరు, కట్టలేరు పరీవాహక ప్రాంతంలో నందిగామ ప్రాంతంలోని భూములకు సాగునీరు-వీటిపై తగినన్ని ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ద్వారా ఈ ప్రాంతంలోని భూములను సస్యశ్యామలం చేయవచ్చు. వీటిపై ఇప్పటికే కొన్ని ఎత్తిపోతల పథకాలు ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో పనిచేయకపోవటం, రిపేర్లు చేయించకపోవటం, కొత్తపథకాలను ఆర్భాటంగా ప్రారంభించి సకాలంలో పూర్తిచేయకపోవటం ఇంకా అవసరమైన పథకాలపట్ల శ్రద్ధ చూపక పోవటం వలన చేజేతులా ప్రభుత్వ యంత్రాంగం, పాలకవర్గ పార్టీలు కలిసి కరువుని పెంచిపోషిస్తు న్నాయి. ప.కృష్ణాలో కరువుని పారద్రోలటానికి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్.రావు అనేక ముఖ్యమైన పథకాలు రూపొందించినప్పటికీ నాటి నుండి నేటి వరకు పాలకవర్గ పార్టీలు వాటిని అమలుపర చటంలో చిత్తశుద్ధిని ప్రదర్శించనందువల్లనే ప.కృష్ణా ప్రజలు కరువురక్కసి కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నారు. ఇన్నేళ్ళ తర్వాత పాలకవర్గ పార్టీల ఆచరణ చూస్తే డెల్టా ప్రాంతానికి కూలీలను చౌకగా సరఫరా చేసే కేంద్రాలుగా ప.కృష్ణాలోని ప్రాంతాలను ఒక పథకం ప్రకారం కరువు పీడిత ప్రాంతాలుగా వుంచుతున్నారనే అభిప్రాయం నానాటికీ ధృవపడుతున్నది.

తక్షణ, శాశ్వత కరువునివారణ చర్యల కోసం

దీర్ఘకాలంగా ప.కృష్ణాలోని ప్రజలు నానాటికీ వివిధ రూపాల్లో కరువుని భారంగా మోస్తున్నప్పటికీ ఈ పీడన నుండి ప్రజల్ని విముక్తి చేయటానికి పాలకవర్గాలు చిత్తశుద్ధితో కరువు నివారణ చర్యలు చేపట్టిన దాఖలాలు కన్పించటంలేదు. అంతేకాక తమ స్వార్థ ప్రయోజనాలు, అధికార కుమ్ములాటల్లో భాగంగా కూడా పైకి ఎన్ని పథకాలు ప్రకటించినప్పటికీ ఆచరణలో కరువు రాజకీయా లను నడుపుతూనే వున్నారు. కావున పాలకవర్గ పార్టీలచే సృష్టించబడిన కరువు నుండి విముక్తి కావడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. కరువు నివారణకు కంటితుడుపు చర్యలు కాకుండా తక్షణ, దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసి, వాటి అమలుకోసం, సాధన కోసం ఆందోళనా మార్గం చేపట్టడం కరువు పీడిత ప్రజల ముఖ్య కర్తవ్యం.

జూన్ 6వ తేదీన నందిగామలో కరువు సమస్యపై జిల్లాస్థాయి సదస్సును జరిపి కరువు సమస్యపట్ల, వ్యవసాయరంగాన్ని కబళిస్తున్న సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలు-పాలకవర్గ పార్టీల విధానాలపై సరైన అవగాహనను, కరువు నివారణకు సమగ్ర ప్రణాళికలను రూపొందించా లని జిల్లాసంఘం భావిస్తున్నది. కరువు సమస్యపట్ల వ్యవసాయరంగంపట్ల-ప్రజాతంత్ర దృక్పథాన్ని వివరించే మేధావులు, వివిధ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొనే ఈ సదస్సుని విజయవంతం చేయవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

(రైతుకూలీ సంఘం-కృష్ణాజిల్లాశాఖ, 15.5.2000న ప్రచురించిన కరపత్రం సంక్షిప్తం.)

కృష్ణానది వరద... (93వ పేజీ తరువాయి)

ఆఫీస్ ముట్టడి, ఘంటసాలలో చేనేత కార్మికుల ధర్నా మొదలైన ఆందోళనలు మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

వరదలో పూర్తిగా ధ్వంసం అయిన ఇంటికి రూ.1500లు డబ్బు, 20 కేజీల బియ్యం, 5లీటర్ల కిరోసిన్ ప్రకటించి - ఇదే పునరావాస సహాయం అంటే - సహాయం చేయటంలో ప్రభుత్వం యొక్క నీతి ఏమిటి? చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం ఎకరానికి 350, 400, 900 రూ.ల సహాయం ప్రకటించటంలో నష్టపోయిన రైతును ఆదుకోవాలన్న చిత్తశుద్ధి ఆవగింజంతైనా ఉందా! చివరికి అసలైన బాధితులకు సహాయం అందిం చేటప్పుడు బిక్షగాడికి మెతుకులు విదిలించిన చందంగా తయారైంది. ఇంతాచేసి రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు కేటాయించే సహాయం మొత్తంలో 80శాతం ఖర్చు మంత్రుల, ఉన్నతాధికారుల, విమాన, కారు, జీప్‌ల ఖర్చు మిలటరీ, నేవీ, హెలి కాప్టర్ల అద్దెల క్రింద చెల్లించే ఖర్చుగానూ అవినీతి అధికార్లు, కాంట్రాక్టర్ల జేబుల్లోకే వెళ్తుంది. పాత లెక్కలన్నీ ఇవే చేదు నిజాలను వెల్లడిస్తున్నాయి.

తక్షణ, శాశ్వత నివారణ చర్యలకై పోరాటమార్గం చేపట్టాలి

ప్రకృతి తదితర బీభత్సాలు జరిగిన ప్రతి సందర్భంలో పాలకవర్గాల సహాయక చర్యలు మొక్కుబడి, కన్నీటి తుడుపు చర్యలుగానే మిగులుతూ వస్తున్నాయి. ఆయా సందర్భంలో బాధిత ప్రజలు చైతన్యయుతంగా పోరాటాలు సాగించిన ఫలితంగానే తక్షణ, దీర్ఘకాలిక సహాయక చర్యలను అమలు చేయించుకోగల్గారు. మన జిల్లాకి ఇతర అనేక అనుభవాలతోపాటు 1977 నవంబర్ 19న దివి ఏరియాకు వచ్చిన పెను ఉప్పెన సందర్భంగా బాధిత ప్రజలను ఐక్యం చేసి సంఘటితంగా పోరాటం సాగించిన ఫలితంగా కొన్ని ముఖ్యమైన డిమాండ్లను సాధించుకోగల్గారు. ఆ తర్వాత 1990 మే 9వ తేదీన వచ్చిన పెను తుపాన్, 1994లో వచ్చిన తుపాన్ ఘటనల సందర్భంగా బాధిత ప్రజలు సాగించిన ఉత్తేజక రమైన ఉద్యమాల అనుభవాలు మనముందు న్నాయి. ఇప్పటి వరదలు కల్గించిన నష్టాలపై కూడా బాధిత ప్రజలు వెన్వెంటనే మిలిటెంట్ ఆందో ళనలు చేసిన ఫలితంగానే కొన్ని తక్షణ సహాయక చర్యలు పొందగల్గారు. తక్షణ సహాయక, పునరావాస చర్యలు పొందటంలో కూడా జరిగిన నష్టానికి తగిన విధంగా సహాయం పొందటం బాధితుల ప్రాథమిక హక్కుగా గుర్తించి వాటి సాధనకోసం పోరాట కార్యక్రమాన్ని రూపొందించు కోవటం, అలానే దీర్ఘకాలిక సహాయక, వరద నివారణ చర్యల సాధనకోసం కలిసి వచ్చే అన్ని శక్తులతో సంఘటిత పోరాటం సాధించటమే నేడు మనముందున్న ముఖ్య కర్తవ్యం.

(కృష్ణాజిల్లా రైతుకూలీ సంఘం 24.10.'98న ప్రచురించిన కరపత్రం సంక్షిప్తం.)

తుపానుబాధిత ప్రజలు పోరాటం మార్గం చేపట్టాలి!

ఉభయ గోదావరి జిల్లాల రైతు కూలీ సంఘం పిలుపు

ఉభయగోదావరిజిల్లాలు ఇంతకు ముందెన్నడూ ఎరగనంత తీవ్రంగా తుపాను, పెనుగాలి (హరికేన్), ఉప్పెన బీభత్సానికి గురైనాయి. పచ్చని కొబ్బరి చెట్లతో, పంటచేలతో కళకళలాడే కోనసీమ స్మశానంలా మారిపోయింది. ప్రకాశం, నెల్లూరు, కడపజిల్లాలలో ఇటీవల తుపాను సృష్టించిన బీభత్సం మరచిపోకముందే ఉభయగోదావరి జిల్లాలలో ఈ ఉపద్రవం ఎంతో దుఃఖాన్ని, బాధను కలిగిస్తున్నది. గోదావరి జిల్లాలకు జరిగిన నష్టం ఇప్పటికీ అంచనాలకి అందనదిగానే వుంది. ఇప్పటికి 2 వేల మంది మరణించారు. 2 లక్షలకి, పైననే ఇళ్లు నాశనం అయ్యాయి. వందలాది పశువులు చనిపోయాయి. లక్షల ఎకరాల వరి, చెరకు పంటలు నాశనం అయ్యాయి. వేలాది ఎకరాల కొబ్బరి తోటలు తలలు విరిగి నాశనం అయ్యాయి. ప్రాణనష్టంతో సముద్రాన్ని నమ్ముకొని జీవిస్తున్న మత్యకారులతోపాటు తీరప్రాంత గ్రామాలు గ్రామాలే తుడిచిపెట్టుకొనిపోయాయి. పడవలు, వలలు సర్వనాశనం అయ్యాయి. చేపల చెరువులు గట్లు తెగిపోయాయి. చేనేత కార్మికుల మగ్గాలు విరిగిపోయాయి. కమ్మరి, కుమ్మరి ఇతర చేతివృత్తుల ప్రజల జీవనాధారాలు నాశనం అయ్యాయి. కోళ్లఫారాలు కూలిపోయాయి. వ్యవసాయ కూలీలు, పేద రైతాంగం పనులు లేక, బతుకు లేక తీవ్రంగా నష్టపోయారు. జరిగిన నష్టం ఒక ఎత్తు అయితే రాబోయే కాలంలో జీవనాధారాలన్నీ కోల్పోయిన పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయన్నది నిస్సందేహం. పెద్దలు చెప్పినట్లు ధవళేశ్వరంలో కాటన్ ఆనకట్ట కట్టకి ముందు వచ్చిన డొక్కల కరువులాంటి పరిస్థితులు ఇంకో రూపంలో ఏర్పడతాయి.

ఇది కేవలం ప్రకృతి శాపమేనా?

ప్రకృతి విలయతాండవం చేసిందంటూ, మనం నిమిత్తమాత్రులమంటూ రాబందులతో పాటే హెలీకాప్టర్లలో తిరిగే నాయకులు అంటున్నారు. అక్టోబరు 30 నాటికే ఈ తుపాను పరిస్థితిని గమనించి వాతావరణ పరిశోధన కేంద్రం హెచ్చరించింది. చనిపోయిన వారు అందరూ ఇళ్ళల్లో నిద్రిస్తూ చెట్లుకూలి, సముద్రతీరంలో మామూలుగా నిద్రిస్తూనో, కోటిపల్లిరేవులో కూలికి వెళుతూనో మరణించినవారే. తుపాను వంటి ఉపద్రవాల కోసం హైద్రాబాద్‌లో ఉండే డిజాస్టర్ మేనేజిమెంటు వంటివి ఏర్పరచిన ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు? పత్రికలలో, రేడియోలలో తుపాను గురించిన హెచ్చరికలు మాత్రమే చేసారు. కోస్తా ప్రజలకి మామూలు వాన పడాలన్నా తుపానులు రావాల్సిన పరిస్థితి ఏర్పడినందున ప్రజలు రాబోయే పరిణామాలను ఎంత మాత్రం ఊహించలేరు. కానీ ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను గమనించే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఉండీ, పన్నుల వసూళ్ళకోసం ఇంటింటికీ తిరిగే అధికారులు, ప్రభుత్వం పరిస్థితిలో మార్పుకు అనుగుణంగా ప్రజల్ని సమీకరించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి? ఇప్పటికీ అంచనాలకి అందని నష్టం అని ప్రభుత్వమే అన్నదంటే ఇంతటస్థాయిలో ఉపద్రవం జరుగుతుందన్న స్పృహ ప్రభుత్వానికి లేకుండా అయినా పోయి ఉండాలి లేదా జరిగే నష్టం ఆపలేం కనుక జరగాల్సింది జరిగాక దీన్ని తమ రాజకీయ స్వప్రయోజనాలకి అనుగుణంగా ఎలా వినియోగించుకోవాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉండి ఉండాలి. హైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబుగారి పనితీరు ఈ ఉపద్రవాన్ని వినియోగించుకొని తన అధికారాన్ని, నాయకత్వాన్ని సుస్థిరపరచుకొనే రాజకీయ ఉద్దేశ్యం తప్ప ప్రజలకి తక్షణ, శాశ్వత పునరావాస చర్యలపట్ల బాధ్యత వహించడంలేదని తేలుతోంది. ఉదాహరణకి పూర్తిగా పడిపోయిన ఇంటికి ప్రభుత్వం 650 రూ॥ నష్టపరిహారం ప్రకటించింది. 650 రూ॥లతో ఏం వస్తుందో ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ముఖ్యమంత్రి కోరికపై ప్రధానమంత్రి జాతీయ విపత్తుగా మారిస్తే మాత్రం జరిగేదేమిటి? ఒక్క భీమవరం నుంచే కేవలం సముద్ర ఉత్పత్తుల ద్వారా రోజుకి 8 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం రెండు జిల్లాలలో వేల కోట్ల రూపాయల నష్టం కనపడుతుంటే ప్రధానమంత్రి ప్రకటిస్తున్న రూ.50 కోట్లు ఏ మూలకు? గత అనుభవాలబట్టి దీనిలో ప్రజలకు చేరేది ఎంతో ఉన్నతాధికారులు, మంత్రులుకి చేరేది ఎంతో తెలుసు. గతంలో తుపాను అత్యవసర పునర్నిర్మాణ పథకం (సి.ఇ.ఆర్.పి) పేరుతో కాలవల మరమ్మత్తుకి ఉభయగోదావరి జిల్లా డెల్టాల ఆధునీకరణ పథకం ఎలా కాంట్రాక్టర్ల, అవినీతి అధికారుల జేబులు నింపిందో చూశాం.

ఈ విధంగా మన కష్టాల చరిత్రలో ప్రభుత్వాలు ఇలాంటి ఉపద్రవాల సందర్భంగా తీసుకొనే తక్షణ సహాయ చర్యలలో ప్రజల కళ్ళనీళ్ళు తుడిచినట్లు నాటకం ఆడటం, దీర్ఘకాల సహాయక చర్యల పేరిట అవినీతిని అందలం ఎక్కించడం చూస్తున్నదే. తక్షణ సహాయ చర్యల పేరిట ఛోటా రాజకీయ నాయకుల జేబులు నిండితే దీర్ఘకాల చర్యల పేరిట బడా నాయకులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటారు. తుపానులో మరణించిన వారికి నష్టపరిహారం ఎంత ఇవ్వాలన్నది పునరావాసం ఏమిటన్నది చంద్రబాబు, దేవగౌడ చేతుల్లో లేదు. ప్రపంచ బ్యాంకు చేతుల్లో ఉంది. ప్రపంచబ్యాంకు, సామ్రాజ్యవాదులు నూతన ఆర్థిక విధానం పేరుతో ప్రభుత్వాలచేత, సాంఘిక సంక్షేమ చర్యలకి, ప్రకృతి వైపరీత్యాలకి పెట్టే ఖర్చును కోత పెట్టమంటున్నారు. కనకనే ఎక్కువ ఆర్భాటంతో ప్రజల్ని బుజ్జగించడం, మోసగించడమే వీరి ముందున్న పని. ఇప్పటికే అందరూ ఆ పనిలో ఉన్నారని, మన గురించి వాళ్ళు ఆడబోయే నాటకాల్ని మనం చూస్తూ కూర్చోరాదని తెలియచేస్తున్నాం.

పునరావాసం బిచ్చం కాదు. ప్రజల హక్కు

ఈనాడు దెబ్బతిన్న బాధితులు-నిన్నటి వరకు దేశానికి అన్నం పెట్టిన రైతులు, సాహసంతో సముద్రంలోకి వెళ్ళి ప్రజలకి పౌష్టికాహారం అందించిన మత్యకారులు, ప్రజల బట్టకట్టుకొనేందుకు నేత నేసిన చేనేత కార్మికులు చివరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు పెంచుతున్న పన్నులకు నడుములు విరుగుతున్నా పన్నులు కడుతున్న జనం వీరు. దెబ్బతిన్న, మోడైన వీరి జీవితాలు తిరిగి కోలుకొనే వరకూ ప్రభుత్వం బాధ్యత వహించి తీరాలి. కోనసీమ కళకళలాడే వరకూ, డెల్టా, మెట్ట ప్రాంతాల ప్రజల జీవితాలు నిలదొక్కుకొనేంత వరకూ ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రభుత్వం తన బాధ్యత నుంచి ఎక్కడ తప్పించుకొని పోయినా వెంటపడే విధంగా ప్రజలు తక్షణ, దీర్ఘకాలిక సహాయ చర్యల కోసం సంఘటితంగా నిలవాలి.

(రైతుకూలీ సంఘం ఉభయగోదావరిజిల్లా కమిటీలు 10.11.'96న వేసిన కరపత్రం సంక్షిప్తం.)

కృష్ణానది వరద నివారణలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఖండించండి!

కృష్ణాజిల్లా రైతుకూలీ సంఘం పిలుపు

ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాలతో, ఇతర జిల్లాలతో పాటుగా కృష్ణాజిల్లా భారీ నష్టాలకు గురైంది. దీని నుండి బయట పడుతున్నామన్న తరుణంలో కృష్ణానదికి ఉధృతం గా వరద రావటంతో నదీతీర జిల్లాల ప్రజలు ప్రాణాలరచేత పెట్టుకుని గడపాల్సి వచ్చింది. వరద ఉధృతికి కరకట్టలు ఏ క్షణాన్నైనా తెగే ప్రమాదం ఏర్పడటంతో, ప్రజలు గట్లు వేసుకుని రాత్రిం బవళ్లు కాపలా కాసుకుని పెద్ద ప్రమాదం నుండి బయటపడగల్గారు. అయినా కట్టల లోపలి లంక గ్రామాలనూ, పంటలనూ కాపాడుకోలేక ప్రాణాల రచేత పట్టుకొని బయటపడ్డారు.

ప్రజల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వం

ప్రభుత్వం ప్రకృతిపై నెపంవేసి తన బాధ్యత నుండి తప్పించుకో ప్రయత్నిస్తున్నది. వరదల వంటి విపత్కర పరిస్థితి ఏర్పడకుండా నివారణా, ముందు జాగ్రత్త చర్యలు ముఖ్యస్థానం వహిస్తాయి. వాస్తవాలను గమనిస్తే ప్రభుత్వం ఈ విషయంలో నేరస్త నిర్లక్ష్యాన్ని చూసి ప్రజల జీవితాలతో చెలగాటమాడిందని స్పష్టమౌతుంది. సాగునీటి సరఫరా, విద్యుదుత్పత్తి, వరదల నివారణ లక్ష్యా లతో బహుళార్థసాధక ప్రాజెక్టులుగా నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల మొదలగు ప్రాజెక్టులను రాష్ట్రంలో నిర్మించారు. ఎగువన మరికొన్ని ప్రాజెక్టు లను కూడా నిర్మించారు. అయినా వరదలు వచ్చేటప్పటికీ ఈ ప్రాజెక్టులన్నీ నిరుపయోగమ వటానికి కారణమేమిటి? 1964లో రికార్డు స్థాయిలో 16 లక్షల క్యూసెక్కుల నీరు (నాగార్జున సాగర్ వద్ద) ప్రవహించింది. ఇంత భారీవరదను తట్టుకునే విధంగానే, ప్రాజెక్టులను, కరకట్టలను నిర్మించారు. ఈసారి సాగర్‌వద్ద దీనిలో సగం మాత్రమే (8 లక్షల క్యూసెక్కులు) వరద వచ్చినా నాలుగు జిల్లాల ప్రజలు ప్రాణాలరచేత పట్టుకుని బ్రతకాల్సి వచ్చింది. వరదరావటానికి ముందే ప్రాజెక్టులన్నింటినీ గేట్లు మూసి పూర్తిస్థాయిలో నింపివేశారు. వరద నీరువస్తే ఏం చెయ్యాలన్న ఆలోచన రాలేదు. ఫ్లడ్‌గేట్లు పెట్టింది వరదనీరు నింపటానికేనన్న విషయాన్నే అందరూ మరిచిపోయారు. సెంట్రలు వాటర్ కమీషన్ నుండి వరద రిపోర్టులు అందినా వివిధ ప్రాజెక్టుల మధ్య సమన్వయం లేకుండా పోవటంతో ఎవరికివారు గేట్లు ఎత్తివేసి వరదనీటినీ, నిల్వవుంచిన నీటిని క్రిందికి వదలివేయటంతో రికార్డుస్థాయి వరద కానప్పటికీ, తీవ్ర ప్రమాదాన్ని తెచ్చి పెట్టింది. దీనికితోడు కరకట్టల మరమత్తులు చేపట్టక పోవటంతో పరిస్థితి మరింత తీవ్రమయింది.

ఈ వాస్తవాలు గ్రహించకుండా ప్రజలదృష్టి మళ్లించడానికి ఊహించని వరదగా ప్రభుత్వం దీన్ని చిత్రిస్తున్నది. శ్రీశైలం వద్ద రిటైనింగ్ వాల్ కూలిపోవటాన్ని వివాదంగా మార్చి అనంత చర్చ సాగిస్తున్నది. నిజమేమిటంటే ఆరులక్షల క్యూసెక్కుల వరదనీరు మాత్రమే వదలడానికి 14 లక్షల క్యూసెక్కుల వరదనీరు వదలగల గేట్లను అన్నింటినీ తెరిచారు. ఈ భారీ ప్రవాహానికి అది కూలిపోయింది. ఇంతకంటే ముఖ్యమైనది ఆ గోడ కూలిపోకపోయినా నీరు పైనుండి పొంగివచ్చి విద్యుత్తు ప్లాంటు మునిగిపోయివుండేది. పాలకుల నిర్లక్ష్యం, యంత్రాంగపు సమన్వయ కొరత, ప్రజలను కాపాడాలన్న రాజకీయ కృతనిశ్చయ లోపం వెరసి ప్రజలను బలిగొన్నాయి.

కరకట్టలను కాపాడుకున్న ప్రజలు

కరకట్టలకు మరామత్తులు చేయకుండా దశాబ్దాల తరబడీ పాలకుల నిర్లక్ష్య వైఖరి ఫలితంగా వరదనష్టం తీవ్రస్థాయిలో జరిగింది. అన్ని గ్రామాల ప్రజలు సమైక్యంగా ఉద్యమంలా కదలి కాపాడు కొన్నందువల్లనే అనేక గ్రామాలను రక్షించగల్గారు. నాగాయలంక, అవనిగడ్డ, విశ్వనాధపల్లి, పెదకళ్లే పల్లి, నడకుదురు, వెలివోలు, పాపనాశనం, లంకపల్లి, తోట్లవల్లూరు, యాదర, ఓడపాలెం దగ్గర బలహీనంగా వున్న కరకట్టలను కాపాడుకోవటంలో ప్రజలు అధికారుల కోసం ఎదురుచూడకుండా తాముగా కదిలి గ్రామాలను కాపాడుకున్నారు. పులిగడ్డ అక్విడెక్టుపై ఐదారడుగుల నీరు రోజుల తరబడి ప్రవహించి, దివిసీమకు బయట ప్రపంచానికి సంబంధాలు లేకుండా చేసింది.

భారీ నష్టానికి గురైన లంక గ్రామాలు

లంకల గ్రామాలన్నీ దాదాపు మునిగిపోయి ప్రాణనష్టం మినహా మిగతా అన్నివిధాలా భారీ నష్టానికి గురయ్యాయి. వీటిలో తోట్లవల్లూరు మండలం, అవనిగడ్డ మండలం, నాగాయలంక మండలాల్లోని లంక గ్రామాల్లో కొందరు ప్రజలు వరదనుండి బయటపడలేక జీవన్మరణ పోరాటం చేయాల్సి వచ్చింది. లంకగ్రామాల్లో ఇళ్లు, ఇతర ఆస్తుల నష్టంకంటే వరిపంట, పసుపు, చెరకు, అరటి, ఉల్లి, కంద, మిర్చిలాంటి చేతికందిన పంటలు, కూరగాయల తోటలు పూర్తిగా నాశనం అయ్యాయి. కొన్ని వందల ఎకరాల భూములు ఇసుకమేటవేశాయి. కొన్నిచోట్ల వరదలో పశువులు చనిపోవటం, పశుగ్రాసం కొట్టుకుపోవటంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి రైతాంగం దిక్కుతోచని స్థితిలోకి నెట్టబడ్డారు.

అనావృష్టి, అతివృష్టి, వరదల్లో పశ్చిమ కృష్ణా

ఎంతోకాలంగా కరువు పీడిత ప్రాంతంగా కొట్టుమిట్టాడుతున్న పశ్చిమ కృష్ణాలోనిప్రాంతానికి ఇప్పుడు భారీ వర్షాలతో మెట్టపంటలు ముంపుకి గురికావడానికి తోడు గోరుచుట్టుపై రోకటిపోటు లాగా కృష్ణానది వరదముంపు పరిణమించింది. ఇబ్రహీంపట్నం మండలం, కంచికచర్ల మండలం, చందర్లపాడు మండలం, జగ్గయ్యపేట మండలా ల్లోని అనేక గ్రామాలు, రావిరాల వరదముంపుకు పూర్తిగా మునిగిపోయి తీవ్రనష్టాలను పొందాయి. ఎక్కువభాగం ఇళ్లు ధ్వంసం కావటంతోపాటు, ప్రత్తి, మిర్చి, పొగాకు లాంటి వాణిజ్య పంటలను పూర్తిగా నష్టపోయారు. వరద తీవ్రతకు పశువులను పెద్దసంఖ్యలో కోల్పోయారు. బ్రతికిన పశువులకు పశుగ్రాసం లేక కబేళాలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అసలే కరువుకాటకాలతో పనులు లేక పస్తులు పడుతున్న వ్యవసాయ కూలీల పరిస్థితిని ఈ వరదలు వచ్చి ఆకలితో అలమ టించే స్థితికి చేర్చాయి. పంటల నష్టానికి గురైన పేద, మధ్యతరగతి రైతాంగం పరిస్థితి ముందు గొయ్యి వెనక నుయ్యిలా తయారైంది.

నగరానికీ తప్పనిముప్పు

విజయవాడ నగరంలోని రామలింగేశ్వర్ నగర్, విద్యాధరపురం, భవానీపురం, స్వర్గపురి, రణదివే నగర్ మొదలైన పేటలు కృష్ణానది వరదనీరు 2 అడుగుల నుండి 10 అడుగుల వరకు ప్రవహించి సుమారు 5వేల ఇళ్లను నీటముంచింది. 35 వేలమంది వరద బాధితులను సహాయక శిబిరా ల్లోకి తరలించాల్సి వచ్చింది. స్వర్గపురి వద్ద విద్యాధరపురం లాంచీల రేవు వరద కరకట్టలు తెగిపోయాయి. రామలింగేశ్వర్ నగర్ పూర్తిగా కరకట్టలోపల వుండటంతో భారీనష్టం చవి చూడాల్సి వచ్చింది. కరకట్టను నిర్మించకపోవటం, వున్న కరకట్ట బలహీనంగా వుండటంతో విజయవాడ నగరంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్రనష్టాన్ని పొందాల్సి వచ్చింది.

వరద బాధితులను బిచ్చగాళ్లుగా చూస్తున్న ప్రభుత్వ సహాయక చర్యల తీరు

వరదను నివారించటంలోను, వచ్చిన వరద నుండి ప్రజలను కాపాడటంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వం-బాధిత ప్రజలకు పునరావాస సౌకర్యాలు కల్పించటంలో పొందిన నష్టం నుండి బయటపడటానికి సహాయం అందివ్వటంలో బాధిత ప్రజలను భిక్షగాళ్లుగా చేసి అవమానించే చర్యలు చేపట్టింది. వరదల్లో కొంపాగోడు పోయి అనాధల్లా తయారైన ప్రజలకు కనీసం ఆకలి కూడా తీర్చలేకపోతే బాధిత ప్రజలు రాస్తారోకోలు, ధర్నాలు, యం.ఆర్.ఓ. ఆఫీసులను చుట్టు ముట్టడం లాంటి మిలిటెంట్ ఆందోళనలు చేపట్టాల్సి వచ్చింది. ఇబ్రహీంపట్నం గ్రామ వరద బాధితుల రాస్తారోకో, అన్నం కోసం కొటెకలపూడి గ్రామస్తులు కేతనకొండ వద్ద రాస్తారోకో, నాగాయ లంకలో బైఠాయింపు, అవనిగడ్డలో యం.ఆర్.ఓ.

(మిగతా 91వ పేజీలో)

డంకెల్ ప్రతిపాదనలను ఆమోదించిన భారత పాలకులకు వ్యతిరేకంగా దేశభక్తియుత పోరాటాలకు సిద్ధంకండి!

ఈ దేశానికి "స్వాతంత్ర్యం" తామే తెచ్చామనే ప్రచారం చేసుకుంటున్న కాంగీ పాలకులు సామ్రాజ్యవాదులకు ఈ దేశాన్ని తెగనమ్మే హక్కు కూడా మాకే ఉందని సిగ్గుమాలి ప్రకటించుకున్నా నిశ్చేష్టులమవ్వాల్సిందేమిలేదు. డంకెల్ ప్రతిపాదనల సారాన్ని ప్రజలకు తెలియకుండా దాచిపెట్టాలనే పాలకులు తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ అది విఫలమవటంతో ప్రజలు తీవ్ర నిరసన స్వరంతో ఆందోళనకు సిద్ధమయ్యారు. వలసపాలన పీడనలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన చరిత్ర మన భారత రైతాంగానికి ఉన్నది. 1857 ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామంలో రైతాంగం అత్యంత కీలకమయిన పాత్ర నిర్వహించింది. జాతీయోద్యమ కాలంలో పన్నుల నిరాకరణ ఉద్యమంలో రైతాంగం నిర్వహించిన ఆందోళన ఎంతో ఉత్తేజాన్నిస్తుంది. సామ్రాజ్యవాద పీడనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు మన్యంలో గిరిజనులను కూడగట్టి బ్రిటీష్‌వాడి గుండెల్లో రైళ్లను పరిగెట్టించాడు. 1940లోని బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, మహారాష్ట్రలోని వర్లీ ఆదివాసుల తిరుగుబాటు, కేరళలో వున్న ప్రవాయలార్‌లో రైతాంగ పోరాటాలు ముఖ్యమైనవి. రైతాంగ ఉద్యమాలన్నింటికి తలమానికమైన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో రైతాంగం నిర్వహించిన పాత్ర అద్వితీయమైనది. వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన మహత్తర చరిత్రగలిగిన రైతాంగం మన భారత రైతాంగం.

విజయనగరంజిల్లా రైతాంగ పరిస్థితి

సహజవనరులు పుష్కలంగా ఉన్న ఈ జిల్లాలో నాగావళి, సువర్ణముఖి, జంఝావతి, వేగావతి నదులు ప్రవహిస్తున్నాయి. ఈ జిల్లాల్లో సాగు పంటకు అనుకూలమైన భూమి 413 వేల హెక్టార్లు కాగా కేవలం 8% భూమి అంటే 34 వేల హెక్టార్ల భూమి మాత్రమే ప్రాజెక్టుల క్రింద సాగవుతున్నది. 26% భూమి అంటే 108 వేల హెక్టార్ల భూమి గొట్టపుబావులు, చెరువులు క్రింద సాగవుతున్నది. సాగుకు అనుకూలమైన 171 వేల హెక్టార్ల భూమికి నీటి వనరులు లేక రైతు ఆకాశంవైపు చూస్తు, ఋతుపవనాలపై ఆధారపడి మనుగడ సాగించాల్సి వస్తుంది. అనేక మండలాల్లో కనీసం నాట్లు కూడా పడని పరిస్థితి. త్రాగడానికి నీళ్లులేని దుస్థితిని ఇప్పటికే పేద రైతాంగం ఎదుర్కొంటున్నది. జిల్లాల్లో చుట్టిముట్టిన కరువువల్ల కనీస తిండి గింజలు లేక వ్యవసాయ పనులకోసం రైతుకూలీలు గోదావరిజిల్లాలలకు వలసవెళుతున్నారు. మరొక ప్రక్క కృష్ణా, గోదావరిజిల్లాల నుండి నూతన భూస్వామ్యవర్గం వందల ఎకరాలు భూములు కొని లక్షలాది రూ.ప్రభుత్వ బ్యాంకుల నుండి అప్పులు పొంది ఈ ప్రజల శ్రమతో వేలాది ఎకరాల్లో తోటలు పెంచుతు లక్షల లాభాన్ని ఆర్జించుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయరంగాల్లో వస్తున్న మార్పులు గ్రామీణ ప్రాంతాల్లోని దళితుల జీవితాలను మరింత సంక్షోభంలోకి నెట్టివేస్తుంది. అణచివేతను దోపిడీని వివక్షతను ప్రశ్నిస్తున్నందుకు భూస్వామ్య అగ్రకుల దురహంకారశక్తులు దళితులపై దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దురహంకారాలకు అండగానే రాజ్యం నిలబడుతుంది. జిల్లాలో విస్తృతసంఖ్యలో ఉన్న గిరిజనుల పరిస్థితి ఇంత వరకు చెప్పుకున్న రైతాంగ పరిస్థితికన్నా ఏమి భిన్నంగా లేకపోవటమే కాకుండా మరింత దయనీయంగా ఉంది. అడవంతా నాశనమవుతుందనే దుర్మార్గ ప్రచారంతో గిరిజనుడి జన్మహక్కు



అంకుల్ శ్యాం అల్పాహారం

"గదిలో తోకచుక్క

అయిన పోడు హక్కును నిషేధించారు. అడవి దొంగలైన కలప స్మగ్లర్లు, బడా కాంట్రాక్టర్లు, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులంతా కుమ్మక్కై సం.నికి కోట్లాది రూపాయల కలపను స్వాహా చేస్తూ పాట్టకూటి కోసం అడవిని నరికే గిరిజనుడుని మాత్రం నేరస్తుడిగా చిత్రించి చేతికి బేడీలు వేసి నెలలు, సం.రాలుగా జైళ్ళల్లో నిర్బంధిస్తున్నారు. మరొక ప్రక్క సామాజిక వనాల పెంపుదల పేరుతో తిండిగింజలు పంట భూముల్లో ఎందుకూ పనికిరాని (నిత్యజీవితావసరాలకు) సుబాబుల్, నీలగిరి మొక్కలు, పామోలిన్ తోటల పెంపకానికి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఈ చెట్లు ఇక్కడ భూగర్భ జలవనరులను తీవ్రంగా హరించి వేస్తున్నా సామ్రాజ్యవాదుల సేవలో నిండా మునిగి అదే అత్యంత ప్రధానంగా ఎంచుకున్న పాలకులను మనం సహించాలా!

ప్రజలారా, ప్రజాతంత్రవాదులారా

ఈనాటి రైతాంగం ఆరుగాలం కష్టపడినా కరువుతోనో, వరదలతోనో నిత్యం ఘర్షణపడుతున్నారు. వ్యవసాయాన్ని ఒక గణనీయమైన అభివృద్ధికి అందుకోనివ్వకుండా రైతులను స్వయంపోషకం కానివ్వకుండా చేసింది ఈ దళారీ పాలకవర్గాలే. వ్యవసాయరంగం ఈ సంక్షోభం అన్నిరంగాలపై ఉండటం వలనే అధిక ధరలు, ఆకలిచావులు, నిరుద్యోగం రోజురోజుకు పెరిగి పోతున్నాయి. సంపన్న దేశాల ప్రజలు రోజుకు 4 వేల క్యాలరీల ఆహారం తీసుకుంటే మన దేశంలో 900 క్యాలరీలు కూడా తీసుకోలేని దుస్థితిలో ఉన్నాం. 50% ప్రజలకు ఇది కూడా అందటం లేదంటే ప్రజల ఆకలిమంటలు ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నాయో అర్థమౌతుంది. ఈ ఆకలిమంటల నుండి రైతాంగ పోరాటాలు ఉవ్వెత్తున ప్రజ్వరిల్లుతున్నాయి. వీటిని అణచడానికి పాలకవర్గాలు ఒక చేత్తో సంస్కరణలు మరొక చేత్తో నిర్బంధాన్ని ఏకకాలంలో ప్రయోగిస్తోంది. ఈ జిల్లాలో సాగిన శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం తెలంగాణాలో సాగుతున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు దీన్ని స్పష్టపరుస్తున్నాయి.

డంకెల్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా దేశభక్తియుత ప్రజాతంత్ర రైతాంగ ఉద్యమాన్ని నిర్మించండి

డంకెల్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా విశాల రైతాంగ ఐక్యతను సాధించేందుకు 9 విప్లవ రైతు సంఘాలు కలిపి డంకెల్ వ్యతిరేక సామ్రాజ్యవాద వ్యతిరేక, దేశభక్తియుత రైతాంగ సంఘర్షణ సమితి అనే వేదికను ఏర్పరిచాయి. ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం దీనిలో భాగస్వామ్యమే. ఈ వేదిక పిలుపులో భాగంగానే వందలాది స్త్రీ, పురుషులలో దేశభక్తియుత రైతాంగ వాలంటీర్స్ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందిగా సంఘర్షణ సమితి పిలుపునిచ్చింది.

గతంలో వలస పాలకులు ఆధిపత్యానికి, బలవంతపు లెవీలకు వ్యతిరేకంగా ఈ జిల్లా గిరిజన రైతాంగం వీరోచితంగా పోరాడిన సాంప్రదాయాలున్నాయి. ఎందరో అమరవీరుల రక్తంతో ఎరుపెక్కిన ఈ గడ్డ మీద ఆ మృతవీరుల వారసత్వాన్ని నందుకొనే మన జీవించే హక్కుపై దెబ్బకోరుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, డంకెల్ వ్యతిరేక పోరాటాలకు ముందుకు రావాల్సిందిగా ప్రజలకు, ప్రజాతంత్రవాదులకు, యువతీ, యువకులకు, మేధావులకు, దేశభక్తులకు సంఘర్షణ సమితి పిలుపునిస్తుంది.

డంకెల్ వ్యతిరేక సామ్రాజ్యవాద వ్యతిరేక,
దేశభక్తియుత రైతాంగ సంఘర్షణ సమితి
విజయనగరంజిల్లా, 11.3.94

భారత ప్రధానమంత్రికి...

(96వ పేజీ తరువాయి)

15. భూమి విత్తనాలు, వ్యవసాయంపైన హక్కు ప్రజలకే వుండాలి. ఈ హక్కు వేరెవరికీ అప్పగించరాదు.
16. ఉపాధి హక్కును నిరాకరించే లే-ఆఫ్‌లు, లాకౌట్లు, మూసివేతలు, రిట్రెంచ్‌మెంట్లు, ఎగ్జిట్‌పాలసీ, వలంటరీ రిటైర్‌మెంట్ పథకాలు మొదలైన చర్యలన్నింటినీ ఆపివేయాలి. మూసివేసిన పరిశ్రమలన్నింటినీ తెరిపించాలి.
17. ప్రజాపంపిణీ వ్యవస్థను ఎత్తివేసే పథకాన్ని విడనాడాలి.
18. పనిహక్కును గ్యారంటీ చేయాలి.
19. పెద్ద, పెద్ద డ్యాముల స్థానంలో బ్యారేజీలు, చెక్‌డాములు, చిన్న చిన్న నీటిపారుదల ప్రాజెక్టులు, వాటర్ షెడ్ పథకాలని నిర్మించి వాటి నిర్వహణ, నియంత్రణలని ప్రజలకే అప్పగించాలి.
20. ఆదివాసులను నిర్వాసితులనుగావించి, పర్యావరణ వినాశనానికి దారి తీసేటటు వంటి అటవీ, భూ, జలవనరుల వాణిజ్య వినియోగాన్ని నిలిపివేయాలి.
21. టాడా వంటి నిరంకుశ, నిర్బంధ చట్టాలను రద్దుచేయాలి. రైతాంగ వుద్యమ ప్రాంతాల నుండి కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలన్నింటినీ ఉపసంహరించాలి. బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలను ఆపాలి.
22. రాజకీయ ఖైదీలందరినీ బేషరతుగా, విడుదలచేసి పోలీసు కేసులన్నింటినీ ఉప సంహరించుకోవాలి.

వరుస నెం సంతకం గ్రామం మండలం జిల్లా

(1994 జనవరిలో దేశభక్తియుత రైతాంగ ప్రచార వాలంటీర్స్ (పిపిపివి) చేపట్టిన కార్యక్రమంగా రైతాంగంవద్ద సంతకాలు సేకరించిన "ప్రధానమంత్రికి బహిరంగ లేఖ" నమూనా)

ఊరు మనదిరో

ఊరు మనదిరో ఈ వాడ మనదిరా	-	పల్లె మనదిరో ప్రతి పనికి మనమురా
నుత్తె మనది-కత్తి మనది	-	పలుగు మనది-పార మనది
బండి మనదిరొ బండెడ్లు మనయిరా	-	దొర ఎందుకురో దొరతనమెందుకురా ॥ఊరు॥
అరక బట్టె మనం	-	సెలక దున్నే మనం
ఈ కంచెకాడ మనం	-	ఆ మంచెకాడ మనం
ఈ పాడికాడ మనం	-	ఆ పశులకాడ మనం
దొడ్డకాడ మనమే	-	గడ్డాముకాడ మనమే
దొర ఏందిరో	-	దొర జలుమేందిరా ॥ఊరు॥
మట్టికాడ మనం ఆ ఎట్టికాడ మనం	-	ఈ నాటుకాడ మనం ఆ మోటకాడ మనం
కోతకాడ మనమే వరిమోత మనమే	-	దోపిడేందిరో దొరపోకడేందిరో
నడుమ దోపిడేందిరో	-	దొర పోకడేందిరా ॥ఊరు॥
బందుకు పట్టేది మనం	-	బరువులు మోసేది మనం
పాకిరేవుకాడ మనం	-	పారెలు దింపేది మనం
పావుకాడ మనమే	-	పన్నాయికాడ మనమే
దొర ఎందుకురో	-	దొర పెత్తనమెందుకురా
నడుమ దొర ఎందుకురో	-	దొర పెత్తనమెందుకురా ॥ఊరు॥
గట్టుమీద దొరోడు పెట్టులెక్క నిలుసుండి	-	ఆలినుండి అవ్వదాక వాయినరస లేకుండా
తిట్టుడేందిరో దొరా కొట్టుడేందిరా మనల	-	తిట్టుడేందిరో దొరా కొట్టుడేందిరా ॥ఊరు॥
కూలినాలి పేదోల్లం	-	కల్సిమెల్సి యుండాలే
సంఘుపోల్ల జండకింద	-	సంఘుమొకటి బెట్టాలే
మనల దోచె ఈ దొరలను	-	మక్కె లిరగదన్నాలె ॥ఊరు॥

దేశభక్తియుత రైతాంగ ప్రచార వాలంటీర్స్ పంపిన

భారత ప్రధానమంత్రికి బహిరంగ లేఖ

బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై ఈ దేశ ప్రజలు మహత్తర పోరాటాలు సాగించారు. ఎనలేని త్యాగాలు చేశారు. కాంగ్రెసు, భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకత్వాన్ని చేజిక్కించుకొని సామ్రాజ్య వాదులతో కుమ్మక్కైంది. 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి స్వతంత్రం నాటకంతో బ్రిటీషు రాజకీయ అధికారం ప్రత్యక్షంగా తొలగినా, వారి పెట్టుబడులు తొలగలేదు. అనంతరం అమెరికా, రష్యా, యూరోపు, జపాను పెట్టుబడులు దేశాన్ని ఆక్రమించాయి. ప్రభుత్వం విదేశీ పెట్టుబడికి దాసోహమంది. భూస్వాములూ, దళారీ పెట్టుబడి దారులూ, అధికార యంత్రాంగమూ విదేశీ పెట్టుబడితో చేతులు కలిపారు. వారు నిర్ణయించిన ప్రణాళికను "అభివృద్ధి" అంటూ అమలుజరిపారు. ఈ విధంగా ఆగస్టు 15, 1947న జరిగింది ద్రోహం, కుట్ర తప్ప స్వాతంత్ర ప్రకటన ఎంత మాత్రం కాదు.

సామ్రాజ్యవాదులతో షరీకై, నలభై సంవత్సరా లకిపైగా-హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం, సాంకేతిక విప్లవం వగైరాల పేరిట దేశాన్ని ఈడ్చుకెళ్ళారు. ఈ అభివృద్ధి ఫలితం ఏమిటి?

విదేశీ కంపెనీలను సాకటానికి రైళ్ళు, టెలి ఫోన్లు, థర్మల్‌స్టేషన్లు, ఓడరేవులు, విమానా శ్రయాలు, రోడ్లు పెరిగాయి. విచ్చలవిడిగా గనులు తవ్వబడ్డాయి. విచక్షణారహితంగా ప్రాజెక్టులు కట్ట బడ్డాయి. ఒకవైపు విదేశీ కంపెనీలు పెరుగుతుంటే మరొకవైపు భూస్వాములు, దళారీ పెట్టుబడి దారులు కోటీశ్వరులైనారు. ప్రజలు గర్భదరిద్రులై నారు. పెట్టుబడి విదేశీ కంపెనీల లాభాలు, ఇతరత్రా రూపాలలో దేశం నుండి తరలిపోయి ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు, విదేశీ వాణిజ్యబ్యాంకులు పాత, కొత్త రుణాలతో దేశాన్ని కట్టివేశాయి. ఈ విదేశీ పెట్టుబడి సంస్థలు నయావలస దోపిడీ సాధనాలుగా పనిచేశాయి. ఇచ్చిన రుణాలకుగాను వాటికి ఎన్నో రెట్లు లాభం ముట్టగా, రుణాలు మాత్రం ఎనభై మిలియన్ డాలర్లు దాటింది.

ఈనాడు, సంక్షోభంలో కూరుకుపోతున్న సామ్రాజ్యవాదం బయటవడేందుకుగాను పేదదేశాలపైన వ్యవస్థాగత సర్దుబాట్ల కార్యక్రమం అనే ఆర్థిక దాడికి పూనుకొన్నారు. ద్రవ్య పెట్టు బడితో నియంత్రిస్తూ బయోటెక్నాలజీ వంటి హైటెక్నాలజీతో పేదదేశాల వనరులను కొల్లగొట్టజూస్తున్నది. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు ఈ ప్రయత్నాలను సమన్వయపరిచే సంస్థల య్యాయి. గాట్ తదనుగుణమైన వ్యాపార సూత్రా లను రాసి, అమలుపరిచే సంస్థగా వ్యవహరిస్తోంది. ద్రవ్యపెట్టుబడికి అడ్డంకులుండకూడదు. హైటెక్నా లజీకి పేటెంట్ల రక్షణ వుండాలి. వ్యవసాయంలోకి విదేశీ పెట్టుబడికి అడ్డుకులుండరాద"ని అంటున్న సర్దుబాట్ల కార్యక్రమం వెనుక బహుళజాతి కంపె నీలున్నాయి.

మీ ప్రభుత్వం, ఇలాంటి ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంకులనే రక్షకులంటూ కీర్తిస్తున్నారు. గద్దెనెక్కిన మరుక్షణం నుండి వీటి ఆదేశాల కనుగుణంగా నిర్ణయాలు, విధానాలని ప్రకటిస్తున్నారు. రూపాయిని మూడు రోజులలో విలువ తగ్గించి దిగజార్చారు. నూతన పారిశ్రామిక విధానంతో విదేశీ పెట్టుబడికి గేట్లు తెరిచారు. దిగుమతి సుంకాలను తెరిచి విదేశీ సరుకులను ఆహ్వానిం చారు. విదేశీ బ్యాంకులు, విదేశీ ద్రవ్యసంస్థలను బహిరంగంగా ప్రోత్సహించారు. పబ్లిక్‌రంగ పరిశ్రమల షేర్లను విదేశీ సంస్థలకు అప్పజెప్పారు. వ్యవసాయం, వ్యవసాయేతర కార్యకలాపాలలో, విదేశీ పెట్టుబడికి లెక్కలేని వసతులను కల్పిస్తు న్నారు. నూతన వ్యవసాయ విధానంతో విదేశీ వ్యవసాయ వ్యాపారాన్ని (అగ్రి బిజినెస్) నెత్తికెత్తు కున్నారు. బడ్జెటు, కరెన్సీ, రుణ విధానాలను ఐఎంఎఫ్ చెప్పుచేతలలో నిర్వహిస్తున్నారు. గ్రామ గ్రామాన వాడవాడలా ప్రపంచబ్యాంకు పథకాలు అమలుచేస్తున్నారు. మురుగుకాల్వల మరమ్మ త్తుకు సైతం ప్రపంచబ్యాంకు అప్పుల కొరకు ఎదురుచూసే దౌర్భాగ్య పరిస్థితి కల్పించారు. గోధుమలను అధిక ధరలకి దిగుమతి చేసు కొంటున్నారు. డంకెల్ డ్రాఫ్ట్ అంశాలను లోపాయికారీగా, సంతకాలకు ముందే అమలు చేసి సామ్రాజ్యవాదులను మెప్పించజూస్తున్నారు. బాబ్రీ మసీదు విధ్వంసం అనంతరం దేశమంతా మారణకాండ సాగుతున్న సమయంలో సైతం విదేశీ పెట్టుబడుల గురించే ఆందోళన పడ్డారు. ఈనాడు డంకెల్ ప్రతిపాదనలు బహిరంగంగా ఎన్నికల ప్రణాళికలలో సైతం సమర్థిస్తూ ముందుకొచ్చారు. దేశాన్ని నయావలస/వలసగా దిగజార్చే పునర్వలసీకరణ (రీకాలనైజేషన్) ప్రయత్నాలలో సామ్రాజ్యవాదులతో షరీకై మీ వర్గ స్వభావాన్ని నిరూపించుకుంటున్నారు. అయితే భారత ప్రజలమైన మేము వీటిని తీవ్రంగా నిరసిస్తున్నాము. డంకెల్ డ్రాఫ్టుపై సంతకం చేసే సాహసం చేయవద్దనీ దానిని పూర్తిగా తిరస్కరించమని డిమాండ్ చేస్తున్నాము.

ఐఎంఎఫ్ ప్రపంచబ్యాంకు జోక్యంతో, సామ్రాజ్యవాద ఆదేశాల మేరకి ఇప్పటికే వివిధ రూపాలలో సాగుతున్న డంకెల్ ప్రతిపాదనల అమలును ఆపివేయాలనీ, వివిధ రంగాలలో అందుకు ప్రకటించిన విధానాలను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాము.

దేశభక్తియుత భారత ప్రజలమైన మేము-భారత ప్రజల వర్తమానం, భవిష్యత్తులను పణంగాపెట్టే ప్రయత్నాలను ఎదిరించి, వమ్ము చేస్తామని ప్రకటిస్తున్నాము.

డిమాండ్లు

1. డంకెల్ డ్రాఫ్టుని పూర్తిగా తిరస్కరించాలి.
2. డంకెల్ డ్రాఫ్టుని అమలు జరిపేందుకు వుద్దేశించిన ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు షరతులను ఉపసంహరించాలి.
3. గాట్, ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకుల నుండి భారతదేశం వైదొలగాలి.
4. ఐఎంఎఫ్, ప్రవంచబ్యాంకు, తదితర సామ్రాజ్యవాద ద్రవ్యసంస్థలకి వడ్డీలు, అప్పుల వాయిదాల చెల్లింపులు నిలిపివేయాలి.
5. సామ్రాజ్యవాదుల నియంత్రణలోని పరిశ్రమలు, వ్యవసాయక్షేత్రాలు, పరిశోధనా సంస్థలు వ్యాపార కంపెనీలు, సేవా రంగాల లోని సంస్థలనూ, వాటి ఆస్తులనూ భారత ప్రజల ఆస్తిగా ప్రకటించాలి.
6. సామ్రాజ్యవాదులతో అన్నిరకాల అసమాన ఒప్పందాలు, అంగీకారాలను రద్దుచేయాలి.
7. దేశాన్ని తిరిగి వలసదేశంగా మార్చే ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక వాహకాలైన నూతన పారిశ్రామిక, ఆర్థిక విధానాలను, నూతన వాణిజ్య విధానం, విద్యావిధానం వగైరాలను వుపసంహరించాలి.
8. భారత వ్యవసాయాన్ని మరోసారి వలసగా మార్చేందుకు వుద్దేశించిన నూతన వ్యవ సాయ విధానాన్ని ఉపసంహరించాలి.
9. దున్నేవాడికే భూమి పంచాలి.
10. భూస్వాములు, ఇతర దోపిడీదారులను మినహాయించి రైతాంగానికి గ్రామీణ పేదలకు ఇచ్చిన ప్రభుత్వం, బ్యాంకు రుణా లను మాఫీ చేయాలి.
11. అడవిపైన, భూమిపైన ఆదివాసుల సాంప్ర దాయ హక్కులకు హామియివ్వాలి. స్వయం పాలన, జీవన విధానంపైన స్వయం నిర్ణయహక్కును గుర్తించాలి.
12. చేపలు, రొయ్యల పెంపకం, ఉప్పుతయారీ, తోటలు వగైరాల కొరకు బడా వ్యాపార సంస్థలు బహుళజాతి సంస్థలకు భూమి లీజుని రద్దు చేయాలి.
13. బహుళజాతి సంస్థల విత్తనాలు, వ్యవసాయ పరిశోధన సంస్థలనీ, వ్యవసాయ వ్యాపార సంస్థలనీ భారతదేశం నుండి గెంటివేయాలి.
14. మొక్కలు, ప్రాణికోటిపైన ప్రజల హక్కుల సంపూర్ణమైనదిగా, ఈ హక్కును వారి నుండి వేరు చేయలేనిదిగా ప్రకటించాలి.

(మిగతా 95వ పేజీలో)

పత్తిరైతుల ఆత్మహత్యలకు మూలం పాలకుల విధానాలే

రాష్ట్రంలో మళ్ళీ రైతాంగపు ఆత్మహత్యల వార్తల పరంపర మొదలైంది. పదేళ్ళ కిందట గుంటూరు, ప్రకాశంజిల్లాలలో పత్తిపండించిన రైతులు అదే పంటకు వాడే పురుగుమందులుతాగి చనిపోయిన హృదయ విదారక వార్తలు రాష్ట్రంలో కలవరాన్ని రేపాయి. ఇపుడు అదే దీనావస్థలో తెలంగాణాలోని వరంగల్, కరీంనగర్, రాయలసీమలోని అనంతపురం రైతాంగం విలవిలలాడుతున్నారు. డిసెంబరులో మొదలైన ఆత్మహత్యల సంఖ్య జనవరి మొదటివారానికి 25కి చేరింది. ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో పర్యటించి మృతుల కుటుంబాలకు లక్షరూ॥ నష్టపరిహారం, వారి పిల్లల చదువుకు ప్రభుత్వ బాధ్యత వంటి చర్యలు ప్రకటించాడు. ప్రభుత్వమే లద్దెపురుగు, తెల్లదోమల వంటి వాటి వల్ల పైరుకు కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు పురుగు మందులు చల్లిస్తుందని ప్రకటించాడు. శాస్త్రవేత్తల బృందాలను జిల్లాలకు పంపిస్తానన్నాడు.

కేంద్ర కాబినెట్‌లో రెండు దఫాలుగా ఆంధ్ర పత్తిరైతుల ఆత్మహత్యల గురించి చర్చ జరిగినట్లు చివరకు ప్రకృతి వైపరీత్యాల నిధి (తుపాను, కరువు, వరదలు, భూకంపాల వంటివి సంభవించినపుడు వుపయోగించేది) నుండి 50 కోట్ల రూ॥ ఇందు కోసం కేటాయి స్తున్నట్లు జనవరి 7న ప్రకటించారు.

ప్రకృతి వైపరీత్యమా? పాలకుల దోపిడి ఫలితమా?

10సం॥ల క్రితం ప్రకాశంజిల్లాలో పత్తిరైతుల ఆత్మహత్యలకు దారితీసిన పరిస్థితులపై విచారణ కమిటీ వేశారు. అప్పట్లో తెల్లదోమను, ఇతర చీడ పీడలను నివారించడం లేదా కంట్రోలు చేయడం రైతాంగానికి ఎదురైన ఒక సమస్య కాగా మరో ప్రధాన సమస్య పత్తిపంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేకపోవడం.

ఈ రెండు కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ పదేళ్ళ కాలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏమైనా శ్రద్ధ చూపించాయా అనేది కీలకమైన ప్రశ్న. రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో కాంగ్రెసు వున్నపుడు వైఫల్యాలకు నువ్వు కారణమంటే నువ్వని ఆరోపణలు చేసుకొని తప్పుకోజూసేవాళ్ళు. అయితే ఈ పదేళ్ళ కాలంలో రెండుసార్లు నేషనల్ ఫ్రంటు, యునైటెడ్ ఫ్రంట్‌లు కూడా అధికారంలో కొచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారం నెరుపుతున్నది ఒకరే. పదేళ్ళక్రితం పత్తిరైతుల ఆత్మహత్యల సందర్భంలోను, ఇపుడూ రాష్ట్రంలో అధికారంలో వున్నది తెలుగుదేశం పాలకులే.

పై రెండు కీలక సమస్యల నుండి దృష్టి మళ్ళించేందుకే ఈ ఆత్మహత్యలను ప్రకృతి వైపరీత్యాల్లో భాగం చేశారు. నిజానికి సమస్యల విశ్లేషణలోకెళ్తే ఇవి పాలకులనుసరిస్తున్న దోపిడీ విధానాలు చేస్తున్న హత్యలని తేటతెల్లమవుతుంది.

కారణం అప్పులు, మరి అప్పులకు కారణం?

పత్తిరైతుల ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నది అప్పులే. మరి అప్పులకు కారణం? ప్రత్తి సాగులో విత్తనాలు మొదలు, ఎరువులు, పురుగుమందు లన్నిటికి ధరలు పెరిగి ఎకరాకొక్కింటికి అయ్యే పెట్టుబడి పెరగడం.

నేడు పెరిగిన ఆధునిక విజ్ఞానం ప్రకారం ఏ వాతా వరణానికి తగినట్లుగానయినా విత్తనాలను రూపొందించవచ్చు. అంటే నీరు అందుబాటులో వుండే నేలలకు తగినట్లుగా ఒక రకాన్ని, అనావృష్టి వుండే ప్రాంతాలకు మరో రకాన్ని. అలాగే చీడపీడలను తట్టుకునే రకంగా కూడ విత్తనాలను రూపొందిన్తున్నారు. మనరాష్ట్రంలో వత్తి పండిస్తున్నదంతా ప్రధానంగా మెట్టప్రాంతాల్లోనే. మన వాతావరణం ఎదురయ్యే పురుగులు దృష్టిలో వుంచుకొని అందుకనువైన విత్తనరకాన్ని అభివృద్ధి చేయడానికి చేదు అనుభవం ఎదురైన ఈ పదేళ్ళు చాలవా? పైగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అమ్మిన విత్తనాలు అసలు మొలవనే లేదనే ఫిర్యాదు లొచ్చాయంటే ప్రభుత్వ యంత్రాంగపు చిత్తశుద్ధి గురించి వేరే చెప్పాలా? క్వింటాల్ పత్తి 2 వేలకు మించని రోజుల్లో పత్తి విత్తనాలు వేల రూ॥ పెట్టి రైతు కొంటున్నాడు. మార్కెట్లోకి వచ్చే విత్తనాలను పరీక్షించి అవి నాణ్యమైనవో కాదో నిర్ధారించి విడుదల చేసేందుకే ప్రభుత్వం వద్ద యంత్రాంగం (తగిన శాస్త్రవేత్తలు, పరిశోధనాశాలలు వగైరా)లేదు.

ఇక ఎరువులు, పురుగుమందుల విషయాలు చూస్తే-వీటి తయారీకి మన స్వంత వనరులపై ఆధారవడే పాలసీని రూపొందించడానికి పాలకులకు 50 ఏండ్లు చాలలేదు. ఇప్పటికీ ఎరువుల పరిశ్రమ అంతా ప్రధానంగా విదేశీ దిగుమతులపైనే ఆధారపడివుంది. పారిశ్రామిక వేత్తలు తమ పెట్టుబడులు ఇంతయినాయని లెక్కలు చూపిస్తే వాటి ఆధారంగా ఎరువుల ధరల నియంత్రణ పేరుతో సబ్సిడీకింద వేల కోట్ల రూ॥ ప్రతిసం॥వారికి చెల్లించి తన బాధ్యత తీరినట్లు కేంద్రం చేతులు దులుపుకొంటోంది. ఇక పురుగు మందుల విషయంలో కంపెనీల దోపిడీ ఎంత ఘోరమో చెప్పలేం. ఈ రంగంలో ప్రధాన కంపెనీలన్నీ విదేశీ మిలాఖత్ కంపెనీలే. ఇవి తయారుచేసే పురుగు మందుల్లో అత్యధిక శాతం విదేశాల్లో నిషేధించినవే. పైరుపై వచ్చే ముడత తెగులుకు ప్రాథమికంగావాడే, ఇండ్లలో చీమలను చంపడానికి కూడ వాడుకునేంత అలవాటుగా మారి ముడతమందుగా ప్రాచు ర్యంలోవున్న (BHC 10%) బి.హెచ్.సి. 10శాతం, డి.డి.టి. వంటివి నిషేధిత జాబితాలో వుంటే ఇక సింథటిక్ పైరిత్రాయిడ్‌ల వంటివి ఎంత ప్రమాదకరమో వేరుగా చెప్పాలా?

ఈ సం॥ మన మిర్చి విదేశీ మార్కెట్లో అమ్ముడుపోకపోవడానికి ప్రధాన కారణం "గుంటూరు మిర్చి అంటే ఆ కాయతోలుపై పురుగుమందు పొరలాగా ఏర్పడుతోందన్న అభిప్రాయం ఏర్పడడమే"నని కర్షక సదస్సుల్లో చెప్పిన చంద్రబాబు ఆచరణలో వంటలపై వచ్చే తెగుళ్ళకు, పురుగులనివారణకు ప్రత్యామ్నాయం చూపడంపై ఎంత శ్రద్ధ పెట్టాడు? ఈ అంశంలో ప్రభుత్వం వైపు నుండి ఒక్క అంగుళ మైనా ప్రయత్నం వుందా?

ఆంధ్ర రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాలలకు, పరిశోధన సంస్థలకు 30 లేదా 35కోట్ల రూ॥ సం॥నికి కేటాయించే రాష్ట్రప్రభుత్వానికిగానీ, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసిఎఆర్)కు సం॥కి వదులకోట్లలో విదుల్చుతున్న కేంద్రానికిగానీ అసలు వ్యవసాయ పరిశోధనల గురించి మాట్లాడే నైతిక హక్కేలేదు. పైగా కొత్తచీడపీడలను దేశంలోకి తెచ్చే విదేశీ విత్తనాలు, మొక్కలను క్వారంటైన్‌లో పెట్టి పరీక్షించే విధానాన్ని కూడ ఎత్తేసి చీడపీడల్ని దిగుమతి చేస్తున్నారు. తమ బాధ్యతలను తప్పుకోడానికి పంటలపై వచ్చే తెగుళ్ళ నివారణ మార్గాలు సూచించకపోవడం వ్యవసాయ అధికారుల వ్యక్తిగత వైఫల్యంగా చూపిస్తున్నారు.

చైనాలాంటి దేశాల్లో చీడపీడలకు కారణమైన పురుగులను తినేసే క్రిమి, కీటకాలను అభివృద్ధి చేసి పంటలను తెగుళ్ళ నుండి రక్షించుకుంటున్నారు. పర్యావరణానికి, మానవుల ఆరోగ్యాలకు ఇబ్బంది లేకుండా చేసుకున్నారు. విదేశీ, స్వదేశీ దోపిడీదార్లకు వూడిగం చేయడమే వృత్తిగా

పెట్టుకున్న పాలకులకు ఈ సస్య రక్షణ విధానాల అనుభవాలతో ఏం పని? అందుకే తమ, తమ వాటాలు కంపెనీల యాజమాన్యాల వద్ద పుచ్చుకుంటూ - తమ విదేశీ ప్రభువుల ఆదేశాల మేర పాలసీలు చేస్తూ ప్రైవేటు విదేశీ కంపెనీలను వేటకుక్కల్లా రైతాంగంపైకి వుసిగొల్పారు. చీడపీడలవల్ల సం॥కి దేశం మొత్తంమీద 6వేల నుండి 7వేల కోట్ల రూ॥ విలువైన పంట నష్టమవు తున్నా పాలకులకు పట్టలేదు.

రేడియోల్లో, టి.వి.ల్లో ప్రకటనలు, గ్రామాల్లో తమ ఏజంట్ల ద్వారా ప్రచారాలు సాగిస్తూ రైతాంగానికి తప్పుడుసమాచారం ఇస్తూ పురుగు మందుల మార్కెట్‌ను కంపెనీలు పెంచు కున్నాయి. పురుగును నివారించకుంటే రోజుల్లోనే పంట నాశనమవుతుంది. గనుక రైతాంగం ఆశ చంపుకోలేక వేల రూ॥ అప్పులు తెచ్చి అయినా పురుగుమందు కోసం వెచ్చిస్తున్నాడు. దేశంలో పత్తిపంట విస్తీర్ణంలో 5శాతం మాత్రమే వుండగా, పురుగుమందులను ఈ పంటపైనే దేశం మొత్తంలో వినియోగించే దాంట్లో 50శాతం వినియోగి స్తున్నారంటే రైతాంగం ఎంతటి ఒత్తిడికి, దోపిడీకి గురవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక నకిలీ పురుగుమందుల బెడద సరే సరి! దీని వాటా 25శాతం వుంటుందని లెక్కలు వేస్తున్నారు.

ఈ పరిస్థితులన్నీ కలిపే ఎకరాకయ్యే ఖర్చుల్ని పెంచేశాయి. పెట్టుబడులు 7వేల నుండి 12 వేలకు పెరిగాయని చంద్రబాబే ప్రకటించాడు. నిజానికి ఈ సం॥ ఖర్చులు 15వేల వరకు పెరిగాయని అంచనా. రైతాంగపు అప్పుల్ని పెంచి, ఆ ఊబిలో నుండి బయటపడలేని పరిస్థితిని కల్పించడంలో లోతుగా ఆలోచిస్తే పై విధానాలన్నీ కారణాలేనని స్పష్ట మవుతుంది.

అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి

అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి అన్న సామెత రైతాంగంలో ఎంతోకాలంగా ప్రచారంలో వున్నదే. రైతాంగం కొనాల్సిన వన్నీ కొరివిగా ఎలా తయారయ్యాయో పైన చూశాం. అంత పెట్టు బడితో పండించిన పంటను అమ్మాల్సి వచ్చేసరికి రైతాంగం మళ్ళీ తీవ్ర నిరాశనే ఎదుర్కోవాల్సి వస్తోంది.

అర్థశాస్త్ర పుస్తకాల్లో చదువుకునే 'డిమాండు', 'సప్లయి' తయారయ్యే పారిశ్రామిక సరుకులు-ముడి పదార్థాల ధరలకు మధ్య సంబంధాల గురించిన సూత్రాలేవీ ఇక్కడ పనిచేయవు. పంట ఎక్కువ వుందా, తక్కువ వుందా అన్న దానిపై ధరలు ఆధారపడవు-ఎక్కువ వున్నపుడు దోపిడీదారుడు రైతును ఎక్కువ బెదిరించి రేటును మరింత దిగకొయ్యడానికి తప్ప. ఇక ముడిసరుకు పారిశ్రామిక వస్తువుల ధరల విషయాలు చూద్దాం. 3 కిలోల పత్తినుండి 1 కిలో దూది, 2 కిలోల గింజ వస్తుంది. కిలో దూది నుండి సగటున 8 మీటర్ల గుడ్డ తయారవుతుంది. గుడ్డ మీటరుకు ప్రస్తుతమున్న ధరల్లో కనీసంగా 30రూ॥, విత్తనాలు కనీసం కిలో 10రూ॥ అనుకున్న (వీటి నుండి నూనె తీస్తారు), 3 కిలోల పత్తి నుండి 260 రూపాయల సరుకు వస్తోంది. అంటే కిలోకు 87రూ॥.ఖరీదైన బట్ట మీటరు 300 రూపాయలుపైగా కూడా వుంది. కాని రైతాంగానికిస్తున్న గరిష్ట ధర (పస్తుతం ప్రభుత్వం ప్రైవేటు వ్యాపారులకన్నా అదనంగా ఇస్తానంటున్నదే) కిలోకు 20 నుండి 22 రూపాయలు.

దేశంలో మొత్తం ప్రజలకు మనిషికి 2మీ॥ గుడ్డ కావాలని అంచనా వేసుకున్న 150లక్షల బేళ్ళు పత్తి కావాలి. అయితే ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న అంచనా కేవలం 120లక్షల బేళ్ళే. అవసరానికన్నా తక్కువ పండినా పంటకు ధరలేదు.

డంకెల్ ఒప్పందమూ, దాని పూర్వ విధానాల ఫలితమే

తీగలాగితే డొంకంత కదిలినట్లు పత్తిపంటకు ప్రస్తుతం దాపురించిన ఈ దుస్థితి చేనేత, టెక్స్‌టైల్ పరిశ్రమలపట్ల ప్రభుత్వాలనుసరిస్తున్న విధానాలతో ముడివడి వుంది. మన వత్తితో బట్టలు తయారుచేసే టెక్స్‌టైల్ పరిశ్రమను ప్రోత్సహించే బదులు సింథటిక్ నూలు, విస్కోస్ వంటి విదేశీ ఆధారిత కృత్రిమ రసాయనిక వుత్పత్తులకు ప్రభుత్వం సబ్సిడీలిచ్చి ప్రోత్సహిస్తోంది. ధీరుబాయి అంబానీలు, నస్లీవాడియాలు వేలకోట్ల రూ॥ ఆస్తులతో గుత్తాధిపతులుగా తయారైంది ఆ పాలసీలవల్లనే. నూతన ఆర్థిక విధానాలు, సరళీ కృత ఆర్థిక విధానాలు, డంకెల్ ఒప్పందం... వరుసగా వచ్చిన ఈ విధానాలలో కృత్రిమ నూలుకు వేలకోట్ల రూపాయల రాయితీలనిచ్చి ప్రోత్సహించారు. దీని ఫలితంగానే పత్తి ఆధారిత టెక్స్‌టైల్ పరిశ్రమ నానాటికీ దెబ్బతింటోంది.

కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిన నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ (ఎన్.టి.సి.), రాష్ట్రప్రభుత్వాల అధీనం లోని స్పిన్నింగు మిల్లులు నష్టాలదారిలో మూతకు సిద్ధంగా వున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో సహకార రంగంలో, ప్రభుత్వ అజమాయిషీలో వున్న స్పిన్నింగు మిల్లులన్నీ మూసివేతకుకాదు, అప్పులు తీర్చడానికి ఆస్తుల అమ్మకాలకు సిద్ధమవు తున్నాయి. ఎంతో చరిత్ర వున్న వరంగల్‌లోని అజాంజాహి మిల్లు (200 ఎకరాల విస్తీర్ణంలో నైజాం నవాబుల కాలంలో మొదలైనది)కు ఆల్విన్ కంపెనీకి పట్టిన గతే పట్టబోతోంది.

ఎన్.టి.సి. ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న 6 టెక్స్‌టైల్ మిల్లుల, 12 స్పిన్నింగుమిల్లులు ప్రైవేటీకరించడానికి అంటే ఆస్తుల అమ్మకానికి రంగం సిద్ధమైంది. డంకెల్ ఒప్పందంతో మన పారిశ్రామిక వుత్పత్తులకు విదేశాల్లో మార్కెట్ పెరిగి ఎగుమతులు పెరుగుతాయని పాలకులు చెప్పినవన్నీ గాలి కబుర్లేనని స్పష్టమవుతోంది. పత్తిని ఓపెన్ జనరల్ లైసెన్స్ లిస్టులో చేర్చి విదేశాలకు ఎగుమతికి స్వేచ్ఛగా అవకాశం కల్పిస్తే ధర పెరుగుతుందన్న డిమాండు కూడ సమస్యను పక్కదారి పట్టించేదే తప్ప వేరుకాదు. మన పంటలపై ఆధారపడిన దేశీయ వుత్పత్తులను రక్షించుకోవడం, నిలబెట్టు కోవడం అన్న కనీస జాతీయతా స్పృహ కూడ పాలకులకు లేని దుష్పలితమే ఇది.

ఆంధ్ర రాష్ట్రంలో నేడు మనం చూస్తున్నది రైతుల ఆత్మహత్యలు కావు. దోపిడీ పాలకులను సరిస్తున్న నికృష్ట పాలసీలు చేస్తున్న హత్యలు.

కన్నీటి తుడుపు చర్యలు కాదు...

ఎన్నికలు వచ్చాయి గనుక ఈ రైతులవి ఆత్మ హత్యలని గుర్తించారు. లేకుంటే వేరే కుటుంబ కారణాలవల్ల చేసుకున్నవిగా చిత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నించి వుండేదనడంలో సందేహం లేదు. అయితే 10ఏళ్ళ కిందట ప్రకాశంజిల్లాలో వచ్చిన వరిణామాల్లో రైతాంగానికి వూరట కల్పించేందుకు బర్రెలకోసం లోన్లు ఇచ్చి పాడి పరిశ్రమపై రైతులను ఆధారపడ మన్నారు. ఆ కొత్త అప్పులతోను, బాంకులిచ్చిన పాత వ్యవ సాయ రుణాలను దీర్ఘకాలిక అప్పులుగా మార్చడం తోను చేతులు దులుపుకున్నారు. పత్తిపంట సాగులో వాస్తవికంగా ఎదురవుతున్న సమస్యలను గాలికొదిలేశారు.

పాలకుల ఆలోచనల్లో ప్రస్తుతమున్నది కూడ ఇదే. చావుకు లక్ష రూ॥ ప్రకటించి చేతులు దులుపుకోవడం పాలకులకు నీళ్ళు తాగినంత సులువుగా తయారైంది. అనలు సమస్యకి అంతటితో ఫుల్‌స్టాప్ పెట్ట జూస్తున్నారు.

అందుకే విప్లవకర, ప్రజాస్వామిక, దేశభక్తశక్తులు సమస్య మూలాల్లోకెళ్ళి విశ్లేషించి పంటను రక్షించు కొనేందుకు- తద్వారా రైతాంగపు, కార్మికుల జీవనో పాధిని రక్షించుకునేందుకు తగినట్లుగా డిమాండ్లు రూపొందించి ఆందోళన కార్యక్రమం చేపట్టాలి. తక్షణ చర్యలతోపాటు దీర్ఘకాలిక చర్యలపై దృష్టి సారించాలి.

(రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం జనవరి 1998న ప్రచురించిన కరపత్రం)

రాయ్యల రైతాంగాన్ని పీల్చి పిప్పిచేస్తున్న ప్రభుత్వ విధానాలు

1980 దశాబ్దంలో ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్.లు విధించిన కఠిన షరతులకు తలవొగ్గి అమలు పరచిన విధానాలలో మత్స్యోవనరుల వినియోగం కూడా ఒకటి. ప్రారంభంలో సముద్ర జలాలలో చేపల వేటకు విదేశీ కంపెనీలకు అనుమతి నిచ్చారు. ట్రాలర్ల ద్వారా చేపల వేటను ప్రోత్సహించారు. విదేశీ మారక ద్రవ్య ఆర్జన కొరకు చేపల ఎగుమతిని పెంచారు. దీని దుష్పలితాలు అందరికీ తెలిసినవే. ట్రాలర్ల పోటీకి తట్టుకోలేక లక్షలాది మత్స్యకారులు ఉపాధి కోల్పోయారు. సముద్రపు అడుగు నుండి పిల్లా పీచుతో సహా చేపలుపట్టే ట్రాలర్లవేట వల్ల మత్స్యోవనరులు తరిగిపోయి సాంప్రదాయక చేపల వేట తగ్గిపోయింది. మత్స్యసంపద ఎగుమతితో సముద్ర తీర ప్రాంత ప్రజలకు కూడా చేపలు అందు బాటులో లేకుండా పోయాయి. ఈ దుష్పలితాలకు వ్యతిరేకంగా మత్స్యకారులు అనేక ఆందోళనలూ, పోరాటాలూ చేయవలసి వచ్చింది.

అయినా సామ్రాజ్యవాదుల దోపిడీ దాహం తీరలేదు. భారతదేశం ఆహార ధాన్యాలను వండించు కోవటంకంటే, సామ్రాజ్యవాద దేశాలనుండి దిగుమతి చేసుకోవటమే చౌకగా వుంటుందని వాదనను సృష్టించారు. దీనికను గుణంగా ఆహారపంటలకు బదులు, వాణిజ్య పంటలు పండించి వాటిని ఎగుమతి చేస్తే, ఆ డబ్బుతో ఆహారధాన్యాలు ఎగుమతి చేసుకున్నా ఇంకా మిగులు ఉంటుందని కాకి లెక్కలు చూపారు. సామ్రాజ్యవాదుల ఎంగిలి పలుకులను మహాప్రసాదంగా స్వీకరించే భారత పాలకులు దీనికి వంత పాడారు. ప్రపంచబ్యాంకు నిపుణుల బృందం దేశంలో పర్యటించి, మిగిలిన వాటితో పాటుగా చేవలు, రొయ్యల చెరువులుగా వినియోగించగల భూములను గుర్తించి, ఈ పథకాలకు "సహాయాన్ని" ప్రకటించింది. ఈ నేపథ్యంలో విస్తరించిందే సముద్ర తీర ప్రాంతాలలో రొయ్యలసాగు.

సమస్యల మయం

సామ్రాజ్యవాదుల ఆదేశాలతో భారత ప్రభుత్వం ప్రోత్సహించిన రొయ్యల సాగు బాగా విస్తరించింది. బడాబూర్జువాలతోసహా తరతమ స్థాయిల్లో ఈ రొయ్యల సాగును చేపట్టారు. ఉప్పెనలా వచ్చిన ఈ సాగువల్ల ఆహారధాన్యాలు పండే పంటపొలాలు, ఉప్పుసాగు చేసే భూములు రొయ్యల చెరువులుగా మారిపోయాయి. ఉప్పునీరు, మంచినీరు కలగలిపిన నీటిలో పెరిగిన రొయ్యల నాణ్యత అధికంగా ఉండటంతో, ఉప్పునీటిని చెరువుల్లోకి పంపుచేశారు. దీనితో కొన్ని గ్రామాల చుట్టూ రొయ్యల చెరువులే కావటంతో మంచినీటి వనరులన్నీ కలుషితమై అక్కడి ప్రజలకు త్రాగేందుకు మంచినీరు లేకుండా పోయింది. పశువులమేతకు చారెడు నేలకూడా మిగల కుండా పోయింది. సముద్రతీరపు అంచు వరకూ చెరువులు విస్తరించడం వల్ల మత్స్యకారులకు తాముండే గ్రామాల నుండి సముద్రంలోకి వెళ్లేందుకు దారిలేకుండా పోయింది. పట్టితెచ్చిన చేపలను గ్రేడింగు చేసేందుకు నేలకూడా కరువయింది. చెరువులలోకి నీరు పంపు చేసేందుకు బడా కంపెనీలు సముద్రంలో జెట్టీలను కట్టడం వల్ల వేటగాళ్ల వలలు తెగిపోవటం, తీరంలో చేపలు పడకపోవటంతో మత్స్యకారుల జీవనం ప్రశ్నార్థకమయింది. పెరిగిపోతున్న కాలుష్యం వల్ల అదనపు వ్యాధులు ప్రవేశించాయి. (వివరాలకు చూడండి. భారత మత్స్యకారులను కన్నీటి కెరటాల కెరజేసిన నీలివిప్లవం.)

సుప్రీమ్‌కోర్టు జోక్యం

పై సమస్యలను దృష్టికి తెస్తూ, తీర ప్రాంతంలోని కోట్లాది ప్రజల భద్రతకు ముప్పువాటిల్లిన రీత్యా జోక్యం చేసుకోవాలని కోరుతూ కొన్ని పర్యావరణ రక్షణ సంస్థలు, వ్యక్తులు సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం వేశారు. రొయ్యల చెరువుల వల్ల వస్తున్న సమస్యలూ, పర్యవసానాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించమని నీరి (నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్)ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సంస్థ నియమించిన కమిటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరీలలో పరిశీలన జరిపి, నివేదికను సమర్పించింది. దీని ఆధారంగా సుప్రీంకోర్టు 1995 మే 7న మధ్యంతర వుత్తర్వు లిచ్చింది. వ్యవసాయ యోగ్యమైన, ఉప్పుసాగుకు లాయకైన భూములను చేపల చెరువులుగా మార్చరాదనీ; చేపల సాగుకోసం తీరంలోని భూగర్భ జలాలను వినియోగించరాదనీ; మత్స్యకారులూ, పర్యాటకులూ సముద్రంలోకి వెళ్లేందుకు దారులు ఏర్పరచాలనీ; ప్రజలకు మంచినీరు సరఫరా వగైరా బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలనీ సుప్రీంకోర్టు ఆదేశించింది. వీటినమలు జరిపే చర్యలను వేటినీ ప్రభుత్వం తీసుకోలేదు.

1996 డిసెంబరు మొదటివారంలో సుప్రీంకోర్టు మరో తీర్పును ప్రకటించింది. 1997 జనవరి 15లోపల 1986 పర్యావరణ చట్టాన్ని అమలు జరిపేందుకు ఒక అధారిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పరచాలనీ; రిటైర్డు హైకోర్టు జడ్జి అధ్యక్షతన, ఆక్వాకల్చరు, పర్యావరణ రంగంలోని నిపుణులు సభ్యులుగా ఈ 'అధారిటీ'ని నియమించాలనీ చెప్పింది. నియంత్రిత తీరప్రాంతాన్ని (కోస్టల్ రెగ్యులేటరీ జోన్-సిఆర్‌జడ్) దాని సరిహద్దులనూ 1995 మార్చి15 లోపుగా ఈ అధారిటీ నిర్ణయించాలని ఆదేశించింది. అలాగే చేపల రొయ్యల చెరువుల నిర్మాణంలో అనుసరించవలసిన పద్ధతులను ఈ అధారిటీ నిర్ణయించాలి. చెరువుల స్వంతదారులు ఈ అధారిటీ నుండి సి.ఆర్.జడ్‌కు వెలుపల ఉన్న తమ చెరువులకు 1997 ఏప్రిల్ 30లోపుగా అనుమతిని పొందాలి. సముద్రపు ఆటుకు 500మీటర్ల లోపుగా ఉన్న; పులికాటు, చిలకా సరస్సులకు 1000 మీటర్ల లోపున ఉన్న చెరువులను 1997 మార్చి 30 లోపుగా పూడ్చివేయమని కలెక్టర్లనూ, పోలీసు సూపరింటెండెంట్లనూ ఆదేశించింది. 1997 ఏప్రిల్ 30 లోపుగా అధారటీ నుండి అనుమతి పొందని చెరువులను కూడా మూసివేయమని ఆదేశించింది. అలా మూసివేసినందువల్ల ఉపాధి కోల్పోయిన వారికీ, అలా మూసివేసిన చెరువులను తిరిగి వ్యవసాయ యోగ్యం కాకపోతే నష్టపరిహారం చెల్లించమని కూడా ఆదేశించింది.

ఆచరణలేని తీర్పు

కోర్టు తీర్పు ప్రకారమైతే ఇప్పటికే కోస్టల్ రెగ్యులేటరీ జోన్ అధారటీని ఏర్పాటు చేసివుండాలి. ప్రభుత్వం ఇందుకోసం అసలు పూనుకోనేలేదు. ఈ అధారిటీ ఏర్పడి సి.ఆర్.జడ్‌ను నిర్ణయించాలంటే ఒక పట్టాన తెమిలే సమస్యకాదు. సర్వే జరిపి నిర్ణయించాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. ఒకవేళ సుప్రీంకోర్టు అన్యాపదేశంగా చెప్పిన 500 మీటర్లనే తీసుకున్నా, సర్వేజరిపి హద్దులను నిర్ణయించాల్సి వుంటుంది.నీటి కయ్యలకూ, ఉప్పునీటి కయ్యలకూ, సముద్రంలో కలిసే ఏరులకూ ఎంత దూరంవరకూ సి.ఆర్.జడ్ వుంటుందో సర్వే జరిపి నిర్ణయించాల్సి వుంటుంది. ఇవన్నీ జరిగితే తప్ప అధారటీ చెరువులకు అనుమతినివ్వలేదు. కలెక్టర్లు, ఎస్.పిలు కోర్టు తీర్పునమలు పరచలేరు. ఏర్పాటు చేసే ప్రయత్నాలే జరగని అధారటీ నుండి, అనుమతెలా పొందాలో, అసలు తమ చెరువులు సి.ఆర్.జడ్ లోకి వస్తాయో రావో తెలియక రైతాంగం ఆందోళన చెందటంతప్ప, పెట్టుబడులు పెడితే నష్టపడి పోవాల్సి వస్తుందేమోన్న భయంతో సతమతమవటం తప్ప సుప్రీంకోర్టు తీర్పువల్ల సన్నకారు, మధ్యతరగతి రైతులకు ఒరిగిందేమీ లేదు. (జనవరి చివరివారంలో అధారిటీని నియమిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అయితే సభ్యులెవరో చెప్పి నియమించలేదు).

తీర్పువల్ల నష్టపోయేదెవరు?

సుప్రీంకోర్టు తీర్పువల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరి, గుజరాత్, ఒరిస్సాలలోని తీర ప్రాంత రొయ్యల చెరువుల సాగుపై ప్రభావం వుంటుంది. మన రాష్ట్రానికి వస్తే 136 బడా కంపెనీలలో 32 మాత్రమే దీనికి గురవుతాయి.

అందులో కూడా వాటి చెరువులలో పది శాతం మాత్రమే మూసివేయవలసి వస్తుంది అని సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (ఎంపెడా) అధికారులు చెబుతున్నారు. ఇవి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, విశాఖ జిల్లాలోనే వున్నాయి. ఈ జిల్లాలలోనే కాక, కృష్ణా, ఉభయ గోదావరి, శ్రీకాకుళం జిల్లాలలోని చిన్నరైతుల చెరువుల గురించిన వివరాలు ఎంపెడా వద్దలేవు.

బడాకంపెనీల ఆధీనంలో వందల ఎకరాల చెరువులున్నాయి. వాటిలో కొద్దిపాటి చెరువులను మూసివేసినందువలన వారికొచ్చే నష్టమేమీ వుండదు. రాష్ట్రంలో తీర ప్రాంతం పొడవునా రొయ్యలసాగును చిన్న మధ్యతరగతి రైతులు కూడా చేస్తున్నారు. వీరి చెరువులు మూసివేస్తే వీరు పూర్తిగా నష్టపోతారు.

ప్రభుత్వ బంజర్లు దోపిడీదారులకా?

సుప్రీంకోర్టు తీర్పులో మరొక అంశముంది. ప్రభుత్వ బంజర్లనూ, భూములనూ రొయ్యల సాగుకు వినియోగించరాదని స్పష్టంచేసింది. ఇది కూడా పేదరైతాంగ ప్రయోజనాలనే దెబ్బతీస్తుంది. ఎగుమతుల పెంపకం పేరుతో రొయ్యలసాగుని ప్రోత్సహించేందుకు ప్రభుత్వమే భూములను కేటాయించే పద్ధతిని అనుసరించింది. సాంకేతిక నిపుణులన్న పేరుతో, ప్రవాస భారతీయులన్న సాకుతో బడా కంపెనీలకు ప్రభుత్వభూములను కట్టబెట్టింది. దీనిని వ్యతిరేకించి, తీరప్రాంతంలోని బంజరు భూములు అన్నీ పేదప్రజలకే చెందాలని పెద్దఎత్తున ఆందోళన సాగించి రైతుకూలీలు ఈ బంజర్లను ఆక్రమించుకున్నారు. వీటిలో చెరువులు తవ్వుకుని సాగుచేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వం రైతుకూలీలను ఈ భూములనుండి వెళ్లగొట్టి, తిరిగి బడా కంపెనీలకు కట్టబెట్టే ప్రమాదం ఏర్పడింది. బడా కంపెనీలన్నీ కొంత పట్టా భూములకు బంజర్లను కలుపుకుని సాగు సాగిస్తున్నాయి. అధికారులు కొన్నిచోట్ల ఖాళీ చేయమని నోటీసులిస్తే ప్రభుత్వ స్థాయిలో స్టే తెచ్చుకుని కొనసాగుతున్నాయి.

పర్యవసానాలు

సుప్రీంకోర్టు ఉద్దేశ్యపూరితంగానో, ఉద్దేశ్య రహితంగానో ఈ తీర్పు చెప్పినా అది ఇచ్చే ఫలితం మాత్రం ఒక్కటే. అది రొయ్యల చెరువుల "క్రమ బద్ధీకరణ"కు దారివేసింది. దీనిని కొంత లోతుగా పరిశీలిద్దాం. దక్షిణ కొరియా, తైవాన్ మొదలగు దేశాలలో రొయ్యల సాగు పెద్ద ఎత్తున సాగింది. దీనివల్ల వచ్చిన సమస్యలు తీవ్రమై ఆ ప్రభుత్వాలు రొయ్యల సాగును సాంతం ఆపివేశాయి. దీనితో రొయ్యల సాగును మనదేశానికి తరలించారు. రొయ్యలు సాగుచేసిన దేశాల అనుభవం ముందున్నప్పటికీ, ఎలాంటి నివారణా చర్యలు తీసుకోకుండానే విచక్షణారహితంగా ప్రభుత్వం దీనిని ప్రోత్సహించింది. దీనితో అనివార్యంగా సమస్యలు తలెత్తాయి. కోళ్ళపెంపకంలో కోడిపిల్లలు, ఫీడు, మందుల సరఫరాలోనూ, ఉత్పత్తుల ఎగుమతిలోనూ సామ్రాజ్యవాదుల దోపిడీ వుంది. కష్టమంతా కోళ్లపెంపకందారుది. లాభాలన్నీ దేశ, విదేశీ గుత్త పెట్టుబడిదారులవీ. వీరి దోపిడీ నిరాటంకంగా సాగాలంటే కనీసం 20వేల కోళ్లతో ఫారం పెడితే తప్ప గిట్టుబాటుకాని స్థితిని ఏర్పరచారు. అంతకు తక్కువ కోళ్లున్న ఫారాలన్నీ నష్టాల పాలవుతున్నాయి. అనేక సంక్షోభాలను సృష్టించి, రైతాంగాన్ని దివాళా తీయించి ఈనాటికి కోళ్ల పెంపకాన్ని పరిశ్రమ స్థాయికి పెంచారు. రొయ్యల, చేపల సాగును కూడా ఇదే పద్ధతిలో సాగించటమే వీరు కోరుకుంటున్నారు. చేప,రొయ్యసీడు, ఫీడు, మందుల సరఫరా తమ చేతులలో వుంచు కొంటున్నారు. ఎగుమతి వ్యాపారమంతా తమ చేతులలో వుంచుకుని లాభాలు గడిస్తున్నారు. వీరు కోరుకున్న విధంగానే పేదరైతాంగాన్ని నష్టపరచి రంగం నుండి తప్పించటంతోపాటు బలవంతంగా వెడలగొట్టేందుకు సుప్రీంకోర్టు తీర్పు సాయపడుతుంది. "శాస్త్రీయ పద్ధతుల పేరిట" మధ్యతరగతి రైతుల చెరువులకు అనుమతినిచ్చేందుకు అనేక షరతులను విధించి, వాటిని పూరించేందుకు నడుములు విరిగే పెట్టుబడులను వెచ్చించి అప్పులపాలై సాగు వదలలేక కొనసాగించలేక, తమ కష్టమంతా గుత్తపెట్టుబడిదారులకు ధారపోసే స్థితిని కల్పించేందుకు సుప్రీంకోర్టు తీర్పు సాయపడుతుంది. అధికారమద్దతు, ధనబలంతో బడా కంపెనీల "అక్రమాలన్నీ" సజావుగానే సాగిపోతాయి. కోళ్ల పరిశ్రమ ప్రతి మూడేళ్లకొకసారి సంక్షోభంలో పడుతున్నట్లుగానే, రొయ్యల సాగుకూడా సంక్షోభాల విషవలయంలో నిరంతరం ఉంటుంది. అప్పుడు చేపల, రొయ్యల సాగుకు పరిశ్రమస్థాయి కల్పించాలని డిమాండు చేసి ప్రజల గోళ్ళూడగొట్టి వసూలు చేసిన పన్నులను బడ్జెటులో రాయితీల ద్వారా వీరు కొల్లగొట్ట పూనుకుంటారు. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలన్న పేరిట ఈ చెరువులపై అధిక పన్ను విధించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విధానపు దీర్ఘకాలిక పర్యవసానం కూడా ఇదే. ఇప్పటినుండే దానికి రంగం సిద్ధం చేస్తున్నది.

దోపిడీదారులే పర్యావరణ సమస్యలకు మూలం

ప్రజల ప్రయోజనాలు ఏమాత్రం పట్టని భారతపాలకులు ప్రజల అవసరాలు తీర్చడంకాక సామ్రాజ్యవాదుల దోపిడీ అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పెట్టుకుని ఆహారోత్పత్తిని సాగిస్తున్నారు. ఇందుకోసమే రొయ్యల సాగుని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ భూములను కేటాయించటమే కాకుండా, ఎంపెడావంటి సంస్థల ద్వారా కోట్లాది రూపాయలను రుణాలుగా దోపిడీ వర్గాలకు సమకూర్చి పెట్టింది. దీని ఫలితంగానే, రొయ్యలసాగు విస్తరించింది; దీని ఫలితంగానే పర్యావరణ సమస్యలు తలెత్తాయి. పరిశీలన లోతుగా సాగిస్తే, బడాకంపెనీలే పర్యావరణ సమస్యలకు కారణమనీ, రైతాంగం కారణం కాదనీ తేలుతుంది. పాలకుల దృష్టి డాలర్లు రాబట్టి, విదేశీరుణాలు తీర్చడంపై నుండి, దానికొరకు సామ్రాజ్యవాదులు చెప్పిందే వేదంలా వల్లెవేయటం సాగుతున్న దాని వికృత ఫలితమే ఈ సమస్యలు.

1986 లోనే చేయబడిన పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ చట్టాన్ని అమలు జరపక పోవటంపైన, సుప్రీంకోర్టు తీర్పు వ్యాఖ్యానించింది. అయితే దాని వెనుకనున్న పాలకుల ప్రజావ్యతిరేక, దోపిడీ అనుకూల స్వభావం మూలంలోకి వెళ్లకుండా, సమస్యల వర్ధ మూలాలలోకి వెళ్లకుండా ఊరుకున్నది. కనుకనే గుడ్డిగా ఈ తీర్పును అమలు చేస్తే కష్టాలపాలు అయ్యేది పేదరైతులే. బడా కంపెనీలన్నీ ఇప్పటికే తమ దృష్టిని హేచరీలు (సీడు తయారీ) పైనా, ఫీడుపైనా రొయ్యల ప్రాసెసింగు, ఎగుమతులపైనా కేంద్రీకరిస్తున్నాయి (చిలకా సరస్సు వద్ద టాటా కంపెనీ). వైరస్ వ్యాధులకు గురై సాగులో కష్టనష్టాలు భరించాల్సింది, బడాకంపెనీల దోపిడికి గురయ్యేది పేదరైతులే. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతాంగం నడుము విరుస్తున్నది సుప్రీంకోర్టు తీర్పు.

శాస్త్రీయ పరిష్కారాలు

విదేశాలకు మత్స్య సంపద ఎగుమతులను నిలిపివేయాలి. తద్వారా విదేశీ శక్తుల దోపిడీ చర్యలను అరికట్ట గలగటంతో పాటుగా, బలవర్ధక ఆహారం భారత ప్రజలకందుబాటులోకి తీసుకురాగలుగుతాము.

విదేశీ దోపిడీని నిలువరించగలిగినప్పుడు, రొయ్యల అమ్మకం ధర తగ్గినప్పటికీ, సీడు, ఫీడు తదితరాలలో దోపిడీ తగ్గుతుంది గనుక రైతుకు మిగులు వుంటుంది.

మత్స్య సంపద ఎగుమతులను నిలిపివేసి నందువల్ల సముద్రంలో పెద్ద ఎత్తున విచక్షణా రహితంగా సాగుతున్న చేపల వేట అదుపులోకి వస్తుంది. తద్వారా లక్షలాది మత్స్యకారులకు వృత్తి స్థిరత్వం ఏర్పడుతుంది.

ఇప్పటికే కేంద్రప్రభుత్వ ఆధీనంలో వున్న ఫిషరీస్ సంస్థలలో అనేక పరిశోధనలు జరిగాయి. వీటిని రైతాంగానికి అందుబాటులోకి తేవాలి. వీటి ద్వారా సీడు పెంపకం, ఉత్పత్తుల మార్కెటింగులకు సహకార ప్రాతిపదికన వ్యవస్థను ఏర్పరచాలి.

ఇక పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలను తీసుకోవాలి. కోస్టల్ రెగ్యులేటరీ జోన్‌ను పూర్తిగా తుపానుల నుండి రక్షణకు ఉపయోగించాలి. పర్యావరణానికి విఘాతం కలుగకుండా, రొయ్యల చెరువుల తవ్వకం, పర్యవేక్షణలకు సంబంధించిన శాస్త్రీయ సమాచారాన్ని రైతాంగానికి అందుబాటులోకి తేవాలి. వాటిని అమలు జరిపేందుకు అవసరమైన ధన సహాయాన్ని ప్రభుత్వం అందించాలి. పెద్దకంపెనీల అధీనంలో వున్న బంజరు భూములను, ప్రభుత్వ భూములను పేద రైతాంగానికివ్వాలి.

ఆర్థిక, సామాజిక కారణాలరీత్యా జటిలమైన సమస్యకు, కోర్టుతీర్పులు పరిష్కారం కాజాలవు. ప్రజాజీవన సంబంధాలనన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, మూలకారణాన్ని వెదకి పట్టుకుని, సమగ్రమైన చర్యలు చేపట్టాలి.

(సామ్రాజ్యవాదులు విసిరిన నీలివిప్లవం-జనశక్తి ప్రచురణలు, మార్చి '97, బుక్‌లెట్‌లోని మొదటి భాగం.)

పొగాకు రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని ఖండించండి!

రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు

రైతు సోదరులారా!

మనదేశంలో పొగాకు పంటపై దాదాపు 2 కోట్ల 60 లక్షలమంది ఆధారపడి జీవిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిఏటా 3 లక్షల ఎకరాల్లో పొగాకు సాగు చేస్తున్నారు. పొగాకు పంట ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంవత్సరానికి 6వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. ఇంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్న పొగాకు పండించే రైతులు మాత్రం ప్రతి సంవత్సరము ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వ్యాపార వర్గాల నిలువుదోపిడీకి బలవుతున్నారు. ఆందోళన చేయకుండా ఏ సంవత్సరమూ పొగాకు అమ్ముకోలేని దుస్థితి. ఈ సంవత్సరం కూడా వేలం కేంద్రాలు ప్రారంభించినా, ఐ.టి.సి., కొన్ని గుత్త సంస్థలు పొగాకు కొనుగోళ్ళకు ముందుకు రాకపోవడంతో ప్రారంభంలోనే పొగాకు అమ్మకాలు నిలిచిపోయాయి. ఇదే అదనుగా కొందరు వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు "క్రాప్ హాలిడే" నినాదాన్ని ముందుకు తెచ్చి టుబాకో బోర్డుచే తీర్మానం చేయించారు. అయితే ప్రత్యామ్నాయ పంటలు ఏమివేయాలో అర్థంకాక, కొందరు రైతులు పొగాకు పంటను పండించడానికి పర్మిషన్ ఇవ్వమని బోర్డువారిని, మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. టుబాకో బోర్డుకు, ప్రభుత్వాలకు కొన్ని సూచనలు, సలహాలు ఇస్తూ హైకోర్టు కూడా "క్రాప్ హాలిడే"ని సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఈ నేపధ్యంలో పొగాకు రైతుల సమస్యలకు పరిష్కారాలను లోతుగా పరిశీలించాల్సి ఉంది.

అధికోత్పత్తి - తప్పుడు ప్రచారం

ప్రతి సంవత్సరం పొగాకు పంట ఇంటికి రాకముందే పంట ఎక్కువ పండిందనీ, విదేశీ ఆర్డర్లు లేవనీ, గత సంవత్సరం నిల్వలు ఇంకా ఉన్నాయని, బ్యాంకులు ఋణాలు ఇవ్వలేదని పథకం ప్రకారం ఐ.టి.సి., కొన్ని గుత్తసంస్థలు ప్రచారం గావించి రైతుల నుంచి తక్కువ ధరకు పొగాకును కొల్లగొడుతున్నారు. మొత్తం పొగాకు ఉత్పత్తిపై తగిన సమాచారం పొందలేని రైతు ఐ.టి.సి. కంపెనీ అబద్ధపు ప్రచారం నమ్మి, నిలువుదోపిడీకి బలవుతున్నారు. 1997లో పొగాకు ఉత్పత్తి గణనీయంగా తగ్గి మంచి డిమాండ్ రాగా ఐ.టి.సి. కంపెనీ రైతులకు ఆశజూపి, జనవరి, ఫిబ్రవరి నెలల్లో కూడా పొగాకు నాట్లు వేయించారు. 1998లో 100 మిలియన్లు పండితే 120 మిలియన్ కేజీల పొగాకు పండిందని ప్రచారం చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలోనే 140 మిలియన్ కేజీల పొగాకు పండిందని తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి ఏ ఒక్కరైతుకూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ పంట పండలేదు. వాతావరణంలో తేడావల్ల పంట దిగుబడిలో 10 నుండి 15 శాతం ఎగుడు దిగుడులుండటం సహజం. గత పది సంవత్సరాల ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశంలో సగటున 60 మిలియన్ కేజీల పొగాకు నినియోగం జరిగింది. సగటున 80 నుండి 100 మిలియన్ కేజీల వరకు ఎగుమతి అయ్యింది. ప్రతి సంవత్సరం కొంత స్టాకు ఉంటుంది. వీటన్నిటితో చూస్తే 140 మిలియన్ కేజీల పంట దిగుబడి అయినప్పటికీ కూడా అంత ఎక్కువేమీ కాదు. అందుచేతనే ఏ సంవత్సరం రైతువద్ద స్టాకు ఉండటం లేదు. కాబట్టి 'అధికోత్పత్తి' అన్నది ధరలు తగ్గించి కొనడానికి ఐ.టి.సి., గుత్తసంస్థలు చేస్తున్న తప్పుడు ప్రచారం అని స్పష్టమౌతుంది.

విదేశీ ఆర్డర్లు లేవనడం పచ్చి అబద్ధం

గత పది ఏళ్ళలో సగటున 100 మిలియన్ కేజీల పొగాకు ఎగుమతి అయ్యింది. ఒక్క ఏడాది మాత్రం 87 మిలియన్ కేజీలు ఎగుమతి అయ్యింది. ఎగుమతి అవుతున్న పొగాకుకు ప్రతి సంవత్సరం సుమారు 5శాతం డాలర్లలో ధర పెరుగుతూనే వుంది. డాలరుతో రూపాయి మారకం విలువ గత పది సంవత్సరాల్లో 26 నుండి 46 రూపాయలకు పడిపోయినందువల్ల, వ్యాపారస్థులకు లాభాలు మరింతగా పెరిగాయి. పొగాకు రైతులవద్ద ఉండగా ఏనాడూ ఎగుమతి ఆర్డర్లు వ్యాపారులు బయటపెట్టరు. ఇంకా ఖరారు లేదనే ప్రచారం చేస్తుంటారు. టుబాకో బోర్డు, ప్రభుత్వాలు కూడా వారికి వంతపాడుతున్నారు. రైతుల వద్ద నుండి పొగాకు తక్కువధరకు కొల్లగొట్టడానికి అందరూ కలిసి ఆడుతున్న నాటకం.

విదేశీ ఆర్డర్లు సంపాదించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

అమెరికా, రష్యా, జపాన్, జర్మనీ దేశాల నుండి ఆయుధాలు, యుద్ధవిమానాలు, యంత్రాలు, ఎలక్ట్రికల్ గూడ్స్, ఆటోమోబైల్స్, కొన్ని వేల కోట్ల రూపాయల వస్తువులను దిగుమతి చేసుకుంటున్నాము. విదేశీ వ్యాపారానికి మనదేశం పెద్ద మార్కెట్‌గా ఉంది. అయితే ప్రపంచ దేశాలన్నింటి కన్నా అతి తక్కువ ఖర్చుతో పండిస్తున్న పొగాకును విదేశాల్లో అమ్మడానికి, మార్కెట్ సంపాదించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. దేశ ఉత్పత్తిలో 70 శాతం పొగాకును తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ఐ.టి.సి. కంపెనీ మంత్రులను, అధికారులను, ఎమ్.పి., ఎమ్.ఎల్.ఏలకు కోట్ల రూపాయల లంచాలు ఇచ్చి విదేశీ ఆర్డర్లు సంపాదించకుండా అడ్డుకొని తమ దోపిడీని యదేచ్ఛగా కొనసాగించుకుంటుంది.

లాభాలు వ్యాపారులకు, ప్రభుత్వానికీ - నష్టాలు రైతాంగానికీ

పొగాకు వంట ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 6వేల కోట్లకు పైగా ఆదాయాన్ని పొందుతున్నాయి. దాదాపు 1000 కోట్లు విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదిస్తున్నారు. ఒక్క ఐ.టి.సి. కంపెనీ 1997-98లో 686 కోట్లు, 1998-99లో 750 కోట్లు లాభాలు గడించింది. కేజీ పొగాకు సగటున 32 రూపాయలకు కొని 80 రూపాయలకు ఎగుమతి చేస్తున్నారు. కేజీ పొగాకుతో 1000 సిగరెట్లు తయారుచేసి దాదాపు 2000 రూపాయలు పైగా ఆదాయం సంపాదిస్తున్నారు. మరి ఆరుగాలం కష్టపడుతున్న లక్షలాదిమంది రైతులు, కూలీలకు అన్ని ఖర్చులతో కలిపి ఈ పంటపై వస్తున్నది సుమారు 400 కోట్లు మాత్రమే. అన్ని వ్యవసాయ ఖర్చులు పోను రైతుకు మిగులుతున్నది నామమాత్రమే. ఈ పంట ద్వారా పొందుతున్న ఆదాయంలో ప్రభుత్వాలు, వ్యాపారస్తులు తిరిగి ఒక్క శాతం రైతులకు ఖర్చు పెడితే కేజీకి 50 రూపాయలు తగ్గకుండా పొగాకు కొనవచ్చు. అమెరికా, యూరప్ దేశాలలో 20 శాతం రైతులకు సబ్సిడీగా ఇస్తున్నారు. రైతుకూలీలను ఆదుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పరచకపోగా మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను, కూలీలను, అప్పులకు, ఆత్మహత్యలకు గురిచేస్తున్నారు.

రోగం ఒక్కటైతే చికిత్స మరొకటి - క్రాప్‌హాలిడే

ఈ సంవత్సరం 103 మిలియన్ కేజీల పొగాకు కొంటామని ఐ.టి.సి. తదితర కంపెనీలు టుబాకో బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. దాని ప్రకారమే బోర్డు ఉత్పత్తి లక్ష్యాన్ని ప్రకటించింది. అయితే ఈ రంగంలో గుత్తాధిపత్యం వహిస్తున్న ఐ.టి.సి. కంపెనీ ఈ సంవత్సరం వేలం కేంద్రాలు ప్రారంభించినా, చిన్నకంపెనీలకు ఆర్డర్లు ఇవ్వకుండా, గత నిల్వలు కొనకుండా వారిని కొనుగోళ్ళకు రాకుండా చేసింది. పథకం ప్రకారం పోటీ లేకుండా చేసుకొని, ఉత్పత్తి పెరిగిందని తప్పుడు

యువతరానికి పిలుపు

అల్లూరికి వారసుడు-తెలంగాణ కొమరన్న
నగ్జల్బరి నిప్పురవ్వ-సిక్కోలు కోరన్న
నవసమాజ సాధనలో-తొలి ఎర్రని విత్తులు ॥రండి॥
భగత్‌సింగ్ తమ్ముళ్ళు- చాగంటి, దేవినేని
వారి అడుగుజాడల్లో- జంపాల, జార్జి రెడ్డి
ఎర్రపూల వనంలోన-వికసించిన పుష్పాలు ॥ రండి॥
"కొండమొదలు" తోవలోన-దుగ్గేరు నడకలన
పల్నాడు పౌరుషాగ్ని-పరవళ్ళు తొక్కుతోంది
రాజుందొర, లచ్చుందొర-త్యాగాలను చాటుతుంది ॥ రండి

ప్రచారం చేసి పొగాకుకు అతి తక్కువ ధరలు వేయటంతో రైతులు వేలం కేంద్రాలను ఆపి వేశారు. ఆ సమయంలోనే క్రాప్ హాలిడే ప్రకటిస్తే పొగాకు మంచిధర వస్తుందంటూ సన్నగా పాలకవర్గ రైతు నాయకులు, వ్యాపారవర్గాలు మొదలుపెట్టిన ప్రచారాన్ని ఎం.ఎల్.ఏ.లు, ఎం.పీలు అందుకొని రైతులను నమ్మించే ప్రయత్నాలు సాగించారు. యస్.టి.సి. పొగాకు రైతుల సమాఖ్య ద్వారా పొగాకు కొనుగోలు చేయించమని రైతు ప్రతినిధివర్గం చంద్రబాబు నాయుడిని కలవగా - "గిట్టుబాటు కాని పంటలు వేసి నా మీద పడితే ఎలా? చేసిన నేరానికి అనుభవించండి" అంటూ దులపరించాడు. బి.జె.పి. నాయకుడు, కేంద్ర మంత్రివర్యులు వెంకయ్యనాయుడిని కలువగా "పొగాకు కొనుగోలు చేయటానికి ప్రభుత్వాలు వ్యాపారసంస్థలు కాదు" అని తెగేసి చెప్పాడు. అయితే రైతులు, రైతు సంఘాలు సంఘటితపడి ఆందోళన చేయగా ఎస్.టి.సి.కి 200 కోట్లు, పొగాకు రైతుల సమాఖ్య 50 కోట్లు నిధులు కేటాయించి, గత 3 సం॥ల సగటు ధరకు 15శాతం కలిపి కేజీకి 50 రూపాయల చొప్పున పొగాకును కొనుగోలు చేయడానికి ప్రభుత్వాలు, వ్యాపార వర్గాలు అంగీకరించాయి. ఆచరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యస్.టి.సికి పొగాకు రైతుల సమాఖ్యకు కేటాయిస్తామన్న నిధులు కేటాయించలేదు. క్వింటాల్‌కు 35.50 సగటు ధర ప్రకటించారు. క్రాప్ హాలిడే ప్రకటిస్తే పొగాకుకు మంచిరేటు వస్తుందని ప్రచారం చేసి, రైతులను నమ్మించి బోర్డుచే "క్రాప్ హాలిడే"ని ప్రకటింప చేశారు. ఆచరణలో రేటు పెరగకపోగా గత సంవత్సరపు ధర రు.34.85 పైసల కంటే ఈ సంవత్సరం ధర రూ.32.15 పైసలకు తగ్గించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు బాధ్యత వహించి, పొగాకుకు మార్కెట్ కల్పించి, ఆర్థిక భారం వహించి రైతును ఆదుకోకపోగా రైతును నమ్మించి మోసం చేశారు. ప్రత్యామ్నాయం చూపించకుండా "క్రాప్‌హాలిడే" ప్రకటించి రైతులపై బలవంతంగా రుద్దారు. దీన్ని ప్రచారంలో పెట్టిన పాలకవర్గ రైతు నాయకులు తమను తాము మోసం చేసుకుని పాలకుల ప్రేరణతో రైతులకు పరోక్షంగా ద్రోహం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం పడకుండా కాపాడారు. "క్రాప్ హాలిడే"తో పొగాకు పండించే ప్రాంతాల్లో ఏ పంట వేయాలో, ఏ పంట వేస్తే గిట్టుబాటు ధర ఉంటుందో, ఏ పంటకు గిరాకీ ఉంటుందో తెలియని ఆయోమయ స్థితిలో ప్రస్తుతం రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు వరి పంట సాగుకు రోజుకు 9గంటలు మించి కరెంటు ఇవ్వకపోవటంతో వరిసాగు దెబ్బతిన్నది. పొగాకు పంటపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది గ్రామీణ మహిళలు, కూలీలు పనిదినాలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వలసపోతున్నారు. "క్రాప్ హాలిడే"తో పొగాకు రైతులకు బ్యాంకులు క్రొత్త ఋణాలు కూడా ఇవ్వటం లేదు. 'క్రాప్ హాలిడే' రైతు సమస్యకు పరిష్కారం చూపకపోగా కనీసం 'ఉపశమనం' కూడా కాకుండా పోతోంది.

ప్రత్యామ్నాయం చూపెట్టని పాలకులు

భారత వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయంగా, అంతర్జాతీయంగా మార్కెట్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఆచరణాత్మక ప్రణాళికలు ఏమీ లేవు. కనీసం ప్రణాళికలు రూపొందించే ప్రయత్నాలు కూడా లేవు. ఏ ఒక్కపంటకు మార్కెట్ లేదు. ప్రత్తి నష్టదాయకమని ప్రత్తి పంట వేయవద్దంటున్నారు. మిర్చి నిల్వలు పేరుకు పోయినాయి. మిర్చిపంట పండించవద్దు అంటున్నారు. వరిధాన్యం నిల్వలు ఉన్నాయి. కాబట్టి ఆరుతడి పంటలు వేసి వరిసాగు ఆపమంటున్నారు. నూనె గింజలు, మొక్కజొన్న, పప్పు గింజలు తదితర అన్ని పంటలకు ఇదే పద్ధతి. పొగాకుకు క్రాప్‌హాలిడే ప్రకటించిన ప్రభుత్వాలు ప్రత్యామ్నాయం చూపెట్టడంలోనూ, వాటికవసరమైన పెట్టుబడులు మార్కెట్‌గ్యారంటీ కల్పించడంలోనూ బాధ్యత వహించకుండా గాలికొదిలేశారు. ఈ దేశంలో పండేపంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, విదేశాల నుండి ఇబ్బడి ముబ్బడిగా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటున్నారు. రైతు పరిస్థితి మరింత విషమించే రోజులు రాబోతున్నాయి. మొత్తం దేశం సంక్షోభంలో పడబోతుంది.

ప్రపంచబ్యాంకు ఆదేశాలకు తలొగ్గి నూతన ఆర్థిక విధానాల పేరుతో దళారీ భారత పాలకులు వ్యవసాయ రంగాన్ని దివాళా తీయిస్తున్నారు. పంట వేయడంలోగానీ, మార్కెట్ విషయంలోగానీ, గిట్టుబాటు ధర కల్పించడంలోగానీ, ప్రభుత్వ బాధ్యం ఉండకూడదనే ప్రపంచ బ్యాంకు ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తున్నారు. ఉదాహరణకు - ఈ నెల ప్రపంచ బ్యాంకు కన్సల్‌టెంట్ ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్‌లో వరి పండించే ప్రాంతాల్లో పర్యటించి, వరిసాగులో రైతుకు నష్టం వాటిల్లుతున్నందుకు వరిసాగు మానుకొని పండ్లు, కూరగాయలు, నూనె గింజలు లాంటివి పండించాలని ఆదేశాలు జారీ చేశారు. మరునాటి నుండే రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆ నినాదాన్ని అందుకొని ప్రచారం చేస్తూ, బియ్యానికి కూడా విదేశాలపై ఆధారపడి జీవించేటట్లుగా రంగం సిద్ధం చేస్తున్నారు. అందుకే టుబాకో బోర్డు రద్దు ప్రతిపాదనలు కూడా ముందుకు వస్తున్నాయి. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించి రైతును ఆదుకోవలసిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన అసమర్థతను కప్పి పుచ్చుకోవటానికి ప్రతి పంటకూ "క్రాప్ హాలిడే" ఆయుధాన్ని చేపట్టాడు. మన రైతులను బహుళజాతి కంపెనీల దయాదాక్షిణ్యాలకు బలి చేస్తున్నారు. విదేశీ సామ్రాజ్యవాదులు, బడా వ్యాపారులు, పాలకపార్టీలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టించి, తమ దోపిడిని యదేచ్ఛగా సాగిస్తున్న కుట్రలను త్రిప్పి కొట్టాలి. రైతులు సంఘటితమై రైతు రక్షణ కోసం ఉద్యమానికి సమాయత్తం కావాలి.

- క్రాప్‌హాలిడే ద్వారా పొగాకు రైతాంగానికి జరిగిన నష్టానికి ప్రభుత్వం ఎకరాకు 5 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి.
- ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్, గిట్టుబాటు ధరలు కల్పించాలి.
- క్రాప్ హాలిడే ద్వారా నష్టపోయిన రైతుల బ్యాంకు ఋణాలు మాఫీ చేసి, కొత్త ఋణాలు ఇవ్వాలి.
- పొగాకు విదేశీ ఆర్డర్లు సంపాదించేందుకు టుబాకో బోర్డు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలి.

(రైతుకూలీ సంఘం, రాష్ట్రకమిటీ
*23.10.2000*న ప్రచురించిన కరపత్రం)

ఉప్పు రైతుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించండి!

ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం, నవయువ సమాఖ్యల పిలుపు



ఒంగోలులో ధర్నా చేస్తున్న ఉప్పు రైతాంగం

ఉప్పుసాగు వ్యవసాయం జనవరి నెల నుండి ప్రారంభమై, మే, జూన్‌నెలల వరకు వుంటుంది. ఇందులో మొదటి నెలరోజులు భూమిని సాగుకు అనుకూలంగా మలచుకోవడానికే సరిపోతుంది. ఉప్పు పండే మడులలోని మట్టి (భూమి గట్టి పడటం) జరిగే సరికి ఒక్కొక్క క్వింటా బస్తారు.10 అవుతుంది. తర్వాత ఒక్కొక్క క్వింటా బస్తా ఉప్పు బయటకు రావాలంటే ఇంజన్ ఆయిల్‌కు రూ.4, తీత (ఉప్పును పలకలతో బయటకు తీయడం)కు రూ.3, మోత (మళ్ళలోని ఎక్కాంపై నుండి ఉప్పును గట్టుకు చేర్చడం)కు రూ.4, సేద్యంకు రూ.3 చొ॥న మొత్తం అన్ని ఖర్చులు కలిపి ఒక క్వింటా బస్తాగా మారేసరికి రూ.25 అవుతుంది. ఉప్పుకొటార్లలో ప్రారంభ దశ నుండి ఉప్పు తయారై బయటకు వచ్చే దశ వరకు ఒక్కొక్క ఎకరాకు 20,000 రూ॥లు ఖర్చు అవుతుంది. నీటి కొరకు దాదాపు 200 అడుగులు లోతు వరకు బోరు డ్రిల్ చెయ్యాలి. ఒక్కొక్కసారి ఒకే బోరు జలపడక 3, 4 చోట్ల డ్రిల్ చేయవలసి వుంటుంది. ఇలాంటప్పుడు సుమారు 60 వేల రూ॥ల వరకు ఖర్చు వుంటుంది. ఈ ఖర్చుల కోసం వ్యాపారుల దగ్గర చెప్పిన రేట్లకే వడ్డీకి అప్పులు తీసుకుంటారు. దీని వలన రైతాంగం వ్యాపారుల చేతుల్లో తోలుబొమ్మలై పంటరాబడి, కుటుంబ జరుగుబాటుతో సంబంధం లేకుండా వ్యాపారులు కోరుకున్న రేట్లకే ఉప్పును ఉత్పత్తి చేసి అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. ఫలితంగా ఫలసాయం చేతికొచ్చేసరికి వేల రూపాయలు నష్టం మిగులుతుంది. ఈ నేపథ్యంలో ఉప్పు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది.

మన జిల్లాలో వేలది కుటుంబాలు ఉప్పు వుత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వ అధీనంలోని ఉప్పు భూముల్లో లక్షలాది క్వింటా బస్తాలు దిగుబడి వస్తుంది. డ్యూటీ రూపంలో వేలాది రూపాయలు కేంద్రానికి జమ అవుతుంది. ఉప్పు పండే ప్రాంతమంతా బంగాళాఖాతానికి రెండు కి.మీ.లోపే వుండడంతో తుపాన్లకు కొటార్ల ప్రాంతమంతా ముంపునకు గురవటం, నిల్వ వున్న ఉప్పుకువ్వలు కరిగిపోవటం, మోటార్లు, ఇంజన్లు తడిసిపోవడం జరుగుతుంది. కాని రైతులను మాత్రం ప్రభుత్వం ఆదుకొని, నష్టపరిహారం కల్పించే పరిస్థితి లేదు. ఉప్పు సాగును ప్రభుత్వం పరిశ్రమగా గుర్తిస్తున్నందువల్ల చిన్న, సన్నకారు రైతాంగం పరిశ్రమలు పొందే రాయితీలు పొందలేక వేలాది రూపాయలు కరెంటు బిల్లులకు చెల్లిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురౌతున్నారు. కేవలం ప్రభుత్వం నుండి కౌలుకు తీసుకున్న వందల, వేల ఎకరాలు కలిగిన వారికే ఉపయోగపడుతుంది. వేలాది హెక్టార్లలో ఉప్పు పరిశ్రమ నెలకొని వున్నా కనీసం ఒకటి కూడా ప్రభుత్వరంగ పరిశ్రమలేదు ఉప్పు పరిశ్రమను రద్దుచేసి వ్యవసాయంగా గుర్తించమని రైతులు కోరుతున్నప్పటికీ పట్టించుకోని ప్రభుత్వం సాధారణ ఉప్పును నిషేధిస్తూ జీ.వో జారీ చేసింది. వాస్తవంగా రైతు పండించే ఉప్పు మొత్తం ఆహారానికే కాకుండా తోళ్ళ పరిశ్రమకు, ఎరువుల తయారీలో వినియోగమయ్యే వుప్పును పండిస్తుంటారు. అయితే అయొడిన్ లోపం పేరుతో-డబ్బు సంపాదనే ధ్యేయం కల్గిన బడా కంపెనీలకు, గుత్త పెట్టుబడిదార్లకు లాభాలు కట్టబెట్టటానికి ప్రభుత్వం సాధారణ వుప్పును నిషేధించింది. ఇంతకంటే ముఖ్యమైన ఐరన్‌లోపాన్ని సవరించకుండా కేవలం 15% మంది మాత్రమే అయొడిన్ లభించని ప్రాంతాలవారి కోసం 85% మంది ఆరోగ్యవంతులను అయొడైజ్డ్ వుప్పును వాడమనడం ఏ మేరకు సమంజసం?

ప్రపంచబ్యాంకు షరతులకు తలొగ్గి, సరళీకృత ఆర్థిక విధానాల అమలులో భాగంగా అయొడైజ్డ్ వుప్పును ఉత్పత్తి చెయ్యాలని ప్రభుత్వం పట్టుపడుతున్నది. ఫలితంగా రెండు లక్షల వుప్పు రైతు కుటుంబాల జీవనం ప్రమాదంలో పడేసింది. రైతు పండించిన వుప్పును కొనుగోలు చేసే నాధుడు లేక కొండలు మాదిరి ఎదిగి వుప్పు కువ్వలు నిలిచిపోయాయి. రైతాంగం చేసిన అప్పులకోసం వ్యాపారులు వేధింపులకు గురిచేస్తూ వండించిన వుప్పును కారుచౌకగా కొల్లగొడుతున్నారు. దీనితో కొండల్లా పెరుగుతున్న అప్పులను ఎలా తీర్చాలో తెలియక ఉప్పు రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు. కార్గిల్, టాటా సంస్థలను మార్కెట్లోకి ప్రవేశించేందుకు వీలుగా జీ.వోను జారీ చేసింది. వందమంది రైతులు పండించే పంటను ఒక్కరు మాత్రమే చేసేందుకు ఈ జీ.వో. వుపయోగపడుతుంది. ఫలితంగా నేలను నమ్ముకున్న చిన్న, సన్నకారు, నిరుపేద రైతులను భూమి నుండి దూరం చేస్తుంది. వుప్పు రైతాంగం కష్టనష్టాలకు బాధ్యత వహించని ప్రభుత్వానికి, రైతాంగం పండించే వుప్పు పంటను నియంత్రణ చేసే హక్కు ఎక్కడిది? నాడు వుప్పుపై పన్ను విధిస్తే బ్రిటీషు ప్రభుత్వాన్ని సవాలుచేస్తూ రైతాంగం వువ్వెత్తున వుద్యమించారు. అయొడైజ్డ్ వుప్పుపేరుతో ప్రజలను దోచుకోవడానికి పెట్టుబడిదార్ల కొమ్ము కాస్తున్న నేటి పాలకుల కుట్రలను త్రిప్పి కొట్టాలి. ప్రత్తిరైతుల ఆత్మహత్యల జాబితాలోకి వుప్పు రైతులు చేరకముందే రైతాంగం కళ్ళు తెరచి సంఘటితపడి, ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పరిష్కారం కోసం వుద్యమించాలి.

డిమాండ్స్:

1. వుప్పు రైతుల నుండి వుప్పును వెంటనే ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి.
2. క్వింటా వుప్పు బస్తాకు 60 రూ.లు గిట్టుబాటుధర కల్పించాలి.
3. సాధారణ వుప్పుపై నిషేధపు జీ.వోను రద్దు చేయాలి.
4. వుప్పును నిల్వ వుంచుకొనుటకు స్టోరేజ్‌లను నిర్మించాలి.
5. కొటార్లలో రవాణా సౌకర్యాలు కల్పించాలి.
6. వుప్పు సాగును వ్యవసాయంగా గుర్తించాలి. రైతులకు బ్యాంకుల ద్వారా ఋణసౌకర్యాలు కల్పించాలి.

(ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం, నవయువ సమాఖ్యలు 16.6.1998న సంయుక్తంగా ప్రచురించిన కరపత్రం)

చినగంజాంలో ఉప్పురైతులపై పోలీసుల మారణకాండ

పెట్టుబడి లాభాలకు బలిపీఠంపై ఉప్పు సాగు రైతాంగం

ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం ప్రకటన

మాతన ఆర్థిక సంస్కరణల జపం చేస్తున్న పాలకుల నిజస్వరూపం మరోసారి బట్టబయలయింది. ప్రకాశంజిల్లా చీరాల సమీపంలోని చినగంజాంలో ఉప్పు రైతాంగంపై పాలకులు విరుచుకుపడ్డారు. రెండు ప్రాణాలను నిలువునా బలిగొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించి ప్రాణాలకు ధర చెల్లించబూనుకున్నారు. శాంతియుతంగా ప్రదర్శన జరుపుతున్న ప్రజలపై పోలీసులు కాల్పులు సాగించడానికి కారణమేమిటి?

బలి పశువులు

చినగంజాం మండలంలోని కొత్తపాలెం పంచాయతీకి చెందిన కొత్తపాలెం, మూలగానివారి పాలెం, రామచంద్రానగర్, భాగ్యనగర్, రాజా బంగారుపాలెం పంచాయతీకి చెందిన శాంతినగర్, యానాది సంఘం, కుక్కల వారిపాలెం, రాజా బంగారుపాలెం, అమీన్‌నగర్, మున్నంవారి పాలెం పంచాయతీలోని గ్రామాలు మొత్తం 12 గ్రామాల ప్రజలు జీవించే హక్కుకోసం జరుపుతున్న ఉద్యమమిది.

ఈ మండలంలో సర్వే నెంబరు 608లో 1934 ఎకరాల ఉప్పుభూముల్లో 762 ఎకరాల్లో ఉప్పుసాగు జరుగుతున్నది. ఈ సాగు సాంప్రదాయక పద్ధతిలో సాగుతుంది. భూమిపై మడులుకట్టి, పాటుమీదున్న సముద్రపునీటి తోనింపి, ఎండగట్టి ఉప్పు సాగుచేస్తారు. ఏ సమయంలోనూ ఉప్పుమడుల్లో ఉప్పునీరు రెండు అంగుళాలకు మించి ఎత్తు నిలిచి వుండదు. ఈ సాంప్రదాయక పద్ధతి పర్యావరణానికి ఏమాత్రం హాని కలిగించకుండానే, ప్రకృతిని వినియోగించుకుంటుంది.

ఆక్వాకల్చరు వల్ల జరిగిన నష్టాలు దృష్టిలో వున్నా ప్రభుత్వం దోపిడీ వర్గాలకే కొమ్ము కాయపూనుకుంది. రెండు సంవత్సరాల క్రితం దేశప్రజల ఆరోగ్యంకోసమంటూ, పిల్లలో బుద్ధి కుశలత పెంచాలంటూ అయొడైజ్డ్ సాల్టు అమ్మకాలను ప్రోత్సహించి, కల్లుప్పు తయారీ అమ్మకాలను నిషేధించింది. బడా కంపెనీలకు అమ్మకాలు పెంచటంతోపాటుగా, ఉప్పు రైతాంగాన్ని సంక్షోభంలో పడవేసింది. ప్రజా వ్యతిరేకత పెల్లుబకటంతో నిషేధం అమలును తాత్కాలికంగా ఆపివేశామని ప్రకటించారు. కల్లుప్పును నిషేధించిన ఈ ప్రభుత్వమే సర్వే నెంబరు 608లో 565 ఎకరాలను కల్లుప్పు తయారీకి స్నోవైట్ సాల్టు కంపెనీకి లీజుకిచ్చింది.

వాణిజ్యస్థాయిలో సాగే ఈ ఉప్పుసాగులో మడులుకట్టేబదులు చెరువులను నిర్మిస్తారు. మోటార్లతో సముద్రపు నీరు తోడి వీటిని నింపుతారు. వీటిలో 5 అడుగుల ఎత్తు వరకూ నీరు నిలువ వుంటుంది. ఫలితంగా ఈ గ్రామాలలోని మంచినీటి బావులు ఉప్పునీటి బావులుగా మారతాయి. దొరువుల్లో ఉప్పు నీటి ఊట వచ్చి కూరగాయలు, పూలతోటలు పెంచే అవకాశం పోతుంది. వందలాది ఎకరాల భూములు చౌడుబారతాయి. వచ్చగడ్డి కూడా మొలవక పశుసంపద అంతరించిపోతుంది. ప్రజలు బ్రతికే అవకాశం లేక గ్రామాలు వదలి వెళ్లవలసి వస్తుంది.

ఆందోళన-నిర్బంధం

స్నోవైట్ కంపెనీ చట్టవిరుద్ధ కార్యకలాపాలు సాగిస్తున్నా ప్రభుత్వం పట్టనట్టే ఊరుకుంది. పైపెచ్చు రెవిన్యూ పోలీసు యంత్రాంగాలు స్నోవైట్ కంపెనీకే వత్తాసుగా నిలిచాయి. దీనితో చినగంజాం మండల ప్రజలు తమ జీవించే హక్కు రక్షణకోసం ఆందోళనా మార్గం చేపట్టక తప్పలేదు. 1999 మే 3వ తేదీన వందలాది ప్రజలు గ్రామాల నుండి ప్రదర్శనగా వచ్చి చినగంజాం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తిరిగి 10వ తేదీన ఒంగోలులో కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా చేశారు. మళ్లీ 12వ తేదీన చినగంజాంలో రాస్తారోకో, ప్రదర్శన చేశారు. ఉప్పుకొఠార్ల వద్ద ధర్నా చేశారు. జూన్ ఒకటిన స్నోవైట్ సాల్టు కంపెనీని చుట్టుముట్టి పనులు నిలిపివేయించారు. పోలీసులు రైతాంగంపై కేసులు పెట్టారు.

నిర్మాణ పనులను తాత్కాలికంగా ఆపివేసిన స్నోవైట్ సాల్టు కంపెనీ జనవరిలో తిరిగి పనులను ప్రారంభించింది. దీనికి నిరసన తెలుపుతూ వేలాది మంది జనవరి 7న కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా చేశారు. జనవరి 19న చినగంజాంలో వేలాది ప్రజలు ధర్నా చేశారు. ప్రదర్శకులపై పోలీసులు దాడి చేసి చావబాదారు. కుక్కలవారిపాలెంకు చెందిన శ్రీమతి పులుగు నాగేంద్రం తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు.

కుట్రపూరిత దాడి

ఈసారి పనులు ప్రారంభించదలచిన స్నోవైట్ సాల్టు యాజమాన్యం అన్నివిధాల సన్నద్ధమయింది. జిల్లామంత్రి పద్మావతి, బాపట్ల ఎం.పి. రామానాయుడు, ఒంగోలు ఎం.పి.ల ఆశీర్వాదం పొందారు. ఫిబ్రవరి 11వ తేదీన ఇంకొల్లు ఇన్‌స్పెక్టరు పృధ్వీ నారాయణ వందమంది పోలీసులతో రంగప్రవేశం చేశాడు. కేసుల పేరిట గతంలో ఆందోళనల్లో పాల్గొన్నవారిని అరెస్టు చేయటం మొదలుపెట్టాడు. అరెస్టు వార్త పల్లెలను కదిలించింది. పోలీసులను నిలదీసేందుకు ప్రజలు బయలుదేరారన్న సమాచారం తెలిసి పోలీసులే ఎదురువెళ్లి లాఠీఛార్జీ చేసి ప్రజలను కకావికలు చేశారు. చినగంజాం నడిసెంటర్లో పోలీసులు విచక్షణా రహితగా కాల్పులు జరపగా రాజా రాఘవరెడ్డి, కుక్కల పుల్లారెడ్డి మరణించారు.

ప్రజలు కోరిందేమిటి?

గ్రామ పంచాయతీ, పొల్యూషన్ కంట్రోలు బోర్డుల అనుమతి లేకుండా 12 గ్రామాలలో కాలుష్యానికి కారణమౌతున్న, చట్టవిరుద్ధంగా నెలకొల్పుతున్న స్నోవైట్ సాల్ట్ కంపెనీ పనులను వెంటనే ఆపివేయాలి. జిల్లామంత్రి, అధికార పార్టీ ఎం.పి.లు స్నోవైట్ సాల్టుకు ఇస్తున్న మద్దతును మానుకోవాలి. రెవిన్యూ పోలీసు అధికారులిస్తున్న మద్దతును మానుకోవాలి. తమకు తమ గ్రామాల్లో బ్రతికే అవకాశం ఇచ్చి స్నోవైట్ సాల్టు కిచ్చిన లీజును రద్దుచేయాలి.

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాతలు చేసిందేమిటి?

12 గ్రామాల ప్రజల జీవనాన్ని నాశనం చేసే పరిశ్రమకు వత్తాసు పలికారు. ఒక పరిశ్రమగా పొందవలసిన అనుమతులు లేకుండానే పరిశ్రమ స్థాపనను సమర్థించారు. పొల్యూషన్ కంట్రోలు బోర్డు సూచనలు బుట్టదాఖలా చేశారు. పంచాయితీల అధికార తీర్మానానికి గడ్డిపోచ విలువ యివ్వలేదు. అనుమతిని రద్దుచేయమంటూ కలెక్టరు ఏనాడో నివేదిక పంపినట్లు ఇప్పుడు బయటికొచ్చింది. ధనాఢ్యవర్గాల లాభాలకు పంచాయతీల నుండి కలెక్టరు, రాష్ట్రస్థాయి బోర్డు వరకూ రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటినీ బానిసలను చేశారు. పెట్టుబడిదారుల చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వత్తాసు పలకటంతో ఆగక, చివరికి తాను కాపాడతానని ప్రమాణం చేసిన చట్టాన్ని తానే అతిక్రమించింది. పోలీసులను పంపి, తప్పుడు కేసులు బనాయించి, అకారణంగా కాల్పులు జరిపి, ఇద్దరిని హత్యచేసి, పరిశ్రమ కార్యకలాపాలకు ఆటంకాలను తొలగించబూనుకుంది.

(ప్రకాశం జిల్లా రైతుకూలీ సంఘం 12.2.2000న ప్రచురించిన కరపత్రం)

నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికులపై పోలీసుల పాశవిక కాల్పులను ఖండించండి!

మిల్లు లాకౌట్‌ని వెంటనే ఎత్తివేయాలి !!

కాల్పులకి బాధ్యులైన రాష్ట్ర మంత్రులను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలి !!!

మిత్రులారా!

నెల్లిమర్ల జూట్‌మిల్లు అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి మిల్లును తెరిపించాలని కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం చివరికి రక్తపుటేరుల్లో ముంచింది 209 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికి సమస్య పరిష్కారం కాకపోవడంతో మిల్లును తెరిపించలేని ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తూ ఉద్యమం ఉధృతం చేయడానికి 'రైల్‌రోకో' నిర్వహిస్తున్న కార్మికులపై పోలీసులు పాశవికంగా కాల్పులు జరిపి ఐదుగురు కార్మికులని పొట్టన పెట్టుకొని విచక్షణా రహితంగా లాఠీలు ప్రయోగించి కా॥ ప్రసాద్‌తోసహా అనేకమంది కార్మికులను మహిళలను తీవ్రంగా గాయపర్చారు నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులపై పోలీసు కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నాం, కాల్పులలో అమరులైన కార్మికులకు ఏఐఎఫ్‌టియు, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, పి.ఒ.డబ్ల్యు. (స్త్రీ విముక్తి) విప్లవ జోహార్లర్పిస్తున్నాయి'.

డిమాండ్లు

1. నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికులను కాల్చి చంపడానికి బాధ్యులైన రాష్ట్రమంత్రులు పి.సాంబశివరాజును, కన్నా లక్ష్మి నారాయణలను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి.
2. కాల్పులకు బాధ్యులైన పోలీసు అధికారులందరిని సర్వీసు నుండి డిస్మిస్‌చేసి కఠినంగా శిక్షించాలి.
3. జూట్ మిల్లు యాజమాన్యాన్ని "టాడా" క్రింద అరెస్టుచేసి జైల్లో ఉంచాలి.
4. నెల్లిమర్ల జూట్ మిల్లును ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి.
5. కాల్పులలో మరణించిన కార్మికులకు ఒక్కక్కరికి లక్షరూపాయలు. గాయపడిన వార్కి 50వేలు రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. చనిపోయిన కార్మిక కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.
6. మొత్తం సంఘటనకి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా కార్మికులకు క్షమాపణ చెప్పాలి.
7. నిర్బంధంలో ఉంచిన నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మిక సంఘం నాయకుడు కా॥ ప్రసాద్‌ను, ఇతర కార్మిక నాయకులను బేషరతుగా విడుదల చేయాలి.

పార్వతీపురం, 31.1.1994.

ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం

ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి)

విజయనగరం జిల్లా.

(సంక్షిప్త పరచబడిన కరపత్రం)

అన్నన్న మాయన్న అన్న దళితన్నా

అన్నన్న మాయన్న - అన్న దళితన్నా
గొంతెత్తి పాడుతున్న - మనసు విప్పి వినవన్నా ॥అన్నన్న-2॥

కంచికచెర్లలో మువ్వ - కోడేసువైనావు
నీరుకొండలోన - వలువెల్లా మాడావు
కారంచేడులోన - కళ్ల నీరు పెట్టావు
పదిరికుప్పంలో - పాగిలి పాగిలి ఏడ్చావు
న్యాయం జరగాలనీ - కోర్టుచుట్టు తిరిగావు
కోర్టులకెక్కి నీవు - వెక్కి వెక్కి ఏడ్చావు
దండాలు పెట్టావు - దయచూడమన్నావు
ఎన్నేళ్ళుళ ఏడ్చినా - మువ్వ ఎన్ని తిప్పలు పడ్డా
కోర్టుల న్యాయం నిన్ను - కనికరించలేదన్నా
తోడేళ్ళు మేకలకు - తోడు రావు లోలన్నా
జిల్లేడు పాదలకేమో - మల్లెపూలు పూయవన్నా ॥అన్నన్న-2॥

. . . . . .

పదిమంది వడస్తేనే - పడుతుంది బాటన్నా
అందరు పోరితేనే - పోవు దొరల దోపిడన్న ॥అన్నన్న-2॥
అదిగదిగో అటుచూడు - ఆదిలాబాదు కరీంనగరు
ఖమ్మం నిజాంబాదు - ఏజన్సీ అడవుల్లో
కులం గిలం వదిలిపెట్టి - కూలీ జనమంత కలిసి
ఉన్నోడు లేనోడు - రెండే కులాలంటు
ఉన్నోల్ని కూలదోసి - లేనోళ్ళ రాజ్యంకై ॥ఉన్నోళ్ళ॥

. . . . . .

పోరాడే సంగం రోరన్న

పోరాడే సంగం రోరన్నా- మన రైతు-కూలీల రాజ్యం కోసం
రక్తం ఇచ్చి పోరే సంగం ॥పోరాడే॥

దుక్కులుదున్ని దమ్మును చేసి-ముసుం ముసుంకు మొక్కలునాటి
చవుడు భూములు చేవగచేసి-పడావు భూముల పంటలు దీసిన
రైతుకూలీల రెక్కల కష్టం-హా-రైతు కూలికే దక్కాలన్న ॥పోరాడే॥

నాగాలేక జీతం చేసిన -నాల్గు మెతుకులు నోట్లోకెల్లవు
కండలు కరుగ చాకిరీ చేసిన -కూలి గిట్టదు కడుపు నిండదు
కూలీరేట్లను పెంచేటందుకు-హా-కాశపోసి కొట్లాడే సంఘం ॥పోరాడే॥

బండ్లకొద్ది పంటలను తోలుకొని-మండికీపోతే రేటు వుండదు
మతలబు కాని మార్కెటులోన-మోసపోయి మవు గోసపెడతా
రేటును దించిన మార్కెటు దొగల-హా-భరతం పట్టి రైతుల సంఘం ॥పోరాడే॥

గల్లి గల్లికి కల్లుకుండలు-సందు సందుకు సారా కొట్టులు
గరీబుగాండ్ల మత్తులో ముంచే-దోపిడిగాండ్లు ఎత్తులు తెలిపి
సారా తాగుడు బందును పెట్టి-హా-పోరాటానికి వడిపిన సంగం ॥పోరాడే॥

చేసిన అప్పుల కొడ్డికట్టి-చొప్పదంటులా మిగిలిన రైతుల
చేసిన కష్టం చేతికిరాక-చితికిపోయిన కూలి అన్నలను
చావో బతుకో తేల్చుకొమ్మని-హా-సవాల్‌చేసి పిలిచిన సంగం ॥పోరాడే॥

అన్నం పెట్టిన రైతుకూలీకి-సున్నం పెట్టిన దొంగల రాజ్యం
రైతులందరు-కూలీలందరు-దోపిడి దొంగల గోరికట్టగ
ఆ దోపిడి మూకల పాతరొపైన-హా-ఎర్రజెండల జాతర చేసే ॥పోరాడే॥

With Best Compliments from...

VIGNAN EDUCATIONAL INSTITUTIONS

VIGNAN TUTORIALS, GUNTUR

VIGNAN LITTLE PUBLIC SCHOOL, GUNTUR

VIGNAN HIGH SCHOOL, GUNTUR

VIGNAN GIRLS JUNIOR COLLEGE, GUNTUR

VIGNAN CO-OP.JUNIOR COLLEGE, VADLAMUDI

VIGNAN DEGREE COLLEGE, PALAKALURU

VIGNAN SCHOOL OF P.G. STUDIES, PALAKALURU

VIGNAN ENGINEERING COLLEGE, VADLAMUDI

VIGNAN VIDYALAYAM SCHOOL
HYDERABAD :: VISAKHAPATNAM

VIGNAN VIDYALAYAM JUNIOR COLLEGE
HYDERABAD :: VISAKHAPATNAM

VIGNAN PUBLISHERS LTD., GUNTUR

SUPRABHATAM
(A SOCIO - POLITICAL WEEKLY MAGAZINE IN TELUGU)

VIGNAN VISIONS JR. COLLEGE, VIJAYAWADA

Dr. LAVU RATHAIAH
CHAIRMAN & MANAGING DIRECTOR

✆ : 0863 - 231326, 0891 - 555410, 040 - 3045005

ప్రకాశంజిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం, ఒంగోలు

2001-02 సంవత్సర కార్యాచరణ ప్రణాళిక ద్వారా 6237 మంది షెడ్యూల్డ్ కులముల లబ్దిదారులకు రు.930.80 లక్షల వ్యయముతో వివిధ పథకములు మంజూరు చేయబడును.

పథకముల వివరములు మరియు ఋణవిధానము ఈ క్రింద వివరించబడినవి

వ. నెం.	పథకము	లక్ష్యములు: యూనిట్లు	లబ్దిదారులు	విస్తీర్ణము	అంచనా మొత్తం
1.	భూమికొనుగోలు పథకము	425	425	637.50	191.25
2.	చిన్ననీటి పారుదల పథకములు				
	ఎ) బోరుబావులు	50	150	250.00	26.40
	బి) జె.ఆర్.వై.బావులు	50	100	125.00	16.25
	సి) కరెంటు మోటార్లు	50	100	125.00	7.25
	మొత్తం	150	350	500.00	49.90
3.	పండ్ల తోటల పథకము	1000	1000	1000.00	50.00
4.	భూమి అభివృద్ధి	2000	2000	4000.00	100.00
5.	స్వయం ఉపాధి పథకములు				
	ఎ) యన్.యస్.ఎఫ్.డి.సి.	60	60	-	60.00
	బి) బ్యాంకు ఋణసహాయంతో	200	200	-	100.00
	మొత్తం	260	260	-	160.00
6.	ఎ) తోళ్ళు ఊనువారికి పథకములు	100	100	-	20.00
	బి) జోగినులు పునరావాసము	8	8	-	1.00
	సి) వెట్టిచాకిరి నుండి విముక్తి/ పునరావాసము	119	119	-	23.08
	డి) శానిటరీ మార్టు	1500	1500	-	300.00
	మొత్తం	1727	1727	-	345.40
7.	మహిళా స్వయంసహాయక బృందాలు				
	ఎ) మైక్రోక్రెడిట్	300	300	-	15.00
8.	శిక్షణా కార్యక్రమములు				
	ఎ) ఆధునిక కంప్యూటర్ శిక్షణ	100	100	-	12.00
	బి) ఇతర శిక్షణా కార్యక్రమములు	75	75	-	5.25
	మొత్తం	175	175	-	17.25
9.	లబ్దిదారులకు అవగాహన	-	-	-	2.00
	మొత్తం	6037	6237	6137.50	930.80

ఋణవిధానము:

1. **భూమి కొనుగోలు పథకము:**
   - యూనిట్ విలువ 40,000+5,000 (క్రాపు లోను) రు.45,000
   - యస్.జి.యస్.వై సబ్సిడి రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.8,000/-
   - యన్.ఎస్.ఎఫ్.డి.సి. ఋణము రు.22,000/-
   - క్రాపులోను రు.5,000/-
   - మొత్తము రు.45,000/-

2. **ఎ) బోరుబావులు:** యూనిట్ విలువ రు.52,800/-
   - యస్.జి.యస్.వై.సబ్సిడి రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.11,560/-
   - బ్యాంకు ఋణము రు.31,240/-
   - మొత్తము రు.52,800/-

   బి) వ్యవసాయ బావులు: యూనిట్ విలువ రు.32,500/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.32,500/-

   సి) కరెంటు మోటార్లు: యూనిట్ విలువ రు.14,500/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.7,250/-
   - కార్పోరేషన్ ఋణము రు.2,900/-
   - బ్యాంకు ఋణము రు.4,350/-
   - మొత్తం రు.14,500/-

3. **పండ్లతోటల పథకము:** యూనిట్ విలువ రు.5,000/-
   - యస్.జి.యస్.వై.సబ్సిడి రు.2,500/-
   - యన్.ఎస్.ఎఫ్.డి.సి. ఋణము రు.2,500/-
   - మొత్తం రు.5,000/-

4. **భూమి అభివృద్ధి పథకము:** యూనిట్ విలువ రు.5,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.5,000/-

5. **స్వయం ఉపాధి పథకములు :**

   ఎ) యన్.ఎస్.ఎఫ్.డి.సి. ద్వారా
   - యూనిట్ విలువ రు.1,00,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.20,000/-
   - యన్.ఎస్.ఎఫ్.డి.సి. ఋణము రు.70,000/-
   - మొత్తం రు.1,00,000/-

   బి) బ్యాంకు ఋణము ద్వారా యూనిట్ విలువ రు.50,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.10,000/-
   - బ్యాంకు ఋణము రు.30,000/-
   - మొత్తం రు.50,000/-

6. **తోళ్ళు ఊనుట మరియు చెప్పులు కుట్టుట యూనిట్ విలువ** రు.20,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.4,000/-
   - బ్యాంకు ఋణము రు.6,000/-
   - మొత్తం రు.20,000/-

7. **జోగినుల పునరావాసము యూనిట్ విలువ** రు.20,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.10,000/-
   - మొత్తం రు.20,000/-

8. శానిటరీ మార్టు యూనిట్ విలువ రు.20,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.4,000/-
   - యన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. ఋణము రు.6,000/-
   - మొత్తం రు.20,000/-

9. **వెట్టిచాకిరీ నుండి విముక్తి మరియు పునరావాసము:** యూనిట్ విలువ రు.20,000/-
   - కార్పోరేషన్ సబ్సిడీ రు.10,000/-
   - కార్పోరేషన్ ఋణము రు.10,000/-
   - మొత్తం రు.20,000/-

10. **స్వయంసేవక బృందములకు మైక్రో క్రెడిట్ యూనిట్ విలువ** రు.5,000/-
    - యన్.యస్.ఎఫ్.డి.సి. ఋణము రు.5,000/-

టి.విజయకుమార్, M.A.L.L.B.
కార్యనిర్వాహక సంచాలకులు, ప్రకాశంజిల్లా షెడ్యూల్డు కులముల సహకార సంఘం లిమిటెడ్, ఒంగోలు.

సునీల్‌శర్మ, I.A.S.
కలెక్టర్ మరియు ఛైర్మన్
ప్రకాశంజిల్లా షెడ్యూల్డు కులముల, సహకార సంఘం లిమిటెడ్, ఒంగోలు.

అమరవీరుల స్థూపంవద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న వివిధ పార్టీల ప్రతినిధులు



ఆహ్వానిస్తున్న కామ్రేడ్ కె.కోటయ్య



కామ్రేడ్ కొల్లిపర వెంకటేశ్వరరావు



కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు



డా॥ కె. రాజారాంమోహనరావు



భీమిరెడ్డి సుబ్బారెడ్డి



కామ్రేడ్ ముత్తిరెడ్డి శ్రీరాములు



కామ్రేడ్ దేవతోటి నాగయ్య



కామ్రేడ్ ఇల్లా రామిరెడ్డి



కామ్రేడ్ బంగార్రాజు



కామ్రేడ్ అంగడి చెన్నయ్య

ఎర్రజెండా, అమరవీరుల స్థూపావిష్కరణ దృశ్యాలు



ఎర్రజెండా స్థూపం వద్ద కామ్రేడ్స్ మానం రామారావు, కానూ సన్యాల్, బి.డి.శర్మ, మండ్ల సుబ్బారెడ్డి తదితరులు



స్థూపం ముందు నృత్యం చేస్తున్న మహిళా కళాకారుల బృందం



అమరవీరుల స్థూపానికి పూలదండవేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కామ్రేడ్ కానూ సన్యాల్



"ఓ అరుణ పతాకమా, నీ కిదిగో మా రెడ్ శాల్యూట్స్" అంటూ అరుణోదయ కళాకారులు పాడుతున్న దృశ్యం



ఎర్రజెండాను ఆవిష్కరిస్తున్న కామ్రేడ్ మానం రామారావు